విశ్వనాథ రామదర్శనము

పరిశోధన

పి.స్వరాజ్యలక్ష్మి, M.A., M.Phil.,

పర్యవేక్షణ

డా॥ రవ్వా శ్రీహరి, M.A., Ph.D.,

పి యెచ్.డి. (తెలుగు) పట్టంకోసం

కేంద్రీయ విశ్వవిద్యాలయము, హైదరాబాద్‌కు

సమర్పించిన

సిద్ధాంత వ్యాసం. నవంబర్.1992

Dr. R. SRIHARI
Professor & Head
Department of Telugu
University of Hyderabad
Hyderabad 500 134

University of Hyderabad
Central University Post
Gachibowli
HYDERABAD

Dated: 26 , November, 1992

C E R T I F I C A T E

This is to certify that this thesis entitled "VISWANATHA RAMADARSHANAMU" submitted for the award of Ph.D. Degree is a record of Research work done by Smt. P. Swarajyalakshmi during the period of her study as Research Scholar under my supervision.

Hyderabad,

Dated: 26.11.1992

R. Srihari 26/11

R. SRIHARI

R. Srihari 26/11

HEAD Department of Telugu
University of Hyderabad, HYDERABAD

K.K. Rangamannar 26/11/92

DEAN
SCHOOL OF HUMANITIES,
University of Hyderabad,
Hyderabad 500 134

D E C L A R A T I O N

I, P. Swarajyalakshmi declare that this thesis entitled "VISWANATHA RAMADARSHANAMU" is prepared by me on the basis of my own independent research work done under the guidance of Dr. R. Srihari, Professor & Head, Department of Telugu, University of Hyderabad, Hyderabad, and this thesis has not previously formed the basis for the award of any other degree or diploma to me.

Hyderabad,

P. Swarajyalakshmi

Dated: 26.11.1992

P. SWARAJYALAKSHMI

కృతజ్ఞతలు

కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పరిశోధనావకాశాన్ని కల్పించడమే గాక కష్టాన్ని గమనించి, అదనపు సమయాన్నికూడ ఇచ్చి అనుగ్రహించిన దయార్ద్ర హృదయులు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, జగత్ప్రసిద్ధ భాషా సాంస్కృత వేత్తలు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి గారికి,

పరిశోధన పర్యవేక్షకులుగా అడుగడుగున సలహాలు సూచిస్తూ, మార్గాన్ని నిర్దేశిస్తూ, ధైర్యం చెప్తూ, ఆదరణతో ఆప్యాయతతో వున్న ఒడ్డుకు చేర్చిన మృదు హృదయులు, ప్రస్తుతం తెలుగు శాఖాధ్యక్షులు డా॥ రవ్వా శ్రీహరి గారికి,

అప్పటి తెలుగు శాఖాధ్యక్షులుగా నాకు తెలుగుశాఖలో పరిశోధకురాలిగా అడుగిడే అవకాశాన్ని కల్పించి, పరిశోధనాంశాన్ని సూచించి, అడిగినపుడల్లా కాదనక సమయంతో తమ అమూల్యమైన కాలాన్ని వెచ్చించి, సూచనలు సూసగిన అమ్మతహృదయులు ప్రస్తుతం డీన్, స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ గా వ్యవహరిస్తున్న డా॥ జి.వి. సుబ్రహ్మణ్యం గారికి,

విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఆచార్యులు డా॥ కె.కె. రంగనాథాచార్యులు, డా॥ ఆనందాచారి, డా॥ రామనరసింహం, డా॥ N.S. రాజు, డా॥ వీరభద్రయ్య, డా॥ శరత్ జ్యోత్స్నారాణి గారలకు,

తెలుగు శాఖ ఆఫీసులో అవసరమైనపుడల్లా ఓపిగ్గా కొని తమ సంపూర్ణ సహకారాన్ని అందించిన శ్రీ పరమేశ్వర్, శ్రీ భవానీశంకర్, శ్రీ గౌడ్ గారలకు,

పరిశోధనాంశమును ఎన్నిక చేసి, దానిని గూర్చిన అవగాహనలో నాకు తోడ్పడిన విశ్వసాధ సోదరీ ప్రియంభావుకులు చిన్నెవ్వగారు 'అవధాన సరస్వతి' శ్రీ వేరాల భరతశర్మ గారికి,

నా విద్యాసక్తిని గమనించి, తన సుఖ సంతోషాలను వ్యాకై త్యాగం చేసి, పరిశోధన దీక్షా నిర్వహణలో అనుక్షణం ఓపూర్వ సహకారమందించిన నా జీవిత భాగస్వామి అచ్యుతరావు గారికి,

నా ఏకాగ్రతకు భంగం కలుగ కూడదని అమ్మ ప్రేమను దూరమై అత్యంత సహనం చూపిన చిన్నారి తల్లులు నా చిట్టలు చి॥ జీవారిక, చి॥ సౌందర్యలహరి లకు,

అనుదినత్సం వారి ఆలన పాలన చూచి కాచి, నా పరిశ్రమలో మాతృ మూర్తుల వలె నాకు సహకరించిన సహన మూర్తులు మా అత్తగారు, పిన్నత్తగారలకు,

మోయలేని బరువు నెత్తుకొని అహర్నిశలంతో అడుగు పడని వేళలలో అనుక్షణం ధైర్యం చెప్పి, ఈ వ్యాసంగానికి ఊపిరి పోసిన సాహితో పిపాసువులు, ప్రేమ మూర్తులు నా తల్లి దండ్రులు, అన్నదమ్ములు, చెల్లెలు, వదిన మరదళ్ళకు,

పరిశోధన రంగంలో అడుగిడడంలో ప్రోత్సహించి సహాయపడిన సోదరతుల్యులు శ్రీ అచ్యుతుని సుందర్ కు,

పరిశోధనలో విషయసేకరణలో తోడ్పడినవి కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఆంధ్ర విశ్వవిద్యాలయం గ్రంథాలయాలు, నేషనల్ సెంట్రల్ లైబ్రరీ, సిటీ సెంట్రల్ లైబ్రరీ, ప్రాచ్యదేవ రాయ ఆంధ్ర భాషానిలయం, ఆంధ్ర సారస్వత పరిషత్ గ్రంథాలయాలు - ఈ గ్రంథాలయాల సిబ్బందికి,

పరిశోధన గ్రంథ ప్రతిని తయారు చేయడంలో సహకరించిన శిష్యుడు చి॥ శ్రీని వాసరావుకు, పోర్టికలను అందంగా రూపొందించిన కళాకారులు అచ్యుత రామారావు గారికి,

అందరికీ - హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనాలు అర్పిస్తున్నాను.

నివేదిక

"పద్యో నిర్గతమైన సర్వ కవితా సంభారమున్ నీకునై
వేద్యం చిచ్చితి రామచంద్ర ప్రభువా! ... "
అని తన కల్ప వృక్షమును స్వామికి నివేదించినపుడు విశ్వనాథ తన జీవిత ధ్యేయమును నెరవేర్చితినన్న తృప్తిని ఎంతగా పొంది యుండునో కల్పవృక్ష పఠనమున స్వానుభవమున తెలిసికొంటిని. 'వ్యాద్యం చైత్ర చను నీదుతేజమును సారింపం గాడే గుండియన్' అన్న ఆత్మ సమర్పణ భావముతో విశ్వనాథ రచన సాగినది. ఆ తేజము ఆయన గుండెలో నిండి, అచటి నుండి కల్పవృక్ష మందందంతట ప్రసరించినది.

విశ్వనాథ రామదర్శనమను ఈ పరిశోధన వ్యాస సమర్పణ కొరకైన పఠనమున నేను రామాయణ కల్పవృక్షము చిటారు కొమ్మన చిసరు వరకు చోమ వలె ప్రాకితిని. ఈ పిపీలికా మార్గమున నా శక్తికి తగినంత తృప్తిని పొందితిని.

ఇది చాల విశిష్టమైన పరిశోధనాంశము. రామతత్త్వము, విశ్వనాథ ప్రతిభ రెండును గహనములే. విశ్వనాథ వాత్మీకుడు, భావుకుడు. ఆయన కవిత పాండిత్యప్రౌఢితో నిర్భరము. ఇట్టి అంశము నెన్నుకొనుట ఒక సాహసము. 'తితీర్షు ర్దుస్తరం మోహాత్ ఉడుపేనాస్మి సాగరం' అన్నట్టిది ఈ నా ప్రయత్నము. ఎంత తరచినను తరగనివి రామ సాగరము, విశ్వనాథ ప్రతిభార్ణవము. ఆ సాగరమున నాకు అందినవి కొన్ని బిందువులు మాత్రమే.

'అనంత శాస్త్రం బహు వేదితవ్యం అల్పశ్చ కాలః బహవశ్చ విఘ్నాః' అను పెద్దల మాట అనుభవ సత్యము. ఈ పరిశోధనలో 'విబుధ వరుల వలన వినినంత, కనినంత

నాకు తెలియ వచ్చినంత' తేటి పరిచితిని. నా పరిశ్రమ విశ్వనాథ రామ దర్శన పథమును చూపు ఒక కరదీపిక మాత్రమే. ఈ పథమున పయనించి చూడవలసిన రామతేజము ఇంకెంతయో యున్నది.

కవిత్వము, తత్త్వము, లోకము - ఈ సకలము గుచ్చి యెత్తిన కవిత విశ్వనాథది. విశ్వనాథ కవితా తత్త్వమున ఇమిడిన రామదర్శనమునకే ఈ ప్రయత్నము. సాధ్యమైనంత వరకు విశ్వనాథ మాటలలోనే ఆయన సిద్ధాంత వ్యక్తీకరణి నేను అనుసరించిన మార్గము. అందులకే కల్పవృక్షమందలి పద్యములకు పద్యములే ఉటంకించితిని. విశ్వనాథ 'నా రాముడు' "what is Ramayana to me", "కల్పవృక్ష రహస్యములు" మున్నగు గ్రంథములలో ప్రకటించిన వైమర్శక సిద్ధాంతములను అనుసరించి కవి హృదయమును అనుశీలించితిని.

కల్పవృక్షమందలి కథ రామకథ. ఖండాది ఖండాంత పద్యములు శివస్తుత్యాత్మకములు. ఆయన దృష్టిలో శివకేశవులు వేరు కారు. "నీలగళా! రఘూత్తముఁడు నీవును నిద్దఱు కాని యట్లుగా నొరి భజించితిన్ మఱియు నున్న దినంబులట్టి చేసెదన్" అని ఆయన వక్కాణి. ఈ శివుడు పార్వతీ పతి కాదు. ఆ రాముడు సీతా పతి కాదు. అంతయు ఒక్కటె వెలుగు. ఈ తత్త్వము కల్పవృక్షమందంతట పరివ్యాప్తమైనది.

ఇందు ప్రథమ ప్రకరణము - 'ప్రస్తావన'. ఇది రామకథా ప్రాశస్త్యము, వాల్మీకి-విశ్వనాథల రామదర్శన విధానము, విశ్వనాథ వ్యక్తిత్వము, కల్పవృక్ష రచనా వైశిష్ట్యము - వీనిని గూర్చిన స్థూల పరిచయము.

ద్వితీయ ప్రకరణము "రామాయణ కల్పవృక్షము-

రామకథాభాష్యము": ఇందు రామకథా భాష్యకారుడుగ విశ్వనాథ కల్పవృక్షమునందు రామతత్త్వమును దర్శించిన వైఖరిలోని కళాత్మక, తాత్త్విక వృక్షభేదములు స్థాలీపులాక న్యాయముగ చర్చింపబడినవి. సిద్ధాంత వ్యాసమునకు ఇది భూమికాప్రాయము.

తృతీయ ప్రకరణము "రామాయణ కల్పవృక్షము-రామదర్శనము". ఇందు ఆత్మస్వరూపుడుగ రాముని దర్శించిన విశ్వనాథ ఆరుకాండలలో రాముని అయనమును తీర్చుటలోని విలక్షణిత అయా ఘట్టములు ఆధారముగ నిరూపితమైనది.

చతుర్థ ప్రకరణము "విభిన్న పాత్రలు- రామదర్శనము". ఇందు తనదైన జీవుని వేదన నేపథ్యముగ, భక్తి రచనగా కల్పవృక్షమును తీర్చిన విశ్వనాథ వివిధ పాత్రలయొక్క దర్శన విధానములలో చూపిన వైవిధ్యము విశదీకరింపబడినది.

పరిశోధనాంశము రామాయణ మంతటిని పరామర్శించుట చేసుటచే ఇప్పటికే గ్రంథము విస్తృతమైనది. అనేక ప్రధానాంశములను గ్రంథ విస్తర భీతిచే కుదింపక తప్పలేదు. సీతారాముల ప్రేమానుబంధమును చిత్రించు అనేక రసవంతమైన రమణీయ ఘట్టములు స్పృశింపలేకపోయితిని.

విశ్వనాథ పంపాసరోవర సౌందర్యమును అనుభవించు రాముని చేత ఒకమాట అనిపించును.

"కనులందున్ నగముల్ లతాంతములు వృక్షంబుల్ సరోవారియల్లిన వల్లీచయమున్ మృగంబులు సుమాళిన్ యాగపద్ధంబిగాం
గనరాకున్నవి మనోజ్ఞతా మధురిమల్ కల్పించుచో, వాకొనన్
మనసొక్కొక్కటి మనోజ్ఞ వస్తువే పరామర్శింపగా గల్గెడిన"

అనుభూతి సమగ్రమైనను వ్యక్తీకరణకు వచ్చుసరికి ఆ సమగ్రత ఖండ ఖండములుగనే కనవచ్చును. విశ్వనాథ రామ

దర్శన ప్రదర్శనము నందు నా అనుభవమును ఇట్టిదే. ఒక్కొక్క మనోజ్ఞ వస్తువును నా శక్తి మేరకు పరామర్శించితిని. కల్ప వృక్షము నాశ్రయించిన వారికి రాముడు ఆత్మీయుడగును. ఆ ఆత్మీయత అనుభవైక వేద్యము, అనిర్వచనీయము. ఎవ రెంత వర్ణించినను అది స్వానుభవమున తెలియవలసినదే.

విషయ విభాగము

1. ప్రస్తావన (1-18)

1.1. భారతీయ సాహిత్యము - దర్శనము (2-3) 1.2. వాల్మీకి రామదర్శనము (3-6) 1.3. ఇతర రామాయణములు - రామాయణ కల్పవృక్షము (6-9). 1.4. విశ్వనాథ వ్యక్తిత్వము - దార్శనిక దృక్పథము (9-11) 1.5. కల్పవృక్షము - మని ముని ము తొలుచరచన (12-14). 1.6. కల్పవృక్షము - భక్తిరచన (14-18).

2. రామాయణ కల్పవృక్షము - రామకథాభాష్యము (19-69)

2.1. రామ తత్వము - ఉపనిషత్తులు (21-28) 2.2. కల్పవృక్షము - రామ తత్వము (28-38) 2.3. కల్పవృక్షము - శివ విష్ణు పేటిక (38-42) 2.4. సీతారామ లక్ష్మణులు - అఖిలసృష్టి విజ్ఞానామృత రసమూర్తులు (42-45) 2.5. రామో విగ్రహవాన్ ధర్మః (45-52). 2.6. రామదర్శనము - విశ్వేషానుభూతి (52-55) 2.7. భూసకాల దాసాదుల మార్గము - కళాత్మక విశ్లేషణ (55-69) 2.7.1 భావికథా సూచనము (55-62) 2.7.2 పాత్రచిత్రణ (62-69)

3. రామాయణ కల్పవృక్షము - రామదర్శనము (70-93).

3.1. బాలకాండము (71-93)

3.1.1 మాతృమూర్తుల వర్ణన (72-76) 3.1.2. ఇష్టి - వసంతము (76-77) 3.1.3 పాయసము - వెలుగు (77-77) 3.1.4 స్వామి - శార్ఙ్గధనువు (77-79) 3.1.5 రాముని బాల్య క్రీడలు (79-80) 3.1.6 రాముని ఆత్మ సంస్కారము (80-80) 3.1.7. రామునిలో పరమాత్మ తత్వ సూచిక. (80-82) 3.1.8. శివధనుర్భంగము - సీతా సందర్శనము (82-84) 3.1.9. శివధనుర్భంగ ధ్వానము (84-85). 3.1.10. సీతారామకళ్యాణము (85-86). 3.1.11. సీతారాముల దాంపత్యము (86-88). 3.1.12. రామునిలోవైరాగ్యభావన (88-90) 3.1.13. రాముని వాస్తవికులము (90-91). 3.1.14. సీతారాముల అవతార ధర్మ పరిజ్ఞానము (91-93).

3.2. అయోధ్యా కాండము (93-109).

3.2.1. వనగమనము - రాముని భాగస్వామ్యము (94-97) 3.2.2. పట్టాభిషేక భంగము - సీతారాముల స్పందన (97-98) 3.2.3. వనగమనము -

జ్ఞానము వెనుక ఉపాసనగా లక్ష్మణుడు (98-100) 3.2.4. వనగమన ములో రాముని విజ్ఞప్తి (100-101) 3.2.5. సీతారామ లక్ష్మణుల రథారోహణము (101-104) 3.2.6. అరణ్యవాసములో రాముని ఆనందము (104-105) 3.2.7. సీతారాముల లీలలు - రామకథాపర మార్థ సూచన. (105-109).

3.3. అరణ్య కాండము (110-149)

3.3.1. దండకారణ్య ప్రవేశము (181-112) 3.3.2. విరాధ వృత్తాంతము (112-115) 3.3.3. ఋషి శ్రమ సందర్శనము (115-123) 3.3.4. హేమంత వర్ణన - లక్ష్మణుని ప్రబోధము (124-126) 3.3.5. శూర్పణఖ ఆగమనము (126-132) 3.3.6. ఖర దూషణ వధము (132-140) 3.3.7. మాయా మారీచ వృత్తాంతము (140-144) 3.3.8 సీతావియోగము - రాముడు (144-149).

3.4. కిష్కింధా కాండము (150-168).

3.4.1. అవతార మూర్తిగా రాముడు (151-155). 3.4.2. ధర్మమూర్తిగా రాముడు (155-160) 3.4.2.1 సుగ్రీవ సఖ్యము (155-157) 3.4.2.2. వాలివధలో ధర్మ సూక్ష్మములు (157-160). 3.4.3. తత్త్వమూర్తిగా రాముడు (160-168). 3.4.3.1. ఆభరణ దర్శనము - రాముని అనుభూతి (160-162). 3.4.3.4.3.2 శైవ వైష్ణవ తత్త్వ మేళనము (162-164) 3.4.3.3 సీతాన్వేషణలో వానరసేనలు - భ్రమాంశలు. (164-168).

3.5 సుందర కాండము (168-189).

3.5.1. హనుమ అన్వేషణ - రామతత్త్వ దర్శనము (169-178).
3.5.2. సీత చెప్పిన రామతత్త్వ రహస్యములు. (178-182).
3.5.3. రాముని అనుభూతి చిత్రణ (183-189). 3.5.3.1. సీతాన్వేషణ దర్శన వార్తా శ్రవణము (183-186). 3.5.3.2. సముద్ర దర్శనము - రాముని అనుభవము. (186-187). 3.5.3.3. సముద్రుడు - రాముని అభ్యర్థన (187-189.).

3.6. యుద్ధ కాండము (189-208)

3.6.1. హంస - సీతారామ తత్త్వము (190-195). 3.6.2. హంస సందేశము - సీతారావణుల ప్రతిస్పందన (195-197).

3.6.3. రాముడు - అభిషేకము (198-199). 3.6.4. యుద్ధ మూర్ఖుడా రాముడు (199-205). 3.6.5. రామకథా పరమార్థ విచారము (205-208).

4. విభిన్న పాత్రలు - రామ దర్శనము (209-409)

4.1. ఋషిగణము (211-239)

4.1.1. బాలకాండలో ఋషులు. (212-226).

4.1.1.1. ఋష్యశృంగుడు (212-214) 4.1.1.2. వశిష్ఠారుంధతులు (214-217). 4.1.1.3 విశ్వామిత్రుడు (217-221) 4.1.1.4 అహల్యా శాపము (221-223) 4.1.1.5. శతానందుడు (224-224). 4.1.1.6. పరశురాముడు (224-226).

4.1.2 అయోధ్యాకాండలో ఋషులు (226-230).

4.1.2.1. భరద్వాజుడు (226-227). 4.1.2.2. వాల్మీకి (227-228). 4.1.2.3. అత్రి-అనసూయ (228-230).

4.1.3. అరణ్యకాండలో ఋషులు. (230-239).

4.1.3.1. శరభంగుడు (231-231) 4.1.3.2. సుతీక్ష్ణుడు (231-233) 4.1.3.3. శబరి. (232-239).

4.2. అయోధ్యా వాసులు (240-269).

4.2.1. దశరథుడు (241-245). 4.2.2. కౌసల్య (245-248) 4.2.3. సుమిత్ర (248-250). 4.2.4. కైకేయి (251-254). 4.2.5. భరతుడు (254-258) 4.2.6. లక్ష్మణుడు (258-262) 4.2.7. అయోధ్యా ప్రేమలు (262-264). 4.2.8 మంథర (264-266). 4.2.9. సుమంత్రుడు (267-268) 4.2.10 గుహుడు (268-269).

4.3. వానరగణము (270-294).

4.3.1. సుగ్రీవుడు (272-279) 4.3.2. వాలి-తార (279-288) 4.3.3. అంగదుడు (288-291) 4.3.4. జాంబవంతుడు (292-294)

4.4. రాక్షస గణము (295-378).

4.4.1. అకంపనుడు (296-304). 4.4.2. మారీచుడు (304-316) 4.4.3. రావణుడు (317-356). 4.4.4. మండోదరి (356-359)

4.4.5. విభీషణుడు (360-365). 4.4.6. కుంభకర్ణుడు (366-371)
4.4.7. ఇంద్రజిత్తు (372-373) 4.4.8. మకరాక్షుడు (374-375)
4.4.9. తదితరులు (375-378).
4.5. కాపలగ్రస్తులు (379-395).
4.5.1. విరాధుడు (379-385) 4.5.2. కబంధుడు (385-395)
4.6. కల్పాంతజీవులు (396-409).
4.6.1. జటాయువు (397-402) 4.6.2. సంపాతి (403-409).
5. ఉపసంహారము (410-412).
ఆధారగ్రంథసూచిక I - VI.

ప్రథమ ప్రకరణము

ప్రస్తావన

1. ప్ర స్తా వ న

"నాఋషిః కురుతే కావ్యం ఋషిశ్చ కిల దర్శనాత్
విచిత్ర భావ ధర్మాంశ తత్త్వ ప్రజ్ఞా న దర్శనమ్" [1]

ఋషి కాని వాడు కావ్యము ప్రాయుట లేదు. ఋషిత్వము దర్శనమును బట్టి సంప్రాప్తించు లక్షణము. ఋషులు అంతర్ద్రష్టలు. ఆ అంతర్దర్శనము విశేషమైనప్పుడు అతడే కవి యగుచున్నాడు. [2]

హేమచంద్రుని దృష్టిలో లౌకికాలౌకిక వస్తుసందర్శనము కవిలక్షణమనుట స్పష్టము. ఈ దర్శనము యొక్క వర్ణనమే కవిత్వము. రాజశేఖరుడు కావ్యమీమాంసలో నెప్పిన భావయిత్రి, కారయిత్రి శక్తుల సమన్వయము కవితా కారణము. కవి యొక్క దర్శన శక్తి భావయిత్రి. తత్త్వదర్శన శక్తి కారయిత్రి. ఈ రీతిగా కవి యొక్క ప్రతి కావ్యము ఒక దర్శనము.

'దర్శనము' అను పదము 'దృశిర్ ప్రేక్షణే' అను ధాతువునకు 'దృశ్యతే అనేన ఇతి దర్శనమ్' అని కర్మార్థములోను, దృశ్యతే ఇతి దర్శనమ్' అని భావార్థములోను కలిగిన రూపము. కర్మార్థములో చూపునది అనియు, భావార్థములో చూచుట అనియు నర్థము. ఇది దర్శన శబ్ద వ్యుత్పత్తి.

---

1. హేమచంద్రుని కావ్యానుశాసనము.
2. "సతత్త్వ దర్శనాదేవ శాస్త్రేషు పఠితాః కవిః
దర్శనాద్వర్ణనాచ్చాథ రూఢా లోకే కవి శ్రుతిః
తథా మి దర్శనే స్వల్పేపి నిత్యోపయోది కవేర్యశోనో:
నోదితా కవితా లోకే యావజ్జ్ఞాతా న వర్ణనా"-
'కావ్యానుశాసనము'.

ద్రష్ట, దృశ్యము, దర్శనము అను ఈ త్రిపుటి సమ్మేళనమే సంపూర్ణ జ్ఞానము. కవి ద్రష్ట. రామకథ దృశ్యము. తద్గత భావనము, తత్ప్రకాశనము దర్శనము. కవి తానుగ్రా, వివిధ పాత్రల ద్వారా వ్యక్తపరచిన రాముని గూర్చిన మన భావనము రామ దర్శనము. ఇది కర్మార్థమున చెప్పిన అన్వయము.

'దృశ్యమే ఇది దర్శనమే' అనునపుడు ద్రష్ట రాముడు. వివిధ పాత్రలు, ఘట్టములు దృశ్యములు. రాముడు తనతో అనుసంధించిన వివిధ పాత్రలను చూచి పొందిన అనుభవము రాముని యొక్క దర్శనము. ఇది భావార్థమున చెప్పిన అన్వయము. ఈ రెండును ఒకే నాణెము యొక్క రెండు ముఖములు. రెండును మేళవించినపుడే సమగ్రమైన రామ దర్శనము.

1.1 భారతీయ సాహిత్యము- దర్శనము:

'దర్శనము' అను పదము భారతీయ సాహిత్యమున తాత్త్వికార్థమున రూఢమైనది. భారతీయ వాఙ్మయమున వేదములు ప్రథమ సాహిత్యసృష్టి. ఆ వేదముల నుండి బ్రాహ్మణములు, ఆరణ్యకములు, ఉపనిషత్తులు. ఈ వైదిక సాహిత్యమంతయు ఋషి దర్శనములో వ్యక్తమైన పరమాత్మ తత్త్వము యొక్క ఆవిష్కారము. 'దర్శనములు' అనగా పరమాత్మను గూర్చిన విచారణగల తాత్త్వికగ్రంథములుగ వినిని బట్టి ప్రసిద్ధి మేర్పడినది. చెట్టులో, పుట్టలో

వాగులో, వంకలో పరమాత్మను దర్శించిన తాత్వికులు సనాతన భారతీయకవులు, ఋషులు. తాత్వికమైన పునాది అనాదిగ కలదగుట భారతీయత సాహిత్య లక్షణము. ఈ పునాది నుండి వికసించినచో లౌకిక వాఙ్మయసౌధముకూడు.

"అవిజ్ఞాతే పరే తత్వే శాస్త్రాధీతిస్తు నిష్ఫలా
విజ్ఞాతేఽపి పరే తత్వే శాస్త్రాధీతిస్తు నిష్ఫలా" [1]

అని సర్వవిద్యలకు పరమార్థము పరతత్వావగాహనమని భావించిన వారు మన పూర్వులు. భౌతికతనుండి ఆధ్యాత్మికతకు ప్రయాణించుటకు వేసిన నిచ్చెనికలు మన శాస్త్రములు, కళలు. ఈ భౌతిక, ఆధ్యాత్మిక, కళాత్మకమైన సనాతన భారతీయ దృక్పథమునకు ప్రతిబింబములు మన పురాణేతిహాసములు రామాయణ భారత భాగవతములు. ప్రాచీనమైన తాత్త్విక దర్శన లక్షణము వీని యందును ఇట్లు పరంపరాగతముగ సిద్ధించినది.

1.2 వాల్మీకి రామ దర్శనము:

రామాయణము ఈ జాతి నిత్యజీవిత ప్రవంతిలో లీనమై ప్రవహించు మహానది. ఇది వాల్మీకి గిరి సంభవము. రామ సాగర గామిని.[2] నది యొక్క లక్షణము దాని ప్రభవ స్థానమును బట్టియు నుండును. వాల్మీకి ఋషియై కవియైన వాడు. ఋషిగా అంతర్ముఖుడు. కవిగా బహిర్ముఖుడు.

---

1. 'వివేక చూడామణి' - శ్రీ శంకరాచార్యుల వారచితము. ఆత్మజ్ఞాన మవశ్యము - 61 శ్లో.

2. "వాల్మీకి గిరిసంభూతా రామసాగర గామినీ
పునాతి భువనం పుణ్యా రామాయణ మహానదీ" - రామాయణ ప్రశస్తి శ్లోకము.

ఋషు. అంతర దర్శనమున రాముని పరమాత్మగా దర్శించి కావ్య ధర్మమున కథానాయకుడుగ, రసాలంబనముగ తోర్చెను. రామాయణ మహానది తత్త్వము, రసము రెండు పాయలు కలసి సాగిన ప్రవాహము. నదికి గమ్యమైన రామసాగరము ఎంత మనోహరమో అంత గంభీరము. కవి దృష్టిలో రస బ్రహ్మము. ఋషి దృష్టిలో పరబ్రహ్మము. లోకము దృష్టిలో కష్ట సుఖముల కలపోతల కల్లోలము రామసాగరము. ఈ సాగరము లోతునకు పోయిన వారికి తాత్త్విక నిక్షేపములు. బడ్డున నిలచి చూచు వారికి సరసమైన స్పర్శల విందులు. ఇది రామసాగర గామిని యగు వాల్మీకి గిరి సంభవమైన రామాయణ నదీతత్త్వము. "ప్రూత వేదశిఖా సార భూత బుద్ధి, జ్ఞేచితి జ్ఞాన పర్యాప్తమైన మనసు"[1] ఉన్నచో వాల్మీకి వాకు, ఆ వాక్కులోని రవము మనసునకు పట్టును అన్నది విశ్వనాథ వ్యంగ్యముగా ఆంజనేయుని వాగ్విలక్షణతను రాముడు విశ్లేషించుటలో వ్యక్త పరచెను.

పరమ పురుషుడు రాముడుగ అవతరింపగా వేదమే రామాయణమైనది.[2] అఖండ కాల స్వరూపుడై సచ్చిదానంద స్వరూపమైన పరమాత్మ ద్విధా విభక్తమై సీతారాముల రూపమున అవతరించిన గాథ రామాయణము.

1. రా.క - కిష్కింధ - పూర్వ - 8వ పు॥
2. "వేదవేద్యో పరే పుంసి జాతే దశరథాత్మజే
వేదః ప్రాచేతసాదాసీత్ సాక్షాద్రామాయణాత్మనా".

ఆర్షకవి దర్శనమున సీతారాముల మూలతత్త్వము, అవతార తత్త్వము రెండును సోపపత్తికముగా నిరూపించినది. వేదము పరమాత్మను ప్రతిపాదింపగా, కావ్యము మానవుడైన రాముని ప్రతిపాదించినది. కావున లౌకికాలౌకికముల సమన్వయము లేనిదే రామకథ సంపూర్ణముగా అవగతము కాదు. ఈ లక్షణమును బట్టి రామకథలో మూడర్థములు తుచ్ఛముగ గ్రహింపవలెను. 1. లౌకికార్థము 2. పరమార్థము 3. కావ్యార్థము. లౌకికార్థము కథానుబంధి. అక్కడ రాముడు రాముడే. సీత సీతయే. పరమార్థమున ఈ రాముడు విష్ణువు. సీత లక్ష్మీదేవి. వీరు పరమాత్మ యొక్క రెండు భాగములు. ఈ రెండింటికి అర్థము సమాజముగా, సమన్వయించునట్లుగా చేయుట కవి ప్రతిభాసిద్ధము. ఈ అర్థములన్నియున్నను వానిని అలంక్రృతమైన శబ్దార్థమయము చేసి వ్యంజకతా లక్షణ విశిష్టము చేయుట కావ్యార్థము. ఇది రసోన్ముఖము. లౌకికము జీవిత వాస్తవ. పరము తత్త్వ ప్రతిపాదకము. తత్త్వము, లౌకము, శసము కావ్య ధర్మమునే మేళవించి జగద్ధితమైన మహా వాఙ్మయమునకు మూలమైన రామాయణమును ప్రభవించినది.

రామకథలో ఋష్యశృంగుడు, వశిష్ఠుడు, విశ్వామిత్రుడు, గౌతముడు, అగస్త్యుడు, శబరి, వసుమంతుడు ఇత్యాదులు పరమార్థ ద్రష్టలు. దశరథుడు, కౌసల్య వంటి వారు లౌకికమైన మాయలోని వారు. ఈ

దశరథులకు రాముడు బ్రహ్మము. కౌసల్యాదులకు రక్తసంబంధము. బాంధవ అనుబంధము. రావణునికి, రామునికి వైరబంధము. సీతారాముల వియోగము లౌకికము. పరమార్థమున వారికి కాలముచేత, దేశముచేత వియోగము లేదు. అవతారములలో వారు నిత్య పురుషులు. అంతర్గము పూర్ణతత్వము.

సాహిత్యము సంఘజీవన ప్రతిబింబము. రామాయణము ఆదృష్టితో సమాజదర్శనము. కావ్యదృష్టిలో రామాయణము రసదర్శనము. సమాజములో అనేక అనుబంధములకు కేంద్రముగా రాముడు - అతని చుట్టును అల్లి కొన్న పాత్రల అనుబంధములు, అనుభూతుల ప్రదర్శనమున రామాయణము మానవాయనము. రమణీయ రసాయనము. దేశకాల పాత్రల అనుబంధములలో భగవంతుడు చిన్న చిన్న రసములకు ఆలంబనమైనను పరమాత్మగ అందరికి అందించు అనుభవమెక్కడే. లౌకికమైన అనుభూతి ఖండము. అలౌకికమైన అనుభూతి అఖండము. ఇట్లు దైవము యొక్క మానుషరూపమైన అయనము యొక్క విశ్లేషణము రామాయణము. వాల్మీకి రామకథ ఇన్ని కోణములలో దర్శింపవలసిన కథ.

1.3 ఇతర రామాయణములు - రామాయణ కల్పవృక్షము:

నాటినుండి నేటివరకు రామకథ కవుల కలములలో క్రొత్త మెరుపులు చిమ్ముచు ఆవిష్కరింపబడుచుండే

యున్నది. ఎందఱో రామాయణములు వ్రాసిరి. అందఱికి మూలము వాల్మీకి రామాయణమే. సంస్కృతమున భాస, కాళిదాస, భవభూతి, దిఙ్నాగ, మురారి- ఇత్యాది మహా కవులెందరో దృశ్య, శ్రవ్య కావ్యాది వివిధ ప్రక్రియలలో రామాయణ కథాను సంధానము చేసిరి. వారు వాల్మీకి రాముని, రామకథను లక్ష్యముగా చేసికొని తాముపొందిన అనుభూతిని కావ్యరూపమున వర్ణించిరి. ఎందరు వ్రాసినను రామకథ నవనవమగనే యున్నది. తెలుగులో ప్రసిద్ధముగ రంగనాథ రామాయణము, భాస్కర రామాయణము, మొల్ల రామాయణము, గోపీనాథ రామాయణము, ద్విపద రామాయణము మున్నగునవెన్నియో కలవు. ఇవి కాక జానపదుల పాటులున్నవి. గ్రంథములకెక్కని కథలున్నవి. ఈ జాతి సంస్కృతి ప్రవాహములో రామకథా ఘట్టములు నిత్యజీవితమున మనకు ఆనందమును, లోకజ్ఞతను, సదసద్వివేకమును ఉద్బోధించుచున్నవి. ప్రతి రామాయణ కవియు తనదైన ఒకదృష్టిని రామకథాదర్శనమున ప్రసరింపజేయుచునే యుండెను.

॥ ఒకే వస్తువు పలుపురిచే పలువిధములఁ జూడఁబడినను అందరికీ సోదరించిన సత్యము రాముని వేదవేద్యత్వము, లౌకిక మానవ ఆదర్శము, జీవితమాధుర్యము, సత్యము అనంతమునైన జ్ఞాన స్వరూపము. మార్గములనేకములు కాని గమ్యమొక్కటే యన్నట్లైనది. మార్గ

మలలో అలంకారములు, కల్పనలు, భాషలు, శైలులు, నేర్పులు, ఛందో విచ్ఛిత్తులు, గద్యపద్యసరణులు భిన్నములు. ఆయా కవుల ప్రతిభానుసరణములు. "కవి ప్రతిభలోన నుండును కావ్యగత శతాంశముల యందు లోంబడియైన పాళ్ళు .." అని విశ్వనాథ చెప్పిన మాట సకల అలంకారిక సమ్మతమైనది. ఆధునిక యుగమున వెలసిన రామాయణములలో విశ్వనాథ సత్యనారాయణగారి రామాయణ కల్పవృక్షము ఒక విశిష్టరచన.

ఆయన తన ప్రతిభచే రామకథను ఆధునిక సమాజమునకు ఆహ్లాదయమగునట్లు వివిధ కవితా చమత్కృతులచే రమణీయమొనర్చెను. వాల్మీకి వ్యాదయమునే విశ్వనాథ గ్రహించెనుగాని భావమును యథాతథముగ అనువదించలేదు. కల్పనలను ఎంత విస్తృతముగ చేసెనో, అంతగా వాల్మీకి పాత్రల పరమార్థమును రసోన్ముఖముగ, విలక్షణతతో తీర్చెను. ఇందు నవ కథాదృష్టిని మించి రసము వేయిరెట్లు నొప్పి.[2] వాల్మీకి కథ భూమికగా ఆయన నాటిన కల్పవృక్షము ఆ భూమిలోని సారములోనే పెంచబడి శాఖోపశాఖలుగా విస్తరించి ఋతువు ఋతువున, మారుచున్న కాలమున ఎప్పటి కప్పుడు క్రొత్త పంటలనే అందించుటకు సమర్థమైనది. ఈ నాడు విశ్వనాథ కల్పవృక్షమునకు నవీన

1&2 రా.క. బాల - అవతారిక - 5 పు॥

సిద్ధాంతములను, పాశ్చాత్య కవితా రీతులను సమన్వయించి వ్యాఖ్యానించుచున్న పలువురు ఆంధ్ర, ఆంధ్ర, సంస్కృత పండితులు సుతోహాతు క్రొత్త క్రొత్త ఫలములనే పొందుచున్నారు. రుచులనే గ్రోలుచున్నారు. రసములనే ఆస్వాదించుచున్నారు. ఇది అతిశయోక్తి కాదు. ॥

4. విశ్వనాథ వ్యక్తిత్వము – దార్శనిక దృక్పథము:

॥ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు జన్మతే మానవుడు. అత్మతే ఋషి. క్రీ.శ. ఇంవశతాబ్దిలో వినతై సంవత్సరములు ప్రాచ్య పాశ్చాత్య వాఙ్మయ ప్రభావితుడైన కవి. ఋియన అధునాతనులలో సనాతనుడు. సనాతనులలో అధునాతనుడు. ఆధునికాంధ్ర సాహిత్య ప్రక్రియలలో పట్టిన దెల్ల బంగారముగ మలచిన పరుస వేది. ఆధ్యాత్మికతను అంతర్లీన మొనర్చుకొనిన దార్శనికుడు. వైజ్ఞానిక, కళాత్మక, తాత్త్విక దృక్పథసారమును తనలో నిమిడ్చుకొన్న ప్రతిభామూర్తి. ఆయన సకల సాహిత్యసృష్టి ఈ త్రివేణుల సంగమము. ఇట్టి దార్శనికుని కలమునుండి వెలువడిన ఆధునికేతిహాసము రామాయణ కల్పవృక్షము.

ఆర్ష సంప్రదాయాభిమాని యగు ఈ కవి 'నాథ కథ' (రామకథ) ఇహపర సాధకము కావలెనను కాంక్షతో కల్పవృక్షమును తీర్చెను. విశ్వనాథ వారి సాహిత్య మనస్తత్త్వ లక్షణములను సూత్రీకరించుచు 'విమర్శిని' సంపాదకులు వీరిది 'దర్శన స్థాయి' మనస్తత్త్వ

మని వేరొకనిది.' అరవిందులు చెప్పినట్లు 'ఇట్టి మనస్తత్వము కలవారికి వైందవ పురాణ గాథల పట్ల ఆదరాభిమానాలధికంగా ఉంటూయి. ఈ వైందవ పురాణ గాథల్లో అభివ్యాప్తమైన విమూర్తులే వారి జీవనము.'[2] 'పురాణ విజ్ఞానమంతయు అనాది సాంఘిక మైత్ర, తాత్త్వికాది సర్వ సాంస్కృతిక విషయ వాసనా వాసితము. దీనికి అడుగు పొరలలో జగదుత్పత్తి వైతుకమైన స్త్రీ పుంస యోగ భావమున్నది."[3] అని వివరించిరి. ఇట్టి లక్షణములు గల రచన దర్శన స్థాయి మనస్తత్వము కల రచయితలనే ఆకర్షించును. వారు ఏ రచనచేసినను ఆ లక్షణములన్నియు అందు ప్రతిఫలించును. విశ్వనాథ వారి సకల సాహిత్య సృష్టికి మూలసూత్రమిదియే. 'కవి యెన్ని గ్రంథాలు వ్రాసినా అతని ఆత్మలక్షణమే భిన్న శిల్పాలలో వ్యక్తమగు' నని చెప్పును శ్రీ కుమార భారతి విశ్వనాథలో ఆ ఆత్మలక్షణము భారతీయ సనాతన ఆత్మ ద్రవ్యమని వేరొకనిది.[4]

విశ్వనాథ వాఙ్మయ వికాసమును గూర్చి జాగృతి సంపాదకులు 'ఆ సంస్కారం భారతీయం. ఆ తత్వం భారతీయం. ఆయన ఆస్తికుడు. ఆయన

1. విమర్శిని - విశ్వనాథ వాఙ్మయ జీవిత విశేష సంచిక - 13, 14 పుటలు
2. - వైది - అరవిందుల లేఖానామము. పు 13, 14.
3. విమర్శిని - విశ్వనాథ వాఙ్మయ జీవిత విశేష సంచిక పు 15.
4. 'విశ్వనాథ సాహిత్యసూత్రం' - కుమార భారతి - సాహితి డిసెంబర్ 1971. వ్యాసము

ధార్మికుడు. ఆయన సనాతనుడు. ఆయన ఆధునికుడు. వానిని వక్కొణిస్తుంది ఆయన వాఙ్మయం"[1] అని పల్కిన పలుకులు ఆయన సనాతన భారతీయ సంస్కృతి సంప్ర దాయాభిమానమునకు దర్పణములు. "ఎప్పటికప్పుడు క్రొత్త మార్గాలను తొక్కుతూ రచనా ప్రక్రియలలోవైవిధ్యం, వినూత్నత్వం నిరూపిస్తూనే సనాతనము, ఆధునికమైనట్టి వైదిక సంస్కృతిని మూల భూతముగ చేసి తన ఊహాలను పెంచి, రచనలు సాగించు"[2] నను శ్రీ భరతశర్మగారు ఆయన అధునాతనత అని సనాతనతను వ్యాఖ్యానించిరి.

విశ్వనాథ వారి ఈ సనాతన సంప్రదాయాభిమాన మైన దర్శన స్థాయి మనస్తత్వమును స్త్రీ పుంస మోగ భావము మూల సూత్రముగ గల రామకథ విశేషముగ ఆకర్షించినది. 'కట్టుకథ లైహికమా! పరమా!' యని చేసిన తండ్రి బోధకు[3] ఆర్ష ధర్మాసక్తమైన జీవుని వేదన తోడై ఈ ఐహిక బంధములను విప్పుకథగా 'ఆద్యంతాలై చను జీవ లక్షణము సంహరించు' కొనుటకు రామాయణ కల్పవృక్షము అవతరించినది.[4]

---

1. 'మన ఆస్థాన కవి - విశ్వనాథ సత్యనారాయణ' - భరతశర్మగారి వ్యాస (వాఙ్మయజీవితసమీక్ష) మునకు సంపాదకుల మాట - అక్టోబర్, 1970.
2. " పేరాల భరతశర్మ - జాగృతి 22-10-1970
3. రా. క - బాల - అవతారిక - పగ్గ.
4. రా. క - యుద్ధ - ఉపసంహరణ - 412 పు॥

1.5 కల్పవృక్షము - 'ముని ఋణము తీర్చు' రచన:

విశ్వనాథ తండ్రి ఆజ్ఞను పాలించుటకే కాదు. 'ముని ఋణము తీర్చుటకును ఈ కావ్యము రచింతు'[1] నని పలికెను. ముని ఋణము తీర్చుట అనగా వాల్మీకి అనుశీలమునకు భాష్యమును రచించుట.. "ఒకండే కార్యమే సేయు దివ్యమతి నేదో మాట వాక్రుచ్చుఁ తా నొకఁడా చేసిన చెప్పినట్టి జనుఁడే యూహం బవర్తిల్లెడా నికి నిష్పక్షపము గాఁగఁ జూడవలెఁ గానో వీ యధేచ్ఛాను వా దక సిద్ధాంతములందుఁ బొన్నిన యథార్థిబందుఁ గన్పించునే"[2] వాల్మీకి రామకథకు తన అనువాద సరణిని విశ్వనాథ ఈ పద్యమున వ్యాఖ్యానించె నన్పించును. దివ్యమతిని రామకథను వాక్రుచ్చిన వాడు వాల్మీకి. ఆ రచన మాధార మున అతని భావనా మార్గమును పసికట్టి తద్గతయథార్థమును దర్శించిన వాడు విశ్వనాథ. 'బహిస్సౌందర్యదృష్టి రసికత సూక్ష్మ పరిశీలనా నిరాదర'[3] యని భావించిన విశ్వనాథ వాల్మీకి కావ్య బహిస్సౌందర్య సీమల నధిగమించి, అంతస్సౌందర్యమును తాను దర్శించి పాఠకులకు సాక్షాత్కరింప చేసెను. రామాయణ కావ్యానుశీలకులలో విశ్వనాథ విశిష్టత ఇదియే. రామకథలోని లౌకికాలౌకికతత్త్వములను విశ్లేషించుచు రామకథకు కవితాత్మకమైన విమర్శ

---

1. రా.క- బాల- అవతారిక - 34 పద్యం
2. రా.క- అరణ్య- మారీచ - 166 పద్యం
3. " - 313 వ "
4.

సమగ్ర కల్పవృక్షమును వీర్చుట ఈ కవి విదగ్ధత.

కల్పవృక్షమను నామమే ఒక దివ్య సౌరభ సంసూచకము. ఈ నామము వెనుక కవి ఔపనిషద విజ్ఞానమును ఔపనిషదవిజ్ఞానము తొంగి చూచును.[1] ఇది ఊర్ధ్వమూలము, అధఃశ్శాఖము నైన లక్షణము. 'సచ్చిదానందములే స్కంధత్రయమ్ము గానున్న ఒక చెట్టుగాని చెట్టు'[2] అని, 'నారాయణి మూలమౌ తరువు'[3] అని కవియే అటునటు ఈ వృక్ష లక్షణమును విస్పష్టమొనర్చెను. రామాయణ కల్పవృక్షము కావ్యానందమున పండ్లు, పూవులు, రసములు, తేనెలు చిలుకును. కావ్య పర్యాలోచనమున వృక్ష వికాసమునకు, పరిణతికి ఆస్పదమైన తత్త్వ బీజము చూపును. కల్పవృక్షము విలక్షణమైన తత్త్వ కవిత్వ లక్షణ లక్షితమైనది. వాల్మీకి రామాయణ మంతయు పైకి రస భావాలంకార సుందరమహా కావ్యముగ భాసించి, లోపల నిగూఢ తత్త్వమునెంత లోతునకు పోగల్గిన అంత లోతునకు కొనిపోవును. విశ్వనాథ మనకు అట్టి పథ ప్రదర్శకుడు.

లంకలో సీతను చూచిన వానుమ అనుకొన్న మాటలు విశ్వనాథ రామదర్శన పథమునకు వ్యాఖ్యానమ

---

1. "ఊర్ధ్వమూలో వ్యవాక్శాఖ ఏషోఽశ్వత్థ స్సనాతనః' - కఠోపనిషత్- II.iii-1శ్లో॥
2. రా.క- బాల- అవతార- 551 పు॥
3. రా.క- యుద్ధ- నిస్సంశయ- 161 పు॥

పాయములు.

సీ॥ "మాత్రదేవీ సమాజ్ఞా తీర్థ సుస్నాత | వినతాతనూజుండు వేల్పు మువ్వో
కనుగొన్న యట్లుగా, గనుగొంటి జానకీ, దేవి గవేషణా తీర్థ ఫలమధి
పరమ యోజ్ఞేకులు నిర్జర మహీ చంద్రోవ | తారంబు గాయత్రీ
గనుగొన్న యట్లుగా గనుగొంటి జానకీ | దేవి స్రోరఘురామ దత్త్వమూర్తి
సీ॥ కవి మహర్షి తపోర్చిచే క్రాగి క్రాగి, సర్వ వేజం ఫలంబు పదంబు
జూచినట్లుగ, జూచితి శ్లోకి జాతం, జాతి తార్ణంబు జన్మలు రసంబు తుదకు
ధీనిసంఘటింప" |

గవేషణ ఫలముగ వస్తులబ్ధి వలన భౌతిక మైన తృప్తి. గాయత్రీ స్వరూపిణిగ తత్త్వలబ్ధి వలన ఆధ్యాత్మికమైన తృప్తి. కవి తపం ఫలమైన రసమూర్తిగ కళాత్మకమైన తృప్తి. సీతారాముల సందర్శనమున కవి అనుభవించిన ఆనందము ఈ త్రిసుఖాత్మకమైనది. ఇదియే వాల్మీకి హృదయమునకు అస్థలైన ఆవిష్కారము.

1. <u>కల్పవృక్షము — భక్తిరచన:</u>

విశ్వనాథ తన కల్పవృక్షమును 'భక్తి రచన'[2] గా పేర్కొనిరి. ఈ భక్తిరచన అన్నమాట తెలుసుల పుణ్యపేటి[3] యగు పోతన భాగవతమును స్మరింప చేయును. ఆయన భాగవతము భక్తిరచన. 'ఆతడె తోడు గల్గినను అచ్చముగా కలకండ లచ్చులు బోతలు పోసి యుండెడిమి పోతన గారి విధాన' అని

1. కా. క- సుందర - ఉషః - 52 పు॥
2. "తలచిన రామునే తల చెద నేనును నా భక్తిరచనలు నావి నావే" = అవతారిక - పు॥ 5.
3. కా. క- బాల - అవతారిక - 29 పు॥

విశ్వనాథ వారు కొడాలి ఆంజనేయుని స్మరించుచు అన్న మాటలు[1] వారికి పోతన రచనపై గల అభిమానమును వ్యక్తపరచును. రచనా రీతిలో భక్తి రస తరంగితము లగు అంతరంగముల ఆవిష్కారములో కల్పవృక్షకవి పోతన గారి సరసన నిలువ దగిన వాడు. ప్రతి పాత్ర యొక్క ఆవేదనలో పోతన లీనమైనట్లే విశ్వనాథయు లీనమై రాముని దర్శించును. ఆయన వలెనే ఈయన యు మోక్షలబ్ధికై కావ్యమును రచించెను. 'శ్రీ మంజూషిక భక్త రక్షణ కళా శ్రీ చుంచువు'[2] అనుచు ఆరంభించి "ఆద్యంబై చను జీవలక్షణము సంహారంబు గావింపవే" అని కావ్యమును ముగించుటలో "శ్రీ కైవల్య పదంబు చేరుటకునై చింతించెదన్ లోక రక్షాకారంభకు భక్త పాలన కళా సంరంభకున్"[4] అన్న పోతన గారి ఎదలోని కదలికలు వినిపింపక పోవు.

ఈ భక్తి బీజము నుండి ఉద్భవించిన దగుటచే కల్పవృక్షమున రామదర్శనములో కవిలో, పాత్రలలో రామభక్తి సామ్రాజ్యమొచ్చిన మహిమ భావుల అనుభూతి గాఢత్వము అడుగడుగున దర్శనమిచ్చును. 'జాగ్రదవస్థ నేమి యన స్వప్న సుషుప్తుల, గూడ'[5] వాల్మీకి రాముని

1. రా.క. బాల - అవతారిక - 24 పు॥
2. " - 1 పు॥
3. రా.క. యుద్ధ - ఉపసంహారము - 412 పు॥
4. పోతన భాగవతము - పీఠిక - 1వ పు॥
5. రా.క. అవతారిక - 6 పు॥.

భావించి భావించి తన్మయుడైన ఈ భక్తకవి రాముని త్రికాలాబాధ్యము, త్రిగుణాతీతమునగు పరబ్రహ్మముగా దర్శించెను. విశ్వనాథ వారి వివిధ పాత్రల యందును ఈ భక్తి భావ బంధురత కన్పించును. అదిమే వానిలో సూతనత్వము.

"And every character in my Ramayana is a new creation of mine. Ravana is a new creation. My Ravana is not the Ravana of other Ramayanas. He is a great Bhakta of Goddess Durga."[1] అని విశ్వనాథ వారే తమ పాత్రల రామదర్శన వైలక్షణ్యమును సూచించిరి. వాల్మీకిని అనుసరించుచునే రామదర్శన పథమున తన మౌలిక ముద్రను నిల్పిరి రామాయణ కల్పవృక్షములలో, ప్రశ్నలలో విశ్వనాథ విలక్షణత. ఆయన రచన కొఱకు రచన చేసిన వాడు కాదు. రామచంద్రుని కొఱకు తన కవితను నైవేద్యము పెట్టిన వాడు. రాముడు తన సుందెలలో కూర్చొని రామకథను వ్రాయించెనన్న ప్రత్యేయము గలవాడు. రామకథ వ్రాయుటలో తనమనోధర్మము అదుపుతప్పి ఆవేశములో పరుసు తోయునని ఆ ఆవేశమును అదుపున పెట్టి[2] మని ఈ రాముడే

1. విమర్శిని- విశ్వనాథ వాఙ్మయ జీవిత విశేష సంచిక లో ప్రచురితమైన A.S. Raman విశ్వనాథతో జరిపిన సంభాషణలోని పుట - 86.
2. రా. కం. బాల - అవతారిక - 6. పు

అర్థించుట ఆయనకు రామునితో గల అనుబంధపు లోతు లను చూపును. ఆయన సృష్టిలోని ప్రతి పాత్ర రసస్ఫోరమై రామ దర్శనమున ఆయన లోని గాఢమైన అనుభూతిని జోడించుకొని కంట నీరు పెట్టించును.

వాల్మీకి సీతారాముల జీవితమున ప్రదర్శించి నవి కొన్ని ఘట్టములే. అటువంటివి మరికొన్ని ఘట్టములు విశ్వనాథ తన అనుభూతిలో దర్శించి పరవశించును. రసవంతములైన ఆ రామకథా ఘట్టములలో వాల్మీకి రామకథ కొంచెముగ, విశ్వనాథ నూహసన్నివేశ ఆవిష్కారము ఘనముగ నుండును.

ఈ ప్రతిభాచక్షువు యొక్క కల్పనలలో నుండి కవితో, పాత్రలతో కలసి మనము పొందవలసిన అనుభూతికి మార్గము నన్వేషించుటయే ఈ ప్రయత్నము. ఏతన్మార్గదర్శకము కల్పవృక్షమువందలినవ్వబడ్డ బ్రహ్మమే.

"లాసై, జూచిన నేది కల్లనో వ్యాదంతఃప్రేమి తప్పిలిన
ట్లై వేకున ఘటియిల్ల, నేయుటకునై యత్నించు నాదియు
క్తానం బా వచియింపఁగా బడిన దాభారంబునా వీవు
త్తానం జూచిన ---- సౌందర్యం బసవ్యక్తమో"[1]

కవి అనుభూతి అక్షర రూపమున ఆవిష్కృతమగును. ఈ వాక్యాలు ఆధారముగ పాఠకుడు

1. రా.క - అరణ్య - మోహ - 258 పు॥.

భావించినచో కవి పొందిన అనుభూతిని పొందగలడు.
అతడే సహృదయుడు. విశ్వనాథ కావ్య వాక్యాలలో
ఆవిష్కృతమైన రామ దర్శన జన్యమైన ఆనందము
ఆ వాక్యాల ఆధారముగ విశదీభూతమైన మనో
ముకురమున భావించినపుడు మనము కూడ ఆ ఆనం
దమునకు చేరువ అయినదుము. ఇట్టి కవి సహృదయుల
మేళనములోనే సరస్వతి సంపూర్ణ తత్త్వము ఆవి
ష్కృతమగును. ఇందులకు అభినవ సప్త పాదాచార్యులే
ప్రమాణము. అదియే ఆనంద వర్ధనము.
"సరస్వతీ స్వతంత్రా కవి సహృదయాభ్యాం విజయతే"

ద్వితీయప్రకరణము

రామాయణ కల్పవృక్షము

– రామకథాభాష్యము.

2. రామాయణ కల్పవృక్షము - రామకథా భాష్యము

" భాస కాళిదాస భవభూతి దిఙ్నాగులకు ఁ బ్రిశస్త వాగ్విలక్షణుడు మురారిభట్టునకును రామకథా భాష్యకారులకును మోడ్పుకై ఘటిం. చి[1]

విశ్వనాథ తన కల్పవృక్షమును ఆరంభించెను. విశ్వనాథ కవిగా, విమర్శకుడుగా ఈ కావ్యమును రచించెను. సృజన, విమర్శ రెండును ఏకముఖముగ ప్రవహించిన రచన కల్పవృక్షము. ఇది రామకథకు సృజనాత్మక భాష్యము. "నేను వాల్మీకి రామాయణానికి భాష్యం వ్రాశాను. నా రామాయణం అనువాదం కాదు."[2] అని ఆయన తన రామాయణమును గూర్చి విశ్లేషించిరి.

వాల్మీకి రామాయణములోని ఔపనిషదిక తత్త్వమే భాష్యములుగ మతత్రయ వ్యాఖ్యానములు సోపిందరాచేత, మధ్వాచార్య తీర్థీయ, తిలకాదులు సాగినవి. కథాత్మక వ్యాఖ్యానములుగ, భాస, కాళిదాస, భవభూతి, దిఙ్నాగుల రచనలు సాగినవి. వీనిలో కూడ తాత్త్వికత అంతర్లీనముకాక పోదు. తాత్త్విక వ్యాఖ్యానమునకు, రస ప్రధానమైన కాళిదాసాదుల మార్గమునకు సమన్వయ మార్గము విశ్వనాథ కల్పవృక్షము. ఇందులకే శ్రీ జి.వి. సుబ్రహ్మణ్యం గారు ' రామాయణం ఒక మహా కావ్యంగానే కాదు.

1. కా.క - బాల - అవతారిక - 30 పు.
2. 'నేను - నా రచనా స్వరూపం' - విశ్వనాథ సత్యనారాయణ 'విమర్శ' విశ్వనాథ వాఙ్మయ జీవిత విశేష సంచిక - పు॥ 44.

ఒక మహా మంత్రంగా, తాత్త్విక దర్శనంగా భారతీయుల చేత భావింపబడి రూపొందింపబడింది. వాల్మీకి తరువాతి రామాయణాలన్నీ మూలానికి కళాత్మకంగా, తాత్త్వికంగా వ్యాఖ్యానం చేస్తూ వచ్చాయి. అధ్యాత్మ రామాయణాదులూ, రామాయణ రూపకావ్యాలూ అటువంటివే. .... విశ్వనాథ ఈ సంప్రదాయ ధారను కూడా సమన్వయించారు కల్పవృక్షంలో" [1] అని.

విశ్వనాథ రాముని త్రిగుణాతీతమైన పరబ్రహ్మ మీద దర్శించి తదనుగుణమైన కల్పనలూనారు. వాను వేర్వేరు రామకథా భాష్యకారుల మాటలలో రసవంతమైన రమణీయమైన కల్పనలూనారు. "నేను నా రామాయణ మున ప్రదర్శించిన కవితా శిల్పరహస్యములను వాల్మీకి నుండియు, సంస్కృత నాటక కర్తల నుండియు గ్రహించియుంటిని. ... నారచనలలో నాదైన యొక ప్రత్యేక విధానమున్నది. నిశితముగా పరిశీలించినగాని దానిని గుర్తించుట కష్టము. ఏలయన నది వేదస్మృతి భాషా తత్త్వ మహాభాష్యతత్త్వ ములతో సమ్మిళితమై యుండును." [2]

"సాహిత్య దృష్టితో చూచిన నేను దానినొక వివరణముగ కాని తత్త్వగర్భరచనగా కాని సుందర కథా కావ్యముగ

---

1. 'రామాయణ కల్పవృక్షం' - డా॥ జి. వి. సుబ్రహ్మణ్యం. 'విశ్వనాథ సారస్వత' గ్రంథంలోని వ్యాసం - పుట. 282.
2. "కవిసమ్రాట్ విశ్వనాథ" - దివాకర్ల వేంకటావధాని - పు॥ 263, 264.

కాని వ్రాసియుండలేదు. నేను రసము కొఱకు వ్రాసితిని."[1]
అను విశ్వనాథ వారి పలుకులు రస తత్త్వ సమ్మోహితమైన కల్పవృక్ష రచనాశైలికి నిదర్శనములు. ఈ సంసారము కాకుత్స్థుడౌ స్వామి గాథను ద్వైతాద్వైత మార్గములలో తోర్పు కొంత వరకు వాల్మీకి ఋణము తీర్చుకొన్నదనినారు విశ్వనాథ.[2] తానును అట్లే ఉపనిషన్నిరూపితమైన రామ తత్త్వమును వ్యాఖ్యానించుచు రామకథను రచించుటలో వలని ఋణము కొంతకు కొంత తీర్చుచూచితి.

ఉపనిషత్తులలోని రామతత్త్వమును గూర్చి వివరించి ఆ పిమ్మట విశ్వనాథ వ్యాఖ్యానమును గూర్చి తిలకించుదము.

2.1 రామ తత్త్వము - ఉపనిషత్తులు :

'రామ ఏవ పరం బ్రహ్మ రామ ఏవ పరంతపా'
అని ఉపనిషద్వాణి. రామ శబ్దము పరబ్రహ్మవాచకము.

"రమన్తే యోగినేఽనన్తే నిత్యానందే చిదాత్మని
ఇతి రామ పదేనాఽసౌ పరం బ్రహ్మాభిధీయతే
చిన్మయస్యాఽద్వితీయస్య నిష్కలస్యాశరీరిణః
ఉపాసకానాం కార్యార్థం బ్రహ్మణోరూపకల్పనా
రూపస్థానాం దేవతానాం పుంస్త్రీగాస్త్రాదికల్పనా"[3]

---

1. "కవిసమ్రాట్ విశ్వనాథ" - దివాకర్ల వేంకటావధాని పు॥ 263-264.
2. రా.క - బాల - అవతారిక - 33 పు॥
3. అథర్వణీయ రామతాపిన్యుపనిషత్తు - ప్రథమోఽపనిషత్.

యోగులు నిత్యము దహరాకాశమున ఏ ఆనందమునందు రమించుచున్నారో ఆ ఆనందము - ఆ పరబ్రహ్మమే రామ తత్త్వము. ఒకే పరబ్రహ్మము ద్విధాకృతమైన తత్త్వము సీతారామ తత్త్వము. వారి అయనమే శ్రీమద్రామాయణము. రామస్య అయనమ్ రామాయాః అయనమ్ రామాయణమ్.

బ్రహ్మము అనగా ఒక వెలుగు.

"యదాదిత్యగతం తేజో జగద్భాసయతేఽఖిలమ్
యచ్చంద్రమసి యచ్చాగ్నౌ తత్తేజో విద్ధి మామకమ్" [1]

"న తత్ర సూర్యో భాతి న చంద్ర తారకం
నేమా విద్యుతో భాన్తి కుతోఽయమగ్నిః
తమేవ భాన్తమనుభాతి సర్వం
తస్య భాసా సర్వమిదం విభాతి" [2]

అనిన వెలుగు. వెలుగులకు వెలుగు. ఈ సకలసృష్టి తదధీనమై నడుచుచున్నది.

ఇట్టి సర్వశక్తిమంతమైన వెలుగు చీకటిని ఛేదించుటకు చేసిన పయనము శ్రీమద్రామాయణము. 'అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయా అమృతమశ్నుతే' [3] అవిద్యావరణములో మున్న జీవులకు తన స్పర్శచే అమృత తత్త్వమును సిద్ధింపచేసిన జ్ఞానము యొక్క ప్రయాణము శ్రీమద్రామాయణము. ఈ అయనము లోని అనేకఘట్టా

1. భగవద్గీత - పురుషోత్తమ ప్రాప్తియోగము - 12 శ్లో॥.
2. కఠోపనిషత్ - II - ii - 15 శ్లో॥.
3. ఈశోపనిషత్ - 22 శ్లో॥

ములు రామాయణము నందలి వివిధ సన్నివేశములు, పాత్రల అనుబంధములు.

తాత్త్వికముగ రామ నామము, ఓం కారము అభిన్నములు. రాముడు ప్రణవ స్వరూపుడు. ప్రణవము ఛందములకు ఆది.[1] రామ నామము ర, అ, మ అను మూడు అక్షరముల సంపుటి. ఇందు 'ర' కారము పరమాత్మ, 'అ' కారము లక్ష్మి లేక మాయ, 'మ' కారము జీవుడు.[2]

ఓం కారమునకును అర్థమిట్లే చెప్పబడినది.

"అకారేణోచ్యతే విష్ణుః సర్వలోకైక నాయకః
ఉకారేణోచ్యతే లక్ష్మీ మకారో జీవ వాచకః" [3]

ఓంకారము అనగా ప్రణవమే. ప్రణవము యొక్కయు ణమే రామాయణము. శ్రీరామ, సీతా లక్ష్మణులు మువ్వురును 'రామ' శబ్దమున, ఓం కారమున ఇమిడియున్నారు. ప్రణవము నందలి నాదము ధనుస్సు. కనుక రామాయణము సీతాలక్ష్మణ సమేతమైన కోదండ రాముని అయనము. ఈ నాలుగు శక్తులను ఏకమైన తత్త్వమే రామ తత్త్వము.

సూర్య చంద్రాగ్ని తేజములు మూడును రామనామమున గలవు. ర కారము అగ్ని బీజము. ఇది శుభాశుభ

---

1. ప్రణవము ఛందములకే ఆది. రాముడు వేదములకే వేద్యుడు. వేదములన్నియు ఓంకార తత్త్వమును వివరించుట సాధనములే.

2&3 రామోపాసనా సర్వస్వము - కుందుర్తి వేంకటనరసయ్య పు॥ 4.

కర్మలను, మనో మాలిన్యములను భస్మమొనర్చును. 'ర' కారము సూర్య బీజాక్షరము. సర్వ వేద ప్రకాశకము. వ్యాధియమున గల అజ్ఞానాంధ కారమును హరించును. 'మ' కారము చంద్ర బీజాక్షరము. అమృతమయము. ఆధి భౌతిక, ఆధ్యాత్మిక, ఆధిదైవిక తాపములను హరించి చిత్త శాంతిని కలిగించును.[1]

'అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా' అను నట్లు తన వెలుగు తన దర్శన స్పర్శములచే తనను స్మరించు వారిలో జ్ఞాన జ్యోతిని నింపును. రామాయణమున మునులలో అనేకులు, రాక్షసులలో మారీచుడు, పాపస్త్రీలలో విరాధ, కబంధులు రామ ప్రభావమున మనో మాలిన్య క్షాళనము చేసికొనిన జీవులు. రావణుని వంటి వారు అజ్ఞానమును హరింప చేసికొనినవారు. శునుమ వంటి వారు ఆ చంద్ర కళను ప్రసన్నము చేసి కొని అమృతత్వమును ఆస్వాదించిన వారు.

యజుర్వేదీయ తారసారోపనిషత్తునందు బీజాక్షరము నారాయణ అష్టాక్షరికి సూక్ష్మరూపమున ఇట్లు వివరింపబడినది.

---

1. రకారేనల బీజం స్యాత్ మే సర్వో బాధవాదయః
కృత్వామనోమలం, సర్వం భస్మ కర్తృ శుభాశుభమ్
ఆకారో భాను బీజం స్యాత్ సర్వ వేద ప్రకాశకః
హారత్యేవ సదిత్యాద్యా విద్యా వ్యాధయో తమః
మకార శ్చంద్ర బీజం స్యాత్ సదంబు పరిపూరణమ్
త్రితాపం హారతే నిత్యం శీతలత్వం కరోతి చ
రామోపాస నా సర్వస్వము-పు 2.8.29.

"ఓం ఇత్యేతదక్షరం పరం బ్రహ్మ తదేవాపాసితవ్యమ్
ఏవమేవ సూక్ష్మాష్టాక్షరం భవతి చంద్ర స్థుతీయాక్షరో
అకారః ప్రథమాక్షరో భవతి ఉకారో ద్వితీయాక్షరో
మకార స్తృతీయాక్షరో భవతి చంద్ర స్థురీయాక్షరో భవతి
నాదః పంచమాక్షరో భవతి కలా షష్ఠాక్షరోభవతి భవతి
కలాతీతా సప్తమాక్షరో భవతి తత్పర శ్చాష్టమాక్షరో భవతి
తారకత్వా త్తారకో భవతి తదేవ తారకం బ్రహ్మేత్యుం విద్ధి
తదేవాపాసితవ్యం అత్రైతే శ్లోకా భవన్తి;
అకారాదభవత్ బ్రహ్మా జాంబవాన్ ఇతి సంజ్ఞకః
ఉకారాక్షర సంభూత ఉపేంద్రో వాలి నాయకః
మకారాక్షర సంభూత శ్శివస్తు వానుమాన్ స్మృతః
చంద్రురీశ్వర సంజ్ఞస్తు శత్రుఘ్న శ్చక్ర రాట్స్మృయమ్
నాదో మమ ప్రభుర్జ్ఞేయో భరత స్సంఖ నామకః
కలాయాః పురుష స్సాక్షాత్ లక్ష్మణో ధరణీధరః
కలాతీతా భగవతీ సత్యాయం సీతేతి సంజ్ఞితా
తత్పరః పరమాత్మా చ శ్రీరామః పురుషోత్తమః
ఇమ మేత్యేతదక్షరమేతం సర్వం తస్యోపవ్యాఖ్యానమే" [1]

ఇది రామాయణ సర్వస్వమును వ్యాఖ్యానించు టకు వీలైన తారకమంత్రము. సీతారామ లక్ష్మణ భరత శత్రుఘ్నులందరు ఒకే వెలుగులోని రేకలు. సీతారామ

---

1. యజుర్వేదీయ తారసారోపనిషత్తు- అష్టోత్తర శతోపనిషదుల గ్రంథమునుండి ఉద్ధృతము- పు॥ 881-883.

తత్సీమ వానుమ సుగ్రీవ జాంబ వంమలతో కూడి అవ్వలి పెనుచీకటిని హరించును. సీత తనవద్ద లేకున్నను రాముని ప్రతుకు సాగినదీవ అది లక్ష్మణుని వలనే. 'లక్ష్మణో లక్ష్మీ వర్ధనః' అని వాల్మీకి పలుమారు ప్రయోగించును. రాముడు సకలుడు అనగా ఎన్నడు లక్ష్మణుని వీడని వాడు. అయోధ్యయందేమి అడవి యందేమి రామ లక్ష్మణుల జంట విడివడక యుండుటయే రహస్యమిదియే.

రామాయణము బాలకాండము నుండి కిష్కింధా కాండము వరకు ఈ శక్తుల సమాహారము కొరకైన ప్రయత్నము. అన్ని శక్తులు ఏకమగుట అనగా తారక మంత్రము సంపూర్ణ స్మార్తమంతమగుట. విష్ణువు చతుర్ధా విభక్తమై అయోధ్యయందవతరించెను. వెలుగు యొక్క వేరొక భాగము మిధిలలోనున్నది. విశ్వామిత్రుడు ఈ రెండింటిని సంధాన పరచెను. బాలకాండయందు ఈ సమీకరణము సంపూర్ణమైనది.

రామావతారమున వనమునండైనను, పురమునండైనను రాముడే సర్వరక్షకుడు. లోకపాలకుడు. అందువలన ఈ వెలుగులోని ఒక భాగము అయోధ్యా పాలన రూప ధర్మరక్షణకై అచటనే యున్నది. అది భరత శత్రుఘ్నుల రూపము. సీతా లక్ష్మణోపేతమైన రామతేజము దుష్ట శిక్షణార్థమై అడవులకు

బయలుదేరినది. ఇది అయోధ్యాకాండము.

అరణ్యకాండము నందలి ఋషిమండలము తేజోమండలము. జ్ఞానమండలము. సూర్యమండలము. ఆదిత్యహృదయ మంత్రమునకు ఋషియగు అగస్త్యుని ప్రభావముచే జాజ్వల్యమైన పై వెలుగు రాక్షససంహార కాండకు నాంది పలికినది.

కిష్కింధాకాండలో సూర్యశిష్యుడైన హనుమ ద్వారా సూర్యసూతియగు సుగ్రీవుని కలసి జాంబవంతునితో పరిపూర్ణమై లంక దిక్కుగా పయనించి సర్వరాక్షససంహార సమర్థకమైనది ఈ వెలుగు.

సుందరకాండ యందలి సీత లంకలో వెన్నెల కురిసిన "శ్రీమూర్తి". ఆ వెన్నెలలో స్నానమొనర్చిన పవిత్రుడు రామదూత. అఖండమైన సచ్చిదానంద స్వరూపమును, అవిభక్తమైన పరబ్రహ్మతత్త్వమును వ్యాఖ్యానించిన కాండ సుందరకాండ.

యుద్ధకాండలో ఈ వెలుగు ఆదిత్యహృదయమంత్రాధిదైవతమై సహస్ర సూర్యవిభాసితమై రావణుని తమస్సును హరించి లంకనుండి అయోధ్యకు మరలినది.

ఇట్లు రామాయణ మంతయు వెలుగు యొక్క కథగా నున్నది. ఈ తేజస్సులన్నియు ఏకమగుటకే 'కలాతీత' యగు సీత పురుషోత్తమునికి దూరమైనది. 'పరా' రూపిణి యగు సీత అరణ్యకాండలో 'పశ్యంతి'-

తన కేమియు తెలియనట్లు చూచుచు మిన్నకుండినది. రావణు నికి లొంగినది. 'మధ్యమా వైఖరీ రూపా' - కృష్ణుండు లోకమే వైఖరీ రూప. ఇదియె విశ్వోద్భవకూటస్థ. కృష్ణుండు లేక వాగ్విభవుడు మానుష, సు - స్థిరుడు సీతాతత్త్వమయొక్క వైఖరీ రూపముల వంటి వారని తోచును. ఆమె తప్పుకొన్నను ఆమె శక్తులు రాముని వద్దనే యున్నవి. లలితా మహా మంత్ర ప్రమేయగు ఉగస్సృష్టి దివ్యశక్తులు రాముని యండుండగా సీత రామునికి దూరమగునటేమి? ఈ తేజః పుండములన్నియు పురుషోత్తమై రావణ సంహార సమర్థములైనవి.

ఇది మతత్రయ వ్యాఖ్యాన పరంపరలో తాత్త్వికార్థ సంభరితమగు రామాయణమును అవగాహన చెయనర్హుకొను పద్ధతి. కల్పవృక్షమున అడుగడుగున ఈ తత్త్వము వ్యాఖ్యా తమైనది. ఈ దృష్టితో రామకథను 'సాధకథ'గా ఉర్శిం చిన వాడు కావ్యనవే విశ్వనాథ తన కల్పవృక్షమును వెలు సును సేవించుచు ఆరంభించును.

2.2 కల్పవృక్షము - రామతత్త్వము :

కల్పవృక్ష కావ్యాది పద్యము వెలుగు చిట్లు

---

1. "పరా ప్రత్యక్షిలీ రూపా పశ్యంతీ పరదేవతా
మధ్యమా వైఖరీ రూపా భక్తమానస హంసికా"
"శ్రీమదాక్ష్ణోవ కూటైక స్వరూప ముఖ పంకజా" - లలితా సహస్ర నామావళి.

2. 'సాధకథ' అనగా జనసామాన్యుని కథ యని చెప్పవచ్చును. 'కథలన్నిం చికి నాథమయి మన్నది. కథా నాథమే సాధకథ - సాధ మాని పలే: ఉది కథా సాధం కావటంలో హేతువు ఉది సాధువు, సత్ కావటమే" అని శ్రీ కోవెల సంపత్కుమారాచార్యులు గారు విశ్వనాథ సాహిత్య విపంచిలో వివరించిరి. పు" 243.

ప్రస్తుతించును.

"శ్రీ మంజూషిక భక్తరక్షణా కళా శ్రీ చుంచు వానంద వల్లీ మంజు ప్రసవంబు చిద్ఘన ప్రాతేయాంచుపుక్ మోక్షల క్ష్మీ మాణిక్య వినూత్న మేచల కటాక్షీ భూత నీహార రుక్ శ్రీ మంతం బై పొల్పు వెల్గు నాకాఁడే నేపింతు విఘ్నేశ్వరా!"[1]

"ఆనంద వల్లీ మంజు ప్రసవ" మనుటలో ఇది ఉపనిషద్బోధి వికాస మొనర్చు వెలుగు. మోక్షమును కరతలామలక మొనరించు వెలుగు. ఈ వెలుగు నిష్కల పర బ్రహ్మము. తన కావ్య నాయకుఁడైన శ్రీరామ చంద్రుడు ఈ వెలుగు. "ఆత్మనిత్యమ్మో కాలాద్యవచ్ఛిన్న మ్మో సచ్చిదానంద సంపచ్ఛయమ్మో అద్వితీయమ్మో నిత్య మపరిణామ ప్రాప్త మపరిమేయమ్మో ది యుచ్యతేవివి"[2] అని వర్ణింపబడిన ఆత్మ స్వరూపుడు. ఆత్మతో అభిన్నమైన ఆది మునులందరు ఈ వెలుగును సృష్టించు చునే యుందురు. ఆ వెలుగే ఒక కళగా ఈ అవతార మున పండ్రెండు కాలమున అయోధ్యలో అవతరించి భక్తరక్షణార్థమై పయనించినది. ఈ కథయే నిష్కల బ్రహ్మము యొక్క సకలమైన కథ యైనది. అద్వైత దర్శనములో ఈ పరమార్థమే యిట్లు వ్యాఖ్యాతమైనది.

"సచ్చిదానందములన్ సంధ త్రయమ్మో సుర్తు గానున్న యొక
చెట్టుగాని చెట్టు

---

1. రా.క - బాల- అవతారిక - 1 ప॥
2. రా.క - బాల - ఇష్టి - 1 ప॥

పంచ భూతములను పంచశాఖలు సాగి మైమరుగుణంబులు
నవఘళించి
పంచేంద్రియాఖ్య శిఖరే దిగి యవ్వాని మొదలుల విషయ
మున్ మొలకలెత్తి
బుద్ధితము మనసును బొల్పు నమర్పగలి విషమేంద్రియములకు
కేళ్ళ పాలి
శ్రీ॥ యొక మహాగాథ పెంచిన యొక్కడైన చెట్టుగాని చెట్టు
తదమ్మ జగి వెలుసున
కంజలించెద నేను నారాయణునకు రామచంద్రునకు
రఘురామునకును.' [1]

రామ పదము పోకుటలోనే 'ఉపల వ్యాదయ విధి ఉపనిషద్విధాన మొలికి' తోచిన వెలుస ఇది. ఈ వెలుసు ఈ అవతారములో ఒక మహాగాథ పెంచినది. ఆ గాథ శాశ్వతకథ మైనది. ఇందులోని సత్ చిత్ ఆనందములు సీతారామ లక్ష్మణులు. మువ్వురును రామ తత్త్వములో భాగములు. రాముడు 'సచ్చిదానందమున్ సంధత్రయము గానున్న చెట్టు' అనుటలో అంతరార్థమిదియే.

విశ్వనాథ కావ్యారంభ పద్యములో ఈ వెలుసును 'శ్రీమంజూషిక' అనుటలో ధ్వనింపజేసిన అనేక మహత్వములలో ఇదియు ఒకటి. 'శ్రీ' అను అక్షరమునందే ఈ మూడు తత్త్వములు అంతర్భవించును. 'శ' కారము ఆనంద వాచకము. శేష తేజో వాచకము. ఈ కారము పరమేశ్వరీ వాచకము.[2] సీతారాము

1. రా.క- బాల- ఉపోద్ఘా- 551 పు॥
2. 'శకారః ఆనంద వాచకః శేషః తేజో వాచకః
ఈకారః పరమేశ్వరీ వాచకః' - సౌందర్యలహరికి లాక్షణికులైన
ధరపండితుల వ్యాఖ్య- 32 పుట

తత్త్వమును నిత్యము అవిష్కరించుకొను తేజస్స్వరూపము లక్ష్మణుడు. ఇది యోగులకు సాధ్యము. విశ్వనాథ లక్ష్మణుని యోగిగ చిత్రించును. ఆదిశేషుని అవతార ముగ ఆధ్యంతము ఆయా సందర్భములందు వర్ణించును. అతడు యోగవిద్యకు ప్రతీక. ఈ దంపతులిరువురి ఆనందగ్రంథి లక్ష్మణునిలో కన్పట్టును. సీతారాముల అవిభక్తమైన తత్త్వమును అవగతమొనర్చుటకు తోడ్పడు యోగవిద్య అతడు. యోగవిద్యా మూల భూతమైన కుండలిని పామె. లక్ష్మణుడు ఆదిశేషుని అవతార మనుటలో ఈ యోగవిద్యా వేత్రృత నిగూఢమైన రహస్యముగ విశ్వనాథ పలుతావుల వ్యాఖ్యానించును. లక్ష్మణుని మైత్రి వలనకే తనకు రాముడు వశుడైనాడని వానుమ అనుట కూడ ఈ తత్త్వమునకు ప్రతీక. "రాముడు మద్భక్తవశుడు లక్ష్మణదేవు మైత్రిచే"[1] వానుమ యెరిగి. యోగము ద్వారా తాను సీతారామ తత్త్వమును దర్శించెను. ఈ యోగమునకు, లక్ష్మణునకు అభేద ప్రతిపత్తిగ చెప్పును. సీతా రామ తత్త్వము యొక్క అనుసంధానమైన యోగము లక్ష్మణుని తత్త్వము.

ఈ రహస్యము అగస్త్యుని ఆశ్రమమువద్ద నున్న ముని దర్శనము లోనను వ్యాఖ్యానితము. సీతా రామలక్ష్మణులను చూచి అతడు అగస్త్యునికి ఇట్లు

1. రా.క- సుందర- దివా- 296 పు

వర్ణించును.

శ్లో॥ "ఆకాశమునను౦డి అవతరించిన నవాషాఢ నీలాంభోద సన్ని
దశరథరాజు పుత్రకుఁడట, సంజకెంజాయ క్రమ్మిన శ్యామూర్తి
యొక్కఁడు, నిలుచున్నే యుర్విలోని నుండి బంగరు బొమ్మ సీతజలదమూర్తి
నొకఁ డసిచాన, మదుజ్జ్వల భ్రూధిప్తివేచి యవసరంబు లేచిన కరణి నొప్పు
భీకరనిశుంభోద్ధతుండు వేదోక్తనర యేమి ఆత్మనామం వేచి యుండి
బులిన వృద్ధావని పేరు
డిపుడు వారి నామంబుల నేను చెప్పితినికదా యన నవ్వి రమ్మని మే మాని" [1]

'ఆకాశస్తల్లింగాత్' [2] అను బ్రహ్మసూత్ర మార్గ
మున రాముని ఆకాశ స్వరూపునిగ దర్శించినాడు ఋషి
సీత ఉర్విలో నుండి లేచిన బంగరు బొమ్మ. ఆమె
వేరణ్మయి. ప్రధ్వీతత్త్వము. రాముడు ఆకాశతత్త్వము.
ఇరువురికి సంధాతయను జలదమూర్తి లక్ష్మణుడు.
'మదుజ్జ్వల భ్రూదీప్తి' యని ముని యనుటలో తాను
యోగిమై నిత్యము సమస్తారమున దర్శించు వెలుగు
ఈ మూడు మూర్తులై వచ్చినవనుట. వారి నామములు
లేవి యనిన 'నేను చెప్పితినికదా!' అని ముని అనెనట.
ఋగ్వేద ప్రోక్తమైన దార్వా ప్రధ్వీతత్త్వమే సీతారామ
తత్త్వము. వారు వియోగ మెరుగని ఒక్కవెలుగు

1. రా.క- అరణ్య- దశవర్ష- 329 పు
2. బ్రహ్మ సూత్రములు- 1 పా.- 1 అధి- 1 సూత్ర.

యొక్క మూర్తులు.

"ఈ యుద్ధభూమియందు విడదీయగ యశక్యమంచు నట్టి వెలివి
వెలివియగు
కాయమ్మును జీవముతో, బాయఁగఁ జేసికొను వ్యర్థ భావన కాకన్" 1

అనుచు మానుమ ఈ అద్వైత దాంపత్య రహస్యమును వ్యాఖ్యానించును. సీతారాముల వలెనే రామలక్ష్మణులు కూడ వియోగ మెరుగని ద్వంద్వము. అది ద్వంద్వము కాదు. ఒకే తత్త్వము. 'మేదినీ సుత యందు రమించు స్వామి లక్ష్మణుడు స్వామిలి ముక్క సూక్ష్మమిద్ది' 2 అని మానుమ అనుట ఈ తత్త్వవిష్కారమునకే.

లక్ష్మణుడు రావణుని అజ్ఞానమును గూర్చి/-

"జానకి వేరు చేసినది చాలక నన్నును వేఱు సేయగా
జానవు డేంచుచుండె నతి దారుణ మంతకు మించి
నాస్తికుం
డైన నధర్మ్ముడైనఁ, బరమార్థ రహస్య విదూరుడైనను
న్నై నిను నన్ను వేర్పరచు చెన్నడు కానిది మేర్పరించు
చున్" 3

అనుటలో కూడ ఈ విషయమే స్పష్టపడును.

యుద్ధకాండమునందు అగ్ని ప్రవేశము చేయబోవు సీతాదేవి చెప్పిన చివరి రహస్యము

"ఇరువురము నొక వెలుసున
చెరి సగమును, దిశి నెఱుఁగు శివుఁ డొకరుండే

---

1. రా.క - సుందర - పరరాత్ర - 69 ప॥
2. " - దివా - 295 ప॥
3. రా.క - యుద్ధ - నిస్సంశయ - 274 ప॥

పురుషుడవే వైవిధ్యమవి నీవే
గతివనుగా నైతి ....[1]

ఈ ముప్పురు కలసి రావణ సంహారార్థము చేసిన అయనము శ్రీమద్రామాయణము. 'రామ' అను నక్షరములు సీతారామ లక్ష్మణ భరత్ శత్రుఘ్న సమాహారమనుటకు విశ్వనాథ వ్యాఖ్యానము ఈ రూపు దిద్దుకొన్నది.

ఈ వెలుసు సకలమైనపుడు బ్రహ్మ విష్ణు శివాత్మకమై ప్రవర్తిల్లును. జ్ఞాన దృష్టి లేని వ్యక్తులు ఈ మూడును వేర్వేరు మూర్తులుగ గ్రహింతురు కాని ఒక వెలుసులోని మూర్తులుగ చూడ జాలరు.

"కైలాసాచల సానువాసము వృషస్కంధాగ్ర సంస్థాయిత
త్రైలోక్యాచల కన్యకా కుచతటీ పర్యంక నిద్రాసతం
లీలాగ్రే జటా తటీ ఘటిత నాకౌక స్సరిత్సంపదే
వేలంకాశిత వేది వానకు వెలుంగక్షింమ వీవేశ్వరా![2]"

వెలుసు సకలమైనపుడు దానికి నివాసము, వాహనము, నిద్ర, అలంకారము, రూపము మున్నగునవి వెప్పుడుము. ఆ నివాసము కైలాసమైనచో అతడు శివుడు. క్షీర సాగరమన్నచో అతడు విష్ణువు. సత్యలోకమన్నచో అతడు బ్రహ్మ. సృష్టి స్థితి లయ ధర్మా

1. రా.క.- యుద్ధ- ఉపసంహారం- 176పద్యం
2. రా.క.- బాల- అవతారిక- 2పద్యం

మనము నిర్వికించుటలో ఈ వెలుగు బ్రహ్మ విష్ణు మహేశ్వర రూపమును చున్నది. ఈ పరమాత్మ భాగములే సరస్వతీ లక్ష్మీ పార్వతులను చున్నవి. వేదతత్త్వమైన ఒక్క వెలుగు యొక్క కిరణములే ఈ మూర్తులు.

"శ్రీ వాణీ గిరిజా శ్రితాయ జగతీ వక్షోముఖాంభోజ లోకానాం స్థితి మావవంతి వివిధా స్త్రీ పుంస యోనీర్ష్వవామ్
యే వేదత్రయ మూర్తయ స్త్రిపురుషా సంపూజితా వాదృతా
ర్ష్యాయుస్సు: పురుషోత్తమాఖ్ము జభవ శ్శ్రేకంధరా శ్రేయసే" 1

అని సన్నిధి గారు చెప్పిన రహస్యమిదియే. స్త్రీ పురుష యోగము నందిన వేదత్రయ మూర్తులు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు. వారిలోని శక్తులకు ప్రతీకలే వాణీ లక్ష్మీ గిరిజలు.

విశ్వనాథ ఈ మూడు తత్త్వములు ఏకమైన మూర్తిగా శ్రీరాముని చిత్రించి వాల్మీకికి వ్యాఖ్యాన మిగ ఆయా ఘట్టములను తీర్చును.

"స్వామి నీదు పాదమ్ములు పడయజాల దహిల విన్నాఁడు
దానవేవయ్యఁ గూడ
వారి వార బ్రహ్మమయ మయి యర్ధ చంద్ర చూడము
వెలుంగు నాసంటు-చూడలేఁ" 2

---

1. శ్రీ మదాంధ్ర మహా భారతము - ఆదిపర్వము - 1 వ్రాసి
2. రా. క - బాల - అవతారిక - 3 వ పద్యము

అనుటలో తాను తీర్చిన వెలుగు మాయా బ్రహ్మమయమని ఆదిలోనే పరిచయ మొనర్చును. ఈ తత్త్వమును విశ్వనాథ ఏక పథకము ప్రకారము ఆవిష్కరించినట్లు తోచును. తొలి రెండు కాండలలో ప్రధానముగ ప్రకృతి పురుషుల అవతరణ విశిష్టత, సీతారాముల దాంపత్య పరమార్థము, అవతార స్వరూప నైపథ్యము ధ్వనింపుచు వర్ణించును. అరణ్య, కిష్కింధా కాండలు ప్రధానముగ నైవ తత్త్వముగ రాముని ప్రదర్శించును. సుందర, యుద్ధ కాండలలో మాయా బ్రహ్మమయమైన తేజముగ సీతారాము తత్త్వమును చిత్రించును. ఇవి ఆయా ఘట్టములందు వివరింపబడును.

బాలకాండాది సప్త కాండల పారాయణ క్రమము బ్రహ్మాండ పురాణము నందు సూచితమైనది.[1]

విశ్వనాథ ఈ సంప్రదాయమును కూడ మనసు నందుంచు కొనెనా అనిపించును.

"కాకపక్షధరం దేవం వనమాలా విభూషితమ్
శ్రీరామం బాలకం ధ్యాయేత్ బాలకాండే మునీశ్వర"

బాలకాండయందు బాలుడగు రాముని ధ్యానింపవలెను. విశ్వనాథ రాముని శైశవదశలోని సన్నివేశములను మృదు అంగమముగ వర్ణించును. ఇందు రాముని వైష్ణవాంశమే

1. 'శ్రీమద్రామాయణ సంప్రదాయార్థ సంగ్రహాం' అను శీర్షికతో వావిళ్ళవారు ప్రచురించిన వాల్మీకి చతుష్టయ సహితమే శ్రీమద్రామాయణ పీఠికా భాసమునుండి స్వీకృతము.

అధికముగ స్మరించుము.

"సీతాదేవీ యుతం వీరం సర్వాభరణ భూషితమ్
సీతాపతిం హరిం ధ్యాయేత్ అయోధ్యాకాండ ఉత్తమే"

అయోధ్యాకాండలో సీతాదేవి ప్రాధాన్యము సూచితమగుచున్నది. వాల్మీకమున నిసూధమగనున్న ఈ తత్త్వము కల్పవృక్షమున సీతారామ అక్ష్మణుల వనగమన సందర్భమున స్పష్టమగ వ్యాఖ్యాతమైనది.

"జటిలం చీరవసనం దండకారణ్యే వాసినమ్
మునివేషధరం ధ్యాయే ఆరణ్యాకాండ ఉత్తమే"

"సుగ్రీవాది యుతం శ్రీశం భస్మాంగావృత మీశ్వరమ్
మహేశ్వర సమం ధ్యాయే త్కిష్కింధా కాండ ఉత్తమే".

జటిలుడనగా శివుడనవచ్చును. ఈ రెండు కాండలయందును శ్రీరాముని శైవతత్త్వవిష్ణ్వీశ్వరము కల్పవృక్షమున కనవచ్చును.

"చంద్రబింబ సమాకారం వాంఛితార్థ ప్రదాయకమ్
హనుమత్సేవితం ధ్యాయేత సుందర కాండ ఉత్తమే"

చంద్రబింబ సమాకారమనులలో శ్రీ విద్యాతత్త్వము వ్యాప్తి. వాల్మీకి సుందరకాండలో సీతా స్వరూపమును చంద్ర వర్ణనలో స్మరింపచేయుము. సీతాన్వేషణను చంద్ర ప్రకాశమునలో వర్ణించును. విశ్వేసాధ్యయు హనుమ యోగమును వర్ణించి, అతడు యోగము ద్వారా సీతారాముల అభేద ప్రతిపత్తిని భావించి యోగుల సమస్వారమున

దర్శించు వెలుగుగా వారి తత్త్వమును కనుగొనెనని సుందరకాండ యందు వానిని అన్వేషణలో నిరూపించుము.

"రావణాది నివాసాకారం శ్రీశరుద్రాది సేవితమ్
సీతాదేవీ యువం యూద్ధే రామం ధ్యాయేద్ధృదంబుజే"

రావణాది రాక్షస సంహారకుడు శ్రీశరుద్రాది సేవితుడు. ఈ త్రిగుణాతీతమైన సేవాయుతమైన వెలుగును యుద్ధకాండలో ధ్యానింప వలెను. యుద్ధ కాండలో విశ్వనాథ వారి వారబ్రహ్మ మయమైన తేజముగ రామ తత్త్వమును రావణ పాత్ర ద్వారా విశ్లేషించును.

"నా సేవింపు శివుండు గాక శివుఁడున్నాఁ డొక్క డుచ్చంపుఁ దే
జై సంవ్యాప్త జగత్త్రయంబుగను వాడల్వీయసుండై సునా
యాసం బూప్ప మహేయసుండసున తానా తేజు..." 1

"ఇతనికి దేవికిం దనరు నింతటి భేదము సూత్ర భావనా
తతముగ దేవియే యితఁడు తానగు నన్నివధింప బ్రహ్మసం
గతముగ బిడ్డికాఁ దాని వికారము నందలి తేజమూచున
-చ్యుతుఁడును దాను దేవియు త్రిశూలియు నందఁ డనైన నేమి నన్" 2

వాల్మీకి రాముని పరబ్రహ్మ తత్త్వమునకు
విశ్వనాథ కావించిన విశ్లేషణ మిది. ఇది ఆయోధ్యాకాండ ములందు విశ్వనాథ రామదర్శనము ననుశీలించుటలో విశదీకరింపబడును.

2.3 కల్పవృక్షము - శ్రీవిద్యాపేటిక :

'శ్రీ మంజూషిక' అనగా శ్రీవిద్యాపేటిక. కల్పవృక్షము శ్రీవిద్యాపేటిక. ఇందు సీత శ్రీదేవి

---

1. రా.క. యుద్ధ - కుంభకర్ణ - 158 పు
2. " - నిస్సంశయ - 386 పు

తత్త్వమని విశ్వనాథ వారే కంఠోక్తిగా పలుసభలలో చెప్పిరి. వారి దృష్టిలో శివ శ్రీమాత. "ఏకం సత్ విప్రా బహుధా వదన్తి"అను అద్వైత పరబ్రహ్మ తత్త్వముతో పాటు, ఆ పరమాత్మలో ప్రభేద కలకు హేతువైన శక్తిగా శివ తత్త్వము విశ్లేషణీయమనుచుండును. శివిద్యలో పదునారవ కళ 'శ్రీ' యనబడును. విశ్వనాథ బాలకాండము నుండియు శివను శ్రీతత్త్వమున నిరూపించుచు వచ్చిరి. వారి దృష్టిలో అద్వైతమునకు, శివిద్యకు అభేద ప్రతిపత్తి. కనుక చెండింటిని ఉపపోషించుచు వచ్చిరి. "అద్వైత మతాదులట్లులుంచి శివిద్యయందు పరమేశ్వరి తాపే బ్రహ్మోపదార్థ కల్పకాలు. సృష్టికి పరమేశ్వరుని కంటె నామె మూలహేతువు. అందుకనియే వాల్మీకి రామాయణమును "సీతాయాశ్చరితం మహత్" అన్నాడు. ఈ రహస్యమే కల్ప వృక్షమునందు మాటి మాటికి నెప్పబడును. --- యుద్ధ కాండములో పరమేశ్వరి యొక్క మహా స్వరూపము వివరింప బడును." [2]

"ఈ అద్వైత విద్యకు శివిద్యకు నెట్లు పోసగును? రెండు నొకటియే. ఇది మంత్ర శాస్త్రము లేని రహస్యము" [3] అను విశ్వనాథ వారి మాటలు ఈ విశేషమును సూచించునవే.

'షోడశీ కలానామ శకార-రేఫ- ఈకార బిందుర్యంతో మంత్రః
ఏవమ్భూతస్య బీజస్య నామ శ్రీవిద్యేతి' - శ్రీ లాల్గుడి లక్ష్మీధరపం
డితులు- సౌందర్యలహరి వారి 32 శ్లోక వ్యాఖ్య.

[2] కల్పవృక్ష రహస్యములు- శ్రీ విశ్వనాథ సత్యనారాయణ- పు॥150.

[3] -వైఖరి- -పుట-153.

బాలకాండయందు శ్రీరాముని వైకాన్సభావమునకు బీజము వేసి 'జ్ఞానీతు ఆత్మైవ మే మతమ్' అను తత్త్వజ్ఞానమున్న జ్ఞానిగ, బ్రహ్మమునకు ఉపనిషద్దనువట్లుగ అద్వైత సిద్ధాంతమును వెప్పుటతో పాటు సీత సర్వ సమర్థురాలను శ్రీరామస్నేహమునకు బీజము వేసినాడు విశ్వనాథ.

"తనకుం జాలదా సీత? నీ విభవ సౌందర్య సంపూర్ణ జీవిని నన్నే మన్నించును గాక మెల్లపుడు తన్నుం జూచుకోలేదా? చూడను వాంఛింపదు వాంఛరాద యది కూడన్ నీ ప్రభామాత్రమే" అని అరుంధతి రామునికి సీతయు బోధలో భూమకొరకే యిమిడి యున్నది.[1] బ్రహ్మమను ఆంతర వస్తువు వీడిన సంకల్పము నందు సర్వము సీతయే నిండి యున్నదను 'ఈ కల్పితమైన మోహమును చీకటి చిన్ని దివ్వెవై శిల్పపు వెల్గు గాంగ విరచింతువు నా హృదయాంతరంబునన్"[2] అను శ్రీరాముని మాటులలో లౌకికముగ వారి ఉదాత్త ప్రణయముతో పాటు 'సంకల్ప సంభవా స్థాన' యగు సీత శ్రీదేవీ తత్త్వమును వ్యంస్నేము.

సుందరకాండ యందు సీతాన్వేషణ సందర్భమందలి చంద్ర వర్ణన సీత శ్రీదేవీ తత్త్వప్రతిపాదకమని పండితవాక్కు- కల్పవృక్షము ఈ తత్త్వమునకు భాస్నేమగనే ఆ ఘట్టములు తీర్చును. "యోగి హృదయ సీమ కొప్పారు సచ్చిదా, నంద రేఖ యెప్పు డలరి యుండు"[3]

---

1. రా.క. బాల- కళ్యాణ- 245పు
2. ,, - 266పు.
3. రా.క. సుందర- పూర్వరాత్ర - 379 పు.

అశోకవనమునందు ఆదేవి శోభలు అంతట పరివ్యాప్తములైనవి.
"కోరి లక్ష్మీనడుమ కూర్చున్న యట్లుగా, శోభ తాల్చినట్లు అశోకవనము
లలిత లలితమైన లావణ్య శోభచే, నొప్పుచున్న ప్రౌఢ యువతి వోలె"[1]
ఈ లలిత లలితమైన లావణ్యశోభ "మహాలావణ్యశేవధిం"[2]
అని వర్ణింపబడిన లలితాదేవి దివ్య.

రావణ సంహారమునకు దేవ సమర్థురాలయ్యేటి
రాముని కార్యము కావున దానిని అతని చేతనే చెల్లింప
చేసినదట.
"ఏమియు లేదునాని ప్రభువే యిటకుం జనుదెంచి దానవ
శ్రీమడియింపగా వలయు, చిత్తమునందలి మోహవశ్యమే
నీమలినంపునేల దశకాయుండైన రాముని కప్రతిష్ఠయా
స్వామియు నింత యల్పమున, జాలక పోయిన యట్లు చేయుటలే"[3]
"నా రాముడు" లని విన్నపాల్ల ఈ తత్త్వమునే యిట్లు వ్యాఖ్యా
నించిరి.
"త్రిగుణాత్మకమైన సృష్టి త్రిమూర్త్యాత్మక హేమవై నడుచు
చున్నది. ఇది వేదము నందలి శవస్సేము. రావణుఁడు తాను
వేద పండితుఁడై శివభక్తుఁడై శాక్తేయుఁడై యీ వేద రహ
స్యేమును మార్చగల నను కొన్నాడు. అట్టి వానిని వధించుట
గుణత్రయాతీతమైన శక్తి యొక్క వాంఛ. ఆ రావణుని
రాముఁడు దేవతల బాధ లొలగించుటకు చంపును. ఇద్దరి

---

1. రా.క. సుందర- పరరాత్ర- 36 ప॥
2. లలితా సహస్ర నామములు
3. రామా.క. సుందర - ఉషః - 231 ప॥

మేమువులు వేఱువేఱే. రావణుని రాముని చేత చంపించవలయును. శక్తి తాను చంపగలదు. రావణుడు చిష్ణువును కాదను నున్నాడు కదా! విష్ణువు యొక్క అవతారమైన రాముని చేత చంపించ వలయును. ఈ ప్రతము సక్తిదికాదు. వేదార్థగతమైన మహాశక్తివిది. వేద తత్వాకృతియైన వైదేహిది. వేద ధర్మ స్థాపన వారాయుసరిదియు. ఈమె ఆయుసరిలో లేదు. కాని తాను ఆమహాశక్తి స్వరూపిణి. అందుచేత రామాయణము. ఇవి యన్నియు సూక్ష్మ సూక్ష్మమైన రహస్యములు.--- దాని యొక్క సూక్ష్మములు రామాయణ మును నందు కథలో, కథ చెప్పెడి శిల్పములో, వారి వారి మాటులలో వాల్మీకి చాల రహస్య మున దాని యుంచినాడు. కథ వేఱు. దాని యందు రమించుట వేఱు. భక్తి వేఱు. సూక్ష్మమైన తత్వము తెలుంగుట వేఱు."[1]

ఇట్టి సూక్ష్మ తత్వ రహస్యములను వ్యాఖ్యానించుము కల్పవృక్షమును రచించుటలో విశ్వనాథ మతత్రయ వ్యాఖ్యా తల మార్గమున రామకథకు భాష్యకారుడైనాడు.

2.4 సీతారామ లక్ష్మణులు - అఖిలసృష్టి విజ్ఞానామృత మూర్తులు:

సీతారామ లక్ష్మణులు మువ్వురు ఇంతటి శక్తిమంతులై యీ ఖండకాలమునకు పెదిగి వర్తించుట వారి అవతార లక్షణము. కల్పవృక్షమున వీరు లౌకిక, అలౌకిక అంతరములలో సాక్షాత్కరింతురు. అఖండ సచ్చిదానందరూపులై ఖండకాలమున అవతార ధర్మ నిర్వహణార్థము మానవ మూర్తు

1. 'సీతారాముడు' - విశ్వనాథ సత్యనారాయణ - పు॥ 66.

లుగ అవతరించిన లక్ష్మణుడు వారి మాటలనే ధ్వనించును.

" ఈ మువ్వురు నీ మువ్వురై
యే మాటాడినను బథక మెల్ల ధ్వనించున్
తా మఖిలస్రష్టి విజ్ఞా
నామృత రసమూర్తులైన యట్లుగఁ దోచున్" [1]

అని రామునకు సృష్టి విజ్ఞానమెరిగినట్లు భాషించు వారి ప్రత్యేకతను తెల్పును. ఈ అలౌకిక తత్త్వ సాక్షాత్కారము నకు మువ్వురిలో మూడు ప్రధానమైన అర్హతలను విశ్వనాథ ప్రధానముగ ప్రతిభాసింపఁజేసి వారిలో ఉత్తమ మానవత్వ మునే ప్రధానము చేయుచు వచ్చిరి. శ్రీరామచంద్రుడు జ్ఞాని. జ్ఞాన యోగమున పరాకాష్ఠ నెరిగిన యోగి. ఇట్టి వారిలో సత్య దర్శన సామర్థ్యము, ఆంతరమైన ప్రేరణలు లోకములనే లేక వాపుల మనకు దర్శనమిచ్చుచునే యుండును. లక్ష్మణుడు యోగవిద్యాభిజ్ఞుడు. యోగులను ఉపాసనా శక్తిచే అతీత్రియ సత్యములను సాక్షాత్కరింప సమర్థులగుచుందురు. ఇంతియగాక లక్ష్మణుడు " పరిశీలనా మతి, సూక్ష్మ తమాభి దర్శన వ్యాప్తత బుద్ధి, విషయాభిముఖీనము మేమ కల్పనము" [2] కల వివేక వంతుడుగ చిత్రింపబడెను. నీత నెప్ప బుద్ధి వైభవము, తర్కబుద్ధి గల జనకుని యింటి అడుబిడ్డ. జరుగబోవు సంఘ టనలను తన బుద్ధి వైభవముతో విశ్లేషించి తార్కికముగ వాని పరిణామములను చర్చించుటలో ఊర్మిళ వివేకవతియగు ఉత్తమ

1. రా.క. అరణ్య - మాళిక - 38వ పు.
2. " - 315 పు.

మానవ స్త్రీవలెనే విశ్వనాథ వర్ణించును. 'నీ యీ మతి వైభవరి
చునకు బుద్ధిన్ నిన్నే మన్నించెదన్ తలపేచెనను నిది చేయుటకు
సత్యంబందు భావించెదన్" [1] అని రాముడు సీతను ప్రశంసించుటా
సీతారామ లక్ష్మణుల మాటలలో అవశ్యం భావిగ
జరుగబోవు సంఘటనలు ముందుగ వ్యాఖ్యానితములగుచునే
అవి వారి జ్ఞాన, ఉపాసన, బుద్ధి వైభవములచేతనైన దర్శనములగ
తోచుటలో విశ్వనాథ వారి మానవ ధర్మమును కాపాడుము ప్రస్ఫుట
పరచుచును. పూర్ణిమ పుట్టమున శ్రీరాముని మాటలలో ఋషి
ధర్మమే వ్యాఖ్యానితమగును.

"ఆమె యెఱిగిన కామంబునది యెఱుంగ
నీమె యెఱిగిన వేదాంతమది యెఱుంగ
మనుజుండను నేను మనుజ ధర్మంబెఱుగుదు
నిల నధర్మంబు చాయ సహించు టెఱుగ" [2]

శ్రీరాముడు మనుజ ధర్మములో అధర్మము చాయ సహించుటరు
సని ధర్మమూర్తి మాత్రమే.

"ఒకటా రామ సమస్త మండధిపుడై యాధ్యాత్మికంబాధి భౌ
తికమే రెంట నియంతయై నిలుచు సందీప్తంబు జ్యోతిర్మగ
నికరంబందున నాధిదైవికమునన్ నిల్పండు లోక ప్రవా
హకృతిన్ దైవము సాగనిచ్చెడిని మర్యాదావధీ భూతుడై" [3]

లోక ప్రవాహకృతిలో దైవమునకు లొంగి తన యాత్ర సాగించిన
ఆధ్యాత్మిక, ఆధిభౌతిక శక్తి సంపన్నుడగు ఉత్తమ పురుషుడగ

---

1. రా.క. అరణ్య - మారీచ - 345 పు"
2. రా.క. అరణ్య - పంచవటి - 188 పు"
3. రా.క. అరణ్య - మారీచ - 391 పు"

శ్రీరాముడు మనుజ ధర్మమునే అవలంబించును. లక్ష్మణుడైన అంతియే.

"దైవము సాగనిచ్చిన యతండును నీవయి సాగనీయవో
కావలమైన నీ పురుషకారము చేయఁగ నీవు కొమ్మవో
భీవును రామచంద్రునకు నిక్కపు భక్తుడవేని యీతఁడే
భావము తల్లి నాపథము పట్టక యింకొక త్రోవ పోదువే" [1]

అను సేత పలుకులలో ఈ అర్థమే ఇమిడియున్నది. సేత తన వద్దనుండి లక్ష్మణుని దూరము చేయుటకు చేసిన తర్కమున్నది. (నీకు రామునిపై గౌరవమున్నచో నీవును దైవమును సాగనిమ్మో అను సూచన). ఇట్లు సేతా రామలక్ష్మణులు దేశకాలములకు బదిగి దైవమును సాగనిచ్చుచు తమ అవతార పరమార్థమును నిర్వహించిన విశిష్ట మూర్తులుగ తోచ్చులుగానే విశ్వదాభిరామమున ప్రజ్ఞా ప్రదర్శితము.

2. వరామో విగ్రహవాన్ ధర్మః :

'ఇల అధర్మంబు చాయ సకింపు పెరుగనీకు' రాముని ఆవిర్భావము ధర్మోద్ధరణమునకే.

'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" [2]

శ్రీరాముని అవతార ధర్మములలో సాధురక్షణ, దుష్టశిక్షణ, ధర్మ సంస్థాపన మూడుముఖ్యాంశములు. 'వేదోఖిలం ధర్మ మూలమ్' - వేదము ధర్మములన్నింటికి మూలము. ప్రమాణము.

---

1. రా. క. అరణ్య - మారీచ - 401 పు"
2. భగవద్గీత - జ్ఞాన యోగము - 8 శ్లో.

ఆ దృష్టితో వేద స్వరూపుడగు శ్రీరామ చంద్రుడు ధర్మమునకు ప్రమాణము. అతడు చేసిన చర్యలన్నియు ధర్మరక్షణకై ధర్మ సమ్మతముగ నున్నవి. ధర్మము త్రోవ తప్పిన వారిని శిక్షించుటకే అవతరించెను. ఈ ధర్మ సంస్థాపనమున కూడ వాల్మీకికి వ్యాఖ్యానము చేసినారు విశ్వనాథ.

"వేదములో పూర్వ భాగము ధర్మమును, ఉత్తర భాగము ఉపనిషత్తులు బ్రహ్మమును ప్రతిపాదించును. ధర్మము నాచరింపవలెను. బ్రహ్మము నెరింగి ఉపాసింపవలెను. ఈ రెండును వేదమునే ప్రతిపాదింపబడును. ఆ రెండును శ్రీరాముడై జనించినవి."[1]

శ్రీరాముని పరబ్రహ్మ స్వరూపముతో పాటు ధర్మస్వరూపమును కూడ విశ్వనాథ ఆది నుండియు నిరూపించుచు వచ్చిరి.

"శ్రీరామ చంద్రుడే కాలమునందు జన్మించెననఁగా కృతత్రేతల యొక్క పరమ ధర్మ స్వరూపము విలుప్తమై ద్వాపర కలిధర్మములు విజృంభించు సమయము లో బ్రహ్మ జ్ఞానము జేకుడు విస్మరించు సమయములో బ్రహ్మ ప్రాప్తికి మానవు నలోక ప్రవర్తన మాత్రమే ఆధారము కాబోవు సమయములో శ్రీరాము చంద్రుడు జన్మించి మానవుని యొక్క స్వకర్మక్తి ధర్మములు ఎట్లుండ వలయునో ఆచరించి చూపించెను. ఇది పరిపూర్ణ మానవ లక్షణము. పరిపూర్ణ మానవుడు మొదట బ్రహ్మవేత్త. రెండు వేదధర్మ."[2]

అని రామావతార ప్రయోజనమును విశ్వనాథ వివరించిరి.

సుందర కాండము - తత్త్వదీపిక - శ్రీ శ్రీ భాష్యం అప్పలాచార్యులు
'శ్రీరామాయణ పరిచయము' - పు॥ 3.

వితానియమము - శ్రీరామచంద్రుడు" - విశ్వనాథ సత్యనారాయణ
(ఆది) 22-7-1956 - పు॥ 70.

రాముడు ఏ సమయమున ఏ ధర్మమును పరిరక్షించుటకు, ఏ బ్రహ్మమును ప్రస్ఫుట పరచుటకు ప్రభవించెనో ఆ ధర్మము, బ్రహ్మజ్ఞానము పండించు కొన్ని భూమి అయోధ్య. 'దేవానాం పూరయోధ్యా' అని శ్రుతి.[1] వాల్మీకి మహర్షి అయోధ్యను దశ రథుడేలుటను వర్ణించుచు 'పాలితా సా పురీ శ్రేష్ఠా ఇంద్రేణేవామరావతీ' అని ఆ పట్టణమునకు స్వర్గ సామ్యమును కల్పించును. పరమ పురుషుని పాదము మోపుటకు అర్హమైన భూమి అయోధ్య. అది ధర్మ భూమి. కర్మ భూమి. అచటి ప్రజలు ధార్మికులు, యాజ్ఞికులు, ఆస్తికులు. సత్సంపన్నులు. విశ్వనాథ అయోధ్య వర్ణనలో ధర్మ పురుషుని ఆవిర్భావమునకు అర్హమైన లక్షణములన్నియు నిరూపించును.

స్వర్గమన్నచో వెన్ జను త్వష్ట్రారి వృషగళమున వ్రేలాడు గంగడోలు ప్రళయ కాలమున వైవస్వత మనువునే మిగిలిన తొలినోఁ మీనుమిల్లు మను వంశ్య పతుల ధర్మపు జ్యోతి నినుకైన ముక్తకయోధ్యకు ముక్తిదివ్వె త్రేతగా జాతుడు క్షత్ర పురుషుఁడు కాల్ నిలువ ద్రొక్కిన మిట్టనేల కొడుపు.*

ఊర్ధ్వలోకపు ప్రాదూల మెఱుగ కుండ గట్టి లా కంబమగ నిల్పినట్టి పోటి "[2]

ని అయోధ్య వప్రపు గోడను సుమంత్రుడు ప్రశంసించును. 'ఊర్ధ్వలోకపు ప్రాకారమూల మెఱుగ కుండ', 'త్రేతగా జాతుడు క్షత్ర పురుషుడు కాలు జాఱుకుండ' బ్రహ్మమునకు, ధర్మమునకు పెట్టు కొమ్మని భూమి అయోధ్య. అది స్వర్గమను గోవు వెనుక జను వృషము.

అష్టా చక్రా నవ ద్వారా దేవానాం పూరయోధ్యా' - శ్రీ చక్ర ప్రతిపాదక శ్రుతి. (కామకళా విలాసము - పు॥ 215)

రా.క. బాల - ఇష్టి - 57 ప॥

ఇక్ష్వాకు నృపులను అట్టివారే. 'భూమోధర్మ వివర్ధమాన విభవ సన్నాహితో, ఆశ్చేయుండైన మహాస్సుతో, శ్రుతి విధా నిర్ణీత ధర్మంబుతో'[1] అమోఘ్ని రాజ్ఞానగా కోసలము లేలిన వారు. "ఆ రాజులొక్కొక్కరు నారాయణ మూర్తులస్ర సారాచపథ స్థారాజ్ఞ స్థాపనావన వీర శిఖాకేళి ధర్మ వితరణ పటువులే"[2] స్వర్గమునకు, ఇక్ష్వాకులకు అనాదివైన అనుబంధము. ధర్మరక్ష ణంలో వారు ఒక్కొక్కరు ఒక్కొక్క నారాయణమూర్తి. శ్రుతి విధా నిర్ణీత ధర్మము, ఆశ్చేయమైన మహాస్సు ఇండియుక్త వంశము నందే శ్రుతి స్వరూపుడు, ఆశ్చేయ మహాస్సు సాక్షాత్కారము అవిర్భవించెను. కాళిదాసు "వైవస్వతో మనుర్నామ మానవేయో మహీక్షితాం - ఆశ్చేన్యవోక్షితా మూర్జ్వం ప్రణవ స్యందసామివ"[3] అని వర్ణించిన ఇక్ష్వాకు వంశ సనాతనత్వము, పావిత్ర్యము రెండును విశ్వసాధ్య స్థాపనలో భాగములైనవి. 'ఆత్మతో ఆదిమును పెట్టి లవనితో ఆది నృపులైక కాలికులై చరింత్రు'[4] అనుటలో ఈ తత్వము వ్యాఖ్యాతమైనట్లైనది. 'త్రయ్యర్థ నిర్ణయ విధా మీమాంసలకు ఆప్రేరితములు', 'ఆగమ మహా విజ్ఞాన శక్తి తథ్యోహ సముదయములు', 'ధర్మ చరణ చారణ వివేక నిధికి పోనం పున్నీయతములు', 'పరం జ్యోతి రంతర్భావ శుద్ధ మతులు' 'త్రైవ క్ష్మోణు వోలె దీపింప జేయు'[5] ధర్మ దీక్షా పరులు, బ్రహ్మజ్ఞాన ఘనులు ఇక్ష్వాకులు.

---

1. రా.క. బాల - ఇష్టి - 3 వ॥
2. " - 4 వ॥
3. రఘు వంశము - ప్రథమసర్గ - శ్లో॥ 11.
4. రా.క. బాల - ఇష్టి - 1 వ॥
5. " - 12 వ॥

ఈ ధర్మ క్షేత్రమున అవతరించిన శ్రీరాముడు అర్థకామములకు లోనైన వానర రాక్షస జాతుల శుద్ధించుచు వారిని మోక్షపథ గాములను చేయుటకు చేసిన ప్రయాణమూ రామాయణము ఒక కోణములో వ్యాఖ్యానము చేయవలసిన కథ. ప్రాణులలో ధర్మ పురుషార్థమునకు ప్రాధాన్యమెసగునది మానవజాతి. అర్థము ప్రధానమైనది వానర జాతి. కామమే జీవిత పరమార్థమనునది రాక్షస జాతి. ఈ అర్థకామ పరిత్వప్తి కొరకైన ప్రయత్నములోనే అధర్మము, అక్రమము, అన్యాయము. రాముడు తాను ధర్మమాచరించుచునే ఈ అధర్మమును ఖండించుటకు, ధర్మ స్థాపనకు అయోధ్యనుండి లంక వరకు పయనింప వలసి వచ్చెను. అతడు సర్వధర్మములకు ప్రమాణము. అతని ధర్మశిక్షా స్మృతి ఒక విచిత్రము. అధర్మ వర్తనులను ధర్మ మార్గావలంబుల సాధనకు సంస్కరణ యత్నము, అది విఫలమైనపుడు ఆ దోషమునకు శిక్షించుట- రాముని ధర్మ శిక్షా స్మృతిలోని విలక్షణతగ విశ్వనాథ వ్యాఖ్యానము. శూర్పణఖ, ఖర దూషణాదుల ఘట్టము లిట్టివి. లోకమున తాటక వధ, వాలి వధ వంటి ఘట్టములలో రాముని ధర్మ వర్తనమును శోధించిన ప్రశ్నలున్నవి. ఇట్టి సందర్భములలో విశ్వనాథ శ్రీరాముని ధర్మ వర్తనము లోని సూక్ష్మాంశములను వాల్మీకి మార్గములో భాస కాళిదాసాదుల అడుగు జాడలలో విపులముగ వ్యాఖ్యానింతును. శ్రీరామ, వాలి, తార, సుగ్రీవాదుల సంభాషణలలో ఈ ధర్మ సూక్ష్మములు వ్యాఖ్యాతములగుచుండును.

ఓరువో కొండొక తీవ్ర కామము బడిన వ్యాపారంబు నిర్వహించు కొం
దరు చావే తమ చుట్టు కొండలు మరెందుం బ్రేవ లేకుండ ని
ర్వ్యవసాయ మైన యీ స్థితికి నేఁ జంగంబు వాటిల్లినన్
మరణం బెంతయు నిద్ధ పూర్వకముగా మన్నించుటే మార్గమే"[1]

సీతను శ్రీరాముని కొసగిన వైరమే లేదనును వాలి
రావణునికి విన్నవించిన రామ సందేశమిది. ధర్మాచరణము
నకు సమ్మతించనపుడు శిక్ష మరణావధిగనే యుండును.

అయోధ్యను ధర్మమునకు నెమ్మో కాసిన భూమిగ
చెప్పినట్లే లంక అధర్మమునకు ఆశ్రయమైన భూమిగ విశ్వే
శ్వర వర్ణించును. సీత నపహరించిన రావణుని గూర్చి ఋషి
లన్న మాటలు - 'శ్రీత మూలి పోవ తరపి పెయ్యోని
ధర్మదేవత కుంటు పడిన యట్టి కాలి వంటి వాడు".[2]
కృతయుగమునుండి జారి పోవుచున్న ధర్మము రావణుడుండుటచే
ధర్మదేవత కుంటు పడిన కాలి వంటి వాడు.

"శ్రీత మొదలు నివర నృతి
దనాయించెను మరికి కాల్వ మొద్దు మొనట్లు
ఆపగాభమైన యాది మాసుర శక్తి
పెద్ద త్రవ్వి లంక పెట్టినట్లు".[3]

అసుర భావమునకు, అధర్మమునకు మూర్తీభావమే రావణుడు.

"'ప్రజాపతై స్వయంభువే నమః' అన్న వేద ధర్మమునుండి లోకము

---

1. రా. క. సుందర - దివా - 305 పు॥
2. రా. క. అరణ్య - జటాయు - 265 పు॥
3. " - 271 పు॥

మిక్కిలి దూరమై కామపరవశమై అధర్మము నందు తనుల్లో
నైది. ఆ అధర్మము రావణుని యందు సంపూర్ణమైన ఆకా
రముతో ప్రకాశించినది' అను విశ్వనాథ ఉపన్యాసవాక్యాలే
వ్యక్తీకరణములే పై భావములు. ఇట్లు రామాయణము
ధర్మాధర్మముల మధ్య జరిగిన సంఘర్షణముగ విశ్వనాథ
అవ్యంతము నిరూపించారి.

రాముని ధర్మశిక్షా స్థితిని గూర్చి మారీచుడు
అద్భుతమైన విశ్లేషణ చేయును.

"ఆతఁడా జన్మకు నాధ్యాత్మిక ప్రవృత్తిని జూండడేని వధించు నతఁడు
కాలాంతరమ్మున, గడఁగి సన్మార్గస్వామి యగుసేనియును క్షమించు
సురగ నాతనికిఁ, బన్నాత్తడ్డి పొందు వానికిని బ్రాణాల మీదికిని
దాను సుబాహుండు నేనుఁ గాకాసురుఁడును సుదామారణములే
నూలు కొనఁగ
రాఘవుని పేరివరు నక్షరములు రెంటి సవ్వడియు వాయువీధుల
సంచరించు
మేర తోడ్తే ధర్మాభి శిక్షారచనము ---' 2

రాముడు తనలో ఆ సాత్త్విక ప్రవృత్తి గలదని
యెంచినచో తనను వదలివేసెనని మారీచుడనును. అతని ధర్మ
శిక్షలో అంతర్గతము అతని చాపశిక్షాస్థితి. రాముడు
దూరసమీప భేదములు చూసిన అమ్మున యందమర్చు గాప్ప
విలుకాడట.

"దూర సమీప భేదములు చూసిన అమ్మున యందమర్చు వి
స్తార సవేగ భేదములు దూరపు లెక్కలు యోజితాగ్ని వా

---

1. నిలిసియమము - శ్రీరామచంద్రుడు - విశ్వనాథ - 'వాణి' 22-7-1984
2. రా. క. ఉర్మి - మారీచ - 209 పు॥ పుట - 70.

యనూరు తరంగ సంతతుల యందొక్కడు తానొక తద్ధన్యుఁడగా
సారము శుభ్రమున్ గణిత శాస్త్రము సర్వపదార్థవిత్త్వమున్"[1]

రామచంద్రుడు వాల్మీకుల మోక్షముల మెడ ఈ సౌందర్యమే చూపును. ఇట్టి విలక్షణతో, దయాశీలతతో ధర్మమార్గమును అనువర్తింపజేసిన కరుణాంతరంగుడుగ రామతత్త్వమును వాల్మీకికి భాష్యముగ చిత్రించుట విశ్వనాథలో గమనార్హమైన ఒక విశేషాంశము.

2. రామ దర్శనము – విశేషానుభూతి:

ఆయా వ్యక్తుల సంస్కారములను బట్టి రాముడు వారికి భిన్న స్థాయిలలో భిన్న విధములుగ కన్పట్టినను, అందరిపైనను రాముని కృపా కటాక్ష ప్రసారము సమానమే యన్పట్టి ఒక సమార్ద్రభావముతో విశ్వనాథ రాముని చిత్రించును. 'పుంసాం మోహన రూపాయ' అను ప్రతీతి నందిన శ్రీరామ సౌందర్యము అందరు జీవులందును ఒక మోహమును త్వాదించినట్లు విశ్వనాథ చిత్రణము. రామదర్శనముతో రాముని తలో సంభాషణముతో ఉత్తమ సంస్కారము నిగూఢముగ నున్న జీవులలో ఆ సంస్కారములు వెలికి వచ్చినట్లు, అధమ సంస్కారులలో అనంతపూర్వమైన ఒక సంస్కారము మధురమైన అనుభవములోనికి వచ్చినట్లు విశ్వనాథ వ్యాఖ్యానింతురు. ఇది సర్వజనాకర్షకమగు రాముని రమణీయము.

"పరమ దనుజుడైన వాని గూర్చి నేను చెప్పలేనుగాని శ్రీనిధాన

1. రా.క - అరణ్య - మోహన - 206 వ.

కొంతమంచి వాని సుండెలో నుండిన నిమ్మి జూచి మెటు
"నీ దర్శనం బాసనము పాదులు పెల్లగిలి వచ్చు నిలువగలదు"!
ప్రాదుర్భూతము సుప్రతమ్మో వైవోశ్వరుని పదకమంతయుఁ జనుఁ
వెడఁగా" 2

అని అంగదుడనెడి మాటలు విశ్వనాథ రామదర్శన పథము
నకు వ్యాఖ్యానములు. రాముని చూచి ఆ అనుభవములో
నిలువలేని వ్యక్తులు అయోధ్యావాసులు. కొంతమంచి సుండెలో
నుండి మాటిన దనుజులు మారీచ విభీషణాదులు. రామ
దర్శన ఆలాపములచే సంస్కారములు లిబ్ధప్రతిష్ఠమైన వారు అకంప
నుడు, శరుడు, రావణాసురుడు మొ॥ వారు. స్థలాంతరమున
వేరి అనుభూతుల వైవిధ్యములు విశదీకరింపబడును. అవి
క్రూరమైన రాక్షసజాతి యందును రామదర్శనముతో వెర్రడిన
హృదయ మార్దవము, సత్యోభావ సంజీవ్ని ఆయా పాత్రల జీవ
లక్షణములనే మాపి విశిష్టమైన రామ తత్త్వ అవగాహనా భాస్వ
మును కల్పించుట విశ్వనాథలో అపూర్వము, అత్యద్భుతమ
నైన విశేషము. ఇది ఆయా ఘట్టములదు సోదాహర
ణముగ వ్యాఖ్యాత మనసు.

"అతని, వశీక్ష చేయు మతఁదాగను జ్ఞాన నైకీకరింపు మూ
ర్తిత హృదయాంతరాంతర నివేదిత భావము కాంక్షనాంతరి
శిత తర దృష్టికిన్ నిలువఁ జేష్టలలో విపరీతలక్షణం
బతుకక యున్న మాటలు యథార్థ పథంబున సంచరింపుచున్" 3

2 రాక. సుందర - సంధ్యా - 267, 268 పు॥
3. " - 269 పు॥

విభీషణునికి శరణాగతి కాసను విషయమున రామునిలో అంగదుడన్న మాటలివి. రాముడు పరేంగితావగాహి. ఎదుటి వారి ఆంతర భావములెరిగి తదనుగుణముగ వర్తించు విశిష్ట వ్యక్తి. తాత్త్వికముగ చూచిన అతడు సకల జీవుల వ్యాప్త యాంతర్గత భావములు నెరిగి వారి మోక్ష ప్రదానముకొరకే అవతరించిన పరమాత్మ. శాప గ్రస్తులందరును రామదర్శనమున తమ పూర్వజన్మ సంస్కారములు ఉద్బుద్ధములై అతనిని పరమాత్మగా దర్శించి, అజ్ఞానముతోనే పునరావృత్తిరహిత ముగ మోక్షము నందిన ధన్యజీవులు. రావణునిలో రామదర్శనమునకు ముందున్న మానసిక స్థితికి, ఆ పిమ్మటి మానసిక స్థితికి విప్రపత్తియైన వ్యత్యాసమును విశ్వనాథ నిరూపించును. యుద్ధభూమిలో పరమానురాగములో రామునితో వైరమున్న రావణుని చూచిన పాఠకుల నుండే చెరువవును.

'విడుమాత్ర మిచ్చి తమము తూర్పు వెట్టు రూపు, సర్వసంహారణి కితడు వెలుపల' అని, 'చీకటి మొదటి ముద్ద వెలుసు మిట్టుకోదు'[2] అని ఋషులు, సనాతనులు భావించిన రావణాసురునిలో సైతము తన జ్ఞాన కిరణములు ప్రసరింపజేసి వెలుసును నింపిన దయామయుడు విశ్వనాథ రాముడు. తిమిరముతో అతని సమరము దివ్వెను వెలిగించుటకే. అజ్ఞానముతో అతని పోరాటము మాయను తొలగించుటకే. అధర్మముతో యుద్ధము ధర్మమును సిద్ధపరచుటకే.

---

[2] రా. క. ఇటాయుచు - 254 పు॥

ఇట్లు విశ్వనాథ ఉపనిషత్ప్రతిపాదితమైన వేదమూర్తిగ, ధర్మమూర్తిగ, దయామూర్తిగ శ్రీరాముని తత్త్వమును వ్యాఖ్యానించుచు రచించుట రామకథకు తాత్త్వికమైన భాష్యము. సీతారాముల సాంసారికమైన అనుభవములలో కూడ విశ్వనాథ సామాన్య స్త్రీపురుష శృంగార మాత్రముగ కాక ప్రకృతి పురుషులు దంపతులుగ నవతరించినపుడు పొందు తాత్త్వికమైన అనుభూతులను భావనలను సాక్షాత్కరింప చేసికొని విలక్షణముగ చిత్రించును. ఆ దాంపత్యము అపూర్వము, లోకాతీతము, సద్యఃపరనిర్వృతిప్రదాయకమునైన అనుభవము.

2.7 భాస కాళిదాసాదుల మార్గము - కళాత్మక వ్యాఖ్య:

భాసకాళిదాసాదులను రామకథా భాష్యకారులనుటలో విశ్వనాథ అంతర్యమేమి? రామకథాసంబంధమైన కొన్ని ఘట్టములలో వారు భవిష్యత్కథా సూచకముగ రసమయమైన కొన్ని కల్పనలు ప్రవేశపెట్టిరి. ఇవి అవశ్యం భావిగ జరుగబోవు ఘట్టములకు పాఠకుల హృదయము చల్లుకొను సిద్ధం చేయును. ఇంతేకాక ఈ కల్పక కర్తలు వాల్మీకికథా స్రవంతిలో కలసిపోయిన పాత్రల మనస్తత్త్వాలేఖలను మరింత స్పష్టముగ ఉన్నీలించిన చిత్రకారులు. విశ్వనాథ ఈ రెండు మార్గములందును ఈ భాష్యకారులను అనుసరించును.

2-7-1. భావికథా సూచనము:

"ఉత్తరోత్తర కథార్థ బీజాలను పూర్వకథార్థాలలో నిక్షేపించడం మహాకావ్యరచనలో మన్ననగన్న శిల్పం."[1] రామకథలో ఇట్టి శిల్పమునకు ఊర్మిళ రూపకకర్తలుకాగా ఆ మార్గమున అంతకు మరింతగా కల్పవృక్షమున రామ కథా భాష్యమొనర్చిన వాడు విశ్వనాథ.

భాసుని ప్రతిమా నాటకములో వల్కల ధారణ సన్నివేశము, ప్రతిమా గృహకల్పనము, భవభూతి ఉత్తర రామచరితము లోని చిత్రపట సందర్శనము, సీతారాముల సాన్నిహిత్యము, కుందమాల యందలి సీతారాముల సన్నివేశము మున్నగు మనోహర కల్పనలు, భవిష్యత్కథార్థ సంసూచకములుగనే కాక సీతారాముల ప్రేమ తత్త్వావిష్కరణములుగ కూడ సంతరింపబడినవి.

ప్రతిమ ప్రథమాంకమున అతిథాతిక నాట్యశాల నుండి అపహరించి తెచ్చిన వల్కలములు సీతారాములు వినే చార్థము ధరించుట అవశ్యంభావియగు వనవాససూచకము. కల్పవృక్షమునందిట్టి వల్కల ధారణ సన్నివేశములు రెండు కలవు. గర్భవతియగు కౌసల్యకు కాంత మెలి చీరలు పంపినదట.[2] స్వయమ్భూ పదుగురినేల వానినేకను చేసిన 'తళుకు తొగరు టెంచు వల్కలములు' అరుంధతి స్వయముగ తెచ్చి యిచ్చినదట.[3]

---

1. 'రామాయణ కల్పవృక్షం' - జి. వి. సుబ్రహ్మణ్యం - 'విశ్వనాథ కొందరు' మంచి పు॥ 293
2&3. రా. క. - బాల - అవతారిక - 162 పు॥

కాసుల్లో శాంత పండిన పళిచీరలను ఇరువది నాలుగు నాళ్ళు, ఆ పిమ్మట అరుంధతి యిచ్చిన వల్కలములు పదునాలుగు దినములు కట్టినవట. ఆ పిమ్మట చూసి వానిని ఛాపి పట్టు మకొషికి యోగ్యమైన వస్త్రములు ధరింపచేసినవట. ఈ కల్పనలలో రామకథ సర్వము ధ్వనితము. ఇది చమత్కారము. సీతారాముల వివాహానంతరము అడవుల్లో ఆశ్రమమున కేగగా ఆమె వారికి నారచీరలిచ్చును. సీతారాములు మధు పర్ణముల మీదనే వానిని తాల్చుట చూసి ఆశ్రమస్థపిక శారికాపళులు బాలమృగి చుంపతులని కిలకిలనవ్వును.[1] ఇదియును వైకల్పన వంటిదే

అరణ్యకాండయందు మునుల ఆవాసములందు
ప్రశాంతరమణీయ జీవనము గడపు సీతారాముల
ప్రణయలీలలందును ఇట్టి మధుర కల్పనలు కలవు.

"పటి నిద్రావేవసాం ప్రభు వేటి యుంసరం చూడ్చి తాండన
వైశికుంచికొని మె
వన శిరోమణి ప్రభూత్తము కొంసు నందున్నే చెదియలుండంగ
నూడ, దిసికొని మె" [2]

ఇది సీతారాముల సంసారములోని "సాధుస్వంగారలీల." ఈ లీలలే ఆ సీతారాముల వివోగమున జరుగబోవు అంగుళీయక ప్రదానము, చూడామణి వృత్తాంతము స్మరణ చుటు చమత్కారమును, ఆనందమును కలిగించును.

ఇట్టి రమణీయ కల్పనలలో ఆగిపోక కథా తత్వ వ్యాఖ్యానమున కల్పనను మలచిన శిల్పి విశ్వనాథ.

---

1. రా. క. బాల - కళ్యాణి - 128, 130 పు॥
2. రా. క. అరణ్య - వనవర్ష - 229 పు॥

భాస ప్రతిమలోని ప్రతిమోద్భవాకల్పన, ఉత్తర రామ చరిత మందలి చిత్రపట సందర్శనము మేళవించి అయోధ్యా కాండాంతమున విశ్వనాథ చేసిన ఒక ఉదాత్త కల్పన భాష్యకారుల స్థాయిలో విశ్వనాథ ఉత్తమత్వమును నిరూపించును. సీతారాములు చిత్రకూట పర్వత ప్రాంతారణ్యములందు విహరించు సందర్భమున విశ్వనాథ చిత్రపట సందర్శన, ప్రతిమా దర్శన సన్నివేశము కల్పించిరి. సీతారాములు అయోధ్యనుండి భరత, కైకేయి, సుమిత్రాదులు వచ్చి వెడలిన పిమ్మటు వన విహారమునకు వెడలి, అచట ఒక పర్వత గుహలో కొన్ని చిత్రములను దర్శింతురు.

ఈ చిత్రములలోని చిత్రమేమన అందు మత్స్య, కూర్మ, వరాహ, నరసింహ వామనాది చిత్రములు సీతకు చూపి చెప్పుచు 'ఇవటి నేమ చిత్రమిది యెట్లో నొడ్డలి విస్సిపోవ శరము స్రుచ్చుకొనియె' అని రాముడనుట. ఈ నొడ్డలి విస్సిపోవుట, శరము స్రుచ్చుకొనుట పరశురామావతారము అంతర్హితమై కోదండ రామావతారము అనుసంధించు కథా తత్త్వ సూచన. రామ శర సంధానమునే పరశురాముని తపోలోకములు నేదింపబడినవి. రామని పేరు చెప్పకయే శర సంధానముతో రామావతార స్మృతి కల్గించుట కల్పన. రాముడే ఆ చిత్ర కాన్వాస్‌లో తయారుటలో కవి పాటించిన

1. రా. క. అయోధ్యా - అనసూయ - 48 వ నుండి 54 వ వరకు. జనకుడు అయోధ్యనుండి వెడలిన పిమ్మటు సీతను సాంత్వన పరచుటకు రాముడు ఊమిళను చిత్రపట దర్శనమునకు కొని వచ్చినట్లు భవభూతి కల్పన. దాని ననుసరించిన కల్పన ఇది.

పోచిత్రమిది. ఆ పిమ్మట నేడలలో తొలిచి తీర్చిన ప్రతిమలు, నేడల ప్రక్కల కుంచెలతో తీర్చిన వర్ణ చిత్రములు "భాష్పకారుడై ఆడెడు స్వామి వాక్యములు అక్షుల విప్పుల నాలకించుచు" నేత చూచుచు వెడిసదని విశ్వనాథ వర్ణించును. ఈ ఘట్టమును తాను రామకథా భాష్పకారుల లోవలి కచించినని చెప్పుటకే ఈ భాష్పకార పదప్రయోగము. పూర్వ చిత్ర పరంపర రామావతారము వరకు వచ్చి ఆగుట అట్లుండగా మరొక చమత్కారము చూడుడు. జానకి అటుగల శైవకథా పరంపర చూచుచు తానిరువురిని శివ పార్వతులతో, సౌమిత్రిని శరవణ భవునితో పోల్చి పల్కెను. రాముని చేతిలో విల్లు, శివుని చేతి పినాకము ఒక్కతీరుగ నున్నవని, త్రిపుర సంహార ప్రతిమలోని శరవణ భవుని వలె సౌమిత్రి యుండెనని పల్కెను. తాను పార్వతి వలె రాముని కొఱకు ప్రతము పూనలేదనును.
చూడి ఆ పిమ్మట నాకు మెడ నొప్పి పుట్టి చున్నదనగా "ఈ ప్రతిమామాల శివుని కథలు చివర గలవయి పోమెనే" అనుచు రాముడు ఆమెను అనుకొని నేడ తీర్చును.

అయోధ్యా కాండాన్తమందలి ఈ ఘట్టము అరణ్య కాండ ఆరంభమునకు బీజము. రాక్షస సంహార దీక్షలో ప్రధాన పాత్ర ధారులు సీతారామ లక్ష్మణులు మువ్వురు లయకాల స్వరూపునితో ఉపమింపబడుట, త్రిపురాసుర సంహారకథను చెప్పుట అరణ్య కాండలో లయకాల స్వరూపము తాల్పుగోవ

రామావతార రహస్యమును వ్యాఖ్యానించుట. ఇంతవరకును వెది స్థితికారకుని కథ. ధర్మ రక్షకుని కథ - ఇక ముందు లయకారుని కథ - అధర్మ శిక్షకుని కథ - "శివుని కథలు వివర గలవయి పోయిన' వనుట లో ఆంతర్యమిది. ఈ ఘట్టము నందలి తత్త్వ గాంభీర్యమును కాముడామె అలుపు లేకుండుటకు తన భావములలోనికి వైకొని పరిచర్యామూర్తి అయ్యే'నని సరసశృంగారముగా విలసము చేయుట కవి ప్రతిభ.

అయోధ్యా కాండాంతమునకే సీతారాములు దండకా రణ్యమున కేగనెంచిరనుము నాటి రాత్రి వారు అచటగడపిన సన్నివేశ వర్ణనలో కథా తత్త్వ వ్యాప్తి యొనర్చినారు విశ్వనాథ. 'అంతన్ గ్రమ్మెను చీకటుల్ పరిసరమ్ములు కన్పడరాని చీకటులో. రాముడు చేసిన సాయంసంధ్యావందన అగ్నిహోత్రమువలన వారి యింట వెలుగు మినుకు మినుకు మనుచున్నది. కాని ఆ అడవిలో తమాల కుంజము వలె, మకిష చీకటి వలె, కాలాం ధుదము వలె విజృంభించిన చీకటి ముందు ఈ వెలుగు మిణుగురుల వలె, మెరపు వలె అత్యల్ప భాసమానమైయున్నది. అది రామాగ్ని స్వరూపమును మించివేసినదని కవి వర్ణించును.[2] తమః ప్రధానమైన రాక్షస విజృంభణ కిది సూచన. అరణ్య కాండ మంతయు రామాగ్ని స్వరూపమున క్రమ్మిన అంధకార

1. చిత్రపట ధర్మనారంభమునందు, అంతమునందు భవభూతినే విశ్వనాథ అనుసరించును. కాని ఆ కథలలోని తత్త్వ సంసూచనము వైశ్వనాథీయ విశేష దృక్పథము.
2. రా. క. అయోధ్య- ఉపసంహారము - 197 పు

పదుని యొక్క కథయే కదా! కాలప్రభావమును బట్టి అల్పమైన రాక్షస శక్తి అనల్పమైన దైవశక్తిని క్రిందు చేయుట, రాముని సంసారమునకు విపత్తి కల్గించుట ఇందు ధ్వనితములు.

దివ్వే వెలిగించమని సీత హేమాంగిని నెంతగా వేడుకున్నను వెలుసు తొంగి చూచినట్లే, చీకట్లు తొలగినట్లే తొలగి మరల మప్పుకొని వచ్చునట. ఈ చీకట్లు మొండివని కవి నిందించును. సీత రెప్పవాల్చినంత క్రమ్ముదమని చీకట్లు పొంచియున్నవట. సీత మనసునందలి జ్ఞానమనెడి వెలుగు మాయ అను చీకటిచే కప్పబడుట వలనే రాముని సీతాపహరణము-సీతారాముల సంసారము నందలి కష్టములు. ఆ మాయావరిన్న సీతాపహరణ వృత్తాంతముల కిది ఉపస్థితి. జ్ఞాన స్వరూపుల నట్లి మాయలు ముంచినదని కవికి చీకట్లపై కోపము. ఈమాయ తాత్కాలికమే. వెలుగులు మరల విరజిమ్మునని తృప్తి. అది కూడ కవి వర్ణనలోనే ధ్వనించును.

"హేమాంగి తోడ వైరము తా మనలిన యిరుల కింత తగవిది లేదే
శ్రీమన్నారాయణుడా తామరసాప్తుండు వచ్చు తడవే సేమంబే"[1]

చీకట్లకు హేమాంగితో వైరము. ఆ వైరము తొలగించుటకు తామరసాప్తుని వెలుగులు కావలయును. ఈ మొండి చీకట్లు తాత్కాలిక రాక్షస ప్రాభవమునకు, నారాయణుడను తామరసాప్తుని వెలుగులు రాక్షస సంహారదీక్షాదక్షుడను రామ తత్త్వమునకు వ్యంజకములు.

---

1. రా. క. అయోధ్య - అనసూయ - 201 పు॥

ఇట్లు కల్పనలు, వర్ణనలు కథాతత్త్వావిష్కారములుగ తీర్చులలో విశ్వనాథ రామకథా భాష్యకారుడు.

2.7.2: పాత్ర చిత్రణ :

వాల్మీకి సృష్టించిన రామాయణ పాత్రలను తమ వ్యాఖ్యానమున ప్రతిక్షేపకరించుకొని వారి మనస్తత్త్వపు లోతులను, అనుబంధముల గాఢత్వమును నాటకకర్తలు విష్కరించిరి. కొన్ని పాత్రలకు ఔచిత్యమును కల్పించుట కూడ కలదు. ఈ లోతులు కూడ విశ్వనాథ ఆ భాష్యకారుల అడుగు జాడలలో ఆయా పాత్రలు తెలుగు పాఠకుల వ్యాఖ్యానములకు వాత్సల్యమును నట్లు తీర్చును. అట్టి కొన్ని పాత్రలను చూతము.

అ. కైక: భాసుని కైక స్వార్థపరురాలు కాదు. దశరథునికి ముని శాపము అనువర్తించుటకు పుత్రవియోగమవసరము కనుక శ్రీరాముని వనవాసమునకు పంపి, అది ఎరుగని ప్రజల నిందలకు గురియైన ఔదాత్త్య చరిత. ఆమెకు రామునిపై అత్యంత ప్రేమ. రాముడును తన తల్లి కైకేయి కానలకు పంపుటలో పరమార్థమేదియో యుండునునుకొనును. విశ్వనాథ ఈ మార్గములలో మరొక అడుగు ముందుకు వచ్చి కైకను రామావతార తత్త్వజ్ఞాన మిత్రురాలిని చేసి. ఆదినుండియు రాముని ధనుర్విద్యా రహస్యములెరిగిన కైక దేవతాప్రబోధమునే పట్టాభిషేక భంగమునకు దోహదము చేసి అవతార పరమార్థ నిర్వాహకురాలు అయినది. కల్పవృక్షమున రాముని జీవితములోని ప్రతిప్రధాన ఘట్టమున కందును కైక ప్రసక్తి కల్పించుండును. లోకకళ్యాణ

కాని యుయుత్సు లోకనిందకు సరిపోయిన ఆమె ఉదాత్త చరితము ఋషుల ద్వారా, రాముని మాటలలో వ్యాఖ్యాతమగుచునే యుండును.

రావణుడు: వైరిగా వచ్చిన రావణునిలో రాముదర్శన ముతో రామునిపై భక్తి విశ్వాసములు, అభిమానము కల్గినట్లు భాసుడు చూపును. రాముని స్వరూపము, రూపము రావణుని ఆకర్షించును. 'సాధు ఖల్వేషివరి ఇలు రూపం స్వర్గేణ'[1] అని అతడనుకొనును. అతడు తనను ఆసనమున కూర్చుండుమనగనే 'కథం అజ్ఞప్తో ఇవాస్మ్యహేనం'[2] అని తనకే తెలియక తనలో కలిగిన పరిణామమును చకితుడగును. సీతా రాములు తనకు అతిథి సత్కారములు చేయవెంచగ వారిచే పరిచర్య చేయించు కొనుట కిష్టపడక పరిహరించును.

'అహో బల మహో వీర్యం అహో సత్వమహో ద్యుతిః
రామ ఇత్యేకతో భీతిః స్థానే వ్యాప్త మిదం జగత్'[3]

అని రామ మహిమకు ఆశ్చర్యపోవును. ఈ రావణుడు రాము వైరియా! భక్తుడా! అని ఆశ్చర్యము కల్గును. సీతాపహరణము రామవైరమునకేనా అనినట్లు భాసుడు చిత్రించును.

"బలావేష దనగ్రీవం సీతా మాదాయ గచ్ఛతి
క్షేత్ర ధర్మో యది నైష్ఠం కురాస్మ్యేనం పరాక్రమమ్"[4]

అని రావణుడు జనస్థాన వాసులను తాపసులకు తెల్పి మరలి పోవును. ఈ ఛాయలలో విశ్వనాథ రావణునిరామ

---

1. ప్రతిమా నాటకము - భాసుడు - పంచమాంకము - పు॥ 97.
2. " " " - పు॥ 98.
3. వైది " - సం॥ 14
4. " " - సం॥ 21.

దర్శనమును ప్రతిపదార్థమనోయముగ వీక్షించును. విశ్వనాథ రామ
ణుడు వైరభక్తి తత్త్వమును ప్రతిపాదించు కొన్ని వాడు.

2. **సీతారాముల ప్రణయము:** సీతారాముల దాంపత్యములో
రసపరమార్థమును అందుకొనును వారి ఉదాత్త ప్రణయమును
చిత్రించుటలో విశ్వనాథకు భవభూతి దిజ్నాగులు మార్గ
దర్శకులు. సీతా వియుక్తుడగు శ్రీరాముని హృదయస్పంద
నలు, ఋతువులు సీతావియోగమున శ్రీరాముడికి ఉద్దీపనవిభా
వములై అతనిని కలత పరచినపుడు సన్నివేశ సందర్భ
మునే రాముని హృదిలో చెలగిన విరహాగ్ని జ్వాలలు భవభూతిని
స్మరింపచేయు విశ్వనాథ చిత్రణలు. 'అపి గ్రావా రోదితి'
అనునట్లు కావించిన భవభూతి స్పందమునకు ప్రతిస్పందములు.

'రాము విప్రయోగ ప్రారంభము వెట్టివో' వనిపు
మని సీత వానుమను కోరగా అతడు చెప్పిన మాటలు
ఈ స్పందనలకు నిరూపకములు.

"సరస విశాల సర్వరుల స్వామియు నాక్షీ ఉత్తలీయమున్
బశి శయించు సొంప పయి భాగము నందలి తూలమీఁదఁ దా
నురవడి వేసి పోవు మఱియుం నెనుభక్తిని నేనుపోయి ప్ర
స్తరమున వర్ణుఁ బండు కొనెదన్ శిల మంటలు మండిపోవగన్"

"శ్రీయుత మూర్తి యొంటిగఁ బరింపఁగ నేనును సొంపలారులే
నాయన యెండు నెండుఁ జను నారయ నుండురు వానకేప్పుడుల్
పాయని రాజు నాజ్ఞ బడిఁ బల్లవ పాణి మరంత నంత నే
తాయను నిట్టి పిల్లవినకో గిరులందుఁ బ్రతిక్షణించుచున్"

(రా. క. సుందర - ఉషా - 239, 241 పద్యా)

ఈ రమణీయ విరహాము విని సీత నిలువెల్ల కన్నీరైనదట. సీత యేమి? హృదయములగల ఎవరైన నిలువెల్ల నీరగు సంఘటన ఇది!

ఈ రసస్పందనలతో పాటు సీతాకాముల తిరువురు ఒకవెలుగులని రెండు మూర్తులను అద్వైత రహస్యమును గర్భీకరించుకొను తాత్త్విక వ్యాఖ్యానము అంతస్సేవవినగ నుండుట విశ్వనాథని విశేషము.

ఓ సీత: భూస ప్రతిమలో ఆధ్యాత్మము దనరధుడుకాని, శ్రీరాముడు కాని సీతను 'మైథిలీ' 'వైదేహీ' యని సంబోధించుటమే ఎక్కువగ కన్పట్టును. సీత మిథిలా నగర రాజపుత్రి. మిథిల తరతరముల నుండి తత్త్వజ్ఞానమును జీర్ణించుకొనిన గడ్డ. విదేహ రాజ్యాధిపులు విగతమైన దేహాభిమానము గల రాజులు. ఆ జన్మసిద్ధమైన తాత్త్వికత, ఆ భూజానులకు, భూజాతులకు సహజము. అది క్షత్రియులలో మైథిలేయుల విశిష్టత. ఆ ప్రత్యేకత సీత యందు నిరూపించుటకే భవభూ సంబోధించ వోసనేమో! విశ్వనాథ ఈ సంబోధనలను గైకొని తత్త్వాభ్యాసముగ సీతా తత్త్వమును ఆధ్యాత్మము పరిపోషించును. సీత వేదాంత భావము జీర్ణించుకొనిన మైథిలుల యింటి ఆడుబిడ్డ యగుట శ్రీరామునికి ఆమెపై గల అత్యంతమైన అనురాగమునకు ప్రధాన హేతువు.

"ఓ వైదేహీ! మైథిలీ! జానకీ! యటంచు శ్రీరామమూర్తి
సాకారం బిలుచు
నా పిలుపు సవ్వడి తరంగ లమ్మోవారు ప్రాణ మూలమ్ము లందున
వాత్సల్యకోశమ్ము"
(శా.శ. బాల - కళ్యాణ - 29వ పద్యం)

జానకి బ్రహ్మవేత్తయగు జనకుని కుమార్తె. రామునికి బాల్య మునుండియు ఈ బ్రహ్మ జ్ఞానములపై మక్కువ యున్నట్లు విశ్వా నాథ చిత్రించుటలో ఆ లక్షణమును పట్టియే జానకియు అతనికి ప్రియతమురాలైనట్లు స్ఫురింప చేయును.

"ధాత్రి వమోంచు శక్తికిం బవ స్వంయుక్తి మున్నిదానికి వైదేహుల యింటి బుట్టు వవెనే నిర్వ్యాజ శమోక్తితో!"[1] అని రాముడు సీతను ప్రశంసించును. రాజసములో సత్త్వోద్రిక్త స్ఫురణ వైదేహి విశేషము. సముద్రమును కాంచిన స్థితుడు సీత కనులను స్మరించును " అన్నా! మైథిలి రూఢ బిడ్డలకు వేదాంతార్థ సంభార భావోన్మత్తరీతి నితాంత రక్తమునేత్రా ద్వయంబు లట్లుండునా!"[2] అని సీత కనులలో తాను వేదాంతార్థ సంభారమును చూచిన అనుభవమును స్మరించును.

"పై పౌరగ దుఃఖమున్నను లో పౌరగా సీమె కనులలో ధైర్యంబే దీపించెడు నీయమ ధాత్రి పాలక వంశ జాత తెల్లమగాసన్"[3] అని రామున అనుకొనిన మాటులలో సీత ధైర్యమునకు కేవలము క్షత్రియత్వమే కాక ఆమె మనసునందలి వేదాంత భావన కూడ. వివాహమైన తొలి రోజులలో రాముడు సీత మోమును, కనుముక్కు తీరులో బ్రహ్మవేత్తయగు జన కుని గాంచి నమస్కరించెడి వాడట. సీత అది కాంచినవ్వు టతో మరల ఈ లోకములో పడెడి వాడట. తండ్రి పోలి కలతో పాటు తత్త్వ జ్ఞానము కూడ ఆమె పుణికి పుచ్చుకొన్నదనుకోవాలి!

---

1. రా.క. అరణ్య - దశవర్ష - 205 పు॥
2. రా.క. సుందర - సంధ్యా - 229 పు॥
3. రా.క. " - పరత్రా - 52 పు॥

ఇంకొకచోట పెరిగినందున సీతలో ఏర్పడిన ఒక విశిష్టమైన తర్కపాండిత్యము అరణ్య వాసమున రాక్షస వైరమునకు కార్యకారణ సంబంధము నెప్పటి కప్పుడు ఊహించుటలో సీతకు సహకరించి నట్లు విశ్వనాథ నిరూపించును. జరుగబోవు సన్నివేశములు ముందే తెలిసినట్లు పలుకు సీత భాషణలకు హేతువు ఆమెలోని ఈ తార్కిక జ్ఞానముగ చిత్రించుట కవి ప్రతిభ. "ఊహకు నీకంది నయట్టి లంద వలదా అయా మనో భావముల్, ధాత్రి వహించు శక్తికిన్, దపస్సంయుక్తి మున్నన్ని దానికి వైదేమిల యింటఁబుట్ట వవెన్నే"[1] అని రాముడు ప్రశంసించుటలోని విశేషమిదే. "క్ష్మాసుత తర్కమనోజ్ఞవాణి"[2] యని వానుమ, రావణునిలో ఆమె సంభాషణను విని యనుకొనును. ఈ ఊహా పాండిత్యము తర్కము, నిత్యశ్రేష్ఠమే ఆమె మిథిలాత్మజ యగుట వలన వెర్పడినట్లు కవియించుట అవతార మూర్తులుగ ఆనువంశికమైన మానవలక్షణములు శక్త్యగతములనుటను నెప్పుట. పరమాత్మ ప్రతిబింబముగ ఈ స్వప్నే శకాస్పదాలు, అవతార పరమార్థము ఎరిగి వర్తించుటలో ఆ చిత్రశ్రేష్ఠము, నిత్య సుచిత్రము, వేదాంతార్థ సంభారము ఆమెకు సహజములనుట నిసూధమైన తాత్పర్యార్థము.

ఉభరత లక్ష్మణులు : నిత్యము రాముని దర్శించు కాంక్షతో క్షణమైన రామ వియోగమును సహించలేని వ్యక్తులుగా భరత లక్ష్మణుల ఆత్మీయతను నాటక కర్తలు గాఢముగ చిత్రించిరి.

---

1. రా. క. అరణ్య - దశవర్ష - 205 పు॥
2. రా. క. సుందర - ఉషా - 25 పు॥

తత్ర యాస్యామి యత్రాసౌ వర్తతే లక్ష్మణ ప్రియః
నామోచ్చారణ మాత్రేణ నిర్ధూత సకలైనసౌ యత్ర రఘువరః" [1]
అని రాముడు లేని అయోధ్యలో అడుగు పెట్టుటకే అంగీకరింపడు భరతుడు.

"సురలోక్యే పాద సుశ్రూషా వ్యాపేక్షా కర్తుమిచ్ఛసి
తవైవ దక్షిణః పాదః మమ సర్వో భవిష్యతి" [2]
అని రామసేవలో సీతతో సమానముగ వంతులు పడిన వాడు లక్ష్మణుడు.

రామ దర్శనమునకై, రామసాంనిధ్యమునకై తపించిన వివిధ వ్యక్తుల అనుభవములను ఋషి భాసాదుల మార్గమున రసరమణీయముగ విశ్లేషించి, అనుభూతి సమూర్ధ్రముగ రచించుట విశ్వనాథలో ప్రతిభా పాత్రలో కన్పట్టును. విశ్వనాథ పాత్రలలో వినితో పాటు కన్పట్టి వేరొక విశేష లక్షణము ఆ పాత్రల ఆధ్యాత్మికత. "మన కవులు, రచయితలు తమ పాత్రల ఆధ్యాత్మిక జీవితమును చిత్రించుటచేతనే తమ సాహిత్యమును విశ్వవ్యాప్తము చేసి కోవగలుగు చున్నారు." [3] అను మాటలను బట్టి చూచిన విశ్వనాథ పాత్రలలోని మహత్తుకు ఆ ఆధ్యాత్మికత కూడ ప్రాణము. ఇది కవి జీవ లక్షణమునుండి పాత్రలకు సంక్రమించిన లక్షణము.

---

1. ప్రతిమా నాటకము - భాసుడు - 3వ అంకము - 24 శ్లో.
2. " 1వ అంకము - 27 శ్లో.
3. విమర్శిని - విశ్వనాథ వాఙ్మయ జీవిత విశేష సంచిక - సంపాదకీయం - 'విశ్వనాథ సత్యనారాయణ' - పుట XVIII

"ప్రపంచమునందు ఏ కావ్యమైనను అయా సారస్వతములకు అలం కారప్రాయముగ నిలచి యుండుటకు హేతువు ఆ కావ్యమునందు గల ఆత్మయైయున్నది. ఆ ఆత్మ కవి జీవలక్షణము నుండి కావ్య మున అవతరించును. ఏ దేశము కవియైనను, ఏ కథ కల్పించినను తన జాతి సంస్కృతిని, తన దేశపు వైశిష్ట్య స్వరూప మును కావ్యమున సమన్వయింప చేయును."[1] ఈ అనుశీలనము విశ్వనాథ కల్పవృక్షమునకును సమన్వయించును. భారతీయమైన ఆధ్యాత్మికత, తాత్త్విక చింతన విశ్వనాథ రామదర్శనములో, విశ్వ నాథ పాత్రల రామదర్శనములో సంతృప్తిగా ఆవిష్కృతమై ఈ కావ్యమునకు చిరయశస్సును సముపార్జించినది.

"There are many stories in Ramayana. Why this story is like that? What is the secret behind the story? I have explained in my Ramayana."[2] అని విశ్వనాథ వారి ఉద్ఘాటన. రామాయణము నందలి ప్రతిసృష్టులకు, పాత్రకు ప్రయో జనమున్నది. రామునితో అనుబంధమున్నది. ఈ ప్రయోజన మును, పాత్రల అనుభూతుల వైవిధ్యమును, అందరికిని రాముడు కలిగించిన అనుభూతులలోని సామ్యమును, రాముడు వివిధ పాత్రలను దర్శించిన విధానమును విశ్లేషించుచు రచన సాగు టనే కల్పవృక్షము రామకథా భూమికగా కాగలిగినది.

---

1. కాదంబరీ రసజ్ఞత - శ్రీ పేరాల భరత శర్మ - పుట 3, 4.
2. విమర్శిని - విశ్వనాథ వాఙ్మయ జీవిత విశేషసంచిక - పుట 42.

తృతీయ ప్రకరణము.

రామాయణకల్పవృక్షము

- రామదర్శనము.

3. రామాయణ కల్పవృక్షము - రామదర్శనము

రామాయణ కల్పవృక్షము 'ఆత్మ నిత్యమ్మోకాలాద్యవచ్ఛిన్నమ్మో' అనుచు ఆత్మ స్వరూపుని చరితమున ఆరంభమైనది. యుద్ధ కాండమున హంస స్వరూప వర్ణనములో ఆ ఆత్మతత్త్వమే వ్యాఖ్యాతమైనది. రాముని ఆత్మ స్వరూపునిగ దర్శించినకవి ఉపసంహారములందు ప్రధాన ప్రతిపాద్యాంశమునిట్లు సూచించుట కావ్య శిల్పము.

కల్పవృక్షమందలి రాముని అయనము ఆత్మ స్వరూపుని అయనము. రామావతరణము నుండి అభిషేక పర్యంతము కల్పవృక్షమున వివిధ ఘట్టములలో విశ్వనాథ కావించిన రామ దర్శనము ఈ ప్రకరణమున వివరింపబడును. 'రామ' అనుకండ క్షీరములలో సీతారామ లక్ష్మణులు మువ్వురి తత్త్వములు అంతర్లీనములని పూర్వప్రకరణమున నిరూపితమైన అంశమే. ఆ మువ్వురును కలసి సాగినదే రామాయణమనుటచే ఈప్రకరణమున ఆ మూడు మూర్తుల ప్రయాణములోని పరమార్థ విశదీకరణము ప్రధానముగ నిరూపితమైనది.

బాల, అయోధ్య కాండలలో ప్రకృతి పురుషుల అవతరణ విశిష్టత, అరణ్య, కిష్కింధ కాండలలో లయకాల స్వరూపుడుగ నైవ తత్త్వ విశిష్టత, సుందర, యుద్ధకాండలలో వారివార బ్రహ్మమయమైన తేజో విశిష్టత రామతత్త్వ దర్శనములో కల్పవృక్షమున ప్రదర్శితమైనట్లు స్థూలముగచెప్పవచ్చును. ఆయా కాండలలో రామ తత్త్వ ప్రతిపాదనము చేయుటలో విశ్వనాథ చూపిన విశేషములు ఈ ప్రకరణమున

పరామర్శింపబడినవి. ఇందు కవిదర్శనము, సీతారాములక్ష్మణుల ప్రవర్తనా పరమార్థ విశదీకరణము ప్రధానము. ఈయా సన్నివేశములలో అనివార్యముగ వచ్చిన పాత్రల ప్రసక్తి తప్ప ఇతర పాత్రల ప్రసక్తి ఇందు స్పృశింపబడలేదు. దీనికి అనంతర ప్రకరణమున ఆయా పాత్రల దర్శనము చర్చింపబడును.

3.1. బాల కాండము

"కల్పవృక్షంలో బాలకాండ రామకథా తరువుకు బీజం లాంటిది. కావ్యకథా ప్రవృత్తికి బీజభూతాలైన కథా స్థాలనందులో సంతరించడం శిల్పం. నాటకంలో ముఖసంధినిర్వహణ మెంత ముఖ్యమో కావ్యంలో ఆదిపర్వనిర్వహణం అంత ప్రధానం. కల్పవృక్షంలో బాలకాండ భావికథా విస్తృతికి వసంతకోకిల" [1] అను శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యంగారి వాక్యాలు ప్రత్యక్షర సత్యములు.

బాలకాండమును రామదర్శన భూమికగా విశ్వనాథ సంతరించిరి. కల్పవృక్షమున రాముడు ఆత్మస్వరూపుడను ప్రతిపాదనము బాలకాండమున .. ఆరంభపద్యమునందే సూచితమైనది. ఆత్మ భౌతికమైన ఉపాధి నాశ్రయించిన సంస్కారము మాత్రము దైవిక స్పర్శ కలఁజేసిగ విశ్వనాథ నిరూపణము.[2] రామపాత్ర చిత్రణలో వారు చూపిన వైలక్ష

1. రామాయణ కల్పవృక్షం- డా॥ జి. వి. సుబ్రహ్మణ్యం- "విశ్వనాథ కావ్యము" నుండి - పుట - 219.
2. "సర్వజ్ఞుండునుగ సర్వకారణమూ వెల్లును దేశకాలములు కార్యంబులే ప్రతారింపవనే" - రా. క. బాల-అవతార-400ప.

ఇతరు నేపథ్యములగ విశ్వనాథ బాలకాండలో రామతత్వో
పతి పాదన చేయును. దానిని విశ్లేషించుట ఈ విభాగము
యొక్క ఉద్దేశ్యము.

3-1-1-మాతృ మూర్తుల వర్ణన:

మహా విష్ణువు మానవావతారమున ప్రభవించుటకు
దేవతలు దశరథుని పితృస్థానములగ నిర్ణయించిరి. దశరథపత్నుల
గర్భములు అందులకు అర్హస్థానములుగ నిర్ణయింపబడెను. "తన
కడుపు విష్ణు పంపించు కొనుటచేత మరి బగళ్ళైత కళ్ళేపు మొదలి
యుద్ధి" [1] అని విశ్వనాథ దశరథుని భాగ్య విశేషమును వర్ణించి
కౌసల్య, కైక, సుమిత్రల తత్వములు సిట్లుగా నిరూపించును.
"కౌసల్య ముక్తికాంతా సమానాకార నలి సుమిత్ర యుపాసనాస్వరూప
విజయ రమాకార వినయాంబుధి సుమిత్ర, కైకేయి మధు సామగాన
మూర్తి
కౌసల్య నవ నరతాళ్ళల మంజారికిని, సిత పుండరీకంబు శ్రీ సుమిత్ర
మందార పుష్పంబు మకరాళామణి సుమిత్ర, కైకేయి మనుజల్ల
కల్పవూపు" [2]

బాలకాండకు రామాయణమున దేవతలు విష్ణువుతో
దశరథ తత్వములను గూర్చి ప్రస్తావించును -
"తస్య భార్యాసు త్రిస్రుషు హ్రీ శ్రీ కీర్త్యోపమాసున
విష్ణోః పుత్రత్వ మాగచ్ఛ కృత్వాత్మానం చతుర్విధమ్" [3]
అని వారిని హ్రీ, శ్రీ, కీర్తులుగ కువమించిరి. "కీర్తిరితి
మోక్ష స్వరూపా; శ్రీ రితి సమృద్ధికరీ, ఉపాసనాస్వరూ

---

1. రా. క. బాల - 2వ్వే - 5 పద్య
2. రా. క. బాల - 2వ్వే - 7 పద్య
3. వా. రా. బాల - 15 సర్గ - 19 శ్లో"

వేణి ముక్తి గామినే; అపి న యజ్ఞసాధనే;" "స్త్రీ ది వ్యలేఖా ప్రకృతిః వాణే కారణ్ సర్వాత్మక ద్వంద్వం ప్రతిపాదస్తే" [1] అని వీనికి అర్థములు చెప్పబడినవి. వాల్మీకి ప్రో - కైకేయి, శ్రీ - సుమిత్ర, కీర్తి - కౌసల్యగా నప్పినట్లు ఆరోవాణి క్రమమునే క్రమాలంకారము చేసినచో వచ్చునేమో! విశ్వనాథ వాల్మీకి హృదయము నను సరింపమే కౌసల్యను ముక్తి కాంతగా, సుమిత్రను ఉపాసనా స్వరూపాగా, కైకేయిని సామగాన మూర్తిగా వర్ణించెనని పించును. వీరు ముగ్గురు వేద వేద్యుని లీలమున కందించుటకు అవతరించిన తల్లులు. వేదము జ్ఞాన, ఉపాసన, కర్మ విభాగము కలది. 'తస్మే భూయాసం త్రిస్వాహా' అనుటలో ఈ మూడు విభాగములు వాల్మీకి మనసునందున్నవనిమే లోచింతును.

దశరథుడు సంతానార్థము ప్రారంభించినది యజ్ఞమే రూపుడగు విష్ణువును. విష్ణువు సాంగముగ, సాయుధముగ పూజింపవలెను. అతడును అట్లే ప్రసన్నుడగును. దశరథునికి స్వీయ ఈ రీతిగా ప్రసన్నుడగునని బ్రహ్మోపాశీర్వాద ములలో విశ్వనాథ సూచించిరి. 'నిశాచర కంధ కరాళమూర్తి' 'మాయాధవుడు' 'త్రిదశ ప్రభు సంధ మెనవన' కోలుకు దశరథుని జన్మాంతర సుకృత ఫలముగ జన్మింప నుండెనని, శ్రీ విభుని కాయము కందకుండునట్లు పాన్పుగా కాపాడు శేషభోగి దశరథుని భారమును తానువెంయుటకో అన్నట్లు


---

1. కామకళావిలాసము - 126/7.8. (శ్రీం, శిం బీజవివరణములు).

అమనకు పుట్టినని, ఆ వైకుంఠస్వామి పాదపద్మములను అంటి యున్న గంగ నివ్వేములు స్వామి ధరించు పామకల నంటుకొని పొంచ జన్మించి వలె స్వామి కీర్తి తేజమును వ్యాపించుటకు దశరథుని కుమారుడుగ రానున్నవని, జగత్తును మోహాంధకార మున మున్చు ఆసురీ శక్తిని నాశన మొనర్చి సుదర్శనము అతనిని తండ్రిగా వరింప నున్నదని బ్రహ్మాణి ఆశీర్వదింతురు.

కౌసల్య, సుమిత్ర, కైకల యందు విష్ణువు తనను చతుర్ధా విభక్త మొనర్చుకొని ప్రవేశించును.

వేదము - (మాతృ స్వరూపము - కాండత్రయాత్మకము)



జ్ఞాన స్వరూపుడగు రాముడు కౌసల్యకు, కర్మస్వరూపుడగు భరతుడు కైకకు, ఉపాసనా స్వరూపుడు లక్ష్మణశత్రుఘ్నులు సుమిత్రకు జన్మించిరి. తల్లులనుండి బిడ్డలకే ఈ గుణములు సంక్రమించినవో! బిడ్డల వలన తల్లులకు ఈ అర్హతలు ప్రసాదింపబడినవో! రాముని బ్రహ్మవేత్తగ, లక్ష్మణుని ఉపాసకు

రా. క. - బాల - ఇష్టి - 400-403 పద్యములు

ఎగ చిత్రించిన విష్ణ్వాధార అలక్ష్మణములను తొలగియుండే ప్రతిపాదించెను.

చతుర్థ విభక్తమైన ఈ వేదతత్త్వములలో కొంత భాగము మోక్ష ప్రదాయిగా వనములలో తాపసాశ్రమ మండలమునకు వెడలినది. అసుర సంహార క్రీడ సల్పినది. కర్మస్వరూపముగ భరతుని రూపమున అయోధ్యనే పాలించినది. 'నగరస్థోవా వనస్థోవా పుర్యాం వా రాజ్య సంస్థితః' అని ఋషులు రాముని స్తుతించుటలోగా రాముడు రాక్షసుల అకృత్యములను శిక్షించుచ ప్రజల్ని తాను భరతుని ప్రతినిధిగ తన కార్యమును సేయుచుండి వనులలో తన పరమార్థమే ఇమిడి యున్నది. లక్ష్మణ సహితుడైన రాముడు వనము అందు రాజు. సీతాసహిత సహితుడైన భరతుడు నగరమునందు రాజు. అంతయు ఒకే వెలుగు.

పాయస ప్రదానమునందును ఈ ప్రధానత్వము సూచింప బడును. పాయసమున సగభాగము కౌసల్యది. ఆ మిగిలిన సగములలో సగము సుమిత్రది. అందు సగము కైకది. ఇంకను అందు సగమున్నది. అది మరల సుమిత్రది. పాయసములో ప్రవేశించిన వెలుగులో సగభాగము రాముడు. అవసలో సగము లక్ష్మణుడు. మిగిలిన సగము భరత శత్రుఘ్నులు. రాక్షస సంహార కృత్యమే వెరవిన రామ లక్ష్మణులు తొలగిన వెలుగులో మూడు భాగములు. మిగిలిన భాగము అయోధ్యలోనున్నది. అఖండమైన వెలుగు యొక్క తత్త్వము అంతరు నిండియున్నది.

కా. రా. అరణ్య- 1 సర్గ - 19 శ్లో.

కౌసల్య జ్ఞానము, సుమిత్ర ఉపాసన. కౌసల్యా-శరద్ఋతుల మండా
కిని, సుమిత్ర-సీత పుండరీకము అనుటలో వారిరువురు ఒకరి
కొకరు నిత్య సమీప వర్తులుగ నుండుట, ఒకరిలో ఒకరు లీన
మనుట సూచితములు. రామలక్ష్మణుల యందీ లక్షణములే
వాస్తవత్వమున సంక్రమించినవేమో! ఏకను నల్ల కలువగా,
సుమిత్రను మందార పుష్పముగా, కౌసల్యను నవ శరద్ఋతుల
మందారనిగ వర్ణించుటలో సత్త్వ స్వరూపుడను పరమాత్మ
సత్త్వ రజస్తమో గుణాత్మకమను మానవ రూపమున్నకే వరి
గర్భమున ప్రవేశించుట సూచితము.

ఇట్లు వేద స్వరూపుని అవతరణములో, ఆ అన్నిదమ్ముల
అనుబంధములో గల రహస్యమంతయు ఆది యందే వ్యాఖ్యానించి
విశ్వామిత్ర రామ తత్త్వమును సూచించును.

3-1-2. ఇష్టి - వసంతము:

రాముని జన్మము యజ్ఞముతో ముడివడియున్నది. యజ్ఞము
వసంతములో ముడివడియున్నది. యజ్ఞ సంకల్పము, ఆరంభము
యజ్ఞసంపూర్తి వసంతమనందే. ఇది 'ఋతూనాం కుసుమాకరః'
అను భగవానుని ఆవిర్భావ సూచకము. అఖండ కాలము యొక్క
కొలతకు ఖండ కాలమున సంవత్సరము ప్రమాణము. సంవ
త్సరము భగవత్స్వరూపము. యజ్ఞము మొదట ఆ యజ్ఞ
ఫలమను శిశువుల అభ్యుదయము వరకు 'తిరిగి వసంతకాల
మరు దెంచెను' అనుచు వసంతమును, సంవత్సర కాలపరిమి
తిని పలుమారు సూచించుట విశ్వామిత్ర రాముని అఖండకాల

స్వరూపునిగ సూచించును.

3.3 **పాయసము - వెలుగు:** యజ్ఞఫలముగ దశరథునికి లభించిన పాయసమునందు ప్రవేశించిన వెలుగు వందును పరమ పురుషతత్త్వమును విశ్వనాథ వర్ణించును. ఈ వెలుగు ఆదిలో శేషనయునిగ రాను రాను సూక్ష్మమైనదిగ వర్ణితమైనది. "ఏసిమి యై గాలికిని కారి పడిన యొక్క వలుసు నివ్వరి మల్లెన వెలుగొకండు"[1] జనపతి చేతియందలి పాయసము చొచ్చినదట. ఇది 'అనోరణీయాన్ మహతో మహీయాన్' అను తత్త్వము. 'నీవార శూకవత్తన్వీ పీతా భాస్వత్యణూపమా' అనుచు పురుష సూక్ష్మమునందుక్తమైన తత్త్వము. ఈ తత్త్వమే తల్లుల గర్భములందు వెలకొన్నది. విరాట్స్వరూపము స్థూలత్వము వదలి సూక్ష్మరూపము ధరించిన తత్త్వమిందు సూచితమైనదని విశ్వనాథ వివరణము.[2]

3.4 **స్వామి - కార్ముక ధనువు:** అవతార ఇండారంభమున దేవతల మొరలు వినవచ్చిన విష్ణువు తాపసిగ్ధ ధనుర్ధారిగ విశ్వనాథ చిత్రణ.[3] ఆ ధనువు ఇంగు ఇంగున మ్రోగుచున్నదని, రాక్షస సంహార సమర్థమని కవి సూచన. రామావతారమునందు తాపస ధర్మము, ధనుర్ధారణాది ప్రధాన విషయములు. రాముడు ప్రణవ స్వరూపుడన్నచో ఆ సందేశము ధనూరూపమున ధ్వనితము. ఈ అవతారమున ధనువు రామునితో

---

1. రా. క. - బాల - ఇష్టి - 431 ప.
2. కల్పవృక్ష రహస్యములు - విశ్వనాథ సత్యనారాయణ - పు. 31.
3. రా. క. బాల - అవతార - 2.32 ప.

అవిభక్తమైన ఒక భాగము. వాల్మీకి "మహారణ్యే మహేష్వాసౌ" అని రాముని అవయవ వర్ణనలో ధనుష్టమును కూడ కలిసి వర్ణించుటలో పరమార్థమిదియే కావచ్చును. "ధృ మహాధనుస్సన్ స్వామియొక్క మహాయుధములలో మూల విరాట్టు."[1] నిజానికి వాసన రూపమున విష్ణువు వచ్చుట "మహా విష్ణువు యొక్క స్వరూపము నిష్ణుడైన ఋషి స్వరూపమని చెప్పుట"[2] అని విశ్వనాథ ఈ కల్పనలోని తత్త్వమును వివరించిరి. కల్పవృక్షమున విశ్వనాథ రాముని ఒక ఋషి వలె, యోగివలె, యతి వలె చిత్రించును. అయోధ్యా కాండయందు ఒక ఋషికులపతి రాముని "సేతవేమి? సామంత్రియేమి? నిధేమి? మీరు ఋషులు కాకున్నగదవగ ఋషుల యందు"[3] అనినట్లు విశ్వనాథ వ్రాయును. ఋషుల వలె సేతా రాములను అంతర్వ్యాప్తులు. ఆ తత్త్వమున కిట్టి విభావాపనము జరిగినట్లు తోచును.

ఈ సందర్భమునసే "ఈ శ్రీశ మూర్తి అద్భుత శివాకృతి మూని పర మహాలంకారి యరుసదెంచె" అని కవి విష్ణువు స్వరూపమును వర్ణించును. "అద్భుత శివాకృతి" అనగా లలితాదేవి యొక్కమూర్తికల వాడు అన్నది వ్యంగ్యము. "శ్రీరామోలలితాదేవీ శ్రీకృష్ణస్స్వామీ లాకృతిః- రాముడు లలితా మూర్తి. శ్రీకృష్ణుడు స్వామిలాదేవి. ఈకావ్యము సీత యొక్క చరిత్ర. సీత లలిత."[4] సీతారాములు

1,2. కల్పవృక్ష రహస్యములు - విశ్వనాథ సత్యనారాయణ - పుటలు 35, 36.
3. రా.క. అయోధ్యా - అనసూయ - 117 వ॥
4. కల్పవృక్ష రహస్యములు - విశ్వనాథ సత్యనారాయణ - పు॥ 37.

అభిన్న తత్త్వమువే కాదు. అభిన్న రూపములును. ఇది వాల్మీకి తత్త్వమునకు విశ్వనాథ వ్యాఖ్య. ఏ లక్షణములు పురుషోత్తమున చెప్పినవో రాముడునందే అవే లక్షణములు స్త్రీ రూపమున చెప్పిన సీత యందును. మానుమ అశోక వనమున సీతను గాంచినపుడు వారి రూప సాదృశ్యము నిట్లు భావించును.

"ఆకృతి రామ చంద్ర విరహాకృతి, కన్నుల మీరు శ్రీమి హా
పాకృతి కున్నులన్ ప్రభు కృపాకృతి, నైశిక మందు రామ దే
వీకృతి సర్వ దేవమున యందున రాఘవ వంశమాళి ధ
ర్మాకృతి కూరుచున్న విధమంతయు స్వామి ప్రతిజ్ఞమూర్తియై" 1

ఆ రహస్యమే మిగుల సూచితము.

3.1.5. రాముని బాల్య క్రీడలు:

ఆ విష్ణువు శిశువున అవతరించినపుడు పరవశించినకవి భాగవతమున శ్రీకృష్ణని బాల్యక్రీడలకు పోతన ఎంత శక్తిగ వర్ణించునో అంత శక్తిగ వర్ణించును. ఈ లీలల మండిపడే శ్రీరాముని పరమేశ్వరత్వమును, పురుషోత్తమత్వమును విశ్వనాథ ధ్వనింప చేసిరి. శిశువుగ నున్న రామునికి బాడ్డ కోయగా వీరజము కాడు చిదిమిరని ఆయన నాభికమలము నందుండు బ్రహ్మ కలుకుమనెనట. ఎంత తత్త్వములే ఇట్టివి వెనుక కవితా సమత్కృతులు!

"మూడారత్మము కాళ్ళగజ్జెలు కటి జూతి స్వనత్కింకిణుల్
క్రీడా ముద్ధ ముఖార విందము రదావిర్భూత హాసంబులున్
క్రీడా కార్ముక మంస వీథికను చాపోద్ధూని వ
ల్గేడుం బాల్యకృతి తల్లివై కరము సామున రామచంద్రుండొగిన్" 2

బాల్య క్రీడల యందును క్రీడా కార్ముకము మీరువరకుండుటను వర్ణించుట విశ్వనాథ ధనువున కిడిన ప్రాధాన్యమే సూచకము. ఈ రూపము బాలకృష్ణని రూపము వలె మిన్న మధురముగ వర్ణించుటలో కవిలో పోతననే మనము దర్శించుము. "పోపో కమల దళేక్షణి పోపో మృగరాజ మధ్యమా" అని పోతన వలె రామునికి పాటలు కూడ పాడించినారు విశ్వనాథ. ఈ భక్తియే ఒకవిధము గా దశరథునిలో అయోధ్యా కాండలలోను పొంగులెత్తించిరి.

శైశవ లీలలందే అవతార విశేషములను దర్శించి

---

1. రా. క. సుందర - పరరాత్ర - 139 పు
2. రా. క. బాల - అవతార - 327 పు.

యతనిని చర్మించుట ఆత్మ స్వరూపునిగ రాముని చిత్రించిన కవి చూపిన విలక్షణత.

3.8. శివధనుర్భంగము - సీతాసందర్శనము:

విశ్వామిత్రుడు రాముని మిథిలకు కొనిపోవు జనకుని శైవచాపము చూపుమని కోరుట, శివచాపము తెచ్చుట జరుగును. విశ్వామిత్రుని శిష్యోపశమన రాముడు వినయముగ ఇది 'తాకుదునా, ఎక్కుపెట్టనా, పలువిరుల్ సేట్టుదునా' అని అడుగును. విశ్వామిత్రుడు 'తాకవే ఇంతియే చాలు ధనువు వనకును' అనును. అనగా రాముని పాలిట ధనువెంత తేలిక్కైనదో! అది మునికి తెలియును.

ఈ ఘట్టమున శివధనువున కెంత ప్రాధాన్యమో శ్రీరాముని జీవితమున ప్రధాన ఘట్టమైన సీతారాముల ప్రథమ సందర్శనమునకు అంత ప్రాధాన్యము. విశ్వామిత్రుడు ధనువును చూపి నెప్పగనే రాముడు "తత్సభా భవన నివిష్ట ప్రౌఢిశా పాథంబు పై యంతసున అంతఃపుర స్త్రీల కదలికలు సళ్ళు పట్టి తలమెత్తినన్[1] సీత ఎట్లు కన్పట్టెను!

వీ॥ "ఇదమిత్థమని నిర్ణయింపగా రాని దే కోర్కి వేగ రూపుగైకొన్నయట్లు
జన్మ జన్మాంతర సంగత మైన యోగ బలం బవధికి సాగినట్లు
ప్రాణములే బయటికి వచ్చి ముగ్ధాకార మెనయించి దర్శనమిచ్చినట్లు
తన స్వప్నములోని యుత్తమ భావ మానందముగ, చొంగి బింబమై పొడమినట్లు

వీ॥ లలయురుంధతియును నవాల్పయును గోసలాత్మజాతయు మువ్వురి ఆననముల
కన్నను చిత్రమును శృంగార భావ మొడి సిపట్టిన ముఖచంద్రు డొకడు లోనన్[2]

ఈ ఘట్టమంతట కవి రాముని 'రామచంద్రుడనే' చెప్పును. ఋషులందరు అతని నట్లే సంబోధింతురు.

---

1. రా.క. బాల - ధనుస్సు - 296 వ॥
2. వైదిక 297 వ॥

సభలో రామచంద్రుడు. పూర్ణమున ఆమె ముఖచంద్రుడు. సభ అంతయు ఒక వెన్నెల వాకయైనట్లున్నది. ఇది సీతా రాముల రూపాద్వైత సిద్ధికి కవి చేసిన సూచన. తన కోరికలకు రూపమున, ఆసలకు ప్రతిరూపమున, ప్రాణములో ప్రాణమున, ఉత్తమ భావమునకు ఆకృతిగ సీత యున్నదనుటలో వాక్కుకైన శృంగార స్పర్శలేని ఉదాత్త ప్రణయముతో పాటు సీత రామునికి భిన్నురాలు కాదు, ఉతనిలో నుండి వెలికి వచ్చిన మూర్తి అను అద్వైత తత్త్వ సూచన ధ్వని. ఈ పద్నాలుగు సందర్భాల్లో, (సంకల్పము), జన్మ జన్మాంతర సంగతము, తన స్వామి మున్నగు పదములు రాముని పరబ్రహ్మత్వ వ్యంజక మౌటచే అద్వైత సిద్ధాంతమును పరామర్శించును.

సీత కౌసల్య, అరుంధతి అహల్యలకన్న పవిత్రమైన దనుటలో పతివ్రతా పరమధర్మ మూర్తి భావముగ, 'శృంగార మొడిసి పట్టినట్లున్న' దనుటలో శ్రీరామునికి ఆమె శృంగార రసాలంబనముగ నిరూపింప బడినది. కావ్య పరముగ సీతారాములు శృంగార రసాలంబనములు. తత్త్వ పరిధిలో వాగర్థములు అనాదిదంపతులు. సీత రామునికి "వ్యగింద్రియసత పరమార్థ" మనుచు 'గవేషితార సంప్రాప్తి యై దర్శనాత్పూర్వమొదిగి'[1] అన్న మాటలలో కూడ ఈ రహస్యమే ధ్వని.

ఈ రహస్యము రామచంద్రునికి "నిత్యము బాహ్యాభ్యంతరంబు విస్ఫార శరాసలస్తకమై యుగపత్ప్రియ మిత్రమై" సుఖము విరింపుట, రాగుట తెలియక ఒళ్ళి సవ్వడి మాత్రమే వినిపించినట్లు. చాపమే చేయుచుం చెనో తనకే తెలియని ఒక అనిర్వచనీయమైన ఆనంద స్థితిలో, ధనువు విరిగిన సవ్వడితో కాని తన చర్యను గుర్తింప లేని పారవశ్యము శ్రీరాముని యందు వర్ణిత మైనది. రామునకి ప్రధానమైనది సీత కాని ధనువు కాదు.

సీతారాముల ప్రథమ సందర్శన సన్నివేశమిట్లు

---

1. రా. క. బాల - ధనుస్సు - 298 పు.

వర్ణించుచు కథను లౌకిక పరిధిలో నుండి దివ్యోత్ప్రేక్షణ స్థాయికి నిబ్బుటు కవి ప్రతిభ. సీతారాముల అనుభూములను వర్ణించుటలో ఈ లౌకికా లౌకిక సన్నివేశ కల్పవృక్ష కాన్వేషణ ఔద్దండ్యము పాటింపబడినది.

3.1.9 శివధనుర్భంగ ధ్వనిత:

శివధనుర్భంగ ధ్వని వివిధ లోకములకు వినిపించిన తీరును వర్ణించుట ధనుస్సు ఆధారముగ కల్పవృక్షమున కవి చేసిన చమత్కారము.[1] ఆరు కాండలలో రాముని తత్త్వమునకు ఇది నాంది. ధనుర్భంగ రావము చిట్టుగ వర్షించు మేఘములు మెరుపులు, పిడుగులతో కూడినట్లు భయంకరము. కాని అది దైవలోకమున 'అస్సల ద్విరుద్ధ ప్రమధైమై' క్రోధోద్దీపకము. స్వర్గలోకమున 'అప్సరో వటున సామోత్స్న ప్రసన్నాస్య వృద్ధిత్వాకార మనోజ్ఞమై' ఆహ్లాద చేతము. పితృలోకమున 'సుభిక్షాన్న భద్రాధ్వమై దర్వాపంబరమై' స్థాలలో భయోద్దీపకము, అశుభసూచకమునైనది. లోకము నందెవ్వరు చేయలేని పనిని ఒకరు చేసిన అది విస్మయమై పలువురు పలు విధముల చెప్పికొనుట పలువురికి పలు అనుభూతులు కలుగుట సహజములు. ఈ సహజత్వము నిచట కవి ప్రతిభాన్వితము.

తత్త్వ పరముగ చూచినచో రామతత్త్వము ప్రణవ స్వరూపము. ఈ ధనుర్భినాదమే ఓంకారము. ఇది పరమ పురుషుని వ్యాప్తి యాతి వ్యక్తికొక సంకేతము. రాముడీ అవతారమున ఏ పరమార్థమును సాధింప నెంచెనో దానికి శుభారంభము జరిగినదని, తన్నిర్వహణ కార్యమైన సర్వసామగ్రి సమకూడినదని అయా లోకములకు అందించిన సందేశము వలె ఈ ధ్వన్యనాదము స్ఫురింపును. ఈ ధ్వని వివిధ లోకములలో కలిగించిన అనుభూతి వైవిధ్యమును బట్టి యీ ఘట్టము మిట్టు వాల్మీకి మనుటకు అవకాశమున్నది. అవతార ఖండము నందు విష్ణువు ధనువులో కూడి వచ్చినట్లు వర్ణించిన

---

1. కా.క. బాల - ధనుస్సు - 301 - 305. ఇది మురారి అనర్ఘ రాఘవ ప్రభావముచే రచింపబడినదని పండిత పరిశీలన.

ప్రయోజనమునకు విరూపితమైన దినవత్సరము. ఈ అవతారమున రాముడు తన ప్రథమ సందేశమును జ్ఞానివాదమున పంపుట, ఆ భగవాకావతులే మాధుర్య, ఉగత్ప్రేమలు కలబోయుట మున్నగు శిల్పములు అరణ్య, యుద్ధ కాండములందు పొటింప బడినవి.

పరశు రాముడు వైష్ణవ ధనువు నిచ్చిన పిమ్మట వైష్ణవ ధనుర్బాణ స్థానముల ప్రతిష్ఠలు దిక్పాలంతట వ్యాపించెనను, దైవేయ లోకమునందే ప్రతి భగవిని విశ్వామిత్ర యజ్ఞ పద్ధతిలో వర్ధించి మురిసినను. పరశు రాముడు కార్త వీర్యార్జునుని గెలిచినవాడు. ఆ కార్త వీర్యార్జునుడు రావణునకు అలు అడించినవాడు. కావున పరశు రామ ప్రభావముతో రాముని విష్ణుత్వముతో పాటు రావణ వధ రామునిచే జరుగునన్న విషయము లోకమున రూఢమైనది. ఆ కొన్నిక దైవ్ లోకము కొలుకే చేయబడినదని ధ్యానించుటకే విశ్వామిత్ర ఇట ధనుర్బాణ స్థానమును అంతగా వర్ణించినట్లు తోచును.

3.1.10. సీతా రామ కళ్యాణము:

సీతారామ కళ్యాణము జగత్కళ్యాణము. ఈ కళ్యాణమునకు బ్రహ్మర్షి విశ్వామిత్రుడు నిర్వాహకుడు. బ్రహ్మర్షి వశిష్ఠుడు పురోహితుడు. బ్రహ్మవేత్త జనకుడు కన్యాదాత. సతానందుడు కన్యాదాతృవైపు పురోహితుడు. చూడవచ్చిన ఋషులు బ్రహ్మజ్ఞాన సంపన్నులు. పెండ్లి కొడుకు సాక్షాద్విష్ణ్వంశమే. సకృన్మే బ్రహ్మానంద మయమున్న సన్నివేశము. ఈ కళ్యాణములో లోకము పోకడలతో, రసానందముతో పాటు బ్రహ్మానందమునకు చిందులు వేయుటు కల్ప వృక్ష విశేషము. దశరథుని యందు మానుషానంద ప్రేమాణముగ ఆరంభమైన ఈ "వివాహానందము"[1] వశిష్ఠుల యొద్ద ప్రేమాణము పొంది జనకుని యొద్ద విశ్వేశ్వరాంతమైన విస్తృతి వహించి రామచంద్రుని యందు

---

1 రా.క. బాల- కళ్యాణ - 93 పు॥

పరిపూర్ణమైనదట. 'పూర్ణమదః పూర్ణమిదమ్' అను వేద మంత్ర భావనతో సీతా సమేతుడగు రాముని ఆనంద మయమగు పరబ్రహ్మముగ విశ్వనాథ వర్ణించును.

"ఆటుపములు రెండు మూడు ముత్యాలు సీత పావలులో
నిరుచెమటి పోసె
వాటమ్మకొని సందళ్ళూత ముత్యాలు రెండు రామచంద్రుని
మేన తారకలు పోలిసే" 1

సీత ప్రధ్వీ తత్త్వము. రాముడు ఆకాశ తత్త్వము. ఆ తత్త్వములకు కళ్యాణపు తలంబ్రాలలోని మధుర సన్నివేశములో స్పురింపచేయుట 'శసో వై సః' అని వేదము బడిన పరమాత్మ సంసార యాత్రకు కవి చేసిన కవితా నమస్కారము.

3.1.11. సీతా రాముల దాంపత్యము:

సీతారాముల శృంగార లీలలను ప్రకృతి వర్ణనలో ధ్వనింప చేయుచు ప్రకృతి పురుషుల ఉదాత్త దాంపత్య తత్త్వమును కవి బాలకాండలో పరిచయము చేసినట్లును. రాముని మేనిలోని ప్రతి రక్తపు బిందువు జానకి భావన యనెడి 'కోమల పారిజాత మూలామధు వాసన' లో నిండినది. ఆ మధువు అతని అయిదు ఇంద్రియములను తడిపినది. ఆ అనుభూతి 'అవాఙ్మానస మధురము' అని కవి వర్ణన.2 ఇది దాంపత్యధర్మములోని ఉదాత్తతకు పరమసీమ. వారి దాంపత్యము భూతి ఆత్మీయమైనది. భావనాగతమైనది. ఈమె అతని అణువణువున నిండి యుండగా ఇక వారికి వియోగ మేమి?

శ్రీరాముడు సీతతో కలసినపుడు తన కాలిపేరి బుగ్గిన మునికామిని ఉకాల్పి సాపవిమోచనమును పొందినప్పుడు పొందిన ఆనందము వంటి ఆనందము పొందును. అది అతనిలో సన్నని నవ్వుల చాలికగా వెలువడును. పరులెవరు చూచుటలేదు కదా అని రాముడు తత్తర పడును. అని విశ్వనాథ వర్ణించిరి.3

---

1. రా. క. - బాల - కళ్యాణి - 84 పద్యము
2. " - 151 "
3. " - 152, 153 "

శ్రీరామునిలో పరమేశ్వర స్ఫురణ కలిగినపుడు ఆ ఆనంద మిట్టి మంద మహసముగ వెలువడుట విశ్వనాథ సూచించును. ఋషులు తామే బ్రహ్మమై, బ్రహ్మమే తామై యుండు అద్భుత కళలు. వారి కడు రామునిను భవించినది అప్రమేయ ఆత్మానందము. జానకితో పొందిన ఆనందమునకు ఆ సామ్యము తెచ్చుట శ్రీరాముడు సీతతో పొందిన ఆనందము జీవ బ్రహ్మైక్య పరమైనదని ధ్వనింప నేయుటకే. వివరము పెడుమైన శ్రీరామ చంద్రుడు సవరిని చూచిన విధమిట తీరుకానినట్లు విశ్వనాథ వర్ణించును.[1] రామునిలో ఉట్టి అనుభూతికి ఇచటనే ప్రాతిపదిక వేసినారు విశ్వనాథ.

బంధువు లందరును ఎవరి యిండ్లకు వారే గగా తాను "వల్లభమతియై శ్రీరామ చంద్రుండారూఢాత్మాభిరాముడై" నెలవాలుకు నని కవి వర్ణించును.[2]

"ఆయన యాత్మలోని మధియు నాయనకే కడు సన్నిహమయ్యే లీలాయుత బుద్ధి తాను మిథిలా ముఖమై ఋషిరాజు వెంబడిన్ బోయిన వేళ శ్లోకార్ణవము పొందిన శ్రీయు హృదంతరంబునన్ దోయజనేత్ర జానకియె తోడనె నెరుసంగరాని మార్పై"[2]

ఇందు శ్రీరామునికి యాంపృచ్ఛికముగ జరిగిన తన వివాహ వృత్తాంతము తలపునకు వచ్చుట లౌకిక విషయము. ఇచట 'ఆత్మ', 'లీలాయుత బుద్ధి' అను మాటలను బట్టి, ఏకాంతమున నందు 'ఆత్మాభిరాముడై' నెలవాలుకు ననుటను బట్టి ఈ లౌకికములో తామే శ్రీరాములుగ వ్యవహరించుట అప్రయత్నముగ తోచునని ధ్వని. ఇది రాముని జీవ లక్షణములు అవుడపుడు వ్యక్తమగు పరమేశ్వర భావము. జానకి సతమైన రాముని అనుభూతి ఒక ఆత్మానంద సిద్ధి వలె తోచును. సుందరకాండ యందు రాముని అనుభూతి యిట్టిదిగనే నిరూపితము. ఇది విశ్వనాథ రామ పాత్ర చిత్రణలో ప్రాణిభూతమైన ఒక అంశము.

రమణీ దుఃఖ సమాప్తమే విరహ మారంభించెనా! నాటికిన్ రమణీ సాధు సమాగమంబునన్ నా స్వాంతమానందమొన్ కాంతమునా --- రా. క. సుందర - సంధ్యా - 243 పు
రా. క. బాల - కళ్యాణ - 143, 144 పు

వారు నవ దంపతులయ్యేను ఒకరి యూహా లాకరు ఇట్టే గ్రహింతురట. కలియకుండగనే సమాగమ సుఖమును పొందు దురట. "అనగా వారు నిత్య దంపతు లన్న సత్యాంశమును పొందుట మాత్రమే కృత్యము." అని విశ్వనాథ వ్రాసిరి.[1] మంటినుండి ఉదయించిన మైథిలి, మంటి నుండి ఆవాహమగన్న రాఘవుడు ఆత్మలోదసిని పండు వెన్నెల మయమగ చేసికొందురని విశ్వనాథ, వారి ఆనందమును దివ్య పరిధి యందునిల్పిరి.[2] ఇది ఋగ్వేద ప్రోక్తమైన ఋషి ప్రజ్ఞా సమాగమము. సీతారాముల సంయోగ జన్యమైన ఆనందమును విశ్వనాథ భావించిన విధమిట్లు అపూర్వము. అపూర్వము.

3.1.12. రామునిలో వైరాగ్య భావన:

కళ్యాణానంతరము రామునిలో ఒక వైరాగ్య శేష మోసినట్లు, వసిష్ఠులతో వేదాంత చర్చ చేసినట్లు విశ్వనాథ కల్పన. ఇది జ్ఞాన వాసిష్ఠ ప్రభావము. శాంత రస ప్రధానమైన కల్పవృక్ష కావ్య నాయకుని రస ప్రతిపాదనకు బీజము. ఈ వైరాగ్య శేషను రామునిలో ఆదినుండియు విశ్వనాథ పరిపోషించుచువచ్చిరి. అతనికి ఎన్నినాటికో మైథిలను ఎప్పుడెప్పుడు చూతునా అని ఆరాటము. అచట యాజ్ఞ్యవల్క్యని వాదాద్భుతము వంటి దాని నెప్పుడు చేతునా అని అభిలాష.[3] కళ్యాణానంతరము అయోధ్యకేగునప్పుడు కౌసల్య రథము కడకేగిన రాముడు ఆమె దుఃఖమునకు కలత పడి తల్లితో వేదాంత ప్రసంగము చేసినట్లు, ఆమె బాధ పడినట్లు విశ్వనాథ చిత్రించును.[4] ఈ వైరాగ్య భావము ఈ సృష్టిలోని మరింత ప్రస్ఫుటమైనది.

రాముని ఈ అంతర్వైరాగ్యము, నిర్వేదము కల్పవృక్షమందు సర్వత్ర కనబడ్డను, రాక్షస సంహార సందర్భమున శ్రీరాముడు చిట్టి భావనలే వ్యక్త పరచును.

---

1. కల్పవృక్ష రహస్యములు - విశ్వనాథ సత్యనారాయణ - పు॥ 144.
2. రా. క. బాల - కళ్యాణ - 180 పు॥.
3. రా. క. బాల - ఉపవాస - 408, 409 పు॥
4. రా. క. బాల - కళ్యాణ - 115-120 పు॥

"మాయా మానుష విగ్రహుడైన రామస్వామి వైకాగ్నికే
భాయుక్తిన్ దన యాత్మ, దీర్ఘ కొనె గాఢన్ సంభవిష్ణుమ
క్ష్మాయోషా తనయా వియోగ దవనజ్వాలన్ సమీపంగ నె
ట్లో యుండున్ మటి కేవలత్వపు మనుష్యత్వంబె సంధించినన్"[1]

రాముని లీల భవిష్యజ్ఞానకై వియోగమును తట్టు కొనుటకు ఈ వైకాగ్నిశేషమే సహకారించినదని విశ్వనాథ అనును. ఈ లక్షణము వలననే విశ్వనాథ రాముడు వేరు. వాల్మీకి రాముడు వేరు. విశ్వనాథ రాముడు శాంత రసాలంబనము. వాల్మీకి రాముడు కరుణ రసాలంబనము. దుఃఖము ననుభవించుచునే అందొక చిత్ర సౌందర్యము నవలంబించుట కల్పవృక్ష రాముని యందు కనబట్టు లక్షణము. అయోధ్యన్ కాండమున దశరథ మరణమును విన్నప్పటి రాముని అనుభూతి యిట్టిదే. సీతావియోగ శోకము నందును శ్రీరాముని దుఃఖము మిక్కిలి విశ్లేషణాత్మకముగ వెలువడును అతని చిత్ర ధ్వనిని తెల్పును.

'మాయామానుష విగ్రహు' డను పదమును వ్యాఖ్యానించుచు విశ్వనాథ 'ప్రథమ స్థితిలో తాను భగవంతుడనని మరచి పోవును. ద్వితీయ స్థితిలో తాను భగవంతుడని తెలిసి కొనును. ఇది మాయా మానుష విగ్రహ లక్షణము. ఇది యొక విలక్షణమైన పాత్ర సృజన, శిల్ప రచన."[2] అని వేగోపేతము. ఇది విశ్వనాథ రాముని లీల మిగిలిన రామాయణముల కంటె కల్ప వృక్షమున కన్పించు వైలక్షణ్యము.

అరుంధతి బోధతో రాముడు జ్ఞాన యోగము నుండి

---

1. రా.క. బాల- కళ్యాణి- 195 పు॥
2. కల్పవృక్ష రచనా సౌష్ఠవములు- విశ్వనాథ సత్యనారాయణ- పు॥ 141.

కర్మమోహమునకు మరలును. జ్ఞాన స్వరూపుడు కర్మ మాచరణము ద్వారా లోకశాంతి సంపాదనకై అవతరించి, ఇపుడు మరల ఆత్మాన్వేషణలో పడిన యెట్టని అవతార ధర్మమొసిన అరుంధతి ప్రబోధము. మరి కాంతా స్వరూప యగు కౌసల్య తనయుడు రాముని లో ఈ జ్ఞాన బీజములు సముచితమవునేమో!

అప్పటి నుండి వలసిన ప్రశ్నలకొనుట, చెక్కిళ్ళ లో తలపే కానీయక లోకవ్యవహారము సాగనిచ్చుట రామునికి అలవడినది. నిష్కామ కర్మయోగిగా, జ్ఞాని మై కర్మమార్గము ననుసరించు వ్యక్తిగా రాముని తోర్చిన కల్పవృక్ష కారుని చిత్రణకు ఇది పునాది.[1] తన మనసునందు బ్రహ్మ జ్ఞానమే వీడి ఆ స్థానమున సీత నిలిచినదని, కల్పితమైన మోహమును బోకటిలో సీత చిరుదివ్వెయని రాముడనును. "అహం బ్రహ్మాస్మి" అన్న స్థితిలో నుండి కూడ క్రియా వ్యాపార దృష్టిలో మాయనే అనుసరించు రాముని లక్ష్మణుని బట్టి సూచింపబడినదని గతి వ్యాఖ్యానము.[2] అస్వతంత్రమైన దేహమునందు జీవుడో, కాదో వచింపలేకున్నాని ఆత్మనిన్ను నిత్యముగా వాత్సల్యకొందునని రాముడు సీతతో అనుటయు సీతారాముల అద్వైత స్థితి సూచకము. ఇరు వురును విడదీయరాని ఒకే బ్రహ్మ పదార్థము.

3.1.13. రాముని హాస్యశీలము:

బాలకాండమున విశ్వామిత్ర రాముని హాస్య శీలమును రామునిబాల్య క్రీడల సందర్భమున పరిచయమొన ర్చును. రాముడు ధనుర్ క్రీడ సల్పుచు మంథరను చాకునట్లు బాణములు వేయుచు అది ఎంతగా హాస్యకారములు పెట్టిన

---

1. శ్రీరాముని ఈ నిష్కామ కర్మయోగము, జ్ఞానబోధ కల్పవృక్షమున విద్యుక్తము అనువర్తింపబడినది. అయోధ్యలో భరతునితో, కిష్కింధలో వాలివధ సందర్భమున తారతో, సుగ్రీవులతో, యుద్ధకాండలో రావణ మరణానంతరము విభీషణునితో చేసిన బోధలు జ్ఞాని ప్రసంగములే
2. కల్పవృక్షరహస్యములు- విశ్వనాథ సత్యనారాయణ- పుట 152

ఉంతగా చప్పట్లు చరచుచు హాస్యమును చూపునట్లు. శ్రీరామచరిత్రమునందలి స్వభావములే ఈ హాస్యశిలమొక ప్రధానలక్షణమని చెప్పి వాల్మీకి స్మరించి వదలిపెట్టినా తాను వ్యాఖ్యానమును చేయ చుంటినని విశ్వనాథ రామని హాస్యశిలమును సూక్ష్మ కాన్నిరహాస్యములు తెల్పిరి. "ఈ కల్పవృక్ష రహస్యము శ్రీరామచంద్రుడు శబరి వద్ద నెంతయో చూపించును. అయన ప్రదర్శించు విశ్వరూపమే ఈ హాస్యముండును. మకరాక్షుని వధించుటలో హాస్యము.

రాముడు బ్రహ్మానిష్ఠుడు. సాక్షాత్ బ్రహ్మ కదా! ఆయనకో ప్రపంచమొకటేల! --- లోకములో కొందఱులోక మునందు మునిపెట్టియే కాని ప్రపంచమందురు. కొందఱట్లు ప్రపంచరు. వారిలో వారికి తెలియకుండ వైరాగ్యమండును. ఈ వైరాగ్య మునకు, హాస్యమునకు నిత్యసంబంధమున్నది. ఏది మెట్టు పోయినను వారికి తెక్కలేదు.

రామాయణము నందంతయు శ్రీరాములు హాస్యములు చూపబడును. ఈ హాసనమేమిటి? భగవంతునకో లోకమలు చూచినచో నిందులో నేమియు లేదు కదా! అని నవ్వు వస్తుటయా? ---- ఇది ఒకమహా విషయము యొక్కో చ్ఛాయ మాత్రమే." [1] - అని విశ్వనాథ రామని పరిహాసశిలమును వైరాగ్యమునకు అనుబంధిగ, పరమేశ్వర భావనాసూక్ష్మత్వానికి పరిపోషకముగ చిత్రించినట్లు విశ్లేషించిరి. ఇది ఆమోదిస్తే అరణ్య కాండలలో సీతతో సంభాషించినపుడు, సూర్పణఖ ఘట్టమునందు మరింత ప్రస్ఫుటమగును.

3.1.14. సీతారాముల అవతార ధర్మ పరిజ్ఞానము:

విశ్వనాథ బాల కాండాంతమునందు సీతారాముల

---

1. కల్పవృక్ష రహస్యములు- విశ్వనాథ సత్యనారాయణ- పు" 63, 64.

మనసులలో మూరవిమోగ్నోతి కలిగినట్లు, ఆ స్నోతిని జానకీ శఘుశాములు ఒకరినొకరు వీడక మసలినట్లు వర్ణించును. శిశిరఋతుశాజు జానకి రతిసౌర్ష్యస్యమప వహరించినట్లు వర్ణించి, ఆ వెనువెంటనే విశ్వనాథ ఈ మూరవిమోగ్నోతిని తెల్పును. ఇది అరణ్యకాండమున హేమంతమున జరుగబోవు సీతాపహరణ సూచన. "ఇద్ధ అును పార్వతీ పరమేశ్వరులు. ఇద్ధ అొకని రామావతార భవిష్యత్ప్రార్థము భాసించునని అర్థము. లక్ష్మీనారాయణులు తామె చరించిబోవు అవతార కథాసమనమునకు తమ ఆత్మలను సిద్ధము చేసికొని యుంచినొ" రని విశ్వనాథ ఈ ఘట్టమును వ్యాఖ్యానించెరి.

ఇట్లు ఆత్మసంస్కారమునే బ్రహ్మపదార్థమై అవతరణ ధర్మమునే పాంచ భౌతిక రూపము దాల్చిన రాముడు తన కావ్య నాయకుడుగ విశ్వనాథ బాలకాండయందు ప్రతిపాదించును. మాయామానుష విగ్రహములగు రాముని లీల వ్యక్తావ్యక్తముగ లోను భగవత్తత్త్వస్ఫూర్తి, సీతారాముల ఆత్మలయందు తము అవతార పరమార్థము లీలగా స్ఫురించుట, ప్రకృతి పురుషులుగ సీతా రాముల అద్వైత తత్త్వ ప్రతిపాదన ఇంచు ప్రధానమయి. రామావతారమున ధనుస్సునకు గల ప్రాధాన్యము సూచితమై రాక్షస సంహార కాండకు బీజావాపనము జరిగినది. కాంతరసప్రధానమగు కల్పవృక్షమును వీడిన కవి నాయకునిలో అంతర్ముఖత్వమునకు, నిర్వేదమునకు ప్రాతిపదిక వేసి, ఆ వైరాగ్యమునకు అనుబంధిగా మహాశిలము పరిచయమొనర్చిరి. విరాట సూర్య కిరణాది ఘట్టములలో తాను కథా పరమార్థము కొరకు ఈ మహాశిలమును వినియోగించు కొనుటకు విశ్వనాథ బాలకాండ యందే పునాది వేసిరి.

---

1. కల్పవృక్షరహస్యములు - విశ్వనాథ సత్యనారాయణ - పుట 156.

ఇట్లు భవిష్యద్రామకథకు రంగభూమిగ, రామదర్శన విధానమునకు వేదికగ బాలకాండమునందలి సన్నివేశములు తీర్చబడినవి.

రాముని బాల్యలీలా విభూతి హృదయంగమముగ వర్ణించిన కాండము బాలకాండము. 'శ్రీరామం బాలకం ధ్యాయేత్ బాల కాండే' అని సంప్రదాయము.

3.2. అయోధ్యాకాండము

సీతారాముల వనగమనము ఇందలి ప్రధాన కథాంశము. రాముడు అవతార పరమార్థమునకు అభిముఖముగ దేవతా ప్రబోధనతో తనకు తానై వనగమనమునకు రంగమును సిద్ధపరచుట, వైకృత సామాన్యములతో ఆ ప్రయోజనమును సాధించుట విశ్వనాథ విశేషకల్పనము. వన గమనముతో పరమార్థము తెలిసి తెలియనట్లు వర్తించు సీతారాముల ప్రవర్తనా వైచిత్రి, సంభాషణా వైచిత్రి యిందు చమత్కారముగ నిరూపితమైనవి. సీతయే భవిష్యద్రామకథానిర్వాహకురాలన్నట్లు వనగమన సందర్భమునందలి కథాగతిలో ఘట్టము వర్ణింపబడినది. రాముడు వైకృతో పలికిన తీరులో, కౌసల్యాదినర నాథులతో సంభాషించిన తీరులో అవతారధర్మ పరిజ్ఞాతగా, నిష్కామ కర్మయోగమునవలంబించు యతిగా రెండంతరువులలో విశ్వనాథ వ్రేసిన విధము విశేషము. నాగరక వాతావరణమును వదలి ప్రకృతిలో విహరించు రామునిలో అప్రమేయ ఆనందకేళులు అతని పరమపురుష తత్వనిర్వాహకముగ విశ్వనాథ వర్ణించును. ఈ కాండాంతము నందు విశ్వనాథ ఇంతవరకు ప్రకృతి పురుషుల విహారముగ

సాగిన రామకథ శైవలాలగా, శివకేశవాతీత పరమేశ్వరశక్తిగా అరణ్య, యుద్ధ కాండలలో నిరూపింపజేసి తన శిల్పమునకు ప్రాతిపదిక చేయుట అరణ్యకాండ లోనికి కథను మళ్ళించుట ఒక విశేషము. ఈ ఘట్టముల వ్యాఖ్యానమే ఈ విభాగమునందు ప్రధానము. భరతుని ఆగమనము, ఋష్యాశ్రమ దర్శనము అనంతర ప్రకరణమున వివరించుటచే ఇందు ప్రస్తావింపలేదు.

బాలకాండాంతమున వర్ణింపబడిన శ్రీరాముని వైరాస్యములు నుండియే పట్టాభిషేక ప్రయత్నములు ప్రారంభమగును. బ్రహ్మచారి విరాగియైనచో తల్లిదండ్రులు వివాహము చేసి అతనిని మరలింతురు. కాని స్వయంప్రజ్ఞా విరాగియైనచో వ్యవహారము తారుమారు చేయును.[1] అందులకే దశరథుడు రామ పట్టాభిషేకమునకు త్వరపడెనని విశ్వనాథ కల్పన.

3.2.1. వనగమనము: రాముని భోగస్వామ్యము:

కైక కోరికపై రాముడు వనములకేగినట్లు వాల్మీకి చెప్పగా రాముని కోరికపై కైక ఆ వరములడిగినట్లు విశ్వనాథ కల్పన.

పట్టాభిషేక వార్త విని రాముడు సామాన్య మానవునివలెనే ఆనందముతో తల్లికి చెప్పుట, సీతారాములు విరువురు ఆనందలజ్జ పొందుట, అత్తగారి చీరయంచులు పూని లజ్జానతాస్యయై సీత దుఃఖ సంచరించుట, 'లచ్చే రాజని రాముడైన మేడ లక్ష్మణుడేల కాడురా!' అని లక్ష్మణుని కౌగిలించుకొని ప్రేమ చూపుట, సుయజ్ఞాది మిత్ర బృందమంతా వాస్తవమథురా లాపముల ప్రొద్దు పుచ్చుట రాముని సంసారములో కలిగిన రాగముల పొంగులు.

నాటి రాత్రి శ్రీరామునికి సమాధిలో దివ్యతలు

---

1. క. అమోఘస్- అభిషేక- కవ.

ప్రత్యక్షమై అతని అభిషేకమున కిష్టపడక తమ మనవులను సూచి ప్రశ్నించినట్లు స్మరించును. ఇది శ్రీరాముని అవతార ధర్మ ప్రబోధకమైన అంతర ప్రబోధన వలె విశ్వనాథ కల్పించిరి. ఆ రాత్రి రాముడు ఆవిషయమును కైకకు తెల్పును. తనకు రాజ్యమునందు కోరిక లేదనును. కైక అందులకు పరిహసించును. అప్పుడు రాముడు 'మున్నీవు నువ్వైమ్య నేర్పిన కోదండ కళా విచిత్ర గమన శ్రీ మేమసం నెప్పవే' - 'కనుచున నమ్మిలన్ నామిడికంబున చామ్మలు చెక్కి కొందునా? నను నటి సేయ వచ్చిన జనంబుల వ్యాపారములన్ పసుల్తునో' యని వితర్కించి ప్రశ్నించును. కైక ఆస్పర్శ పడును. రాము నిలి అవతార ధర్మ ప్రబోధములో సమాధిని ప్రధానము చేయుటతో రాముని మానవ ధర్మమునకే ప్రాధాన్యమీయ బడినది. యుద్ధకాండమున రాక్షస సంహారకాండకు పూర్వమున కూడ విశ్వనాథ నిట్లే దేవతా ప్రబోధము సమాధిలో నున్న రాముని కిలిగినట్లు వర్ణించును.

కైకను కలసి వెళ్ళినప్పటి నుండి ఆమె వద్దనుండి వచ్చు వార్తకై రాముడు ఎదురు చూచుచున్నట్లే యుండును. సుమం త్రుని ద్వారా కైకతో కూడి యున్న దశరథుని కడకు రమ్మని కబురందగనే "శ్రీరామ చంద్రు నయనాంతర తారకేయందు వింతయై చను చలనము" ఒక విప్త కన్న చక్షుర్వ్యాకులము అడినదట. పోయి వత్తునని చెప్ప, నీకు శుభములు కలుగవలెనని, 'దిక్పాలకులు రక్షిం తురు గాక!' యని ఆశీర్వదించి పంపుచుండ 'వచ్చియ్య రాని నగవు మొగమున నీకు చేయి మృదువుగ నొక్కి' రాముచంద్రుడు కదలెనట. రామునికి తాను వినబోవు వార్త యిష్టమైదని లేలా

తెలియుట వలననే సీతకు చనులిడలేక, ప్రసన్నముగ నవ్వలేక మౌనము దాల్చెను. అవతార ధర్మము అంతరాంతరములందు ఎరిగిన జ్ఞానము రాముని అనుభావ వర్ణన లీ వ్రాసెస్సైవెనది.

కైక వద్దకేసుటతోనే అమె 'పితృవాక్పాలన చేతువా! పట్టాభిషేకమునకు సిద్ధ పడితివి!' అనుటతో దశరథపుత్రుని 'సేత్రముల తారక లోకక వెత్తి' ఏదియో మాత్రమున జ్ఞప్తికి వచ్చినట్లై పులకించె. 'నీకును అమ్మలకును ఆత్మ బక్కటియేనా[1] అని పరవశించును. ఇతఁ శౌర్యము నేత్రముల తారకలతో మెరపులు, ఇపుడు ఆ తారక లోక దెత్తుట పరస్పర సంబంధము కల విషయములుగ తోచును. అమ్మల కళ్ళాణ రాముడై ఏగిన తనను పితృవాక్పాలనా దక్షుడవు కమ్మని ఆశీర్వదించెను.[2] కైక ఆ ఆశీస్సునకు అనుసుటిమను అవకాశమును కల్పించెను. ఋషుల వాంఛలిట్లు కైకమ్మ మన వయ్యెడలుట రామునికి ఆనందము, ఆశ్చర్యము. తన లోకకు కైక మళ్ళించినదను కృతజ్ఞతాభావము కనులలో పొంగినది.

లక్ష్మణుడు రామ వనవాసమున కిష్టపడక తల్లిని నిందించుటపుడును రాముడు కైకను సమర్థించుటే కాక మనకు విశ్వామిత్రుడు కొరిన అస్త్ర విద్యకు ఈ అయోధ్యలభ్యమా? ఇంపగు ఈ మహోత్కర్షమును విచారించి మాతృనిందను మానుమని పల్కుటయు రాముని అవతార ధర్మ పరిజ్ఞానమును సూచించును. కైక వరములనిని మహోత్కర్షము రాముడెరుగును. దేవతలు సమాధిలో తోచిన నాటినుండి 'అరని అన్నవైన తెలివై నని, లోన వివర్త మానుడైన' నిరఘు రామమూర్తి ... పితమునందు తనను [illegible] మాకారునిగ శరించుకొనె"నని

1. రా.క. అయోధ్య- అభిషేక - 317 - 320 పు॥
2. రా. క. బాల - కళ్యాణ - 127, 128 పు॥
3. రా.క. అయోధ్య- అభిషేక - 392, 394 పు॥.

విశ్వామిత్ర వర్ణించును. ఇది దేవతల సాధన వలన రామునిలో కల్గిన ప్రాప్తిరూపాను సంధానము.

3.2.2. అభిషేక భంగము - సీతారాముల స్పందన:

అభిషేకమునకు సిద్ధము కాదగిన యువరాజుగా వచ్చునను కొన్న రాముడు 'పార్థివ వరులు తోడక, వెల్ల నాడుసేకతో' సుమ్మయందు 'ఉరుకై పోరగ మున్న ధైన్యంబున సునికి, జూచి' సీత తెరల్చుకొన్న విస్మయమ : తీరగాపకాలున వచ్చి యిట్లనును.' 'నా మెదలి ఇట్లనునను అనుమానము వేడు నిజమైనది. దానికి కారణము మాత్రము తెలియలేదు.' రామునిలో పై పోరగ ధైన్యము న్నదని సీత కనిపెట్టుట, ఇట్లను నని ఊహించితి ననుట చిత్రము. అతడు పెదవి విప్పకమే, ఏమియు చెప్పకమే పట్టభంగ విషయము సీత గ్రహించును. లౌకికముగ ఇది రామధైర్యాన్ని మట్టి లోచిన యీవాగా ఒక ఎత్తిపోడుపు. పారమార్థికముగ సత్యము తెలిసిన జ్ఞానము.

ఆమె తన విషయము కనిపెట్టినదని ఎరిగిన రాముడు ధైన్యపు పోర వీడగా పన్నగానన్నీ, 'మరలవెలుగమున చిరుపు ద్రెమ్మగ' 'ఏమి అనుమానమది? ఉది యెట్లు జరిగెను? నీవే అనుమానము సూర్తి నాతో ఎప్పుడును అనలేదే' అనును. ఈ నవ్వు రామునిలో ఆత్మధైర్యము ప్రబుద్ధమైనపుడుకలుగు ప్రసన్నతకు దోహకము. మరలవెలుగమున చిరుపు తెచ్చు కొనుట లోకమును అనువర్తించును కోపము తెచ్చుకొనుట. సీత ఈ కోపము చూచి మీతో అన్నియు ప్రమాదములే అని అవని పాద ములంటి నమస్కరించును. 'ఈ వార్తని ఎవ్వరైన అన్నర్సి పడుదురు, నీవు కాన ఊరకుంటి' వని రాముడు నైక వరము అను సూక్ష్మ చెప్పును. సీత ఏది మో అనబోయి ఊరకొని

1. రా.క- అయోధ్య- ప్రస్థాన - 2 నుండి 13 వ వరకు ఘట్టము.

రాముని బలవంతముపై తన మనసులోని మాటను బయటపెట్టును.

"ఆ రాజు అంత అన్యాయము చేయగా మీరు ఇట్లు ఊరకుంటిరేమి? లక్ష్మణుడైన లేడా? మరు భూతిని గెలువలేరా? అట్లూ కొంప కుందులు అక్షౌహిణుల నున్నది." దీనిలో సీత ఊహించినట్లే రామునికి కోపము వచ్చి 'ఏనాటి పిన తల్లిలో ఇట్లు పలుకు మని చెప్పితి నందువా!' అనును. 'చాలు నిట్టిది నిజంబుగ పెట్టకు స్వామి నా పయిన' ని సీత బదులిడును. ఈ సంభాషణలో ఒకరి హృదయము నొకరెరిగిన సీతారాములు దర్శనమిత్తురు. వనవాసము ఏడు నాలుగేండ్లని రాముడు చెప్పగా ఆ దంపతులొకరి నొకరు చూచు కొనుచు అట్లే నిలతురు.

"అట్లులె చూచి చూచి యొక యంతకు నిర్ధరుడట్లే నవ్వుచున్ నట్టివ మీ తలంపులనఁగా జనకాత్మజ, రాముచంద్రుఁడున్ నట్టివ నీ తలంపులిది గాని నిజంబుగ నేను చేయవే పట్టని తల్లి వద్ద నెలవొంది యిదే చనుదెంచుచుంటినే"[1]

ఈ ఘట్టమున ఒకరి నొకరు చూచు విలుచుట, ఒకరంతకు నవ్వును ఒకరి పథకమని ఒకరు పన్నిన పన్నిదమును గూర్చి అనుకొనిరనుట, కైక ఈ పని చేసినదను టవదలి, ఇవి నీ తలంపులన్నీ నీ తలంపులని రెట్టింపు చేయుట లౌకిక పరిధిలో సంభాషించుకొను అలౌకిక మూర్తులను మన యెదుట సాక్షాత్కరింప చేయును. సీతారాములిరువురు అంతరమునందెరిగి ఆడు నాటకమువలె ఈ ఘట్టము భాసించును.

3.2.3 వనగమనము– జ్ఞానము వెనుక ఉపాసనగా లక్ష్మణుడు:

తన వనగమనమునకు రాముని ఒప్పించిన లక్ష్మణుడు ఊర్మిళా భవనమునకేగి తన భర్తృభావము

1. రా. క. అయోధ్య- ప్రస్థాన - 13 వ॥

మరచి సమాధి భావము నందును యోగిని యగు ఊర్మిళకు నమస్కరించి 'నీవు చెప్పినట్లే యైనది. లక్ష్మీనారాయణ సేవకాంతశులందెట్లు చేయవలె'ని ఆమెను ప్రశ్నించుట, ఆమె సమాధిలో మునిగినంత లక్ష్మణునికి బల, అతి బలబ స్మృతిచ్యుతి జరుగును. మొదట చెప్పినదిగాని తుది తెలియలేదని లక్ష్మణుడనగా 'యోగి జనౌషధ సంసర్గుడితోడ్పుల సత్ఫలితమావశాత్! నీకు నేను చెప్పగలదానినా!' అని ఊర్మిళ అనును. ఇరువురు కొగిళ్ళయందొదిగి అన్నపు నవ్వులు నవ్వికొందురు. వారిరువురిలో "కామన లేద, యున్నదియుఁగావలె; చిత్రము, కర్మయోగులో నే మహాత్ములా ప్రభువు లేగతి నంచియు నంటరన్నిటిలో" ఉండిరని కవి వర్ణించును. నేనెప్పుడును నీకు భావస్థిరమే. మనకు వియోగము లేదని ఊర్మిళ అనును.

ఈ 'అన్నపు నవ్వులు' నీతాకాములలో, ఊర్మిళ లక్ష్మణులలో సమానములు. వారిరువురి చాంపత్యము ఒకే త్రోవనే చని కవి చేయు సూచన ఇది. వీరి సంయోగమును సూర్మిళ్ళ నాథ ఇట్లనిరి. 'ఈ ఊర్మిళ కథ ప్రపంచమే లేనిది. ఊర్మిళా దేవి నిద్ర యన్న పెక్కస్తోల పాటు పూర్ణిమందుండెడిది. ఈ ఊర్మిళ యోగ మన్న భావ మెచటనుండి జనించినదో నాకు తెలియదు. ఉత్కళాది నుండి దిసమతి యైనదేమో! నా కల్పవృక్షమందు కూడ నేనీ ఛాయను వెలయించితిని. లక్ష్మణుడు ఆది శేషుడైనచో అతడు పతంజలి యోగ సూత్రముల మూలకందము. మాయ రాముని కి అనపాయిని యైనట్లు యోగవిద్య అతనికి అనపాయమే. ఈ విద్యే ఊర్మిళయై ఈ జన్మమందు రూపు దిద్దుకొన్నది."[1]

---

1. 'ఊర్మిళ" - వావిలాల రామమూర్తిగారి పద్మకావ్యమునకు విశ్వనాథ వారు ఇచ్చిన 'అభిప్రాయము' నుండి గృహీతము.

రామలక్ష్మణులిరువురి దాంపత్యములు భౌతిక వాసన లంటినవి. రాముడు జ్ఞాన మార్గమున మాయకు అతీతుడుగ నుండగ, లక్ష్మణుడు ఉపాసనచే దానిని సిద్ధింప చేసికొనును. అరణ్య కాండమున లక్ష్మణుని ప్రేమాతిశయ వర్ణనకు ముందు విశ్వనాథ ఈ విషయమును విస్పష్టపరచినారును. రాముడు వైశ్వమయ మోహమాయిన స్థితిలో లక్ష్మణుడు కుండలిని ప్రబోధ పూర్వకమైయితని సుతేజస్సును పెంచుటను కవి వర్ణించును. ఆ రహస్యములన్నింటికి పీఠికగా విశ్వనాథ ఈ ఘట్టమును తీర్చును.

3.2.4 వివరణాత్మక విశ్లేషణ:

వనవాసమున కేగు సీతారామ లక్ష్మణులలో వారిలో కమున గాని, కల్పవృక్షమున గాని దుఃఖము చిన్నదే యుండదు.

రాముడు చేయు సంభాషణ కల్పవృక్షమున చిత్రము గ తోచును. దశరథుడు కైకను నిందించి, సాకేతమంతయు రాముని వెనుక నేగవలయునని ఆనవెట్టిన వనగా రాముడు 'ఇట్లు చేసిన మృషకల్పుగాని వరసిద్ధి జనింపదు తండ్రి! నా మృషాపనయన సర్వాయత్నమును వ్యర్థము చేయకే! * నిన్ను వేడెదన' అని పల్కును. ఈ మాటలలో రాముని ధర్మవ్యగ్రత వానవచ్చును. అవతార ధర్మ పాలన వ్యక్తమగును. నాకు రాజ్యమ్మపై కోరికయే లేదు. ఈ సీతయు, సౌమిత్రియు నన్ను బలవంతపెట్టి యిట్లు చేసిరి. ధర్మము కొరకై నేను సకలమును - ఈ మైథిలినైన విడెద 'నని రాముడు పితృవాక్పరిపాలనార్థమే అడవులకేగ నట్లు పల్కును. ఈ ధర్మమును చేయుటకు సాయపడిన త్రిపాఠాశియగు పినతల్లిని పట్టుకొని ఈ సాధింపులు, చెడరింపులు ఏమని దుఃఖపడును. 'సాధారణమ్ము ధాత్రియిచ్చి వినోదం బొనా యీ నాకునున్' అనును. వైరాగ్య భావనచే తనకు రాజ్యే

వ్యామోహము లేదనుట లౌకికమైన అర్థము. తాను జనకాత్మజయందు. తనకే ధాత్రి యొక లెక్కకాదనునది వ్యంగ్యముగ తోచు అర్థము.

కైకను వలచిలమ్మని కోరినది కూడ రాముడే. అందరును 'చీ చీ' యనగా కైకను చూచిన రాముని వదనమున మాత్రము 'శాకాచాంద్రీ చిక్కణి' మహాపాచరణిమ తోచును. అంతఃపురమంతయు రాముని నిలువుమని దుఃఖమునమునిగినను రాముని సందేకరుగదు. తల్లి కౌసల్యను కనిమైన తల్లడిలడు. రాజును, రాణులను కాంచి మైన మెత్తపడడు. రథము తోలుమని సుమంత్రుని అందర పెట్టును.

ఆయన విరాగి. లోకములోని దుఃఖమతనికోపట్టదు. 'యతియును మృతుడును లోకప్రసతి వారలు కారు. వారికి చింత యేల? మీరు సంసారులు. నేను నిస్సంసారుడను. ప్రభ్రోసము పొందిన భోగశిరంసామతి యగు రాముని లో మీకు సామంధమేమి?'[1] అని తల్లి దండ్రులతో పలుకుట ఆ యతి లోని వేదాంత ధోరణి. వైరాగ్య చిత్తవృత్తికల ఆ జ్ఞానికి వన వాసము దుఃఖహేతువు కాదనుట లౌకికుడగు రాముని లక్షణము. ఆ రాముడే కైక యెడ 'తల్లి చివరి దాక తనను రక్షించి నందుకు సంతసించి పాదాభివందన మాచరించే'నని కవి వ్రాయును. ఇది అవతార పరమార్థమెరిగిన రాముని లక్షణము.

3.2.5. సీతారామలక్ష్మణుల రథారోహణము:

వన వాసమున కేగు సీతారామలక్ష్మణుల రథారోహణమును వర్ణించుటలో వాల్మీకి చూపిన శిల్పమునకు వ్యాఖ్యానముగ విశ్వనాథ వారి రథారోహణమును వర్ణించును.

సుమంత్రుడు తెచ్చిన రథమునై సీత, ఆమె

---

1. శ్రీ. రా. క. అయోధ్యా- ప్రస్థాన - 294, 295 పు

వనుసరించి రామలక్ష్మణులు అధిరోహించిరని వాల్మీకి వర్ణన.

"తం రథం సూర్య సంకాశం సీతా ప్రాప్తేన చేతసా
అరురోహ వరారోహా కృత్వాఽలంకార మాత్మనః"
'అథో జ్వలన సంకాశం చామీకర విభూషితమ్
తమారురుహతుః స్మార్క్షం భ్రాతరౌ రామలక్ష్మణౌ" [II 2-24-13, 16వ్లో]

'కృత్వాఽలంకార మాత్మనః' అనుచు అలంకార ప్రాధాన్యమును చెప్పుటు 'సర్వాభరణ భూషితా' యని వర్ణింపబడిన లక్ష్మీతత్త్వమును స్మరింపచేయును. సూర్య సంకాశమగు రథము ఆమె అధిరోహించి నంతనే జ్వలన సంకాశమైనదట. 'తామగ్నిర్వర్ణాం తపసా జ్వలన్తీం' అని శ్రుతి. ఈ దేవీ తత్త్వమిందలి ధ్వని. 'చామీకర విభూషితమ్' అని రథమును వర్ణించుటలో 'హేమాభాం పీత వస్త్రాం' అనుచు వర్ణింపబడిన దేవి బంగారు కాంతులు వ్యాపించుటలో రథము చామీకర విభూషితమైనదని అన్వయింపనగుచున్నది. ఈమెనను సరించి రామలక్ష్మణులు రథమునధిరోహించుట భవిష్యత్కథలో సీతవలననే ఈ కథ నడచునన్న అర్థమును ధ్వనించును.


అయోధ్యా కాండయందు సీతాపతియగు రాముని ధ్యానం పవలెనని రామాయణ పారాయణ క్రమమున చెప్పబడినది.[1] విశ్వనాథ వాల్మీకి సూచించిన కథా పరమార్థమును, సంప్రదాయమును బోధించి యిట్లు సీతారామలక్ష్మణుల రథారోహణ ఘట్టమును వర్ణించినట్లు తోచును. ఇవి నాలుగు పద్యములు[2]

మొదటి పద్యమున కథలో సీత అలంకార సామగ్రికి గల ప్రాధాన్యము సూచితమగుచునే సర్వాభరణ భూషిత యగు లక్ష్మీ తత్త్వ స్ఫూర్తి భాసించును. రామలక్ష్మణులతో కూడిన

1. బ్రహ్మాండ పురాణ వచనము-ఆధారము- చూ. 2వ ప్రకరణము. పు॥37.
2. రా. క. అయోధ్యా- ప్రస్థాన - 279-282పు॥

శివ స్ఫటికాను దాత్తములచే దీపించు ఉదాత్త దీధితిగా, సత్త్వ రజస్సులచే సేవింపబడు తమోశేషముగా, ఈశాన్య ఆగ్నేయములందు వ్యాపించిన ప్రాచీదిశాకాంతిగా, ఋషి ఉపపంచకములచే సేవింపబడు సామగానవిద్యగా వర్ణించుచు 'ప్రభుత మెయ్యసుమంత్రా నీత రథము మీద శ్రీ జానకిదేవి' పాఠము చెనసి విశ్వనాథ వర్ణించును. ఇందు సీతారాముల వేదవేద్యత్వము, సీత మాయా లక్షణము, దేవీ తత్త్వములు సూచితములు. ఈశాన్య, ఆగ్నేయ దిశలకు వ్యాపించిన ప్రాచీ దిశాకాంతి అనుటలో అంబికా తత్త్వము సీత యందు నిరూపితము.[1] 'శ్రీ జానకీదేవి' అనుటలోని 'శ్రీ' కారము శ్రీ విద్యాతత్త్వమే సీత యని సూచించుటకే. రామలక్ష్మణుల మధ్యనున్న ఉపేంద్ర రౌద్రముల మధ్య ఉత్సాహ కళికగా, కర్మ జ్ఞానముల మధ్య యోగముద్రగా వర్ణింపబడినది. వారిలోని ఉత్సాహశక్తి ఆదేవి. 'సుమంత్రా నీత రథము మీద' అనుచు మొదటి మూడు పద్యములలో వర్ణించి పిమ్మట 'సుమంత్ర చోదిత రథము మీద' అని విశ్వనాథ వేయుటకు. సుమంత్రుడు చోదితము అనుటలో అవతార రూపమున మానవులుగ సీతారాముల గమనము సూచితము. సీతారాముల అవతార ప్రయోజనమే స్నేహమైన అయనము ఆరంభమైనది. వెనుకటి కథ అంతయు పూర్వరంగము. రాముడు జ్ఞానియై, లక్ష్మణుడు యోగముచే సత్సందర్శన సామర్థ్యము కలవారయినా ఇకముందు మాయను అనుసరింపరని రామలక్ష్మణుల రథారోహణములో ఈ వర్ణనలో

1. అంబికా పంచాయతనమున ప్రధానదేవత అంబిక. ఆగ్నేయమున శివుడు. ఈశానమున విష్ణువు.
శ్రీ మాతంగీయ కర్మ విరచిత శ్రీ త్రిశతీయ స్తోత్ర భాష్యము నిత్యకర్మాహ్నికము నుండి గృహీతము. పుట-120



ధ్వనింప చేయుట వాల్మీకికి వ్యాఖ్యానము చేయుట.

3.2.6. అరణ్య వాసములో రాముని ఆనందము:

సీతారామలక్ష్మణులను వదిని దాటించుటకు వచ్చిన వానికుడు సీతను 'పంగారపు బొమ్మ' యని 'పురము లేని పసుపు ముద్ద' వలె నున్నదని ఆమెలో దివ్య భావన చేయును. రాముడది విని తన స్నేహితుడగు గుహుడు ఈ వానికునికి తమ ను గూర్చి దేవతల మన్నట్లు చెప్పియుండునని తలచి, అతని స్నేహమును తలచుకొని ఎరుగనిది నవ్వును. రాముని నవ్వును చూచి సీతా లక్ష్మణులు అరణ్య ప్రవేశము చేసినప్పటినుండి ప్రభువు మొక్క ఔచిత్యంగా లక్ష్మణమే ఉదహరించినట్లున్నది. నగరము లేని కైతవమైన నాగరకత్వ భావనమును లాడుగును పూనేనేమో యని, 'ప్రకృతిలో నొకడై పసివాని వలె కనబడుచుండె'[1] నని అనుకొందురు. అట్టి మైన ప్రకృతిలో ఆనందించు పరమ పురుషుని లక్ష్మణమిందు వ్యంగ్యమే.

"తామస్మాటవె యుండిరి, వాడే సంసారమెల్ల తమరు నయోధ్యా స్వామివె యసటేదో లీలామాత్రము గాఁగ రామలక్ష్మణ సీతల్."[2]

వానికి అరణ్య వాసమే సహజమై, అయోధ్యా వాసమే లేలగా అనిపించిన దనుట ఈ తత్త్వమునే కవి ధ్వనించును. ఈ సంసారమెల్ల తామే. అయోధ్యకు ఏతికలసుట వారికొక లీల.

రాముని పరిపాలనశీలము అరణ్య వాసమున అయోధ్య లో కంటె అధికముగ వికసించును. భరతుడు రామ పాదుకలు నెక్కొని అయోధ్యకు బయలు దేరిన అనంతరము సీత పర్ణశాల వాకిలి ముందు వారినే చూచుచు నిలుచును. రాముడు సీత బాధ పడుచున్నదని తలచి ఒక చమత్కారము చేయును. బంధువు

1. రా. క. అయోధ్య- ప్రస్థాన - 511 నుండి 523 పుట.
2. పైది - 560 పుట

లేచిన చాటికే పోయి మరలి వచ్చి "అత్తలు నిన్ను వదలి పోయినామని బాధ పడుచున్నారు. నిన్ను వెంటఁ గొని పోయినను భారుండవనుకొనుచున్నారు.' అని పరిహాసమాడును. ఇరువురును నవ్వుకొందురు. ఆ నవ్వులు సముద్రమందలి మకరముల వలె, మల్లియల వలె నున్నవని, వారి కన్నులు మేఘ దర్శనమున పరవశించిన నెమలి పింఛపు విప్పుల వలె నున్నవని విశ్వనాథ వారి ఆనందమును ప్రకృతిలోని లక్షణములతో మేళవించి చెప్పును.[1] ప్రకృతి పురుషుల యొక్క ఆనందము యొక్క స్వరూపమును ఆ ఉపమలలో స్ఫురింపఁ చేయుట చిత్రము. ఈ వెల్లని అచ్చమైన నవ్వులు సీతారాములలోని పరమేశ్వరత్వ స్మరణకు సూచకములుగ విశ్వనాథ . కల్పన. అయోధ్యలో అరణ్యవాసమునకు వచ్చు రాముని చూచి అందరు దుఃఖించుచుండ అతని వదనమున మాత్రము 'రాకా చాంద్రీ చిక్కని హాసము'. వన గమన సందర్భము నందలి సీతారాముల సంభాషణములోని అచ్చమైన నవ్వులు. ఆ వరుసలలో చూచిన ఇచటి నవ్వులందును ఏదియో పరమార్థమున్నదని పించును. వనవాసమున సీత కూడ ఉండుటయే ఋషి అవతార కార్యనిర్వాహణకు పునాది. ఆమెయే వెడలి పోయిన ఇందు అర్థమే లేదు. అందులకే రాముడు 'వారు నిన్ను కొని పోవుదమనుకొనిరి' అను పరిహాసమాడుట వారిరువురికి నవ్వు తెప్పించినది. ఇది వారికి తెలియునని కవి చెప్పడు. రాముడనడు. సీత అనదు. కాని కవి తాను వర్ణించిన సన్నివేశముల వరుసలో, అచ్చపు నవ్వులలో పాఠకుల 'ఊహకే వదలివేయును.

3.2.7. సీతారాముల లీలలు- రామకథా పరమార్థ సూచన:

అయోధ్యా కాండ యందలి సీతారాముల

1. రా.క. అయోధ్య - అనసూయ - 3 ప॥ నుండి 9 ప॥ వరకు ఈ ఘట్టము.

వర్ణనకు బాలకాండ యందు బీజావాపనము జరిగినట్లే అరణ్య కాండ యుండలి తత్త్వమునకు అయోధ్యా కాండాంతమున బీజావాపనము చేసినారు విశ్వనాథ. అనసూయా మందిరమున సీతా రాముల వనవిహారమును ప్రకృతి పురుషుల విహారము వలె చిత్రించి విశ్వనాథ రాముని భవిష్యత్ ప్రస్థానము వంతను అందే సూచించును.[1]

వనము వండేసు రాముని చూచి కుసుమములు నవ్వినట్లు నవ్వును అది వందమంది మరదండ్రు పరాచిక మాడినట్లున్న దనును. ప్రకృతి సీత- పురుషుడు రాముడు. ఆమె ఉపాధిగత ప్రకృతి. ఇది జడ ప్రకృతి. ఈ ధర్మమునే ప్రకృతి ఆమెకు సోదరి. కాకా వారి పరిహాసములు భావగారితో పరాచికముల వలె నున్నవి. మృదు మందహాసములో 'భూమి దుహితా' తన చేమలలో లతలను తోలగించుచు ఏగుచుండగ రాముడామె లో 'వైదేహీ రాజ్ఞీ ప్రేమా విభవము' కనెనట. ఆమె భూమి దుహిత. ఆ చెట్లును భూమిదుహితలే. ఇదిమే వారి సోదరీ భావము. ఆ లతలలో సీతను చూచిన రామునికి ఆమెలోని వైదేహీ రాజ్ఞీ ప్రేమారము అనగా ఆమెలోని దేవీతత్త్వమైన సీతాతత్త్వము పోయి ప్రకృతి తత్త్వము సోచరించినట్లున్నది. అతడు సీతతో-

"నీవును మా సౌమిత్రియు నా వెంబడి నుండ, జూచినావోలేదో యీ విశ్వ సర్వ వైభవ మావిష్కృతమైన యట్లే యతివానాకున్"[2] అనును. లౌకికమున ఇది రామని ఎత్తిపొడుపు. అయోధ్యా వాసులు మరలి పోయినందులకు సీత దుఃఖపు చిన్నెలు చూచి రాముడు నీకేమో గాని నాకు మాత్రము మీరే సర్వప్రపంచమనుట.

---

1. రా.క. అయోధ్యా- అనసూయ మందిరాది యందలి భూమి.
2 మైథిలి - 24 పు.

ఈ లౌకిక ప్రసంగములో వారు మువ్వురు కలసినపుడు ఈ సృష్టి యంతయు అను అలౌకిక తత్త్వ స్ఫురణ యున్నది.

సీతా రాముల ప్రకృతి పురుషతత్త్వమును ఇట్లు ధ్వనించిన కవి ఆ పిమ్మట వారిరువురు చిత్రకూట గిరి ప్రాంగణము లందరి సుమకుటీరములందు విహరించుటను శివ పార్వతుల వలెనే వర్ణించును. పర్వత గుహలలో చిత్రితమైన కథలలో ప్రతిమలలో వారు శివలీలలను దర్శించుట, సీత తమను శివ పార్వతులతో పోల్చుట, శ్రీరాముని చేతిలోని ధనుస్సును పినాకముతో పోల్చుట వర్ణితములైనవి.

ఆ పిమ్మట కవి వానర వృత్తాంత కల్పన చేయును. శ్రీరాముడు సీత కోసరు చిత్ర వర్ణ సమ్మిశ్రితమగు తిలకమును తీర్చును. తరువాత సీత కొప్పుకై పూవు వేరుటకు వనములోనికి పోగా సీత చాను కూర్చున్న చెట్టుపైనున్న వానరమును చూచి భయపడుటతో స్వేదమునకు ఆ బొట్టు కరగిపోవును. రాముడు చెదరింపగా ఆ వానరము వాస్తవ్య యము శిరమున చేర్చి వెడలిపోవును.

ఇటు కవి ప్రకృతి పురుషులైన సీతారాముల లీలాభాగి, అయోధ్య కాండల యందలి వృత్తాంతమును తాను తోర్చితినని, ఇక ముందు వారి శైవలీల వర్ణింప బడునని సూచన చేసి, వానర వృత్తాంత కల్పనతో సుందర కాండ కథార్థమును కూడ ధ్వనించిరి. ఈ పిమ్మట కాకాసుర వృత్తాంతము వర్ణితమైనది. వాల్మీకము నందిది సుందర కాండ యందు సీత చెప్పిన అభిజ్ఞానముగ నున్నది. దీనికి అయోధ్యా కాండ యందు తావు కల్పించుట భాస్కర, రంగనాథ రామాయణ ములందును కలదు. కాని విశ్వనాథ ఈ క్రమములో కాకాసుర వృత్తాంతము నిట అనుసంధించుటలో ఒక రకాస్పదమున్నది.

కాకాసురుడు రామ బాణశక్తిని త్రిమూర్తులు నివారింపలేక పోగా మొదకు రామునే శరణు జొచ్చెను. ఈ కాకాసురుడు రావణాసురునికి ప్రతీక. సీతకు చేసిన అపకారమునకు రాముడెట్లు శిక్షించునో సూచన ఈ వృత్తాంతము. రాముని శక్తిని గ్రహింపక సీత నపహరించిన రావణుడు తుట్టి తుదకు గాని రాముని బ్రహ్మాదిష్ట మహేశ్వరాతీతమైన శక్తిగా గ్రహింపలేక పోయెను. ఇది కల్పవృక్షమున యుద్ధ కాండలో నిరూపితమైన రామ తత్త్వము. కాకాసుర్ మూలమున యుద్ధకాండ కథ యిందు సూచితమైనది. శ్రీరాముడు భవిష్యత్కథలో నైవ తత్త్వముగ, శివకేశవాతీత పర బ్రహ్మ తత్త్వముగ నిరూపింప బోవు రామదర్శన పద్ధతిని కు నేపథ్యమును సంతరించుట విశ్వనాథ విశిష్ట ప్రతిభ.

ఇచటనే కాకాసురుని ముఖమున విశ్వనాథ రాముని మహాత్మ్యమును సూక్ష్మ వ్యాఖ్యానించును.

" అది కాదు గాని తల్లీ! యిది చెప్పుము
గడ్డి పటుక యిది వైజగమంత
పదరించి లోపలనే యయ్యెదార
చాపంబు స్వామి యూనుట మేలా?" 1

అని కాకి సీతతో అనును. రాముడు తలచుకొన్నచో గడ్డి పోవమే బ్రహ్మాస్త్రమగును. " ఆ ధనుస్సున వట్టి నిమిత్త మాత్రము. రాముడు విలాసమని చెప్పుకొనుటకు. కాకాసురుని మీద గడ్డి పోవ నభిమంత్రించి వేసెను. మరి విల్లెరిదుకు? దీనిని బట్టియే విల్లు ఆడుకొను వస్తువని తేలిపోవుచున్నది." 2 అని విశ్వనాథ యిందలి రామతత్త్వ రహస్యమ్

1. రా.క. అమోఘ- అనసూయ- 107 పు॥
2. 'నా రాముడు'- విశ్వనాథ సత్యనారాయణ- 'కోదండరాముడు' కుండి పుట- 41.

మును వ్యాఖ్యానించితి. శ్రీరాముడు ఇకేమందు ప్రదర్శింపబోవు
బాలశిక్షా నైపుణ్యమున కిది మొగ సూచనగా విశ్వనాథ
ఈ వ్యాఖ్యను కాకాసురుని మోచనమున చేయించును. అరణ్య
కాండలో ఖరాది పదునాల్గువేల మంది అసురులను మువార్త
కాలమున సమయించిన రాముని బాలవిక్రమోత్సాహ ప్రద
ర్శనకు ఇది బీజము. రాముని ఈ శక్తిని గుర్తింపలేకుండుట
మూర్ఖత. రాక్షసులిట్టి మూర్ఖులు.

ఇట్లు విశ్వనాథ అరణ్యకాండ యందలి రామ
దర్శనమునకు అవతారికవలె అయోధ్యాకాండ యందలి కథాంశ
ములను అనుసంధించెను. ఈ ఘట్టమునకు వెన్నెలంటనే
రాక్షస భయము సూచితమగును. దీనితో కథ అరణ్యకాండ
యిదు ప్రవేశించును. అత్రి ఆశ్రమమున సీతారాములు గడ
పిన నాటి రాత్రి రామాగ్నిస్తవమున అంధకార పటలిక్రమ్మో
నదనును, వామాగ్నిలో వైకరము ఇరులకు తగదనును విశ్వ
నాథ చీకటి వర్ణనలో రాక్షస విజృంభణను, రాముని సం
శయమందలి కష్టములను ధ్వనించుచు ఈ కాండను ముగించును.

ఇట్లు కల్పవృక్షమున అయోధ్యాకాండ యందు
సీతారాములు తమ అవతార పరమార్థమును అంతర్గమ
లందెరిగి తమ అయనమును సాగించుటను, భవిష్యత్ఫలాలో
సీతాస్వాధీనమును, వివిధ కాండలలో కవి తీర్చిన రామ
తత్త్వ ప్రకాశికను సూచించును కథాంశములన్నియు తీర్చ
బడినవి.

3.3. అరణ్యకాండము

సీతారామ లక్ష్మణుల దండకారణ్య ప్రవేశమే అరణ్యకాండ ఆరంభము. వాల్మీకి వర్ణనలో దుర్ధర్షమైన తాపస శ్రీమమండలము మధ్యాహ్న వేళ ప్రకాశించు మార్తాండ మండలము. బ్రాహ్మీలక్ష్మీ సమావృతము. బ్రహ్మ ఘోష ప్రతిధ్వనితము. బ్రహ్మ భవన ప్రేక్షణము. బ్రహ్మ విదులు, బ్రహ్మ భాగులనగ బ్రాహ్మణులచే సంశోభితము. ఆ మహర్షులందరును దివ్యజ్ఞాన ప్రపన్నులు.[1] ఈ సూర్యమండలము నందు రాముని ప్రవేశము

సవిత్ర మండల మధ్యవర్తియగు నారాయణుని ప్రవేశ మగు, బ్రహ్మమండలమున పరబ్రహ్మ సాక్షాత్కారమగు ఋషి భావన కావచ్చును. ఆ మునులందరు 'ఉదయించు చంద్రునివలె నున్న రాముని'[2] చూచిరని వాల్మీకి వర్ణించును. రాముడు ఆ మునులను అనుగ్రహింప వచ్చిన పరమాత్మ. అరణ్యకాండము రాముని సజ్జన సంరక్షణ రూప ధర్మ విశేషమును నిరూపించుటకు ని వ్యాఖ్యానితల సమన్వయము. ఆ సజ్జన సంరక్షణలో అందరు చంద్రులే.

ఈ కాండమునందు మునులే కాక శాపగ్రస్తులను కలరు. వారు విరాధ కబంధులు. రామ బాణ నివార్యులైన ఖర దూషణులు కూడ శాపగ్రస్తులే. ఋషులు రామ దర్శనములో పరబ్రహ్మ సాక్షాత్కారమందిన తృప్తి నందగా శాపగ్రస్తులు రాముని చే లయమొంది మోక్షము నందిరి. శాపగ్రస్తులను లయమొందించు టలో ఆయన లయకారుడైన శివుడు. శాపమోక్షణమును అనుగ్రహించుటలో చల్లని వెలుగు. ఈ విశేషములను ఆయా ఘట్ట ములలో వ్యాఖ్యానించుచు, అట్టి రామ వత్సల్యమును ఆరంభ

---

1. వా॰రా. 3-1 సర్గ - 1 నుండి 10 శ్లో॥
2. తే. 'సోమ మివోద్యంతం దృష్ట్వావై ధర్మ చారిణమ్' - 3-1-11 శ్లో॥

మందే సూచించును విష్ణోనాథ అరణ్యకాండమును ఆరంభిం చును.

ఇందు విరాధవధ, ఋష్యాశ్రమ సందర్శనము, శూర్పణఖ ఆగమనము, ఖరదూషణవధ, సీతాపహరణాది ఘట్టములు కథాపరముగ ప్రధానమైనవి. ఈ ఘట్టములన్నియు యథాస్థిక ముగ జరిగినట్లు వ్రాయక లోచినను, వీనిలో సీతారాముల భాగస్వామ్యమును స్మరింప చేయుట విష్ణునాథులో విశేషము. ఆయా ఘట్టములందు వానివట్లు తోర్పిన ఈవి రచయిత్రి పరామర్శించుటు, ఆ ఘట్టములందలి పాత్రలపట్ల రామని ప్రవర్తనలోని లౌకికమైన ధర్మరక్షణ, అలౌకికమైన జయాపజయ స్మరణ నిరూపింపబడిన విధమును విమర్శించుట ఈ విభాగ రచనము నకు ప్రధానోద్దేశ్యములు..

3.3.1. <u>దండకారణ్యే ప్రవేశము :</u>

"అది యేమో రఘురామ చంద్రునకు బాలా! చుమ్మ పూల్మాలగా గుది స్రుచ్చన్ మదినెంత రాముఁడటువే సుంజాగశాంకుండు దా రద కంఠుండు కిరాత రాజటె? స్రవశ్రీమంబు కోదండ్ర వెల స్పదలన్ నిండఁగఁ గమ్మతావి మునరో గోరంటపూలుండగన్"[1]

శ్రీరామని ఆగమన వ్యగ్రమగు తాపసాశ్రమ మండలమున రాముని ఆహ్వానించుటకై మునికన్యల సంరంభమిది. ఇది కల్పవృక్ష మందలి అరణ్యకాండ ఆరంభము. 'గోరంటపూలుండగా చుమ్మిపూల మాలను రామునికి వేయుదు నందువేమే!' అనుచున్నదట ఒక మునికన్య. చుమ్మిపూలు శివునికి ప్రియములు. దారద కంఠుండు కిరాత రాజనుటలో శైవస్ఫూర్తియే కలుసుచున్నది. ఇది రాముని శైవమూర్తిగ సూచించుట. "పడఁగ దీర్ఘముగను పరగించి పుచ్చంబు జార్చు భుజగరాజ

---

[1] కా.క. అరణ్య- దశవర్ష- 2పు

సహితమై శైవ మూర్తియట్లు రామమూర్తి ప్రవేశించె అల్లె త్రాడు బాహ్యవట్టి వింటి"[1] అనుచు రామ ప్రవేశమును వర్ణించుటలో ఈ శైవతత్త్వము మరింత స్పష్టముగ ప్రతిపాదింపబడినది.

'వచ్చిన రామచంద్రునకు ప్రాణము చల్లబడెన్'
మునులన్ వర్ణలు రామచంద్రుని ముఖారిభోజాతమున్ గారుచున్'[2] అనుచు విశ్వనాథ రాముని 'రామచంద్రునిగ' చెప్పును. ఇందు 'తం సోమమివోద్యంతం' అని వాల్మీకి వర్ణించిన పరమాత్మ దయాగారస సంస్కార ప్రధానముగ ద్యోతకమగును. ఈ కాండమునందు రామునిలో ఈ రెండు ధర్మములు కలసి ప్రవహించినవి. ఈ ప్రవాహములో పునీతమైన వ్యక్తులలో మొట్ట మొదటి వాడు విరాధుడు.

3.3.2. విరాధ వృత్తాంతము:

అరణ్యమందలి మునులకు తపోరక్షణ చేయునని అభయమిడిన నాటి రాత్రి రాముడు సీతకు నిద్రాభంగము కాకుండ చేయి అంతయు జాగరూకుడై మెలగినట్లు విశ్వనాథ వర్ణించును. బాలకాండాంతము నుండి సీతారాముల నుండె లీలలలో నున్న చూడవియోగ భీతి చేతనే రాముడిట్లు సీతను కాచుకొను చుండెనేమో యనిపించును. రామలక్ష్మణుల రక్షణలో సీత ఎయుండగా అమె నపహరించుట విరాధునికి సులభము కాదు. అందులకే విశ్వనాథ వారు మువ్వురి మధ్యనే కల్పించును విరాధుని సీతాపహరణమునకు పూర్వరంగము కల్పించిరి. ఈ రంగమిట్లు సిద్ధించుటకు పోతపు రాముని జీవలక్షణములే స్వభావమై, అరణ్యవాసమునందు ప్రవృద్ధమైన అతని వాత్సల్యశీలముగ విశ్వనాథ వారిట్లు విశేషము.

---

1. రా. క. అరణ్య - దశవర్ష - 6 పద్య
2. " -7, 9 పద్య

దట్టమైన అడవిలో ప్రయాణించు చుండగా సీత ఒక చెరువు చూసి దాని యొడ్డున విశ్రమింతమను. 'అయోధ్యేవదవి విస్తారం తిక్కై వచ్చినావా?' అని రాముడు పరికాసించును. 'అయోధ్యలో సుఖము సంగతి చెప్పవలెనా? ఆ మీ తండ్రి అట్లయ్యె' నని సీత ఎదురాడును. రామునికి కోపము వచ్చి ముఖావముగ నుండును. మరల సీత 'మనము మరులతోగ ల్లాకినట్లున్నాము. చక్కరలి చెరువు కాని, త్రోవ కాని కనరా' దని చమత్కరించును. 'ఎంత మరులు గొనకున్న వాతో అడవికి వచ్చిలి' వని రాముని పరిహసము! 'భర్తపై మరులు గొని కాదు. ధర్మపు బ్రష్టాన్ని రాక తప్పలే' దని సీత సమాధానము! దానితో సరసము విరసమైనది. రాముడు కోపముతో ముందు, జానకి దుఃఖముతో వెనుక. ఇరువురి మధ్య దవ్వు పెరిగినది. ఇది మేమియు గమనింపని లక్ష్మణుడు మార్గమును సుగమ మొనర్పుటలో నిమగ్నుడగును. దీనితో సీత ఇరువురికి దూరమై విరాధుని చేజిక్కుటకు వీలయ్యెను.

'రాముడు చెంత లేనప్పుడే సీతకు కష్టమువచ్చును. రావణుని సీతాపహరణము రాముడు చెంత లేనప్పుడు. కాకాసురుడు సీతను బాధించుట రాముడున్నను నిష్ప్రాణమై యుండగా. ఇప్పుడు కూడ రాముడు దూరము కావలెను. అందులకే ఈ ఘట్టము మిట్టు లేర్పడిన'దని విమర్శకుల విశ్లేషణము.[1] విరాధుని సీతాపహరణములో సీతా రాములిరువురికి భాగస్వామ్యము కల్పించుట విశ్వనాథ చమత్కారము. లేడి వెంట బడి రాముడేగుటకు సీతయే హేతువు. కాకిపై వేడింప బడుటకు ఆమె అంతగా బిర్రు చూపులు చేయ హేతువు. విరాధుడు దూరముగా ఆమెను కొని పోవుటకు కూడ మాటలు

1. 'విరాధ వధ' - కేతవరపు రామకోటి శాస్త్రి - 'భారతి' ఫిబ్రవరి 1958.

మాటగా చమత్కరించిన సీతమే మేమవు. ఇట్లు సీతారాము
ల జీవ లక్షణాములు ఈ జగన్నాటక సూత్రధారిత్వములో
ప్రయత్నముగ అనుబంధితములైనట్లు చేయుట విశ్వనాథ
ఈ ఘట్టమున చూపిన విలక్షణత.

విరాధుని పాత్రము అవతార పరముగ ప్రయోజన
మున్నది. విరాధుని వలననే మరులు తీగ లాక్కొనట్లు దారి
తప్పి చరించు సీతారామ లక్ష్మణులకు శరభంగాశ్రమమునకు
త్రోవ తెలిసినది. ఈ ఆశ్రమ ప్రవేశము సీతారాముల అవ
తార ప్రయోజన నిర్వాహణమునకు నాంది వాక్స్థము. తనకట్లు
సమీకరించిన విరాధుని రాముడు క్రూరముగ చంపవలసి
వచ్చినది. అందుల్లకై రాముడు తన కర్తనకు తానే బాధపడును.
"దారికి దారి చూపితిని తల్లిగనెంచితి భూమిజాత నిన్
మారణ మాచరించెదను మామకమై చను క్షత్రియత్వమే
దారిది మోక్షమా! సమాజహితం గనె దండమున్ గాక నే
భోరుకు మిట్లు లోకులిట్లనే నాకు దయాది లోకమే[1]

విరాధుని శాప విమోచనము కొరకు రాముడు
అతనినట్లు మోసింపక తప్పదు. ఈ కాండమందున్న పాత్రల
నెయు రావణ వైరమనెడి అవతార ప్రయోజనము సిద్ధిం
చుటకు రామునికి ప్రత్యక్షముగనో, పరోక్షముగనే సమీకరిం
చినవే. వారి పట్ల రాముడు చేసిన కృత్యములు ఘోరము
లైనను వాని వెనుకనున్న పరమార్థము మాత్రము ఆ జీవుల
పట్ల రామునికి గల కరుణా విశేషమే. ఈ క్రమములో
మొదటి వాడు విరాధుడు. ఆ దిమ్మలు విరూపనులు.
తుదిలో కబంధుడు. మారీచుడైనను రామశక్తుడై రాముని

1. రా.క. అరణ్య - దశవర్ష - 8వ పు.

నేలలో అంత మొందెను. అట్టి మరణమునే అవఁడపేక్షించె ను.[1]

3.3.3. ఋషాశ్రమ సందర్శనము :

ఈ కాండమునందు శరభంగ, సుతీక్ష్ణ, అగస్త్యాదుల ఆశ్రమ సందర్శనము రాముడు ప్రధానముగ చేయును. వీని ప్రయోజనము శ్రీరాముని పంచవటి ముఖముగ ప్రయాణము చేయించుట. రాక్షసులతో వైరము కల్పించుట. రావణ సంహార కార్యమునకు రంగము సిద్ధము చేయుట. ఋషులు ధర్మరక్షణార్థమై రాముని శరణువేడుట, అభయమందుటలోనే రాముని అవతార ధర్మనిర్వహణకు బీజము పడును. శరభంగ, సుతీక్ష్ణ, అగస్త్యాదులందరు రాముని రాకకై ఎదురుచూచుచున్నట్లే యుందురు. రాముడు కూడ తమ నివాసమునకు అనువగు స్థలము చూపుడని మునులను వేడుటలో ఈ పరమార్థము రాముని మనసునందున్నట్లే విశ్వనాథ వ్యాఖ్యానము. ఋషులందరును శ్రీరాముని రాక్షస బాధ అధికముగ నున్న దక్షిణ దిశాభిముఖముగ పయనింప చేయుట అవతార పరమార్థ నిర్వహణలో ఋషుల భాగస్వామ్య నిరూపణ.

ఈ ఋషులను సూచి వాల్మీకి 'దివ్యజ్ఞానోపపన్నా' అని చెప్పును. దివ్యజ్ఞాన మనగా 'దివ్యం లోక విలక్షణం జ్ఞానం, తేన ఉపపన్నా - యుక్తాః' అని, 'అతీతానాగత జ్ఞానవంత ఇత్యర్థః. రామోఽయం రావణ వధార్థమవతీర్ణో విష్ణుః - సేతాలక్ష్మ్యోః - లక్ష్మణస్య తదంశ ఇతి విజ్ఞాత తదవతార రహస్యా ఇతి యావత్' అని గోవింద రాజీయ వ్యాఖ్య - 'అలౌకిక తత్త్వ సాక్షాత్కార సమర్థులు' అని

1. శ్రీరాముని పరముగ ఉతని రామదర్శనము అనంతర ప్రకరణమున వివరింపబడును.

మహేశ్వర తీర్థుల వాఖ్య.[1] అట్లు రాముని పరమాత్మగా దర్శించి యు తమ దర్శనమును మరుస పరచి వైక ధర్మమూర్తియగు రాజకుమారుని చూచినట్లే మునులు ప్రవర్తింతురు. రాముడును వారి మెడ వినయముతో నెరపును. వేదస్వరూపునిగ రాముని దర్శించియు, లౌకికముగ ధర్మరక్షకుడగు రాజుగనే వారు వేడుట చమత్కారము.

విరాధ వధతో రాముడు ధర్మరక్షణ సమర్థుడని ఋజు వైనది. మమ్ము నమ్మించి మోసగింపకుమని మునులందురు.

" మమ్ము పరాక్రమ రేఖను
ఇమ్ముగ ధర్మాభిరతిని ఇప్పటి దాకన్
నమ్మించి తపసుర చంప్రలఁ
గుమ్మింపకు మిపుడు నమ్మికొనఁ జేయుపకారే' [2]

అని వారనగా రాముడును నవ్వి 'మిమ్ము నమ్మించిన దోష మునకు ఫలముగ వైదేహీశ్వరి జానకుండి మిమ్ము కాపాడుదును లెండు. అదిమే కదా మే తాత్పర్యము! తండ్రి యూమాను బడి కానకు వచ్చితిని. మీరు చానిలో బహుళార్థములను సంగ్రహించుకున్నారు. మీకు అంతగా తెలిసిన కాదనుట ఎందులకో? స్వారము, తీర్థము కూడి వచ్చును. మీకు వశవర్తినిగనే నడతును.' [3] అని వినయముగ బదులిడును. రాముడు తనదే మియు లేనట్లు, తనకేమియు తెలియనట్లు, ఋషుల వలననే వైదేహిలలో పోరాటము తప్పనట్లు పల్కుటలో ఆతని మానవ ధర్మము వాచ్యము. ఈ జగన్నాటకము నడపుటలో ఆ సూత్ర ధారియే పాత్ర ధారియగుట వ్యంగ్యము.

1. వా. రా- అరణ్య- 1-10 శ్లో॥ వాఖ్యానము.
2. రా.క. అరణ్య- దశవర్ష - 132 ప॥
3. " - 134 ప॥ * పితుస్తు నిర్దేశకరః ప్రతిజ్ఞా మిదం వనం, భవతాపి పూర్వ మిదమేవ దృష్టం ఆగతోఽహం యిదృష్టయో తపస్వినో యం వనే వాసో భవిష్యతి మమాపి అని వాల్మీకి శ్లోకము (3-6- 23, 24శ్లో॥) లకు ప్రతి ఛాయను తెచ్చి.

"మూచినట్లు మాటూడుట మూచినట్లు
బదుకుటయు నేకొ రామభద్రమూర్తి
యిన్ని వేలేండ్లనైన మహేశ్వరుండు
మా తపోరక్ష చేయంగ మాకు దొరకె" (దశవర్ష-143 పద్యం).

అని మునులు రాముని ప్రశంసించుదురు. మానవ మాత్రునిగ ఆచి తూచి పల్కే రాముని తత్త్వము ఇందు ధ్వని. ఆ రామ భద్రుడు వారికి 'మహేశ్వరుడు'. ఆ పరబ్రహ్మ తత్త్వము. వైతన్య సంహారణమున లయకారుడు. తపోరక్షణమున స్థితి కారుడు. ఇది అంతయు శరభంగుని ఆశ్రమముకడ పొరిగిన వృత్తాంతము. విరాధ వధ, శరభంగుని బ్రహ్మలోక ప్రాప్తి ఋషుల యందిట్టి నిశ్చయమునకు హేతువులైనట్లున్నవి వారి మాటలు.

రాముడు సుతీక్ష్ణుని వద్దకేగినపుడును, సకల సంయమి సేవన బుద్ధితో వచ్చితినని పల్కును. సుతీక్ష్ణుడు 'శరభంగునికి నిన్ను పంపుమని నేనే చెప్పితిని. నీవు ఋషికుల మాత్రికుడవై వచ్చుట కాదు. నీ ధర్మ మృదు చరణము చేము వినియుంటిమి' అని సమాధానమిడును. రాముని రాక యాదృచ్ఛికముకాదు. అవతార ప్రయోజన సిద్ధికై అతడిట్లు అరుదెంచెనను పరమార్థము ఇందలి ధ్వని. రాముడు శరభంగుని కడకు వచ్చునని సుతీక్ష్ణునికి ముందే తెలియునన్నమాట. అతడు శ్రీరాముని 'ధర్మాక్షిల శ్రీమన్మోహన మూర్తి' గ సంభావించును. ఇది సుతీక్ష్ణుడెంగిన 'విగ్రహవాన్ ధర్మః' అను ప్రసిద్ధినందిన రామతత్త్వము. అట్లు నున్న రామునికి ఋషి బాలకులు మౌనుల తపోరక్షను సూర్చి సుళ్ళు చేయుచున్నట్లు పలుకుదురు. 'తొందర పెట్టినట్లయిన' ఆ మాటలు విని సుతీక్ష్ణుడు "ధర్మసంగ్రహ ణాముల వచ్చినాచరణము మిన్నము కదయ్యా" అనుచు

అతనిని సాగనంపును. దశవర్షములు వివిధములగు మున్నాశ్ర
మములు చర్మించి మరల వారు సుతీక్ష్ణుని వద్దకు వత్తురు. అటు
రాముడు తనకు వాసై 'స్వామీ! ఆ ప్రభు కాగస్త్యుడని
భావించెక రక్షా కథా గ్రామంబే విస్పించు నెల్లెడ స్రవంకల్లోల
మాలా భమై' అనుచు ఆ ఆశ్రమ మెంత దవ్వని ఉత్సాహ
ముగ ప్రశ్నించును. రాముని లో అగస్త్యుని చూడిన భక్తికి
హేతువు అతని 'లోక పరిత్రాణ సంగతమైన కర్మ' గా విశ్వ
నాథ రాముని భాషణాలలో సూచించును. అది విని న సుతీక్ష్ణ
డు - అతనిని చూడ చూమ్మని చెప్పుటకు నేనే పలుమారులు
తలచితిని. ఇపుడు నీవే ఆ ప్రసక్తి తెచ్చితివి. నీవు వనవాస
మునకు వచ్చి సగము గడువు దాటినది - వాని దర్శన సుభమును
పొందవలసినదే' అనును. ఈ పూటకు మీ అగ్ని పరిచర్యా
ప్రాశనలైనచో మిగిలిపోయిన మంచిలన్నిమున్నవని,
'పోదము నీ పాటున' అని లోపల పెట్టి నట్లనును. అగస్త్యు
ని సందర్శనము అవతార ప్రయోజనములలో ప్రధానమట్టి
ము. అది ఎరిగిన సుతీక్ష్ణుడు ఇందుల్కై మువూర్త నిర్ణయము
నే యిలును. ఇది రామునికిని అంతరాంతరములలో తెలియును.

అగస్త్యుని ఈ ఋషులందరిలో విశేష
ప్రభావము గల ఋషి. ఈ అరణ్యములోని జ్ఞాన మండలము
వంటి, సూర్య మండలము వంటి ఋషి మండలము నంతటి
వెలిగించు బ్రహ్మజ్ఞాని, సూర్య తేజము అగస్త్యుడు.
అతడు లలితా మంత్ర దీప్త. భండిత్ర హృదయ మంత్రము
నకు ఋషి. సూర్య మండల మధ్యవర్తియగు నారాయణ
తేజమును శ్రీరాముని లో దివ్య మొనర్చుటే ధ్యేయముగా
నిలిచిన వాడు. రామునికి దానవ సంహారార్థమైన వైనవ
ధనువును, అస్త్రములను ఇచ్చుట లక్ష్యముగ నిలిచిన ఋషివితడు.

ఋషులు అగస్త్యుని కథ చెప్పుము అతడు బ్రహ్మలోకే స్థితి.

పాత్రుడైన మహర్షిగ పేర్కొనిరని సీత అనును. 'త్రిశూల సుదర్శనములు, పినాక శార్ఙ్గములు లేని బ్రహ్మ' అగస్త్యుని ఇట్లు స్తుతించునట. అనివు పరమ మాహేశ్వరుడన్న. పరమ వైష్ణవుడవు. శార్ఙ్గ పినాకములు నీ రెండు కనుబొమలు. తపస్సంభృతమైన నా శాసన శక్తివి నీవే." బ్రహ్మ విష్ణు మహేశ్వరుల శక్తులు తనలో వినమైన లోకరక్షాకరుడను మని అగస్త్యుడు. ఆ దేవతలే అగస్త్యుని ముఖమున రామ ని అవతార కార్య నిర్వహణకు నాంది పలికిరనిపించును.

సీతారామ లక్ష్మణులు అగస్త్యసోదరుని ముందుగ దర్శించురు. అతడు 'శ్రేయుతు వింధ్యాచల శిక్షాయుత ధర్మ నము చేసెదరా?' అనుచు వారి కాతిథ్యమొసగి ఆ కథను చెప్పును. రాముడా కథనిని కొండలను కూడ మ్రింగెడునంత 'లోక రక్షారమణీయ భావ పరికల్పిత తోద్ర దయానిధానము', బ్రహ్మస్వప్ని కాధారమునగుచు తపశ్శూరుని దర్శనము ఇన్నినాళ్ళ కు లభించినది. కాలము పండవలె కదా!" అనును. కాలము పండుట అనగా రాక్షసుల కాలము పండుట. ఆ సమయము సమీపించి నపుడే రామునికి అగస్త్యదర్శనమగును. ఇది ఎరి గిన వాడు కనుకనే అగస్త్యభ్రాత అగస్త్యుడు రాముని కొరకే ఎదురు చూచు చుండెనను. దక్షిణ దిక్కున వింధ్యపర్వోప రణ మొనర్చిన అగస్త్యుడు ఆదినుండి రాక్షస బాధానివారణకు రామునికి సందేశ మీయ దగిన సమర్థుడు. అందులకే ఆయన రామునికై ఎదురు చూచుట. అగస్త్యసోదరుడు చెప్పిన కథయు లోక రక్షా ధర్మ ప్రబోధమునకే. సీత అందులకే 'అది యెదో దాచి మాటాడే నమ్మిని' అనును. ఆ దాచినది అవతార ధర్మ ప్రబోధము.

ఆ పిమ్మట అగస్త్యుడు రామునికి ధనుస్తూణీరములు, శర కరవాలములు ఇచ్చుచు అవి మున్ను 'దానవ సంప్రహార దుర్ఘటమగు వేళ దేవతల రక్షణార్థమై కేశవుడు ధరించె' నని తెల్పి, అవి రాముని ధరింపుమని ముచ్చట పడును. అవి వాల్మీ కి రామని 'అక్షీయుగము 'అంబు జాప్తాక్షి బింబ ద్వయమువలె' పొల్చును. ఇది అగస్త్యుని వలన రామునిలో లీనమైన సూర్య తేజము. వాల్మీకి 'అమోఘ సూర్య సంకాశో బ్రహ్మదత్త శ్శరోత్తమ:' అని ఆ ఎంటి మకీమును, 'సంపూర్ణాశ్చ నిశితా ర్బాణా: జ్వలద్భిరివ పావకై:' అని ఆ శరతోష్ణతను తెల్పును. ఆ వేళము రామునికి సంక్రమించుట వలననే రాము నిలో ఆ ప్రకాశము. ఆ ధనుస్తూణీరములు ధరించి తనకు నమస్కరించిన రాముని అగస్త్యుడు 'ప్రతీయజగత్ప్రభుపాలనాచారా!' అని సంబోధించును. భూర్భువస్సువ ర్లోకములలో మూడవది స్వర్గలోకము. అగస్త్యుని సంబోధనలో రాముడు జీవతలకు రక్షకుడన్న భావము వ్యంగ్యము. అంతి యకాక 'నీ ధనువునుండి విముక్తములగు బాణములు వెలు వరచు గ్రీష్మకాల సూర్యుని అగ్ని జ్వాలలలో రాక్షస కబంధములు నుష్కించుగాక' అని అగస్త్యుడు ఆశీర్వదించును. ధనువు మకీమును పలుకుటలో, అగస్త్యుని సంబోధనలో, ఆశీస్సులలో అంతట అస్త్రప్రధాన మైనట్టిలోసందేశము, ప్రయోజనము ధ్వనించును. పరాశరుని సంహారములో రాముడు ఈ ధనువునే ప్రయో గించును. రాముడు ఇంత వరకు రామచంద్రుడు. ఇక ముందు శ్రీష్ణోదితుడు కావలయును, కాగలడు అను సందేశ ము సర్వాయుధులు అగస్త్యుని ముఖమున రామునికందించుటల్లి విశ్వనాథ ని త్రణ.

అగస్త్యాశ్రమమునందు విశ్వనాథ మరియొక విశేషము చేసిరి. ఇది మాయా వాణి వృత్తాంతమునకు పునాది వేయుట. అగస్త్యుని అగ్ని గృహమున ఎచట చూచినను వాణిములేనట. ఇది వాల్మీకి మునందు సూచనా మాత్రము. విశ్వనాథ దీనిని విస్తరించి విశేష కల్పన చేయును. అగ్ని గృహమునందున్న వాణిములలో ఒక మూల కదలక పరుండి యున్న దుప్పికి, శుంభనిశుంభులనకు నేలవ్రాలి యుటనుండి ఆకసమునకు కొమ్మలు వేయు వట వృక్షము వేనున్న్ని ఊనికి గృహరము లిన నిచ్చినా' డట అగస్త్యుడు. ఇది పెంటివిర వోశ్యమైన దుప్పి. దీనిని తాను అగ్నితో సమముగ చూతు నని అగస్త్యుడనును. ఈ అగ్ని సమత్వము, ఆకాశ పరివ్యాప్త మైన వట వృక్షములో ఉపమానము, గాలి తాకిడికి నేలవ్రాలి కొమ్మలు పైకి సాగిన దనుట అవతార లక్షణమునే భూమియం దుష్పనించిన నిరాశమునికి అవిర భవిష్యత్తులో సిద్ధింపబోవు అవస్థను ధ్వనించును. సీతా రాములిరువురికి ఆ ఆశ్రమస్థ వాణిములందే మనసులన్నిమసును. ఆ రాత్రి స్వప్నములందు కూడ వాణిములే. రామునికి పెంటి విరహార్యమైన దుప్పి, సీతకు బంగరు మేనితో, పక్షులు పొదిగిన వేడి కలలలో సాక్షా త్కరించును. అగస్త్యుడు 'మృగ్గ కాంతి ప్రియ' సీత ఏది కోరిన దానిని తీర్చుమని రామునికి సంకేతించును. ఇది సీతాపకార ణమున్నకై ఋషులు పన్నిన పథకము.

ఆ మరునాడు అగస్త్యుడు వారికి తన ఆశ్రమ మున సదుపరచిన దా అని కుశలమడుగును. సీత తనకు ఆ ఆశ్రమము తండ్రి యింటి వలె, వానకి యింటి వలె నున్న దనును. అగస్త్యుడు 'నీవు వారి యింట్లను వదలినట్లే నా యిట్ల కూడ వదలెదవా!' అనే చమత్కరించును. వెంటనే రాముడందుకని 'ఇటనున్నచో తండ్రి వద్ద నున్నట్లే అనును.

కనుక ప్రతిజ్ఞాభంగమగును' అని తాము అటనుండి ఏగవలయు నని సూచించును. అగస్త్యుని ఆస్త్ర ప్రదానమై పోయినది. ఇక రాముని బాధ్యత మిగిలినది. అందులకే ఈ తొందర. అగస్త్యుడు గ్రహించియే 'ధర్మపథ కొండన సూక్ష్మ శరాస్త్రవేది! భీ విశద సమస్త పదవీ!' నీ తండ్రి నీ వలనే తరించె' నని పల్కెను.

'మని యుూవా రామునకు వెలి
యు నతని తెలివి మునికి దెలియు' (దశవర్ష- 371 పు)

అనుటలో అవతార పరమార్థ మెఱిగిన అగస్త్యుని, రాముని విశ్వనాథ పాఠకుల ముందుంచును. అగస్త్యాశ్రమమునందే యున్నచో అవతార కార్యము నిర్వహింపబడదను శరాస్త్రము ఇరువురు ఎఱిగినవే. కాని ఎరుగనట్లే యుండుట విశ్వనాథవారి నవీనములోని విశేషము. తన ఆశ్రమము వీడుదునని, తగిన ప్రాంతమును సూచింపుమని కోరిన రామునితో అగస్త్యుడు-

"ఔరా! నీ రఘురామ! యీ యడవి మే యున్నిం ప్రమాణంబు
భూయిష్ఠంబుగఁ నెల్లి పోయె! మఱి మే మూడేండ్లో మీ కెక్కడో
నీయూహాన్ ని ను బంచెనో వనికి నీకే యూహలో నుండెనే
యూ యూహా శిల సర్వసిద్ధి యగు చోటాలోచనం జేసితిన్"[1]

అనును. వనవాసము ముగియ చివ్వచున్నది. రాముని క్షేమ మెంచుటకు వనికి పంపెనో ఆ పరమార్థము నిర్వహింపబడలేదు. అది అగస్త్యుని ముఖమున సిద్ధింప చోటుచున్నది. మునులందరు రాముని అగస్త్యదర్శనమునకు ప్రేరేపించుటలో, రాముడు అగస్త్యదర్శనమనకు తొందర పడుటలో వన వాస సమయము ముగియులోగా అవతార ప్రయోజనము సిద్ధింప వలెనన్న ఆకాంక్ష ఇమిడి యున్నది.

---

[1] రా.క. అరణ్య- దశవర్ష - 368 పు.

బంగరు వన్నెతో గిరినంతటిని వెలిగించు మృగములు గల పంచవటి సీతారాముల కనులకు ఆనంద సంధాయకమగునని అగస్త్యుడు వారి ఆవాసమున కనువైన దిగ పంచవటిని సూచించును. ఈ వారిణాముల ప్రసక్తి అగస్త్యుడింతగా చేయులతో మాళీచునిది మాయ అనుకొనుటకు ఆస్కారము లేకపోయినట్లున్నది.

రామునికి విదోలాసనుచు అగస్త్యుడు ప్రధానముగ చెప్పినవి మూడు విషయములు. 1. వారిణాములు 2. సీత కొరకు రిత్త చేయ వద్దనుట. 3. నీ ధనుస్సు రాక్షసుల సంహరించుటలో సమర్థము. నీవు సీత కొరకేమైన చేయగలవనుట. ఇవి మూడును పరస్పర సంబంధముగల విషయములు.

ఈ వాణి రామునికి అగస్త్యుని సాక్షాత్పరమేశ్వరుడనిమే లోచును. ఆయన ఇచ్చిన బాణాములను ఒకటొకటి వేసుక నొకటిగ చూచుకొనును. రామునికి ముందై కలిగిన పరమేశ్వర భావనకు కారణము అతడు తనకు చేసిన అవతార ధర్మప్రబోధము. అసుర సంహార శక్తి ప్రదానము. పరమేశ్వర సంకల్పము అగస్త్య రూపమున ప్రబోధితమై రాముని వలన కార్యరూపము తాల్చుబోవుట ఈ ఘట్టమునందలి విశేషము. ధర్మసంస్థాపనార్థమను రాముని ప్రతిజ్ఞను ప్రబోధించి బ్రహ్మ ప్రతినిధులుగ ఋషిసంఘము రాముని మనసును వద్దాలోన్మోహమొనర్చుట్కు రాముడది గ్రహించి అందుల కుద్యుక్తుడగుట రాముని ఋషిప్రేమ సందర్శనములోని ప్రధానాంశము. అందులకే యిట్టి విశ్వనాథ రాముని ధర్మజ్ఞుడుగ ధర్మపాలకుడుగ వేర్కొనుట ధర్మ ప్రసక్తి విశేషముగ వాల్మీకి చాటులలో చేయుట. ధర్మ సంస్థాపనార్థము బయలుదేరిన వేద స్వరూపుని అవతార ప్రయోజనమునకు ఆరంభ వాక్యములు పలికినవారు ఋషులు-

3.3.4. హేమంత వర్ణన - లక్ష్మణుని ప్రబోధము:

పంచవటిలో సూర్పణఖ ఆగమనమునకు ముందు వాల్మీకి హేమంత వర్ణన చేయును. ఇది లక్ష్మణుని ముఖమున జరిగినది. ఈ వర్ణనలో హిమావరణము రాక్షస విజృంభణ కు, సూర్యుని అప్రకాశము శ్రీరామచంద్రుని అలసతకు ప్రతీక యని సహృదయ రాజీయ వ్యాఖ్య.[1] హిమావరణము వలన కలుగు అనుభవించు బాధలో రాక్షస పీడవలన సజ్జనులనుభవించు బాధ ప్రతీయమానమనియు, జ్ఞాన స్వరూపుడగు రాముడు తన ప్రతాప కిరణముల ప్రసరించినగాని రాక్షస పీడ తొలగదను భావ మందరిచర్గత మనియు నతని వ్యాఖ్యానము.

విశ్వనాథ హేమంత వర్ణనకు ముందు వీథికా రూపమున లక్ష్మణుని యోగదృష్టికి సూర్పణఖ అప్సరస రూపమున వచ్చుట, ఖర దూషణాదులతో సంగరము, సూర్పణఖ శక్తి సిక్తయై పగమూని వెడలుట దర్శనమిచ్చినట్లు వర్ణించిరి. దీనికి అనంతరము చేసిన హేమంత వర్ణనలో వాల్మీకి చెప్పిన తత్త్వబోధను కూడ విశ్వనాథ లక్ష్మణుని మాటలలో స్మరింప చేయును. సూర్యోదయము హిమావరణము వలన రశ్మిమను తెచ్చి కాకి బంగారపు పంజరమున పెట్టినట్లున్నది. పద్మవు యొక్క నాభికమలపు రేకులలో కప్పబడిన బ్రహ్మవలె నున్నది - అని లక్ష్మణుని సూర్యవర్ణన.[2] సూర్యునికి బ్రహ్మోత్ప్రేక్షలతో ఉపమానము చెప్పుట త్రిమూర్త్యాత్మకత్వ సూచకమై రాముని స్వస్వరూపమును సుస్థిరము చేయుచున్నట్లున్నది. ఈ వర్ణన తుదిలో 'ధరాధిప సత్పథావన స్వమాయృతా' అని లక్ష్మణుడు రాముని సంబోధించును. ఇందు పితృవాక్పరిపాలకుడుగా అవతార ధర్మము వాచ్యము. ఈ సందర్భమున బ్రహ్మను జ్ఞాపికి చెప్పు

---

[1] అనేన రాక్షసకృత సార్వత్రిక పీడా ద్యోతితా' - వా.రా. ఉత్త - 16 సర్గ 9 శ్లో. 4 వ్యాఖ్యా.

[2] ఖరణ్ - పంచవటి - 49 నుండి 83 పద్య వరకు.

టులో రామావతరణమునకు పూర్వము దేవతలు విష్ణువును రాక్షస సంహారార్థము వేడుట, విష్ణువు వారికిచ్చిన వాగ్దానము వ్రాయబడినది. ఈ వర్ణనాంతమున లక్ష్మణుడు అయోధ్యా వాసులను స్మరించి వారెట్లుండిరో అని బోధపడు టులో వనవాసము ముగియు సమయ మాసన్నమైనదని, త్వరలో అవతారకార్యము నెరవేర్చవలసినదని సూచించుటయే ఈ వర్ణనలోని అంతరార్థముగ తోచును.

దీనికి సమాధానముగ కల్పవృక్షమున రాముడు పద్మ మాటలు చూచుచు. 'లోకమున దేశకాలావధానమును బట్టి వస్తు సుఖదుఃఖములకు వగచుట ఎందులకు? ఇది లోకమున అల్పమైన విషయము. తల్లికి దేశమును బట్టి, తండ్రికి కాలమును బట్టి అవధానము కలిగి దుఃఖముకల్గినది.' అనుచు తన సహజ వైరాగ్య ధోరణిలో పడుచున్నాడు. సీత ఆ మాటలు విని 'అన్నగారేమి నేర్వని వారా?' అని మరదలితో అనుచు ఉప్పలు రామచంద్రుడు వచ్చి 'ఇన్నాళ్ళు గడచినది. కొన్ని దినము లోర్చి వేవే" అని ప్రశ్నించును. ఈ సంభాషణలో లక్ష్మణుని సూచనను గమనించిన సీతారాములు మనకు ప్రత్యక్షమగుదురు.

లక్ష్మణుడు రామునికి అవతార పరమార్థమును ధ్వనిగా సూచించుచే గాని సూటిగా చెప్పడు. రాముడును దానిని గ్రహించుచే గాని గ్రహించినట్లు కనబడడు. సీత 'అన్నగారు నేర్వనివారా' అనుటలో రాముడు లోకధర్మము ననుసరించి వర్తించు అవతార ధర్మ పరిజ్ఞాత అను విషయము వ్రాయబడినది.

విశ్వనాథ శ్రీరాముని దివ్యమానవునిగ చిత్రించెనను[1] విమర్శకుల అభిప్రాయమిట్టి ఘట్టములను బట్టి ఏర్పడినదే.

1. 'జనధర్మ' - విశ్వనాథ అభినందన సంచిక - సంపాదకీయము - పుట-3 సంపాదకుడు - గి. స. ఆచార్య.

ఈ హేమంతమునకు సమనంతరముగనే శూర్పణఖ వచ్చు టు, ఆమెను బట్టి రాక్షసులతో రామునకు ప్రత్యక్ష వైరమేర్పడి, అవతార ధర్మ నిర్వహణమునకు అవకాశమేర్పడుటలను బట్టి పై విషయము సమర్థింపనగును. ఈ వర్ణనాంతమున వాల్మీకి గోదావరీ స్నాన మును శ్రీరాముని శుద్ధునితో ఉపమించును.[1] ఇది రాముని లయకాల స్వరూప దోషత నార్థమని మంథర వ్యాఖ్యానిత (శివాపరికాలను సభ్ని రాళు) భావించెను. రాక్షస సంహారకాండ సూచకముగ ఇటు హైవ తత్వ నిరూపణ జరుగగ, విశ్వనాథ ఈ కాండారంభమునందే ఆ తత్వమును ప్రతిపాదించిరి.

శూర్పణఖ ఆగమనము లక్ష్మణుడైరిగినదే. సీతారాము లను అంతరములందు ఎరిగిన వారే. శూర్పణఖ ఘట్టమున రామ లక్ష్మణులు పరిహాస ఉమలతో దానిని రెచ్చగొట్టుట తమ ప్రయోజన సిద్ధికేనా ప్రమునట్లు తోచుటకు వీలుగా ఈ ఘట్టము వర్ణింపబడినది.

3.3.5. శూర్పణఖ ఆగమనము:

శూర్పణఖ ఘట్టము అరణ్యకాండమునందు మిక్కి లి ప్రధానము. సర్వ రాక్షస సంహార కార్యమునకు బీజావాపన ము జరిగిన ఘట్టమిది. రామ రావణ వైరమునకు, రాముని అవ తార ధర్మమును దుష్ట శిక్షణకు నాంది పలికిన ఘట్టమిది.

హేమంత వర్ణన ముగియుటతోడనే శూర్పణఖ ప్రవేశము. శూర్పణఖ ఘట్టమునందు వాల్మీకి శ్రీరాముని మన స్తత్వమును ఒక విశేషాంశమును వ్యక్తపరచును. అది రాము ని పరిహాసశీలము. శూర్పణఖ రాముని అందమును చూచి మోహించి తన వేషము మార్చి అప్సరస వలె రాముని వద్దకు వచ్చినట్లు వాల్మీకము. వేషము మార్చినను జాతి వైభవి దాని రాక్షసత్వమును పట్టి యిచ్చుచునే యుండును. రాముడది

1. "కైలాసశిఖరే రమ్యే రామ శ్శైలాధ్రితీయ స్సమా లక్ష్మణేన
కైలాసశిఖరో గిరిరాజ పుత్ర్యా రుద్ర స్సనందో భగవాన్ సమేతో". (3-16-43)

గమనించినట్లు పల్కెను. శూర్పణఖ అజ్ఞానమునకు రామునిలో పరిహాసము బయల్పడినట్లు వాల్మీకమును బట్టి అన్వయించుకొనవచ్చును. విశ్వనాథ ఈ పరిహాసమును, శూర్పణఖ దేవా వాంఛా సమృద్ధిని వాల్మీకి కంటె విస్తృతముగ ఈ ఘట్టమున వర్ణించును. ఇది శాంతరస ప్రధానమైన కావ్యమున ఉచితమా అనిపించును. కాని దీని వెనుక ఒక రహస్యమున్నది. శూర్పణఖ మాయతో అనటికి వచ్చినది. దాని మాయా లక్ష్మణుని యొక్క వాగ్వైఖరి, అజ్ఞానము యొక్క అవధిని, అభవ్య కామము యొక్క విస్తృతిని నిరూపించుటకు విశ్వనాథ ఈ ఘట్టమును నిట్లు తీర్చిదిద్దెనో అనిపించును. సీతాకాము లక్ష్మణులు మువ్వురు వెలుగు మూర్తి కట్టిన వారు. అజ్ఞాన స్వరూపము, మాయ లక్షణమును సృష్టింపగలవారు. సత్త్వస్వరూపులను వారి సన్నిధిలో శూర్పణఖ ఎంతగా తన తమస్సును విస్తరించి పరిహాస భాజనమైనదో నిరూపించుటకని విస్తరణలో పరమార్థము. దాని మూర్ఖత్వమునకు రామునిలో కోరిన నవ్వు ఇట్లు పరిహాస రూపముగ బయల్పడినది.[1]

ఈ దానవితో వారు పరిహాసమాడుట కూడ విశ్వనాథ విస్తారముగనే వర్ణించిరి. తమ పరిహాసములతో ఆనిని రెచ్చగొట్టి, విరోధము పెంచుకొని, తద్ద్వారా రాక్షసులతో వైరమునకు తావు మేర్పరచుకొనిరా అనిపించును. తనకెదిరింప వచ్చిన ఖర దూషణులతో రాముడు పల్కే మాటలు దీనికే సమర్థించును.

కొమ్మంచి రాజ సహోదరిన్ జెవులు
ముక్కుం గోత మేలమ్మె నం
దున మిచ్చుటి కేసు దెంచితిరి; మంత్రుల్ పోయి మీ రాజులో

1. బాలకాండలో రాముని పరిహాసశీలమును చూచి చెప్పిన విశ్వనాథ కల్పవృక్ష కథాస్రోతులందు ఉటంకించిన మాటలు ఇట్లు అనుసంధేయములు.

నమ్మదే మానుల జీవితం జనంగ వైతన్యైక్యతా యుంకోకతం
పనుచు నా కట్టడి యిద్ది యెప్పుటినినన్ వైరంబులేదింతయున్

ఖరాదులు వచ్చినది శూర్పణఖా పరిభవ ప్రతీకారార్థము. కాని రాముడు వారితో వైరము పూనుట ధర్మచారులను ఋషుల రక్షణార్థము. ఋష్యాశ్రమములందు రాముడు చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చుటనుటకు శూర్పణఖను ఆలంబనముగ నైకొని ఖరాదులతో విరోధమును కల్పించుకొనెనన్నమాట.

శూర్పణఖ కాముకి. రాముని సౌందర్యమును గాంచి పరవనితత్వమునందిన శూర్పణఖ-

'లోలకరిన్ మెయిలు తూగుచున్నదో
లలసతనే నెమలి యాడుచున్నదో
సాలయకన్ జివురు చూచుచున్నదో
యిలరు వింటి దొర వౌదువా మునీ!'[2]

అనుచు ఆ సౌందర్యప్రవాహమున పడి ఆతనిని 'కనులతో త్రావుచున్నట్లు' చూచును. రాక్షసస్త్రీచేత కూడ ఇంత అందమైన భావన చేయించినది రాముని అందమే. రామలక్ష్మణులచే శిక్షింపబడి బీభత్సమైన సాధనమును భావించుచు రామలక్ష్మణులను గూర్చి ఇరుపక్షములతో చెప్పునప్పుడు కూడ శూర్పణఖ ముందుగ వారి అందమును వర్ణించి ఆ పిమ్మటనే వారి దోషమును చెప్పినట్లు వాల్మీకి తదను సారముగ విశ్వనాథ వర్ణించెను. ఒక విధమున రాముని అందము దానిని వివశురాలిని చేసి దాని బుద్ధి వ్యాపారమునట్లు రామాధీనము చేసినదాటని పించును.

"అతని, సన్నిల, జూచిన యంతనేపు

1. రా.క. అరణ్య - పంచవటీ - 249 పద్య
2. వైది - 95 పద్య

నతని గన్నుల జూచిన యట్లు లేద
అతని గన్నుల జూడని యంత నేపు
నతని గన్నుల జూచిన యట్లు కలదా [కా.కా. అరణ్య- పంచ వటి - 22వ పు]

అని శూర్పణఖ రాము సౌందర్య భావనలోని తన్మయత్వమును వ్యక్త పరచును. రాముని అందము దానిపై ఒక సమ్మోహనాస్త్ర ము వలె పనిచేసినది. దాని మనసు వశము తప్పినది. రాముని చూచుచున్నంతసేపు చూచుచున్నట్లు లేదు. అనగా దాని సర్వేం ద్రియ వ్యాపారము రామాభిముఖమై పోయినది. దాని ఒడలది ఎరుగని స్థితిలో వారాడించినట్లెల్ల ఆడినది. వారామెను తోలుబొమ్మవలె ఆడించిరి. వారి సమక్షమునుండి మరలి వచ్చిన శూర్పణఖ అచటి తన అనుభవమును సూచ్యి విన్నే షించుచు అంత బలము కల తనను లక్ష్మణుడట్లు నేల్పై త్రోసెనన్న, తన త్రైదండను విసరబట్టెనన్న, తన నాసికకులోనో అప్సర్వేమున నున్నదని తలపోసినట్లు ఎన్నో నాథ వర్ణించుటలో ని రహస్యమే వ్యాఖ్యానమైనది. మరలి వచ్చిన పిమ్మట కూడ ఆ అందమే దాని మదిలో సుళ్ళు తిరుగుచు కనుల ముందు సాక్షాత్కరించుచున్నది. ఎదుట ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు కన్పడుట మాయ. రామసౌందర్యము శూర్ప ణఖను అట్టి భ్రాంతి ఆవరణములో ముంచి దాని బుద్ధినట్లు ప్రవర్తింప చేసినదని చెప్పవచ్చును.

రామసౌందర్యమును గాంచి వివశురాలటంతే కాదు ఇటులోని కౌశల్యమును గ్రహించి ఇంటివది యుండునని, అందు లకే అతడు రాముని చేతిలో మరణమొందినపుడు శూర్పణఖ భావించుట కూడ ఈ అర్థమునే సమర్థించును.[1] రాముని అందము రాక్షసుల పాలిటి మోహావరణము. యుద్ధకాండము

---

1. కా.కా. అరణ్య- మారీచ- 49 పు॥

నందు రామునకు రాక్షసులతో చేసిన యుద్ధమున మహిమల్లయిను, మహి విశేషము ఎలాగా విస్తరింపబడినది. రాక్షస భావనను తమ కనుకూలమున, అవతార కార్యమున కనుకూలముగ మలచు కొనగల సర్వభావ పాలకులు సీతారాములు.

ఇందులకే సీత 'శూర్పణఖ నీ సౌందర్యమును చూసి మెచ్చుకొంచుటలో దోషమేమున్నది? మన కాంతలందరు నన్ను స్వామివని త్రిప్పలేదా? ఈమె రాక్షసి కనుక నీ స్వరూప మెఱుగక నిన్ను నేను చూసినట్లు (పతివను దృష్టితో) చూచుచున్నది.' అని ఆమెపై జాలి పడినట్లు సమర్థించుచు పల్కును.

శూర్పణఖ విపరీత వర్ణనకు హేతువు కేవలము ఆమె కామదృష్టియే కాదు. ఆమె బుద్ధినట్లుగా ప్రవర్తింప చేసిన శక్తి వేరే యున్నది. ఇట్లు జరుగుట యాదృచ్ఛికముగ కన్పించినను రాముని అవతార కార్యమును త్వరితము చేయు శక్తి ఆమెనట్లు నడిపించినదని, రాముడామె పట్ల క్రూరముగ వర్తించుటలో, సీత ఆమె పట్ల సానుభూతి వహించుటలోని సత్యమే ధ్వనించునని విశ్వనాథ వారి వ్యాఖ్యానము.[2] ఇది శూర్పణఖ ఘట్టమునలని తాత్త్వికమైన కోణము.

1. వా. క. రామాయణ- సుందరకాండ- 186 పుట
2. 'Some times certain things happen, the traces or the causes of which are patent. But now and then things happen which are appear to be accidental and surpanakha's coming is such. The real cause of the accident lies in the power of that great energy which is responsible for the movement of the earth and the living beings therein. And surpanakha came. The final feminine energy is behind her. This is suggested by the kind attitude of sita towards surpanakha and the harsh temperament of sriRama. Now the action will move at a quicker pace."— "What is Ramayana to me" — P. 23.

ఇందరి వేరొక కోణము అవతార పరమైన ధర్మ దృష్టి. అవతార పురుషుడుగ రాముడు ధర్మరక్షకుడు. శూర్ప ణఖ రాక్షసమైన అధర్మ కామమునకు ప్రతీక. వాల్మీకి శూర్ప ణఖను 'శరీరజ సమాపిష్టా' 'కామవేగాహతా' అనిమే వేరొ నుచుండును. శూర్పణఖకు రాముడు వేసిన శిక్ష రాక్షస జాతి యొక్క విస్తృంఖల కామమునకు పడిన శిక్ష.

బహుసహస్ర వర్షములు ప్రతీకి సర్వకామములు అనుభవించియు రామలక్ష్మణుల దివ్య దేహ వైన్యసశోభ తన మదికి వెర్రు లెక్కించినదని శూర్పణఖ అనును. కామమనునది లింగసంబంధి మాత్రమే. దానికి దివిజ, మనుజ భేదముక్కాని, యౌవన, వార్ధక దశా భేదము కాని లేదని శూర్పణఖ కల్పన్న క్షణమున ఒక నూత్న సిద్ధాంతము చేయును. ఇది వైవ్య భావన. 'మిగిలినదియు కామమే చావదు దీనికి సర్వ పాప భాజనమను చుక' అని రాముడు ఈ అధర్మ కామమునకే ఆమెనేవగించి కొనును. తన కామ పరితృప్తికై అది తన భర్తను కూడ చంపె దనన్న మాటయు రాముని కనన్యోముగతో చినది.[1] 'సీతారాము దాంపత్యము పవిత్ర దాంపత్య ధర్మమునకు ప్రతీక. ఆ రాము డు దాంపత్య ధర్మములోని ఈ వైపరీత్యమును సహించడు. విశ్వనాథ ఇట శూర్పణఖకు రామునిచే ధర్మ బోధకూడ చేయించును. ఇది వాల్మీకమునందు కన్పట్టదు. అంతగ బోధించినను వినని ఆమె అధర్మ ప్రవృత్తిని సహింపలేక రాముడామెతో కఠినముగ వర్తించును. అందులకే ఆమెయి నేత్ర సమర్థించినను తాను సమర్థింపనను చు-

"మనుజుడను నీకు మదిజ ధర్మంబెఱుంగుదు
నిల నధర్మంబు చాయ సహింపమి బెఱుగ"[2] అనుచు

---

1. రా.క. అరణ్య- పంచవటి - 189 పు
2. వైది 188 పు

రాబుగా ధర్మరక్షణ తన కర్తవ్యమని, శూర్పణఖతో విరోధము కేవలము ధర్మపరమైనదే అనునట్లు పల్కును.

ఇట్లు శూర్పణఖ ఘట్టమును రాముని అవతారలీలలలో భాగముగ చారిత్రిక మైన, ధార్మిక మైన అనుశీలనములు జోడించి వ్యాఖ్యానించుట విశ్వనాథ రామదర్శనములోని విశేషము.

3.3.6. ఖర దూషణ యుద్ధము:

'ఖర దూషణు లిద్దరు సం
భరిత తపస్సు సముపాత్త వర గర్వితులు
దుర విక్రమ శోభా సం
గర వీథీ క్షుద్ధురాజసుఖ వ్యాక్షుంభుల్'[1]

శూర్పణఖ రాక్షసుల అధర్మ కామమునకు ప్రతీక మైనట్లు వీరు రాక్షసాహంకారమునకు ప్రతీకలు. జనస్థాన రక్షణార్థము రావణునిచే నియమింపబడిన సైన్యాధిపతులు వీరు. వీరి వెనుక సురలోక భీకరమైన పదునాలుగు వేల సైన్యమున్నది. వరప్రసాదుల మన్న అహంభావమున్నది. ఇది రావణునికి ప్రతిష్ఠాపదమైన సేన.

శూర్పణఖ పరాభవమును విని తత్ప్రతీకారార్థము ఆజేయులమను గర్వముతో రామునెదిర్చి నిల్చిన అహంకార దూషిత చిత్తులు వీరు. రాముడు తన ధనుర్విద్యా కౌశలములలో అతిమానుషమైన శక్తిని ప్రదర్శించి, వారిలో పురుషోత్తముడను జ్ఞానము కలుగుటకు శ్రమించి, ధర్మమార్గమును బోధించి ఆ పిమ్మటనే సంహరించినట్లు వాల్మీకి చిత్రణకు విశ్వనాథ వ్యాఖ్యానము. శ్రీరాముని చయోగుణ స్ఫూర్తికి, బాలకాండలో పరిచయ మొనర్చి, అయోధ్యాకాండలో కాకాసుర వృత్తాంతమున మరల నాకే చెప్పిన రాముని ధనుర్విద్యకు, రాక్షససం

1. రా. క. అరణ్య - పంచవటి - 209 పద్య.

సూరవేళ కోదండ రాముని ధను స్సంబంధమైన విశేష స్ఫూర్తికి
వాఙ్మానసము వలె సాగిన దీ ఘట్టము.

'మీరు ఋషులను వదలిన నేను మీ బోటికి రా'నని
తెల్పిన రామునితో దుర్ముఖుడు 'ఈ నాల్గు మూరల మనుష్యుడే
నిన్నుంగని నీ గీచిన గీతను నిల్పివలెనా? నిన్నే చంపి మే
పోవుదు' ననును. 'ఈ నీ ధనుస్సు' అని దుర్ముఖుడు వెక్కిరిం
పుగా పల్కిన పల్కులకు రాముడు ఆ ధనుస్సు తోడనే సమా
ధానమిడును. ధనువున త్రాటిని గూర్చుట్ట బాణము లాడుబుట్ట
విడుచుట ఎప్పుడో తెలియకుండునంత శీఘ్రముగ ఆతని శూల
మును విరిచి, 'రక్కసుల చెవులు బిగ్గొక్క ధను రాస్ఫాలనంబు
నేనే' అని నాడుటి. 'మిమ్ముం చంపుటకు నిముసము పట్టదు.
ఇప్పటికైన మీ రాజు తో నా నియమము చెప్పుడు' అని,
నీ వసుకొనినట్లు నేను నాల్గు మూరల మనుష్యుని కాదు సుమీ
అన్నట్లు 'వే నాకరుండ కాను జగమెల్లను నేన' అని వెక్కి
రించును. ఆ పిమ్మట రామునిపైకి వచ్చిన పదునాల్గు వేల
నేనలు తనపై వైచిన నిదువందల అరువది ఆయుధములను
రాముడు లిప్తలో మూరవ వంతు కాలములో బాణములతో
త్రుంచి తన శక్తిని ప్రదర్శించి యిప్పటికైన మీ రాజుతో
నా నియమము వచింపుడనును. కాని వారిలో మార్పురాదు.
మొదటి ఘట్టము నిర్వాసము. పిమ్మట చాప కళా ప్రదర్శనము-
ఈ మహిమ గ్రహింపనపుడు మరణావధి యగు శిక్షా నిర్ణయ
ము- ఇది శ్రీరాముని దుష్ట శిక్షణ విధానము. వానెంత అవ
కాశమిడినను విని మోగించు కొనని ఆ రాక్షసులు పదునాల్గు
వేల మందిని రాముడు ఒక్క నిమేష కాలమున చంపును.
ఇట్టి ఈ వార్త 'ఆశ్చర్యమై, దుఃఖమై, తుదకు శోకముగ'
నైనదట. రామ పరాక్రమము మొట్టమొదట కళింగించునది

అద్భుతమనే. అంతటి అద్భుతము చూచియు ఆతత్త్వమును గ్రహింపలేక అవమానకరంబుగ రాక్షసుల మూర్ఖత.

'పదిమంది నిచట పదిమంది నచట చంపి శ్రమ లేదు. వీరి మూల బలము చితికిన కాని వీరు వంగరు. పదునేనవ సంవత్సరము వచ్చినంతనే భరతుని కడకు పోవలెను. లేకున్న భరతుడు భరింపడు. మాని కోటుల కిడిన మాట మేమగును?' అని రాముడును కొనుచు రాక్షసులను సంహరించును. రాముడు తండ్రి మాట తీర్చుటకై వనవాసమునకు వచ్చినట్లున్నను ప్రయోజనము మాత్రము దనుజసంహారమని నిశ్చయించు ధ్వనించును. ఈ సంఘటనల పరంపర యిట్లు వచ్చుటలోని దైవసంకల్పమును తనకనుకూలముగ మలచుకొను చున్నట్లు రాముని యూహను చిత్రీకరించుచు విశ్వనాథ రాముని లోని మానవధర్మమును ప్రస్ఫుటపరచును.

వాళ్ళకి బలాదులతో యుద్ధ మొనర్చు రాముని పినాకితో, యుగాంతాగ్నితో పోల్చును.[1] ఇట్లు పోల్చుట రాముని లయకాల స్వరూప ద్యోతనార్థమని తత్త్వదీపికావ్యాఖ్య.[2] విశ్వనాథయు ఈ స్వరూపమును రాముని లో నిరూపించును. 'ఆరక్త నేత్రుడు, విస్ఫారిత వక్త్రుడు, రామభద్రుడు ధనువు చేబూని జ్యానినాదము గావించిన దైత్యసైన్యములు నిశ్శాంతపోయె

---

1. 'ప్రభవ రూపం క్రుద్ధస్య రుద్రస్యేవ పినాకినః'
ఆవిష్టం వేజసా రామం సంగ్రామశిరసి స్థితం
దృష్ట్వా సర్వాణి భూతాని భయార్తాని ప్రదుద్రువుః' - 3-25-36.
'జగత్సంహారకార్థి ముద్యుక్తస్య ప్రళయకాల రుద్రస్య రూపం యద్వత్ తద్వత్ భయాది వధార్థముద్యుక్తస్య రామస్య రూపమపి ప్రభూవేత్యర్థః' - తత్త్వదీపిక.

2. తరణి - పంచవటి - 340 వ॥

నట. రాముడు త్రిపురదాహవేళ విధుర మూర్తియైన పినాకి
మేమో! అమృత కుంభ - హారణవేళ అగ్నివలె దీపించు గరుడి
మేమో! విదీర్ణాననమున కరాళ దంష్ట్రలు లోను ఆ నృహరియేమో!
ప్రళయ కాలము నందలి అగ్నిమేమో! అనిపించు చుండ జ్యా
ని స్వానకుచే ప్రచండ మూర్తి అంతలోనే శాంత మూర్తి
కాగా ఋషులు, దేవతలు, సర్వభూతములు భయపడ్డారట. (పంచవటి-342పు)
'కస్సే చిభ్భతి దేవాస్స జాతరీషస్స సంయుగే' అని వర్ణింప
బడిన రాముని యుద్ధమునందలి క్రుద్ధ రూపము తో పాటు దయా
గుణ సముద్రుడగు రామచంద్రుని శాంత మూర్తిని గూడ ప్రతి
పాదించుట విశ్వనాథ విశేషము. పినాకితో, ప్రళయాగ్నితో
పోల్చుటలో లయకారు
డగు, అమృతము తెచ్చుటకు వెడలు గరుడునితో, కిరణాగ్నికీలల
సంహార వేళ నున్న నృహరితో పోల్చుటలో ఖరాది రాక్షసులకు
తన చేతిలో మరణము ద్వారా అమృతత్వసిద్ధి నందించు
శాపవిమోచకుడగు రామ తత్త్వమును ధ్వనింప చేయుట
కవి యీ వైరములేని అలౌకిక ప్రయోజనమును నిరూపించాలను.

రాముడు ఉగ్ర జ్యానిస్వానము వినిపించును. రాక్ష
సులు గ్రక్కొంపరి. ప్రచండత్వము, ప్రశాంతత్వము కలబోసిన
తన రూప వైశిష్ట్యము చూపును. రాక్షసులలో వివేకమురాదు.

తుదకు చిత్ర విచిత్రమైన తన అనన్యసామాన్యమును
బాణ ప్రసార వైలక్షణ్యమును చూపును.[1] వీనను వారు మూర్ఖ
ముగ తన నెదిరించుట చూచి రాముడికి కోపము వచ్చినట్లు
విశ్వనాథ వ్రాయును. వాను చూపిన చాపవిద్యకు 'సముద్ర
బుద్ధి మజ్ఞాలి వైన' ఈ పాటికే కాళ్ళ బేరమునకు వచ్చెది
ది. ఈ రాక్షస జాతి ఎంత మూర్ఖ జాతి-అని కోపగించి

1. రా.క. అరణ్య- పంచవటి- 358పు

అంతవరకు వైత్రసేనతో ఆడుచుకుండిన రాముడు భీకరముగ చాపము సారించి లీలమాని ఒక్కసారిగ లామ్మిది వేల మంది రాక్షసులను సంహరించును.[1]

"శివ్రశుద్ధైన రాఘవుండడదేమిక్కి దాఁ దాటు దొల్ల వైత్రసేన లాములచేవఁ గొట్ట బడెనన్నది యద్భుతమయ్యెఁ దానుగా నాదిని బాణవేయుడు దయాపథ మేలును సాదమేని రక్షోదయితుండు సామమునకున్ దిగునో యని చూచు భావమున్"[2]

రాక్షస సంహారము నందును శ్రీరామ చంద్రుని దయారస స్ఫూర్తి యెంతటిదో విశ్వనాథ ఈ శబ్దముగా వ్యాఖ్యానించును. దూషణునితో యుద్ధమునందును రాముడిట్టి అద్భుతములే చూపి 'ఆస్పర్శవత్పన్నగలోక కక్షిదేనం' అనునట్టి విశిష్ట తను చూపి, అది చూచియు తనపైకి విరిగినప్పుడే అతనిని సంహరించినట్లు విశ్వనాథ వ్రాయును.

"పదియునాల్గువేలు చదిసెను సైన్యంబు ఫలము లేదటన్న తెలివిరాదు తనకునైన దాఁకఁ దట్టనేయదు బుద్ధి తనకునైన పిదపఁ దట్టుటెట్లు?"[3]

ఇది దూషణుని మూర్ఖత్వమునకు విశ్వనాథ వ్యాఖ్యానము.

మిగిలిన రాక్షసులందరిలో రామ పరాక్రమదర్శనము కేవలము అద్భుతమును కలిగింప, ఖరుని లో మాత్రము రామ తత్త్వ విశ్లేషణాత్మకమగు సంశయములో కూడిన జ్ఞాన చేష్ట, రాముని హృదయ మార్దవమును చవిచూచిన అనుభూతిని

---

1. వాల్మీకి కూడ ఇట్లు రాముడు ఖరదూషణులతో లీలగా యుద్ధమాడెనని వ్రాయును.

"దురావారాన్ దుర్నిషహాన్ కాలదండోపమాన్ రణే
ముమోచ లీలయా రామః కంక పత్రాజితాన్ శరాన్
తే శరాస్తస్య సైన్యేషు ముక్తా రామేణ లీలయా" - 3-25-17, 18శ్లో

2. శ్రీ రా. క. అరణ్య - పంచవటీ - 352పుట
3. " - " - 385 పుట

కథించినట్లు విశ్వనాథ విశిష్టముగ వర్ణించును.

ఒక్క వేరుడు పదునాల్గువేల సేనను, విశవభావ
చలసు త్రిశిర దూషణులను సంహరించుటు పనాకి వలవలే
నున్నదని, శివునకు మేము చేసిన ప్రతిజ్ఞ మేమున్నదని, ఇది
మానవ సంహార విలయ వేళ కావలెనని భరుడు మనసులో
తలంచును. ఈ జ్ఞానము అంకురించి, వెన్నెంటనే "సామాన్య
మానవుడు రాముడు' అను మాయ ఆవరించి అతడు
రామునెదిరించును. రాముడు భరుని - - - - - -
- దోషము నుద్ఘాటించి, ఆ పిమ్మటనే అతనిని వధించును.
ఇది రాముని ధర్మ దీక్షా నిరూపణకు విశ్వనాథ చేసిన వ్యాఖ్య.
జనస్థానపు మహర్షుల తలలు రాశిగా కొరికిన కబంధ కబంధమును భస్మమే
నాడు చూసి మహా భక్తి మైన 'దనువు -
"ఆ కబంధంబుగ మెక్కినట్టి మునిరాజాలోకమాంసంబులన్
నీ కబంధంబును గత్తిరించి యిదిగో నీ చేత గ్రక్కించెదన్
భూకాంతుండయినట్టి యీ భరతుండడభే! తోడ్పడి కార్యమున్[1]
నాకుం జెట్టైను దైత్యరాడ్గళ గళన్నాళంబులం గోయుచున్
అని తన ధర్మ రక్షణార్థమును ప్రియమ్మేమే వారితో వైర
మేతువుగ తెవ్వి భరుని అంత మొందించును.

భరుడు సామాన్యుడు కాడు. అతడు రాముని
శరమును విశిష్టమైన ధనుడు. అగస్త్యదత్తమగు ఇంద్రచాపము
భరాసురుని వధలో రాముడికి సహకరించినది. ఈరవ
స్వమెరిగియే అగస్త్యుడాతనికి చాపము నొసగెను. భరుని
వధ రావణ వైరమునకు, రాక్షస సంహార కాండకు నాంది.
అగస్త్యుని సంకల్పము ఈ నాటికి సిద్ధించినది.

భరుని వంటి కరడుగట్టిన మూర్ఖనిలోకపడ

1. రా.క. అరణ్య - పంచవటి - 442 పద్య

రామునితో సంభాషణలో హృదయ మార్దవము ఎరిగినట్లు విశ్వనాథ కల్పన. 'ఇంత దాకను నీవు యముని శూపు దాల్చితివి. నాలో కోపము పెంచితివి. ఇపుడింత చల్లనై విరిసితివి. నీ వసలు మంచి వాడవే. జడదారులే నిన్నిట్లు చేసి రణి పెరుడనును. నా కారందరు గతించిరి. నేను ప్రతికియు ప్రయోజనము లేకుండెను. కాని నీవు గతించిన నీ సతికి కష్టము కల్గునను చు రాముని పట్లు జాలి చూపినాడు పెరుడు. విశ్వనాథ సూర్పణఖ యందును ఈ మార్దవమునే చూపును. సూర్పణఖ సీతతో 'నీవు నా పక్షమున మాటాడినచో ఆది మగని మనసు విరిచితివి. మధురపరి హాసమూర్తియను స్వామిని బిల్లి లిగియించితివా?' అని రాముడు తనపై కోపము చూపినను తాను అభిమానమును వీడదు. రావణునితో సీతనపహరింపజేయు సంకల్పము చేయుచు సూర్పణఖ రామునిపై జాలి పడును. 'నా ప్రేమ మూలచ్ఛేదముగానున్నది. రాముడు సీతావియోగ వ్యథ తట్టి కాని గ్రహించగలడా! అయినను నా ప్రేమ అతని యెడ వర్షించినను నా బంధువులందరిని అతడు చంపినను ఇంకను నాకాంతపై యీ జాలి మేల!' అనుచు వితర్కించి మనసును సమాధాన పరచు కొనును. రాక్షస జాతిలోని కూడ రాముడిట్టి స్పందనను కలిగించినట్లు విశ్వనాథ వ్యాఖ్యా.

పెరునికి కలిగిన రామదర్శనములో విశ్వనాథ విశేషముగ కల్పించినవి రెండు. ఒకటి రాముడు శివస్వరూపుడను సంశయము. రెండవది రాముని మృదు భాషిత్వ ప్రశంసా రామునిపై అనురాగము. ఇవియే రావణునిలో మరింతగ ప్రస్ఫుటమైనవి. రావణుని రామదర్శన విధానమునకు యోజకు పెరుని పుట్టుకునందే వేసినారు విశ్వనాథ.

తాత్త్విక సమన్వయము: పెరదూషణుల మరణములో మరల పురాస్మృతి సంపద వర్ధిల్లినదనుచు విశ్వనాథ వైదిక

ధర్మోద్ధరణ చేసిన ధర్మ స్వరూపునిగ రాముని నిరూపించుచు ఈ
గ్రంథమును ముగించును. ఇది అవతార ప్రయోజనము. ఖర
దూషణాదులు శాపగ్రస్తులై రాముని చేతిలో నిహతమంద
వలసినమునులు. లక్ష్మణుని రావలదని కట్టడి చేసి తానొక్కడే
వారినందరిని రాముడు సంహరించుటలోని తాత్త్వికరహస్యమే
మది. వీరందరును మరణించిన రాముని అద్భుతావహమైన
వీరరస స్వరూపమును కాంచుచు మృతినందుటలో వారిలోపల
మోక్ష జ్ఞానము లేలగా భాసించినట్లు తోచును. ఇట్టి సత్య
దర్శనము వారిలో స్ఫురింపజేసి వారికి మోక్ష ప్రదానము
చేసిన కరుణామూర్తి రాముడు. ఇది ఈ గ్రంథములోని
తాత్త్వికమైన కోణము.

రాముడు శత్రు సంహారానంతరము సురక్షితులై యుండుటు చూచి శీత ఆనందముతో అతనిని కౌగిలించుకొనెనని వాల్మీకి వ్రాయును. కాని కల్పవృక్షమునందు వారి వధానంతరము రాముడు చాలసేపు నిర్విచ్ఛిన్నుడై, వాస్తవగత కపోలుడై కూర్చుండగా ఎంతసేపునకును సవ్వడి లేకుండుటతో జానకీ లక్ష్మణులచటికి వచ్చిరి. ఏ వనులెని వధించినను ఇట్టి విషాదము గాంచు ఆత్మ మర్మజ్ఞుడు స్వామియని తలంచుచు లక్ష్మణుడు రాముని పర్ణశాలకు గొనిపోవుటకు. అంతటి యుద్ధము జరుగగా రామలక్ష్మణులిరువురు చాలని సూర్తి చెక్కుచెదరని అనుకొనక వెడలుటు చూచి వీరిలో కయ్యమింత సులువైనదా అని జానకీ అనుకొని రామునిపై ఆ పర్ణశాల దొరకున్నదట.

కావ్యపరముగ రాముని వర్ణన శాంతరస ప్రధానమగు నాయకుని ఆత్మవృత్తి సూచకము. తాత్త్వికముగ చూచిన ఈ గ్రంథము ఎట్లు పరిసమాప్తమగునని మొదటినుండి ఎట్లుగనట్లు వర్ణించుటు ఈ మువ్వు

ం చేప్పలలోని వ్యంగ్య సూచార్థ. లక్ష్మణునికి మోసపుష్పలతో ఈ సత్యము ముందే భాసించుట మనమిట్లు భావించుటకు ఉపబలకముగనున్నది.

3.3.7. మాయా మారీచ వృత్తాంతము:

మాయలేడిగ మారీచుని పంపి సీతారాము లక్ష్మణులను మోసగించి రావణుడు సీత నపహరించినట్లు, ఇది రావణుని పథకము ప్రకారము సాగినట్లు కథా క్రమమును బట్టి సాధారణముగ తోచు మాట. కాని ఈ పథకము ఏరు బలే సీతారామ లక్ష్మణులు దానిని సాగించుటకు అన్నిరీతుల కంటె ప్రధానమనునట్లు విశ్వనాథ ఈ ఘట్టమును తీర్చును.

రామ తత్త్వజ్ఞాతయగు మారీచుడు రావణుని పథకమెరిగి - 'నీ యిష్టాను సారము వేసిన పథకము సడుచు నను కాను చుంటివా? మృగవేషమున నున్న నన్ను లక్ష్మణుడు గుర్తించును. సీత నన్ను కోరదే కోరదు. రాముడొక్క బాణము తో నన్ను భ్రమింపచును. అపుడు నీ పగ మేమాను?' అని ప్రశ్నించుట లీ ఈ అంతరార్థమే ఇమిడియున్నది. ఇది మారీచ ముఖమున విశ్వనాథ సీతారామ తత్త్వమునకు చేసిన వ్యాఖ్యానము. సీతారాములక్ష్మణులు తమ స్వభావమును బట్టి యీ మాయలు లేవని జ్ఞానశక్తి కలవారని మారీచునికి తెలియును.

'ఇట్టి పథకము రావణుడు వేయుట, సీతారాము లక్ష్మణులు దాని యందు చిక్కి రాకుట ముష్టుల భావన కాని రావణుని తెలివి కాదు. ముష్టుల భావన ఈ వ్యక్తుల నట్లు ప్రవేశింపఁ జేసి యాకార్య నిర్వహణము చేయగల్గినదని సత్యనారాయణ్యగారి వ్యాఖ్యానము.' అను తో పాటే సీరాము మూర్తి గారి మాటలు ఇట్లు అనుసంధేయములు.[1]

1. రామాయణ కల్పవృక్షము- అరణ్యకాండము'- సిద్ధాంత పాళ్ళ సీరా మమూర్తి గారి వ్యాసము, విశ్వనాథ సారదా, లేఖిని - పుట-149.

వనకు వేడిపై గాఢమైన కోరిక కలుగుటను సీత విచారించును 'త్రికాలవేది యగు అగస్త్యుడిది మనసు నందెరిగి మ్రొ యిట్లు వచించెనా? లేకున్న నా మనసుకు ఇంత గాఢమైన కోరిక యేమి?' అని తలచును. రావణుడిదివిని 'దనుజసం హారము కొరకే అగస్త్యుడీ పథకమంతయు ఆలోచించెనా? అతని నేమి చేసినను తప్పులే' అని మండి పడును. రాముడు కూడ ఆ మాంస మెవ్వరిది, సీత కోరుట, ఆ కోరిక యిట్లు సందేహాస్పదమైన వాతావరణ నిలచుట- ఇవి యన్నియు గమనించగ నున్నవనుకొనును. లక్ష్మణుడు ఆ మాంసమునే తన వేది యుని పరిశీలనా మతితో, సూక్ష్మతమమైన దర్శనముతో నిర్ణయించి వచించును. రాముడును ఆ వేది రాక్షసుడను నిశ్చయ జ్ఞానముతోనే 'వేది అసుటయో, తెసుటయో వెంటనే వచ్చెద' నని కొంత కఠినముగ పలుకును. రామలక్ష్మణులిరువురికి అది వేది కావను నిశ్చయ జ్ఞానము. సీతకు ---
--- మరల్చుకొనలేని వాంఛాతీవ్రత. తన పతికి కోపము వచ్చినదేమో యని 'నీకు కోపమున్న పోవకుము. ఇంతలోనే నా ప్రాణములు పోవునా! మీరన్నట్లు వాడు రాక్షసుడే యౌనేమో! రాక్షసుడైనచో నీతో చని పోవుటకు వచ్చెనా?' అని మరల తర్కించును.

సీతా రామ లక్ష్మణుల సంభాషణలలో పరుగబోవు సన్నివేశములన్నియు వారి ఉపవైభవమునే ప్రత్యక్షీకరింప చేయుట విశ్వనాథ విలక్షణత- వీరి తర్క సామర్థ్యము విన్న రావణునికి కనులు తిరిగి పోవును. వనవాసము ముగియు సమయ మాసన్నమైనదని, ఏ కొంతయో కీడు వేర సాంకేతమో వేర లేమేమో యని సందేహించుచునే అగస్త్యుడు సీత కోరిక రిత్తపోయవలదని చెప్పిన పలుకులు తలచి,

తప్పని సరిగ సీత కోసి తోర్పుటకే రాముడు వేడి మెంటు వెడలకట్లు విన్నాధ తోర్పును. తాను లేకున్నను లక్ష్మణుడు కలడు ధైర్యముతో అతనికి సేవము అప్పగించి రాముడు కదలును. కాలము అనేక లిప్తలలో ఎక్కడికక్కడ ఉపయోగించుకొని యుండునని, ఆ లిప్తలు తొట్రిల్లినచో అసురులు ప్రవేశింతురని, అట్టి అవకాశం ---. ---. --- మేయకుమని రాముని కొచ్చరిక. ఇది విన్న రాఘవుడు తన తిరస్కారంతో విన్నపం చేయుచున్నదో, వేదో యని యులికి పడి చూచుకొనును. రాముని భాషణలో అవశ్యం భావి యను కథార్థము అవగతమైనట్లే యుండుటు విచిత్రము. ఇది రాక్షసమాయ అను స్పష్టమైన జ్ఞానము రామలక్ష్మణులది. దీనినే సీత సుందర కాండలో రాముతో -

"జ్ఞానాకారులు నీవు నే యనుచుఁ జూడుచున్ సైరించి నా కోసము
జ్ఞానుల్గానయి మాయలేడి వెనుకం జన్నారు ప్రేమంబునన్
దానా చెల్లెలి భర్త వట్టి మరియాదం జేసి ..."[1]

అను చు రాముని కి చెప్పుమన్న మాటలలో స్పష్ట పరచును.

మారీచుడు మరణించుచు రామకంఠస్వరముతో కూయు యిడినపుడు కూడ లక్ష్మణుడది అసురమాయ అని పల్కి సీతను వీడుట కిష్టపడడు. అపుడు సీత 'నివేగిన దైత్యులు వచ్చి నన్నెత్తుకొని పోవుదురందువా? వారికి నేనేమి అపకారము చేసితిని!' అనును. ఈ సీత మాటలు కూడ ఎంతయు తెలిసినట్లే ఆశ్చర్యకరములు. వీరు మువ్వురి మాటలు ఎన్ని రావణులుండుటకే 'చూచినట్లుగానే నన్ను పలికెదరు. ఈ ద్విన సర్వగ బుద్ధి మేమి?' అనుచు ఆశ్చర్యపోవును. ఈ చూచినట్లుగానే పలుకులలోనే వారి స్పష్ట పరకాస్పష్ట జ్ఞానము తయారు ధ్వనించును. అందులకే రావణుని మాయామయ విశ్వకుంభ "ఈ మువ్వురు నీమంత్రులే; మే మాటాడినను బదేకమెల్ల ధ్వనించున్

---

1. రా.క. సుందర - ఉషః - 340 పు॥

తామసిలసృష్టి విజ్ఞానామృత రసమూర్తులైన యట్లుగఁ దోచునే"[1] అని పించును.

అధ్యాత్మ రామాయణమునందు పరమాత్మ జ్ఞానమంతో కాక తమ తర్కవైభవమునే, బుద్ధిశాలితనే, యోగ జ్ఞానశక్తుల వలన ఏర్పడిన విశేష ప్రభావమునే వారు ముప్పిరిగొని పండిన అనుభవజ్ఞానముగ ఈ భవిష్యద్విషయముల ఎరుకను సూచించు టలో వారి మనుజ ధర్మము నిరూపించవై, అఖిల సృష్టిరహస్య విజ్ఞానము ధ్వనియగుచున్నది.

లక్ష్మణుడు సీతతో వైదేహీ యని రాముడు సాగ నిచ్చినంత వరకే సాపునని పల్కును. దానికి సీత దైవమునతడు సంగనిచ్చిన నీవు సాగనేయవా? నీవు రామునికి నిక్షేపు భర్తృడవైన అతని మార్గమునే అనుసరింపుము. పురుషకారము చేయబూనకు' అని మందలించినట్లే మాటాడును. 'నాపై నాకధికారమున్నది. నన్ను నేను రక్షించుకొనగలను లే' మ్మని అతనిని బలవంతముగనే అటు నుండి వంపివేయును. ఇది లౌకికముగ సీతకు రామునిపైగల ప్రేమకు, ఆతనికే ఆపద వాటిల్లినదో అను ఆరాటమునకు సూచకము. సర్వసమర్థురాలగు సీత తత్త్వము ఈ మాటులలో ధ్వని.

లక్ష్మణుడు వెడలుచేమి? సీత మనసు మారుచేమి! విచిత్రముగ జరుగును. పెద్దక్కువచ్చి నెత్తిన కూర్చునట్లు అట్లు పల్కితిచేమి? పాలిక మేండ్లు రామునితో కాపురము చేసిన శేలము నిమిషములో చూడిదలో పోసినట్లనదే! 'ప్రభుని చిత్త మెఱింగిన తెల్వి మాయగా' నేనట్లు పలికితినేమి!' అనుచు సీత బాధపడును. ఇది సీతపై ఆధిపత్యము నెరపిన ఆసుర మాయ. ఋషి ప్రభావముచే సీత మనసున క్రమ్మిన ఛాయ. ఎందులకో ఈ సీతాపహరణ ఘట్టమునకు వెన్నెంటుచే ఋష్యులు

1. రా.క. అరణ్య - మాళిక - 38-క పు

ఈ రావణుడిది చేయునా చేయడా అను దిగులు వదలినదని, ఇది యిట్లు జరుగునను ని శ్చయమైనను జరుగునంతకు భయముగనే యున్నదని తేరుకొనినట్లు విశ్వనాథ వ్రాయును. ఇట్లు కొన్ని రావణుని పై రామునికి చంపవలెనన్నంత క్రోధము రాదు. కనుకనే బహు లేఖకము పన్నిరి. కాని ఈ లేఖకములన్నీ ఈ వేటులో సీత ఒక పావుగ నైనదే అని వారు బాధనందినట్లు విశ్వనాథ కల్పన!

రావణుడు తన నవలోకించినపుడు సీత పలికే మాటలు ఈ ఘట్టమున కంతటికిని వ్యాఖ్యానమై పోయినవి. 'అయ్యయ్యో! ఆయన ఎంత రామోడైనచేమి? నేనెంత సీతనైన నేమి? దైవము బలవత్తమమైనదికదా! మోమటుంది యన్నట్లు శ్రీరామచంద్రుండు దైవమును నియమింప, చూడడుకదా! అయ్యో! నిదియే దుష్టవేళ! రక్షోఘ్నమైన మే మంత్రమును స్మరింపదే! శ్రీరామచంద్రుడొక్క నడ్డి పోచనైన యభిమంత్రించి పోరాదా!" [2] అని బాధనందినదట సీత.

సీతారాములెంత జ్ఞానులైనను ఈ ఖండకాలమున దైవమునకు, కాలమునకు, విధికి లొంగి వర్తింపు మానవమూర్తులు. కాల ప్రభావమును బట్టి సీతబుద్ధి ఆ విధ్వంసం చలించినది. ఆసుర మాయ భ్రమించినది. జ్ఞానాకారులయ్యు రామలక్ష్మణులు మాయనే అని నిరించిరి. రాముడు సృష్టి ధర్మమును చూపనిచ్చును. దైవ సంకల్పమునకు అడ్డు నిలువడు. ఋషి సంకల్పములోని పరమార్థమునకు తల వొగ్గును. ఇది ఈ ఘట్టమునందలి రామతత్త్వరహస్యమో. ఈ ఘట్టమిట్లు జరుగుటకు సీతయే ప్రధానహేతుభూత నిరూపితమగుట చమత్కారము. సీత కథను నడిపించుననగా నిదియే.

3.3.3. సీతా వియోగము - రాముడు:

విశ్వనాథ రాముని ఎంత ధృతి మంతునిగ తోచినను

1. ఉత్తర - జటాయువు - 266 - 268 పు
2. " - 91 పు

సీతావియోగ విషయమున దీనునిగనే వర్ణించును. మారీచమరణ
మంతో, లక్ష్మణుడు తనకెదురగులుతో ఆదికుండీయు రామునిలో
నున్న సీతాపహరణ భీతి దృఢపడును. సీతావియోగ శంకనే
తట్టుకొనలేడు రాముడు. అవతారధర్మమునే అతడు అప్పుమైన
మానవుడు. పరమార్థ దృష్టితో చూచిన అతడు తనలో భాగ
మైన ఆమెను విడి యుండలేడు. 'స ఏకాకీ నవై రమత'.
శ్రీరాముని ధైర్యము, ఉత్సాహము, శక్తి అన్నియు సీత చెంతనున్నంత
వరకే. 'శివశ్శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుమ్
నచేదేవం దేవో నఖలు కుశలః స్పందితుమపి' 1
అన్నట్టిది రాముని స్థితి. లౌకికముగ సీతారాముల అన్యోన్యతా
పత్నీమనకు పరాకాష్ఠ ఈ స్థితి. ఈ సత్యము అకంపనుడు గ్రహిం
చును. 'అతడు ప్రాణి. ఆమె ప్రాణము. ఈ ప్రాణము నపహరింప్ప' 2
మని అతడు రావణునితో అనును. శూర్పణఖ కూడ తనలో
తాను ఏతర్కించుకొనును, ఎక్కడను ఎట్టి వేళను ఇంచుకయైన
సంచలింపని వాడు, శరభూషణాదులతో యుద్ధ సమయమున
కూడ ఇసుమంత చలింపని వాడు జానకిని చంపునట్లు అభిన
యించిన మాత్రమునకే తొట్రు పాటు పడుట, భయపడుట అప్ప
ర్హమని చలచును. 3 సీతావియోగములో రాముని ప్రాణము నిలచు
నా అను కొనును. 4 సీతకు ఆపద కలుగుట రాముడోర్వలేడు. ఎరా
థుడు సీత నపహరించినపుడు రాముడు 'పిత్రవియోగాదులవి
దుఃఖపెట్టి బిట్టి, కాని జానకి దుఃఖము కరణీ గాదు' అనుచు
దెగ్గడిల్లును. పిత్రవియోగము వేరు, జానకీ వియోగము వేరు.
ఆమె అతని ప్రాణములో ప్రాణము. అతని మేనిలో భాగము.

---

1. సౌందర్యలహరి - శంకర భగవత్పాదులు - 1 శ్లో॥
2. రా. క. అరణ్య - మారీచ - 26 వ॥
3. " - 46 వ॥
4. " - 56 వ॥

వీడుఁజాలైన చట్టుకొనుటగాని రాముఁడు ఈ విరహము సహింప లేడు.
"నిజముగ భారుడోజ రజనీచరులే వారియించుకైనచో
నిజమును మండు తా బ్రదుకునా! మెయి ప్రాణము లంచునుండునా![1]
అన్నంత వైన్న స్థితి రామునిది. నిమిసనిమిసము వాను పండించి
పోసిన పుణ్యాముల రాశివంటి సీత ఇంద్ర జాలము వలె అద్దుస్నే
మైనదని అగ్నిలో చొత్మనని, నదిలో దూకెదనని తీవ్రస్థితి
నందుఁ రాముని మితమూ వేదనకు పరాకాష్ఠ.

ఇట్టి స్థితిలో లక్ష్మణుఁడు రామునికి 'లక్ష్మీవర్ధనుఁడు'.[2]
సీత చెంత లేనప్పుడు రాముని లో లుప్తమైన ధైర్యలక్ష్మి, ఉత్సాహ
లక్ష్మి వర్ధిల్ల, సేయువాఁడు లక్ష్మణుఁడు. అంతటి జ్ఞానియైన వాఁడు
ఇంతగా మాయలో పడునేమి? లక్ష్మణుఁడతని జ్ఞానమును ప్రబోధిం
చును. నదిలో చొత్మనని ఆయత్తపడుచున్న పరమేశ్వరునికి కేల్లో
గిచి సౌమిత్రి' అని విశ్వనాథ రామునికి పరమేశ్వరుఁడను విశేషము
వాఁడును. సీతాపహరణము రావణవైరము కొరకు కాగా, అది
వదలి ఆత్మసమర్పణము సేయుమన్న రాముని లో అవతార ప్రయో
జనమును ప్రబోధించు వాఁడు లక్ష్మణుఁడు.

రాముఁడు, సీతాపహరణము దేవతలందరు కలసి చెవిసి చేసిన
కుట్రయని, ఖానకి వేసిదే తాను వేసని లోకమునే నిర్మూలింప సమ
కట్టును. ఇది రసపరముగ ప్రళయమును సంహార భావ
ము. సర్వశక్తి సమన్వితుఁడగు రాముని పరమాత్మ తత్త్వమందు వ్రేస్తుము.

ఒకటి చేయబోయిన ఒకటి అయినదని దేవతలందరు వల్ల
టిల్లి 'నాగపతి' యందు ప్రత్యయము నివిడిరట. ఈ నాగపతి
ఆదిశేషుని అవతారమగు లక్ష్మణుఁడే. కవి ఈ మాటలలో లక్ష్మీ
పుని వినయమున ప్రయోజనమంతటిని ధ్వనింప జేసెను. లక్ష్మ

---

1. రా. క. అరణ్య- శబరి- 17 వ.
2. 'లక్ష్మణో లక్ష్మీవర్ధనః' అని వాల్మీకము.

బిడు తన రూపమును నాగపతి ఆకృతివలె మార్చి నిలచినట్లు విశ్వా
నాథ ఇట్లు వర్ణించును. 'తను చక్రాకృతియై సుమిత్ర లోని సంతా
నంబు మోకాళ్ళు వాల్చి నమాంసుడు, నమ్ర శీర్షుడునై' ఇట్లనును.
'జగత్కార్యనే ప్రతిష్ఠా సమాధు ల్వాండిత్వ నిధుల్ భవాకృతులు చేసి
నిర్మాణులే గారు, మే యల్పిష్ఠ స్రుక్కుచు విభుగ్నితమై పరాస్పందు
లీకార్తికిన్'[1] అని ప్రబోధించును.

"ఇనాశ్లిష్ట సుకుమార చంద్రికలు కాయింపించి భీ శాంతియున్
నిన్నే పొందిన దాంతియున్ క్షయముగా నేఁడి మహాగ్నిచ్ఛటల్
కన్నిల్ కాపిన, సాధు నిర్ణయము లీకంబెట్లు సేయుం స్వపా
సన్నక్షేత్రములైన వాగ్విభ్రములు రక్షోజిక్ష మన్నింపకన్'[2]

అనుచు లోక రక్షా ధర్మమును, అవతార ప్రయోజనమును జ్ఞప్తికి
తెచ్చును. లక్ష్మణుడు ఆదిశేషుని ఆకృతి వాల్చుట్లు యోగవిధికు
మూలభూతమైన కుండలినీ శక్తిని రాముని లో ప్రేరేపించుటకే. యోగము
ద్వారా జ్ఞానమును రాముని లో ప్రబోధించుటకే.

"నీవఖిలజ్ఞుఁడవు. జగద్ధా
రమునీకు చెప్పగల వాఁడెవ్వఁడనుచు లౌకికముగ జ్ఞానయోగ
మును, పారమార్థికముగ అతని పరమాత్మ తత్త్వములను ప్రబోధించి
దశరథ గర్భ పుష్ప మధు ధారవు, క్ష్మా పరిరక్షణంబు వాగ్విభ్రమముల
జన్మ ప్రయోజన' మని అవతారధర్మమును జ్ఞప్తికి తెచ్చినాడు లక్ష్మణుఁడు
రాముని లో మేరుస పడిన ఆత్మ జ్ఞానమును వెలికి తీసిన వాడు లక్ష్మణుడు.

"నీరామ చంద్రుడు సౌమిత్రియొక్క భక్తి పరిచయ తర్పణమ
వ్యాకార కార్య నిర్వాకకత్వములకు లాంఛియు క్లోపక్ష్మోవిడువక ధను
ష్పాణియై"[3] మరి దారి తీయుమనునట్లు. ఇట్లు సేవా వినోదమున
రాముని అవతార కార్యనిర్వాహాలలో లక్ష్మణుని భాగస్వామ్యమే నిరూపణ

1. రా.క. అరణ్య - శబరి - 138 పుట
2. " - 139 పుట
3. " - 152 పుట

విశ్వనాథ విలక్షణత.

జటాయు దర్శనములో సీత అపహృత యైనదని తెలిసి, కబంధ సఖ్యములో సీతా పునస్సమాగమ విషయికమైన ఆశ చిగురించి, శబరి దర్శనములో సీతా విరహబాధ ఉపశమించి రామునిలో క్రమముగ ధైర్యముదయించును.[1] మతంగ మౌని మహిమానుభావములో వర్ణిల్లు పంపా సరోవర సౌందర్యము, శబరి దర్శనము రామునిలో సీతా వియోగ బాధను ఉపశమింపజేసి ఆత్మను ప్రసన్నమొనర్చినట్లు విశ్వనాథ కల్పనము. శబరికి, సీతకు సామ్యము కల్పించుట విశ్వనాథ చిత్రణలోని విశేషము. జ్ఞాన భక్త్యురాలగు శబరి దర్శనములో, సంభాషణ తో రాముని ఆత్మకు నిరవధికమైన సంతోషము కలుగును. సీతారాముల సంబంధము ఋషులకు, పరమాత్మకు గల సంబంధము వలె జీవాత్మ, పరమాత్మ సంబంధమని విశ్వనాథ ఈ ఘట్టమున తోర్చిన తోవ్వ. ఈ శబరినిట నిల్చుట మతంగ మౌని సాహచర్యమే. మతంగమవర్ణి రామునికి పలే క్షణంగ సేవలందించిన ఋషి. ఈ విషయము కిష్కింధ యందును విశ్వనాథ విస్పష్టమొనర్చును. కబంధుడు, శబరి సీతాన్వేషణలో సుగ్రీవ సఖ్యము సహాకరించునను సూచన చేయుటలో రాముడు ఆ ఆశతో, ధైర్యములో కిష్కింధదిశగ పయనించును.

ఇట్లు అరణ్య కాండమున బ్రహ్మ జ్ఞాన సంపన్నలు మరు అరణ్యమందలి ఋషి మండల మధ్యమున పరబ్రహ్మ

---

1. "ఓ శబరియు నిట పంపయు నిట ఉంవాయు ఓ లాత్మకు నిటుల కనులకనవధి భూత స్ఫుటతర సుభాను భూతిం ఘుటిలయించిరి ఇంత కష్టకాలమునందునకే' అని రాముడు కిష్కింధాకాండలో తనకు దొరికిన సీతా సమాచారమును తెలియజేసిన సందర్భమున పలుకుట గమనింపదగును. (సుపుర- 47 పుట)
జటాయు, కబంధ, శబరి పాత్రల రామదర్శనము అనంతరప్రకరణమున వివరింపబడును

ప్రవేశముగ ఆరంభమైన రామని అయనము శరభంగుని వంటి
ఋషులకు మోక్ష ప్రదాయియై, ఆదిత్య మంత్ర ద్రష్టయను
అగస్త్యుని దివ్యశక్తి ప్రదానముచే రాక్షస సంహార సమర్థి
మైన దివ్యతేజమై, విరాధ కబంధ ఖర దూషణాది శాప
గ్రస్తులకు మరణ రూపమైన శాపావసానములో
మోక్షమొసగి, రావణ సంహారకార్యములన్నిటి సీతాపహరణ
ఘట్టమున దైవ సంకల్పములలో ఒక భాగమై సాగినది.
సీతాది యోగమున ఉత్సాహ శూన్యుడై, లక్ష్మణుని సేవలో
నిలద్రొక్కుకొని శబరి దర్శనమున ఆత్మశక్తి ప్రదీప్తము
కాగా సుగ్రీవ సఖ్యమున్నటికి తన ప్రస్థానము సాగించిన ఆత్మ
అవతార మూర్తిగా విశ్వసనీయ రామని కిష్కింధ యందు
దర్శింప చేసెను.

3.4. కిష్కింధా కాండము

అరణ్య కాండమున రాముడు దీన జనరక్షణా ధర్మము చూపెనని యు, కిష్కింధా కాండలో మిత్ర జన రక్షణా రూపమున ధర్మము ననుష్ఠించెనని యు రామాయణ వ్యాఖ్యా తల ప్రవచనము. ఈ కాండమునందు శ్రీరాముని మైత్రీ ధర్మము ప్రధానము. ఒక్క వాలి విషయమున తప్ప శ్రీరా ముని ధనుర్విన్యాసమును మనమిందు కాంచము. విశ్వనాథ సుగ్రీవునికే వనమును వర్ణింప చేయుచు, సప్త జనాశ్రయులైన ఋషులయు, మతంగ మౌనియు మహాత్మ్యంబున ఈ వనం బెల్ల నిత్యవసంతంబు; ఇది తుది గ్రీష్మాంతం బయ్యు పంపా సరస్సాది కిష్కింధాంతము వరకు నీ వనం బెల్ల వసంత మ్మువే[1] అనిపించును. ఇది ఒక విధముగ వైతాళీయ వేళ లయకాల స్వరూపము చూపిన చండ ప్రచండమైన తేజము ఉపశమించి ప్రసన్నమైన వెలుగుగా ఈ కాండము నందు ఎవారించుననుటను సూచించుట.

ఈ వనమిట్లు వసంత వాతావరణ సంశోభి తమగునట్లు తీర్చిన వారు ఋషులని చెప్పుటలో వేరొక విశే షము స్ఫురించును. రామాగమనము తెలిసి మతంగ మౌని శబరిని పంపకుండ నిలిపినట్లే, ఈ ప్రాంతమునకు సీతాపహర్తుడగు రాముడు వచ్చునని యెరిగి, అతని సేవ తీర్చు టకు ఋషులందరు ఈ వాతావరణమును నిట్లు మనోహరముగ తీర్చిరని విశ్వనాథ వ్యాఖ్యానము. ఈ ఋషులు పరోక్షముగ రామునికి తమ సేవలందించినవారు. పంపా సరోవరమందవి సుమాళికి రతినాయక సాయకత్వమేలతో పాటు శాంతరస ప్రబోధకత్వము కూడ మతంగవనిని మకొనుచే వెర్వడియున్న

---

1. రా.క- కిష్కింధ- గజపుష్పి- 32 వ॥

దని విశ్వనాథ వర్ణించును. మని ప్రభావితమగు సీమయ్యై నిరా
మని విరహా బాధ నవనయించు శాంతముతో మిళితమై
ఈ పంపా సరస్సీమ శ్రీరాముని చిత్త స్థైర్యమునకు వేత్తువై
రామకథకు రమ్య నేపథ్యము సంతరించును. లేకున్న నీతా
విరహా బాధలలి శ్రీరాముడెమై పోయెడి వాడో!

ఈ నేపథ్యములో కిష్కింధా కాండయందు సీతా
విరహోద్భవై సుగ్రీవ సఖ్యముచే సీత మరల లభింపగల
దను ఆశతో ధైర్య స్థైర్యముల మధ్య ఊగిసలాడు అవతార
మూర్తిగా,

వాలి సాహాయ్యమును గాక సుగ్రీవ సాహాయ్యము
బ్బీకరించుటలోనను, వాలివధానంతరము ధర్మాధర్మములను వీవే
చించుటలో ధర్మమూర్తిగా,

సుగ్రీవ, హనుమల సఖ్యములో అవతార ధర్మ
నిర్వాహకమైన దివ్యతేజమును నింపుకొని శైవవైష్ణవ
తేజస్సుల మేళనమున రావణ వధకు తలసిన సర్వసంభా
రములు కూర్చుకొన్న తత్త్వమూర్తిగా,

మూడంతరువులలో విశ్వనాథ శ్రీరాముని మూర్తిని
చర్చింప చేసిరి.

3.4.1 అవతారమూర్తిగా రాముడు :-

"ఆకుచే పూవులు తప్తకుంభ శిఖర వ్యాకీర్ణములే గాశోక
తాకుల్యాకృతి వైన్న ధైర్య రమణీయంబై విడంబింపగా
నాకూతిం జనెడున్ ప్రియా విరహి మత్తానేక పంబొండుపం
పాకేళీ వని మంద ఘీంకృతి రవ వ్యాపార సాహస్రియై" [1]

అనుచు కిష్కింధా కాండారంభ పద్యముకనే రవి శ్రీరాముని
చిత్తవృత్తిని పరిచయమొనర్చును. ఈ మదపు చేనుగు

1. కిష్కింధా పూపురం - 2 పద్యం

శ్రీరామ చంద్రునికి ప్రతీక. ఈ కాండము నందంతటా శ్రీరాముని మానసికావస్థకు ఇది సూచన.

సీత తన కడ లేదను ధైర్యము. కబంధాదుల మాటలను బట్టి సుగ్రీవ సఖ్యముచే సీతను పొందగలమను ధైర్యము. విని మధ్యే సంచలించు సామాన్యమానవుడు అవతార మూర్తియైన శ్రీరాముడు. మానవ ధర్మముచే ధైర్యమందుచు, మతంగ ముని మహిమవలననో, తాను సర్వసమర్థుడనను ఆంతర్యమైన సంస్కారము వలననో ధైర్యమును అవలంబించుచుండును. 'సీత జీవించి యున్నదటులైన యను చేదు; ధైర్యులు సతిని ప్రాణాలతో నుంచురా?" అని ధైర్యమందును. రావణుడొక్క సీతనే కొని పోయెను. నాకొక్కని వల్లి నికుంజమందు బెట్టుకొని సీత యున్నదని, సమస్త బాంధవులతో నేనామెను పరిష్వంగముల పట్టెదనని, కార్యవీర్యుని బీడించిన పరశురాముని సేవించిన నాకిది అసాధ్యమే కాదని రాముడు ధైర్యముగ పలుకును. ఇది ప్రతి విలంభ శృంగార నాయకుని ఉన్మత్త ప్రలాపము. ఆత్మ శక్తి నెరిగిన రాముని పరమ పురుషత్వమిందు వ్యక్తమౌను.

ఇంతటి శక్తి తనయందున్నదని స్మరించుచున్నను మానవ ధర్మమునే చాటి కాలక్రమమును సారముగనే కాని ఒక్క సారిగ సాధింపవే నితన అసమర్థతకు శ్రీరాముడు బాధనందును. 'సముద్రమును, భూమిని ఒక్కసారిగా పుడిసిట బట్టగల్లు సామర్థ్యముండవచ్చును. కాని ఫలముక్రమముగ స్వాధీనమవుటనే కాని ఒక్కసారిగ సాధింపవే ముకదా' అని శ్రీరాముడు తనను తానే సమాధాన పరచుకొనుచుండును. సర్వసమర్థుడయ్యు కాలమునకు బదిగి వర్తించు అవతార మూర్తి శ్రీరాముడు. మానవుడుగ తనకీ ధీరాటము తప్పదు.

"ఇది యొక యాశావృక్షము
మొదలు మొదలు చివరి దాక భువి ప్రాణులయున్
ప్రదుకుల బగత్తు కట్టిన
యది నేనిందొక్క రెమ్మనై యూరదుమిచ్."- (సూపుర- 23 పు)

ఈ మానవ జీవితము ఆశావృక్షము. చానా వృక్షమునం దొక రెమ్మ. కావున ఆశ నిరాశల మధ్య ఆరాటము నందక తప్పదు. అని యిందరి వ్యోంన్స్ సూచ్యార్థ.

వర్షా శరదృతు వాతావరణమున సుగ్రీవుని జూచ్యేమునకే బాధ్ద నందుచు సంబాళించుకొను శ్రీరాముని సంభాషణాలందును ఈ దైన్య భేశ్యములు, ఆశ నిరాశలు బయల్పడుచుండును. 'ఈ వర్షర్తువు నన్నెవ కాలము బాధింపగలదు? సీత వచ్చువరకే సదా! రెండునెలలలో సుగ్రీవుడు సైన్యమును పంపునుకదా!'[1] అని విశదాదైన్యములో ఒక భేశ్యశ్రీరాముని లో లో తొంగిచూచును. 'కొత్త బిచ్చగానికి ప్రొద్దు తెలియనట్లున్నది సుగ్రీవుని తీరు. శరదృతువు వచ్చినను అతని జాడ లేదో' అనుచు మరల ఆరాటము.[2]

ఈ విశదము, సుగ్రీవ సామాన్యము - ఇది యంతయు ఆవతార ధర్మము. శ్రీరాముడు తలచుకొన్నచో సీతను సంపాదించుట యెంతపని! ఇది లక్ష్మణుని బీదారులో వ్యోంన్స్ మై స్మరించును.
"నదులుం గాలువలద్దుకొన్నళుల నన్నా సుగ్రీవుపై
మదిలో, ప్రేమము కన్పినన్ గడువుగా మన్నించితే మాసమున్
ప్రదరానేక విజాతిపాషల దిశా పర్యంత రోదోంతరా
స్పదుడై కాలము సాగనిచ్చెదవు భాస్వల్లీలక ధర్మంబుగన్"[3]
లోకధర్మముగ కాలము సాగనిచ్చుట, ఆకాల

---

1. రా. క. కిష్కింధ - ని. పా - 149 పు
2. రా. క. కిష్కింధ - ని. పా - 187 పు
3. రా. క. కిష్కింధ - ని. పా - 83 పు

త్రివాకములలో తాను సుఖ దుఃఖముల మధ్య ఉల్లాడుట అవతార పురుషుడుగ శ్రీరామునికి తప్పని అనుభవము. రామ లక్ష్మణులు తమ బాణశక్తిచే దిగంతముల సంతాపింపజేయగల్గిము నా మైత్రి అర్థించుట నీ భాస్యమని వానుమచే సుగ్రీవునితో అని పించుటలోనను విశ్వనాథ ఈ పరమార్థమునే ధ్వనించును.

'చంద్రునకు వెన్నెల వలె సీత నీకు అనపాయిని.' 'పార్వతీ పరమేశ్వరులు, సీతారాములన్నవి దాంతి స్పష్టంగా ద్వంద్వసమస నముతేదు.' అను లక్ష్మణుని మాటలు (రామునితో) వాచ్యార్థ మున ఔచిత్యదీపనలు. వ్యంగ్యార్థమున రామ పరతత్త్వసూచకము లు. రాముని దేశకాలాతీత లక్ష్మణము లక్ష్మణుని మాటులలోధ్వని.

ఈ కాండము నందంతట శ్రీరాములని అంతరంగ మందలి జాలి, దయ మున్నగు భావములు ప్రస్ఫుటములగుచుం డును. పంపాసరస్సమీపమున తమ దారి కడ్డముగ వస్తు పులిని అట్లే వాలి ధ్వనిచే అదలించి పొదరింపుమని, దాని పారిపోవును. చంపు చెందులకని పలుకుచు రాముడు అకారణ వైరము వలదని జానకి చేసిన హెచ్చరికలను వలచుకొనుచుండు ను. ఆమె మాటులు వినక తాను రాక్షసవైరము కొని తెచ్చు కొని, దానికి ఫలితము ననుభవించుచుంటినని రాముని బాధ. అందులకే ఎవరిని హింసింపవలెనన్నను అంతటి జాలి లాలిను. వాలి వధలో ధర్మాధర్మములను తూర్చి సుగ్రీవునితో, వాలితో అతడు చేసిన తర్క వితర్కములలో కూడ ప్రౌఢివీచిస యైన స్ఫుటను తూర్చిన జానకి మాటులను భావింపు శ్రీరాముడు చేయు ధర్మ వివేకిత్వమే బయల్పడును. వాలిని అధర్మ శిక్షకై సంహరించినను అందు కూడ అతని కారుణ్యభావ ప్రచారము అంతర్లీనమైయున్న ది. వాలిని తాను వధించుటలోని పరమార్థ మెరుక పరచిన పిమ్మట అతడు రాముని తో "వధించుటే కరుణయన్నచో అది నీయందో

స్మారకము. దయాగుణ సముద్రా! రామభద్రా!' అని స్మరించుచు శోకమగ్నుడై సీతా విరహ బాధలతో కృంగిపోవుచూనే, సుగ్రీవుడు వనమున, 'సీతాన్వేషణమును మరచెనని ప్రథమదశలో కోపించినను, అతనిని మన్నించుటే గాని కోపము పెంచడు. తన కోపము చూచి సుగ్రీవుని వశపరుచునని మేగు లక్ష్మణుని 'నాయనా! నిమిషమా చంపెదవేమి? మనకు మనకు కల్గిన స్నేహంబు మాటి చూడు' అనును దయాగుణమును చూపును. లక్ష్మణుడు ఈ విషయమునే సుగ్రీవునితో "నీ రఘురాము చంద్రునకుఁ జిత్తమునందు దయార్ద్ర రసార్ద్ర వాఁ పూరము; పోయినన్ నిమురపోవును కార్ముక లస్తకోటి విస్ఫార శరంబులన్;" [2] అని పలుకులలో స్పష్టపరచును. జానకి విరహాగ్ని తీవ్రత వనలో కోపము పెంచినను వెన్నెలంటనే రాముడు స్పష్టపరచే దయాగుణములతో దాని నుపశమింప చేసినాడును.

'తనకున్ వచ్చిన కోపమేమి యెఱుఁగున్ దానంత కోపమ్మునం దున నీ స్పష్టి యెఱున్ దయాగుణ సమున్నిద్ధ్రోలాత్మోండగున్ జనక క్ష్మాపతనయా మనోహారుఁడు, శిష్టమైన లోకంబు వ న్నిన కోపంబున విస్మరించెదరు స్పష్టన్ దత్ప్రమోక్ష్యులై" [3]

అనుట కవియే శిష్టమైన లోక స్వభావమునకు, రాముని స్వభావమునకు గల భేదమును విస్పష్టమొనర్చును. ఆయనయే కోపము చూపిన ఈ స్పష్టి తట్టుకొన లేదు. ఇది అవతార మూర్తియగు రాముని దర్శనము.

3.4.2 ధర్మమూర్తిగా రాముడు:

3.4.21 సుగ్రీవ సఖ్యము: కిష్కింధలో ముఖ్యమైనవి సుగ్రీవ సఖ్యము.

---

1. రా.క- కిష్కింధ - శీఘ్ర పుష్పి - 210 పు॥
2. రా.క- కిష్కింధ - ని.పా - 377 పు॥
3. రా.క - » - 246 పు॥

వాలి వధ. వాలి సుగ్రీవులలో సుగ్రీవునితోడనే రాముడు సఖ్య మొనర్చుటకు, వాలితో విరోధ మూనుటకు హేతుకల్పనము విశ్వనాథ ప్రధానము చేయును. సుగ్రీవ సఖ్యమునకు, వాలితో వైరమునకు హేతువు శ్రీరాముని ధర్మపక్షపాతమే అని విశ్వనాథ నిరూపణము. బాలకాండ యందు దేవతలు రామావతార ప్రణాళికను సిద్ధము చేయునపుడే వాలి అహంకారి యని, పరమాత్మను గుర్తింపజాలని ఆ అహంకారపు పొరచే అతడు రామసఖ్యమునకు తగడని ఊహ చేయబడినది.[1]

రాముడు సుగ్రీవునితో వాలి నీకంటె అపకార మొనర్చెను. ఇది శిక్షార్హము. అతడు అపేతధర్ముడు. అతనికి నాకు కలయిక సమకూరుట సంభావనతి కాదు. అందులకే నీతో నా సఖ్యమై వైవము సంకల్పించి నట్లున్నది.'[2] అనుచు ధర్మ ప్రాధాన్యమే తనను సుగ్రీవునకు చేరువ చేసినదనును. వాలి జీవలక్షణాలంలో అధర్మములతో పాటు ప్రాణి హింస, దుష్కార్యాచరణము, దానివలన ఆనందించు ఆసుర ప్రవృత్తి మిళితమై యున్నవి. రాముడు ఈ విషయమును కూడ స్పష్టపరచినట్లు విశ్వనాథ విశ్లేషించును. వాలి దుందుభి కాయమును ఋష్యమూక గిరిపై వేయుట బుద్ధిపూర్వకమైన దోషము కాదు. అతడా దోషమునకు ఋషుని శరణు వేడినను అతడు కరుణింపక చీదరించుకొనెను. ఋషులు దయా స్వభావులుకదా! వారిపై ఆ కరుణ చూపక పోవుచేమి? వాలి జీవగతమైన అహంకారమే, దుష్ట సంస్కారమే యిందులకు హేతువని రాముని ముఖమున విశ్వనాథ తేల్చు. సప్తసాలభంజనమును వాలి పేచీకు జరుపు ఉత్తేజ

---

1. కా.క - బాల - అవతార - 65 పు॥
2. కా.క - కిష్కింధ - మూపురం - 209 పు॥

కృత్యముగ వర్ణించిన సుగ్రీవుని పలుకులు విని రాముడనినాడట- 'మనులు సూక్ష్మదర్శులు. జీవి సంస్కృతి చిత్రము. మూలభూత మను దుష్ప్రవృత్తిము (ప్రాణము నందదుకురు.' అని. పవ్వని నెట్లో పడగొట్టుటలో ఆనందమందుట వాని జీవగతమైన తామసిక ప్రవృత్తికి చిహ్నమని, వాలి మనోలక్షణమందని తిలోపమే అతడు ఋషియే తిరస్కృతుడగుటకు హేతువని, రామమైత్రికి అనర్హుడగుటకును ఇది ఒక ప్రధాన హేతువని విశ్వనాథ వ్యాఖ్యానించెను. రాముడు సత్త్వమును అవలంబించును. తమ స్సును అణచును.

ఇంతమాత్రమే కాదు. 'అతడు పురుషకారమందదనికా దరుఁ జీవు విశ్వసింతు దైవమందు'- 'ప్రతిచిన్న విషయములో చితములం బూనరించి వాలి చేయును, నీవో స్రుతమువివై భగవ ప్రేరితవై చచ్చిట్లుగఁ బూనరింతు'[2] వని రాముడు సుగ్రీవునితో అనును. ధర్మ రక్షణార్థమవతరించిన శ్రీరాముడు విధిప్రేరణకే అధిక ప్రాముఖ్యమిచ్చును. కాలధర్మము నడ్డగించుట మానవు నకు అసాధ్యమని, తగనిదని నమ్మినవాడు శ్రీరాముడు. వాలి ప్రకృతి దీనికి విరుద్ధము. సుగ్రీవుని ప్రవృత్తి సముచితము. ఈ స్వభావమంచే సుగ్రీవుడే రామమైత్రికి తగినవాడు. సుగ్రీవ సఖ్యములో ఈ స్వభావ సాదృశ్యము కూడ ఒక రహస్యమని విశ్వనాథ వాల్మీకిని వ్యాఖ్యానించును. అవతార రూపుడగు రాముడు దైవభావనను, సత్త్వ ప్రవృత్తిని ప్రవృద్ధమొనర్చును.

34.22. **వాలి వధలో ధర్మ సూక్ష్మములు:**

వాలి జన్మలక్షణములోని క్రౌర్యము, అహంకారము, అధర్మము అతనిలో శిక్షార్హమైన దోషములలాగా రాముడు ధర్మ రక్షణార్థము వాలిని చంపుట ఉచితమను వీర్ల

---

[2] రా.క. కిష్కింధ- సూపుర- 343, 344 పే॥

నకు వచ్చును. ఈ సర్వేమను భూమిని ఏలు ఇక్ష్వాకు ప్రభువుగ ధర్మపుష్టానిని చాను సకొంపనని, వాని శిక్షించుమని పల్మిను. తన అధర్మమును వదలుమని, సుగ్రీవునికి రాజ్యమ్ము నిచ్చి మని వ్రతి చేసుమని, అట్లైనచో మరణము తప్పునని రాముడు వాలికి సందేశమంపినట్లు కల్పవృక్షకవి కల్పన.[1] వాలికొక అవకాశమొసగి అతడు దానిని తిరస్కరించియుద్ధ మునకు సిద్ధపడినపుడే రాముడతనిని అంతమొందించును. ఇది రాముని ధర్మపథావలంబనములోని విశిష్టత. సూర్పణఖ శరదూషణాదుల ధ్వంసములందు వలెనే ఇచటను ఈ ధర్మోగుణ మును నిరూపితము. "ఎంతటి యవకాశమొసగినను కొందరు జీవులు తీవ్ర కామమున బడి తమ చుట్టును తామే వ్యూహము నిర్మించు కొందురని, తమ మరణమునకు తామే హేతువులగు దురని, అట్టి వారికి మరణమే శరణ్యమని"[2] రాముడు విస్పష్ట పరించును. వాలి, రావణుల యందు రాముడీ స్వభావమునే సమానముగ వచించినట్లు విశ్వనాథ వ్రాసెను.[3] ఇంతలు వ్యక్తి ని వేరైనను వేర అధర్మాచరణమే వారిని రాముని చేతిలో మరణించునట్లు చేసిన మరణించునట్లు చేసినదని కల్పవృక్షకవి తాత్పర్యము. వానర రాక్షస జాతులలో ధర్మోద్ధరణము, అది వశము కానపుడు అధర్మ శిక్ష రాముని ఆశయము. అవతార ప్రయోజనము.

తమ్ముడు బలికి యలుగగా అతని భార్యను చేప ట్టుట వాలి దోషము. అతడు సోదర భావమునకు ద్రోహమొ నరి శిక్షార్హుడయ్యెను. వానరులు సగము మృగము, సగము

---

1. రా.క - కిష్కింధ - సూపురు - 367 పు
2. " - 353 పు
3. మనము రావణుని సభలో రాముని సందేశముగ ఈ పద్ధతినే విని పించును. దీనిబట్టి విశ్వనాథ వాలి, రావణులిరువురి ప్రవృత్తిని సమానముగ భావించెనని స్పష్టపడును. ఇరువురు అధర్మ పరతంత్రులట్టి రామ విరోధులు.

మానవులు. కనుక వాళ్ళని చెట్టిని చూడుమండి చంపుటలో దోష
ము లేదని రాముని సమర్థన. 'జంతువై పుట్టి కనుగో మానవ
భావ మెర్పడ మనేమి చేయలనో!' అని రాముడనును. రాముని
దృష్టి వానరులలో మానవత్వ స్థాపన. మానవులు బుద్ధిజీవులు.
వానరులు కామాసంచారులు. బుద్ధిని అదుపున పెట్టుకొనక,
'మానస వనచర వర సం చారము' నెల్లలేని జాతి
వానర జాతి. మనసును అదుపున పెట్టి, బుద్ధిని వికసింపజేసి
వారిలో మానవత్వ స్థాపన చేయుట ధర్మమూర్తిగ రాముని
లక్ష్యము. ఆ వికాసము రానప్పుడు అధర్మ శిక్షణము అను
ల్లంఘనీయము.

"వేద వికీర్త నాగర కతలో విభుడు మనుపు ఇహపరంబుల
కంటిని నేక పదుచే
చారలౌకిక సంపత్తి వదరి జంతు సములు గావొయింపి దాని
దుష్టతం బరిం ప." [2]

మనుధర్మ శాస్త్రము ఇహపరములు రెంటిని బోధించినది.
ఐహికమునే అవలంబించి పరము వీడుట జంతులక్షణము.
వివేకగర్భ జనితములయిన బుద్ధి కుదురాగము లేకుండుట
వానర జాతిలో జంతువుల కన్న అధమమైన లక్షణము.
ఒకవేళ తమ్ముడే రాజ్యవాంఛ చూపినను 'అతనికి రాజ్యమెట్లు
సగి అడవులకేగరాదా' అని రాముడు తన జీవితమాదర్శ
ముగ ఉత్తమ మానవ ధర్మ ప్రబోధము చేయును. అట్లుకాకు
నే ఇరువురు కలసి రాజ్యమేలినను మధ్యమ పక్షము. ధరణీ
కొరకు తండ్రిని, సోదరులను చంపుట అధమ పక్షమని రాము
డనును. స్త్రీ ప్రజార్థములు వేద సమ్మతములు ధర్మము. రామ

---

[1] కా.కి - కిష్కింధ - పూర్వ - 352 పు
[2] " - గజపుష్పి - ఉత్తర - 179 పు.

పురుషార్థము కొరకగుట పురాణపథము. అట్లు కాకుండుట అధ
మ పంథలక్షణము. ఈ పంథ లక్షణాలు వాల్మీయందున్నది.

'ధర్మశీలురైన అర్థకాములు సాధ్యమేని రెండు
ఎడ్లు. అట్లైనచో బండి పల్లమందు తలక్రిందులై పడును
సుమా!' అనుచు వాల్మీలో అర్థకామములు ధర్మసమ్మతములు
కానందుననే తాను శిక్షించితినని రాముడు స్పష్టపరచును.
ధర్మ సంస్థాపనార్థాయ' అను అవతార ప్రయోజనమిది.

3.4.3. తత్త్వమూర్తిగా రాముడు :

3.43.1. ఆభరణ దర్శనము - రాముని అనుభూతి :

కిష్కింధలో సుగ్రీవుడు రామునికి చూపిన సీత
ఆభరణ సంపదకు విశిష్ట స్థానమున్నది. ఈ ఘట్టమును విశ్వ
నాథ కొన్ని లాత్విక రహస్యములను ధ్వనింప చేయుచు వ్యాఖ్యా
నించును. సీతాదేవి ఆభరణ దర్శనము రామునికి దివ్యానుభవమును కల్గించినట్లు విశ్వనాథ చిత్రణ. అవతారపరముగ
రామునికి సీతా స్మారకము, తత్త్వపరముగ లక్ష్మీస్వరూప
దర్శకమునైనది ఆ ఆభరణ సంపద. అవి చూచుచునే
ఒక నిలువేదకు 'మణిమయోర్వి నిధానము' తోచినట్లు
కనులు విచ్చి చూచి, 'ఇంద్రియ ప్రకరము సంజ్ఞమాలి' ధర్మపై
పడి మూర్ఛితుడవుచుండగా శ్రీరాము చంద్రుడు. ఇది కావ్య పరముగ
సీతాస్మృతిలోని బాధాతీవ్రత. లాత్వికమైన రాముని అనుభవమందు వ్యంగ్యముగ సూచితము.

'మణిమయోర్వి నిధానము' - అనుటలో మణులు లక్ష్మీ
స్వరూప వ్యంజకములు. సర్వాభరణ భూషిత యగు లక్ష్మీదేవి
శరీరమునందు అవి అంతర్భాగములు. ఆ మణిమయ సంపద
నుండి చూరకైన లక్ష్మిని సాక్షి విష్ణుస్వరూపుడగు శ్రీరాముని

---

1. రా.క - కిష్కింధ - సమగ్రదృష్టి - 184 పు.

చింత యిట్లు బయల్వడినది. లక్ష్మీ యనగా లక్ష్మీములు కలవి. ఈ ఆభరణాములే ఈమె లక్ష్మీములు. ఉపచూడగనే రామునిక సీతనే చూచినట్లు తోచెను. అందులకే విశ్వనాథ 'బాష్పపర్యాకులేక్షణుడు ---- ఆత్మీయుండు అంగనారూపధేయంబు నరయునట్లు' [1] అని రాముని అనుభవమును వర్ణించును.

"తన నేమమ్మును దాను చూచుకొనంగా ధైర్యంబు లేకున్నచో
జనక క్ష్మాపతి పుత్రి యేమిటికి భూషల్ విడ్చునిశ్చేతనే
తనకు న్నాకును బొందుగల్గుటయుఁ దద్భావ ప్రభావాలు పొం
తనమే నాకును దారిచెప్పుటయె యేతత్సర్వతాత్పర్యమున్" [2]

అని రాముడు సీత చర్యలోని అంతరార్థమును విశ్లేషించును. ఇది 'సీతాయాస్మరితం మయాఽత' అను తత్త్వమునకు సూచకము. అరణ్యకాండమునుండి కథను ఈమె నడిపించుచున్నదనుటకిది యొక సమర్థన. సీత తానపహరింపబడుటకు తానే హేతువై తన జాడతెలియు మార్గమును కూడ తానే సూచించినది.

లక్ష్మణుడు సీత నూపురములను గుర్తించి వానికి నమస్కరింపగా రాముడు వానిని తన ముఖములపై నిడుకొని చింతామగ్నుడయ్యెనని విశ్వనాథ వ్రాయును. ఇది కావ్యపరముగ విప్రలంభ శృంగార నాయకుడగు రాముని చిత్తావస్థలోని విపశీత వర్ణనము. తత్త్వపరముగ 'శౌరస్యేవ విచిత్రతా తవ హి చరణావేవ నిపుణౌ' కై వర్ణింపబడిన సీతయే తత్త్వసూచనము. "అట్లు చాలసేపుండి శ్రీరామచంద్రుండు సుగ్రీవునితో ఇట్లనియె." అని విశ్వనాథ రాముని ప్రతిస్పందనము వర్ణించును. ఇందు ఆభరణ దర్శనమువలన రామునిలో కల్గిన పారలౌకికమైన అనుభూతి ధ్వని. తనకు ఈ ఆభరణ

---

1. రా.వ - కిష్కింధ - నూపుర - 173 పు. (2) నూపుర - 176 పు.
2. సౌందర్యలహరి - శంకరాచార్యులు - 4 శ్లో.

మలు చూపిన మేలొక్కటి మే చాలునని, జానకిని వెదకినను వెదకకున్నను ఈ ఉపకృతి తనకు 'బ్రహ్మలోక సాధ్యమయి ని సమకూర్చినదని రామోదమును'లాగే ఈ తత్త్వమే యిమిడి యున్నది. సుందరకాండలో సీత జాడకనుగొని వచ్చిన వాను మ మాటలు విన్న పిమ్మటను రాముని అనుభవమిట్టిదిగనే విశ్వనాథ వర్ణించును.

సీత జగత్పూజనీయ భూషణమను జానకి భూషణాములు కనుగొను భాగ్యము కంటె వేరు భాగ్యము లేదని, ఆ భూషణాములు కనుగొన్నవాడే తనకు మిత్రుడని రామోదమును. ఆ తర్వాత సఖ్యము యందున్నందుననే సీత తన ఆభరణాము లనట విడువెవన్నది వీని అంతరార్థముగ తోచును. సుగ్రీవునకి రాముని మైత్రిని సంపాదించిన అర్హతలలో అన్నింటికన్నిది ప్రధానమైనదిగ కవి భావనగా తోచును.

3.4.2 శైవ వైష్ణవ తత్త్వ సమీకరణము:

కిష్కింధలో రాముని శైవమూర్తిగ ఉపాసింప వలెనని రామాయణ పారాయణ క్రమమున చెప్పబడినది.[1] 'త్రిమూర్తులలో శివస్వరూపము లయకారకము. అరణ్యకాండయందే రాముని యందీ తత్త్వమును విశ్వనాథ నిరూపించును. ష కాండ యందు శ్రీరాముడికి శివస్వరూపముతో ఉపమానము ప్రసక్తమగుండును. వాలిమేనునుండి వెలికింపబడిన బాణమును సూర్తి చెప్పును 'వెలుపలి బడిన యమ్ము వల్ల త్రిపురాసురసంగరాంతంబు నందున శివుడు బండి యిరుసు చొప్పునట్లు' అని రామునికి శివునితో ఉపమానము చెప్పును. వారా రాముని సూర్తి 'ఉద్దిష్టాంబక కాలకుద్రుడవతడీవే స్వామి' అని వాలితో అనును. వాలిని సంహరించిన రాముని అతని అనుచరులు 'ఆశ్చోత శబరమాలా శోభితమతీగా, లయాంతకుడు'గ 'జటాజూటా

1. చూ. ద్వితీయ ప్రకరణము.

పుష్పుడు'గ దర్శింతురు. ఇవియు శివ స్వరూప వర్ణింపకమువే. వాల్మీకి కూడ వాలివధ సందర్భమున రాముని శివునితో సుపమించును.

'నరోత్తమ: కాల యుగాంతకోపమం శనోత్తమం కాంచన భూషణం
సనర్ఘదీప్తం తమమిత్ర మర్దనం సధూమమగ్నిం ముఖతో యథా
మారుతం'!

రుద్ర యుగాంతకత్వము, హరత్వము కల్పవృక్ష కవి ఉపమలలో కూడ కన్పట్టును. రాక్షసాంతకమైన రాముని శైవతత్త్వ సూచకముగా దీనిని భావింప వచ్చునేమో!

వానర స్రష్టియంతయు రాముని అవతార కార్యసిద్ధి నిమిత్తమే చేయబడినది. వానరులు దేవతల అంశలు. ఇందు సూర్యాంశ యగు సుగ్రీవుడు, సూర్యశిష్యుడగు హనుమ రామునిశక్తిని వేడ్డోడ్డి రావణ వధకు వలసిన శక్తిని సమీకరించుట ఈ కాండ మునందలి తత్త్వరహస్యము. రామ సుగ్రీవమైత్రి ఆదినుండియే ఋషి భావితము, దైవ నిశ్చితమునైన అంశము. ఈ కాండయందు ఆది నుండియు విశ్వనాథ హనుమను గరుడితో పోల్చును.

'రామ లక్ష్మణులే ఱెక్కలుగా హనుమ యన్న గరుడి సుగ్రీవుని ముందు వ్రాలి'[2] అని హనుమ సుగ్రీవుని కడకు వాలి తో పోవునపుడు వర్ణించును. శైవాంశ చెప్పబడిన రాముడు ఈ వేజముతో కలియుట ఒక విధమున శైవవైష్ణవ తత్త్వసమ్మేళనముగ రామ తత్త్వమును చెప్పుట. సుగ్రీవుని సఖ్యము కుదిరిన పిమ్మట రాముడు "తమ్ముడు నీవు నాకు డాయ్ర నెలవారు వేలయిన నేమలు గాఁగ చతుర్భుజత్వమై" అని పల్కినట్లు విశ్వనాథ వ్రాయును. ఇది రామునిలో విష్ణ్వంశ సంపూర్ణత్వ కొక సూచన. సుగ్రీవ హనుమల కలయికతో

1. వా. రా - 4-16- 38 శ్లో॥
2. రా. క - కిష్కింధ - మూపురం - ఉపోద్ఘాతం 121 వ॥

రామునిలో సర్వశక్తులు సంపూర్ణమైనవి. ఆయనమే శివుడు. ఆయనమే విష్ణువు. ఇది ఈ ఉపమలలోని సూచార్థ. ఈ తత్త్వమే యుద్ధ కాండయందు రాముని పరిశోధనలో తెలిన పరమార్థముగ నిరూపింపబడును.

3.4.3.3. సీతాన్వేషణలో వానరసేనలు - దైవాంశలు:

సీతాన్వేషణలో వానర సేనా సమీకరణము, సేనను పంపులలో పథక నిర్మాణము అంతయు సుగ్రీవు నిదే. సుగ్రీవుడు రామ తత్త్వమును అంతరాంతరములలో తెలిసిన వాడు. అతడు దక్షిణ దిక్కునకు పంపిన వానరులు విశేష శక్తి సంపన్నులు. "మూతానన సుత్యవైన శిలా సంనేలో ముఖులున్న, వాయు సుతుడైన హనుమను, బ్రహ్మ సుతుడగు జాంబవంతుని, అశ్వినీ దేవతల తనూజులగు మైంద ద్వివిదులను, తదితర దేవాంశ సంభూతులను" సుగ్రీవుడు దక్షిణ దిక్కునకు పంపును. వీరు కేవలమువానరులు కారు. అగ్ని వాయు బ్రహ్మ అశ్వినీ దేవతల అంశలే ఈ రూపమున రావణ వధలో రామ సాహాయ్యమునకు ఏతెంచిన సత్యమును కవి యిట్లు ధ్వనింపచేసెను. ఈ దక్షిణ దిక్కునకేగు వారిలో హనుమను చేర్చుట సుగ్రీవుని విశేష ప్రజ్ఞ. 'అవనీ దేశము సర్వమెంత పరికించాకాంభోధిని నాకాశం బెంతవు, నీ శౌర్యమున్ వైనతేయుడొకడాహా! ఱెక్కలంబట్టి, నీవు బాహాయుగళంబునందునను గూడ వేయిదున్న నివు' అనుచు ప్రస్తుతించి 'ఆ రామకార్యమునకు విఘ్నవు, నీవు వైనతేయుడవు' అని సుగ్రీవుడు హనుమను స్తుతించును. ఈ అవతారమున హనుమ రామునికి ఎంతో ఆవశ్యకము. యుద్ధమున కొన్ని ఘట్టములందు హనుమ యే రామునికి వామనమున నుండును. అవని తత్త్వమున సేవను, ఆకాశ తత్త్వమున

మరు శ్రీరాముని సంధానింపగల వాయుతత్త్వము హనుమ. వైన తేయుడు విష్ణుభక్తుడు. హనుమ శివభక్తుడు. సుగ్రీవుడు కార్యభారమంతయు హనుమపైనవే యుంచి, 'శ్రీరామకార్య పాధోధి నుండి నన్ను తేర్చగల వాడవు నీవే' యనుట హనుమ తత్త్వమెరిగిన సుగ్రీవుని హృదయమును తెల్పును.

సుగ్రీవునికి హనుమపై గల విశ్వాసమును చూచి రాముడు తనకు ఇంతకు ముందాతనిపై గల నమ్మకము బలపరచగా "ఈతని యందు విధియైనను స్పష్టసత్కార్యసంసూచనమును ఉంచి నిద్రపోగలడు" అని తలచెనట. అందులకే హనుమకే అంగుళీయకము నొసగును. అంగుళీయకము తాల్చిన హనుమను విశ్వనాథ విశేషముగ వర్ణించును. దానినంజలితో గ్రహించి తన మూర్ధము నందుంచుకొని మెల్లగ మ్రొక్కెత్తగా "అతని ఆస్యంబున తళతళమ్మని కాంతిచ్ఛాయలు"! అతనిలో ఒక నూత్నమైన దీప్తి మేల్పడెనట.

"పరమ యజమాని వేల్చిన ప్రాణమయము వాయుసమ్మోహనుని
మనస్సాక్షాత్కృతమై ప్రాణాగ్నిహోత్ర వాహిధారలు వహియించు వాయువు వలె".
(సమీకరణ - 289పు)

హనుమ ప్రస్తుత స్వరూపము దీపించినట్లు విశ్వనాథ వర్ణన. హనుమ అగ్ని స్వరూపుడు. వాయుతనూజుడు కదా! 'వాయోరగ్నిః' అను శ్రుతి వచనము ప్రకారము హనుమ అగ్ని. వాని స్మృతిని అగ్నియందే యజమాని వేల్చును. రాముడిచ్చిన అంగుళీయకము దాల్చిన హనుమ అగ్నివలెనున్నాడనుటలో తత్త్వ విశేషమున్నది. దేవతలకు హోమద్రవ్యమునందించు వేల్పు అగ్ని. సీతామహాదేవికి శ్రీరామ చంద్రుని ప్రాణమయమన వానిస్మృతిని అర్పించు అగ్ని హనుమ. ఆ అంగుళీయకమే

మాదిస్తు. అది రాముని సర్వశక్తికి చిహ్నము. అందులకే 'మ్రోయుచు' అన్న పదము వాడబడినది. అగ్నిరూపుడుకను కనే ఆ రామ తేజమును భరించి, మరల సీతా తేజమునకు చిహ్నమైన చూడామణిని కొని రాగలిగెను. 'ప్రావృషేణ్యో వారిధారలు వర్షించు వాయువు' అనులాగే ప్రావృట్ స్వరూపుడైన[1] రాముని సర్వస్వమైన వారిధారలు గ్రహించి, సీత వద్ద సమర్పించి ఆమె వియోగాగ్నిని చల్లార్చిన వాయు రూపమున మేఘము హనుమ అను తత్త్వము సూచన.

ఉపమలలో కథాతత్త్వమును సన్నివేశించుట వాల్మీకిలోని మహత్తర శిల్పము. విశ్వనాథ దానిని ఉత్ప్రేక్షలు తమున వినియోగించు కొనిన శిల్పి. అంగుళీయకము గ్రహించిన హనుమ సారరూపమైన ఛందోవతారము వలె, అమ్మ తము వహించు గరుడి వలె, ఉద్గాత వాల్మి సామము వలె కన్పట్టినది. వేద స్వరూపుడు (ఛందమనగా వేదము), అమృతమయుడు, 'వేదానాం సామవేదోస్మి' అన్న భగవానుడగు స్వామి తేజము అంగుళీయక స్వీకారముతో హనుమలో ప్రవేశించును. సీతకు హనుమను సుస్థిరపరచు అభిజ్ఞానమే ఆ తేజమే. 'నీవెవడవో తెలియదు, ఇది చూపిన నీవారు తెలియు' వని రాముడనులాగే ఆ తత్త్వమే ధ్వని. స్వామి శక్తి సంభరితమగు అంగుళీయకమును తాల్చి సామర్థ్యమే హనుమ శక్తికోక లాంఛన. హనుమలో రామకార్యనిర్వహణకు వలసిన ఉత్సాహశక్తిని కల్గించినది కూడ ఈ అంగుళీయకమే. ఇది చాల్చిన హనుమ హృదయమున 'ఓ హనూమంత! సకల కార్యసిద్ధమగు వినిర్వహించెద దక్ష! ధీమంత!' ఇత్యాదిగా మ్రోగుచుండెనని విశ్వనాథ

1. స్వస్థ ప్రథమ స్వరూపము జలము. రామునికి ప్రావృట్కాలముతో ఉపమానము స్వస్థాది స్వరూపుడనులకు సంకేతము. విశ్వనాథ రామ పరమున రుద్రోపమ ప్రయోగించెను.

వర్ణించును. రామ కార్యమునకు సుగ్రీవ, హనుమదిట్లు సీతా యన్వేషణ రామ కథను లంక దిక్కుగా నడపుటకు ప్రధాన హేతువులైరి. సుగ్రీవుడు నాదేయులు, పార్వతేయులు, సాముద్రులు నైన సకల దిక్కులందలి వానరసేనను యుద్ధములో రామ సాహాయ్యార్థము రావించి 'సీతేది చేయుమన్న ఎప్పుడు చేయుమన్నది విచిన పాటున నీ వేస్వలై పానర్తుశ్న నీవే ఈ సేనకు సుముఖుర్తి' వని రామునికి విన్నవించును. ఈ వానరులందరు రామ భక్తి తత్పరులు. ఉపకార కార్యనిర్వాణాలో రామునికి సహకరించుటకే విశిష్టమీ సేన యంతయు సుగ్రీవుని వలన రాముని వద్ద సమర్పించ బడుట ఉపకార రహస్యములలో నొకటి.

వానరులలో వేరొక ప్రముఖుడు జాంబవంతుడు. సముద్ర లంఘన సామర్థ్యము వాయు మయుందున్నదని నిర్ణయించి అతని శక్తిని ప్రబోధించి, స్వస్వరూపాను సంధానము కలుగ జేసి సీతాన్వేషణమను మహత్తర కార్యములో తన పాలు పంచుకొన్న వాడితడు. ఈ మువ్వురిలో (వాయు, సుగ్రీవ జాంబవంతులు) కలసిన పుడే రామ తారక మంత్రము సంపూర్ణ శక్తిమంత మగునని, యజుర్వేదీయ తారసారోప నిషద్వివరణము వలన తెలియును.[1] విశ్వనాథ ఆ ప్రాధాన్యమును కిష్కింధా కాండ యందు నిరూపించిరి.

ఇట్లు కిష్కింధా కాండ యందు శ్రీరాముడు సర్వశక్తి సమన్వితుడగుటు, వాయు సుగ్రీవ జాంబవదాదుల కలయికతో అతనిలో సర్వశక్తి సమీకరణము సిద్ధించుటు విశ్వనాథ ధ్వనింపజేసిరి. హనుమను

---

1. చూ. 'రామకథా భాష్యము- రామాయణ కల్పవృక్షము' అను ప్రకరణము. పు॰ 25-27.

గరుడితో పోల్చుట, సుగ్రీవునితో కూడిన వాను చమర్పు జుడ్డనైతి నను టు- ఇట్టి ఉపమలలో రాముని విష్ణుత్వము సంపూర్ణమైనట్లు, సైవ మూర్తిగ నుప మించుటలో ఈ విష్ణువు, ఆ శివుడు ఒక్కరే అని స్ఫురింప చేయుచు రావణ సంహార సమర్థకమైన సర్వశక్తులు రాముని యందు ప్రసరింప భూతము లైనట్లు ధ్వనింప చేయుట విశ్వనాథ విద్వత్తు. ఇదియే ఈ కాండము యొక్క అవతార ప్రయోజన ములలో ప్రధానమైన అంశము.

3.5. సుందర కాండము

సుందర కాండము సౌందర్య ప్రధానము. ఆనంద స్వరూపులైన సీతారాముల యథార్థ తత్త్వమును యోగివైన వానుడు దర్శించిన సీమ. సీతారాములిరువురు కలసి యున్న కాండల యందు కంటె ఈ కాండము నందే ఎక్కువగా వారి తత్త్వము వ్యాఖ్యాతమైనది. వారి అద్వైత తత్త్వము సీత, వానుల సంభాషణలలో వ్యంగ్యస్థాయిలో వ్యక్తమగుట వాల్మీకము నందలి విశేషము. రాముడు కష్కింధలో, సీత లంకలో సుందరకాండులు, రావణుడు వారికి వియోగము కల్పించె వనుకొనుట- ఇవి యన్నియు భ్రమకల్పితములు. వారిరువురు నిత్య సంయుక్తులు అను ప్రేమ వానుమ అన్వేషణలో నిరూపితమైనది. వానుమ అన్వేషణలో నిరూపించిన ఒక్కొక్క సత్యము సీతారామ తత్త్వ గవాక్షమునకు వేసిన సోపాన పరంపర. వాల్మీకి వానుమ సీతా దర్శనములో, సీత రాక్షసులతో చేసిన సంభాషణలో

రామకథా పరమార్థము నంతటిని వ్యాఖ్యానించి రామతత్త్వ దర్శనమునకు ఈ కాండమును ప్రధాన వాంకొకగ నొనర్చును. విశ్వనాథ ఈ తత్త్వ ప్రదర్శనములో వాల్మీకి హృదయ మునకు భాష్యముగ ఈ కాండము నందలి సన్నివేశములు తెల్పును. ఈ తత్త్వమును పరామర్శించుట, రాముని అనుభూతి విశేషమును వర్ణించు రెండు ప్రధాన ఘట్టములు - సీతా సందర్శన వార్తా శ్రవణము, సముద్ర దర్శనములో రాముని అనుభవము - వీని యందలి తాత్త్వికాంశను సంభావింపుట ఈ కాండము నందు ప్రధానముగ గైకొనుటు జరిగినది.

3.5.1. హనుమ అన్వేషణ - రామతత్త్వ దర్శనము:

"ఎవడు కిష్కింధలో రాము నెఱిగినాడో ఎవడు జానకి
లంకలో నెఱిగినాడో
వారి యిర్వురి ప్రేమను వాడే యెఱుగు మాకిలిని
సర్వకాలాన వెలసి" [1]

కిష్కింధలో వానరులందరిలో రామతత్త్వమెఱిగిన వారిలో ప్రథముడు హనుమ. లంకలో జానకి తత్త్వమెఱిగిన వాడును అతడే. వారిరువురి ప్రేమలోని తత్త్వపు లోములు ఎఱిగిన కీర్తి హనుమకే దక్కినది. 'ఎఱుగులు' అనగా జ్ఞాన చక్షువులో వారి యథార్థ తత్త్వమును గ్రహించుట.

సుందర కాండలో హనుమ అన్వే షించినది సీతామూర్తి కొఱకు. అతనికి ప్రాప్తించినది అఖండమైన సచ్చిదానంద మూర్తి దర్శనము. అన్వేత పరబ్రహ్మ తత్త్వానందము. సీతాస్వరూపము నంతకు ముందు తానెఱుగ దు. ఇపుడు తెలిసికొనుట యేట్లని మధన పడును హనుమ

1. రా. క - సుందర - ఉషా:- 40 పు॥

(అవని జాత నెటుండగ నను బెట్టు పాసండనో యింత రామ చంద్రు నెటోడిగి యెటోడి' అనుకొనును. శ్రీరామ చంద్రుని సతి కాగల తరుణి యెట్లుండునో తన భావ చక్షువున సాక్షాత్కరించు కొన నెంచిన వానుమ ధ్యానముద్రలో తన ఎడమ కంటి ముందు రామ భద్రుని నిలిపి అతని ప్రక్కన దేవి రూప మెంచు చుండెనట. సీత తామరసేక్షణాయన ఆ లక్ష్మి యొక్క అపరావతారముగ కనుల మెదుటసాక్షాత్కరించుకొను. అంతలోనసే ఆమె అంతర్ధిష్టయై అతని కనుల మెదుట 'నీరజాక్షుడు' రామమూర్తి నిలచును. అప్పుడు వానుమ 'ఆత్మలోపలి రాము మూర్తి కాడు రామ మూర్తి' అనుకొనును. ఇంత వరకు తాను రాముని రామునిగ సీతను సీతగ చూచెను. ఇప్పటి ఈ జ్ఞానము వారి అద్వైత తత్త్వమును స్ఫురింప చేసినది. ఆమె 'తామరసేక్షణ'. ఆమెన 'నీరజాక్షుడు'.

ఈ అద్వైత తత్త్వము, మహనీయ తరార్థము తాను ఉపాసనలో ఇదివరకెరిగినదే. కాని ఈ ఉపాసనా మూర్తి ఆవలకుంచి, రాముని కోర్కెన సీతాన్వేషణను విహిత కార్యముగ నెంచుటలో ఈ తత్త్వము తనకు స్ఫురింపలేదని వానుమ అనుకొనును.[1] తన ఉపాసనలో ఏక తత్త్వమై భాసించు బ్రహ్మమే విహితముగ ద్వైధా భూతమైన సీతారాముల తత్త్వమనునది వానుమకు అంతర్దర్శనములో అవగతమైన సత్యము. ఈ సత్యము తోచినంతనే, 'ఈ లోకను చూచునపో కోలాకృతి రామునకును కావలెనటవే కోలాతిగూలసమూహమో' అనుకొనుచు వానుమ సీత నన్వేషించును. అఖండ కాల స్వరూపుడగు ఆ రామునికి తాను సీతను వెదకిపెట్టుట అనునది ఒక నిమిత్త మాత్రమను జ్ఞానము వానుమకు

1: సుందర - పూర్వార్ధ - 298 పు.

స్మరించును. అప్పటినుండి వానుమ అన్వేషణ సాగినది బహిఃప్రకృతిలో కాదు. అంతఃప్రకృతిలో. సీతాన్వేషణము ఒక తపస్సుగా, ఉపాసనగా వానుమ బహిర్యాగమును వదలి అంతర్యాగమును ఆరంభించును. ఇచట విశ్వనాథ వానుమ అంతస్సమాధిని వర్ణించుచు చెప్పిన చింతయు కుండలినే యోగమే. యోగము ద్వారా లభించునది అఖండమైన సచ్చిదానంద స్వరూప దర్శనమే!

" సన్నని తోకపై పరవసంబుగ జుట్టలు జుట్టి కొన్నను
వ్వన్నిత భూషణంబులుగ సుగ్రుడు పోలె త్రిపంచనేత్రుడై"[1]
చిక్కినసు తోక పైకెత్తి శివరమడచి
శిరసుపైని పతాకగా చెంగలింప
నాపదుద్ధారకుండయినట్టి స్వామి
పంచభూతమనోహర ప్రతిభుడగును'[2]

తోక చుట్టలు చుట్టుకొనినట్లు చెప్పుట కుండలిని సూచన. తోక పైకెత్తి శిరసున వేర్పులు అనుటలో మూలాధారమున నిద్రించుచున్న కుండలినీ శక్తి జాగ్రతమై వెన్నెముకద్వారా కుంభక వాయువు స్వాధిష్ఠానము లనికి, మణిపూరములనికి, అనాహతములనికి, విశుద్ధి, ఆజ్ఞా చక్రములనికి వెళ్ళి సహస్రారములని పరమాత్మలో ఐక్యమొందుట అను ఆరోహణ సాధనాపద్ధతికి చెందిన మార్గము ఇమిడియున్నదని చెప్పనసును. 'శిరోనిక్షిప్త వాలాగ్రం' అని వాల్మీకి ఈ సందర్భమందలి వానుమ రూపమును వర్ణించుట ఈ తత్త్వ సూచకములగనే తని శ్రీవేదుల సూర్యనారాయణ శాస్త్రిగారి సమన్వయమిట్లు అనుసంధేయము.[3]

1. రా.క - సుందర - పూ.రా - 394పు
2. " - 393పు
3. అంతరార్థ రామాయణము - పుట - 227.

సాధకుడను వానికి సీతాన్వేషణలో యోగమే సాధనముగ వాల్మీకికి విశ్వనాథ చేసిన వ్యాఖ్యానము. ఈ యోగ ఫలముగ వానికి తన తపమున కనుకూలమైన ప్రాంతము అశోకవనము అను స్ఫురణ కలిగి అటుగా దృష్టి మరలును. 'అంతర్ముఖ సమారాధ్యా బహిర్ముఖ సుదుర్లభా' అన్న దేవీ తత్త్వము సీత. ఆ సీతా దర్శనములో వానికి ఇంతవరకు తానెలుగెనను కొన్న రాముడు రాముడు కాడని, వనకు తెలియవలసిన రాముడెంతో యున్నాడని, సీత తెలియకుండ రఘుపుంగవుడు పూర్తిగ అర్థము కాడని తలచును. సీతా దర్శనమునకు పూర్వము వానికి రామ దర్శనములో ఎరిగినది పూర్ణమైన తత్త్వములో అర్ధభాగమును మాత్రమే. సీతను చూచిన పిమ్మట గాని వానికి రామ దర్శనములోని తన అసంపూర్ణత అవగతము కాలేదట.

'ఈ యిద్దరి నయ్నో విడదీయగ యత్నించునట్టి తెలివి తెలివియా
కాయమ్మును జీవమువో బాయఁగఁ జేసికొను వ్యర్థ భావన శోకాకర్'[2]

అని వారిరువురిని వేర్వేరు మూర్తులుగ తలచిన తన అజ్ఞానమునకు బాధపడినట్లున్నాడు వానికి. ఇది రావణుని అవివేకమునకు వానికి ఏర్పడిన చింతయైనను కావచ్చును. ఆయనను వీడి ఆమె, ఆమెను వీడి ఆతడు లేరు. ఇరువురి మధ్యనున్న ఈ సముద్రమే అభావమని లోచినదట వానికిని. అట్టిన తన అన్వేషణలో అర్థమేమని పించినది.

1. లలితా సహస్రనామములు
2. రా.క- సుందర- పరరాత్ర-69 పు॥

అస్మాదృశాన్ మనస్యస్మిన్ తస్మిన్ చాస్మాం ప్రతిష్ఠితామ్
వేత్తేయం స న ధర్మాత్మా మలమూత్రమపి జోషతి' [1]

అను వాల్మీకి మానుమ భావన విశ్వనాథ మానుమ యంచి బిట్టుగా రూపు దిద్దుకొన్నది. ఈమె కొరకై రాముడు చేయని పని యంచు ఉండునా? స్పష్టి సమస్తమును ఈమె కొరకు సమయించును అనిపించినదట.

'ఈయమతో విహరించుటకై యంగీకృతి నెరపెనటవి మనికిన్
దోయద వేకమాడు రామున్ భీయమతో విద్రుతవ ఘనేందిర తోడన్' [2]

అను కొనినాడు. 'నీలతోయద మధ్యస్థా విద్యుల్లేఖేవ భాస్వరా' అను పురుష సూక్తమందలి పరమాత్మతత్వమే ఈ సీతారామ తత్వముగ మానుమ దర్శించును. ఆమె ప్రకృతి. అతడు పురుషుడు. వారి విహారమునకు అటవి యే అనుకూలమైన ఆవాసము. ఇది మానుమ ఎరిగిన సత్యము.

ఇట విశ్వనాథ మానుమ అనుభవమును వర్ణించుచు, ఇట్లు సంసార మూల కందంబయిన సీతాతత్వరేఖ లేని భావంబంది బ్రహ్మ నిష్ఠుండయిన అయి జగత్ప్రాణ సందనుండు అభ్యాస చిత్ర్యోల్బణుడై శ్రీరామచంద్ర సమైక్యంబు భావించి" [3] అని వ్రాయును. మానుమ కాంచినది సీతను కాదు. సీతా తత్వమును. ఆ సీతాతత్వముద్వారా పర బ్రహ్మ స్వరూపుడగు రామతత్వములో లీనము కాగలిగినాడు మానుమ. ఇరువురు కలసి అతని యెదలో నిండి అతనికి రామ వర్తనములోని పరమార్థమవగతమైనది. రామునకి ఈమె లేనిదే అవతారము రుచింపదు. రాజ్యభోగ

1. వా.రా - 5 - 15 - 51 శ్లో॥
2. వి.కి - సుందర - పరకాత్ర - 71 పు॥
3. " - " - 72 పు॥

ము రుచింపవు. అవాంఛ్యచి లేని వాడు తానెవ్వరికై అవాంఛ్య చి నటించును. లేని రోసమును తెచ్చిపెట్టుకొనును.[1] అని పించినది. ఇట్లని పించుటలో ఈ ప్రమ్మ నిష్ఠనకి కనుల నీరు చిందిన దని విన్నపాథ వర్ణించును.

"అంత నసంత మవాస్యం డవాస్యర శిష్యుండు---- భావ నోపస్యర పరిస్కన్న మనోనిగ్రహుండు బాష్ప పరిప్లుత నేత్రుండయి యశోక శాఖాంతర్లీనుండయి రసభావ శేఖాంతర్లీనుండయి యుండ.." [2]

అనంతుడు, అవాస్యరుడు జ్ఞాన ప్రతీకలు. మాను మలో సీతా రాము లిరువురు ఒకే తత్త్వము యొక్క రెండు మార్పులని, వారి ఈ లౌకిక వర్ణన మొక నాటకమని సత్ప్ర దర్శనములతో పరమాత్మ తత్త్వ దర్శన జన్యమైన సాత్త్విక భావము అతనిలో ఆనంద బాష్పములుగ చెంగ లించినది. శోకము లేని అశోక శాఖలలో ఒదిగి మనసు లీనమైనది. రసభావ రేఖలలో అంతర్లీనుడగుట ఈ తత్త్వ దర్శనము వలన కలిగిన ఆనందములో మునిగిపోవుట. ఇట్లు సీతా దర్శనములతో మానుమలని శ్రీవిత పరమార్థమైన సత్ప్రదర్శనము కలిగి అన్నమైన ఆనందాను భూతిని కలిగిం చినట్లు విన్నపాథ వర్ణించి.

సీతారామ తత్త్వమెరిగిన మానుమ సీతరూప మును గాంచిన పిమ్మట ఆమె అన్నయుగ రాము డున్నట్లే యున్నదనుకొనును. రాముని విరహామెట్లుండునో రూపము కల్పించుకొన్న అది సీతయై కన్పట్టునట. కనుబొమలలో స్వామి చాపాకృతి, కనులలో ప్రభు కృపాకృతి, నైశికమందు

1. రా.క - సుందర - పరార్ధ - 73 వ
2. " - 74 వ

రామదేవాకృతి ప్రత్యక్షమై ఆమె కూర్చున్న విధమంతయు స్వామి ప్రతిజ్ఞయే రూపు దాల్చినట్లని పించినదట.[1] 'సీతా రాములు అద్వైత దాంపత్యమునకు విశ్వనాథ కల్పించిన రస మయ రూప కల్పనము ఈ వర్ణనము.

"అస్మాకం దేవ్యా యథారూప మంగ ప్రత్యంగ సౌష్ఠవం
రామస్యేన యథారూపం తథాస్యేయ మితి తర్క్యతాం"[2]

అని వాల్మీకి చెప్పిన రహస్యమే ఇది. ఇదియే వాల్మీకి సీతారామ దర్శనము. ఇదియే విశ్వనాథ దర్శనము. మానుమ ఈ తత్త్వ ప్రవక్త.

రాముని శర విద్ధుడు వ్యాజము

పూని సీత ఆకృతియై వచ్చినట్లు, రాముని రోషమ్ము రూపము సీతయన్నదని తాల్చినట్లు, స్వామి ప్రతిజ్ఞయే ఆకృతి నందినట్లు మాను మకు తనిపించును. సీత రామునికి భిన్నరాలు కాదు. అతనిలోని సర్గశక్తి ఆమె. ఆమె అతని ప్రతిజ్ఞ. అతని రోషము. ఇది విశ్వనాథ మానుమ దర్శనములోని విశేషాంశము.

అంగ ప్రత్యంగ సౌష్ఠవము నందే కాదు. కంఠ స్వరము నందును రామునిలో సీత సామ్యమును భజించు నని విశ్వనాథ మానుమ ఒక నూత్న సత్యమును ఆవిష్కరించును. రాముని వాక్కులోని మధురమైన కంఠరవము ఈ భూమి యందెచటను వినరాదని తలచిన అతనికి సీత నోములే ఆ కన్నులే మధుతంత్రుల విస్ఫురణములు విపించినవట.[3]

మానుమ రామదూత యను విశ్వాసము ప్రమేయక్ష, సీత

---

1. రా. క. సుందర- పూరకాండ్ర- 139 పు॥
2. వా. రా- 5-15-50 శ్లో॥
3. రా. క. సుందర- ఉషః- 27 పు॥

రాముని రూపమును వర్ణింపుమనుము. వానుమ ఇచ్చిన సమాధానము - 'అతడు నీకు తపసున, అతనికి తపజీవు నింత తపుటు స్పష్టి నెండు లేక' 'అతని చెప్పిన నింకొకతి నిన్నే చెప్పులే' అని. సీతారాముల రూప సామ్యము, భావ సారూప్యము, అద్వైత తత్త్వము అన్నింటిని చెక్కే మాటలో వ్యక్తము చేసి వాల్మీకింపించాడు వానుమ.

స్వామి మొగము చూచుచున్న నయనము వేరువంక మలయించుకొనలేమని, ఆ రూపమునందే చిత్తము లగ్నమై ఎవరైన చెప్పునంత వరకు అట్లే రమించెదమని రామదర్శనములోని తన అనుభవమును వానుమ సీతకు చెప్పును. ఈ అనుభూతి మానవ, వానర, రాక్షసులందు సర్వసామాన్యమే. వానుమ వంటి విశిష్ట వ్యక్తి దర్శనము దీనికంటే విశేషమున నుండవలెను. అందులకే సీత 'నీవెంత వాడ్మి వైనను నా యెదలో సంశయము లెల్ల తీరునట్లు చెప్పుము. మొదటి వెలుసు తెలియకున్న మోసముకాదే'[2] అని రాముని 'వెలుసు' ను గూర్చి ఆమెను ప్రశ్నించుము.

అప్పుడు వానుమ చెప్పినదంతయు శ్రీరాముని అచ్చమైన వేషము. అతడొక తత్త్వము. రాముని చూచినంత నుండెలలో తారుణ్య భావములు తన్మయకొని వచ్చునట. దుఃఖ తరంగములు విచ్ఛేదమొనర్చు ఆనంద బిందు ప్రసారము లోచునట. భవ భయసమూల ఘుణ్మవరి పాకము తీక్ష్ణతి దాల్చి వచ్చినట్లుండునట ఆ స్వామి. అతడు ప్రియంవదుడే. కాని ధర్మ కర్మిష్ఠుడు. ధర్మనిర్ణయమున దేశ కాల దశా భేద వివేకియై తన నిగ్రహానుగ్రహములను

1. రా.క. సుందర- ఉపఠి- 142-144 పు॥
2. " - ఉపఠి- 166 పు॥

ప్రదర్శించును- అనుచు రామని ధర్మవిగ్రహస్వరూపిని వచించును.

రామలక్ష్మణుల రూప వర్ణనలు వారి అంతరతత్త్వమును వ్యాఖ్యానించును.

"అకలంకంబులు శైశవ నిత్యములై బ్రహ్మజ్ఞాన సంప్రాప్తమ
క్తికి, గాఢంబు నుపాసనా కలిత సిద్ధి ప్రాప్త నిత్యమ
క్తికి, దానెంతటి దవ్వో యిద్ధరణి సంధిల్లించు నా దవ్వు
స్తక కంపార్ద్ర! శరద్విశక్ష తర పక్ష స్ఫోదు చం ద్రోనమా!"[1]

అనుచు వారిని వర్ణించును. ముక్తి సాధనలు రాముడు బ్రహ్మజ్ఞాన ప్రతీక. లక్ష్మణుడు ఉపాసనామూర్తి ప్రతీక. 'పుంసాం మోహన రూపాయ పుణ్యశ్లోకాయ' అని వర్ణింపబడిన రాముని రూప సౌందర్యము, ధర్మ విశ్లేషణము, వేదస్వరూపము - అన్నియు వానుమ రామదర్శనములే కల్పించినవి. ఈ తత్త్వరహస్యము వానుమ గుర్తించెనని తెలిసినంతనే సీత ఆనందము ఆమె మస్తక కంపములలో, ముఖములోని ఆనందములో వ్యక్తమై ఆమె అతనిని రామభూతగా నిశ్చయించిన దనుటకు సాక్ష్యములైనవి. అంతర్యామిత్వ ప్రధానమునకు పూర్వమే వానుమ చేసిన రామతత్త్వ విశ్లేషణమువలనే సీత అతనిని రామభూతగా స్వీకరించెనన్నది విశ్వనాథ వ్యాఖ్య.

సీతా రాములిర్వురను ఒకే అగ్ని యొక్క రెండు మూర్తులు. ఇది వానుమ ఎరుగును.

'ఈ దివ్య జ్వాల యియ్యది మనకే మహిళా మణియ
ధర్మమో!
ఆ దివ్య యొక్క జ్వాల పడి యామతి యయ్యెను కాని
రామనిమన"[2]

---

1. రా.క. సుందర - ఉషః - 179 ప.
2. రా.క. " " - 190 ప.

రాముడను జ్వాల వానర రాజ్యమందలి అధర్మమును ఆహుతి చేసినది. సీత యను జ్వాల రాక్షస రాజ్యమందలి అధర్మమును ఆహుతి చేయింప వచ్చినది- అని మనమవశ్యమును ఈ అవతార పరమార్థమును తెలిసిన వాడు కావుననే, రాముడు తనతో విరహమందిన ఆ బాధలో ప్రళయకాలవహ్నివలె ఈ జగములను తపింపజేస్తాడా! అని పలికిన సీతకు నిట్లు సమాధానమిచ్చును. "అమ్మా! ఆ రాముడు నీ విరహమును గాని, నీవు ఆయన విరహమును గాని అనుభవించుచున్నట్లు నాకు తోచదు. మీ అంతర్భాములందు కోరి స్థిరమై జగన్నాటకములు చేయుట మేలా? ఆత్మలందు వీరిరువురు భద్రపరుగనే యుండిరి. ఈ పిచ్చి జగమును పట్టి పాలార్పకుడమ్మా!"[1] అని అనగలిగెను. సీతారాములిరువురు నిత్యసంయుక్తులు. వారికి ఆత్మనా వియోగానుభవము లేదు. ఇది యంతయు ఒక నాటకమని మనమిట్టి రామ దర్శన పరమార్థమును విశ్వనాథ భాష్యకారుడై వచింపును.

3.5.2: సీత చెప్పిన రామతత్త్వ రహస్యములు:

"ఎంత వఱకు కావలయునో అంతవఱకే మాటలాడును
శ్రీరఘురాముండు
నేరిచి నుండియును కాదు సీత యట్లు, సుప్రసన్నవాక్సీ
వతక్షోభిణి జాత" [2]

అని రాక్షస స్త్రీలతో సీత పలికిన పలుకులు వినిన మనమ విశ్లేషణ. 'వాగర్థావివ సంపృక్తౌ' అన్న తత్త్వమునకు ఉదాహరణ రూపులైన సీతారాములలాగే సీత వాగ్రూపిణి. రాముడు అర్థ స్వరూపుడు. ఆ పరమాత్మ తత్త్వమును

1. రా. క. సుందర- ఉషః- 211, 212 పగ
2. " - 26 పగ

వివరించు వాక్యమే సీత. ఆమె సుందర కాండలో రాక్షస స్త్రీలతో, రావణునితో, హనుమతో చేసిన సంభాషణలన్నియు ఈ తత్త్వమునకు వ్యాఖ్యానమనుట. భరతుడు, తన చాప శిక్షా స్ఖలనమున రాముడు స్వయముగ చని చూచి వారిని మార్పుటకు యత్నించిన సీత రావణునిక్రి రాక్షస స్త్రీలకు ముందుగా ఈ రహస్యమును బోధించి వారిని మరలింప చూచును.

రావణుని దుర్భాషలు విన్న సీత 'ఓ రాముడిటకు వచ్చి క్రూర శిలీ ముఖములతో నీ గుండియ ప్రాణము వంత వరకు నేను నిన్ను భూడిచేయగల శక్తి కలిగియు భీర్వుకొందును.' అనును. తాను రావణ సంహారమునకు సమర్థయే. కాని ఆ పని రాముని చేతనే చేయించును. ఇది రామావతార రహస్యము. 'రాముడు వేదము. నేను స్వరము. అతడు రసము. నేను స్థాయి. అతనికి నాకు నైన యవినాభావ సంబంధమును ఎప్పటికిని భంగమును పొందదు' అని రావణునికి తమ అద్వైత పారమార్థిక రహస్యమును బోధించినది సీత. 'నేను నీ శిష్యుడనని రామ పాదములం దున్న ఇప్పటికైన నీకు సద్బుద్ధి కలుగునని శ్రీరాముచంద్రుని దయా శీలమును వచించును. 'నీ మస్తకములు తరిగి శివుని పదముల యందుంచిన అవి మరలమొలచెను. అవి మరల మొలవకుండ రాముడు తరుసును సుమా!' అని ఆ రాముని జ్ఞాన స్వరూపమును సూచించును. రావణునికి మోక్షమీయగల పరమాత్మ రాముడే అను అర్థమును స్ఫురింప చేయును.

'ఇది వరకెన్ని సార్లు వచియించితి రామ శరాళి లక్ష్యమై
ఇది కయికోవు నీ కొక రహస్యము చెప్పెద వాలకింపుమీ

నదయుత రామచంద్రుడొక సాయక మంపడు నిన్నిం పంపగా
నదయుత నేమి చేయ వకటా! నిను నెంచెనొ లోపదించ
యున్."[1]

అనుచు రామ శరాళి లక్ష్మణ రహస్యము వచించును.
రామ బాణ ప్రసారమునకు లక్ష్మీమనుటకు కూడ ఎంతో
భిన్నము కావలెను. నీ వింకను ఆ భిన్నమునకు నోచు
కొనలేదనినది సీత. ఆతడెటునున్నను నీ తావు తెలిసి
పెక్కి బాణాములను గురిచూచి వదలిన చాలును నీ ప్రాణము
లకని హెచ్చరించినది. తరువాత సీత చెప్పలేదని నన్ను
జీవకోటి నిందింపకుండ ఈ రామ రహస్యము చెప్పివే
సితి నని సీత పల్కెను. పరమేశ్వరుడు ప్రాణికోటిరక్ష
ణకే ఇది వరకు చూచును. అధర్మము నుండి ధర్మమునకు
అసత్యము నుండి సత్యమునకు అనువర్తింప చూచును. అది
సాధ్యము కానిచో శిక్షించవచ్చును. ఆ పరమేశ్వర తత్త్వము
సీత బోధలో వ్యక్తమయ్యెను. పరమాత్మశక్తిని గ్రహించలేని
మూర్ఖులకు వారిరువురు స్నేహముగ దానిని సూచ్యవచిం
చిరి. ఇది సీతారాముల దయాగుణ విశేషము. సీత
రాక్షస స్త్రీలకు తమ దాంపత్య రహస్యము వివరించి
"మీరల్ల బోవలు. ఆ కారణముగ ఈ సూక్ష్మములను
మీకు తెలియ చెప్పలుచుంటిని. నేర్చికొను శక్తి యున్నచో
నేర్చుకొనుడు." అని వచించును. సీతారాము లిరువురిలో
రాక్షసులను శిక్షించుటలో ఈ దయాగుణవిశేషమును
వాల్మీకి సంచుట విశ్వనాథ సర్జనములోని విశేషగుణము.

వానుమతో సీత సంభాషించుటలోనను
మరికొన్ని రామ తత్త్వ రహస్యములు వ్యక్తమయ్యెను.
రాముని అనుజ్ఞమే యున్నచో తాను రావణుని సంహరిం

1. రా. క. సుందర- పరరాత్ర - 218 ప॥

ని యుండెడి వాడనని దర్పముగ పలికిన మాటలలో సీత 'రావణుని నీవైన, లక్ష్మణుడైన చంపగలరు. వారి చేతిలో కార్తవీర్యార్జునుని చేతులలో రావణుడొడి పోలేదా? కాని అతనికి వారెవరి చేతులలోని మరణము కలుగరాదు. అతని నేవిధి చంపునో ఆ శిక్షావిధి శపుచేతనే తెలియ వలయును.' అని రావణ వధ కేవలము రామునికార్యమును రహస్యమును స్పష్టపరచును. ఈ మాటలకు మౌనమే చిన్న బుచ్చుకొనును. అది గమనించి "నా భార్యకు లేసికొని యేగిన వానిని నేను జయించి ఆమెను తెచ్చుకొందు'నని ఎవడు పౌరుషము చాల్చునో అతని భార్యయే కృతార్థురాలు. ఇంకెవ్వరాపని చేసినను ఆమెకు తృప్తి యుండదు." అని లౌకికమైన సమన్వయములో వాసు చెప్పిన అర్థమును సమర్థించి మౌనమును సమాశ్వసించును.

'రావణుని చంపవలదన్నందులకు నీకు కష్టముగ నున్నది. నీ శౌర్యము చాలదని కాదు. దేశకాలములను బట్టియే మన యోగ్యతలు, శౌర్యములు పనిచేయును.' అని పల్కెను. 'రావణుని కాలమెప్పుడు సమీపించిన అప్పుడు మరణించును. రావణునింత వరకు ఎవ్వరైనగెలిచిరే కాని చంపలేదు. తనను చంపవలెనన్నంత రోషము వచ్చు పని వారిపట్ల యితడు చేయలేదు. ఇదికాక బ్రహ్మశివుల వరములున్నవి. ఆ వరములకు ప్రతిక్రియ ఎట్లు చేయుటలో రాముడు చూచుకొనును. నీకును నాకును ఎందులకు!' అని తేల్చి వేసినది సీత. సీతాదేవి ఈ వచనములలో చుంచువ:: నిజా? ధైర్యములన్నదా? వాల్మీకిచిని సీతవలె రామపత్నిదన మూర్తి కాదు. ఆమె తర్వాత మనోజ్ఞవచనములలో రావణుడు రాముని చేతిలోనే

మరణింపవలెనన్నే సూచన యున్నది. పట్టుదల యున్నది. అందు లకే ఆ మాటలు విన్న వానుమ 'తనకర్థమైన చనుకొన్న సీతమ్మ మరల నర్థము కాకపోగా యీ యుపన్యాసము చేత పూర్ణిమామెను వదలి పోవుట యెట్లా అని దిగులు వదలి సులభముగా ఉబుసుండి వెడలుటకే ప్రబలముగా భావించే' నని విశ్వనాథ వ్రాయును. సీతారాములిరువురు రావణా వధార్థము ఈ పథక మంతయు నడపుచుండిరి. రావ ణుని చంపుటకు సీతకు ఎవరి సహాయము అవసరములేదు. సీతాన్వేషణకు రామునికి వానర సాహాయ్యమనవసరము. రావణా వధ రామ కార్యము. అది అతడు చేయునని ఎరి గియే సీత ధృతి మతియై, ప్రతిజ్ఞాబద్ధయై లంకలో నిలచినది- ఇది సీత పలుకులలో వానుమకందిన రామకథా పరమార్థము.

సీతాదర్శనములతో సీతారాములు ఆద్వైతతత్త్వ ములు, ఆమె బోధతో రామావతార రహస్యమును గ్రహించిన వానుమ ఆమెను గురువుగ తలచి నమస్కరిం చుట విశ్వనాథ కల్పవృక్షమందలి విశేషము.

'నే నమస్కరింతు నీరజాతాప్తుని సకల విధ శబ్దశాస్త్ర గురుని
నే నమస్కరింతు నీరజేక్షణా నీరజాక్షి గూఢయోగశాస్త్ర గురువు'- (సంధా- 36)

బ్రహ్మజ్ఞానబోధలో వానుమకు సీత గురుస్థానము. ఆమె సన్నిధిలో అతడు అద్వైత తత్త్వసారమును గ్రహించెను.

ఇట్లు సుందర కాండమున విశ్వనాథ వానుమ, సీతల ద్వారా అద్వైత పరబ్రహ్మ తత్త్వము గ సీతారామ తత్త్వదర్శనమును వాల్మీకికి మించినగా సంతరిం చును.

3.53. రాముని అనుభూతి చిత్రణ:

3.53.1.సీతా సందర్శన వార్తా శ్రవణము:

సీతా సందర్శనము చేసి వచ్చిన వానుమ రామునికి ఆ విషయములు విన్నవించును. అప్పటి రాము చంద్రుని అనుభూతిని వర్ణించుటలో కిష్కింధలో ఆభరణ దర్శనమందటి అనుభవములో వలెనే విశ్వనాథ తాత్వికమైన అంశములను వ్యంగ్యము చేయును.

రామునికి సీతను చూచిన వార్తను తెల్పి, పిమ్మట వానుమ డైత్యులు దోచిన గడువులోగా సీతా దర్శనము చేయనిచో తాను మరణించునని సీతమ్మ తల్లి చెప్పును. సీతా దర్శన వార్త వినుటతోనే 'సద్యఃపరనిర్వృతి' నందిన రాముడు తరువాతి మాటలు వినలేదట. ఇది కనుమ గ్రహించి మరల అనంతర వాక్యములను పునస్మరణ చేయును. రాముడు బాష్ప పర్యాకులిత నేత్రుడై హృతి కాలమట్లే యుండి, ఆ పిమ్మట ఆ గిరి శిఖరము వదలి వేరొక ఏకాంత ప్రదేశమునకు చేరును. వానుమ అతనిని అనుసరించును. కాని రాముడతని జోడ్యమనింపడు. కొంతసేపటికి ఆశ్రువులు తొలగి చూడ వానుమ కనబడగా 'చంద్రకళా వాసుడు' శ్రీరాముడు వానుమను కూర్చొనుమనుటట. రాముడేకాంతమున సీత జాడతెలిసిన బ్రహ్మానందానుభవమునందుచుండెను. ఆమె క్షేమ వార్త అతనికి విగత వేద్యాంతరమైన బ్రహ్మానందము వంటి అనుభవమును కల్గించినట్లు తోచును. పరిసరములే ఎరుగని పారవశ్యమతనిది. అతని ముఖములోని చంద్రకళా ప్రకాశమే ఆ ఆనంద సంకేతము. బాలకాండయందును రాముడు

ఏకాంతమునందు (కళ్యాణానంతరము) ఇట్టి లోచ్ఛాసందము
నే అనుభవించినట్లు కవి వర్ణించును. సీతా క్షేమవార్త
నందించిన వానుమును శ్రీరాముడు 'కనులతో త్రావినట్లు'
చూచి అతనిని కౌగిలించుకొనినట్లు వర్ణించును.

నాటి రాత్రి లక్ష్మణుడు రామునితో 'మనుమ
ఋషులపై సీతను కొని వత్తునన్నచో' అనిచెప్పగా
రాముడు 'మరి కొని రావేదే' మని అడుగును. 'సకలచరాచర
మును పేకలించగల్గు రామునికి భార్యనై చేతకానివాని భార్య
వలె దొంగగా నేలో రానని, నీకు రామునిపై గల మత్స
రము మెచ్చులిని గాని, నన్ను ఆయనయే కాని పోవవలెనని సీతా
మహాదేవి యన్నదట' అని లక్ష్మణుడు బదులిడును.
రాముడిది విని సన్నని మందహాసరేఖ చిందించును.
తమ అవతార తత్త్వమును గూర్చి సీత మనుమను
చేసిన బోధకు రామచంద్రునిలో వెలువడిన సన్నని
మందహాసమిది.

సీత కన్పడినదనిన వార్త వినినప్పటినుండి
రాముని కనులలో మందహాసరేఖలు చిందునని, ఏ
వార్త చెప్పినను, అతడాశ్చర్యమే చెందడని సుగ్రీవు
డనుకొనును. కిష్కింధాకాండయందు ఆభరణ దర్శనమున
రాముని అనుభూతికి ఇది సదృశము. సీతా వియోగవార్త
అతని మనసునెంత దుఃఖ సముద్రమున ముంచెనో అటు
క్షేమవార్త అంతటి సుఖ సముద్రమున ఓలలాడించును.

సుగ్రీవుడు వానుము చెప్పిన విశేషములు,
రావణ సభలో అతడు చేసిన వింతలు, విడ్డూరములు
శ్రీరామునికి చెప్పును. రాముని లో ఆశ్చర్యమే కనరాదు.
సుషేణ శతవలులు వచ్చి వానుమలంకాదహన వార్తను

విశ్వనాథ వారు. ఉప్పుడుసు రాముడు మందహాసవదనాభి రామాయే. రామునికి సీతా విషయము తప్ప మిగిలినవేమి యు పట్టుటలేదు. రాముని ఈ మందహాసము సర్వజ్ఞుడగు ఆతని పరమాత్మ తాత్త్వావిష్కారమో! వ్యవహారంలో తనకర్ధ భాగమైన సీతను కాంతునన్న ఆనంద వ్యక్తీకరణమో! రెంటిని ధ్వనించుటకు వీలుగా విశ్వనాథ ఈ ఘట్టమును వర్ణించెను.

3.5.3.2. **సముద్రదర్శనము: రాముని అనుభవము:**

యుద్ధసన్నద్ధమై సేనావాహిని సముద్రము ముందు నిలువగా రాముడు ఆ సముద్రమును కాంచి సీతావిరహ మివ్వాలుడసుట వాల్మీకిలో కన్పట్టును.[1] వాల్మీకమునందిది విప్రలంభ శృంగార ప్రధానము కాగా విశ్వనాథ రచనలో తాత్త్విక సత్త్వావిష్కారము నంది శాంత రసమున పర్యవసించును.

పయోనిధిని చూచినంత రామునికి సీతకనులను కాంచినట్లు తోచును. సీత విశాల నేత్ర. ఆమె కన్నులలోని సాగర నైల్నిము ఆమె అందమునకు చిహ్నము. దీనితో పాటు సాగర గాంభీర్యము కూడ సీత కనులందు రామునికి భాసిల్ల కమనుటలు. ఆమె వేదాంతములయందలి ఆడుమిడ్డ. ఆ వేదాంత భావైశ్వర్యము సీతనేత్రములలో ప్రతిఫలించి ఆమె నేత్రములు సముద్రమును స్మరింపచేయునట.[2] కావ్యపరముగ ఇది స్మృత్యలంకారము.

సీత కనులలోని వేదాంతార్థ సంభారము చూచి

---

1. వాల్మీకి రామాయణమునందిది యుద్ధకాండారంభమున నున్నది.
2. సముద్రము వేదాంత భావ ప్రబోధకమగుట విశ్వనాథ సర్వసాధారణ్యమున వ్యాఖ్యాతమగును. వానరులకు కూడ సముద్ర దర్శనములోనే తమ భావనకలిగి సీతాన్వేషణను ఉంత స్ఫురితంగా చేయనెంచెనని వ్యాఖ్యాతలు.

రమణీని వేదాంతార్థమునకు ప్రతీకయై రామునికి సముత్సుకత ఉద్దీపన విభావముగ నసట ఇందలి తాత్పర్యమైనకోణము.

"ఇది నా కెప్పుడు వెలియుఱును
మదవతి నా ప్రాణ-చయము మద్దేవము నా
యెడ మేధ బుద్ధి సర్వము
నిది యెలిగిన దనుజుఁడైం తనే నొనరించెకే."[1]

అని రాముడు బాధ పడును. ఇందు రాముని పరమాత్మ తత్త్వావిష్కారము వ్యంగ్యము. సీత లేకున్న రాముడులేడు. పరమాత్మ జీవ్యయుంతయు పులతత్త్వమంగ చెప్పబడుట మంత్ర పుష్పములో వ్యక్తమగు తత్త్వము.

'విశ్వమే వేదం పురుష స్తద్విశ్వమిదముపజీవతి
'అనంత మవ్యయం కవిగ్ం సముద్రే ంతం విశ్వశంభువమ్'
'యోఽపాం పుష్పం వేద'

ఇత్యాది మంత్ర పుష్పాంతర్గతమైన సశ్వభావము సందోహ్యమైన ఘట్టమిది. సముద్రము స్వామి స్వరూపము. అందులకే సముద్ర దర్శనముతో అంతరాంతరములలో నిజతత్త్వము యొక్కి కదలికలు!

మన ప్రేమము ధారుణి, గగనము, సాగరము నిలువవలెనని సీత అనుచుండెడిదిట. కాని ఇప్పుడు ధారుణీ సాగరము మా ప్రేమకు ఉద్దములే గ్రహించినవి. "ఆకసంబు మిగిలెనేమి యిద్ది దశాంగుళంబులగన" అని రాముడనును. సహస్ర శీర్షుడైన పురుషుడు, సహస్రాక్షుడు, సహస్ర పాదుడు ఈ భూమినంతటిని ఆవరించి యున్నవాడు దశాంగుల మాత్ర పరిధుడై సర్వచరాచరములందు, ప్రతి కోటి యందు, పదములందు నిలచి యుండెనను మంత్ర

1. రా. క. సుందర - సంధ్యా - 232 పు॥

పుష్ప వర్షమున నేలలో, నింగిలో, నీటిలో వ్యాపించి యున్న సర్వాం తర్యామి యగు పరమాత్మకు నేల భిన్నించుట కాదు. కాని ఈ అవ తార ధర్మమునే ధారుణీ సాగరములు చేసి కట్టినవి. ఆకాశము మాత్రము దశాంగుళముగ మిగిలినది. అనగా ఆకాశమంతటి వాను మానవ మాత్రునిగ ఈ అవతార లక్షణముచే వియోగము నను భవించుచుండెననుట. రాముడీ మాటలు లక్ష్మణునితో చెప్పి 'మీ అన్న పదినెల ప్రేమ మృదు నవ్యామేయ రహస్యములు నీకు తెలియునివా! స్వప్ని మర్మములు మన్నించు మతితో నీవుండుము కాని నీకు నేనే విషయములు చెప్పవలెనా!' అనును. ఆ అన్న పదినెల 'వేదావామేతం పురుషం మహాన్తం' అను పరమాత్మ భాగములని ఆదిశేషుడగు లక్ష్మణుడు ఎరుగని వాడు కాదు. రాముని మాటలందీ అర్థము వ్యంగ్యము.

రాముని అభ్యుదయ పత్నీవిశ్వాస ప్రధానమైన సుంద రకాండ యందు ఈ ఘట్టము నిట్లు తత్త్వ స్ఫోరకముగ తీర్చుట విశ్వనాథ రామదర్శన విశేషము.

533 సముద్రుడు — రాముని అభ్యర్థన:

సమస్త వానర సేన యుద్ధోత్సుకమై సముద్రపు టొడ్డున నిలువగా వానిట్లుండుటేమని రాముడు సముద్రము దాటి లంకకేగు యత్నమును గూర్చి ఆలోచించును. లంకచేరు టకు మార్గమేయు వలసినదని సముద్రుని అభ్యర్థించును. దర్భాస్తరణమున శయనించి మూడు దినములుపవసించి సము ద్రుని ప్రార్థించినను ఫలితము కన్పట్టదు. ఇది రాముని లో కోపము కలిగించును.

'ప్రార్థనమానుడగు వాడు ప్రార్థించినను అనర్హుడు దానిని గ్రహింపడు. ఈ సాగరుడు ఇక్ష్వాకు కుల విధాతలు సాగరుల వలన ఆవిర్భవించిన వాడే కదా! ఆ భగీరథుడు దివిజగంగను

తెచ్చి నింపినట్టిది కదా ఈ సముద్రము! ఇప్పుడా ఇక్ష్వాకు వంశపు ~~రు వచ్చి~~ తనను ప్రార్థించిన ఇంత అహంకారమేమి? అహంకార చిత్త వృత్తులిట్లే యుండురు. సత్త్వమునే దౌష్ట్యమును మాన్ప యత్నించినను లోకము సాధుత్వము నర్థము చేసికొనదు. దౌష్ట్య మును మానుపులకు విల్లు చేపట్టిన నిమనము పట్టదు. కాని నీటితో పోవు దానికి నొడ్డరి ఎందులకు?' అని కోపగించును. సముద్రుని గూర్చిన ఈ నిందలో రావణుని మూర్ఖత్వము కూడ ధ్వని. రాముని మనసు ఇప్పుడు లంకకు, రావణునికి తావలమైయున్నది.

సామముతో సాధ్యము కాని పనిని దండోపాయ ములతో తీర్చుటకు ధనువు చేబూని "నిన్నింకింపను మించి పోవునది లేదు. నా హృదయ పద్మములో అస్త్రలింగమునందున్న స్వామి అనుగ్రహమునే మరల ఈ లోకమున నీరు నింపగలను." అని నాటబలు రాముడు. సగరసుతులు, భగీరథుడు- ఈ వంశ పరంపరలో వచ్చిన శ్రీరాముని సమర్థతకు, వీరత్వమునకు స్ఫోరకమైన భాషణ ఇది. ఇది కావ్యపరమైన, లౌకికమైన అర్థము. ఈ మాటులలో రాముని పరమాత్మ తత్త్వము వ్యంగ్యము. ఈ పంచ భూతములందున్న పరమాత్మ అంశము తాను. నివి యన్నియు తానున్నచో నుండును. లేకున్న లేదు. ఈ సముద్రము నింకింపజేయగల వాడు, మరల ప్రవహింప చేయగల వాడు అతడు.

సముద్ర దండులకే భీయనకు నమస్కరించి నిన్ను చూడ వచ్చితి నమను. కాని ఈ అవతార రూపమున రాముడు సామాన్యమానవుడు. సముద్రుడేతనికి లొంగి దారినీయలేడు. అందులకే 'శప్తుంబోలె సమర్థతారకొమ్మడన స్వామీ!' అని తీక్ష్ణతను తెచ్చి నలుడు కపిసేనలో నిర్మాణశిల్పజ్ఞుడన్నిశిల లను నీళ్ళలో తేల్చగల వరము వానికి పితృదత్తమై ప్రాప్తించిన

దని రామునికి చెప్పి తన వంశ సామాన్యమును అందించి మరలి పోవును. సముద్రుని చూచుచునే రాముడు తన కోపమంత ఓడి ఉపసంహరించుకొని 'నాఅభ్యర్థనన్ మన్నింపరా పెద్ద మన్నసగా చూచితి పిన్నవాడనక' అని సామాన్యుని వలెనే పలుకును.

ఇట్లు సుందర కాండమున సీతా రాముల అద్వైత తత్త్వ వ్యాఖ్యానము వానుమ, సీతల సంభాషణాలలో వ్యంగ్య మొనర్చి, రాముని అనుభూతి విశేషములను సూర్తి కవిగా చేసిన వర్ణనలలో పరమాత్మ తత్త్వమును ధ్వనింప చేసి రామ తత్త్వ ప్రదర్శనమే పరమార్థముగ విశ్వనాథ ఇందలి ఘట్టములను తీర్చిరి.

=

3.6. యుద్ధ కాండము

యుద్ధ కాండము రాముని రామత్వము యొక్క పరిపూర్ణ దర్శనము. రాముని పరబ్రహ్మ తత్త్వము ఈ కాండము నందంతటి పరివ్యాప్తమై ఆ పరిపూర్ణ తేజ స్స్వరూపము అన్ని పాత్రలలో పాటు పాఠకులకును సాక్షా త్కరింప చేసినారు విశ్వనాథ. శివకేశవాద్వైతమైన పర తత్త్వముగ, ఆదిత్య మండల మధ్యవర్తియగు నారాయణ స్వరూపముగ, ఒక వెలుగు రెండైన పరమాత్మగ రామ తత్త్వ పరమార్థమంతయు వర్ణితమై విశ్వనాథ రామ దర్శన సారముగ ఈ కాండము దర్శనమిచ్చును. ఈతత్త్వ మునకు ప్రాపంచమున గల వంశసంబంధము నందే లోక పాపనము జరిగినది. రావణుని పరిశోధనలో రాముడు

హరిహర బ్రహ్మమయమైన తత్త్వమును పరమార్థము దర్శనమిచ్చి సది. రాక్షస వీరులందరికి రామునిలో సకల జగదాధార భూమ డగు పరమాత్మ తత్త్వమే సాక్షాత్కరించినట్లు విశ్వనాథ చిత్రణము. రామకథా పరమార్థము రావణ వధ రూపమైన దుష్ట శిక్షణలో పాటు ఉర్విలో వానర దానవ ధర్మములను మానవ ధర్మములో మేళవించు మహోన్నత ధర్మోద్ధరణము.

'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే' అనిన అవతార ప్రయోజనము పరిపూర్ణమొనర్చిన తత్త్వమున రాముడు ఈ కాండమునందు చిత్రింపబడును. ఆ అంశముల విశదీకరణమే ఈ ప్రభాగమునందలి ప్రధానోద్దేశము.

3.6.1. <u>వాల్మీకి - సీతారామ తత్త్వము:</u>

యుద్ధ కాండారంభమున సీతారామ తత్త్వ వ్యంజకమైన ప్రధాన కల్పనము వాల్మీకి సందేశము. రాముడు వంశము సీత కడకు సందేశమంపుట వాల్మీకి వృత్తాంతము.

సముద్రము దాటి లంకను చేరిన శ్రీరాముడు పశ్చిమ సంధ్యోపాసనాంతమున సముద్రముపై విహరించు హంసను చూచి సీతను స్మరించును. ఆ హంసను పిలచి తన కుశల వార్తను సీత కందించి, తాను త్వరలో సీతను కొని పోవునట్లు, లంక కేతెంచినట్లు ఆమె కెరిగింపవేడును. హంస అశోకవనమున కెగిరిపోవును. తన సౌధోపరిభాగమునుండి చూచిన రావణునికి ఆ హంస 'రామతపఃపరిపాక కల్పిత సుధాభాండము' వలె కన్పట్టును. వానినిత్యము పూజించు శివస్వరూపమువలె హంస తోచి అతడు పూజా మందిరమునకేగి అట ఆ శివుని విగ్రహము లేకుండుటతో శివుడే ఈ హంస రూపున సీతారాముల మధ్య వాత్సల్యమును

1. చూ. యుద్ధ - సంశయ - 24 ప 106 పు.

నెశపు చుండెనని భావించును. విభీషణుడే రామలక్ష్మణుల మాయా శిరములు, ధనుర్బాణములు అశోకవనికి తెచ్చించి వాను సీత కడ కేసను. సీత వానిని చని మూర్ఛిల్లి, మరుక్షణి మునకే అది రాక్షసమాయా పరికల్పితమని గ్రహించును. అంతలో అశోక వృక్ష శాఖపై వాంసను చూచి, రామ సందేశమంతయు వినబడినట్లు తోచి, ఆమె సమాధిగతయై తానాది శక్తినని భావించి మందహాసమొనర్చును. అప్పటి సీతను చూచి రావణుడు సుండె ఆశ్చర్యపోవుచేమో యున్నో తగ భయపడును. తానెంతగ పూజించినను శివుడు తనను వీడి శత్రువసు రాముని పక్షమున కేగినాడను రావణుని సంశయము బలపడును. ఆ రాత్రి నిద్దుర పట్టని రావణునికి మరునాడు ఉదయమే రక్షని భార్య తనకుమారుడు పూజాగృహము నుండి అపహరించెనని వాంసను తెచ్చి రావణుని కిచ్చును. అతని హృదయము ప్రసన్నమగును. (తన శివుడు తన వద్దనే యున్నాడని యేమో!) ఇది వాంస వృత్తాంతము.

ఈ వాంస నిజమైన వాంసయా? ఒక తాత్త్విక ప్రతీకయా! అని విశ్వనాథ వర్ణనను బట్టి సందేహము తోచును. ఇది ఆత్మ తత్త్వ ప్రతీక యనియే ఆ వర్ణనను బట్టి యూహింపవచసును. ఇది రాముని యొక్క ఆత్మ. సీత యొక్క ఆత్మ. వేదాంత దృష్టిలో వాంస యనగా జీవుడు. వాంస అనగా పరమాత్మ. 'సోఽహం' అను పదము వర్ణవ్యత్యయమునే వాంస పదముగ సిద్ధించినట్లే పరమాత్మయే జీవుని లో ప్రతిబింబితుడగుచు వాంస అనబడు చున్నాడు. ఈ వాంసను సీతారాము తత్త్వములుగ భావించుటకు వీలుగా విశ్వనాథ కొన్ని సూచనలు చేసిరి.

పశ్చిమ సంధ్యోపాసన చేసిన యనంతరము సంజ
యొళ్ళి దనములలో, సాగర వీచిపై విహరించు హంస రామునికి
సీతను స్మరణకు తెచ్చును. ఇది 'రాజహంస' గా విశ్వనాథ
తెల్పును. మరాళములు, మలుసంజలు చూచిన సీతావియో
గము నందున్న రాముని మనసు కలత పడుటు విశ్వనాథ పలు
మరు వర్ణించిరి. సుందర కాండమున హనుమ సీతకు రాముని
విరహ బాధను గూర్చి తెల్పుచు ఇట్లనును. రాముడు ఎల్లని
సంజ వెలుగులు, తెల్లని వెన్నెలయలు కలబోసిన ప్రకృతిని
చూచి 'వో జనకజా!' అని మూర్ఛను పొందునట.[1] సీత
తాను రామునితో కలసి యున్న నాటి స్మృతులను దానుమకు
చు, ప్రతిదినము సంధ్యోపాసనానంతరము సౌతమీ వాహిని
అందు విహరించు హంస చయమును, వానిలో ప్రతి
ఫలించిన సంధ్యాకాంతిని గాంచి, ఆ సమ్మేళన సౌందర్య
మును పరవశించి 'సంధ్యాకాంతి సమస్త హేమములు
హంస వాహము' అంచు తనను స్వామి ధ్యానించెడి
పాడని పల్కును.[2] సీత - సంధ్యా ప్రకృతి - హంసలు వీనికి
అభేద భావన శ్రీరామునిలో నున్నది. ఈ హేల వెనుక ఒక
తత్త్వపరమైన అర్థము ఇమిడి యున్నది.

'మాయైకా భిన్నరూపేణ కమలాభవ్ సరస్వతీ
సావిత్రీ సా చ సంధ్యా చ భూతకార్యేష్ణ భేదతః'[3]

లక్ష్మి, ఉమ, శక్తి, భారతి, మాయ, సావిత్రి, సంధ్య అన్ని
యు ఆ పరాశక్తి నామములే. అందులకే సంధ్యలో రాముని
సీతా స్మరణ.

ఇచట సంధ్యాకాలమున జలముల మునిగితేలు

---

1. రా. క. సుందర - ఉషః - 237 పు.
2. " " - 257, 259 పు.
3. కామకళావిలాసమున కాళికా పురాణము నుండి ఉదా
హృతమైన శ్లోకము. పుట - 78.

వంసంను వర్ణించుటలో విశ్వనాథ విచిత్రమగు వర్ణసమ్మేళనమును సూచించును. కడపటి సంజ మెఱ్ఱనలు, కడలి కరళ నీలి దనములు, ముకుళిల ఎర్ర దనములు, సంధ్యలోని హేమ కాంతి - ఈ వేపథ్యములో తెల్లని వంస.[1]

'అరుణాం కరుణా తరంగితాక్షీం --' 'హేమాభాంపీత వస్త్రాం --' 'శ్వేత విద్యాం శాంత మూర్తిమ్ సత్య సంపత్ప్రదాత్రిమ్' అని చెప్పబడిన లలితా స్ఫూర్తి సంధ్యాకాంతి శబలములగు వంసలలో చెప్పుట శ్వేత విద్యా స్వరూపిణిగ సీతాదేవి నూహించిన కవి కల్పనలో నుండి వెలువడిన తత్త్వరహస్యము.

సంధ్యోపాసనలో ఉదయ, మధ్యాహ్న, సాయం సమయములలో సావిత్రి, గాయత్రి, సరస్వతి ఉపాస్య దేవతలు. త్రికాల సంజలో ఉపాస్యదేవత సరస్వతి. ఆమె వాహనము వంస. 'మాహేంద్రనీలమ్రోతి కోమల్నోగి,[2] 'కుంకుమ రాగ శోణో -- మరకత శ్యామ' శ్వేత్ని విగా వర్ణితమైన శ్యామలామూర్తి ఈ వంస వర్ణనలో స్ఫురించును. ఇట్లు వంస సీతాతత్త్వముగ భావించుటకు వీలగును.

"బరువో కాలములోని మే తెలివి శోభా పూర్ణమై పశ్చిమాం బర సంధ్యా శబలాభి రామమయి శ్యామ స్పర్శ పీతాంశు సం భరితాంభో మవనీయ రాశి పయి హేమ శ్రీ గరుత్మ్ప్రభా[3] వార వంసాకృతి సోచరించుటకు నేత్రాపాంగలీనాంగమై" అనుచు ఈ వర సమ్మేళనములోని వంస 'బరువోకాల ములోని తెలివో' అనుట ఆ పరమేశ్వరీ తత్త్వావలంబకము.

---

1. సంశయ - 26, 27, 29 పు॥
2. 'మాణిక్య వీణాం ఉపలాలయన్తీమ్' అను సరస్వతీ స్తోత్రమ్ము.
3. యుద్ధ - సంశయ - 27 పు॥

రాముడు వాంసను చూచి-

'భూమి జాత వాంస సమన యుంచు నేను నన జాలను విన్నిను
జాతినంత
వాంస సమన యగాత్మ లక్షణ వశంవద చిత్తవృత్తి నటుంచు
నెంచెదన్'-1

అనుట ఈ భావమునకు దోహద మొనర్చును. వాంసను చూచి
సీతను స్మరించుట ఆత్మలక్షణ సామ్యమును బట్టియుటు.

వాంసలీ సేతా స్వరూపము నిట్లు చూపిన కవి
వాను ఏ ఐహిక విషయాత్మకమైన రూపముగ రాముని
చిత్రించెనో ఆ రామ స్వరూపమును కూడ వాంస యందు
నిరూపించును. ఆ వాంస ముడిచిన లంక్యాల్లో, నిలువ శరి
ఛేదమువలె, కడలిపై ప్రయాణము కట్టి లంకలు చూచిన
ప్రతి త్రిశూలము వలె నున్నదట. అది సర్వవాంసలకు
'పిడయని' వలె ఉన్నది.[2] ఇందు శంఖ శూలముల
ఉపమానముతో శైవ, వైష్ణవ తత్వములు, వాంసలకు ప్రభు
వనుటలో ఈ జీవ సృష్టి కంతటికి కేంద్రమైన పరమాత్మ
తత్వము స్ఫురించును.

వాంస తెల్లనిది. దాని మొక్క ఎర్రనిది. కడలిలో
పల్లటీలు కొట్టునప్పుడు నైల్లనిది. ఇట్లు త్రిగుణాత్మకమైన
తత్వములగ వాంస నిరూపితమై రామ తత్వ సూచకముగ
ఒప్పును. వాంస మొక్క, పొడుచుకొని వచ్చు బాణము
వలె నున్నదని, దాని లంక్యాలు కొక్కి పిచాకములవలె నున్న
వని వర్ణించుటలోనను[3] కవి రాక్షస సంహార ఘట్టమందలి

1. యుద్ధ - సంచయ - 46 వ
2. " - 28 వ
3. " - 36 వ

రామతత్త్వమునే హంసయందు సూచించును. హంస సందేశమునకు ప్రిమ్రోజ్ ధనూరావ వర్ణనలో విశ్వనాథ తన చార్ట్ పినాక ప్రస్తి ప్రధానముగ చేయుట ఈ డేవాకు ఉపమిలక్ష్యము.

"రఘుకుల రాజ వంశమను శిరీష వృంతమునకు ఈ కుసుమించు రాజ వంశము తన భావనా జనిత వాంఛా స్వరూపమేగా తన కన్నీ చెదరు తియో, యుధార్థమైన హంసయో, బహిరాకృతి కలదిగా యేమియు తెలియక--" అను విశ్వనాథ మాటలలో "ఇమ్మగ మూడలేదు నిను నెప్పుడు వే దిగినావో అంతరిక్షమ్మునమండి" అను రామని మాటలలో హంస ఒక సంకేతమన్న విషయము ధ్వనించును. ఇది కావ్య కల్పనలో హంస, తత్త్వవిచారణలో ఆత్మస్వరూపము. స్వర్గీకపు సుబాహుంపులు, జ్ఞానలోకపు మధురిమలు ఈ హంస ప్రత్యేకతలుగ రాముడు విశ్లేషించుటలో సత్యము, శివము, సుందరమునైన తత్త్వ ప్రతీకగా, మాయా విచ్ఛిత్తి చేయగల జ్ఞాన ప్రతీకగా విశ్వనాథ ఈ హంసను భావించినట్లు తోచును.

3.6.2. హంస సందేశము - సీతా రావణుల ప్రతిస్పందన:

జ్ఞాన స్వరూపముగ హంస యథార్థ దర్శనము కలిగించుటకు సమర్థమైన దివ్య తేజము. 'ఈ జగదేక మోహన మహేశ్వర సుందర రూపముతో మాయా మృగ దర్శనమునే ఉద్వేగ భరితమైన సీత నయనములకు శాంతిని ప్రసాదింపు' మని రాముడు హంసను వేడును. రాముడాశించిన ప్రయోజనము సీత పట్టునెర వేరినది. సీతకు హంసను చూచినంత సుండెలో అమృతమును యుబ్బినట్లు, తన మోము అద్దమువలె ప్రసన్నించినట్లు తోచును. 'తావరు వెంచిన యీ వస్తువో చెట్టు కొమ్మపై తోచెనన్నట్లు' మహా నంద మొప్పును. ఆమె చిత్తము మధుబిందు చ్యుతితో పంజరేకులతో విచ్చినట్లగును. ఈ సీతా గతమైన అనుభూతి

యంతయు స్వస్వరూపానుసంధానమునే, ఆత్మజ్ఞానమే దర్శనమునే వంస మూలమున సీతలో కలిగిన అలౌకికమైన ఆనంద స్ఫురణమే. సమస్త కమల మందలి అమృతమిందు నిష్యందమే ఆ మధుస్రావము.

వాంస ఆమెతో సంభాషించుట కవి చెప్పడు. వాంసను చూచినంత రామ సందేశము వినవచ్చినట్లు సీతకు తోచును. ఆ నిమిషమున ఆమెకు సాధనసమాధి పాల్పి తానుద్భవించే శ్రీ, సనాతని యను స్మరణ కల్గును. ఇదియే స్వస్వరూప అనుసంధానము.

ఇక రావణుని విషయము- వాంసను సంభోధించి పల్కెను రాముడు 'అసుహృత్పద్మ దళాంతవర్తివిని తన్ను భ్రమానస సంచారివి' అనినట్లు కవి వ్రాయును. ఇందు లౌకికమైన వాంసకు సంబంధించిన అర్థముతో పాటు సర్వజీవుల హృదంతరములందునున్న వాంస ఒక్కటే అను తాత్త్వికార్థము తోచును. ఈ వాంస ద్వారా శుభ్రమానస యగు సీతకు వచ్చే, అసుహృత్తత్త్వమగు రావణునికి కూడ రాముడు సందేశము నంపదలచెనా అనిపించును. రామ చాప శిక్షా స్ఫూర్తిలో బాణముల ద్వారా సందేశము నంపి పరివర్తనము కల్గింపజూచుట ఒక శిల్పము. ఇది మాళీచుని విషయమున నిరూపితమైనది. వాంసను పొడుచుకొని వచ్చు బాణంబు పోల్కి' యున్నదని వర్ణించుటలో రాముడు రావణునికి తన తత్త్వము నెరుక పరచుటకు ఈ వాంసను పంపెనని విశ్వనాథ భావనయూ అనిపించును. సుందర కాండలో వాయువు దౌత్యముతో రావణునిలో ఉరిషడ్వర్గ విజృంభణము నియమితమై మాన్సనేక పరివర్తనము కల్గినట్లు విశ్వనాథ సూచనలు చేయును. ఆ స్థితి ఉతనికి రామ సందేశము నందుకొను అర్హతా కలిగించి యుండవచ్చును. వాంస దౌత్యము ద్వారా రామతత్త్వమును అవగాహన మొనర్చుకొను అవకాశమును రాముడు రావణునికే కల్గింపనెంచి

చనట్లు తోచును. వంసను చూచిన వెమ్మటనే రాముని గూర్చిన తత్త్వ జిజ్ఞాస రావణునిలో తలయెత్తుట ఈ భావనకు ఉప బలకము.

వంసను చూచి, రావణుడు కోపసుణ సమాక్రమ్తుడైనట్లు కవి వ్రాయును. వంసమే తానుగ ఎరిసిన సీతకు ఆచర్యనము ఆనంద దాయకము. ఆ ఎఱుక లేనందున రావణునికి క్రోధము. బ్రహ్మవిష్ణుశివాత్మకమైన ఆ తేజమును కేవలము నైవస్వరూపముగ దర్శించుట రావణుడు వేసిన తప్పటడుగు. కాని రాము ని సందేశము రావణుని పట్ల పూర్తిగ వ్యర్థము కావేదు. రావణుని లో రామ విషయకమైన పర బ్రహ్మోదర్శనమునకు ఇది ప్రథమ సోపానమైనది. 'పరమశివుండు వీనికయి భూమను గూర్చుటేలా కో' అరయ నితండు మానిసియె అంతకు మించియెవండో యానా' అను సంశయము రేపినది. ఈ అన్వేషణ రాముని పర బ్రహ్మ తత్త్వముగ దర్శించు నిస్సంశయమైన తత్త్వజ్ఞానముకల్గు టలో ఫలించినది. శాప గ్రస్తుడైన రావణుడు ఈ జ్ఞానములో మరణించుటతో నైవల్య ప్రాప్తి నందగల్గెను.

ఇట్లు వంస తత్త్వము యుద్ధకాండ ఆరంభమునందే సీతారాముల అద్వైత తత్త్వమునకు, ఆత్మ స్వరూపుడైన రాముసో సంకేతముగ సూచితమై ఈ కాండలో ప్రధానమైన రామతత్త్వ నిరూపణకు భూమిక యై నిలచినది. యుద్ధకాండలో శ్రీశ్రుద్రాది నేవితుడను పరమాత్మను అర్చింపవలెనని బ్రహ్మాండపురాణోక్త మైన విషయము.[1] దానికి తగినట్లే వంస వృత్తాంతములోనే శ్రీకారము చుట్టిన విస్రోసాధ్య యుద్ధ సమాప్తి పర్యంతము ఈ తత్త్వమును వ్యాఖ్యానించిరి. రామ దర్శనములో ఈ తత్త్వము మరింత విస్పష్టమగును.

1. చూ. ద్వితీయ ప్రకరణము - పు॥ 38.

463. **రాముడు - ఆదిత్య తేజము:** యుద్ధ కాండము రామావతార ప్రధాన ప్రయోజనమైన రావణ వధకు రంగస్థలము. రాముడు సర్వశక్తి సమన్వితుడైనను రావణ వధ జరుగదు. ఆ శక్తులలో సర్వశ్రేష్ఠమైనది అగస్త్యోపదేశమునే సూర్యోపాసన చేయుట ద్వారా రాముని లో నిండిన ఆదిత్య తేజము. రాముడు ధ్యానించిన ఆదిత్యుడు ఋగ్వేదాదులలో నాకర్షకుడైన సూర్యుడు కాదు. సర్వభూతములకు మూలకందమైన పరమాత్మ. ఆ మూర్తినే రాముడు ధ్యానించినట్లు విశ్వనాథ వర్ణన.

'నీయుదరంబులో నిలచి నిద్దుర వోవడు శంభు, చక్రి నా రాయణమూర్తి సాంగదుడు హారి కిరీటి గదాధరుడు నా రాయణుడంట యూరకయ యబ్జులనుండి జనించె వారి, నే వాయతనంబు వస్తువులకు నంబులకున్ గగనానిలాక్షుతో!' [1]

'నీకు ఆయతనంబవు' అనుటలో 'ఆయతనవాన్ భవతి' అను పరమ పురుష తత్త్వమును రాముడు ధ్యానించెనను టస్పష్టము. 'ధ్యేయ స్సదా సవితృమండల మధ్యవర్తీ, నారాయణ స్సరసిజాసన సన్నివిష్టః కేయూరవాన్ మకర కుండలవాన్ కిరీటీ, హారీ హిరణ్మయ వపు ర్ధృత శంఖచక్రః" [2]

అను సవితృమండల మధ్యవర్తి నారాయణుడు రాము ధ్యానము నకు లక్ష్యము. "ఆదిత్యాక్ష్యాయ స్థాయతే ఆదిత్యాచ్ఛ్యామ స్థాయతే, ఆదిత్యాదాపో జాయతే, ఆదిత్యాద్వృష్టి ర్భవతి, ఆదిత్యా దన్నం జాయతే" అని అథర్వణీయ సూర్యోపనిషత్తు నందు వర్ణితమైన సర్వభూతములకు ఆధారభూతుడైన ఆదివెలుగు రాముడు ధ్యానించిన ఆదిత్యుడు.

ఆ ధ్యాన మందున్న రామునికి శ్రీపతి తో, వికుంఠ పుర ధామునితో తాదాత్మ్యము సిద్ధించి విశేషానుభూతి భాసించెనది.

---

1. 'యుద్ధ - సంశయ - 194 పు॥
2. 'తృప ఎధానము' లో సూర్య ధ్యానము - 'సూర్యోపాసనా సప్తస్సోమము' - పుట - 101.

ఆతాను రామచంద్రుడు రామచంద్రుడే. మటుల నేమున్న రాయణుండు. వానున్న లోకంబులు స్తోత్రియంబులా! మకింమవన్నబ్బ స్నుతింబులా! స్వమమో మోద్గాధి శబ్దంబులా! యున్నట్లుండ[1] అని కవి రాముని అనుభూతిని సూత్రీకరించెను. ఇది 'కేయూరవాన్ మకరకుండల వాన్ కిరీటి' అన్న నారాయణునితో సంమేళన వాదాత్మ్య సిద్ధి. రావణ సంహారార్థమైన శక్తి సమీకరణము దీనితో సంపూర్ణము. ధ్యానమగ్నుడగు రాముని కి రావణసంహారార్థమైన జీవతా ప్రబోధము జరుగుట విశ్వనాథ వర్ణించును. ఆ పిమ్మట సార్థ్యధనువు 'నిషేవి యుండుండుటచే నాకు పినాకమున్నిమ, చక్రమతో సాన్నిహిత్యము కలుగుచున్నే'[2] వని రాముని స్తుతించును. శైవ వైష్ణవ తేజ స్సన్నికర్షణమైన మవచ్ఛక్తి రావణ సంహారార్థము సమకూర్చినదైనది. రాక్షస సంహారవేళ రాముని ధనువు నుండి బాణములు చక్రము నుండి వెలువడి నట్లు భ్రాంతి కల్పించినట్లు విశ్వనాథ చమత్కారముగవర్ణించును. ఇది రాముని లోని నారాయణత్వ సన్నిహితి కి సూచన. దేవతలారాక్షస సంహార బోధ, ధనుస్సు, గరుత్మంతాదుల స్తుతి - ఈ ఘట్టమంతయు రాముని సమాధిలో జరిగిన వృత్తాంతముగ చెప్పబడుటలో రామునికి తెలియకయే ఈ శక్తులన్నియు అతనిలో సమకూడినట్లు కవి సూచించును. సమాధి నుండి వెడలిన రాముడు అవతారమూర్తియగు రాముడు.

3.6.4. యుద్ధ మూర్తిగా రాముడు:

ఆదిత్య తేజో విభాసితుడగు రాక్షస సంహార మూర్తియగు రాముడు ఒక క్రొత్త రాముడు. అతని వింటి ధ్వని అది యొక మధుర గంభీర నాదము. రాముని

1. యుద్ధ - సంశయ - 196 వ॥
2. " - 199 వ॥

అల్లె తాటి మోతలో శార్ఙ్గ పినాక రవముల మాధుర్యమ్ము ఉగ్గితమ్ములు కలబోసినట్లున్నవట![1] శార్ఙ్గరావము వీణ మ్రోసినట్లు, పినాక రావము కర్ణరంధ్రము నోటులు విచ్చినట్లున్నె రెండును రాక్షసుల ప్రాణాంత క్రమణములగనే యున్నవని విశ్వనాథ నమత్కరించును. పినాక రవము భయముచే, శార్ఙ్గరవము రమణీయమ్ముచే వారి ప్రాణములు తేలిపోవునట్లు చేసినదట. ధనూరావమునందు నిరంతర నూత్నత్వము కల్పించు ప్రాకీన్నా ముతో కోవండమ్ము మ్రోగించు వనఁ బిన్నగారు నానా అణువిచ్చే దన సమర్థమైన ఈ పరమోత్కృష్ట రావము'ను విన్పించుట దన కంథుని నిర్దేశించుటకు ఆరంభ వాక్యమున లక్ష్మణుడు గ్రహించె నట.[2] శివ విష్ణు శక్తుల సమ్మేళన, రమణీయ భయానమైన రాముని యుద్ధమూర్తి సూచన ఈ వర్ణనలలోని పరమార్థము.

ఆ ధనువు రాముడెట్లు సంకల్పించిన అట్లు మ్రోగును. ఆయన ఎట్లు ఆడించిన అట్లు ఆడును. అది ఒకప్పుడు శార్ఙ్గము. ఒకప్పుడు పినాకము. ఒకప్పుడు చక్రము. ఒకప్పుడు గద. అది ఆ పట్టిన వాని చేతి మెలపు. ఇది రాముని యుద్ధ శిల్పము. పరమార్థమో శివ తాండవ విలాసము.

దశ కంధరుని వధార్థమైన రాముని అల్లె తాంటి మ్రోత ఎంత క్రొత్తగమన్నదో ఆ రూపము కూడ అంత క్రొత్తగనే యున్నది. వానరులకు, దానవులకు ఉభయ పక్షములకు ఒక పుణ్యవృక్ష శాఖల అంచులందు కిసాలయ గుచ్ఛమును చూచినట్లున్నదట. వారి ఆత్మలు 'మధుర స్రవెణ వాధారలచే' రస్యమానములగును హృదయములు వల్లడిల్లునట. ఉపనిషత్తులు వేద వృక్షము యొక్క అంచులు. ఆ అంచునందున్న కిసాలయ గుచ్ఛము పర

---

1. యుద్ధ - సంశయ - 204వ, 208వ
2. " - 209వ

బ్రహ్మము. ఆ దర్శనము ఆత్మను శసింపచేయుచుండు, నిది వరకు ఆ అనుభవమెరుగని వారికి అది తట్టు కానవేని ఉపస్థి. నిత్యము స్వామి సామీప్యము చేయు లక్ష్మణునికే ఆ అనుభూతి క్రొత్తయై "వైకుంఠ కవాట తోరణో సుమశ్రీ మంజు కింజల్క రంజనఁ దా క్రొత్తగ వచ్చె స్వామి" యను సంభ్రాంతుడై చూచినట. ఈ రాముడు సర్వతేజ స్సంభారము మూర్తి గొన్న కాంతి. జనులందరిని భ్రాంతిలో, మోహములో, ఆనందములో ముంచివేయు పరమాత్మతేజము. యుద్ధ భూమి యందంతట జ్ఞాని స్నానములో, యుద్ధ చక్ర మణిమయ రాముని ఈ పరమేశ్వర తత్వ సాక్షాత్కారిని విశ్వ నాథ శస్త్రములగ చిత్రించును. స్వామి లంకలో 'మోహన సుధా సూర్తి స్వరూపాకార నిర్భరము, ధారా కస్మలీ నాద సుందరము' అను నాతని పైత్యజన వ్యాత్తమెల్లోడ భీదాయిగా' మ్రోయించునట. వని పోవువపుడు కూడ శాంతి, దీప్తి, పౌష్కలము లంతే పోవలయునని జీవుల కోరిక. రాక్షస వీరుల కష్టమ్ శాంతిని ప్రసాదించుటకే రాముడు జ్ఞాని స్నానములో ఈ మాధుర్యమును కలబోయునట. ఇది భయాసముద్రుడైన రాము ని దర్శనములోని ఒక మధురానుభూతి.

రాక్షస వీరులందరు భ్రాంతిలో, భయములో నైనరము నిలో ఆ పరమాత్మనే దర్శించినట్లు విశ్వనాథ చిత్రణ. అతడే గగనము, నీరధి, జలధరము, తరణిగా కన్పించి కనులు మిరుమిట్లు లొలగగా క్రమముగా అందలి పురుషమూర్తిని కనుగొనిరట రాక్షసులు.[1] యుద్ధవేళ రాముని శరప్రయోగము కాంచిన ఒక చక్రము సుదర్శనముగ తిరుగుచున్నట్లు, దాని మధ్యనున్న ఒక తేజో మూర్తి అస్త్రులు విరజిమ్ముచున్నట్లు కన్పట్టినదట.[2]

1. యుద్ధ - నిస్సంశయ - 43 పు
2. " " - 48 పు

రాముని చేతిలో మరణించునపుడు కూడ ఆ నరరూపరాక్షసులకి ఆశ్చర్యపోవుచు రామ చింతనతోనే ప్రాణములు వదలు భాగ్యము రాక్షసులది. సర్వభూత మయుడగు పరమాత్మగా సచ్చిదానందమండల మధ్యవర్తియగు నారాయణుడనగ రాముని దర్శించి, ఆ నారాయణ స్మరణంతోనే తమ తనువులు చాలించిన ధన్యులుగ రాక్షసవీరులు విశ్వనాథ కావ్యమున కన్పించుదురు.

దివసాష్టభాగమున నాల్గులక్షల దైత్యసేనను కుమ్మరావము వలె దొంతర దొంతరగా కుమ్మరివెట్టి కాల్చిన రాముచంద్రుని చాపవిద్యానైపుణ్యము వానరులకే ఆశ్చర్యమని పించినదట. అతడు రామచంద్రుడేనా! అతని చేత చాపమేనా! అది బాణములేనా! ఇని తమకులు తామునమ్మలేక ఆయన కపిసేనను సీతను గ్రక్కింప తెమ్మని నాటక మనిపించినదట వారికి. ఇది చూచిన రాముడు-

"కలననది నేను సేయం గలుగుదు శ్రీకంధరుడొకండును సేయం గలుగును మూడవ వానికిం గలుగ"దని వానరులతో పల్కెను. శమదీయమూర్తి రాముడు తన చాపకళలో లయకాలస్ఫోటనమును ప్రదర్శించి శివకేశవ సమ్మిశ్రితమైన తత్త్వములో అసుర ప్రాణ హరణము చేసెను. ఈ ధనుర్విద్యా విహారమును గూర్చి గడ్డిపోచకుడ వదలకుండ' విన్న రావణుడు రాముడును, శివుడును ఒక్కరే అను నిశ్చయమునకు రాగలిగెను. 'శివకేశవులీ సృష్టి కార్యములు పంచుకొందురు. ప్రధానముగ ఇది శివుని కార్యము. తత్త్వమందు లవ్లేదము." అని రావణుడూహించును. ఇట్టి సన్నివేశమును కలిగించిన శివవిష్ణుమయాకృతి యుద్ధకాండ యందలి రాముని ఆకృతి.

బహు సహస్ర వర్షములుగ తన తపస్సంపాదిత

---

1. రా. క. యుద్ధ - నిస్సంశయ - కథ పు.

మైన సర్వాస్త్రములు, తుదకు పాశుపతాస్త్రము రామ బాణ ప్రయోగ ముచే ఛిన్నభిన్నములు చూచి రావణుడు బ్రహ్మాయు ధ పని చేయ లేదు. చేత చక్రమ్ము గల వాడు చేయువలె గాని ఒరుడిది చేయ జాల' డని తీర్మానించు కొనును. అప్పటి రాముని చేతి ధనుస్సు చక్రమై, శీఘ్రముగ బాణములను వేయుచు, ధను వు త్రిప్పుటలో నాల్గు బాహువుల వలె కన్పట్టి అతడు అనేక చతుర్భుజత్వము దర్శన మిచ్చెనట. 'నాడయిన రాముని తనము+ చూడు'మని రావణునిపై విజృంభించిన రాముని లో పదివేలకరములు, వేయి బాహువులు ఉన్నట్లు రావణునికి దర్శనమిచ్చినవి. అతడు భయపడి పది పాఱిపోయెను. రావణునికి యుద్ధమూర్తిగ కన్పడిన రాముడు సర్వశక్తిసమన్వితుడైన చతుర్భుజుడు. సహస్ర శీర్షుడు - సహస్ర బాహుడు రాముని లో సంపూర్ణ సన్నిహితుడై నుండెను.

అంతటి ఘోరరణములో ఆ మూర్తి ఆనంద స్వరూపుడు. 'రసో వైసః' అన్న ఆనంద పరిపూర్ణ తత్త్వ ముగ విశ్వనాథ రాముని వర్ణించును.

"ఆనందంబును నొల్వ వేద పురుషుండంతంత యంతంతగా
నానా జీవులలోని కోప పరిమాణం బింత యింతంచు నె
ట్లో నేర్పాటుగ నెప్ప, నప్పరిధి బ్రహ్మానంద మంచన్నచో
నా నాడంగము నేటి కిప్పరిధి వైవస్వామి కోపంబనన్" 1

ఆనందము యొక్క పరిధి రాముడు. 'పూర్ణమదః పూర్ణ మిదమ్' అన్న ఉపనిషత్ తత్త్వము. రావణునిలోని భూ మును వేసినను రాముడు 'అప్రకంపనుడు, మందహాసనసుడు, సుందరుడు, కార్ముకోగ్ర భాసురుడు' గనుండుట రావణునికి ఆశ్చర్యమైనదట. పరమాత్మ వికారములు ఎరుగడు. నిత్య

1. యుద్ధ - నిస్సంశయ - 296 పు

వాసనమూర్తి. ఆయనకి యుద్ధమొకలీల. తైత్తిరీయోపనిషత్తు లోని బ్రహ్మానంద స్వరూపము శ్రీ రాముని వ్యాఖ్యాతమైనట్లనది.

రాముడే పరిధిని చేరునప్పటికి 'దేవీ దక్షిణామ్నాయ విద్యారాజీవ భవుండు, షడ్గ రావణ మహామంత్రాధిదైవతము' అయిన రావణుడు తన మంత్ర సారముతో రాఘవుని చేత ధనుస్సు విల్లుకుండ చేసెను. దానితో రామునిలో కోపము పొంగులై యుబికినది. నేత్ర ద్వయమున చంద్ర సూర్యులతోచిరి. ఆయనకోపమునకు పంచభూతములు ప్రకంపించినవి. స్రవంతి ఎచటి వచటె సద్దుకొనినవి. రావణునికి 'పంచభూతనిర్మల గర్వరాజీ రాజు నేటికి కోసలంబుల రాముడు' అని తెలిసినది. మారుతి, లక్ష్మణుడు, సీత వీరందరు ఈ సమస్రమైన రాముని శక్తిలో భాసములు అని తెలిసినది. ఈ జ్ఞానము రాముని నేత్ర ద్వయములోని చంద్ర సూర్య తేజము వలన రావణునిలోని అజ్ఞానము వారింపబడి కల్గినదేమో!

రాక్షసులందరికి వలెనే రావణునికిని రాముడు అతని అధర్మ వర్తనమును తెలియచేసి, అజ్ఞానమును ప్రస్ఫుటమొనర్చి అపుడే సంహరించును. ఇది అవతార రూపుడుగ అతని ధర్మ స్థాపన. 'శూరుడన్నచో ధర్మము పాంపెరుగుటగాని, చేతి బలముతో కార్యక, షడ్గ విద్యానైపుణ్యము చూపుట కాదనును. దైవము పాంగనిచ్చినంతవరకే అధర్మము సాగును. ఈ సాగుటతమ గొప్పయనుకొను దుర్భావన చేయువారు మీరు. అన్ని పాపములను పంచిపారి పంపును. నా ధనువే నీ అధర్మమును శిక్షించునైవ' మని రావణునికి తెల్పి ఆ పిమ్మట అతనిని సంహరించును.

రాముని సంభాషణ రావణునిలో లజ్జను కలిగించును. అతని నెదిరింపలేని అశక్తత ఏర్పడును.[1]

---

1. రావణుని రామదర్శన విధానమునందు ఈ విశేషములిరువు వివరముగ వ్యాఖ్యాతమైనవి.

రావణ సంహారవేళ రాముడు ఆ ఆదిత్యమూర్తియే. రావణునికి మరణవేళ సమీపించినదేమో! అగస్త్యుడు రాముని ఆదిత్యమంత్రము పఠింపుమని ఉద్బోధించును. రాముడది పఠించి తద్భావనా మూర్తి యగును. 'తానె అంభోరుహమిత్రుడై, సకల మూర్తము తానయి, సర్వదేవతాధారుడు తానె యై పరనిధానమునై త్రిగుణాత్మకమై' 'శతసహస్ర సూర్యమండల విభాసి' యైనశ్రీరామచంద్రుడు' ఇప్పటి రావణుడైరి. ఆయనవేయి సూర్యుల తేజము. కాని శ్రీరాముడు చంద్రుడు. రాక్షసుల తమస్సును నణచుటలో సూర్యుడు. శాప విమోచన రూపమైన అనుగ్రహావిశేషమునే చంద్రుడు. అతడా అనుగ్రహముతోనే రావణుని ఇప్పటికి వధింప సమర్థుడైను. సూర్యుడస్తంగతుడు కాగా 'తానే సూర్యుడై పొంగి వచ్చి వెలుగు'గనై రాముడు జ్ఞాతవుని కంఠమ్మల్తమనుమును. అతి మరల మొలచును. మాతలి సూచనపై అగస్త్యదత్తమైన అస్త్రములతో రాముడు రావణ సంహారమును ముగించును.

ఇట్లు ఈ కాండమున శ్రీరామునిలో ఆదిత్యుండు పరబ్రహ్మతేజం ప్రదీపనము కవి ప్రతిభ. రావణునిమూలమున విశ్వనాథ తన రామ దర్శన పరమార్థమునంతటిని వ్యాఖ్యానించిరి. అది రాక్షస పాత్రల రామదర్శన విధానమున విశదీకరింపబడును.

3.6.5. రామ కథా పరమార్థ వ్యాఖ్యానము:

సుందర కాండమునందు వలెనే ఋషి కాండమునందును సీతను రామ తత్త్వ వ్యాఖ్యానమునకు ఆలంబనమున విశ్వనాథ చిత్రించును.

ఇంద్రజిత్తు మాయ యుద్ధమొనర్చి రామ లక్ష్మణులను నాగాస్త్రములచే బంధములను చేయగా రావణుడు

సీత కా వార్త చెలిపి వారు మరణించిరనును. అప్పుడు సీత-
"కనుకని రామున్ డట్లైనను మల్లొకంబు లండునా? యున్నిని నీ
యనికియు లేదప్పుడు, నాయనికియు లేదప్పుడు బ్రతికి
యున్నామ కదా!" -1

సీత మాటలలో ఎంత విశ్వాసము! ఆ విశ్వాసమువెనుక
ఎంత తత్త్వము! సకలజీవులు ఏ పరమాత్మ ప్రతిస్పందముతో
ఆతడు లేనప్పుడు ఈ జీవులుందురనుట ఎట్లు? రాముని
యనికికి సీతకు వేరుగ సాక్ష్యమక్కరలేదట.

నీ కొడుకు మాయలు ఆయన సాగనిమ్మనుచున్నాడుకనుక
సాగుచున్నవన్నది.
'అంతమన్నించువేమొ నీ యుత్కృష్ట మోహ మింత దూరమువాఁగ
రానిచ్చుటకును
మూఁడులోకమ్ములకును బ్రభునన్ భుజగబంధములు గట్టి
నను బేరుపడని మాట" -2

అనుచు సీత రాముని త్రిజగదీశత్వమును సూచ్యార్థమున నించినది.

యుద్ధానంతరము వానరవీరులకు అడిమే
మొదటి సారిగ కన్పట్టిన సీత పూరుషులయందు రాముడెట్లు
నిష్కళంకమతోయతా పరిధివై వెలార్చునో స్త్రీలయందు తామె
అట్లున్నదని పించినదట. ఇది సీతారాముల రూపాద్వైతసిద్ధి.
ఇది సీతారామ తత్త్వరహస్యము.

ఇట్లు విశ్వనాథ, రాముడు ఈ సంసరమునకు రక్ష
సంహారమునకు అంతేటికి సీత కేతువని నిపగించినట్లు,
సీత అందులకు ఎదురొడ్డినట్లు సన్నివేశ కల్పన చేసేరి.
సీత సమాధానములో 'సీతాయా స్మరితం మయాత్' అను
తత్త్వము వ్యాఖ్యానము. సీత మాటలు చూడుడు-"ఒక్కొక
కోరక నీవు వనికి రావు. ఈ అడది 'సీత'నోరక మహా
సుర సంహారము చేసి" అనుట-

1&2 సంశయ- 346, 347 పుట

ఈ రాక్షస సంహార కార్యమునకు స్త్రీ శక్తి ప్రేరణ. రాముడు తన్ని ర్వహంకుడు. ఆ ఇరువురు ఒకే వెలుసు.

'ఇరువురము నాకే వెలుసున చెలువుసగమును దిని నెయ్యుసు శివుఁ
డొకరుండే
పురుషుఁడ వీవైతివి నే గరితనుగా నైతిఁ బ్రాణకాంతా వలీ'
యూన్ 1

ఒక వెలుస రెండైన మూర్తిగ తాను దర్శించి ఆద్వైతము ప్రతిపాదించిన శ్రీరామునిఁ అద్వైత పరబ్రహ్మానంద తత్త్వమును సీతముఖమున వాగ్విలాసంపఁ చేయుచు రామాయణ కథకు ఉపసంహార వాక్యములు పలుపులు విన్నకొండ రామదర్శన పరమార్థ విశదీకరణము. ఇది తాత్త్వికమైన కోణము. ధార్మికమైన కోణము వేరొకటి యున్నది.

రామచంద్రుడు అయోధ్యలో ప్రవేశింపగా అతనితో వచ్చిన వానరులు, దానవులు అయోధ్యాప్రజలతో కలసి మెలసి తిరుగులతో రామావతార పరమార్థము పరిపూర్ణమైనట్లు కవి సూచన.

"మఱి యును రామ భక్తులయి మానవ దానవ వానరావళుల్
మఱి యును నాకఁ రాకఁరిని మన్నన చేయుచుఁ బలికిరించుచున్
మఱుచిరి జాతి భేదములు మానవ దానవ వానరావళుల్" 2

రామావతరణము దానవ, వానరులలో మానవత్వ ప్రతిష్ఠాపనార్థము. దైవము ఉత్తమ ధర్మ ప్రబోధమునకే అవతరించును. దుష్ట శిక్షణ, శిష్టరక్షణ ములతో పాటు ధర్మ సంస్థాపనము కూడ నిరూపితమై గీతాకారుని వాక్యము 3 సార్థకమైనట్లైనది.

పుడమి కన్న కరమున క్రొందమ్మి విరిసేమించి తోడ్పడి కూర్చుండఁ, తమ్ములు మువ్వురును వెండికట్టలు, సీసిరులు పూని

1. యుద్ధ - ఉపసంహరణ - 176 పు
2. " - 354 పు
3. "పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం। ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే"
జ్ఞాన యోగము - 8 శ్లో.

కొలువ అంజనీసూతి పాదాంతికమున పూర్ణుండై పవలిన సంవీనతను భజింప స్వామి పంచాయతనముండి 'నవినవీతు నాటి సింహాసనమున పట్టాభిషిక్తు' డయ్యెనని విశ్వనాథ రామ పట్టాభిషేక వృత్తాన్తమును వర్ణించుచు రామ దర్శనమును పరిపూర్ణమొనర్చును. 'నవిన వీతు నాటి సింహాసనము' అనుటలో లవిత్ర మండల మధ్యవర్తియగు నారాయణుడు అందు అధివసించెనను. అయోధ్యా ప్రజలకు అతడే దైవము. ఆ స్వామి రాజ్యమున నిత్య శరత్తులు పండెను. ప్రజలు ఇహాముత్ర ఫలములనందిరి.

ఇట్లు విశ్వనాథ శ్రీరాముని ఆత్మస్వరూపునిగ, బ్రహ్మ పదార్థముగ దర్శించి బాలకాండమునుండి యుద్ధ కాండము వరకు ఆతత్త్వమును ప్రస్ఫుటపరచిరి. ఏకమైన బ్రహ్మ పదార్థము ద్విధాభూతమై సీతారామరూపమున అవతరించి దానవ సంహార రూపమగు అవతార కార్యమును నిర్వహించుటలో వారి అవతార ధర్మ పరిజ్ఞానము, లోకమునకు బోధించవలసిన మానవ స్వభావము రెండును ఆయా ఘట్టములందు సమర్థవంతముగ ప్రదర్శించిరి. బాల, అయోధ్యా కాండములందు ప్రకృతి పురుషులుగా వారు అవతార కార్య నిర్వహణకు సంసిద్ధులగుట, అరణ్యకాండలో ఆవెలుగు లయ కాల స్వరూపమై రాక్షస సంహారములో, ధర్మ స్వరూపమై ధర్మోద్ధరణములో, మోక్ష రూపమై ఆయాజీవులను అనుగ్రహించుటలో గల పరమార్థము విశదీకృతము. కిష్కింధాకాండలో ధర్మపరముగ వానర సంస్కరణము, తత్త్వపరముగ వానర దివ్యశక్తులతో సమ్మేళనమంది రాక్షస వధకు పూనుకొనుట, సుందరకాండలో సీతారాముల అద్వైత తత్త్వము, యుద్ధకాండలో సవిత్ర మండల మధ్యవర్తియగు నారాయణ తేజము, పర బ్రహ్మ తత్త్వము వ్యాఖ్యాతమై లసించినవి. 'రఘువర చరితం మునిప్రణీతం -- దశశిరసశ్చవధం నిశామయధ్వం' అనియు 'సీతాయాశ్చరితం మహత్' అనియు వాల్మీకి వర్ణించిన రామ కథాపరమార్థము ఆయా కథా ఘట్టములలో వ్యాఖ్యాతమగుచు రచన సాగుట విశ్వనాథ రామ దర్శనములోని ప్రధాన విశేషము.

చతుర్థప్రకరణము.

విభిన్న పాత్రలు
- రామదర్శనము.

4. విభిన్న పాత్రలు - రామదర్శనము

"యశ్చ రామం న పశ్యేత్తు యంచ రామో న పశ్యతి
నిందితి స్వర్వో లోకేషు స్వాత్మాఽప్యేనం విగర్హతే" [1]

రాముని ఎవడు దర్శింపడో, రాముడు ఎవనిని వీక్షింపడో అట్టి వాని సర్వు నిందింతుము. అతని మనసు కూడ అతనిని నిందించును.

సర్వులపై రాముని దృక్పథసారము సమానముగ పరపుటలో అందరికిని అతడు ఆప్తుడే. ఒకపరి రాముని చూచిన వాడు ఆ రాముడు కనుమరుగైనను అతనినుండి చూపు మరల్పజాలడు. మనసు మళ్ళింపలేడు.[2] ఇవి రామదర్శనములో అయోధ్యా ప్రజల అనుభూతి విశేషమును సూచి వాల్మీకి చేసిన విశ్లేషణలు.

రామకథయందలి పాత్రలన్నియు రాముని జీవితముతో ప్రత్యక్షముగనో పరోక్షముగనో అనుబంధించినవే. ఆయా పాత్రలకు రామకథలోగల ప్రాధాన్యమును, రామదర్శనము వలన వారిలో కలిగిన ప్రతిస్పందములను వ్యాఖ్యానించుచు రచన సాగించుట కల్పవృక్ష విశేషము. ఆ విశేషములను నిరూపించుట కిప్రక రణమునందలి ఉద్దేశ్యము.

అధ్యయన సౌకర్యమునకై (1) ఋషులు (2) అయోధ్యావాసులు (3) వానరులు (4) దానవులు (5) శాపగ్రస్తులు (6) కల్పాంతజీవులు అని విభాగించుట జరిగినది. అన్ని పాత్రల యందును వాల్మీకి చెప్పిన లక్షణములు అనుభూతములే. పరమాత్మగ రాముడు అందరికి అందించు అనుభవమొక్కటే. ఆయా పాత్రల

---

1. వా. రా. 2-17-14 శ్లో.
2. "సర్వేషాం హి భవాన్ రామ వర్ణానాం కురుతే దయామ్
సమస్థాం హి వయస్యానాం తేన తే తమనువ్రతాం"-
"నహి తస్మిన్ననః కశ్చిన్నుష్టుషే వా నరోత్తమాత్
సరః శక్నోత్యపా కృష్టమతి క్రాంతేఽపి రాఘవే" - 2-14-15, 13 శ్లో.

సంస్కారములను బట్టి, రామునితో వారికి గల అనుబంధములను బట్టి వారి గ్రహణశక్తిలో, ఆనందానుభవములో, తత్ప్రోక్తపరిమాణములో అంతరములు కనపట్టును.

అందరు ఋషులు, అందరు మానవులు, అందరు వానరులు, రాక్షసులు ఒక్కో తీరైన వారు కాదు. ఆయా పాత్రల ప్రవృత్తులనుబట్టి రామదర్శనమున వారు పొందిన అనుభవములు భిన్నములైనవి. ఆ అనుభూతుల ఆవిష్కరణలో విశ్వనాథ చూపిన వైవిధ్యము అద్భుతము.

"నీవే రాజువు నేను సత్యనిధి తండ్రి నిన్ను వర్ధించెదన్
నీవే భూమివి నేను కర్షకుడ తండ్రి నిన్ను పండించెదన్
నీవే ద్రవ్యము నేను భక్తుడను తండ్రి నిన్ను ధ్యానించెదన్
నావైదుష్యము నీవ చూడు కృప సంధానించు విశ్వేశ్వరా!"[1]

అన్న తీరున విశ్వనాథ ప్రతి పాత్రలో వేసమై, ఆ పాత్రమే తానై ఆయా పాత్రల రామదర్శనానుభూతులను రసాత్మకముగ మనకందించుటలో తన వైదుష్యము చూపెను. తానూ సీతారాముల ఏ అద్వైతతత్త్వమును దర్శించి వ్యాఖ్యానించెనో ఆ తత్త్వము ఆయా పాత్రల రామదర్శనములందును సంస్కారములను, సందర్భములను బట్టి వ్యాఖ్యానములు చుండుట కల్పవృక్ష పాత్రలలో కనపట్టి విలక్షణత.

=

1. మాస్వామి- విశ్వనాథ సత్యనారాయణ- 3 పు॥.

ఋషిగణము

4.1. ఋషి గణము

"ఈ ఋషులెవ్వరు చెప్పిన సారకథా కథన మొక్క చాయనె నడచున్
వీరంతర్దివ్యులు భూమిధా రూపిత సూక్ష్మేతర కథాంశులు సమ్మో!" 1

రామకథలో ఋశ్యశృంగుడు, వశిష్ఠుడు, విశ్వామిత్రుడు, గౌతముడు, అకూల్పి, అత్రి, అనసూయ, అరుంధతి, శరభంగ, సుతీక్ష్ణ, అగస్త్యాది ఋషులు, ఋషి పత్నులు ఎందరో! అందరు రామకథా పరమార్థ ద్రష్టలే. రామకథ అంతయు దైవసంకల్పానుగుణముగ ఋషుల పథకము ప్రకారము సాగినకథ అనునది పూర్వ ప్రకరణమునందు వ్యాఖ్యాన్వితమైనది కదా!

"పిలువ నక్కరలేదు పెట్టనక్కరలేదు వారి వచ్చుట ఋషుల్ వారి ధర్మ
పదమెల్ల చెప్పి పోదురు తామే, ధర్మమొప్పిది, యది చెప్పునట్టి వారి
యధికార మట్టిది --- --- " - 2

అను విశ్వనాథ భరతుని ముఖమున ఋషులకు రామునితో గల అనుబంధమును స్పష్ట పరచును. వీరందరు అంతర్దివ్యులు తమ హృదయ కుహరములందలి పరమాత్మ మానవ రూపుడుగ అవతరించి, తమ మధ్య నడయాడుటలో వీరు పొందు అనుభూతులు మధురములు. రాముని సన్నిధిలో ఋషులు, ఋషుల సన్నిధిలో రాముడు పొందు మధురానుభవములను విశ్వనాథ హృదయ స్పృశముగ చిత్రించును.

పరమాత్మ సన్నిధిలో ఋషులనుభవించు ఆనంద స్వరూప మొక్కటే యైనను ఆ ఆనందానిష్కారమున భేదమున్నది. వశిష్ఠుడు వశి. విశ్వామిత్ర, పరశురామ, శరభంగ, సుతీ

1. రా.క. బాల - ధనుస్సు - 271 పు.
2. రా.క. అయోధ్య - పాదూ - 478 పు.

కాదులు ఆ అనుభవములోని ఆనందపు పొంగులను తట్టుకోన
లేనివారు. ప్రథమావస్థలో అట్టిస్థితి, కొంత తడవైన పిమ్మట
వారు ఋషిత్వమువే ఆ ఆనందము ను ఇగికొంచుకొన్న
వారు. భరద్వాజుడు వశిష్ఠుని సూక్ష్మ శరీరముతో ప్రసంగిం
చుచు ఈ ముహూర్తమును స్పష్టపరచును.

"--- --- ఆయనకు నిరంత
నిర్మాత చిద్దీప నిశ్చల మూర్తికిని నానందంబు కదలని నవ్వి
మాకట్లు కాదు, మామా దీపితానందములు తరంగాలేక
కుట్మలములను
శశిలలోకైక ప్రహ్లాదానంద పరిధి మే యన్నియందు---"[1]

రామసన్నిధిలో ఒక్కొక్క ఋషిలోని ఆనందపు
తరగలు ఒక్కొక్కటీవు. ఈ వైవిధ్యము కల్పవృక్షమునందువలె
ఏ ఇతర రామాయణమునందు నిరూపితము కాలేదని చెప్పవచ్చును.

బాల, అయోధ్య కాండల యందలి ఋషులు జ్ఞాన స్వరూ
పుడు మానవావతారము దాల్చి కర్మ మార్గమును ననువర్తించుటలో
సహకరించుచు బాలరాముని గాంచి పరవశించినవారు. విశ్వా
మిత్ర, పరశురాములు తిట్టినవారు. అరణ్య కాండ యందలి ఋ
షులు జ్ఞాన స్వరూపునిగ రాముని భావించుచు, అవతారధర్మ
మున సహకరించుచునే తమ తపఃఫలములను ఆయనకర్పిం
చి మోక్ష మంచగోరిన వారు. శరభంగ, సుతీక్ష్ణాదులిట్టివారు.
సుందర కాండ యందలి వానరు ఉపాసకుడుగా రామతత్త్వము
గ్రహించిన ఋషి. వేదస్వరూపుని చేరు మూడు మార్గములు
కర్మ జ్ఞాన ఉపాసనలు. ఈ మూడును ఋషులలో నిరూపిత
ములు.

1. <u>బాలకాండలో ఋషులు:</u>

1.1. <u>ఋశ్యశృంగుడు:</u> బాలకాండమున ప్రసక్తులైన ఋషు

1. రా. క. అయోధ్య- పాదా-161 ప.

లలి ప్రథముడు, ప్రధానుడు ఋష్యశృంగుడు. అశ్వమేధమును, పుత్రకామేష్టిని దశరథునిచే సలక్షణముగ నిర్వహింపచేసి అతనికి నారాయణుని వరునిగా అందించిన ఋషి ఇతడు. అశ్వమేధానంతరము ఇతడు దశరథుని కొసగిన దీవన -

"
తనయులు కలిగెదరు నీకు ధాత్రీతలనా
థ నలువురం డొక్కఁడు సూ
ర్యులకున్ సూర్యుఁడు వెలుంగునీ మీకులమున్" [1]

సవితృమండల మధ్యవర్తి యగు నారాయణుఁడు తనను చతుర్ధా విభాగించుకొని దశరథుని కడుపు పంటగా వచ్చునని యెఱిగిన మహర్షి ఋష్యశృంగుడు.

ఋష్యశృంగునికి గల విశేష ప్రభావము అతడు ఋతు భర్మ మోక్ష్మ భావమగుట. వాల్మీకి 'వర్షేణైవ ఆగతంశీఘ్రం' అనును. అతడు వర్షము తోడనే వచ్చును. అతని ప్రభావమున వృష్టి హేతుకము. రోమ పాదుని అనావృష్టి దోషము వేరు. దశరథుని అనావృష్టి దోషము వేరు. దశరథ క్షేత్రమున కౌసల్యా దులందు సంతానరూపమైన అనావృష్టిని తొలగించి పుత్ర వృష్టి కురిపించగల సమర్థుడు ఋష్యశృంగుడు. సుమంత్రునిచే సనత్కుమార కథిత వృత్తాంతమును చెప్పించు చు వాల్మీకి "అట్లు వచ్చి ఆ నాడు రోమపాదుని దేశమున వర్షమును కురిపించెను. ఇట్లు వచ్చి లోపము నీకు పుత్రులను కలిగించును." [2] అనును. మంత్రోక్తముల వరుసను వృష్టి దశరథుని భార్యలకు పుత్ర వృష్టి నియమన ఋషి ఋష్యశృంగుడను భావము బింబ ప్రతిబింబ భావనచే స్ఫురింపను.

ఋష్యశృంగుని ఆగమనము వర్షా ప్రబోధకమను టలో గల అంతరార్థము ఆతనిలో ఋతు ప్రవర్తకత్వ లక్షణము ఆపన్నశీఘ్రమని. అతడున్నచో ఋతువు తన సర్వ సల్లక్షణములతో మనోహరముగనుండునని అర్థము.

---

1. రా.క. బాల- ఇష్టి - 409 పు.
2. వా.రా - 1-9-28, 29 శ్లో.

దశరథుడు 'యజ్ఞార్థము, ప్రసవార్థము, స్వర్గార్థము' ఋష్యశృంగుని కొనివచ్చెను.[1] దశరథునికి స్వర్గసిద్ధిని ప్రసాదింపగల యజ్ఞరూపమైన ప్రసవమును ప్రసాదించుట ఋష్యశృంగుని యందున్నది. అతనిచే యజింపబడిన అశ్వమేధము నందే దశరథుని కట్టి సంతానోత్పత్తి యగునని దేవరవాస్తము. అందులకే ఋష్యశృంగుని ఆగమనము వరువాత వచ్చిన వసంతమును విశ్వనాథ యజ్ఞలక్షణములతో నున్నట్లు వర్ణించును.[2] 'యజ్ఞోవై విష్ణుః' అని కదా! అఖండకాల స్వరూపుని ఖండకాల ఆవిర్భావమున ద్రష్ట కాలలక్షణ పరిజ్ఞాత యగు ఋష్యశృంగుడు.

యజ్ఞసమయమున వచ్చినవాడు మరల రామజనన కాలమునకే అయోధ్యకేతెంచును. పుత్రులిదినములు దగ్గరపడగా అయోధ్యకేతెంచిన శాంత కౌసల్యతో 'నిగర్భాంతర మొప్పుగిల నున్న యభ్యుతశిశువున్ గాంతును నేనెల్లుండియ ---' (శకా మునిచెప్పె నాకు నుదరంబున నీకును నున్న సామి నీ, దవార ములో వెలుంగు దిగె, దా నుదరమ్మున దాంక నంయమా ని వాని జూడవచ్చె" అనును. గర్భస్థశిశువు ఏ సమయమునకు జన్మించునో ఆసమయమెరిగి ఏతెంచుట విశేషము.

మరల రాముని వివాహవేళ మిథిలలో అడుగిడగా వశిష్ఠులు అతని రాక కానందింతురు. అప్పుడు ఋష్యశృంగుడు 'ఈపెండ్లికి మీసాంత రాకున్న రాదేమొగాని నా ప్రియశిష్యుని పెండ్లికి నేను రాక పోవుటేమి?' అని తన ప్రేమను ప్రదర్శించును. ద్వైధా విభక్తమైన పరమాత్మ తత్త్వము యొక్క రెండురూపములు ఏకమగు కళ్యాణఘడియలు ఋషులందరికిని అమృత ఘడియలు. ఈ దర్శనము వారికొక అపూర్వమైన అవకాశము.

1.1.2. వశిష్ఠారుంధతులు: ఇక్ష్వాకు వంశ రాజుల కుల గురువు వశిష్ఠ మహాముని. ఇక్ష్వాకుల యింటి జరుగు సర్వకార్యములకు

---

1. వా. రా. - 1-11-9. "యజ్ఞార్థం ప్రసవార్థం చ స్వర్గార్థం చ నరేశ్వరః
లభతే చ సుతం కామం ద్వైధ మృష్యశృంగ ప్రసాదతః" -
అనసనత్నా మూర వచనము.

2. రా. కా. బాల - ఇష్టి - 25 6 పు॥

ఆయనదే అగ్రతాంబూలము. వాల్మీకి వసిష్ఠుని గూర్చి దశరథుని ముఖమున "విదితం తే మహారాజ ఇక్ష్వాకుకులదైవతమ్
వక్తా సత్యోపి కృత్యేషు వసిష్ఠో భగవాన్ ఋషిః"[1]
అని పేర్కొనును. వాల్మీకి అతనిని గూర్చి 'వసిష్ఠో భగవాన్ ఋషిః' అని అతని భగవత్ప్రేమను విశేషించి తెల్పును. యజ్ఞసంకల్పము కలుగుటతోనే దశరథుడు వసిష్ఠులను రావించును. దశరథసుత లనామకరణము, జన్మక్రియలు, విద్యాదివాహాది శుభకార్యములు అన్నియు వసిష్ఠుని చేతి మీదుగనే జరుగును.

విశ్వనాథ మాటలలో వసిష్ఠుడు 'విద్యాతత్త్వాభిజ్ఞ పుంస్వరూపుడు'. 'సరద్ధ్రాధిష్ఠ రోచిష్ణుడు'. 'సుధామయ హృదంతర ప్రశుద్ధ జ్యోతిర్మథన జనిత ఫేనాంచల విధావదన నీరజ ప్రవిస్ఫురితుడు'. అతడు జ్ఞానము. అతడు వెలుగు. అతడు ఆనంద రూపుడు.

యాగసంకల్పము చేసిన దశరథునితో వసిష్ఠుడు 'నాగాయణి దెచ్చెదన్ వానిసనందఁగ' అని మాట యిచ్చును. కౌసల్యా సుకృతముల పంట పండునని భావ్యమొసగును. విశ్వామిత్రుడు రాముని తన వెంట పంపుటకు సంశయించు దశరథునితో 'ఎవరి వేడ్కి మకొల్వాగం' అనుచు రామమహత్త్వమును తెలిసిన అన్నులలో వసిష్ఠుని ప్రముఖముగ చెప్పును. కాని రాముని పరంధామునిగ ఎరిగినను వసిష్ఠుని ఆనందమెన్నటను బయటికి పొంగదు. రామ దర్శనము వలన తాను పొందిన అనుభూతిని విశ్వామిత్రుడు వసిష్ఠులతో పంచుకొను సందర్భమున విశ్వనాథ ఈ రహస్యమును నిరూపించెను. రామచంద్రుని మధుర దర్శనము లో వసిత్వము వసిష్ఠునిది. పరవశత్వము విశ్వామిత్రునిది. వసిష్ఠుల నేత్రములు స్థిమితములు. విశ్వామిత్రుని నేత్రములు ఆశ్చర్యద్యోతకములు. ఇది వారిరువురి అనుభూతులలో భేదము.[2]

వసిష్ఠుడు శతానందునితో శ్రీరామునికి సేవ నిర్వివా

---

1. వా. రా. 1-70-14 శ్లో॥.
2. రా. క. బాల- అవతార్- 28 పు॥. 'నాభేయుఁడు --'

ధామ కావించు సందర్భమున అనిన మాటలు సీతారామ తత్త్వావబోధనములు. "మిథిల యందెచటి విన్నను సీత శ్రీమధురాకృతి యని, ధరకు వచ్చిన మధుసూదనుని రాణి యని వినవచ్చుచున్నది. మధురాకృతి మారాముడు మధుసూదను డైనో కాదో! మాధవుని అంశయగు పరశురాముని అధఃకృత తేజుని చేయుట అద్భుతము కదా!" అని చమత్కరించును. వశిష్ఠుడు వాసెత్తిన పరమాత్మ తత్త్వోపదేశమును తనలోనే ఇముడ్చు కొనును. ఈయన బ్రహ్మర్షి. సీతారాముల వివాహోపరి అతడు అనుభవించినది బ్రహ్మానందమునే.[1] రామలక్ష్మణుల తో ఆపాద్యత లాలుకగోయు సంభాషణము మిగిలిన ఋషులందువలె వశిష్ఠుల విషయమున వర్తింపబడదు. వశిష్ఠుడు వైకి పారిగడు. అందులకే కదా భరద్వాజుడు 'ఆయన ఆనందంబు కదలి నన్నకళిక' అని భరతునితో అనినాడు! సర్వసృష్టి విలాసము ఎరిగియు అవతార పురుషుడను రాముని జీవయాత్రలో కేవలము ద్రష్టగా మిగిలి పోవుట వశిష్ఠుల విశిష్టత. శ్రీరాముడు వైరాగ్య భావనతో జ్ఞానయోగమును సూర్చి వివాహానంతరము తనను ప్రశ్నించినపుడును ఆయనది మౌన వ్యాఖ్యే నమే.

విశ్వామిత్ర వశిష్ఠులతో పాటు అరుంధతికిని ప్రముఖ స్థానమొసగిరి. అట్లే అత్రితో పాటు అనసూయకును. వీరిరువురికి సీతపై ఎంత మమకారమో! అరుంధతి ప్రసక్తి కౌసల్యాసన్నివేశ వివిధ సన్నివేశాలలోనే ఆరంభమగును. ఆమె కౌసల్యకు సూడిద లుగా నిచ్చినవి వల్లలములు, పండ్లు. ఇది వైకి మునిపత్నియొక్క కానుక. అంతరములన ఋషి పత్ని భవిష్యద్దర్శనమునకు రమణీయ రూపకల్పన. ఆమె 'మునుకు తల్లుల మీద మిగులు వెలివి' గ 'అతివ రూపము గన్న అచ్చువెరుగు' గ విశ్వామిత్ర వర్ణించును.

కళ్యాణానంతరము రామ విరాగమును చూచి అరుంధతి

---

1. రా.క. బాల - కళ్యాణ - 93 ప॥

సీతపై జారిపడును. జ్ఞాన పథ విహారి యను శ్రీరామునికాంచి లోకయాత్రా మిత్రాత్ములకు జ్ఞానయోగము కంటే కర్మయోగమే మేలైనదని బోధించు చారవగైకొనును. సీతను చూచి జాలి పడి యిట్లు చెప్పుచుండెనని సన్నిగ్ధ మందచించుచునే జగత్ప్రతిహేతువు సీత కూడ నీవలె జ్ఞానపథము పట్టిన లోకవ్యవహారమెవనికి పట్టిన దనుచు అవతార ధర్మప్రబోధమును వ్యంగ్యమొనర్చును. అరుంధతి బోధయే రాముని కర్మమార్గమునకు మళ్ళించును. సీత పక్షమున అరుంధతి రాముని మందలించు నంత చొరవ, అధికారము కల్పవృక్షమందు విశేషము. 'చెడు కల్పాంతము నందునైన శుద్ధపుష్పాక్షతులై వియత్తున నిలచు దంపతులు'గ వశిష్టారుంధతులను వర్ణించిన విశ్వనాథ రామకథలో వారి స్థానము నింత విశిష్టముగ నిరూపించిరి.

4.1.1.3. **విశ్వామిత్రుడు:** ఈ ఋషి ప్రసక్తి కేవలము బాలకాండము నందే. శ్రీరాముని అవతార నిర్ణయాత్మను లోక కళ్యాణమున శుభోన్ముఖముగ మలచిన వాడు ఈ ఋషి. మంత్రులతో, అంధ్రులతో కొలువు తీర్చిన దశరథుని కడకు వచ్చిన విశ్వామిత్రుని వాల్మీకి బ్రహ్మతో ఉపమించును. 'ప్రతిష్ఠ జ్ఞానామ తం వ్యాప్తో బ్రహ్మణి మివ వాసవః'![1] కాక్షసబాధ నుండి దేవతలను విముక్తుల నొనర్చుటకు విష్ణువు వద్దకు వారి ప్రతినిధిగ వెళ్ళిన వాడు బ్రహ్మ. విశ్వామిత్రుడు ఈ లోకమున ఆ కర్తవ్య నిర్వాణాలో బ్రహ్మకు ప్రతినిధి. అరణ్యకాండ యందు కూడ వాల్మీకి ఋషుల కిట్టి ఉపమానమునే వాడును. సమయము వచ్చినపుడు బ్రహ్మ విష్ణువును వేడినట్లు ఈ అవతారమున రామునితో తత్సమయ కర్తవ్య ప్రబోధము కొరకు ఋషులు వచ్చుచుందురు. విశ్వామిత్రుడు వచ్చుచునే 'దైవంచ మానుషం చాపి కర్మ తే సాధ్వి సుస్థితమ్' అని తాత దశరథుని ప్రశ్నించుటలో అంతరార్థమిదియే. దీనికి బదులుగా దశరథుడు 'నీవు చెప్పిన కార్యమునకు నేను కర్తవసుదును. నాకు నీవే దైవమవు'[2] అనును.

1,2. వా.రా. బాల- 18-41, 56 శ్లో॥

దైవ కార్య నిర్వహణలో ప్రచోదకుడు విశ్వామిత్రుడు. కర్మ దశరథుడు. ఇది వాల్మీకి మాటలలో వ్యంగ్యము. విశ్వనాథ వాల్మీకి హృదయమునకు వ్యాఖ్యానముగ విశ్వామిత్ర ఘట్టము తీర్చును.

దశరథుడు 'ఘోరమయిన క్రతుకంబనగా నీవచ్చుట కడింది కాదటవే ప్రభూ!' అనును. నిజమునకు అతనికాక అందులకే కదా! యాగరక్షణనెపముగ అయోధ్యకేతెంచి రామ పరాక్రమాగ్నిని జగద్రక్షణ క్రతు యోగ్నిగ మలిచిన మహర్షి యితడు. 'ఓరాకే అనలము చాచుకొన్న ఫలమా! క్రతు యోగ్నిమే కావలెం జుమీ!' అను విశ్వామిత్రుని మాటలలో విశ్వనాథ ఆ భావమునే ధ్వనింపుము. అనలము శ్రీరామ చంద్రుడు. దానిని క్రతు యోగ్నిమొనర్పక దశరథుడు తన యింటనే చాచుకొన్నాడు. విశ్వామిత్రుడు దానిని కదలించినాడు.

విశ్వామిత్రుని ఆగమనములో యాగరక్షణ వ్యాజము. రామునికి దివ్యాస్త్ర ప్రదానము, సీతా సమాగమము మున్నగు బహువిధ శ్రేయములు ప్రధాన ఫలములు. "క్షీరాబ్ధిండను స్వామికిన బహువిధ శ్రేయంబులంగూర్మి త్రిలోకీ కారాచు చుదార కీర్తి విభవ ప్రదానధిం జేయుచున్" అనుచు దశరథునికి ప్రతిన చేసిన ఈ ఋషి అతనికి అన్ని శ్రేయములు కూర్చును. రామ జనన హేతువగు ఆథర్వణ వేదమునకు ఋత్విక్కు ఋష్యశృంగుడైనట్లు రామ వివాహ యజ్ఞమునకు ఋత్విక్కు విశ్వామిత్రుడు. దశరథుడు తన కుమారుల వివాహ ప్రసక్తి చేయుచుండగా విశ్వామిత్రుడు తట్టినట్లు వాల్మీకి అనుటలో ఆరంభ సూచన ధ్వని. వివాహ నిర్ణయము దశరథుని వలన అగునదికాదు. అది ఋషికార్యము. అతడు నిమిత్తమాత్రుడు. అంతయునిర్ణయమైన పిమ్మట అక్షతలు వేయుటకు కాశ్యపుని వేళకు కదలి వచ్చిన వాడే కదా దశరథుడు! జనకుడు వశిష్ఠుని పెళ్ళి పెద్దగ చేసి మాటాడుచుండగ-

"దర్భలుళ్ళ వంటి తమ్ములవారిల
ష్ణుని రాము మిథిల మోర్గమునకుం
గదలఁ జేసినట్టి గాధేయుడను నేన
నాకుఁ దెలియుఁ దమ్ముని నాది ఫలము

శ్రీ వశిష్ఠలిట్లే కయిసేసికొంద్రు' (కల్యాణ- 43, 44 పు॥)
అని విశ్వామిత్రుడు చమత్కారముగ అనుటలో అతని ఔన్నత్యమున
ప్రయోజనమంతయు భ్వనితమ్.

రామలక్ష్మణులకు విశ్వామిత్రుడు విద్యాగురువు.
ఆయన వారికొసగిన శ్రేయములలో మొదటిది దివ్యాస్త్ర
సిద్ధి. ఏ ముహూర్తమున ఏ విద్య కొసగిన శక్తివాయకమ
గునో ఆ ముహూర్తమున ఆ విద్యనొసగినమని ఖ్యాతుడు.
అయోధ్యలో తన వెంట నడచు రామలక్ష్మణులను వెనుదిరిగి
పైన చూడక దూసుక వచ్చి సరయూ తీరమున వారికి బలఅతి
బలలనుపదేశించి 'మూర్ఖము దాటి పోవునని వలందుకు
దూసుకు వచ్చినాడ, మీ కార్యము కల్గెకొమో' అని వారినూర
డించుటలో విశ్వనాథ ఈ రహస్యమును బయటపెట్టిను.

తాటక వధానంతరము దివ్యాస్త్రము లొసగుని
పుడు 'మోనిలో చనములు కోటి సూర్య సదృశంబుగ తైజసమూర్తి
లొప్పగా' (అహల్య- 157) అని అందుకొనిన రాముడు 'తైజసాస్త్రవి'
వలె నడచును. అతని అక్షులు దివ్యవహ్నివలె జ్వలించును. రాము
నికి లక్ష్మీ సమానమూర్తమైన దివ్యతేజమును ప్రసాదించుటు
విశ్వామిత్రుని రాకలోని ఒక ప్రయోజనము. అహల్య శాపవిమో
చనము ద్వారా రామునిలోని భగవత్తత్త్వ ప్రకాశనము రెండవది.
సీతా సమాగమము మూడవది.

విశ్వామిత్రుని అస్త్ర ప్రదానములో రామలక్ష్మ
ణులు లోన ప్రచండ తేజము నింపుకొని పైకి రమణీయ
దర్శనము నిచ్చు మధురగంభీరమూర్తులుగ విశ్వనాథ వర్ణించును.
'మహితిజ క్రూర్ర ప్రాణ వేది వ్యోమానాది క్రూరములు!' 'జగ
త్త్రితయ రక్షాధీన చేతో విలసత్సాధు స్నేహ మనోవాక్కులు'
వారి ఇప్పటి ఆకారములు. దివ్యరక్షణ, దుష్ట శిక్షణ సమర్థ
మగు ద్వైధీ భావ తేజమును వారిలో నింపిన ఉత్తమ గురువు
విశ్వామిత్రుడు.

ఇంటితోనే కాదు. వారి జీవిత పథమును తీర్చిన
అమ్మలో పదేశములు విశ్వామిత్రుడు చెప్పిన అనేకమైన కథలు.

రామునికి పురుషోత్తమత్వ ప్రదాయకమైన ఉత్తమ సుగుణములకు ఉపదేష్ట విశ్వామిత్రుడే యనవచ్చును. ఎందులకే- "ముని భృత్యుని విద్యలిచ్చినది ఘనమె -- ఈ కథాళి చెప్పినది ఘనమె -- రాఘవుని రామచంద్రుని బ్రతుకు నెల్ల - నేలు చుంటివి నీ కృపాలీలద్వష్టి" అని రామాయణ విశ్వామిత్రుని ప్రస్తుతించును. తన కథలలోని పరమార్థము రాముని మనసునకు పట్టినందులకు విశ్వామిత్రుడు సంతోషించినట్లు విశ్వనాథ సూచించును.[1] విశ్వామిత్రుని అస్త్రవిద్య రామునికి అసుర సంహార సమర్థమైన దివ్యశక్తిని, కథావిద్య పురుషోత్తమత్వ ప్రదాయకమైన దివ్య భావనను బోధించినది.

విశ్వామిత్రుని పాత్ర ప్రయోజనము నట్లుంచగా- ఆ భగవంతుడే బాలుడై తనకు శిష్యునిగానై తన వెంట నడయాడుచుండ ఆ ఋషి పొందిన ఆనందమునకు అవధిలేనట్లు విశ్వనాథ చిత్రించును. మొట్టమొదట దశరథ సభలో రామలక్ష్మణులు తన పాదము తాకినంతనే తని మొడలెల్ల పులకలు లేసెను. ఆ పాంసును అతడు వశిష్ఠులతో పంచుకొనెను. వశిష్ఠుడు సిద్ధముగ బ్రహ్మర్షి. కావడు సాధనచే బ్రహ్మర్షి. ఆ భేదమే విశ్వనాథ వారిరువురి అనుభూతుల ఆవిష్కరణలో అద్భుతముగ నిరూపించును. అదియే ప్రథమముగ నైన రామ దర్శనము మునికి అద్భుత ఆనందముల సమ్మోహనము.[2] వశిష్ఠుడు స్మితనేత్రములతో ఆ ఆనందమును ఆత్మగతము చేసి కొనుమన్న సూచన చేసి నట్లగును. విశ్వామిత్రుడపుడు 'తన దృష్టిలోనమలచి ఒక క్రొత్త నవ్వునవ్వి' తన వచ్చిన పని దశరథునికి చెప్పును. ఇటనుండి విశ్వామిత్రుని అనుభూతి లోకాతీతమైన లక్షణము కలదిగ వీక్షణీయమగును.

'రామ' అను అక్షరములు చలితాధరములను

---

1. చూ- రా.క. బాల- ఆశ్వాసం- 419, 486, 487 పు॥
2. చూ- రా.క. బాల - ఆశ్వాసం- 28 పు॥

కాగిలించుకొని అనునట్లు అతడు మెల్లన తప్పళించును. 'లాలి వెలగయ్యే నిదోయి బిడ్డ కోసల సుత రాజ! మెలకువ వచ్చెనే మీకు రామభద్రా!' అని 'తల్లిపిలుపుకన్న ప్రేమార్ద్ర'మగు మృదువైన మాటలతో మేల్కొల్పును. వారు నడచునపుడు ఇరువురి నడుమ ఏగును, ఇరువురి చేతులు అటునిటుకదుపుచు ఆనంద పరవశుడగును. కొంతసేపు వారినడకల సొబగులు చూచుచు వెనుక నేగును. తాను చెప్పినకథలు వారు వినుచే అతనికి బ్రహ్మానందము. 'నీవినుటే బ్రహ్మోత్సవం బాయె'[1], 'తత్పాదాబ్జైకతత్పరత్వకే' రీకథ విన్నవించితిని-[2] అనుచు ఋణము కానలేని తన పరమాత్మ దర్శన జన్మమైన ఆనందమును నవ్వుచపుడు బయల్పరచును.

రాముని పిలచుటలో, చూచుటలో, అతనితో మాటాడుటలో, కలసి నడయాడుటలో ఆ ఋషికెంత పారవశ్యము! వారితో గడపిన ప్రతిక్షణము అతని కొక మధురానుభవము. రేయింబవళ్ళు తనతో క్రమించు బాలరాముల చూచి 'నేటికి చాలు నిశాచరులాడెదరింక నిద్ర పోవు' కుమను నిద్రపుచ్చిన వాత్సల్యమూర్తి అతడు. అవమని ఆశ్రమము చూచి కంటనీరు పెట్టిన రాముని చూచి 'తండ్రి! తండ్రి! నీ క్రమల తుదల బాష్పములు సుబ్బోటిల నీయబోకు - నాసుండె చెదరు' అన్న అనురాగపు వాక అతడు.

బాల రాముని కళ్యాణ రామునిగ చూడవలెనన్న ఆరాటముకూడ విశ్వనాథ విశ్వామిత్రునిలా చూపును. 'జానకీ రామచంద్రుని చూచి ఎండి మోడయిన నా ఎడద జాజిదవోలె చివురించు'నని, 'ఆ భాగ్యమునకు నేను మాత్రము సాధనా'[3]అని విశ్వామిత్రుడు జనకునితో అనును.

1.1.4. అహల్యా గౌతములు: 'ఎప్పుడు నీదు మోహమది మెల్లయు వచ్చునో రామచంద్రుడై యప్పుడు వచ్చు స్వామి' యని గౌతముడు శిలవై యుండుమని శపించిన అహల్యకు శాప విమోచన మార్గము చెప్పినట్లు కల్ప వృక్ష కారుని రచన. గౌత

1. రా.వి. బాల- అహల్యా- 283పు
2. " -262పు
3. " - దనుస్సు - 315పు

మునికి రామచంద్రుడటుగా వచ్చునని తెలియును. ఆ శిలారూపి ణి ఎన్నోవేల యేండ్లు తనలోని దోసమైన మోహమును తొలగిం చుటనుబట్టి తపించినది. ఆ తపమే రామదర్శనార్థమైన తపస్సు. రూపము లేకున్నను అట్టి భావ ప్రసరణమున్నదేమో! ఆ భావమూర్తి రాముని కొఱకే ప్రతీక్షించుచున్నట్లున్నది. ఆ ప్రతీక్ష ఫలముగా రాముడే తెంచును. ఆ కాళి తాకిడి, ఆ కాళి సవ్వడి, ఆ మేని నెత్తావి, ఆ మంజులమైన ఆకృతి ఆమెకు స్పర్శేంద్రియ, శ్రవణేంద్రియ, ఘ్రాణేంద్రియ, చక్షురిం ద్రియ జ్ఞానమును ప్రసాదించి పంచభూతాత్మకమైన శరీర మును ఆమెకు ప్రసాదించెను. ఆ చైతన్యముతో ఆమెలో అతడే తననుగ్రహింప వచ్చిన పరమాత్మయని నిశ్చయమై ఆమెలో ఉపనిషద్విధాన మెలికినది. ఆమె బాల రాముని సచ్చిదానందమూర్తిగ, కల్పవృక్షముగ, శ్రీరంగ ధామపడ్డ శ్రీమన్నారాయణునిగనే దర్శించి స్తుతించినది. మూర్తీభవిం చిన సత్త్వగుణమైన ఆ పరమాత్మ సత్త్వ ప్రవాహములలో అవ లని తన రజోగుణ దోషములన్నియు క్షాళితములైనట్లు భా వించినది. (6వాల్యం - 547-554 పు)

అకూలస్తుతి ఏడు పద్యములలో సాగినది.[1] దీని లో విశ్వనాథ రామకథా పరమార్థమెఱిగిన అకూల్ల హృదయ మును సూచించునని శ్రీ వారణాసి శిక్షమయ్యగారి పరిశోధ. 'రామాయణం సాంఖ్య శాస్త్రం. రాముని ది ఏడవ అవతారం. ఆయన జన్మించిన నక్షత్రం , పునర్వసు కూడ ఏడవది. అకూల్ల తనకుగల నైతన్యం వల్ల ఈ రహస్యాన్ని తెలిసి ప్రవర్తించినట్లు ఆమె స్తుతి తెలియచేస్తుంది."[2]

ఆమె "రామ! రఘురామ! దశరథరామ! అమోఘ్ల రామ! జానకిరామ! అసురసంహార రామ! పట్టాభిరామ!" అనుచు చేసిన ఆశీర్వచనము[3] అవతారకథయంతయు నెఱిగిన ఋషి పత్ని భవిష్యద్దర్శన సూచన. జానకి

1. రా.క. బాల - అకూల్ల - 547-554 పు
2. రామాయణ కల్పవృక్షం - అభ్యాత్మరామాయణ ప్రభావం - శ్రీ వారణాసి శిక్షమయ్య - పు॥ 156.
3. రా.క. బాల - కళ్యాణి - 548 "పు॥

రామునికై ఏసు రాముని తన ఆశ్రమమును సంవర్శించి వెడలు
మని ఆరాటపడినదామె. ఆమె రాముని లో తండ్రిని, దైవ
మును, కొడుకును చూచుకొన్నది. అతడు తనకు పునర్జన్మ
నిచ్చిన తండ్రి. బ్రహ్మ జ్ఞాన మొసగిన దైవము. ఆ దైవమును
ఉపాధి గతుడైన బాల రాముని గ చూచి తనయుని వలె వాత్స
ల్య భావము! ఆమె అతనికి కళ్యాణ తిలకమిడ్డి కర్పూర హారతి పట్టినది.
మిథిలనుండి వచ్చిన కళ్యాణి రాముని కి 'పితృవాక్య పరిపాలనమున' అను ఆశీర్వచనమొసగి, నారచీర
లను కానుకగానిచ్చిన అమ్మల్లి అవశ్యం భావియగు వనవా
సమునకు రాముని మనసును సిద్ధపరచి ధర్మ ప్రబోధమొ
నర్చిన గురువుగ కన్పట్టును. వైక వనవాసమునకేగు వరముకో
సమయు రాముడీ అమ్మల్లి మాటలను స్మరించును. 'కుశిక
సుతతో నిను గురువుగ సేవింపుమే' అని రాముడు అమ్మల్లకు
గురు స్థానమునే ఒసగును.

ఇక గౌతముడు - రామచంద్రుని రాకతో ఆశ్రమ
ము పూర్వశోభలతో నెలవు వారుటచూచి ఆనందముతోవెయ
ళికి వచ్చి - 'అమృతవీచిక నవ్వున వచ్చి కన్నులం బడి ఆత్మో
దయ మయ్యెనుకదా' యన రాముని చూచును. గౌతమునిలో
అమృత స్వరూపుని కాంచిన ఆనంద పు తరగలు పొంగులెత్తెను.

'రా రఘురామ! రామచంద్రా! యిదోయి
స్వాగతము కన్న తండ్రి సుస్వాగతమ్ము
నీ కొఱకు వేచి యున్నారు నీరజాక్ష!
పర్ణశాలాంతరమ్మున భక్తజనము!' (అహల్య- 545)

అనుచు ఆతిథ్యమొసగును. కళ్యాణానంతరము అమ్మల్లకో
కపై ఆశ్రమమునకు వచ్చిన వానకో రామచంద్రులు అమ్మల్లి
ఇడిన నారచీరలు తాల్పగా ఆ బాల దంపతులను 'కౌగిలిం
చుకొనుట కలవిగాక ఎత్తుకొని చిముకంచు ముద్దాడి' తనివి
నందిన ప్రేమ అమ్మల్లా గౌతములది.

ఈ భక్తి వాత్సల్యములు అమ్మల్లా గౌతముల
సన్నివేశ మధురిమలు.

11. శతానందుడు: ఇతడు జనక పురోహితుడు. తన తల్లికి శాపవిమోచన మొనర్చిన రాముని చూచిన అతనికెంత ఆనందమో! 'మా తండ్రియు రామచంద్రుడితడు సోనే రాఘవుండు!' అనుచు ఆయన కడకేగి 'నివచే యయ్యో! ఆ అడుసు నీదచే యాచితునవ్వు నీదచే? నావలనుం గనుంగొనవే నావ్యాదయుం పర రత్నమ్ బిపికా!' అనుచు నఖ శిఖాపర్యంతము రామచంద్రుని త్రావుచున్న కన్నులతో చూచును. తన తల్లి శాపము తీర్చువాడు ఈ నారాయణుడే. ఆ మూర్తిని దర్శించితినన్న ఆనందమున కవధి లేకపోయెను. ఆ తండ్రి కరుణా ప్రసాదము తన తల్లి బాధలు తీర్చినది. అందులకే శతానందుడు 'రామచంద్రా!' అనియే రాముని సంబోధించును. 'తల్లి అహల్యా మొనగితివా! పాదన్ మొనగితివా!' అని ఆరాటముగ ప్రశ్నించును. ఆ సన్నివేశమును తాను కనులారా కాంచలేకపోతినే అని అతనికి బాధ. విశ్వామిత్రుని తో 'మునినాథా! అమ్మ రాముని చూచి ఏమనినది? తన భాగ్యమునేమనినది? ప్రభుని గూర్చి యేమి చెప్పుమనినది?' అనుచు ఆ మధుర ఘట్టమునంతటిని విశ్వామిత్రుని వాక్కులలో వినుటకు ఉత్సాహపడును.

అహల్యను తన తల్లిగ నెంచిన రాముని ఆనందాశ్రువులతో క్రాగిలించుకొని అప్పుముగ తల్లి వలెనే 'రామ! రఘురామ! దశరథరామ! అయోధ్యరామ! పట్టాభిరామ!' - ఇత్యాదిగా సంబోధించును రామావతార కథాతత్వమును సూచించును. 'ఆత్మావై పుత్ర నామాసి' అని కదా! ఆ తపస్సులను అహల్యా గౌతముల పుత్రుడు అట్లే మాటాడును.

11.6. పరశురాముడు: పరశురామ ఘట్టము కల్పవృక్షమున సీతా కళ్యాణమునకు ముందే నిబంధితమైనది. సీతాకర గ్రహణ యోగ్యతను కల్గించుటకు రామునిలో వైష్ణవాంశను పరిపూర్ణ మొనర్చుటకు వాల్మీకికి భిన్నముగ ఈ మార్పు చేయబడినదని విమర్శకుల వక్కాణి.[1]

1. శ్రీమద్రామాయణ కల్పవృక్షము - శిల్పదృష్టి' - 'పరశురామవృత్తాం (నవభారతి 1958 ఆగస్టు) తము' వ్యాసము.

పరశు రామాగమనము రాముని తో యుద్ధమునకని లోకము లో ఒక విశ్వాసము. కాని అతడు వచ్చినది రాముని తో యుద్ధ మునకు కాదు. అతనికి తన వద్దనున్న విష్ణు ధనువు నొసగుటకు. వాల్మీ కమునందు పరశురాముడు అగ్నివలె భయంకరుడై వచ్చెనని కవి వర్ణించినను[1] అతడు రాముని తో పల్కిన పల్కులు, చేసిన సంభో ధనలు రాముని పట్ల క్రోధమును కాక భక్తి భావమునే వ్యంజించును.[2] విశ్వనాథ పరశు రాముని రామ దర్శనము లోనే ఈ స్వభావమును నిభాళి నించును.

శివధనువు విరుచుటకు సాహసించిన వాడెవ్వడని విజృంభితుడైన పరశు రాముని కంజలించి రాముడు తానే యని బదులీయగనే పరశు రాముని లోని ఎంత వారల్లు! రాముని మాటలు మనోజ్ఞమైన మేఘ నినాదముల వలె, చెవులకు అమృత సేచనము వలె అతనికి వినిపిం చును. తాళ ప్రమాణ మాత్రము యష్టికల పరశు రాముడు రాముని 'ఉన్నత భుజాస్తంభ ప్రమాణాకృతి'గ దర్శించును. రాముడతనికి 'కైమరుట్కిల్బిషి రామాకృతి'ని సాక్షాత్కరింపచేయును. అతని లోని క్రోధ తమము, వికటచంద్రమణిము విరిసి పోవును. 'మృదుతర సుమనస వదనుడై' బాల రాఘవుని చూచి వాత్సల్యము తొణికిసలాడ పల్కును.

'శివ శివా! యోయి నెట్టైక శిల! నీవాశైవ ధనుసును వంచినావు
నీ తాకినంతనా నిగుడు రుద్ర ధనుస్సు, వెదురుబద్దయు బోలె విరిగి పోయె
నే లాగు విలిగెనో నీలకంధరు మహా ధనువు చెప్పుము నేను వినవలతును"[3]

అని కుతూహలమొగ రాముని తో సంభాషణ పెంచుటకు చూచు ను. తాను తెచ్చిన వైష్ణవ ధనువు నెక్కిడుమని, వానా 'కార్ముకవిభ వానేక క్రియా వైఖరులు చూతు' నని ముచ్చట పడినట్లే అడుగును. శివధనుర్భంగ విలాసము తాను చూడలేదు. ఇది యైన చూచి పోవలెనని అతని కోరిక కాబోలును! 'ఓయి శిశువ! ఓయి దుర్ధర్షుడా! వైష్ణవమిదియు రెండు జంటి విండ్లు' అనుచు పలుకు పర

1. వా.రా - 1-74-20.
2. వా.రా. 1-75-1,2 శ్లో॥
3. రా.క. బాల - ధనుస్సు - 418 పు॥

శుకాముని మాటలలో నున్నది క్రోధమా? వాత్సల్యమా?

అతడు ధనువు చరిత్రను చెప్పుచు తన వంశ చరిత్రను కూడ కలబోసి చెప్పును. కార్తవీర్యుని కథ మొదలిడుచు' నీ వాకథ చెప్పుమంచు వేని చెప్పెద' నని అనుమతి వేడును. రాముడు మంద హాసముతో అనుమతించును. ఈ కథ చెప్పుచు క్షత్రియ వంశ నిర్మూలనలో తన దోషమేమియు లేదన్నట్లు పల్కును తన నిర్దోషత్వమును నిరూపించుకొనుటకు వలె మాటాడును. రాముడతని లోకాద్భుత కర్మను ప్రశంసించి 'నీ కింత కోపంబు కలిగించు కారణంబుండె' అని అనునయించునట్లాడుట అతనికి తృప్తి!

రాముని పరశు రామ విజయమును సూక్ష్మ అప్పులమరి సించుచుండగా రాముడు అది పరశురాముని కరుణాప్రసార ముగనే వచించును. 'ద్వంద్వయుద్ధ మొడెవనని యడైనె? ఆ ముని నా ఖాతమున కెందులకో పెదిరినట్లు చూపె' నని పరశు రాముడే అధికునిగ నిలుపును. ఇది అవతార పురుషుడైన రాముని ప్రవర్తనా వైచిత్రి. రామ పరశు రాముల అనుబంధ మింత సుకుమారమైనదిగ చిత్రించుట అన్నే రామాయణము లందు అరుదైన లక్షణము.

12. అయోధ్యాకాండ లో ఋషులు:

12) భరద్వాజుడు:

"ఓయి రఘురామ! వచ్చితివా యిదోయి స్వాగతము కన్న తండ్రి సుస్వాగతమ్ము
వాజ శకోతము నీ తండ్రి వనికి నిన్ను నడుచు వార్తలు మేము విన్నాము కుఱ్ఱి!"[1]

ఇవి భరద్వాజుడు రామునికి స్వాగతమిడుచు పలికిన పలుకులలో ఆప్యాయతలు! ఆ ముని కి రాముడు కన్న తండ్రి. చిన్న కుఱ్ఱి. తాను భరద్వాజుని ఆశ్రమమున నుండిన అయోధ్యకు దగ్గర అగునని రాముడు బయలుదేరగా ఆ ముని కెంత బాధ! "నీవు వత్తువని మూన్నా ళ్ళనుండి ఎదురు చూచినంత సేపు పట్టలేదు. ఇది మీ కుటీరము. మీ యిష్టము. ఎంత వరకు వచ్చిన అంత వరకే యిందుండుడు."

---

1. కా.వ. అయోధ్యా - ప్రస్థాన - 490వ.

అని నిశ్చయ మొందినట్లు పలుకును. ఋషుల వ్యాదయమునే రాముని యిండ్లు కదా!

ఆ మునీ 'వనవాసగమన హేమాపన్నాసము తక్కిన' తక్కిన విషయములన్నియు ప్రసంగించును చిత్ర చిత్రములైన కథలు చెప్పును. వనవాస ప్రసక్తి అయోధ్యలోని బంధువులను జ్ఞప్తికి తెచ్చి వారి మనసులను కలత పెట్టునేమో యని ఆ మునీ పరివారించెను. ఇది అతని ప్రేమ. ఈ కథలు ఈ కథలు చెప్పి వారికా విషయము తలపునకు రాకుండ చూచెను. తనయుండి సెలవు తీసికొని ఏస జ్ఞానకే రాముని నుండి ఆ మునికి కనులు మరలవు. రాముడు కొంత దూరమేగి తిరిగి చూచిన ఇంకను అట్లే చూచుచున్న భరద్వాజుని సూచ్చి అతడు లక్ష్మణునితో-' తమ్ముడా! మునికి నేలా యింత ప్రేమంపు సంద్రముగా ఇంకను చూచుచుండె, మనమన్నన్ మెత్తగా నెంచెడిన' అనును. తానెంత చేసియు ఈ మునుల ఋణము తీర్చుకొన లేననును. ఇంద్రియ నిగ్రహము కల ఋషులుసైతము రామని విషయమున ఈ లోల్ల మనకు లీనసుటి చిత్రము!

భరతుడు అతనీ వద్దకు వచ్చినపుడు సోదరుని వనవాసహేమవసు తన తల్లిని సూచ్చి పరిచయ మొనర్చుకు, ఆ తల్లికి వనయుడైనంతులకు చిన్నతన పడును. అపుడు భరద్వాజుడు ఆ క్షణిక' సర్వదైవత ఋషిసంతాన కార్య సంఘాత సంధానకర్త్రీ యని ఆమెకి యథార్థ తత్త్వమును, రామకథా పరమార్థమును వివరించును. రామ సాన్నిధ్యమిత్తుము అది స్వల్పకాలమను భవించిన వారిలో ఇతడొకడు.

7.1.2 వాల్మీకి: వాల్మీకి సీతారాముల దొక విచిత్ర సన్నివేశము! తమను తామే పరిచయ మొనర్చుకొని సీతారామ లక్ష్మణులు వాల్మీకిని దర్శింతురు. అతడు కనులప్పులు విచ్చి రామునిచూచి ఆశ్చర్యకుండును. కూర్చుండు మనడు. స్వాగతమ్ము పలుకడు. అది వారికే ఆశ్చర్యమును. వెనుదిరిగి చూడ మరల వారినే చూచును కన్నుడును. వారు వెనుదిరిగి వచ్చి తమవన

వాసమున కనువగు ప్రాంతము చూపుమన నవ్వి, పర్ణశాల నిర్మా
ణమున కనువగు చోటును మౌనముగనే సూచించును. ఈ మౌనము
ఈ పరమాత్మను చూచిన అనిర్వచనీయమైన ఆనందానుభవ
ము యొక్క ముద్రయేమో!

జానకి తన పాదములకు నమస్కరించినపుడు మాతృము
ఖమె చిముకమునెత్తి కనులలో కొరుసుడులు తిరుగ పిల్లవేడి
నెదరు చూపులవంటి చూపులగల సీతను ఆ పాదలలనుండి చూ
చుచును. ఈ పిల్లవేడికి ఎరుగబోవు ఆపద కనుల మెదలి
వాల్మీకిలో కారుణ్యమట్లు నొర్పై చిందినదేమో! ఎంతమౌని
యయిన్నను ఈ సన్నివేశమును తట్టుకొనలేక పోయెనేమో!

4123 అత్రి - అనసూయ: 'జీయా నాయన! రాముచంద్ర
శిశువా! యో లక్ష్మణా! తల్లి సీతా! అత్రియను ముని ఒకడు
న్నెడని ఎన్నాళ్ళకు మీ యెదలకు తట్టినది!' అనుచు తనప్రేమ
ప్రవహింప చేసినాడు అత్రి మహాముని. విశ్వామిత్రునికి
వలెనే ఆ రాముడు తన కాల్యాకినంత పులకరించి పోవును.
కనులనుండి కాంతి వాహలు పొంగులై, కపోలములలో ఆర్ద్రతలు
చిందులై విరియును. ఆ సమాగమానందపు పొంగుల యెడము
చూచి శ్రీరామచంద్రుడు 'ఈయన యెవరో తెలియునా' అని సీత
నడుగును. 'మునికంటి చివరి తెలి వెన్నెలలు చూచిన కలువచెలి
కాడని తెలియుచునే యున్నదికదా' అని సీత బదులిడును.
అత్రి చంద్రుని అంశ. పరబ్రహ్మము నిండు వెలుగు. ఆ వెలుగు
లీ ముక్కలు మహర్షులు. ఇది సీత యెరుగని విషయమొకాదు
కదా!

ఆనందపు పొంగులు చల్లారిన పిమ్మట గుమ్మము వంక చూచి
అత్రి 'ఓసి! వృద్ధ తపస్వినీ! మిసల ప్రాత చుట్టాలు వచ్చిరి.
రమ్మని' అని పిలచును. సీతారామలక్ష్మణులు ఋషులకు 'ప్రాత
చుట్టాలు'. వేదములు ప్రాణిజాతులు. ఆ వేదమూర్తులు పాత
చుట్టములే కదా! అత్రితో ఆదిమునులు ఏకకాలమునం
దున్నవారు. వారి సంబంధ మంత ప్రాతది-అని చమత్కారము.

అత్రి వారిని చూచి అనసూయతో అనినాడు కదా! 'అమ్మా! ఎవరో యెఱుంగుదువే ఈ పసిదానిని. సీత సీతయే. ఈ ఇంద్ర నీల శకలాకృతి మైథిలు నట్లు వాడు. రారు రారంటివి. వచ్చిరి. ఇక సీత నెట్లు చూచుకొందువో!' సీత అనగా నాగేటి చాలు. సీత సీతమే అనగా ఆమె యజ్ఞ ధాత్రి సంభవ అని చెప్పుట. ఈ రాముడు ఇంద్రనీల శకలాకృతి. నీలము, మేఘము ఒక్క చాయ కలవి. ఆతడు ఆకాశ స్వరూపుడని, సీత ప్రథ్వీ తత్త్వమని ముని పలుకులలో ధ్వని. అవతార మూర్తులుగ వారు వచ్చు సమయ మాసన్నమైనదని ప్రతీక్షించు ముని వర్యులు ఈ దంపతులు. వారి రాక వీరి కొక పండుగ.

పతి వ్రతా ధర్మము, ముని తపము మూర్తి గొన్న వెలుగు అనసూయ. ఆమె నర్శింపుమని సీతతో చెప్పుమని అత్రి రామునితో అనును. అయోధ్యయందేమి, అడవియందేమి, లంక యందేమి ఈ పతి వ్రతల ఆశీస్సులు సీతా రాములకు రక్షా కవచములు. బాల కాండయందు అహల్యా రాముని అవతార దోష సంక్రమముగ సోకగ వలెనని ఆశీస్సులూసగసను. బాలకాండాంత మున అరుంధతి తన ఆశీస్సులను, అనురాగమును సీతపై కురిపించును. అటుల అవతార కార్య నిర్వహణకు బీజము పడినది. అరణ్య కాండలో అది ఫలిస్తు శమ కాబోవుచున్న ది. అందులకే అడవికేగు సీతమ్మకు అనసూయ ఆశీస్సులు.

రామునికి అహల్యా యందెట్లి చనవో సీతకు అన సూయ యందట్లి చనవు. చిన్న వయసున పతి వెంట వచ్చిన సీతను అనసూయ పొగడును. ఆమె రామ మూర్తి వంటి పురుషుడు లోకమునందు లేడని, అట్టి వాని ననుసరించుట వింత కాదని పతి భక్తిని ప్రదర్శించును. రామ సౌందర్యమును మెచ్చును. పతి వ్రతయగు అనసూయ ఆమె పతి భక్తికి మెచ్చి తన తపః పరికల్పితములగు మైపూత, గంధము, పూమాల ఇచ్చి వానిచలంకరించుకొని రమ్మని ముచ్చటపడును. నిదానించిన నీ పతికి నీవు అప్సరవలెనే కావలయుదువని

ఆశీస్సులిడును. ఆ సీతారాముల కళ్యాణ సన్నివేశమును సీత నోటనే విని ఆనందించును. ఆ ఘట్టమున శ్రీరాముని శౌర్యము సౌందర్యము సీత మాటలలో ధ్వనించినవి. తన పతిని తాను పొగడుకొన్నట్లున్నానని ఆమె అనసూయను క్షమింపుమని వేడగా 'పిల్లీ! క్షమించుటేలే! ఎల్లజగంబులేలు స్వామిని పతిగా గొందిన వెలదికి ఈ ఔల్లాసములుండుట తప్పా!' అని ముచ్చటించెనట. 'ప్రొద్దు పోయినది. నీవింక పోయి నీ పతిం గలసికొమ్ము' అని సీతను పంపును. సీతారాముల సంసారము చూచుటకు,

కళ్యాణ ఘట్టము వినుట ఆ వృద్ధ తపస్వినికి మురిపము. వానాళ్ళించిన సత్ఫలములామె కివ్వివేవనలించగా అనసూయ సీతపై ప్రేమ చూపును.

సీతారాములు రావణ వధానంతరము అయోధ్యకేగుచు మరల అత్రి ఆశ్రమము దర్శింతురు. అప్పుడు సీత రావణుని యింటనున్నందుకు రాముడు తనను 'జుగుప్సావాడు' లాడెనని చెప్పికొని బాధపడును. అనసూయ రాముని కోపముగ చూచి వెనుదిరుగును. రాముని కదిచూచి భయమై సీతతో ఇట్లనును. 'ఈమెతో చెప్పినట్లు ఋషిపత్ని అరుంధతితో చెప్పకుము. ఈమె కోపముగ చూచి వదలినది. ఆమె యైన పిడుగువంటి ఏ మాటలనునో!' అని భయపడును. బాలకాండమున సీతను తన విరాగముతో బాధించిన రాముని అరుంధతి మందలించినట్లు కవి ప్రాసెనుకదా! ఆ స్మరణచే రాముని కిభయమా!

సీతారాముల దాంపత్యము లేని అపశ్రుతులకు ఋషిపత్నుల బాధను ఇట్లు రమణీయముగ చిత్రించుట కల్పవృక్ష విశేషము.

13. అరణ్య కాండలో ఋషులు:

అరణ్యకాండ జ్ఞానకాండ. జ్ఞాన మార్గము నను సరించి నిత్యము వేదాంత చర్చలలో మునిగియుండు మీ ఋషులు సీతారాముల రాకతో నివృత్తి కంటే ప్రవృత్తి మార్గమునందే ఆసక్తులగుదురు. సీతారాముల శృంగారలీలా

స్మరణమే వారికిపుడు బ్రహ్మానంద సంధాయకమైనది. ఆ స్మృతులు యజ్ఞకార్యానుష్ఠాన సమయమున కూడ పరవశింప చేయుచుండ, ఆనందైక ఘండాకృతులు, మందహాసవదనులు, శుద్ధాత్ములునై ఆ ఋషులు, ఋషిపత్నులు సంచరింతురు. అట్టి ఆనందమునిండిన ఆశ్రమమండలము ఏదిన్నీ సకాదికుల్ "వైకుంఠైక దేశంబై, సత్యలోక ఘండంబై' మొప్పినదట. ఇది ఆ ఆశ్రమ ఋషుల భాగ్యవిశేషము.

ఈ కాండలో ప్రధానముగ ప్రసక్తులైన ఋషులు శరభంగ, సుతీక్ష్ణ, అగస్త్యులు.

131. శరభంగుడు: ఇంద్రుడే తన కొరకు రాగా అతనిని పంపివేసి రామవర్ణనమును ప్రతీక్షించిన ఋషి శరభంగుడు. రాముడు మానవుడన్న మాటకూడ మరచి 'సురపతి లోనే వర్ణనము చేసికొని పొమ్మంటిని' అని తన్నే యముతో పలికిన అవస్థ శరభంగునిది. రాముని చూచుటతో తన వాంఛ పరిపూర్ణమై, తన దేవతాస్థాన పర్యంతము రాము నినిలువగోరి ఆయన మోహనరూపమును గాంచుచు ఆ సన్నిధిలోనే అగ్ని సమాధిలో తన తనువు చాలించిన ఉత్తమ లోకములకేగిన జ్ఞాని ఈ ఋషి.

132. సుతీక్ష్ణుడు: శ్రీరామ సుతీక్ష్ణులది స్నిగ్ధమైన శుద్ధమైన అనుబంధము. అన్ని ఆశ్రమములలో సుతీక్ష్ణునిఆశ్ర మమందువలె తనకెన్నటను శాంతి లభింపలేదని రాము డనును. రాముడు ఆశ్రమము వీడి పోవుచుండ 'పోయి వత్తువా!' అని ఏదో పలుకుచుకొనుచు, 'సరే!' అనుచు మరల ఎప్పుడు వత్తు' వనుచు, 'జ్ఞాపకముందునా' అనుచు జాలు చేయుచు రాముని నటి నిలుపుటకు యత్నించును సుతీక్ష్ణుడు. ఇది మునులకు రామునిపై గల వాత్సల్యమొకవిధమైన భగవత్సన్నిధిని వీడలేని భక్తుల ఆవేదన! దశవర్షములు వివిధ ఆశ్రమములు దర్శించి మరల నీతో

రామలక్ష్మణులు సుతీక్ష్ణుని కడకే వచ్చిరి. వారిని ఆ ఋషి మనమట్లు తిప్పుక వచ్చినదట. రాముడు, సుతీక్ష్ణుడు పది పేళ్ళ నాటి కథలన్నియు మరల మరల చెప్పి కొందురు.[1]

ఈ కాండమున శరభంగుడు, సుతీక్ష్ణుడు తమ తపఃఫలములను ఈ స్వామి కర్పించుటకే తమ తనువులు నిలిపి యుంచిన జ్ఞానభక్తులు. వారు తమ తపోలోకములు రామునికి సమర్పింతురు. రాముడు దానిని పరిహరించును. అనాయాసమైన ఫలమును తానంగీకరింపనేరను. ఋషుల వద్దనున్న ధనములు వారి తపస్సులే. తమకు అత్యంత ఆప్తుడైన వాడు ఇంటికి వచ్చినపుడు తమ వద్దనున్న అమూల్య వస్తువులు సమర్పించుట గృహస్థు అవిధిగా చేయు సత్కారము. ఇది వారి ఆత్మీయత, అనురాగము - ఇది లౌకికార్థము. కర్మఫలములను భగవదర్పితమొనర్చి ఫలాకాంక్షారహితమై తమయోగమును సిద్ధింపచేయ దలచుట ఇందలి అలౌకికార్థము. కాని ఋషులీ విషయము బయటపడనీయరు. వారు రాముని కంటె పెద్దపీట వేయుటకు అతని ధర్మారంభమునే కారణమన్నట్లు పేల్కొందురు. రాముడును వారి ఆంతర్యమును గ్రహించియు గ్రహింపనట్లుండును. ఇది కల్పవృక్షమందరి గడుసు పోకడ.

ఋష్యాశ్రమములందంతట ఋషులకు, రామునికి గల ఆర్ద్రమైన అనుభూతుల లోని రహస్యమును విశ్వనాథ నేతముఖమున చమత్కారముగ సూచన చేయును. 'ఈ రాముడు శూర్పణఖన్నలలో మానోన్మాదుడో యేమో! ఏడవ మహా ప్రాకారమును కలిగి ఇట్లు రాజవంశమున జన్మించినట్టున్నాడు' అని విస్మారనేత్రములతో వారిని విలోకించునట్లనే.

కావ్య పరముగ శాంతరస నాయకుడుగ

---

1. అగస్త్యుని సూక్ష్మ పూర్వీకరణమున చర్చింపబడుటచే ఆ పాత్ర సూక్ష్మ ఇట ప్రస్తావింప లేదు.

రాముడు మునుల సన్నిధిలో రమించుట ఆతని స్వభావ జీవ లక్షణము. తత్త్వ పరముగ ఆత్మారమణుడు. జ్ఞానకి ఘన కావ్య పరముగ ఉత్ప్రేక్ష. తత్త్వ పరముగ సత్యము. రాముడు ఆది మునీ. మునులకు మునీ.

4.1.33 శబరి : రామాయణమున శబరిది ఒక విశిష్ట స్థానము. వాల్మీకి అరణ్య కాండాంతమున 74 వసర్గలలో 35 శ్లోకములలో శబరి రామభక్తిని, మోక్ష ప్రాప్తిని చెప్పెను. వాల్మీకి చిత్రణలో ఆమె ఆచారాల అనుగమాను పడసి వారి వలనవే రాముని గూర్చి, అతని ఆగమనమును గూర్చి తెలిసికొని వనువు, మనసు పరిపక్వము కాగా, కేవలము రామాగమనమునకై ప్రతీక్షించును ఆతడు వచ్చినంత తన సేవలందించి శరీర మోక్షణము చేసి స్వర్గ ప్రాప్తి నందిన జ్ఞాని యైన భక్తురాలు. ఆమె ఒక యోగిని. ఆత్మజ్ఞాన సంపన్నే. రాముడు ఆమెను యోగినిగనే కాంచి కైవల్య మొసగును. వారిరువురిది భగవంతునికి, జ్ఞానియగు భక్తునికి గల సంబంధము. వాల్మీకి శబరిని గూర్చి 'విజ్ఞానే లామే నిత్యమబహిష్కృతామ్' అని ఆత్మజ్ఞాన సంపన్నగనే పేర్కొనెను. తెలుగు రామాయణములలో భాస్కర రామాయణము వాల్మీకినే అనుసరించెను. రంగనాథ రామాయణమున శబరిలో భక్తి పారవశ్యము, రాముని పట్ల ఆత్మీయత, వాత్సల్యము కొంత విశేషముగ కన్పట్టును.

తెలుగున అన్ని రామాయణములకన్న విశ్వనాథ కల్పవృక్షమున శబరి రాముల అనుబంధము విలక్షణము. వారి బంధము ఆత్మ పరమాత్మల అనుబంధముగ చిత్రించుట ఇందలి విలక్షణత. పంపాసరోవరము మతంగ మౌని మహిమచే ప్రభావితము. ఈ సరోవర పశ్చిమ తీరమున నున్నది శబరి ఆశ్రమము. ఆమె మునిచే రాముని కొరకే ఉండి నిలుపబడినది. శబరి ఆశ్రమము సమీపించియుండగనే సేవావిరహ స్థితిలోనున్న రాముని మనసున సేవావియోగ బాధలోని భారము

పగ్గి, కనులలో కోమల భావరేఖ తోచును.

ఆ రెండు సుకములు 'రామ! రామ' అని పలుకుట- ఒక నవీన తరంగము' 'పంపా తరంగిణీ తట వాంఛిత నవ సరుచిరావతి పుష్ప ము' వేచుట జరిగెనని కవి వర్ణన. "అన్ని కథల తీరు వేరు. శబరి కథ తీరు వేరు. --- --- ఆగాని తీరే వేరు. --- వాంఛిత యన్నది స్త్రీలింగము సమసార్థము. అనగా సిద్ధురాలైన శబరి యన్నట్లు నున్నదని తాత్పర్యము." [1] వాంఛ అను పదము యోగి విశేషము ను సూచించును. 'పరమ హంస' 'పరమ హంస పరివ్రాజకాచార్య' మున్నగు పదములలో హంస అనగా యోగి. ఆత్మ స్వరూపము. ఇది శబరి సాత్త్వికి భక్తికి సూచకమైన పదము.

ఆ పిమ్మట మన్మథ ప్రసక్తి వచ్చెను. మెడలో తులసి పేరులు, మేన విభూతి ధరించి తన చెలుకు వింటి మొదను తమ్మి పూవు సా ధించి క్ష్మా సుతా విరహాజడుడైన శ్రీరాముని మీద విడచినాడట మన్మథుడు. ఇట్లు మన్మథుడు శృంగారమునకు, అతని వేషము భక్తి భావమునకు ప్రతీకగానున్నది. అతని బాణము 'సడలు రేకుల తమ్మి పూవు'. వృద్ధురాలు శబరి ఈ మాటులలో ధ్వనించును. వృద్ధురాలు భక్తికేగాని శృంగారము రసానుకూల కాదు. ఈ వర్ణనను బట్టి శబరితో శృంగార సంభాషణలవలె, సంబోధనలవలె కవిప్రయుక్తమైన వన్నియు భక్తి సూచకములే అని విశ్వనాథ సూచన.

'తెలి తమ్మి పూవు బాణము వలెనై
ఆత్మ లోన బడి నట్లయెనో
వలి మేని ప్రేమనను ముడుతల
శబరిని, జూచు కొలది తారాడు మదిన్' [2] అని సౌమిత్రి తో రాముడనును. 'తెలి తమ్మి పూవు' అనుట సాత్త్వికి వక్ష్య 'ఆత్మ లోన' అనుట భక్తి వైకాస్య భావములకు సూచకములు. మన్మథుడనగా మనసును మథించు వాడు. కాని ఇట్లు జరిగిన శకలవ రము మనసునకాదు, ఆత్మయందు. పరమాత్మ తన కొరకు ఆరాట పడు జీవుని చూడ వలెనన్న తపన వలె ఇది కనిపించును.

---

1. 'రామాయణ కల్ప వృక్షము- అరణ్య కాండము'- శ్రీ భూషిపాళ శ్రీరాము మూర్తి- "విశ్వనాథ శారద" నుండి పుట- 16.
2. అరణ్య- శబరి - 334 పు

రంగు రంగుల పూలను, పళ్ళను మెట్టి పళ్ళకంలో పేర్చి శిర
మున నిడుకొని వచ్చు శబరి 'చుట్టుపుదదాక ఎండిన చెట్టు కొమ్మో'
శేఖరమ్మున యందు పుష్పించినట్లు' న్న దని కవి పోల్చును. తన జీవి
తమంతయు తపించి తపసు ఫలవంతమై పరమాత్మను దర్శించు
బకు వచ్చిన తపస్వినీ శబరి ఈ ఉపమానమును ధ్వనించును.
ఆమె కనులలో భగవంతుని చూచిన భక్తురాలిలో సాత్త్వికభావ
వ్యక్తీకరణముల వలె కన్నీరు! ఆ నీటిలో స్వామి తన ప్రతిబిం
బమును చూచి కొని 'దారవిరహాబాధ మెల్ల విడచెను. శబరి
కనులు తేరుకొనెను- అని కవి వర్ణించును. 'మమైవాంశో జీవ
లోకః జీవభూత స్సనాతనః' అనునట్లు జీవేశ్వరుల బింబ ప్రతి
బింబ భావమిట శబరి రాముల పరస్పర వీక్షణములతో సూచిం.
భగవంతుని చూచిన ఆ తన్మయ స్థితిలో ఆమె వాను చెప్పిన
ఫలములను కానుకగ నిచ్చుటయు మరచినది. ఆ రూప దర్శన
మున మోహములో, ఆనందములో మునిగినది. 'ఆకాశంబును,
సముద్రమును, వనములను' చూచినట్లున్నిచట ఆమెకు రాముని
చూచుట. సర్వభూత మయుడగు పరమాత్మనే ఆమె రామునిలో
దర్శించినది. ఇది ఒక జ్ఞాన ప్రపూర్ణమైన మనసుకు లభించెడి
దర్శనము. కాని శృంగారికి లభించెడిది కాదు. స్వామి ఆమె
స్థితి నెరిగి యేమో ఆ పూలను తానే చల్లు కొనును.

శబరి రాముల సంభాషణ వివాహ్యములతో కూడి
యుండును. ఆనందమునుండి తేరుకొన్న శబరి తనభక్తినంకోచిం
చుచు పండ్లను ఆరగింపు మనగా రాముడు తాను శుచిమైన పిమ్మ
టఫుజింతు మనును. 'నిత్య పవిత్ర మూర్తి వసదీకు స్నానాదులేమి?
అని ఆమె పల్కును. 'సతతమువు నైనందున నేను వచ్చితిని. లోలా
మనస్కా! ఇవి నేను తెచ్చినవి కావు. నీవు మావద్దకు వచ్చుట
క్రొత్తయు కాదు! అనును. ఆత్మనా తమకుగల పరిచయ మీనాటిది
కాదు. ఈ నాటిది కాదు. దేశకాలాతీతమైన ఆత్మీయతి అది.
'అగస్త్యాది మహర్షుల వనముల ఫలములు ఈరుచి కావు ప్రాణనాథ'
అని శబరి అనును. అనగా వారి భక్తి తత్త్వము వేరు. తన భక్తి
తత్త్వము వేరు. ప్రాణములనే ముడుపు కట్టిన భక్తి తనది. ఆ
మొట్టి ఆయన వచ్చినంతనే చెల్లించును. అనగా ఈ వేకాంతాన్ని
ము చేయును. ఇది శబరి భక్తి.

శ్రీరాము డామెతో 'నీ యాడే మిటి? నా యాడే మిటి? నీదు మేను భుజములే నిర్మోకము. నా శరీరము సంతాన ప్రశాఖాసదృశము. నన్ను ప్రాణనాథా! చిత్తజన్మా! అను సంబోధన లేమి! నా మనసు కూడ నీపై అట్లే యున్నది. ఓకాంతా విరహార్తుడనైన నాకు నీ విట్లు వలచుట ఘాసన్నదే' అనును. సంతాన ప్రశాఖ అనుటలో కల్పవృక్ష సూచిత మయున్నది. తనకును సీతా విరహాబాధ ఆమెను చూచిన ఉపశమించినదట. అనగా సీతా వియోగము ఆత్మశక్తి వియోగము. ఈ వియోగములో జీవన్మృతుడైన రాముడు శబరిని చూచినప్పుడు ఆయనకు పోయిన ఆత్మశక్తి చేకూరినట్లనది.

శబరి 'సతనువు' 'లీలామనోజ' 'ప్రాణనాథ' అని సంబోధించిన క్రమములో చాల్పైక్యమైన అర్థవిభిడి యున్నదని, ఇవి శృంగార సంబోధనలు కావని శ్రీ S.T.V. రాజగోపాలాచార్యులు గారి సమన్వయమిట్లు అను సంశ్లేషయము.[1]

" 'స ఏషా ఆత్మా వాఙ్మయ: । ప్రాణమయో మనోమయ:' అని శ్రుతిపాధికాత్మలక్షణము. దీనిని బట్టి ఆత్మకు ఉపాధివాక్కు (శరీరము), ప్రాణము, మనస్సు. కావుననే విశ్వనాథ స ఏషా ఆత్మా వాఙ్మయ: ' అను దానికి 'సతనువు' అనియు, 'ప్రాణమయ:' అను దానికి 'ప్రాణనాథా!' 'ప్రాణనాయకా' అనియు, 'మనోమయ:' అను దానికి 'లీలామనోజ! చిత్తజన్మ!' వంటి సంబోధనలలో సుఖ దుఃఖస్థమును శబరిచే పలికించి రాముని చేత అట్లనే యున్నదని పించినాడు. ... పరిశ్లిష్టమైన ఈ వాఙ్మన: ప్రాణాత్మల సంయోగ దుఃఖస్థ తత్త్వమును శబరి రాముల ప్రసంగమున విశ్వనాథ చిత్రముగ నిక్షిప్తము కావించెను."[1]

<u>శబరి - ఫలసమర్పణము:</u> శబరి వాను రుచి చూచి తెచ్చిన ఫలములను స్వామికి శంకేతముగ సమర్పించుట, రాముడు సిత్రముగ మాటలాడుచు ఆ ఫలముల నారగించుట విశ్వనాథ వర్ణించును. ఒక్కొక్క ఫలము శబరి తపసులగని ఒక్కొక్కదశకు

---

1. 'విశ్వనాథ శబరి'- శ్రీ S.T.V. రాజగోపాలాచార్యులు- పుట- 18.

చిమ్మెముగ పల్కెను 'ఇది పతిగా నీవు నన్నే వరించి ప్రవేశించి నావిన్నవ నయన లావణ్యములు చూచిన దాని ఫలము' అనుచు రాముడు వాని వారించును. శబరి నేత్రాంభోజములలో 'అతను విధాతృలు ఫలించిరా' యనునట్లు ఆమె తృప్తి పడును. స్త్రీ రామ చిత్ర ప్రసంగములలో అంతరార్థము ఆమె వెచ్చిన ఫలములు ఆమె చిరకాల తపః ఫలమని. కర్మను ఆచరింపవలసినది, అనుభవింప వలసినది జీవుడు. వాని ఫలములను అర్పింప వలసినది భగవంతునికి. శబరి తాను కూచి చూచి వెచ్చిన ఫలములు సమర్పించుట తన కర్మ ఫలములను అనుభవించుటయే రామచంద్రున శరణాగతి చేసిన వనుట. 'కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన' అని భగవద్గీత. భగవంతుడు ఆమె భక్తి పరిపాకమును మెచ్చెనను టయే వానిని ఊహించుట. ఆమె కనులలో 'అతను విధాతృలు' ఫలించిరనగా రాముడు తనను గ్రహించినందులకు ఆమె పొందిన ఆనందము అతను - అనగా శరీర సంబంధమైనది కాదని, విధాత శబ్దముచే తత్త్వ సంబంధమైనదని సూచించుటకే అని విమర్శకుల విశ్లేషణ.[1] ఆమె కనులలో ఆ బ్రహ్మానందానుభవము వ్యక్తమైనది.

ఆ పిమ్మట శబరి పల్కిన మాటలన్నియు ఆ ఆనందము నుండి చిమ్ముకొని వచ్చినవే. నీ తల ముగ్గుబట్టువలెనైన దేమని రాముడనగా 'నీ అమ్మ వాకిట రంగవల్లి తీర్చులట' కని 'నీ ఆయువు ఎండి ఏనైనదేమనగా 'నిన్నే రామునిచే వడిపింపి దీనిని దివ్యంగా వెలిగింపు' మనుట మని పల్కులలో శబరి ఆత్మ సమర్పణము స్పష్టపడును. ఇందులకే రాము డామెలో 'నీ మాటలు జీవా చేసిన నిఖర దివ్యార్థమువై తోచును. అవి సామాన్యార్థములు కావు' అనును.

శబరి భక్తి - వైష్ణవ మార్గము: శబరి తన ఆచార్యుని అనుగ్రహము ద్వారా రాముని దర్శన భాగ్యము పడసిన వైష్ణవ భక్తురాలు. అంతటి భగవంతుడే సాక్షాత్కరించి ఆమెను మెచ్చెను, స్వర్గమున తన సరువు సేవకై ఆమె త్వరపడి

1. విశ్వనాథ శబరి - S.T.V. కాజసిపాలాచార్యులు - పుట-21.

నట్లు విశ్వనాథ చిత్రించును. 'జలధికి గౌతమి మీద ఎంతప్రేమ
యో శబరి మీద కూడ అంతే ప్రేమ. కాని శబరి గోదావరి వెనుక
దాగి కానియే సముద్రుని పొందును' అని శబరి అనుటలో ఆచా
ర్యుని అనుగ్రహమున భగవంతుని చేరు వైష్ణవ భక్తిమార్గము
ధ్వని. ఆమెకు భగవంతుడెంత ఆరాధ్యుడో గురువును అట్లే.
'ఆ మెఱయన్ మునీశ్వరుండో మెఱయన్ రఘూత్తముం
డా మెఱయన్ రఘూత్తముం డో మెఱయన్ మునీంద్రుడున్' 1
అను శబరి మాటలలో ఆ ఆరాధనయే వ్యక్తమైనది.

అగ్ని ప్రవేశము చేయుచోట శబరి స్మృతియింతయు
జ్ఞాన భక్తి నిరూపకము. రాముని వేదవేద్యునిగ, త్రయీశిఖా
వేద్యగ, మానోంద్ర యోగిసంపన్నిరూపితమూర్తిగ స్తుతించును.
ఆ యోగినీ రూప 'దేవతారూప' యై శ్లోకమునకేగును.

ఇట్లు శబరి భక్తివిచిత్రము, విలక్షణమైన పద్ధతిలో
విశ్వనాథ చిత్రించిరి. 'మునిరాజు ఆశ్రమస్థలమెంతవిని
తమో శబరి సేవ అంతకంటె చిత్ర'మని లక్ష్మణుడనును.
రాముడును ఆమెయొక్కస్థలము తనకు చిత్రమై తోచునని సాధు
వులైన వృద్ధుల చూచిన తన మనసట్లగునని, ఆ యోగినినిసి
తనే మరచిపి నని లక్ష్మణునితో అనును. ఇదిలోకముగ
సామాన్య మానవుని వలె రాముడనిన మాట. పరమార్థమున
పరమాత్మకు ఆత్మ సమర్పణము చేసి కానుటలో శబరి పొం
దిన ఆనందము, అట్టి భక్తుల సన్నిధిలో భగవంతుని
ఆనందము ధ్వనించును. శ్రీరాముడు అనేక సందర్శనము
లందు శబరి తన కాత్మ తృప్తి నిమ్మనని వేరొనుచుండుట
కల్పవృక్షమున కవ్వట్టును. ఆ మాటలలో ఆమె తనప్రతి
బింబమని చెప్పుటయే వ్యంగ్యము.

పైన చెప్పిన ఋషులందరును శ్రీరాముని
కి ప్రత్యక్ష సేవలందించిన వారు కాగా మతంగ మక్కొ
డాను ఔచిత్యముగ లేకున్నను తన మహిమచే పంపా
సరోవర వాతావరణమును మహిమాన్వితమొనర్చి సీతా

1. అరణ్య- శబరి- 375పు

విశ్వామిత్రుడు శ్రీరాముని మనసున కుమారుని, ధైర్యమును కలిగించి పరీక్షసేవలందించెను. కిష్కింధలో కూడ ఋషి ప్రసక్తి విశ్వనాథ చేయును. రాముడి ప్రాంతములందు సంచరించునని యెరిగి ఆ మునులు మలుచుగనే వానినట్లు మనోహారముగ వేర్చి యుంటిరను ఊహయే మధురము. సంపాతి కథలో ప్రసక్తమైన నిశాచర ముని తోడ రామ కథలో తన పాత్రను నిర్వహించిన వాడే. అతడు సంపాతిని రామకార్యార్థమట నిలువవలెనని నియమించిన వాడు. సుందర కాండ యందు ప్రధాన ఋషి వీరుడు. అతడు సీతారాముల అద్వైత పరబ్రహ్మ తత్త్వమును యోగముచే ఉపాసనచే ఎరిగిన వాడు. ఎరుక పరిచిన వాడు. అతని అన్వేషణలో 'శచీపురందర ఋషి' ఆకాశగమనము చేయును అతనిని వెన్నంటి సహకరించును, అతని భావములను ప్రచోదించి కార్యసాధనమునకు సహకరించినట్లు విశ్వనాథ చిత్రించిరి. యుద్ధ కాండ యందు అగస్త్యుడిది ప్రధాన పాత్ర. ఆదిత్యహృదయమును యుద్ధ భూమిలో రాముని కుపదేశించి పఠింపచేసి ఆ తేజమును ప్రసరింపచేసి రావణ వధలో ప్రధాన పాత్ర నిర్వహించిన ఋషి ఇతడు.

ఇట్లు కల్పవృక్షమందలి ఋషులందరు 'పౌరాణికోపేత సూక్ష్మేతర కథాంశులు.' రామునిపై తమ అపార ప్రేమ వాత్సల్యములు కురిపించి ఆ మధుర దర్శనమున పులకించుచుండగా, తమకర్తవ్య నిర్వాణులై జగన్మాతృకై మెలగి రామకథకు రమ్య నేపథ్యము సంతరించిన వారు.

అయోధ్యావాసులు

42. అయోధ్యా వాసులు

అయోధ్యలో అవని పతికి వేకవేక కలిగిన తపు రూపపు చిడ్డ రాముడు. దశరథ కౌసల్యలు రాముడే సర్వస్వముగ భావించిన వారు. సుమిత్ర రామ తత్త్వజ్ఞ. కైక అవతార ధర్మ నిర్వాణ సహాకారిణి.

'తమ్ములు రామచంద్రునకు తమ్ములు మూఁడయేలింగి చేయఁగా' 'చిన తమ్ముఁడు సన్మతి -- కేను చిత్తమ్మున వాని కొక్కదైవముగా కని పింతు నెంతయున్' అని విశ్వనాథ స్వానుభవమున చెప్పిన ఆత్మీయమైన అనుబంధము లక్ష్మణ భరత శత్రుఘ్నులకు రాముని పట్ల సహోదర భావములో ప్రత్యక్షమున ప్రతిఫలించినది.

అయోధ్య ప్రజలందరికీ ఆ రాముని దర్శనము అపురూపము. రామ విరహమును భరింపలేక అయోధ్యను వదలి అడవి దారి పట్టిన గాఢమైన అనుభూతి వారిది.

అందరు పుర ప్రజలలో రాముని ద్వేషించిన వ్యక్తి మంథర ఒక్కతియే నేమో! బాల్యము నుండి పరిహాసమాడిన రాముని పై కోపము పెంచుకొన్న పాత్రగ, ఆ కోపమే రాముని వన మున కంపుమని కైకను ప్రబోధించుటకు తోడ్పడిన సట్లుగ విశ్వనాథ చిత్రణ.

దేవయుగము నాటి నుండి ఇక్ష్వాకుల రథ సోద కుడుగ, అంతరంగిక విషయములందు ఆప్తుడుగ, ఆత్మీయు డుగ మెలసు సుమంత్రుడు రామావతరణ రహస్యమెరిగిన అయోధ్య ప్రజలలో మొట్టమొదట చెప్పబడిన వాడు.

సుమంత్రుడు రామ సామాచర్యములే ఉత్తమసం స్కార మలవడి రాముని సన్నిధులలో, సేవలలో తరించినవాడు. వీరందరికి రామునితో గల అనుబంధములను విశ్వనాథ దర్శింప చేసిన వైఖరులు పరిశీలింతము.

6.2. దశరథుడు :

"పన్నింపు పొగలచే మిన్నేమేదిన వైల్ల భావ మాకల్ప కోభా నిధాన
మైనట్టి యజమానుఁ డాయన రఘువుల తలమానికంబైన దశరథుండు
పరమ చాతుర్వర్ణ్య పరిపాలనా కార్య సాధు చిక్కణ పరిష్కర్త వైవతి
వాను ద్వేషింపఁడు తన్ను ద్వేషింపడు జగము మన్నింప ప్రసన్నమూర్తి
అమృత రసభావ పర్యాప్తి నందినాఁడు దశరథావనీపతి యయోధ్యా
ప్రభుండు"[1]

వేద వేద్యుడగు పరమ పురుషుడు తనకు ఆత్మజుడుగ అవతరించుటకు దశరథునిలోని అర్హతలెట్టివిగ విశ్వనాథ చెప్పును. 'యజ్ఞో వై విష్ణుః' - విష్ణువు యజ్ఞ స్వరూపుడు. యజ్ఞ ప్రియుడు. అట్టి యజమానుడట్టి యజ్ఞపు పొగలచే మిన్నులో వైల్లను నిండించిన వాడు. 'చాతుర్వర్ణ్యం మయా సృష్టం'[2] అను పరమాత్మ ప్రతిజ్ఞకనుకూలమైన ధర్మమును నిర్వర్తించువాడు. 'అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ'[3] అను సూక్తికి లక్ష్యభూతమైన సత్త్వమూర్తి. 'రసోవై సః' అను పరమాత్మను అందుకొనుటకు తగిన అద్భుత రస భావ పర్యాప్తి గలవాడు. అతడు రామ పట్టాభిషేకమందు అనుభవించిన ఆనందము మానుషానందము కన్న గరిష్ఠ పరిధి. సీతారాముల వివాహానందమును గూర్చి తెల్పుచు విశ్వనాథ -

'ఆ వివాహ నంద మదియు నకామ వాతుండయి చను శ్రోత్రి
యుండు దనర[4]

శ్రుతితో మొదలు పెట్టి --'

అనుచు వర్ణించును. తైత్తిరీయోపనిషత్ ఆనంద వల్లి అనువాకములోని చేసిన ఆనంద మీమాంసలో యజ్ఞికుడు, శ్రోత్రియుడు, బ్రహ్మిష్ఠుడు, అకామహతుడు, సర్వభూమికిని చక్రవర్తియగు వాడు పొందు ఆనందము మానుషానందమని చెప్పబడినది. దశరథుడు రామ జననమున పొందినది ఇట్టి ఆనందము. వసిష్ఠాదులది బ్రహ్మానందము.

---

1. రా. క. కిష్కింధ - నూపుర - 97 పు.
2. భగవద్గీత - జ్ఞానయోగము - 13 శ్లో.
3. " - భక్తియోగము - 13 శ్లో.
4. రా. క. బాల - కళ్యాణ - 93 పు.

"రామన వెల్ల ప్రోవు మునిరాజుకడన్ పలికిన్నిదివ్వో" అని విశ్వా
మిత్ర వర్ణించుట యందును ఋషికి, రాజునకు గల అంతరమిట్లే
సూచితమైనది.

ఇక్ష్వాకు ధరణి పతులందరిలో దశరథుని వైశిష్ట్యము
ఆ పరంధాముని తన తనయునిగా బడయగల్గుట. ఇది అతనికి
అఖిలలోకాతిశయమైన భాగ్యము. ఈ భాగ్యముచే అతడు దేవ
తలకు తండ్రియగు కశ్యపునితో సమానుడయ్యెను. దశరథుని
ఈ అదృష్టమునకు బ్రహ్మయే పొంగిపోయెనట. సర్వసృష్టి సత
జీవులు బ్రహ్మకు శిశువులు. ఆ బ్రహ్మ విష్ణువునకు శిశువు. ఆవిష్ణువు
దశరథునికి శిశువు. ఆయన అదృష్టమేమన వలయును! తన
తండ్రికి తండ్రియైన దశరథునికి బ్రహ్మ నమస్కరించెనట.[1]

అట్టి అపురూప సంతానమును పడసిన దశరథుని
అనుభూతి యెట్టిది? రాముడు పుట్టిన నాటి నుండి దశరథుని బ్రతు
కంతయు రామమయమై పోయెను.

"రాముడు నాకు ప్రాణమగు రాముడు నాకు జపంబు ధ్యానమున్
రాముడె యెల్ల నా బ్రతుకు రాముఁడు నన్నును గన్నతండ్రియా
రాము వినా నిమేషమవురా మనజాలను -- "[2]

అన్నించగా అతడు రాముడే తన సర్వస్వమోగా
మనెను. అతనికి అన్నపానములు పట్టవు. జపతపములు పట్టవు.
రామసన్నిధియే చాలును.

వాను ప్రజలకు రాజు. తన ఎడదలో కొలు
శ్రీరాముచంద్రుడు. యజ్ఞసంకల్పము నాటినుండి తన ఎదలోని
సంతానమ్ము దివిలోని నెలరాజు ఒకటిగ రాజునకు తోచు
చుండురు. పసినిసుగైన రాముని చూచి, మింట ఆ చంద్రునిచూచి
నెరవుర కాంతి విశేషములు తెలియక తికమకపడును. ఇరు
దులకే సామో- నామకరణవేళ 'రామ' అని
వాసి వశిష్ఠుడు 'చంద్ర' డని అనులోపలనే తానే 'చం
ద్రుడు' అని నియ్యెములో వాసి నాడుట దశరథుడు. ఆ
రామ కుటుంబము నందంతట చల్లని వెన్నెలలు కురియు

---

1. రా. క. బాల- - అవతార- 100పు.
2. రా. క. బాల- అవతార- 33పు.

చంద్రుడు పసిరాముడు.

ఆ పసినిసుసు ఆబగా పాలుత్రావువేళ అతని సళ్ళము లిని చిరు నవ్వుల కదలికలు చూసి దశరథుని ముఖమున సం తోషము తాండవించును. ఆ తనయుని జననమునాటి నుండి అతడు కౌసల్య అంతఃపురమే వీడడు. అతనికే మిగిలిన మువ్వగోకెత్త, రాము డొక్కడు బకెత్త. 'నా తండ్రి! రామచం ద్రా! నన్ను గన్నట్టి బంగారు తండ్రి! నా ప్రాణపదమ! రావయ్య నాతండ్రి -' అనుచు పరవశముతో రాముని పిలచును. 'శ్రీరామ చంద్రుని వదలి కౌసల్య యుండలేదు. శ్రీరామ భద్రుని వదలి కైకేయి యుండలేదు. శ్రీరఘుకులరత్నమ్ము వదలి లక్ష్మణుఁడుండడు. రామలక్ష్మణులన్న స్థలములనే సుమిత్రాదేవి యుండును.'[1] దశరథుని కుటుంబమంతయు రాముడే సర్వస్వముగ మసలినది.

విశ్వామిత్రుడు రామలక్ష్మణులను తనవెంట పంపుమనగా 'పసివాడే పసివాడు రాఘవుడు నాప్రాణము లీ ప్రాణి' మని, 'ప్రమకంతయు వాని కన్నీరు పొమ్మలిచ్చిన బాసి నిమిషమైన నిలువ జాల' నని పలుకు దశరథుని మాటలు అతని ప్రేమ గాఢతకు నిదర్శనములు. ఈ రాముడు అసుర సం హార సమర్థుడని విశ్వామిత్రు డెరుగును. కాని దశరథుని కతడు 'పువ్వులఁగొట్టిన సోలసి పోయెడు బాలుఁడు'. వశిష్ఠుల వారి మాటలతో రాముని పంపుట యైనది. మరల పరశురాముని రాకతో మరియొక గండము. ఆ గండము గడువగనే 'బాల్య మునందె గండములు పాసిపి చ్రతికిన బిడ్డ' అనుచు అతని సర్వాంగములు తడుముచు ఆనంద బాష్పములు కురిసినా డు ఆ తండ్రి.

తన ప్రాణములో ప్రాణమైన రాముని మరిలో విరాగము రేగిన మాట అతనిలో ఎంతకలవరమురేపెనో! అతనిని లోకమున కృషిముఖునిగ నేయుటకు ఉప్పటిల్లు

---

1. రా.క. బాల- అవతార- 340 వ.

అభిషేక యుత్సవ మారంభించెను. యువరాజుగ తన రాముని చూడ
బోవుట దశరథునికి అమితానందము. అభిషేక రాముని ఎత్తికొని
ముద్దాడవలెనని, తొడపై కూర్చుండ పెట్టుకొనవలెనని మురిపము!
కాని రాముడిపుడు మునుపటి పసిరాముడు కాడు. 'తనకాని
చెప్పు రాముని కాల సరిపోవు వయసు' రామునిది. ఆ రామ
చంద్రుని వయసు కారణముగ అవని పతి పౌంసులసు ప్రేమ
పాత్రమైనదట. అతని నెత్తికొని ముద్దాడనేయని ఆ వయసు
ను నిందించినాడట దశరథుడు![1]

కైక కోరికతో రాముడడవికి వెడలగా 'అటు
వంటి కొడుకు పోవగ రాయి భేది నిలిచిన నేను మనిషినా!
ప్రాణము లెంత తీపియో కదా!' అని తనను తానే వివరించు
కొనును. రాముని వార్త నెఱిగించు సుమంత్రుని కొఱకు ఱాటు
దినములు ప్రతీక్షించి ప్రతీక్షించి, అతని కొరకే ప్రాణము
నిలిపి, ఆ రాముని వాపోవలను చెప్పుమని రామ ప్రసంగము
ని పరవశించిన ప్రేమ దశరథునిది.

'మీరందరు నేను విప్రయోగ చింతామతి నందురు.
నాకు మాత్రము రాముడు దూరుడు కాడు. అతడు నా ఎడద
లోనే నివసించు' నని నాడట దశరథుడు.[2] అతనికి రామ
వియోగము దేహమునకు సంబంధించినది మాత్రమే. చిత్తము
న రాము డెల్లపుడు ఆడుచుకే యుండును.

మరణావేళ దశరథుని పశ్చాత్తాపము విశ్వా
మిత్ర శాపము ఒక విశేషము. వాము తా బాల్యలీలా రాము
నికి చేసిన క్రౌర్యమునకు మరుజన్మలోనైన నిష్కృతి చేసి
కొందునని దశరథుడు విలపించును. మరుజన్మలో తనవంటి
తండ్రిని ఎంచుకొనవలదని రామునికి చెప్పుటని కొసలాం
దులతో అనును.

ప్రాణావసాన సమయమున, తాను బలవు.

---

1. రా. క. అయోధ్యా- అభిషేక - 48 పద్యం
2. " - మునిశాప - 109 పద్యం

మౌనీంద్రుల ముఖముల రాముని పాపసంహారకుడను పరమాత్మ నిగా కిన మాటలను దశరథుడు స్మరించును. మాహేశ్వరమై నను తేజము తన గర్భమున ప్రవేశింప లాలిట్టి ద్రోహము చేసితి నని చాల పడును. రాముని సూక్ష్మన పరమాత్మ భావన అవసాన సమయమున శేషగా లోచినట్లు, అజ్ఞానముతోనే అతడు మరణించినట్లు విశ్వనాథ వ్రాయును.

నిత్యము రామనామస్మరణనే, తదేక భావననే, అంతమందును ఆ భగవద్భావనచే అప్రయత్నముగనే భగవంతునికి చేరువైన వాడు దశరథుడు.

"అయినది పుత్రనామమున నా పని యేటికి? రామశబ్ద వ్యుత్పత్తి పరమార్థలబ్ధి ఫలితార్థము, నాటకతోడ రామ రామయనుచుఁ దాను జీవిత ప్రమాణము నిండిన యోగకర్మనే నియమితమైన ప్రాణముల నిజనకుండరిగెన్ మహాగతిన్"[1] అని రాముడు భరతునితో అనుటలో ఈ సత్యమే ధ్వనించును.

విశ్వనాథ 'నా రాముడు' గ్రంథములో "దశరథుడు విద్వత్కవి కలవాడని, రామగతమైన అతని తీవ్ర భక్తియే అతనికి ముక్తి హేతువైన దని పల్కిరి.[2]

4.22. కౌసల్య: కౌసల్య 'ముక్తి కాంతా సమానాకార' 'నవ శరత్పాల మందాకిని.' సత్స్వరూపుడగు భగవంతుడు తనయుడుగా అవిర్భవించుటకు అర్హురాలైన తల్లి కౌసల్య. ఆమె 'రంగనాథ పూజా రాజిత వ్రత.' ఆ రంగనాథుడే తన కడుపు పంటగా పడయ గలిగిన ధన్య. వశిష్ఠుడు సంతానార్థము అశ్వమేధము చేయమనగా దశరథుడు 'వాని సనందగ నారాయణుని తెచ్చెదను. కౌసల్య సుకృతముల పంట పండు'నని కౌసల్యనే ప్రధానముగ చెప్పును. పాయస ప్రదానమునందును తీర్థ భాగము నందుకొను అర్హత కౌసల్యకే

1. రా. క. అయోధ్య- పాదూ- 388 పు॥
2. 'నా రాముడు' - దశరథరాముడు - పు॥ 56-57.

బసగినాడు దశరథుడు. మువ్వురు పత్నులలో కౌసల్యకే స్థానమిచ్చెది.

రాముడు జన్మించు వరకు వాని కడుపు పంటగా కాంచుమని వశిష్ఠ ఋశ్యశృంగాదులు చెప్పిన మాటలు నెమరు వేసి కొనుచు ఎదురు చూచిన కౌసల్యా దశరథులు అతడు జనించిన నాటి నుండియు అవి యన్నియు మరచి మమకార, మోహములతో రాముని తమ వానిగ, పసి వానిగ తలచి మురిసిరి. మోటులు వచ్చియు రాని రాముని పలుకరించి, ఆచిటుక పలుకులకు మురిసిపోయెడి మురిపెంపు తల్లి కౌసల్య.

'చానే లామలు తండ్రి పేరెవరయా 'బాచాతమాలాలు' నా పేరన నమ్మకాల' నంగ నోరిందల్లి 'కౌసల్య తండ్రి నాంగా నవఁ జోయి రాక కనులన్ నీళ్ళొట్టఁ, 'గౌసల్యకోఁ గానే కానుఁ లె యమ్మనే' యని ప్రభున్ కౌసల్య ముద్దాడెడిన్[1] ప్రోక్తగ నేర్చిన వయసున శిశువును తెదకుచు పోయి రంగనాథుని పూజా మందిరమున విగ్రహములు అటునిటు చేయు రాముని ఆ తల్లి మందలించును. 'ఆదికున్న రంగనాథుడుండెను. మడిరయ్యో ప్రభూ!' అని పిలుచును. ఆరంగనాథుడే ఈ రంగనాథుడని యెరుగని, మమకారముతో తన సుతుడని తన్మయ మందు తల్లి కౌసల్య.

పసి రాముడు చేసిన అద్భుత కర్మలు వారున్న వీరును వచ్చి చెప్పుదురు. అవి ఆమె నమ్మదు. నిజమా అని రాముని ప్రశ్నించును. 'ఇట్టి విచిత్ర వార్తలే పసి బాల్యానవేమి రా!' అని రాముడును నయించుటలో శ్లోకిత పడును. అతని నవ్వులలో నవ్వులు కలపోయును. అంత అమాయక ఆమె.

ఉపనయనవేళ 'భిక్షాం భవతి దేహి' యని రాముడు తల్లినడుగ 'త్వం చ మమ దేహి' యని మరిమరి ముద్దాడును. కౌసల్యకో రాముడు తనయుడగుటే మహా భాగ్యము. రాముని మేల్కొల్పును విశ్వామిత్రుడు 'ఏ కౌసల సుత సుప్రజ! సాధు రామ చంద్రా! కౌసల్యా! మెలకువ

---

1. రా.క. బాల- అవతార- 336 పు. (పద్య సంఖ్య పొరపాటుగ ముద్రింప బడినది. పుట- 82)

వచ్చెనె" అనుచు కౌసల్యయొద్ద ఆతనిని ప్రేమగ సంబోధించును. లోకమునకొ పరమాత్మను ప్రసాదించుటకొసల్పొ చేసిన మహోపకారము.

అభిషేక భంగ వార్త వినిన రాముల మువ్వురివి మూడు శకములు అను భూతులు. కౌసల్యలొ కష్టములు తెంచుకున్నె కొన్న దుఃఖము. సుమిత్రలొ నిష్పురము. కైకేయిలొ అంతరంగమున దుఃఖ సముద్రములు. పైకి ఈర్ష్యా క్రోధములు. సుమిత్ర, కైకలు రామతత్వమెఱిగిన వారు. కౌసల్యొ దశరథులట్లు కాదు. కౌసల్య తన ముద్దుకోడలిని మూర్ధాఘ్రాణము చేసి నేను ఏకాకినై పోతినని, మీరు వచ్చువరకు నా ప్రాణములు నిలచునా అని శంకపడుటే కాదు. తనకుమారుని చూచి ఎన్నియో జాగ్రత్తలు చెప్పినది.

'తల్లి కడుపు చూచు, తరుణి కోపును చూచు పురుషుడైన
తరుణి వోవె, గాక తల్లి పోవిక నీవు చూడ! యెల్ల వేళ సాకు
నంటి కరుసు దేర
నీవు మీ'[1]

అని తన తల్లి మనసును వెల్లడించును.

రాముడడవుల కే ఇడుములు పడునో అని వగచు కౌసల్యా దశరథులకు సుమిత్ర ధైర్యమొసగును. రాముడు సర్వశక్తి మంతుడని స్పష్టపరచును. 'కన్న కడుపుకావున మది మలుగు వడ్డ శ్రీరామ చంద్ర కళ్యాణైకనిధిమిలను స్వామిత్వంబును' సుమిత్ర మాటలతో తెరవిసినట్లై కౌసల్య జీవిమి గాంచును. కౌసల్య రాము దర్శనము మమకారపు తెరలో చూచిన దర్శనము. సుమిత్ర ఆ పొర తొయును. కాని అది మరల పడుచునే యుండును. ఇది లోకము.

రాముడు పితృభక్తి పరాయణుడనియే లోకమున ప్రచలితమైన మాట. కాని రామునికి తండ్రికంటె కౌసల్యపై ప్రేమ అధికమని సీత ఒక రహస్యము చెప్పును. 'చనిపోయినవల్ల అత్తయె యైన రాము చంద్రు దోసగు పావకోళ్ళ భరతుండు గ్రక్కొంచియ యుండ జెప్పుడున్'[2] అని సీత

1. రా. క. అయోధ్య- ప్రస్థాన- 257 పద్య
2. రా. క. సుందర- ఉషః- 358, 359 పద్య

వానుమతో అనును. అనగా అవడును సవాసువయ్యేది వాడని.

'అత్త యన్న రామునకు నింవ యని నెప్పరాదు మానుమ'[1]

అను సీత మాటులలో రాముడు కౌసల్య నెంతగా ప్రేమించెనో తెలియును. బాలకాండలో కళ్యాణానంతరము కౌసల్య రామునికి, తనకు రాముడు కడుపున పడుటకు పూర్వము దశరథుని వలన కలిగిన గౌరవమంతంచ మాత్రమని యెరిగి రాముని వ్యవహారము బాధపడును. అతనిలో వైరాగ్య భావనలు లోచును. అది రాముని మనసున సున్న కొన్న ప్రథమ శరమని విశ్వనాథ వర్ణించును. వాను కానల కేగును రాముడు తల్లిని చూచి సుమిత్ర కెన్నియో అప్పగింతలు పెట్టును. అతని కామె అప్పటి ఆవేదన మనసున మెదలును.

కౌసల్యకు, రామునికి గల ఆత్మీయత, అనుబంధములను విశ్వనాథ వర్ణించిన విధము లోకమునకు ప్రతిరూపము.

423 సుమిత్ర:

"ఒక కౌసల్యకు తోడుగా నగుటయందో, సర్వసాకేత బం
ధుకదంబాకృతి గాంగనై మనుటయందో, యన్నకు నాకు నొ
త్తుక నెయ్యంబిడు పుత్త్రులం గనుటయందో, పేరు సార్థక్యమో
నకలంకాత్మ సుమిత్ర! యీ జనని క్షీరాంభోధి గంభీరయున్"

సుమిత్ర సార్థక నామధేయ. ఆమె చక్కని మిత్ర రాలు. ఎవరికైనను ఆమె మైత్రి సమానము. కౌసల్య, కైకేయి అన్నదశరథ పత్నుల నామములు దేశములకు నియతమైన రాజ ధుర్మారికా లక్షణములను ప్రతిబింబించుచుండగా సుమిత్ర యన్న నామము 'అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవచ' అన్నమైత్రి తత్త్వము ఆమె స్వభావమనుటను సూచించును. ఆమెకు కౌసల్యాకైకలిరువురు సమానమే. ఆమె సంతానమందోకరు రామునికి, ఒకరు భరతునికి మిత్రులైరి. దేశమునకు, కాలమునకు అతీతమై సర్వత్ర ప్రసరించు లక్షణము ఆమెది.

---

1. రా.క. అయోధ్య- పామా- 197 పు

అట్టి ఆమె తత్త్వమే రామదర్శనము నందు ప్రతిఫలించినది. ఆమె రామతత్త్వజ్ఞాత.

విశ్వనాథ వర్ణనలో సుమిత్ర 'శాంతసుధా పేటిక'. 'ఉపాసనా స్వరూప'. లౌకిక ఆవరణము నుండి చిత్తమ్మళిపి నిగ్రహించుకొనుటే యోగము. అదియే ఉపాసన. ఆమె ఆనందమున కాని, దుఃఖమునకాని పొంగి పొరలిని 'క్షీరాంభోధిగంభీర'. ఈ లక్షణముల వలన నేమో విశ్వనాథ కౌసల్యా, కైకేయుల విషయమున వలె సుమిత్ర విషయమున రామలక్ష్మణుల లీలలలో మునిసిన విధానమును ఎక్కువగ వర్ణింపలేదు. ఆమె ఉపాసకురాలై రామతత్త్వము నవగతమొనర్చుకొని, దానిని మనసునందే దాచుకొన్న సాగర గంభీర. వనవాసమునకేగి రాముడే బాధలను పడుచుండెనని అని ఆలమటించుదశరథునికి, కౌసల్యకు ఉపశమనము కల్గించుటకు మాత్రమే ఆమె వనకు తెలిసిన రాముని శక్తిని గూర్చి వచించినది. 'నీ కుమారుడు కేవలము నీ సుతుడు కాడు. అతడు సూర్యులకు సూర్యుడు. బ్రహ్మలకు బ్రహ్మ. ఎల్ల దేవతలకు దైవము. వానిని అగ్ని స్పృశింపలేడు. పంచ భూతములు నీ కుమారునికి శక్తి సపర్యలొనర్చును. ఆపది కడకున్న నీతడు ఉపాయమే రాము'[1]డని ధైర్యమొసగును. వాల్మీకమునందును ఈమె 'సూర్యస్యాపి భవేత్సూర్యో వహ్నేర్వహ్నిః ప్రభోః ప్రభుః శ్రియాః శ్రీశ్చ భవేదస్మాత్ కీర్త్యాః కీర్తిః క్షమాక్షమా' 'దైవతం దేవతానాంచ భూతానాం భూత సత్తమః'[2] అనుచు పరమాత్మగ రాముని విస్పష్టముగ పేర్కొనును. ఇది సుమిత్ర భావనలో, పలుకులలో గల సిరి. 'నీకును, నాకును వానిని చూచు భాగ్యము లేదు గాని అతడు కాంతారములందు దైత్యరాజులను సంహరించి వాడని పూవువలె నీవరుని తో, నీవతో కలసి వనవాసమునుండి మరలివచ్చునూ'

1. రా.క. అయోధ్యా - మునిశాప - 37 ప||
2. వా.రా. 2-44-15, 16 శ్లో||

ఆమె కౌసల్య నూరడించును.

"జిష్ణుని మోని కల్ప కుసచోర ధరున్ బదరీవనిన్ మహా
విష్ణువు లాప సాక్షపతిని వెల్గెడునట్టుల వెల్గువాని ని
స్పృష్ణుని, గన్నులెత్తి కనరే! ఋషిపుంగవులెల్ల నందు భ్రా
జిష్ణుని, గాంచుచున్ తపము సిద్ధిని గాంచిన మూర్తినెంతురున్" 1

ఠరణ్నీకులై మునులు దర్శించు నాకాయతుని అయోధ్యలో
అంతఃపురమునందుండియే తన మనసున మూర్తికట్టించుకొన్న
సుమిత్ర ధన్య. సీతాదేవి సుందరకాండలో వానరులందు
నితో సుమిత్రను గూర్చి ప్రత్యేకముగ చెప్పి- ఆమె 'ఆదిలోక
శ్రీ' యనును. వనవాసమునకు వెడలు రాముడు తన తల్లి
కౌసల్యకు ఆమె యే రక్ష యని, 'తల్లీ! నాభైర్న్ మంతయు
నీవే. నీవు లేకున్న నేను తల్లిని వదలి వనమేగెడి వాడనే
కాను.' అని పలికెను. లక్ష్మణుడు సుమంత్రునితో 'అయోధ్యలో
మా అమ్మ సుమిత్ర ధైర్యమే మాకందరికి నేయూత' అనును.
అంత ధీర, తత్త్వజ్ఞ అగుటచేతనే తన కుమారుని రాముని
పూనంపుటకు అడ్డు చెప్పదు. సీతారాములను తల్లిదండ్రు
లకు మారుగ చూచుకొమ్మని తనయునికి చెప్పగల్గును-

"దుఃఖైష్వను ద్విగ్నమనా
స్సుఖైషు విగతస్పృహాః
వీతరాగ భయక్రోధః
స్థిత ధీర్మని రుచ్యతే" 2

అన్నట్లి స్థిత ధీశాలి సుమిత్ర. కావుననే ఆమెకు రామ
తత్త్వము గోచరించినది. నిశ్చల తత్త్వమేకదా జీవన్ముక్తికి
హేయమవు. కర్మ ప్రధానమైన ప్రపంచమున నళినీదళగత
జలవత్తత్త్వము తో నుండగల్గినంతనే ఆమె కౌసల్యవలె
మాయలో పడదు. మహోపాసనచే, శాంత స్వభావమునే
రామ తత్త్వము అవగాహనమొనర్చుకొన్న ఋషికల్పసుమిత్ర.

---

1. రా. కి. అయోధ్య- మునిశాప- 43 వ॥.
2. భగవద్గీత- సాంఖ్యయోగము- 56 శ్లో॥

4.2.4 కైకేయి: "కైకేయీ సముపజ్ఞమెయ్యది జగత్ప్రాణనాథా ప్రవా
హాకారంబయి పొల్చు రామకథ యీమా నీవు నీవంచుని
ర్ఘీకుల వారలు వారలంచును నిరూపింపంబడెన్ ధాత్రికిన్
కాకన్ కోసల రాజులన్ మిగులు నొక్కండై జగన్నాథుడున్"[1]

కైకయే లేకున్న జగన్నాథుడు కోసల రాజులలో ఒక డుగ మిగిలి పోయెడి వాడట. రామకథ జగత్ప్రాణకోర్ణమగుటకు, అందు ఎవరి పాత్ర ఎంతటిదో నిరూపించుటకు సహకరించిన పాత్రలన్నీ నాథ వాణి కైక.

రామవనవాసమునకు, దశరథ మరణమునకు కారకు రాలైన స్వార్థపరురాలైన దుష్ట పాత్ర గ కైక లోకమున పేరుపడ్డది. భాసుని తీర్చులలో ఈమె సాధుశీల. విశ్వనాథ తీర్చులలో సాధు శీలయే కాదు. రామావతార రహస్యమే వెల్వడికూడ. విశ్వనాథ కైక పాత్ర పరిచయములోనే ఆమె రక్తపు నాడులలో సత్త్వమూర్తి యగు కైకయినాథుని రక్త ప్రవాహములు ప్రవహించునన్ని ఆమె యూహలు పరిణామ భద్రములని[2] సూచన చేయును.[3] ఆమె యూహలు కైక కి అభద్రములైనను పరిణామమున భద్రములు.

కైకకు, రామునికి గల అనుబంధము బాల్యము నుండి విశేషముగనే విశ్వనాథ వర్ణించిరి. మువ్వురు రాణులు ఒకరి బిడ్డలనొకరు చూడనేగినపుడు రాముడు కైక వంకనే ఉరుకును. నిద్ర చేసినది మొదలు కైక్కొరకే అంగలార్చును. నడక నేర్చినది మొదలు రాముడు కైక యింటికే పరుగు లెత్తును. కళ్యాణి యైన సీమ్మాటకూడ రాముడు కైక లొంగు చాటు చిద్దడే. అయోధ్యకు వచ్చిన నూత్న దంపతులను ఆట పట్టించుటలో కైక కు అంతులేని ఆనందము.[4]

వాల్మీకమునందును కైకకు రాముడు అభిమాన పుత్రుడను సూచన కలదు. కైకపై రామునికి కోసల్యపై కన్నా

---

1. రా. కి. యుద్ధ - ఉపసంహరణ - 343 పు
2. రా. కి. బాల - అవతార - 173 పు
3. వాల్మీకి కూడ దశరథుని మాటలలో ఈమె సాధుశీలమును సూచించును.
'శీలవ్యసన మేతత్తే నాభి జానామ్యహం పురా
బాలాయా స్త్వత్ప్రియే కాంక్షీ తే లక్ష్మీ మే విపరీతవత్' (2-12-57)
అని కైక అడిగిన వరములు విని దశరథుడాశ్చర్య పడును.
4. రా. కి. బాల - కళ్యాణి - 157 నుండి 159 పు.

అధికమైన ఆదరము.

'యథామే భరతో మాన్యః తథా భూయోఽపి రాఘవః
కౌసల్యాతోఽతిరిక్తం చ సోఽను శుశ్రూషతే హి మామ్' [1] అని
కైక పల్కినను.

రాముని ధనుర్విద్యాసములో కైకకు గురు స్థానమును కల్పించుట విశ్వనాథలి విశేషము. తన ధనుర్విద్యలోని కాంచుచు అందని తప్పొప్పులను చెప్పు కైక శంసనమే శాసనమట రామునికి. వాను చేసిన లోకాద్భుత శౌర్య వృత్తాంతమును కైకకు విన్నించుట అతనికి వేడుక. అది విని కైకకు ఆనందబాష్పములు, సంతోషకుల్లలు పొంసులు వారును. ఉపనయనము నాడు కైక రామునికి భిక్షగా నిడినవి 'వజ్ర పుంఖితమైన వాలుటమ్ములు.' మఱి యుక్తమ్. ఆ కానుక చూచి రామునికి ఆనందము. ఇట్టి గురు శిష్యసంబంధము వారిది.

ఇంతటి ప్రేమగల కైక రాముని వనవాసమునకంపునా? వాల్మీకమునందు రామునికో ప్రశ్న యుదయించును.

"కథం ప్రకృతి సంపన్నా రాజపుత్రీ తథాగతా
బ్రూయాస్తాన్ ప్రాకృతేవ స్త్రీ మత్పీడాం భర్తృ సన్నిధౌ" [2]

అని సాధుశీల యసుకైక యట్లు కోరుటకు రాము డాశ్చర్యపడును. కైక కోరిక రాముని ప్రచోదనతోనే జరిగినట్లు విశ్వనాథ కల్పన. అభిషేకమునకు ముందునాటి రాత్రి దేవతా ప్రచోదనచే రాముడు అభిషేకమున కిష్టపడక ఆ వృత్తాంతమును కైకకు విన్నవించును. కైక కిది ప్రోత్సాహమువలె భాసించును. దీనికి మంథర మాట తోడై పుత్ర లోభమో, దాని వాక్ప్రభావమో, దేవతా ప్రేరణయో- ఏది తనచేట్లు చేయుచున్నదో తెలియని స్థితిలో కైక తన రాముని విడుచుట కిష్టము లేక, భరతుని తన చేతుల మీదుగ పంపవలసి వచ్చినందులకు పడిన దుఃఖమును విశ్వనాథ ఉత్ప్రేక్షమైన విశ్లేషణతో చిత్రించిరి. రాము వన గమనమున దశరథుడు 'దుఃఖ వాచాలుడు' కాగా కైక

1. వా. రా. 2-8-18 శ్లో॥
2. " - 2-32-18 శ్లో॥

దుఃఖ నిస్తబ్ధ' యయను. తన దుఃఖమును బయట పెట్టుకొను అవకాశమైన లేని అభాగ్యస్థితి ఆమెది.

రాముడు 'దిలీపుని వారి మార్కాండుడని అందులకే తనకు బాల్యమని, అది రహస్యమని ఆమె మంథరతో వచించును. 'రాజై రాముడు సమ్రాజ్యమును వింకించెడున్' అని అతిలోక పరాక్రమమును చెప్పును. రాముని ప్రభావమెరిగియు అతని సన్నిధి దూరమగుట ఆమె మనసున వేదన నుద్భవమొనర్చును.

పితృవాక్య పాలన చేయుమని దీవించిన అమ్మల్ల ఆశీస్సు క్రైక ముఖమున ఫలించు అవకాశము కల్గినదని రాముని కానందము. అందులకే ఆమెను 'శ్రీదేవత' యని ప్రశంసించును. అందరి నిందలకు సరిత్మై తనను కాపాడిన పినతల్లిని 'సుత్రీల వలన బాధలు తల్లులగాక ఎవరు సహింతురమ్మా!' అని అనునయముగ పల్కును. ఆ పలుకులు విన్నక్రైక అవనిని క్రోగివించు కొనుట అందరికిని ఆశ్చర్యమగును. 'నీ ధనుస్సునుండి నిర్గతములగు క్రూర బాణములు అజవులను దద్దరిల్లచేయవలయును' అని ఆమె రాముని కిచ్చిన ఆశీస్సు. 'సవతి తల్లిని చీకటినకు సవతి తల్లిగనే చూపించినా'వని ఆమె ఆవేదన!

భరతుడు వచ్చి జరిగిన కథ విని నేనే వన ములకేగిన నీవెట్లౌదువనగా- 'నీవేగి కానన మేవౌదువు రామచంద్ర డనిన బ్రధానాంశ మేబో నారాయణమూర్తి శాసిత సమస్త ప్రాణి' అని వివేచనుట ఒకటి యెట్లగునని రాముని నారాయణాంశను ఘోంస్థమొగ ఉపదేశించును. భరతుడు రాముని రాజ్యమునకు తెమ్మనినపుడును తర్క బుద్ధియగు రామునితో ఎట్లు మాట్లాడవలెనో బోధించి పంపును. రాముని స్వభావమును కాచి వడబోసిన తల్లి క్రైక. రాముడు మరలి రాడను విశ్వాసము ఒక వంక- భరతుని అభ్యర్థనపై వచ్చునేమో యను ఆశ ఒక వంక ఆమెలో విస్ఫోటనాథ చూపును.

క్రైకకేల్పిన ధనుర్విద్యా పాండిత్యము క్లిష్టమైన

యుద్ధములలో రామునికి సహకరించినట్లు విశ్వామిత్ర రాక్షస లతో చేసిన యుద్ధములనింట వర్ణించును. అది దైవాస్త్ర సంహార సమర్థమైన ఒక విశిష్ట విద్య. రావణునికే అది ఆస్పర్శ్యము నొల్పును. రాముడు ఆదిమంత్రము తన కుపక్రతి నొనర్చిన తల్లిగనే నైకను తలచుట, సమర్థించుట కన్పట్టును. రాముని అవతార కార్య నిర్వాహణలో వాక్సాహాయ్యమే కాక ధనుఃకళా రహస్య వేత్తగా తోర్పుటలో, రాక్షస సంహారములో కూడ నైక పరోక్షముగ పాలుపంచుకొన్నట్లు తోర్పుట విశ్వామిత్రులో విలక్షణమైనది.

"శ్రీ రఘు రాముని చిత్ర ధనుఃకళా ధ్వని వేమ నూత్న సాధి ఋషి సర్వదైవత ఋషి సంతాన కార్య సంభూత శ్రీ సంధ్యా నక్తి తాను తాను

అని భరద్వాజులన్న మాట నైక రామ దర్శనమును స్పష్ట పరచు మణి దీపము.

కౌసల్య రాముని పసితండ్రిగా చూచి అవనికై ఆరాటు పడిన అమ్మ. సుమిత్ర తన కవగతమైన రామతత్త్వమును ఆత్మీయుండే అదుముకొన్న శాంతాత్మ. నైక అవతార పరమార్థమును దేవతల ప్రేరణలో అవగతము చేసికొన్న పుణ్యాత్మ.

=

1.25. భరతుడు:

"నేనెలోగి రామచంద్రుడు కానకుఁ జోవుటకు నెనంగాని
నూన నవ దివ్య దర్శన మానంద మొదవంత నమ్రతా నాకటా!"[2]

రామదర్శనము భరతునికి 'వికుంఠా నూన నవ దివ్య దర్శనము'. రాముడు తన కొక్క అన్నగారు మాత్రమే కాదు. 'నాయెద రాముఁడన్న గారా పయి నేను తమ్ముఁడ్నటంచు నూహాయె లేదు, నాకుఁ దానొ పరమాత్ముండు రాముఁడని, యొక్కఁడు చోద్యుఁడ

1. రా. క. అయోధ్య - పాదూ - 199 పు
2. " - మునిశాప - 443 పు

సంచరించెదన్[1] అనుచు లక్ష్మణుడు రామపాదములకే కాంచిన భక్తి భరితమైనది. ఇది అతని అంతరంగమును అనిపించిన మాట. "నాకు ధారణీ వలయేను గాని రఘు రామునకుం బదభక్తి దాసుఁడన్"[2] అని రామసేవయే తన జన్మ చరితార్థముగ తలచిన సేవకుడు. తనకు కావలసినది ఈ రాజ్యము కాదు. రామ భక్తి సామ్రాజ్యము. తన కుక్షిలోని అవనిని తనకంటె ముట్టి తల్లి తనను వంచించినది. చిన్ననాటినుండి మేనమామ లయింటి నుంచి తండ్రి తనను రామ సన్నిధికి రానీయకుండ చేసినాడు. 'నేనక్కడ దాతనేవాములకు కమ్మోడువోతి మీరు మీరిక్కడ నాదు భాగమును నే పరిచర్యను సామ్యం చేసికోన్[3] అనుచు లక్ష్మణుని కి, సుమిత్రకి వలె తనకు రామపరిచర్యా భాగ్యమబ్బలేదని వల్లడిల్లినది అతని సున్నిత హృదయము.

కైకను నిందించి, రాముని అయోధ్యకు మరలించుటని ఏడిన భరతునికి సుమిత్రుడు సీతారాముల శయ్యాస్థలములు చూపి నాటి విశేషములు చెప్పగా అతని సంజె ఆగలేదు. లక్ష్మణుడు చేసిన సేవ తాను చేయ వలసినది. ఆ గుహుని కబ్బిన అదృష్టము తన వంతు కావలసినది. ఆ ప్రాప్తము తనకు లేదని అతని బాధ. అందులకే ఆ స్థలములు తల్లులకు చూపి అచ్చటగ సుమిత్రున్నట్లే - 'ఇవి నా తండ్రి పదారి కముత్ నిగమ సామ్రాజ్యోధ్వ ఘుట్టంబులు' అనును, 'ఆ రేయికి తండ్రి పయ: పారాయణ మాచరించి పండుకొనెన్ సీతారతి భరతుండు పదాంభోరుహ సంవాహనంబు పాలుపుగ లేర్పున్' అని సుమిత్రుడు లక్ష్మణుని పేరు చెప్పిన చోట తన పేరును చెప్పి కనుల జలజల నీరు కార్చును. విశ్వనాథ భరతుని లో, గుహునిలో సమానముగ చెప్పిన ఆర్ద్రప్రవృత్తికి[4] వ్యక్తీకరణమిది.

పక్షశాలకేగిన వెంటనే భరతుని ఓకర్షించి

---

1. రా. కి. అయోధ్యా - పాడు - 36 పు
2. " " - 35 పు
3. " " - 113 పు
4. రా. కి. కిష్కింధ - ని. పా - 411 పు

వని రాము పాదుకలు. పాదుకాదర్శనమువలె రాముని దర్శించుటకంటె అధికమైన ఆనందమును భరించిన వాడతడు. అవి అవని మనసున శుద్ధమైన భక్తిని ప్రబోధించును. 'పరమవైకుంఠవాసి ఉపానహమ్ము మన్నసే దారిద్ర్యమణిచుగావ'[1] యని అతడు పరవశుడై కోరును. భరతునికి అంతరాంతరములలో అతడు పరమేశ్వరుడన్న జ్ఞానమున్నది. అదియే వైకి భక్తిగా బయల్పడును.

వని క్లేశమంది న రాముని చూచి ఆతమ్మునికి దుఃఖము కట్టలు తెంచుకొనును. 'అన్నా' అని పొలికేకపెట్టును. అంతటి భాగ్యమును భరించిన అన్నగారు వేటికిక్లేశమో అని అవని ఆవేదన. తన తలను రాముని పదపద్మములందు కట్టుకొని సాష్టాంగపడి, కనులనీరు ధారగా ప్రవహింప రామ పాదములను తడిపివేయును. ఆ భక్తి ప్రవాహములో రాముడు తనను తాను మరచిన తన్మయత్వమున పడిపోవును. 'నిధర్మ ముకు నీవు చూచి కొన తమ్ముడేమాడు'రని, 'లక్ష్మణుని లోలోని పోయిన వాడవు - నన్ను నమ్మవా' అని నిలదీసి ప్రశ్నించినాడు. అన్నగారినేవలె తన ప్రతుకు చరితార్థము కావలెనన్న తపన అవనిది.

మరునాడు రాముని అయోధ్యకు ఆహ్వానించుటకు, ముందు నాటి రాత్రి అంతయు పథకమాలోచించుచునే యున్నడట భరతుడు. తెల్లవారినంత అన్నగారికి అన్నికార్యమని ఉదయవేళకు, భోజనవేళయని మధ్యాహ్నమును, విశ్రాంతి నందు నముచు మూడు ఝాముల వేళను పోనిచ్చి, కొంత ప్రొద్దుండగా చూచి అప్పుడు రాముని వద్దకేగును. భరతుని భ్రాతృప్రేమను విశ్వనాథ ఇంతగా భావించి చూపును. అన్నగారిని అయోధ్యకు రమ్మనుచు - 'నేను నిక్కముగ నాపైని ప్రేమ యున్నచో- తల్లి చెప్పిన వినలేదు- తండ్రి చెప్పిన వినలేదు. గురువు మాట వినలేదు- మదకు తమ్ముని మనవి విని ప్రేమతో అంగీకరించెనను ధైర్యని నాకు దక్కనిమ్ము ని చమత్కారముగ వేడును. 'నాకతనను

---

1. రా. కా. అయోధ్య - పూర్వ - 254 పు॥

భక్త రక్షానిధాన' అని భక్తుని వలె ప్రార్థించును. 'నేను తమ్ముడ్ని శిష్యుడ, నేను దాసుడ'ని పాదములంటి ప్రాధేయపడు తమ్ముని భక్తికి రాముడు తనకి క్రోధిని యెసగి వీడ్కొలును. తమ్ముడెంత వేడినను రాముడు తన పితృవాక్పాలనాధర్మమునే మరల మరల వచించును. అన్నగారి ధర్మోపదేశమునకెదురు తిరుగ పలుకలేని భరతునికి మిగిలినది కన్నీరే. వశిష్ఠుడు 'భరతుని దివ్యోపదేశం చండియ' అని అతని కోరికను మన్నింపు మన్నను ఫలితము శూన్యమే యైనది.

భరతుడు చేయునది లేక రాముని ఆకారమును పాదుకలపై దర్శింపనెంచును. పాదుకాయుగమును రాముని అధిరోహింపుమని, అవధరింపుమని వేడును. రామలక్ష్మణులు పాదుకలపై సంకల్పించుట భరతుని నూత్నయుక్తి. ఈ సంకల్పమునకు కాల నియమము పెట్టినాడు. పాదుకలు శిరసున ధరించి పదునాలవ సంవత్సరము మొదటి నెల మొదటి దినమున అయోధ్యలో మీదర్శనము లేకున్న అగ్ని ప్రవేశము చేసెద నంటి యేకదా! అని మాటపు వీసికొని మరి కదలినాడు. భరతుని అంతరంగ మందలి భక్తియే పదునాలుగేండ్ల కాలము రాము వియోగమును భరించు శక్తిని అతని కొసగును. లక్ష్మణుడు అరణ్యవాసమున రాముని తో-

'భక్తియో, సేవయో, ధర్మపథము నమలో, యొక మహా
ప్రదేశమున్న చోటికి సుకరము
జీవితము, భరతుండు నేను నీవు గాగ -- ' 1 అనుచు
భరతుని ఈ భక్తిపథమునే ప్రధానముగ నెన్నును.

సేవ భరతుని, సఖుని 'భాగవత' లుగనేర్తు
మను. 2 భాగవతులనగా భగవద్భక్తులనియే కదా! మాట
మును గూర్చి చెప్పుచు లక్ష్మణుడు రామునితో 'పలుకుచోనీవు
ని పలుకు సవ్వడిలేని పాటిపున భరతుండు వోలె లోకు' 3

1. రా. క. అరణ్య - పంచవటి - 84 ప.
2. సుందర - ఉషః - 337 ప.
3. శిష్టేంద్ర - ని. పా - 87 ప.

అనును. భరతుడు రాముని పటుకు పటుకు అని పరవశించును. విశిష్టమని చూచిన రాముడు తన కనులలో పాదుకలను ధరించిన నాటి భరతుని కనులలోని మనోజ్ఞమైన వెలుగులను చూచెనని విశ్వనాథ వర్ణించును. ఇరువురును సత్ప్రేమ సంపన్నులు. కల్పవృక్షమందంతట భరతుడు కేవలము రాము సోదరుడుగనే కాక రాము విరహాతురను సహింపలేని ఒక భక్తుడుగ కనబట్టును. అందులకే రాముడు తన పునరాగమన వార్తను వానుమునే భరతునికి ముందుగ చెప్పుచు ఇట్లనును.

"మలినవ పారిజాత సుకుమారుఁడు సుప్రత మూర్తి కైకయీ
సుతుఁడును నాకునై యెదురు చూచుచు నుండును పోయి నారు
నతి గని తన్మనఃకమల నాళము నిమ్మన నేత్ర వారిచే
ద్గత మధు చింతు పాన చరితార్థత నా ప్రతిగాఁగఁ జొంపుమీ!"[1]

రామాగమన వార్తా శ్రవణమే చాలు భరతుని మనసులో ఆనందపు మధువులు పొంగు లెత్తుటకు. ఆ రాముడు మరలి రాగా పాదాభివందన మాచరించి, అన్నకొగిలిలో పరవశించినాడతడు. 'అమృత నిష్యంద మందహసములతో' ఆ అన్నదమ్ములు ఒకరినొకరు శిష్టేకించుకొనిరి. 'భిష్టా! క్షేమమా!' అని రాముడుతని ప్రతినిష్ఠకు మెచ్చినట్లు పరిహసముగ పలుకరించుట, అతడా పరిహాసమునకు అందముగ నవ్వుట - ఇవి భరతుడు చిరకాల వియోగమునకు పిమ్మట తనకు ప్రేమపాత్రమైన సోదరుని కలసికొన్నపుడు విశ్వనాథ దర్శించిన మధుర చిత్రములు.

2.6. లక్ష్మణుడు :

"వెన్నెలయు నీడ చంద్రుని విడి యొకింత యుండఁజాలనట్లు నేను నుర్మిజాత
నీవు లేనట్టిచో నుండనేర మయ్యెదము"[2]

తనకు రాముని తో గల అనుబంధమిట్టిదిగా విశ్వనాథ లక్ష్మణుని వాక్కు. లక్ష్మణుడు ఆదిశేషుని అవతారము. ఆదిశేషుడు

---

1. రా.క. యుద్ధ - ఉపసంహారణ - 321 పు॥
2. రా.క. అయోధ్య - ప్రస్థాన - 475 పు॥

సకల కాల సర్వావస్థలలో విష్ణువే వానికై యుండ తలసినవాడు. రామ లక్ష్మణుల సంబంధము లోని తాత్పర్యార్థము నితఃపూర్వ ప్రకరణమున ప్రస్తావించితిని. ఇట రామ లక్ష్మణుల సహజ సంబంధమును కొన్నింటిని చూతము.

రామలక్ష్మణులు పసితనము నుండి విడివడని జంట. రాముడు ప్రక్కనున్నంత వరకు లక్ష్మణుడు హాయిగ నిదురించును. ఆటలాడును. తల్లివలికి చెప్పులతో పోరుపెట్టును. వడువనేర్పిన వేళ రాముని వీడి లక్ష్మణుడు ఉండడనే యుండడు.

అభిషేక వార్త తెలియగనే రాముడు తమ్ముని కౌగిలించుకొని 'లచ్చీ! రాజని రాముడైన యేడ రాజని లక్ష్మణుడేలకాడురా!' అని ప్రేమ ఉట్టిపడునట్లు పల్కును. అభిషేక భంగ వార్త విన్న లక్ష్మణుడు తనకు రాముడే దైవమని, అతనిని వనములకు పంపిన వారిని బాణములతో కింసింతునని కోపగించును. అతనికి రాముడే దైవము. అతడున్న చోటే స్వర్గము. రాముడు లేనిది స్వర్గమైన తనకు వలదనిన[1] ప్రేమ అతనిది. సుమిత్ర అందులకే అనును- 'ఇతడును రామభద్రుడును నిద్దరు కారు'[2] అని. నిన్ను వెడల వద్దనుట, నీవు వెడలక పోవుట యెట్లని శ్రుతోరుని వనవాసమున కనుమతించును.

పదునాలుగేండ్ల వనవాసమున కంటుకునుకు లేక రామ పరిచర్యే పరమార్థముగ మసలిన వాడు లక్ష్మణుడు. దశరథుడు సుమిత్రా లక్ష్మణులను 'ఆ తల్లి బిడ్డలొద్దరు పరిచ్ఛార్థ వస్త్ర'లని పేర్కొనుట[3] ఇందులకే. వనవాసమునకేగిన సీతారామ లక్ష్మణులు గువాని ఆతిథ్యము స్వీకరించిన నాటి నుండి అయోధ్యకు మరలు వరకు లక్ష్మణుని పరిచర్య ఒక దీక్షగా సాగినది. రామ్రులం దాతడు అభిజ్ఞ శరాసనుడై అన్నివదినెలను కాచుట గువాని వద్దమొద్దలై నది. 'ఆ సౌమిత్రి పరిచర్య వారికి పదునాలుగేండ్ల రక్ష

---

1. రా. క. అయోధ్య - ప్రస్థాన - 476 పు
2. " " - 80 పు
3. రా. క. " మునిశాప - 64 పు

శేషు,[1] అని సుమంత్రుడానాడే వెలిసికొనెను.

సీతారాముల అరణ్యవాసమున పంచవటిని నిర్మాణశిల్పి లక్ష్మణుడు. అన్నగారి మనసున కెట్లు నచ్చునో అట్లుగా పర్ణశాల తీర్చుట లక్ష్మణుని విశిష్టత. స్వామి విశ్రాంతి కోటి - భోజన క్రియ కోకటి - నిద్ర కోకటి. ఇట్లు వేర్వేరుగ అమరిన గదులు. మలయాచల సంచలనమునకు అనువుగ మూయని చావడి. పచ్చి పేనెట ప్రవహించి నట్టున్న వసైచి నున్నని తీర్పుగలనేల. పర్ణశాలాంగణ ద్వార భాగమున ఇటు నటు విచర్దికలు. వామ భాగ విచర్దిక ప్రక్కి వింటి కొప్పు నానించుటకు గోడలి గూడు. ఇంతటిదగ ఇల్లు తీర్చి సీతారాములను స్వయం ప్రవేశము చేయించినాడు లక్ష్మణుడు. రాముడా ప్రేమను తట్టు కొనలేక, 'ఇది జన్మాంతరమున ప్రేమయసు గాని యొక్కి గర్భంబునందు దయంబుండుటమాత్ర మిట్టులను నొక్కి ప్రేమ నొగిం బట్టుదు'[2] నని అంతకంటె ఈ వన వాసమున తానేమి యీయగల్గుదునని వాపోవును. రాముడు మాట మాత్రముగ అనినను ఇది వారి జన్మాంతరమున ప్రేమయే! 'నా సుఖమునకు వీడొక దైవము గాగ పుట్టెనా!'[3] అని రాముడు లక్ష్మణుని పరిచర్యకు మురియును.

సీతాపహరణముతో ధైర్యము సడలిన స్వామికి లక్ష్మణుడు సాహోదర పరిచర్యతో పాటు, మానసిక ఉపశమనమును, ధైర్యమును కూడ కల్గించును. అందులకే కబంధుని నోటికిక్కి వనను దైత్యునికి వదలి పొమ్మనిన లక్ష్మణునితో రాముడు దీన ముగ 'నీవేమో నాకును సుండే జాతివీవి నాయాయెల్ల ధైర్యంబ నైతే' అని పల్కెను. సీత లేని లోటు లక్ష్మణుని వలన పూరింప బడినది. అప్పటి రాముని ఉత్సాహము, ధైర్యము లక్ష్మణుడే. ఒకప్పుడు రాముడు - 'సీత కూరింపబడినది గాన సరిపోయె

1. రా. క. అయోధ్యా - పాపు - 91 పు
2. " అరణ్యా - పంచవటీ - 38 పు
3. " " - 40 పు

నది. అది నేవైనచో నా ప్రభుకేమయ్యెనిది? నేత భూతమ్మేమి పరిచర్యలు ఏ మాత్రము నాకు చేయగలేదిదే!' అని కూడ పల్కెను. లక్ష్మణుని అన్ని సేవలు బాగెత్తి. సీత సేవలు వాను చేయుటాకెత్తి.

'సీతవలె అన్నిజట సరిచేసి యత్న
రీయమును సర్వి ధనువు చేరిచి బుజాన
పూచు కన్నులఁగను నన్ని వెలగము మంద
వాసమునఁ జూనెడిని సుమిత్రా సుతుండు',[1]

ఈ సేవ కనులను చెమరింపఁ జేయును.

వర్షాశరద్రుతు వులలో సీత వలపు తలపులతో బాధ పడు రామునికి లక్ష్మణుడు చేసిన సేవలు పలు విధములు. రామునికి ఉద్దీపన విభావమ్మైన జంతువుల జంటలను రామునికంటఁ పడకుండ పారద్రోలుట, విరహావేదనచే విలపించునప్పుడు యోగవిద్యాగురుడై జ్ఞానబోధతో శిక్షము సంకట్టుట మున్నగునవి ఇట్టివి. 'నిర్మల వర్షాజలరాశిక్రమ్మిన దుర్గప్రౌఢ జీవుండు తవ్వరిచర్యా పరమార్థరూపము సుమిత్రా సూతి వర్ణించుగాం',[2] రాముడు అసమానమైన భక్తుడని విశ్వనాథ వ్రాయును.

'ఈ దివ్వపు భక్తి నీయెడల చెప్పిన చెప్పుటి యిచ్చు సౌమ్యురా' అని రాముడు లక్ష్మణుని భక్తిలో పులకించును. తనకంట ఆప్తుడైనందునచే శక్తి ప్రయోగముతో చేలవాలిన అతనిని చూచి యుద్ధమున ధైర్యమును కోల్పోయి- "నావమ్మని ప్రతికింపుము సేనా విరమామున నేనుసేగింగనగన్ నావమ్ముడు రక్షించెను నాతో వనములకు వచ్చినాడు కపీంద్రా!" అనుచు దీనుడై విలపించును.

---

1. రా. క. అరణ్య - శబరి - 318 ప॥
సుందర కాండలో సీత మనుమతో స్వామికి ఉత్తరీయము సరుట, తానే చేయవలసినదని లక్ష్మణుడు తన పరోక్షమున ఆసేవలందించుటా అని అనుటలు. ఆ సేవలను సీతలు అనుసంధించుకొనవలెను.
(సుందరకాండ - 222వ॥)

2. కిష్కింధ - ని. పా - 136 ప॥

3. రా. క. యుద్ధ - నిస్సంశయ - 250 ప॥

"అవడు చని పోవలేదని యీవ నిచ్చెపుము యతని ప్రతికింపు సంచును నీవు చెప్పుము
యితడు ప్రమకక యున్నచో ప్రమక నేను నాకు రాజ్యమ్ము వలదు జానకి వలదును' [1]

అని లక్ష్మణునితో తన సర్వస్వమును.

లక్ష్మణుని సేవ బహుముఖమై, నిమాపరసాధకమై వెలయుటను విశ్వనాథ వాల్మీకికి భాష్యముగ తీర్చును.

రాముడు, తనకు భరతలక్ష్మణుల వంటి సోదరులుండుటను అదృష్టమనుచు 'నీ విట నాకు సాయమై ప్రజయెడవాడు సాయమయి రాముడు నిక్కముగా కృతార్థుడే' [2] అని లక్ష్మణునితో తన ఆనందమును వెల్లడించును.
(శత్రుఘ్నుని ప్రసక్తి అతి స్వల్పమగుటచే ప్రత్యేకముగ ప్రస్తావించుట లేదు.)

127. అయోధ్యా ప్రజలు: 'అవని పతికిని గగనమైనట్టి బిడ్డ
అఖిల జనముల కనులకు నమృతవర్తి' [3]

తమ రాజునకు అపురూప సంతానమైన రాముడు అపుర ప్రజలందరి కనులకు అమృతోపమానుడు. వారి భావ సమన్వయము రామమయము. రాముని చూడనిదే వారికి క్షణము గడువదు. 'రామ' అను రెండక్షరముల ఉచ్చారణలో వారి ప్రాణముల ప్రతిస్పందములన్నియు బయలుపడును. తమ సర్వజీవ వ్యాపారములలో, సర్వకాల సర్వావస్థలలో వారికి రామనామమే జిహ్వాగ్రమున నర్తించును. ఇట్టివారిని 'వేదములకు, వేద శేషములకు అందని సిద్ధమహత్తగ విశ్వనాథ వర్ణించును. ఉపనిషత్తులు చెప్పిన తాదేక భావన, తన్మయావస్థ అయోధ్యా ప్రజలకు అప్రయత్న సిద్ధము.

నిత్యము రాముని చూచుచున్నను అదియే ప్రథమదర్శనము వలె ఏ పూట కాపూట ఎగబడి చూతురువారు.

---

1. యుద్ధ - నిస్సంశయ - 251 పు
2. అయోధ్యా - ప్రస్థాన - 339 పు
3. బాల - అవతార - 268 పు.

'పుంసాం మోహన రూపు' . .ైన రాముడు అయోధ్యాప్రజల అంతరంగములలో నిత్య నూతనుడు. ఆనందవర్ధనుడు. 'కనులకు పసి రాముండును మనసుల కాకాస్థ మంత మవానియుంకున్ మనసో కనులో వంచించిన దేదో తెలియశాని స్థితి యై పోరుచ్" [1]

ఆ పసివాని చర్యలు అద్భుతములు. అవడు కనులకు పసివాడు. మనసులకు ఆకాశమంత వాడు. 'బిసి బిసి యయోధ్యా రామయ్య తానొక విల్లోటిని చందిరపు బొమ్మను కొని వెచ్చి నాడట' అను పాటలో ముత్తైదువలెల్లరు కళ్యాణ రాముని కాంచుటకు ఆరాటపడిరి. ఇన్ని మొన్నటి పసిరామయ్యనేడు ఇట్టి అద్భుతములు చేయుటేమి! ఆ అతిలోకమైన అద్భుతములను బట్టి దేవుడంతటి వాడగతలచి ఆత్మోరక్షి అనుకొనుచు ఆడుకొనిరి వారు. శశిబింబము వంటి రాముని మొగమును కాంచి కమలాక్షుడగు రాముడు తమ వంకనే చూచుచుండెనని ప్రతి వ్యక్తికి తోచునట్లు. నిజమునకు రాముడు అందరిని చల్లని చూపు చూచు పరమాత్మయే. ఆ అనుభవము వారికి అందుచున్నది కాని పరమార్థము అవగతము కాదు. ఆ అనుభూతి నిట్లు నిరూపించుట కవి ప్రతిభ.

స్థానీయ పరులను ఋషులు రాముడుదయించుటతో ఆ దైవమునే మరచిరి. తమ యజ్ఞములకు పూజలకు అధిపతి రాముడే. అన్ని దైవముల స్థానమున ఆ రాముడే కూర్చుండెను. అందులకే 'నీవు అయోధ్యలో చేసిన మా ఉపాసనలు భగ్నములు' అని వారు వింతగ వాదించిరి. రాముడు ధర్మ పరుడు కదా! ఉపాసనా భగ్నమైన ఉండి పోవునేమోయని వారి భావన కావచ్చును. కాని రాముడు అంతకంటె చమత్కారి. నేను మీకంత దైవమునైనచో, మీరు నన్ను మనసుల నిల్పగల్గినచో అయోధ్యయందేమి అడవి యందున్నను నిలుప వచ్చును కదా[2] అని

---

1. రా.క. బాల- కళ్యాణ- 137 పు.
2. " అయోధ్య- ప్రిస్థాన- 320 పు.

చమత్కరించి 'బ్రాహ్మణాగ్రణులు మీరు కరుణ చూడుడు' అనును.

రామ విరహాములో అయోధ్యా ప్రజలు ఉన్నచ్చటనే అయి పోయిరి. భీయనను తమకు తెలియకుండ పాగనంపినదని తమ మాన్నదిసి, రథ చక్ర ప్రసర్పులు కనరాకుండ చేసినదని భూమిని చేతనా చేతన జ్ఞాన శూన్యులై నిందించుచు. ఇది రామగతప్రేమ వారి ప్రేమకు పరాకాష్ఠ.

రామ సాన్నిధ్యములో అన్నియు మరచి, అతడే తమ జీవనముగ ధ్యానించి ని వీ కాకములోనే రామ సాన్నిధ్యమునకు బాటలు వేసి కొన్ని అన్యప్రవంతులు అయోధ్యా ప్రజలు.

=

28. మంథర: '---: మెచ్చవచ్చు నీ
మతి విభవమ్మో, నీ సాగసు, మంథరవైన వివేక
వేంమతా,[1]
నీవవయి మంథరాఖ్యను గనించివి పూరక నీకువచ్చెనా!'

అన్నే కైకేయి మాటులలో మంథర వక్రస్వభావమంతయు ధ్వనించును.[2] అందరు సత్త్వగుణాధిక్యములగల అయోధ్యా ప్రజలలో తమోగుణ ప్రధాన మంథర. విశ్వనాథ 'తన జని వేంతువై చిన ద్వైత్వ గుణంబది పొంగి --- సమాజ ప్రధానమిన్' అని ద్వైత్వ భావమామె జన్మలక్షణముగ, ఆమె సమాజమూ ద్వైత్వ భావము కలదిగ చెప్పుట ఈ తమో ప్రాధాన్యసూచన. ఆది నుండియు సత్త్వగుణమునకు అది బద్ధ విరోధి. కైకమది కట్టి రంగ నాథుని పూజించుమన్న వలదనెడిది. కౌసల్యను దర్శించ చేసుచుండ వలదనెడిదట. కైక తో సరుపము, పర్ణశాలల వంటి గుణములన్నియు మంథర నేర్పినవే అని విశ్వనాథ అనును. ఈ తమో లక్షణమే నేరామునికి రానిని వ్యతిరేక మొనర్చినదేమో!

బాల రాముని పరిమళ సన్నిధమును మంథర ఆలం బనముగ విశ్వనాథ ప్రస్ఫుటమొనర్చిరి. రాముడు కైకపోథ

---

1. రా. క. అయోధ్యా- అభిషేక- 163 పు
2. మంథరము అనగా వంకరైనదని, విరివి యైనదని నవ్వరత్నాకరమున అర్థములు చెప్పిరి. కైకది పైకి ప్రశంస. వ్యంగ్యముగ దాని దుర్బుద్ధికి వాచ్యము. ప్రశంసలో ఒక అర్థము- నిందలో వేరొక అర్థము గ్రహింపవలసును.
3. రా. క. అయోధ్యా- అభిషేక- 102 పు

ముల ధనుర్భిద్వే నభ్యసించుచుండగా మంథర భయభ్రాంతితో
నివసులు త్రోక్కెను. ఆమెనుడికింప రాము ... డామెకు
మిక్కిలి చేరువగ బాణములు వేయును. దాని మహాకారమును
లెంతగా రేసునో రాముడంతగా ఆమెతో పరిహాసములాడును.
మంథర కైకతో చెప్పుకొనగా ఆమె మధుర హాసమును
వెలార్చును. కైక మూటి ముడుచును మంథర. ఆ రామచం
ద్రుని పరిహాసమునకు నొచ్చుకొన్న దాని భాస్యమును కైక-
'ఒక్కనే యంచె పరిహాసముజ్జ్వలించు రామభద్రుండెం
తటి తపోధాని వంచు' ప్రశంసించును. కాని ఆ సత్యము
గ్రహించు వివేకము దాని లో లేదు. రాముని ఈ పరిహాస
మే మంథరకు రాముని పై పగను పెంచి, వనవాసమునకం
పుటలో పర్యవసించినదని మాళిచుడు వ్యాఖ్యానించును.[1]

రామపట్టాభిషేక వార్త యెరిగిన మంథర కైక
వద్దకేగి దశరథుని, రాముని వర్తనలలోని అంతర్యమును
తన వక్ర దృష్టిలో వ్యాఖ్యానించును. 'మొగమున లేత
నవ్వులను మూతలు వెట్టిన సుండె త్రాచుపాముకరణినైన
రాముడు' భూపతి యైన నొగలి అధమమనున్నది. అభిషేక
వార్త విని తనకు నగను కానుకగా నివ్వగా 'ఏడ్వలసిన
దానికి నవ్వుచుంటి' వని 'రాముడు పడగత్రెళ్ళ్రైకేకన్న
సర్ప' మని, భరతుడు రాకుండగనే ఈ అభిషేకము రాముని
రాజనీతిలో భాగమని వ్యాఖ్యానించినది. కైకకు ... మంథ
రాము నట్లు భావించుట అస్వర్యమన్నించును.

"నవనీతంబునకంటె మెత్తనయి సంధ్యాచంద్ర రేఖాసము
ద్భవ చాంద్రీసుకుమారమో నెదపలో పాకంబు శ్రీరామచం
ద్రుని లాస్యామృత మూర్తి వాని యెడ మాత్సర్యంబు వాటించునే
చివు రాకున్ మెదువైన సుండియకు నాశీర్వాదమే మంథరా!"
అనుచు దాని కాధిక్యమునకు మెత్తని చీవాట్లు పెట్టినది.

---

1. రా.క. అరణ్య - మాళిచ - 191, 192 పుట
2. రా.క. అయోధ్య - అభిషేక - 138 పుట

రామునిలోని మూర్ధన్యమును చూచి ఎవడును అతనిని ద్వేషింపలేడు. రాక్షస జాతియందుకూడ - రామదర్శనము వలన కొందరిలో మధురానుభూతులే కలిగినవి. మంథర మానవజాతియై విధికపవాద మైనిలచినది. జాతిచే మానవి యైనను స్వభావముచే దానవిమంథర.

కైక దానికి వివేకముదయించుటకా అన్నట్లు 'రాముడొక యోగ్య విధి బోధ్యవాడు మార్కాండుడు' నిదిరవాస్తవము సుమ్ము మంథరా' అని వచించును. దానికి మంథర చెప్పిన సమాధానము లోకరీతిలో సమాజము. 'ఆయన యోగి యైనచో రాజ్య వాంఛ లేలనమ్మా! దున్నుచో స్రుక్కైనచో అయోధ్యా విధులలో అసురుల మర్దించునా? అతడు నవ్వుల నొలుకబోసినంత అతని హృదయమున సుధా వాహిని యున్నదని భ్రమ పడుచుంటివని' తన భ్రమను యథార్థముగ, యథార్థమును భ్రమగా వచించును.

ఒక విధముగ మంథర చేసినది లోకోపకారమే. రాముడు రాజ్యమునకు వచ్చి తనకు కలలో జరిగిన వృత్తాంతము చెప్పినను కైక అతని అభిషేకము జరుగునను ఆలోచనయందే యుండును. మంథర తన మాటలనేర్పులో, ప్రభావముతో ఆ ఆలోచనలో మార్పు కల్గించినది. అభిషేక భంగమునకు, రామ వన వాసమునకు అనువుగ వాదన పటుత్వము వెలార్చి కైకమనసు మార్చినది. ఈ విధముగ రామావతార ప్రయోజనమునకు ఉపకారియైనను అది నిచ్చా పూర్వకమైన సహకారము కాదు. దాని మాత్సర్యగుణ ప్రకాశనము. అందులకే లోకమునకు ఆమెపై సానుభూతి లేదు. మాలిచుని మోటులు లోకము కంటు యొక్క ప్రతిస్పందములవలె కన్పట్టును.

'మసలి మొగమున మొక కొండ మెచ్చు మెలుగు పసితనంబున రాముని పారిపాస్సి
మనకు బగవాని కైకతో బుల్ల విటుపులాడి రాముని వనమేసి టాచాడిరించే"[1]

అని రాముడు పరమోత్తముడయ్యును ఈ పరిహాస శీలమును లోపముచేతనే వన వాసము పాలయ్యెనని అతడు బాధపడును.

ఇట్లు మంథర వైపరీత్య భావయుతగ, వక్ర స్వభావగ్య రాము నిపై పగపూనినదిగ కల్పవృక్ష కవి చిత్రించి.

---

1. రా.క. ఆరణ్య - మోహిని - 192 పద్య.

24. సుమంత్రుడు :

'ఒక సుమంత్రుఁడు కను దేవయుగము నాటి వార్ధక్యపు
మెదుటన మూర్తిఁ గట్టి'. 1

సూర్యవంశమునకు ఆయుష్కాదిగ సాక్షియైన సుమంత్రుడు విష్ణువే దశరథ సుతుడుగ అవతరించునను దేవరహస్యమెఱిగి అతని దర్శనమునకై ప్రతీక్షించు వాడు. ఆ భాగ్యమును కాంచి పరవశించు వాడు. 'నవ్వుచో నీ నవ్వు వెల్గులయందు తాత సుమంత్రుని పోలె పెరుగు' అని రామునిని గూర్చి చెప్పుచు లక్ష్మణుడు పల్కును. రాముని నవ్వు వెలుగులు సుమంత్రునిలో ఆనందపు వెల్గులు. 'ఇది కృతమాది పెంచితిన యాశలు నిప్పుడు నీకు బండితో వెదనని సర్వజన్మ విమలీకృతి; బాపపు బండి తోలితిన్' 2 అనుచు రామ సేవార్థమైన తన ప్రతీక్ష అతనిని అడవుల పట్టిం చుటలో పర్యవసించినందులకు సుమంత్రుడు తల్లడిల్లును. తన చేతులమీదుగా అపని చేసితినని అతని తల్లడ. యుగయుగ ములనుండి శత్రువుల ఉప్పుతిన్నందుకు శత్రువుల బానిసగా తానే ఆజ్ఞ పాలింపవలసి వచ్చినదని దశరథుని కడ మొరపెట్టుకొనును. ఇది సుమంత్రుని ఆర్ద్రమైన అనుభూతి.

దేవ రహస్యము తెలిసిన వాడుగ సుమంత్రుడు రాము శక్తి నెఱిగిన వాడు. కైకేయి అమాయకముగ తన బిడ్డలవన వాసము గూర్చి బాధపడుచుండగా 'లేలగా కరము కదలించి శివుని విల్లు విరచిన రాముని కి సతియైన సీతకు భయమేమి? రాము డొక్కడున్న సీతకు అందరు ఉన్నట్లే. 'జానకి భోగి నీకవ సరము లేదు. కడుపు గూర్చిన పెదరంత కంటె లేదు' "అనుచు పరమార్థమును సూచించి ఊరడించును.

వన వాసము పూర్తిగావించి అయోధ్యలో అడుగిడిన రాముడు మెల్ల మెల్లన ఎదుగుచున్న సుమంత్రుని చూచి లేలగా నవ్వును. 'దైవ్యో సంహారము వేళ నా రథము తోలిన మాతలి' నీ కోరిక చెప్పినాడు. ఇపుడు నా రథము తోలుమనును.

---

1. రా.క. బాల - అవతార - 268 పు.
2. అయోధ్య - ప్రస్థాన - 424 పు.

సుమంత్రుని కనులు జలాపూర్ణములయెను.

సుమంత్రుని రామ దర్శనముతో సుమంత్రునిలో లీనమైన విశ్వనాథ ఆర్ద్రత అది.

2.10. గువాడు:

'ఆ గువాఁ డైనను భరతుఁడైనను నీవయినన్ సమార్ద్ర చే
తో సురు మార్ద్ర లూర్జిత పథుల్ ప్రభు రామ కథావతారథా
రా సురు ఘట్ట్ర భూములు ---' 1

అనుచు విశ్వనాథ లక్ష్మణుని ముఖమున గువుని ప్రాధాన్యమును వచించును. గువాడు, భరతుడు, సుగ్రీవుడు రామ కథాధారలో ప్రధాన ఘట్టములవంటి వారు. సమార్ద్రమైన చేతము వీరిలో సమాన లక్షణము. ఆ ఆర్ద్రత గువునిలో పరమావధినందినట్లు తోచును. సీతాదేవి గువుని భాగ్యవమనగ పేర్కొనును. ఆర్ద్రతతో కూడిన భక్తిమయమైన అంతరంగముతో రాముని దర్శించిన భాగవతుడు గువుడు.

రాముని వనగమన తీర్థాత్రలో ప్రథమ ఘట్ట్రములు గువుని తొలుట విశేషములు. సుగ్రీవుని కంటె ముందే రామ సఖ్య భాగ్యము నందినవాడు గువుడు. వన ప్రస్థానమునకు పూర్వమే మృగయా వినోదమునకై వచ్చినపుడెల్ల గువునికి, రామునికి స్నేహ సంశ్లేషములు, రాముడు గువుని తీతి ధ్వనులు స్వీకరించుటలు కలవు. ఆవని మనసు నొచ్చునని మే రాముడు గువుని చూచి యేగవలెనని తలంచును. తీతని రాకతో గువుడు 'నా మొగ సాలరి బను దెంచి రెల్లరున్ వేఁట్రల్ స్వామి నీ రాకచే' అని పరమానంద భరితుడగును.

గువునికి రాముడొక దైవము. 'శ్రీరామ! ఏమి చెలికాఁడ వయ్యావు నాకు!' అని సఖ్యము చూపును. అరణ్యవాస వార్త విని మ్రాన్పడి పోవును. శోకమును దాటింప నావము చెప్పిన గువుని కమల నిండుగ నీరు. శుద్ధమైన కంఠము. మాటలోని అవస్థలే తుదకు చేసన్నలోనే నావమాపును. ఇంతటి గాఢానుభూతి కలిగినందునే భరతుడితనిని 'రామచంద్ర

1. రా.క. అరణ్యకాండ - ని. పా - 411 పు.

శపిత బుద్ధి' అని సంబోధించును. రామునిపై గల ప్రేమచ్చే నేనా సమేతుడై వచ్చిన భరతుడు అతనిపై దండెత్తివచ్చెనేమొ అని ఆరాట పడిన భక్త హృదయము సువిదితము.

"ఇది నా తండ్రి పదాంకమునే నిగమ సామోత్సాహ పుష్టుంబు
య్యని వైదేహీ మనోబు ఖాంగముని సంధ్యా వందనార్థిక్రియా
ప్రవణంబై చను బోటులిచ్చటనె నిద్రంబోయె నా స్వామి రా
ఘవ వంశార్ణవ వీచి శారదిక రాకా వారి ఖాతారియున్" 1

భరత శత్రుఘ్నులకు రాముడు సంచరించిన ప్రదేశములు చూపి చెప్పిన సువిదిత అనుభూతి రామ దర్శనముతోని అవని నాథత్వోపనకు ప్రత్యక్షర సాక్ష్యము. అటవికులై నను వారిలో ఇంతటి ఉత్తమ సంస్కారము సత్వగుణ ప్రధానుల సేవిమి వలన ఘటించినదే!

రాముని పదాంకములు అతనికి నిగమమార్గ మునందలి ప్రధాన ఘట్టములట. రాముని సర్వస్వమైవచ్చిన భక్తుడు కదా అతడు. తల్లికి తన చేయి తలగడగ, ప్రభువైన తనకు తల్లి వక్షము తలగడగ ఆ అయ్యలయు, అమ్మయు నిదురించిరని వారిసి పితృస్థానమున రాముని నిలుపును. 'నా ప్రాణమందున ప్రాణమైన ప్రభుని నిద్రా దోష పాలింతునను. భ్రాతృ పరిచర్యకై లక్ష్మణుడు వెడలకున్న రాముని వెంబడించే అడవికొగిడి వాడవనును. సీతా రాముల వనగమన వార్త చెప్పునపుడు కంటనీరు కాలువలగట్టును. వారిని సంగను బాంటించిన తన వాస్తమును నరకుమనును. కానకేసుదాక వారిని సాగనంపిన తన అభాగ్యమును నిందించు కొనును. రామ విరహా బాధ భరింపలేక సుమంత్రుని తనకు తోడుగ మూడు దినములుంచు కొంటినని, అతడే లేకున్న ఆత్మత్యాగము చేసెడి వాడనేమో అని సుమిత్రనుట అతని నిర్వ్యాజ భక్తికి దర్పణము. భరతుని కాకతే రాముని ప్రత్యాగమనాశ సువిని శోక సాగరము నకు అడ్డుకట్ట వేయును. ఇంతటి రామ భక్తి పరుడు కాకపోదునకనే -

'--- లేయి సుమిత్రా! ఆలక్ష్మణుండెట్లో నీ
పుత్రుడట్లేతివి రామచంద్ర కథలో, చున్నాగమో రామచం
ద్రునకుం బూర్వులు పూంచినారు సుమి మీరున్ మీరు --" (అయోధ్య-పాదూ 112 పు)

అని భరతుని ప్రశంసకు పాత్రుడైనాడు.

1. రా.క. అయోధ్య - పాదూ - 88 పు.

వానరగణము

43. వానరగణము

కిష్కింధలో రామ వానర సమాగమము ప్రధాన విషయము. వానరులలో ప్రధానమైన వారు సుగ్రీవుడు, హనుమ, జాంబవంతుడు, అంగదుడు, వాలి, తార, నల, నీల ప్రముఖులు. వీరిలో హనుమ, జాంబవంతుడు రామ తత్త్వజ్ఞాతలు. జాంబవంతుడు కల్పాంత జీవియై రామాగమనమునకై ప్రతీక్షించు వాడు. హనుమ రాముని చూచుచునే అతని మహత్త్వమెరిగిన 'పూత వేద శిఖాసార భూత బుద్ధి.'.[1] మిగిలిన వారు రాముని అతిలోకమైన పరాక్రమమును బట్టి అతని మహత్త్వమును గ్రహించిన వారు. వానరులందరు అతని చరితము విని, అతని పరాక్రమమును ప్రత్యక్షముగ దర్శించిన పిమ్మట అతని ధర్మమూర్తిని, సౌశీల్య మూర్తిని స్మరింపగలిగిన వారు. అంతవరకు వారికి వాలియే మహా వీరుడు. వాలికి మించిన చాపశక్తిని చూపిన పిమ్మటనే వారికి రాముని శక్తియై సంపూర్ణ విశ్వాసము, అతడే పనియైన చేయగలడను నమ్మకము ఏర్పడును. హనుమకు మాత్రము కట్టి ముచ్చువులవసరము లేదు. రామ లక్ష్మణులను చూచునే అవడు 'కామారి ప్రథమాన మూర్తులు, జటాకాంతి స్ఫుటా వహ్ని రేఖా మధ్యేక జగత్ప్రదీపములు"[2] గా గ్రహించును. వారు కామవైరులు. వారిలో కాంతి యున్నది. వహ్నియున్నది. మోహనత్వమున్నది. జగత్తులో ప్రకాశము విరజిమ్మే లక్షణమున్నది. ఈ వివేకము తో హనుమ రామ లక్ష్మణులను గనుగొనును. రాముని కన్నులలో పరమేశ్వరత్వము, అనుజుని కనులలో యోగి రాజ లక్షణము కాంచగల్గిన

1. కిష్కింధ - నూపుర - 87 పు
2. " - 65 పు

దృష్టి వానుమంతునిది. ఇందులకు కారణము వానుమతో లౌకిక భావ దుష్టత లేకుండుట.

సుగ్రీవునిది లౌకిక దృష్టి.

లౌకికాధికార లాభ వాంఛా ధౌర్త్యవశత నాచరించూ
చూపమెంతో
యంత జనుండు దానిదగు దుష్ట ఫలమును దగులు నంచు,
భీతిం దగులుచుండు"[1]

సుగ్రీవుని మనసున వాలిని గూర్చిన భీతి యున్నది. మనో వికృతి ప్రవర్తనతో వికృతికి హేమవు. అందులకే అతడు రాముని కడకు వానుమను 'ఛలాకృతి'తో ఏగు మనును. వానుమంతుడు అవనిని తృప్తి పరచుటకై ఛలాకృతితో ఏగినను తాను తన ప్రభువు ఆజ్ఞపై ఛలిత వేషముతో వచ్చితినని, తన తండ్రి కేసరి, తల్లి అంజనాదేవి, తాను వానుమంతుడనని రాముని కడ తన యథార్థస్వరూపమునే వచించును. రామానుగ్రహమునకు పాత్రుడగును. 'అమ్మకు మేధావి'[2] అని యిట విశ్వనాథ వానుమకు విశేషణము వాడును. అందులకే సుగ్రీవుని కొరకు ఛలిత వేషమ్ము రాముని కొరకు స్వచ్ఛత అవడమును సరించును. రాముని కడ ఛలము పనిచేయదని అవడెరుగును. వానుమలోని ఈ లక్షణము చేత రాముడు వ్యాదంతరమున వర్ణిమడమైనను. "దర్శన మాత్ర తర్పిత వ్యాదంతర భావుడు సాధుమూర్తి'[3] అని వానుమను ప్రశంసించును.

రాముని దర్శనముతో సుగ్రీవునిది వ్యవహారదృష్టి. వానుమది తత్త్వదృష్టి. ఛలాకృతితో ఏగి రాముని విరోధము వహించుటయో, సఖ్యము పూనుటయో

1. కిష్కింధ - సూపుర - 67 పు
2. " - 82 పు
3. " - 88 పు

అది ఇదియు కాక యుండుటయో[1] తేల్చుకొనుమని వానుమను పంపిన రాజకీయ దృష్టి సుగ్రీవునిది. పాశ్చాత్య భగవంతుడే దిగివచ్చినను ఈ నరదృష్టి, వానరదృష్టి యెంత అపమూర్ధము నకు యథార్థమును మళ్ళించును! ఇది యిప్పటి వ్యంజకతా స్ఫూర్తి. తత్త్వదృష్టికలవాడు పరమాత్మాభోగి యోగమునకు అర్హులైన వారిలో మొట్టమొదటి వాడు. కనుకనే వానుమ కే మొదట ఆతని భారము వహించు వైభవమబ్బెను. రామ లక్ష్మణులు అతని ఋజుమతుల పైననే సుగ్రీవుని కడకు చేర్చబడిరి.[2]

ఇక వాలిది ఎదుటి వాని పరాక్రమ మెంచగల వివేకము కలిగియు బలునికి తల వంచని అహంకార దృష్టి. "వాని వెడయకొ దర్పంబు వేలొండు విక్రమ సాహాయ్యమేము సమ్మతింపదు"[3]. అందులకే అతడు ఎరిగి ఎరిగి రాముని చేతిలో మరణమందును.

శుద్ధమైన మనోలక్షణ విశ్లేషణములో సుగ్రీవ, వాలి, వానరుల రామదర్శన విధానమును పరికింతము.

1.3. **సుగ్రీవుడు** : రాముని మనసున సుగ్రీవుని గూర్చిన ఆలోచనకు అరణ్యకాండ అంతమందే బీజము పడెను. రామునికి సీతాన్వేషణలో అతనిని సహాయకుడుగ తెలి పిన వారు కబంధుడు, శబరి. రామలక్ష్మణులు సుగ్రీవుని కభిముఖముగనే యున్నారు. కాని సుగ్రీవుడది ఎరుగడు.

అతడు శత్రుభీతుడు. రాజ్యభ్రష్టుడు. కిష్కింధా నివాసితుడు. ముష్టిమూక ఆశ్రితుడు. రాము డును ప్రియోవిరకిం. రాజ్యభ్రష్టుడు. అయోధ్యా నివాసితుడు.

1. కిష్కింధ - సూపుర - 74 పు
2. " - 121 పు
3. " - 68 పు.

రామ సుగ్రీవులిరువురును సద్భావస్థితి యందున్నవారు. ఒకరి సహాయమొకరికి వలయును. ఋష్యమూకమున అడుగిడరాదని వాలికి గల శాపము సుగ్రీవునికి వరమైనది. కనుకనే రామ లక్ష్మణుల దర్శనమునకు మొట్టమొదట సాహసించగలిగెను.

వారు అతనికి ఋష్యమూక గిరీంద్ర శృంగములను భంగనైన ఉత్తాల దేవములతో, సప్తసాల సమున్నత శాఖాంకములచెంత అమరు కోదండ చూడములతో[1] కనుపించుటు. వీని చూచుచుండగనే వీరి రూపము వెనుకనున్న పరాక్రమము సుగ్రీవుని దృష్టిలో మెరసెను. వీరు ఋష్యమూక శృంగములను భంగగల వారుగ తోచెను. 'సప్తసాల శాఖాంకముల చెంత' అనుటలో వాలి నిర్మూలనకు సమర్థులను భావము తోచెను. దిక్కులు వాలుసింటు 'చాప కోదండ ప్రచండ ధారు' లను క్రూర భావోద్గారులను వాలింతవరకు చూడలేదనును. అతని యెద వారిని చూచిన వానింతవరకు చూడలేదనును. రాముని అపురూప దర్శనము సుగ్రీవునికి చిక్కంబట్టదు. తట్టుకొనలేని అపూర్వమైన అనుభవము.

వారి ఆకృతి విశేషములు చూచుచునే వాలితో సరిపోల్చుకొనుచు సుగ్రీవుడు చూచును. అతనిలో నున్నవి రెండు భావములు- వాలి పక్షమున తనను మీదీరు భంగ వచ్చిన వారా, కాకున్న తాను సఖ్యము చేసి వాలిని జయించుటలో వీరిని వినియోగించుకొనగనునా? ఈసం శయనివారణకే భిక్షురూపమున వానుమను పంపును. ప్రోపతిగ అతడు చారచక్షువు.[2] అతనిది రాజనీతి దృష్టి. వానుడు వారిని కొని వచ్చిన పిమ్మటను రామలక్ష్మణులపై తన ప్రేమను చూపుచునే తన భ్రాతృవైరమును సూచ్యి ప్రసం

1. కిష్కింధ - నూపుర - 53 పు
2. " - 72 పు

గము కల్పించు కొనుచు రామసాహాయ్యమును అర్థించుటకు ప్రేర
కల్పించుచు మాటాడును. 'నేను రానని తాలి దొల్ల రాన
బిసుపైనను చేయవు' 'నిన్ను మించి నాయునికియు లేదు
రాజ్యమును నుగ్రీవ లేరనుటన సమానుడన్' 1 నాగడప
తాక్కి తనుటకు నే గడపయు లేని నే నదేమనగలనే!' 2
అనుచు తన పట్ల రాముడు సాను భూతి చూపు సంభాషణ
చేయును. వాలి దోషములను వల్లించును. 'దయయని మాలి'
తనను లాక్ష్మణ రప్పల నుండనిచ్చినది కాక తన భార్యను మరిం
చిన అన్న అధర్మమును, నిర్దయను నిరూపించును. 3

రామునికిని సుగ్రీవుని సాహాయ్యము నేతా
వేషణలో అవసరము. సుగ్రీవుడు భూగోళమందలి సర్వ
రహస్యములు ఎరిగినవాడు. భూమి జాతను అన్వేషింప
సమర్థుడు. అట్టి అతడిపుడు తన అవసరమునందున్నాడు.
'సజ్జనుడవసు నీ మనసున కతాంతి సూర్యు వాడు భాను
పడ' డని 'వాలిని వధింతు' నని రాముడు వాగ్దానము
చేయును. ఇట్లు సుగ్రీవునికి, రామునికి మధ్య ఏర్పడిన
మైత్రీ బంధము స్వార్థము తో కూడినది. కొన్ని నియమములు
బద్ధమైనది. అందులకే రాముడొక పరి లక్ష్మణునితో 'సూర్య
సూనితోచేతి మి ప్రయోజనంబు మరి పొందినట్లై యున్న
పుండనం బాలయుదు" 4 అనును. వానుమ విషయమున
రాముని అనుభవమిట్టిది కాదు.

సుగ్రీవుడు వానర రాజు. అతని రాము మైత్రిలో
సఖ్య భావములేని ఒక చనవు, నరపతిగా దర్పము ఉట్టునిట్టు
గా ఆడుచుండును. 'వచ్చితి నీవు నీవు మైత్రికై, వచ్చినట్లైని

1. కిష్కింధ - సూపుర - 130 పు
2. " - 132 పు
3. " - 140-146 పు
4 సుందర సంధ్యా - 244 పు

నీవెవరి వాడవు మా కధికారమున్నదిన్,[1] అని చమత్కారముగ పల్కెను. ఆ చెలిమిలోని చనవు చూచి "నీ చెలికారమున్ హృదయ నిర్మలమైనది, వాక్సోధోరణీ భీచమరత్వమున్ నరపతి పికబాల్పేత భావ రమ్యమై తోచిన" దని, 'చమ్ముడు నీవు నాకు వేఱయిన చేమలు గాగ నీ మైత్రితో నేను చతుర్భుజుడనైతి' నని రాముడు ఆనందించును.[2]

సుగ్రీవునికి రాముని మైత్రితో వాలి నెప్పుడెప్పుడు జయింతునా అని ఆరాటము. రామునికి సుగ్రీవ సహాయముతో జానకి నెప్పుడు కనుగొందునా అని ఆవేగము! వీరి ఈ మైత్రిలో ఈ లోక సామాన్యమైన మనస్తత్వమే వ్యక్తమగుచు విశ్వనాథ హృద్యముగ విశ్లేషించును. జానకి నగలను చూపిన సుగ్రీవునితో "వాడెవడో నాకు చూపింపవలయును. మాంస శకలములు వెలికి వచ్చునట్లు వేను తూట్లు తూట్లుగ పొడుతు"నని రాముడనును.[3] రావణుని చూడ లాంకెరిగియు నెప్పుటి లేదని రాముడు భావించు చుండెనేమో యని సుగ్రీవుని మనసు ఖేదపడును. "అది నేనెరుంగను. నీ జానకిని వెదకి తేకున్న నేను సుగ్రీవుడను కాను. అన్నముగ నా పనులను చేసికొనుటకే నీ సహాయము చేయలేదు. నా వైరము తీర్చుటకే వచ్చితివా యేమి? నాపై నమ్మకము లేకున్న నీ గవేషణము నీవు చేసికొనుము"[4] అని నిష్ఠురమాడును. రాముడు సుగ్రీవుని మైత్రిని చెడగొట్టు కొనడు. "చాలు చాలయ్య సఖుడ! మన విరోధులు. నీ కష్టమునకు నేను, నా కష్టమునకు నీవు. నిన్నే నేను ఉన్న పాటున జానకిని తెమ్మంటినా! నీకు మంచిదినములు రాకుండ నాపని చేసిపెట్టు మంటినా?"[5] అనుచు

---

1. కిష్కింధ - మూపుర - 192 పు
2. " - 195 పు
3. " - 197 పు
4. " - 198 - 201 పు
5. " - 202 పు

ఉట్టంకించినట్లు మాటాడును. రామ సుగ్రీవుల మైత్రిలో లోక సహజమైన ఈ లక్షణములు ముడి వేయుట లోకమును వేడి కసము లేని దనిన కవి చిత్రణ లేని లేదు.

రామ శక్తి - సుగ్రీవ భావన: కానుమ రామలక్ష్మణుల మహాత్మ్యము నెంతగా స్పష్ట పరచినను అనుభవము చేత, పరిశీలనము చేతనే గాని సుగ్రీవుడు రాముని యథార్థతత్త్వ మును అవగత మొనర్చు కొనలేదు. ఇది వానర జాతి లక్షణము. అంతగా రాముని తో మైత్రి యొనర్చు కొనియు రాముని బాణ శక్తి ప్రత్యక్షముగ చూచినగాని సుగ్రీవు నికి ప్రత్యయము కలుగ లేదు. వాల్మీకము నందిది సుగ్రీవుడు వాచ్యా మొనర్చును. కాని విశ్వనాథ సుగ్రీవుడు దుందుభి కథ, సప్త సాల భంజనక్రతత్త్వ ములను రాముని కి వర్ణించుచు చెప్పుటలో దీని వ్యంగ్యమొన ర్చును. ఆ వ్యంగ్యము గ్రహించిన రాముడు దుందుభి కాయ ము తూలదన్ని సప్త సాల భంజన మొనర్చి సుగ్రీవుని కి సంశయ నివారణ మొనర్చును. "ధనుర్ధరిద్రమీ ధరణి మహా విచిత్రము మీ కడి వాలి నేర్పటించని పించె" [1] నని వాలి పరాక్రమమే నేర్పుమనకు గిట్టు రాయిగ నెంచు వానరుల అవివేకమును ఉపవాసించినట్లును.

సుగ్రీవుడు తనలోనున్న సందేహములు గ్రహించియే రాముడు తనకు ప్రత్యయము కల్గించుటకు మహాసాహసములు చేసెనని గ్రహించును. [2]

"సర్వ జీవ హృదయ సంగత పరిసూక్ష్మ భావవేత్త
యేమెల ప్రభువితండు
సుదృఢమైన లోచి యీ పని చేయు నిది చేయడంచు
నేంచలేము" [3]

---

1. కిష్కింధ - నూపుర - 291 పు
2. " - 361 పు
3. " - 362 పు

అని నిర్ణయించుకొనును. ఇప్పుడు సుగ్రీవునికి రాముడు 'ప్రభువు'. అనుగ్రహించిన ఏ సహాయమైన చేయగల సర్వసమర్థుడు. సుగ్రీవాదుల పరిధిలో ఒక మహా విద్యావిస్ఫారముగ నెంచబడు వాలి ధనుర్విద్య శ్రీరాముని కొక లేల. వేల. అవివేయము నెరిగినంత సుగ్రీవుడు రామసఖుడే కాదు. భక్తుడే యగును. 'నిన్ను సఖునిగ మన్నింతు నిన్ను దైవముగను యజింతు నీవె నేనుగ రమింతు' 1 అను వాదాత్మ్యమును భజించును. రామునిపై సుగ్రీవుని భక్తి కేతువులకెందు. బకటి రాముని శక్తి. వేరొకటి తన హృదయ సంగత భావము తెలిసి రాముడు పల్కిటి.

సుగ్రీవుని రామభక్తి: తన కష్టములను తీర్చుకొనుటలో ఇక రాముడే సుగ్రీవునికి ఆలంబనము. అన్నగారి నంతగా కోరి జయించి, అతని మరణా కేతువైతి నని వాలివధ పిమ్మటి మనస్తాపమునకు లోనై ఆ బాధ రామునికే విన్నవించుకొనును. 'పాపము పుణ్యమంటని స్వభావ మవేశ్వరుడీవు. జనన మరణాది పరంపరు డీవు' అనుచు 'సాగసను నీ మొగంబు గాంచియే ఈ సమస్యను తీర్చుకొనుచుంటి' 2 నని పల్కును. ఈ పాప పుణ్యములకు పరిష్కర్తయు దైవసమునిగనే సుగ్రీవుని అంతరమైన దైవ సంస్కారము రాముని భావించును. 'అతడు తన నిత్య సంశోధన వాక్ప్రదేశిక దివ్యమూర్తిగ' 3 రాముని సంబోధించును. సుగ్రీవ రాముల అనుబంధములో ఈ జ్ఞానయోగ సద్బంధము విస్ఫోటాధి తోర్పులో విశేషము.

రాముని రాక సుగ్రీవుని జన్మమనెడు శుక్తిలో పడిన స్వాతి వాన చినుకు. దీనితో నత్యసుల్లలో ముత్యపు

---

1. కిష్కింధ - పూర్వార్ధ - 341 పు"
2. కిష్కింధ - గజపుష్పి - 363, 364 పు"
3. " - 367 పు"

బిడ్డ మేల్పడినది. సుగ్రీవుని వానర సంస్కారము ఉత్తమ సంస్కారముగ పరిణమించినది. తాను పట్టాభిషిక్తుడై సింహాసనమున కూర్చొనినపుడు రాముని మోమే అన్నున స్ఫురణ యట్లు తనకు భాసించుచున్నదనుచు, వట్టి కుటుంబం దిందుగా కమ్మ వేచిన యుత్తప్ప సహాయిష్టాన్ని మును పరిష్కరించుగాక, బొల్లియున్" 1 అని సుగ్రీవుడను టులే ఈ పరమార్థము ధ్వనిం. రామ సఖ్యమున సహవాసమున పొందు ఆనందము అనుభవమునకు వచ్చిన పిమ్మట ఇకొక సుఖములన్నియు మత్తస్సములు, అనిపించినదట సుగ్రీవునికి. ఎంతటి భోగములందున్నను అతని చిత్తము రాముని పదములందే లగ్నము.

వర్ష వేళ అతిక్రమించినను వారు రామకార్యమును వర్ష లేదను కోపముతో వచ్చిన లక్ష్మణునితో సుగ్రీవుడు తన సమస్త భావనాదర్పణమును రామ మూర్తియే వెలుగునని, తన ప్రతుకంతయు రామార్పణమైనదని పల్కెను. నాలెవిన్ రాజ్యము, కీర్తి, తేజము, ప్రేమ, సుఖము అన్నియును రఘు రామ పదార్పితములని ప్రేమతో వచించును. 2

ఇంతటి ఆత్మసమర్పణ బుద్ధి యున్నందుననే సుగ్రీవుడు రామ తత్త్వములోని సూక్ష్మ రహస్యములను లక్ష్మణునకే వచింపగల వాడయ్యెను. "రాముని లో కోపము, దుఃఖము - ఇవి యున్నియు తాత్కాలికములు. అతడెల్ల ప్పుడును శాంత భావ నిశ్చలాత్మ. వానిని చట్టి నీకును, నాకును వికారము లొప్పునే గాని అతడు వికారము చెందడు" 3 అనుచు లక్ష్మణుని క్రోధమునకు మందలించునట్లు తానెరి

---

1. కిష్కింధ- నియమపాలన - 48 పు॥
2. " - 401, 403 పు॥
3. " - 402 పు॥

గిన రామ తత్త్వమును తనని ఒక మహా రహస్యమును వచించుట సుగ్రీవుని విజ్ఞత. రాముడు ప్రకృతి. మిగిలిన సృష్టి యంతయు వికృతి. - - - - - ఈ సత్యము సుగ్రీవ ముఖమున విన్న లక్ష్మణుని కనులు చెమ్మగిల్లినవి. అతని విశేష దర్శనము అవగతమై 'సకలుడు, భరతుడు, నేవు ఆర్ద్రచిత్తులు. రామ కథాగురు ఘట్ట భూతులు.' అని ప్రసంసించును. సుగ్రీవుని పై మాటలలో విశ్వనాథ కాంతరస నాయకుడుగ రాముని తెర్పుటలో తాను చూపిన విదగ్ధతను ధ్వనింప చేసిరి

కాష్కింధలో రాముని తో అనుబంధమేర్పరచుకొని కామ్య సఖ్యము లో ఉత్తమ సంస్కారము ప్రాప్తమగుటకాగా రామ తత్త్వమును గమనించి, తన ప్రమకే కాకూర్చితవు గావించిన ఉత్తమ సఖుడు, భక్తుడు సుగ్రీవుడు. సుగ్రీవుని ఈ సమార్ద్ర చిత్తము కల్పవృక్షమున ప్రస్ఫుటము. 1 సారణుడితని 'పరమ రామాభిమాని' గ రావణునికి పరిచయ్యమొనర్చును. 2

4-3-2

వాలి - తార : వాలికి రామ పరాక్రమములను గూర్చిన ప్రత్నయము అంగదుని మూలమున అందింప వలసి వచ్చెను. నలుడు, నీలుడు, తారుడు మున్నగు వారు అంగదునితో పల్కిన మాటలు రాముని సత్య పరాక్రమమును గూర్చి వానరులలో కలిగిన భావములకు అక్షరాకృతులు. వారి మాటలను బట్టి అతడు 'అసమాన పరాక్రమ వంతుడు'. 'శూరుడు, సారథ్యుడు' 'ధర్మ భంగ కోపన మతి'. 'చాప ధూర్వటి', 'ప్రభా జలజాప్తుడు'. ఆతని తమ్ముడు తాపశుడే. 'ఆయన ముట్టిన బాణము వేగమున క్రౌంచాద్రిని ఘట్టించిన భాస్వ

---

1. సుగ్రీవ దర్శనములోని తాత్త్వికకోణము పూర్వోపకరణమున ప్రస్తావింపబడుటచే ఇట తిది స్పృశింపబడలేదు.
2. యుద్ధ - సంశయ - 137 పు"

శర పట్టాభిషవనము వ్రయ్యి పరచినది.' అని వినుడును.
'ఘోరసంగ్రామ దమానుడు' 'ఉగ్ర తేజుడు' 'మహితమూర్తి'[1]
ఇట్టివి రాముని పరాక్రమ గాథల ప్రకటనములు. వాలికి రాము
ని శక్తిని గూర్చి ప్రత్యక్ష జ్ఞానము లేదు. కనుక అతనికి తెలి
యవలయును. కాని గోటి మీటుతో దుందుభి కాయమును
పది ఆమడల దూరమున పడునట్లు త్రోసి వేసిన రామపాద్ర
మము వాలి పరాక్రమమున కెన్ని రెట్లు ఎక్కువైనదో పోల్చి
చూచుకొని ఆ విశ్వాసముతో, ధైర్యముతో, ఆ రాముడు తమ
అండగా నుండెనన్న ; గర్వముతో, రాముడు
తెల్పుమన్న సందేశమును తెలుపు చుండి మను కర్తవ్యదీక్షతో
వానరులు అంగదునికి ఒసగిన సందేశము ఈ వీర గాథా
ప్రకటనము.

'మన వివేకము మన్నించు మనల సగము మృగము
లుగా చూచు' 'చాటునుండి మనల చంపను వచ్చును
మాటుపెట్టి' 'విభుడు రాముడు క్రూరుడో వేటకాడు.'
అని అవని ధర్మ నిష్ఠాస్పృహని కూడ వచించినారు నీలాదులు.
ఇది రాముడు వాలికి పంపిన సందేశము.

ఈ సందేశము వెడలుటకు పూర్వమే వాలికి
రామ పరాక్రమ వార్తలు అంది యుండవచ్చును. ఈ వార్తలు
రాముడు వాలిపై కరుణతో తన శక్తిని, రక్తిని ముందుగ
అతనికి తెలియ పరచుటకు తానుగా పంపినవి
(అంగదుని ద్వారా పంపినవి). సుగ్రీవుని వలె వాలికి ప్రత్యే
క్ష జ్ఞాన మవసరము కాలేదు. రాముని అండతో సుగ్రీ
వుడు యుద్ధమునకు తనను ఆహ్వానించి నపుడే అతనికి
తన పరాజయము తప్పదని తెలియును. కాని రాముని

---

1. కిష్కింధ - నూపుర - 369 - 371 - 373 - 377 పు.

ధర్మజ్ఞులపై విశ్వాసముతో తనకు ఆపద రాదని ఎంచును. వాల్మీకమున తనను యుద్ధమునకు పోవలదనిన తారతో వాలి 'ధర్మజ్ఞుస్సన్ కృతజ్ఞుస్సన్ కథం పాపం కరిష్యతి'[1] అని రాముని ధర్మజ్ఞత పట్ల విశ్వాసమును ప్రదర్శించును. విశ్వనాథ వాలిలో రాముని గూర్చిన ఈ యెఱుకను ఇంకను విశేషముగ చిత్రించును.

తార శ్రీరాముని గుణ విశేష కథనము చేసి సుగ్రీవుని యువరాజును చేయుమని, రాముని ముందునీవు నిలువజాలవని పల్కును. అపుడు వాలి 'ఇంతకంటె సూక్ష్మమున్నది నీకు చెప్పెద' ననుచు 'అతడు అఖిలాస్త్రవేది. వాను వేయు బాణమున లయాగ్నిని కూల్చునో, మేరుపర్వతుని, బ్రహ్మను సంహరించునో అతనికే చెల్లును. చాపపాణియను అతని కెదురు నిలువజాలము. నేను మల్లయుద్ధమున ప్రవీణుడనే. కాని అతడు నా దెసకు మల్లుడై రాడు. ఇది విషమంపు కార్యము.'[2] అని పల్కును. శ్రీరాముని అతిలోకపరాక్రమము వాలికి తెలిసినట్లే కదా! వాలికి రాముడు వీరరసావతారుడు. అతని చేతిలో తన మరణము తథ్యమని అతడెరుగును. కాని యిపుడు సుగ్రీవునికి యువరాజ్ఞీ పదమొసగుట, అతనికి లాస్యసుటు. అది వాలి అహంకారమునకు తగనిది. 'అతఁడే మంచు వచింపునే తెలియునా? యన్నిన్నయెన్నోళ్ళకే మతి సూత్రమ్ము ప్రేమ యెట్లొసగెడున్ మాయన్నయే మేమన్న మన్ను తినుమా నాఁడును నేఁడటుంచు నెఱుఁగఁడు లోకుఁ" నను చు, సుగ్రీవునిచే ఆ అవమానపు మాటులు అనిపించుకొనలేక యుద్ధమున కేగును. వాని ఆత్మోన్నత మోహమునకు, అహంకారమునకు దర్పణమిది.

---

1. వా. రా - 4-16-క్లో 4
2. కిష్కింధ - సర్గపుట్టి - 86 పు
3. " - 97 పు

తానై రామోదనాయముం జేయుం బోడను నమ్మోక్తము
తోనే తాను యుద్ధమున కేసు చుంటినని తారతో వాలి
పల్కెను. ఆ నిశ్చయము చూచి తార 'ప్రాభావ్యమైమపాత
మున సరసి, బోలె చెప్పేది పరిదీన మూర్తి' 1 యనును.
రామ బాణముతో నేల కూలిన వాలి యనుమాటలు వాచ్యా
ర్థమున వెక్కిరింపు మాటలుగ, వ్యంగ్యార్థమున రామపరా
క్రమ విశేషమెరిగిన వాలి జ్ఞానమును చూపునవిగ కవ్పట్టును.

'తెలిసి మే వచ్చినాడ నే తీరిదెల్ల, దెలిపిమే చెప్పు
చున్నాడ దేవతలకు
కాలమునకు నెల్ల లోకంబులకును నాకు నప్పంబు లేదయ్య
నాథనాథ" 2

రామ బాణము- వాలి: రామ బాణము వాలి
మేన వాకి అతనిలో కలిగించిన అనుభూతిని విశ్వనాథ
విశిష్టముగ చిత్రించును. వాలి సామాన్యమైన బాణపు
తాకిడిచే చనిపోవు వాడు కాడు. రాముని బాణము ఘోరా
శని పాతమంత పటువయ్యునతనికి అంతగా వేదన కల్పింప
లేదని, అంతగా కాల్పలేదని కవి యనును. ఇది రాముని
అనుగ్రహము. రామ బాణ ప్రేమాతుడై పడియున్న వాలిని
'పరమోదార విచిత్ర భాసుర మహాం పర్ణాప్త దేహుడై'
దివ్య రథములో యోగివలె నుండెనని విశ్వనాథ వర్ణించును.
ఈ యోగికి మోక్షము రామ బాణ స్పర్శచే సిద్ధించును. ఇది
వాలి మరణాసన్నవేళలో సూచించును.

వాలివధలో శ్రీరాముని అధర్మ వర్తనము లోకము
వేలెత్తి చూపులను వాలి చేతనే అనిపించి రామునిచే సమా

---

1. కిష్కింధ - గజ పుష్పి - 100 పు
2. " - 156 పు
" " - 129 పు

స్థానము చెప్పించు వాళ్ళకి మార్గమునే విశ్వనాథ అనుసరించును. వాని రాముని సంభాషించుటలో, పలికిన మాటులలో ఆర్ద్రతా లక్షణము సంపన్నమైనవ్వుట విశ్వనాథ విశేషము. ఇది రామ బాణ ప్రభావమునే ఉద్దీప్తమైన సంస్కారము కావచ్చును.

"నీవేమిటి శ్రీరామా! ఈ విమలేతరము కార్పేమేమిటి రామా!" 1

అని తనను శిక్షించినందుకు కాక, లోకనిందకు గురి యైరాము డు తన పేరు పెడగొట్టి కొనెనని వాలి జాలి పడినట్లు చిత్రం చుట అన్న రామాయణ కర్తలలో అరుదైన ఆర్ద్రగుణము. తన తమ్ముడు సుగ్రీవుడు రాజ్యలోభముచే స్నేహభావతం పరమోదాత్తుడను . రాముని చే ఇట్లు చేయించెనని వాలికి బాధ.

"అయ్యో! రాఘవ! ఏమి చేసితివయ్యా! యీ చంద్రతారం బుగా నాయన్ నీ దెస మచ్చ చెప్పు పని మేఁడో వాఁడు మూర్ఖుఁడై మయ్యెఁబై - చను నీ యుదాత్తచరితంబున్ ఖండదేశం బియ్యుం బట్టి మతిన్ విసంబు కలిపించెన్ భూగలుబ్ధాత్మ్యుడై" 2

అని తన స్వార్థమునకై రాముని కీర్తిని మలిన మొనర్చిన సుగ్రీవుని నిందించిన మెత్తని మనసు వాలిది. అతనికి రాము డు వనను చుంపెనను బాధ - కాదట. రాముడే చర్మ వలన అప్రతిష్ఠ పాలయ్యెనను వగపు ఎక్కువగనున్నదట.

తాను అంత పాజన్యముగ పలుకుచుండినను, లో లోన రాముని పై కోపము లేక పోలేదని, కాని రాముని చూచుచుండ అతనిని నిందించుటకు జిహ్వ రాకున్నదని

---

1. కిష్కింధ - గజపు పేజీ - 132 పు"
2. " - 136 పు"

వాలి అనును. ఇది రాముని లోని రమణీయలక్షణము వాలిలో కల్గించిన ప్రభావమో! రాము బాణ స్పర్శా ప్రభావమో!

రాముడు బాణము వేసిన వేరును బట్టి అవని మోనవాలోవ శక్తిని నిరూపించుట కల్పవృక్షము నందలి వాలిలో ఒక విలక్షణత. సప్త తాళ దళన వ్యాపారము కంటి, యుద్ధ వేళా పరిచంక్రమణ మందు తానున్నపుడు వక్షమున సూటిగ బాణము వేసి చంపుట ఆస్పర్శమును "నాదు వక్షంబు నంబి నారాచము క్రమ్మ టుబ్బురము పైవెలి వేని యుబ్బంబు వేలా నారాయణుడై సుదర్శన సముల్లాస శాక్ష్మక్రియన్" [1] అనును. రాముని చాపవిద్యా విశారదులలో సుదర్శన వేల దర్శించి రాముని నారాయణ వ్యూహమున సుప్రతిష్ఠితమై ఆజ్ఞానముతోనే వాలి కన్ను మూయును.

రాముడు తనతో మల్లయుద్ధ మాడిన తానే గెల్చెదివాడనని, అప్పుడైన 'సరసాషాఢ మనోజ్ఞ నీరద తనుడు' డగు అతనిని చూచుచు చంపలేక పోయి యుందునని వాలి అహంకార వచస్సులు పలుకును. ఇది అతని లోని జీవలక్షణము. రాముడు ధర్మ సూక్ష్మములు వచింపుచు, అతనిలోని అహంకారమును కూడ ఖండించును. నీ నేరమున కెంత శిక్ష పడవలయునో అంత మాత్రమునే నా బాణ మిప్పు డు సంకల్పించినది. నిన్ను మన్నించినది. లేకున్నచో కాయము ఖండ ఖండములు చేయుటో, నీ అనుచులనువెంటనే ఉత్సాదింప చేయుటో చేసియుందు' ననును. [2] అహమే దోషమునకు తెల్పి, తప్పు తెలిసి శిక్షనుభ

---

1. కిష్కింధ - గుజరాతీ - 146 పుట
2. " - 197 పుట

వించిన వాడే ప్రార్థ సేతులందేసునని[1] భయమొ పుట్టేను. అజ్ఞానము, అహంకారము వీడిన గాని అతడు మోక్షగామి కాడు. ధర్మనిర్ణయముతో పాటు మోక్షప్రదాయకమైన ఈ అనుగ్రహాతును కూడ రాముని చర్చలలో, మాటలలో జోడించుట విశేషము.

శ్రీరామ చంద్రుని పరమార్థ బోధలో వాలిలో ఎంత మార్పు! 'ఆనంద వీథి వీరా! అఖిల లోకైక ధానుష్కా! నేనె వచ్చిచినయన్న మోహానివార్థ నిశేజబంధు- నా నిందుకోరిక తీరిన పండినది నేడు నాకాచమొక్కి'[2] అని తన మోహానివారణకు విన్నవ నిశేజబంధునిగ రాముని తర్కించుచు అసువులు చాలించును. రాముడును సాశరము అమృత దిగ్ధము. నీవు మహేంద్ర లోకాతిథ్యంబు స్వీకరింపుమ' వనును. రావణుని యందును రామ దర్శన ఆలాపముల వలనను, బాణి ప్రర్థవలనను ఈ అహంకార విచ్ఛేదము, అజ్ఞాన నిరాసనము విశ్వరూప వర్ణించును. వాలి రాముని సూర్య సంకాశునిగ దర్శించుచు మరచినట్లు వాల్మీకి చేసిన సూచనకు[3] విశ్వరూప విపుల వ్యాఖ్యానము కాంచును. "వధించుటే కరుణ అన్నక స్వామినే యయ్యెనో - - - - - సార్థముగానైనది" అనుచు, 'అస్మత్పు రాసేక పుణ్యాంబులు పండినవో ఏమొ' అని తృప్తి నందుచు, 'బయా సుని సమురా! రామభద్రా! ప్రభో! నీచేత మరణించుటొక అర్హావిశేషము"[4] అనుచు రాముని లో పరమాత్మను దర్శించి 'కృప చేసి అనుచు రాముని లో పరమాత్మను దర్శించి 'కృప చేసి అను

---

1. కిష్కింధ - శుభపుష్పి - 198 పు"
2. " - 200 పు"
3. వా. రా - 4 - 17 - 52 శ్లో"
4. కిష్కింధ - శుభపుష్పి - 210, 212 పు"

జ్ఞ్ఞ నాసంగతే' అని ప్రాణనిష్క్రమణమొనర్చుబాలకుని రామని అనుమతి వేడుచు మరణించిన సమూర్ద్ర చిత్రము వాలిది. వాలిలో ఈ స్నిగ్ధ చ్రేము రాము ప్రభావము వలన కలిగిన దనుట విశ్వనాథ నిరూపణలో విశేషాంశము.

తార :

"నా కంటె గూఢ తారకు నీ కథ తెలియును జుమీ మనోహర వృత్తీ" 1

అని తార వివేకమును గూర్చి వాలి రామునితో అనును. తార వానరులలో రాజనీతి విశారద. నలనీలతారాదులతో మాటలను బట్టి రాముని పరాక్రమమును ఆమె నిర్ధారించగలిగెను. 'ఆరామ వృక్షాయతనాల కపోతకుల సయిత మాంధాతయూదు తప్పెర్ల మిత్' 2 అనుచు అతని పరాక్రమవలను గ్రహించును. భార్గవ రాముని పేరు విన్నంత అతని శౌర్యము వైవభక్తి మనసును తాకును గాని యితని పేరు విన్నంత 'హృదంతరంబున విచిత్ర మైన ఆకర్షణాము దీపించు' ననుచు 3 అతని రమణీలమును విశ్లేషించును. "భీయన మేఘమే సూర్యులకు వెల్లర కాదిమ సూర్యుడైన యట్లాయత ధర్మమూర్తి" 4 అని ఆతని ధర్మమార్గమును విమర్శించును.

తారచెప్పిన మాటలన్నియు రాముని జీవితమునకు అవసరము చేసికొనిన వారి మాటల వలెనున్నవి. ఇతడు దైవములకు దైవము. అతని ముందు పౌరుషము పని చేయదు. 'ఏ దైవములు వచ్చి సాయపడుటకు వేని పుడ్డిం తునో నానాదైవతములు మూటకట్టుకొని ఈ కుహస్వామిపై అరుదెంచె' నని పౌరుషమును మించిన దైవశక్తిగా తార రాముని సంభావించును. "ఎచ్చటి నికామ మధర్మము గూడుకట్టి

---

1. కిష్కింధ - గజపుష్పి - 154 ప. (పద్యసంఖ్య ముద్రణంలో లేదు. పుట-56).
2. " - 64 ప.
3. " - 65 ప.
4. " - 68 ప.
5. " - 78 ప.

నా పాదులు పెల్లగించుటకు' ఇక్ష్వాకు ప్రభువులు వత్తురని, అధర్మ లక్షణమును ఆదిమ మూర్ఖులను ఆ ప్రభువు తెరుగునురని తార రాముడు రాజ్యము విడి వచ్చినది అధర్మపు పాదులు పెల్లగించుటకే కాని కేవల పితృవాక్య పాలన కొరకుకాదను సత్యమును కనిపెట్టి వచించి నట్లాడును. రాముని చేతిలో వాలి మరణము నిశ్చయమని ఆమెకు యుద్ధమున కేగునాడే తెలియును. ' ఉద్ధి ప్లాంబక కాల శుద్ధు డవం డోవీ స్వామి! యస్పోటు పోవద్దయా' అని యెంత చెప్పినను నా వాక్యంబు పాటింపక యీసీతని చెప్పు కొంటివని విలపించును.

అంత యెరిగియు తన భర్తను రాముడు చంపినందులకు అందరు వానరులలో ధైర్యముగ అతనిని విమర్శింపగల జాణ ఆమె యొక్కతె యే. ఆమె మాటులలో విశ్వనాథ ఎంత అపహాస్యమును పోడించునో! " నీవు సమస్త ధర్మములు నెరిగిన నేరువు కాదవు. సమస్త శిక్షలును నేర్చిన వాడవు. ఆవిష్కృత ధర్మా ధర్మ! గాత్రమునందు సగము ఖండితము కాగా సగమును మిగుల్చు టెట్లు? " నన్ను కూడ భర్త కడకు చేర్చుట ధర్మమని రాముని కే బోధించును.

ఋష్యమూకమునే సుగ్రీవునిపై కోపముతో లక్ష్మణుడు ఆవని అంతఃపురమునకు వచ్చిన పుడును తార ప్రదర్శించును. 'అంతఃపుర ప్రదేశమునకు వచ్చి నారి లాగితివే. చెలికార మునందెవ్వైన చెల్లను లెమ్మని మందలించును. నీవే అంతఃపుర ప్రదేశమునకు వచ్చుటకు ముందెన్ని క్రొత్త వానరములు కనవచ్చినవో గమనించితివా? వారెవరో ఆలోచించితివా? అంత ప్రయత్నము లేక యుంటిమను గంటివా!' [1] అనుచు సుగ్రీవుని పక్షమున నిలిచినది. రాజ్య వ్యవహార జ్ఞానమును చూపినది. రామ కార్య నిర్వహణమును గూర్చిన ఆలోచనలు తారకు

---

1. కిష్కింధ - ని.పా - 347 - 361 పద్యములు

కూడ భాగస్వామ్యమున్నదని ఈ మాటలను బట్టి తోచును. ఇంత దవ్వు వచ్చినది, ఫోరక పోవుటేల రాముని చూచి పొమ్మురక్ష్మ్ , అనుచు అతని కోపమును పై వీరు చెప్పినట్లు చేసిన చమత్కార వాక్ప్రతుర వాక్య.

వానరులలో రుమ కేవలము సుగ్రీవుని భార్యామాత్ర మే. కాని తార ఆ రాజకీయములలో పాలు పంచుకొని అటు వాలికి, ఇటు సుగ్రీవునికి ఆ రాజ్యపుటేలుబడిలో తన బుద్ధి వైభవముతో సమాకరించిన ప్రతిభామతి. అట్టి ప్రతిభామతి కావుననే శ్రీరాముని రాకతోడనే అతని జీవితతత్త్వ మంతయు అందరికంటె అధికముగ అవగతమొనర్చుకొన గలిగినది. రామకార్య నిర్వాహణలో సుగ్రీవునికి తన మతి చమత్కృతను వినియోగించి తోడుగ నిలచినది.

వాలి మరణానంతర 'పరిదీన మూర్ఛా వ్యాదంతర దుఃఖ, సూఢ కోపయు' నై రాముని గూర్చి పలికిన నిందాగర్భ వాక్యములకు రాము డొసగిన సమాధానము లోని జ్ఞాన బోధ తారను నిశ్చేష్టు రాలినొనర్చి, ఆమె దుఃఖముపశమింపజేసిన ట్లుకవి వర్ణించును.

"ఆయమ కోపము దుఃఖము నాయము సాత్వ్రాసమశేల మంతర్ధత్తై
శ్రీయుతుని రామచంద్రుని ప్రేయం కంఠస్వరంబు వినుమన్నిలిచెన్" 1

ఇది రాముని సంభాషణలలో సర్వులు పొందిన అనుభూతి విశేషము. ఇది తారకును అబ్బినది. ఇది ఆమె అదృష్టము.

4.3.3.

అంగదుడు: అంగదుడు వాలి కుమారుడు. వాలి మరణము రామునికి చేదనైనది. అది సుగ్రీవుని ప్రేరేపణ వలన జరిగినది. అంగదుని అంతరాంతరములలో సుగ్రీవునిపై కోపమున్నది. సుగ్రీవుడు రాజయ్యెను. అంగదుడు యువరాజు. దక్షిణదిక్కునకు సీతాన్వేషణార్థము పంపిన సేనలకు అంగ

1 కిష్కింధ - గజపుష్పి - 391 పు॥

దుడు, వానుమ, జాంబవదాదులు ముఖ్యులు. తన తండ్రిమరణమునకు హేతువైన రామసఖ్యమునకు కారకుడు వానుమ. అంగదుడు ఈ దూరభూమిలో తన తండ్రికి జరిగిన అన్యాయమునకు ప్రతీకారము జరుపుటకా అన్నిట్లు కంటె సుగ్రీవ వ్యతిరేక ఉద్యమమునడపును. దీనికి వానుమ కోపించి మాఫ్లేం భావము వహించును. కాని ఈ కోప తాపములకు ఇది తావు కాదు. ఈ కార్యము సుగ్రీవ కార్యము కాదు. రామ కార్యము. దీని నెరిగిన జాంబవంతుడు కార్యమును సానుకూల పరచును.

అంగదుని కోపమంతయు వాలిపై వేరిపైగాని తన తండ్రిని అంతమొందించిన రామునిపై కాకపోవుటే చిత్రము. రాముని చేతిలో మరణించుటయే మన భాగ్యముగ తలచిన అంతరంగము ఇందులకు సాక్ష్యము. సంపాతి చేతిలో తాము మరణింతుమేమో యన్న భయముతో అంగదుడు 'మరణమెట్లును తప్పదు. రామచంద్రుని ముఖ చంద్రుని చూచుచు చని పోవుట ఒక సుకుమార బంధము. నా తండ్రికి ఆ భాగ్యము లభించినది. అది నాకు లభింపదే! అతని కొడుకునై ఆ భాగ్యమునకు నోచనే!' అని వ్యథ నందును.[1] అన్యోన్య ఆత్మీయమున సుగ్రీవునిపై కోపముతో అతనికిదూర మనుదమున్నను రాముని చూడకుండ మనగలుగు టెట్లని తల్లడిల్లును.[2] సంపాతికి ఆహారముగ చిక్కినవేళ అంగదుడు రామచరితమును గూర్చి, అతనితో అనుబంధించిన వ్యక్తులను గూర్చి కొన్ని నూత్న సత్యములను ఆవిష్కరించును. రామ కథా విభవ వీధిలో ఆ అయోధ్యనుండి చూచిన అతనితో అనుబంధము కల ప్రతి వ్యక్తికిని దుఃఖ సంతమలు తప్పవు. ఆయన ముఖచంద్ర దీధితులు ఆత్మలో సుస్థిరనిలయుండు

---

1. కిష్కింధ - అన్వేషణ - 209 పు
2. " - 184 పు

ఆనందము తప్ప వచ్చిన వన్నెయు ఆ జీవులకు దుఃఖము వేసట. మహాపురుషుల చరిత్రలే అంత. వారికి సాయపడు వారికిని ఈ దుఃఖ భాజనత తప్పదని అంగదుడు చమత్కరించ పల్కెను. [1]

సంపాతి చేజిక్కినపుడు రామభక్తి వివరణాత్మకమైన తన స్వాగతములో, సంపాతి జాతి వాడగు జటాయువు ప్రసంగముతో పారమార్థిక, లౌకిక ప్రయోజనములు రెండును నెరవేర్చిన రాజనీతి చతురుడు అంగదుడు. ఈ చాతురి మూలో ఇతడు ఆ వారకు తగిన తనయుడు. తన స్వాగత మునెపమున తాను మహాను భావుడగు రాముని పక్షమున వచ్చితి నని సంపాతి కైరుక పడునట్లు చేయుట, పక్షి సంతతి వాడగు జటాయువును తలచుట సంపాతి తమను మన్నించి వదలి వేయునేమో యని అంగదుడు వేసిన పథకములు. అతని పథకము ఫలించి తాను తలచిన సర్వము అతిశయముగనే నెరవేరినదని అంగదుడు సంతసించును. ఇది అతని రాజనీతి మతి విభవము. వానరు లిందులకే అతనిని సాభిమానతారక ఇతనిని నేటి మతి విభవునిగ తోర్చిరని, ఇతడు సౌమ్యచంద్రునికి బంటు మాత్రమే కాడు. రాజకార్య నిపుణుడైన రాయబారి కూడ' అని తలచును.

అంగదుని రామభక్తి వాల్మీకము నందున్నదే. కాని అతడు రామ చరితమునకు చేసిన విపుల వ్యాఖ్యలో, సంపాతి ఘట్టములో అతని రాజనీతి చతురతను సూచించును, అతని జీవలక్షణ వ్యాఖ్యానముగ ఈ ఘట్టమును తోర్చులు విస్తృతార్థ విదర్భవ-

---

1. "తథా సర్వాణి భూతాని తిర్యగ్యోనిగతాన్యపి
ప్రీయం కుర్వన్తి రామస్య తస్మాత్ ప్రాణా న్వథా వయమ్
అన్యోన్యముపకుర్వన్తి స్వైకకార్యార్థ మీయంత్రితాః" అను వాల్మీకి శ్లోకమునకు చేరువగ నున్నవి అంగదుని ఈ మాటలు. (కి.కా. 4-56-10 శ్లో.)
కాని వాల్మీకమునందే అర్థము లేదు. ఇది విస్తృతార్థ అంగదుని వ్యాఖ్యానము.

రామకార్యమడిన అతని కెంత భక్తి! తాను దినావస్థలో
ఉన్న జానకిని కాంచి వస్తిచినన్న మాటమాత్రం "లంక కేగి యిప్పుడు
పెల్లగించి వత్త, మవని జాడ తెత్తము" అని యుత్సాహపడు
ను. ఇది అతని రామకార్య నిర్వహణతో పాటు యువకునిగ ఉద్రేక
స్వభావమును కూడ చూపును. మారుతి తన లంకాయానము
గూర్చి చెప్పినపుడును 'ముందు రామచంద్ర ప్రభువు జాడని గొప్పి
పుకు మయ్యో వాయుతనయ' అనుచు సీతను గూర్చి వినుటకు
లాందర పడును. మారుతి చెప్పిన సీతా మహాత్మ్యమంతయు
విని ఆ రామచంద్రుని చూచుట కంటె జానకిని చూచుటనే
ఆరాట పడినాడట అంగదుడు. (పత్యక్షాను భవమున
రామ మహిమను, పరోక్షాను భవమున సీతా మహాత్మ్యమును
ఎరిగిన సీతారామ భక్తుడు అంగదుడు. 1

'పరమ దనుజుండైన వాని, సూరిచి నేను చెప్పలేను గాని
నిధాన
కొంతమంచి వాని సంజ్ఞలో నుండిన నిన్నే జూచి యెట్టు
నిలువసలడు' 2

అనుచు రామ దర్శనముతో ఉత్తమ సంస్కారములు వెలికి
వచ్చునను మహా రహస్యమును వచించిన రామతత్త్వజ్ఞుడు.
"సకల జీవుల హృదయాంతరములలోనికి చొచ్చి రాముడు
వారి అంతరంగములను కనిపెట్టును. అది అతని శితతర
దృష్టి" 3 అని రాముని మహిమను భావత్రయమును అంగదుడు
వాక్రుచ్చుటలో రామ ప్రభావజ్ఞత కనవచ్చును. రాము
నిచే రావణుని కుడుకు మూతగా పంపబడుటకు
ఉర్మిత కల్పించినది ఈ జ్ఞానమే కావచ్చును.

---

1. "అంత అగ్నిని మేను నందు వహించిన జానకీ దేవి దర్శనము
చేయ నారాటు పడియెడు అస్మద్ధృదయ వారిజాతంబు భక్తి
రసంబు తానంక ...." - సుందర-సంధ్యా- వ. ప.
2-3 సుందర-సంధ్యా- 267, 268 ప.

4.3.4
జాంబవంతుడు :

"మున్ను త్రివిక్రమం - ఆక్ర డు లీయ మూఁడు జగంబులు మేన నిండఁ నేఁ
బన్నిన సమాంత మూర్తికిఁ బ్రదక్షిణములఁ బొనరించినాఁడఁగా
నున్నియపన్ మమో జవన లీలత నట్టిఁడ నేను రామకార్యమున్
లేన్నియనంబు వేళఁ బదియుంగొను వైతిని కాల మెట్టిదో." 1

జాంబవంతుడు కల్పాంతజీవి. అల వామనావతా రము నాటి వాడు. మూడు జగములు ఆక్రమించిన ఆనిగమో తమూర్తికి ప్రదక్షిణము చేసిన తాను రామకార్యము చిర్వహలసిన నాటికి జవముడిగి సముద్ర లంఘనమునకు సమర్థుడను కాలేక పోయితినే యని అతని బాధ.

సుగ్రీవునికి జాంబవంతుని శక్తి తెలియును. అతని తెలివి తెలియును. అందులకే దక్షిణ దిక్కునకు పంపిన వానరు లలో అతనిని ప్రత్యేకించును. సముద్ర లంఘన సమర్థత, రామ కార్యనిర్వహణ చాతురి యెవరి వద్ద నున్నదో జాంబవంతు డెరుగును. అంగదు డాపృచ్ఛుని అడుగునంతవరకు అతడు పలుకడు. హనుమ అంగదుని రాజకీయమునకు నీవముతో పలుకడు. హనుమ అంగదుని రాజకీయమునకు నీవముతో పలుకడు. అంగదుడు జాంబవంతుని, వేడి ఈ సముద్రలంఘన సమర్థు లెవరో సంధానించు భార మునిడినప్పుడు, 'నీ కైందులకు నేను సాధింతు' నని హనుమను ఉద్బోధించిన వాడు జాంబవంతుడే. ఇతడు హనుమ, అంగ దులిరువురికి సంధాత. అతనికి హనుమ సామర్థ్యము తెలి యును. అతని కడకేగి నిన్ను సూర్యసూతిగాని, ఆరామల్లో ణులు గాని శౌర్యమున, బలమున, వేగమున, పాండిత్యమున సరిపోలరనును.

"నీ జన్మమే వేదశాస్త్ర పరిషత్తులా మనీజ్ఞావతా
రానూన ప్రభామయంబగు కపి వ్యాఖ్యాత్రివీ మూరుతి!" 2

---

1. కిష్కింధ - అన్వేషణ - 389 పు
2. తా " - " - 404 పు

అనుచు 'నీకు కపి ఆకృతి ఒక వ్యాజము. నీవు వేద శాస్త్రము
ల అవతారము' అని అతనికి స్వస్వరూపము సంస్మరణము కలి
గించిన వాడు జాంబవంతుడు. పుంజికస్థలా సంజాతుడగు
వానుమ జన్మ వృత్తాంత మాత్రము నతడు చెప్పుట ఈ ప్రమో
జనమునకే. జాంబవంతుని మాటలు విన్న పిమ్మట "జాం
బవద్వచనాత్ హనుమాన్ వచన పాలికా శ్రవణ కంజిత చిత్తుండు, స్వస్వరూ
పసాధు విమల భావనామతి అయుతుం" డైనాడని[1] విశ్వనాథ
వర్ణించును. జాంబవత్ప్రబోధనతో "ఎంతటి వాడు కావలయు
నెప్పుడు యత్నవతి భావిశిష్యుండై"[2] అంతటి వాడయినాడు
వానుమ.

జాంబవంతుని ఈ శ్రద్ధకు కోమలు సుగ్రీవునిపై
గల స్వామిభక్తి కాదు. రామునిపై గల ప్రభుభక్తికాదు.
ఈ రామకార్యము తమకు ముక్తి సోపానము. వైకి స్వామి
కార్యము. లోన స్వకార్యము- అని జాంబవంతుడనును. "ఇది
వైకి చూచిన రామకార్యముగ కన్పట్టును. మదిలో చూచిన
సర్వ పక్షి మృగ మూలా భోగ్యము. ముక్తికోసాకలాసోపథ
ము. స్వర్గ ప్రాప్తి ప్రదము."[3] ఇది జాంబవంతుని రామకథా
వ్యోభ్యానము.

సీతా రాములు విడివడుటేమి? తామువెదకుటేమి?
"ఒకస్త్రీ ఒక పురుషుఁడవో! యనాది పథమయి యిది
దివియందు వివక్షలేదు
చెలి సగంబుగ మేనొండు చెంది యున్న యీశ్వరాకారమునకు
నా మ్రొక్కిదొళ్ళు"[4]
ఇది జాంబవంతు డెరిగిన అవిభక్తమైన సీతారామతత్త్వము.

---

1. కిష్కింధ - అన్వేషణ - 429 పు
2. " - 438 పు
3. " - 386 పు
4. " - 387 పు

ఈ ప్రముఖ వ్యక్తులే కాక సర్వాది కులంనుగల నాడేయులు, పార్వతేయులు, సాముద్రులవైన సర్వావానర సమూహము రామ భక్తి తత్పరులుగనే కన్పట్టుదురు. వీరందరును దైవాంశ సంభూతులు. రామానుగ్రహమున ధన్యత నందుటకొరకే నిలచిన జీవులు. సుగ్రీవుడు రామునితో 'వీరందరు నీ కృపా స్నాన పానామృతులు. నీ దయ వేచి యున్నారు' అనుట 1 ఈ భక్తియే వారికి నేతాపేక్షణలని సమాకరించును. రాము నిచూచిన మీదట వీరు సీత ఎట్లుండునో ఎరుగగలరట. పురుషులలో అతనెట్లో స్త్రీలలో సీత అట్లేయుండునని ఎరిగి " ఉద్యన్నీ వాంబుజలోచనన్, గగన మధ్యోన్మోక్తిని, దేవతా సన్నికాశను, బకోశ్యుచాంతరిత పశ్చిదాత్మ దీప్తి స్ఫటికాభనో" సీతను కనుగొందురని సుగ్రీవుడనును. సీతా రాములిరువురి లీని అద్వైత స్ఫూర్తి వానరులు గ్రహింపగలరట.

ఇట్లు వానరులందరును దివ్య సంస్కారమునే రామపద కంజాతములందు అర్పిత మైన హృదయములు కలవారుగ, రామదర్శనమునే, బోధనే తమ ఆంతర సంస్కారములు ఉద్బుద్ధమై ఆ రామునిపై తమ భక్తి నెరపి, అవతార కార్య నిర్వాహణమున పాలు పంచుకొని నిత్య పరమును సాధించు కొనిన ధన్య జీవులుగ విశ్వనాథ చిత్రణ. యుద్ధ మునందు రాముని చిత్ర విచిత్ర ధనుఃకేళి నిన్నాసమిచ్చును భాస్వరమును వీరి కన్పించినది. సీతని ర్మాణములో, యుద్ధము లో వీరి సమాకారమును గణనీయము కదా!

"కోరిన స్వర్గ దేశమును గూర్చియు వైళ్ళను చెల్లగింపగా
నేరుతురో కపి ప్రవతి నేరరు వైష్ణవ భావభావులై
వీరులు వీరలందరు త్రివిష్టప సఖ్యులు లంకముంగిటిం
జేరిరి --" (యుద్ధ - సంశయ - 135)

అను పారణుని మాటలలో వానరుల భక్తి భావము సుస్పష్టము.

=. 2

రాక్షస గణము

4.4 రాక్షస గణము

వానరులు, రాక్షసులు రాముని శక్తి నెఱిగిన విజ్ఞులు గానీ అతని అతీతమైన వ్యక్తిత్వమును విశ్లేషింపనివారు. రాక్షసులలో రాముని ప్రభావ ప్రదర్శనకు, సూర్పణఖ, ఖర దూషణులు సమకాలీకులు. మారీచునికి రాముని శక్తి విశ్వామిత్రుని యాగము నాడే తెలిసినది. అతడు రామబాణ ప్రభావము చేతనే రాముని మహిమ నెఱిగిన వాడు. యథార్థ తత్త్వమును దర్శించిన వాడు. విభీషణ, కుంభకర్ణులు రామచరిత్రమును విని అతని తత్త్వమును అవగాహన మొనర్చుకొన్న వారు. రావణుడు శాపగ్రస్తుడై ఆ శాపపు పొరలలో నుండి ఆమర కాంతమగు రామతత్త్వ దర్శనమునకై పరిశోధన చేసినవాడు.

ఈ ప్రకరణమునందు అకంపన, మారీచ, రావణ, విభీషణ, కుంభకర్ణులు, ఇంద్రజిత్తు, మకరాక్షుడు, త్రిశిరస్సు వింపబడిరి. ఖర దూషణులు, సూర్పణఖ పూర్వ ప్రకరణమున ప్రసక్తులగుటచే ఇట పరిహరింపబడినది.

అకంపనుడు ఉత్తమ సంస్కారమునే రామదర్శనముతో సీతారాముల అద్వైత పరబ్రహ్మ తత్త్వమును గ్రహించిన వాడు. మారీచుడు శిక్షానుభవమునే రామ తత్త్వమెఱిగెను. విభీషణుడు సత్త్వగుణ ప్రధానుడై రామ తత్త్వమును భావించి, అతని కారణాంచి అతని సామాన్య భాగ్యమును అనుభవించెను. రామ సమూర్తిగ కన్నట్టిను అంతరమైన జీవుని వేదనయే సాత్త్వికతను సంపన్నమైన పట్టుకొని రామ చరిత్రమును విన్నింతనే రామునిలిని సారాయతాంశను సంభావింపగల విచక్షణాశాలి కుంభకర్ణుడు.

రావణుడు 'దక్షిణామ్నాయ విద్యా రాజీవ భవుడు'గ సీతను దేవిగా ఉపాసించిన భక్తుడు. అంతర భక్తి బాహ్య కర్కశత రావణునిది. శాపగ్రస్తుడై అంతర సంస్కారమే తన శాప విమోచన మార్గమెఱిగి సీతాపహరణమైన పిదప, రామ తత్త్వమును సూచిన సంశయములతో అంతము వరకు తపించి, వానర మధ్యాహ్న ప్రసాధమందిమాంస

సందేహమునే జిజ్ఞాసువై రామతత్త్వమును అనుభవమునే గ్రహించి, అజ్ఞానముతోనే మరణించిన మహిమోన్నత కల్పపృష్ఠ రావణుడు.

అహంకారముతో రాముని సూర్చిన దుర్ధార జ్ఞానము శక్తియే అంత మొందినవారు ఇంద్రజిత్తు, మహాపార్శ్వుడు మొదలైనవారు.

రాక్షస స్త్రీలలో త్రిజటుని ఔత్తమమైన సంస్కారము. సీతారాముల పరమార్థ సాక్షాత్కారము అనే భాగ్య విశేషము. ఆయా పాత్రల రామదర్శన విధానమును విడివిడిగా పరిశీలింతము.

41. **అకంపనుడు:** రావణుని మనసులో సీతాపహరణాభావ బీజమును నాటిన వారిద్దరు. ఒకడు అకంపనుడు. రెండవది శూర్పణఖ. మారీచుడు ఈ మధ్యలో సీతను రాముని నుండి అపహరించుట అసాధ్యమని ప్రబోధించిన రామతత్త్వజ్ఞాత. మారీచ శూర్పణఖలనే ఈ రెండు ప్రధానపాత్రల నడుమ మరుగున పడిన మహా ---వ్యక్తి అకంపనుడు. వాల్మీకి ఇతని రామపరమైన భావనకు ఒక సర్గ అంతయు వినియోగించును.(3;31) అయినను ఇతని రామతత్త్వజ్ఞతను విశ్వనాథవలె వేయితల అనువాదకులును సూచింపలేదు.[1]

విశ్వనాథ మాటలలో ఇతడు 'రక్షస్సైన్యమహాసేనాని వార్తాముఖుడు'. ఖరాదుల మరణవార్త రావణునికి చేరవేయుటకు వృద్ధ రాక్షసులితనిని పంపుదురు. ఖరాది రాక్షసబలము రావణునికి ప్రతిష్ఠాహేతువగు సైన్యములు. వారు మరణించుటయన్నది చాల పెద్దవార్త. రావణునికి అనిష్టమైన, కోపహేతువైన వార్త. ఇంతటి వార్తను చేరవేయుట కెవ్వరికిని సాహసములేదు. కాని వార్తాముఖునిగ అకంపనునికిది తప్పదు. 'ఈ వార్త రావణునికి తెలియవలయును. తరువాత మనమీదనెపము' అనుకొనిరట అక్కడి వృద్ధ రాక్షసులు. రావణునికి ఈ వార్త నెప్పినచో ఇంతటి దుర్వార్త నెఱిగించిన వానిపై ఎట్లు మండిపడునో

---

1. రా.క. మారీచ - 5వ సర్గ నుండి 30వ వరకు అకంపన వృత్తాంతము.

అని భయము. చెప్పకున్నచో ఇంతటి ప్రధాన వార్తను మరుసు పరుచుటకు దండించుచునని భయము. రాముని పరాక్రమము చూచి 'అర్భిత నిషేలాసు' లయి యున్నవారు ఆ రాక్షసులు. ఈ వార్త్త యథాతథముగ చెప్పిన సత్ప్రశంస వినుట కిష్టము లేని రావణునికి కోపము వచ్చును. రామునితో యుద్ధమునకు సిద్ధమగును. యుద్ధములో అతనిని సేదువలేమనుట కీ పరాధులతో రాముని విజృంభణను చూచిన రాక్షసులకు విదితమైనది. 'ఈ అండజోత్తులైతి కదా! ఆయన లోండరించి యావద్వంచుడిం చేయునో వారికి మాయోపాయంబున పక్షులటులవలపన్నవలే' నని ఆ రాక్షసులు తలచిరట. ఈ దుర్వార్తతో పాటు రావణునికి గలస్వీ వ్యామోహమును రెచ్చగొట్టిరి.

నేలపై రావణుని మనసు మరల్చినచో అతడు రాము నెదిరించి రాక్షసకులము నాశనమగు ప్రమాదమును తప్పించ వచునని వృద్ధులు పథకము వేసిరట. ఈ దుర్వార్తలు రావణునికి తమపై కోపము వచ్చినను, అతని కామమును తృప్తి పరచు సౌందర్యవతిని అతనికి పరిచయమొనర్చి, ఆమెపై మనసు మరల్చిన అది ప్రధాన విషయమై చరమూహావధులని తీవ్రత మరచి పోవునని భావించి అకంపనుని ఈ వైన్యార్థకతోనే రావణుని కడ కంపుదురు వారు.

'అకంపను' డన్న పేరులోనే వాని స్వభావము స్ఫురిది. అతడు అంచంత మాత్రపు యుద్ధములకు కంపింపని వాడు. అట్టి వాడే కదా వార్తా మోచనమునకు సమర్థుడు. కాని అతనికి ఖరాదులలో యుద్ధమున రాముడు ఒక్కొక్కరికి ఒక్కొక్కపై తోచునట్లు చేసిన వీర విన్యాసము, సర్వత్ర రూపము భయ హేతువైనదో[1] రామపరాక్రమము వానికి ... అద్భుతావహమైనది. లాను రాముని కంటె, మనుల కంటె పడుదునేమె అన్న భయముతో అతడు బాహుబలితల బడి లంకను చేరెనని విశ్వనాథ వర్ణించును.

---

1. 'విస్ఫోరూపాది దర్శనవత్ చతుర్దశ సహస్ర రాక్షసయుద్ధే ప్రతిరాక్షసం రామ విగ్రహావిశేషాది ప్రతిపత్తా' అకంపనునికి రామ మహత్వమును తెలిసియుండునను గోవింద రాజీయ (వాల్మీకిమునకు) వ్యాఖ్యలో ఇది తెలియుచున్నది.

అకంపనుడు రావణునికి ఈ వార్త విన్నవించులలో రెండు మూడు దశలు కన్పట్టును. వచ్చుచునే కార్యమంచుడుగ రామునిచే ఖరాది రాక్షస సంహారము జరిగిన వార్తను విన్నవించును. అది వినగనే రావణుడు భస్మమని మండుటతో అతని పాదములంటి నను వధింపకుమని కోడు కొనగా రావణుడు 'ఈ పని నీకెవ్వరు చెప్పిరి?' అని అడుగును. తనకు అనిష్టమైన వార్తను తెలియజేసిన వానిపై మొదట ముట్టింపుల నంతటి తీవ్ర క్రోధము రావణునిది. వృద్ధులు భయపడినదీ అది.

'మన మాటు వినిన ఈ ఉషర్బుధుడు, వేల్పునేనలకే ఎడద వొలిచ్చును. నారక్షణలోనున్న ఖరదూషణులను నంపిన వాడెవడురా' అనుటతో అకంపనుడు 'అయోధ్యా రాజు దశరథుని కొడుకు రాముడనువాడు' పదునాల్గువేల సైన్యమే ఖరదూషణ త్రిశిరులతో కూడ మూవార్ధాధిక కాలమున సంహరించెనని పల్కును.

ఈ మాటలు అతి సామాన్యములగా కన్పట్టుచు అసమానమైన రామ పరాక్రమమును వ్యంజించును. రామ పరాక్రమ ప్రశంస రావణునికి కోపహేతువు. కనుక అయోధ్యారాజు కొడుకు - అనగా ఒక మానవుడు - అనినట్లే చేవ్రాలు మువ్వార్ధాధిక కాలములలో రాక్షసులను సంహరించెననుటలో రామ పరాక్రమమును స్మరింపజేయును. రావణునికిని ఇది ఆశ్చర్యమై 'వేల్పునేనలతో రాముడికి స్వామి (శివుడు) కాక్షు సాయపడెనా!' అని అతని నడుగును. అకంపనుడు - 'వేల్పునేనలు, ఆసేనల కధిపతి ఇతడే యనివింటిని. అతని చాపవిద్య అనితర సాధ్యము, మహాద్భుతమైనదిగా కనంబడును.' అని బదులిచ్చును. అనుటతోడనే అకంపనుడు రామ పరాక్రమమును ప్రశంసించును. రాము దర్శనము అతనిలో కలిగించిన అద్భుతమైన అనుభూతి దాచినను దాగక వ్యక్తమైన తీరు ఇది. రావణునిలో శత్రు ప్రశంస కోపము రేపుటతో మరల ప్రాంజలియై అనునయముగ పల్కును. 'ఆ మనుష్యోడనినం చెట్టు మానవులట్టి కాదయా! వాడు వేరుండనినం చెట్టు వీరుల యట్టు కాడు. చూడ వలయా క్రతాహోపతియై వను వేలమ' అనును.

అదియేమి చాప విప్పనియె సదులను చాణముల గాలికొట్టించి
ప్రదళము చిటుపింజలుగా, నెదరిచె నత్యంతరిక్ష సేనమరి
సవా
జనఁగా'. 1

అకంపనుడు చెప్పిన ఈ మాటలలో రావణునికి సందేశ
మున్నది. "అయోధ్యాధిపతి సుమారుడు ఒక సామాన్యమానవ
పుడను కొందువేమో! మానవ రూపమున నుండి అమానుష
పరాక్రమమును వెలార్చు దివ్యశక్తి అతనిలో నీలవారు
చున్నదియన్నా! అది గ్రహింపు మన్నట్లున్నవి ఈ మాటలు.
రావణునికి మానవుల వలన మరణము
లేదని వారిపై రాక్షసులకున్న అలసభావము త్రిశిరుని
ప్రుని ఖరాది వధతో తొలగినది. ఇతడు దైత్యులపాలిటి
మృత్యువను భయముకలిగినది. ఇది అకంపనునికి నిశ్చయ
మైన జ్ఞానము. 'సహస్రలక్ష్మణవధము చేసియును చెక్కు
రింపడతడు.' 'నానాదివ్యాస్త్ర పరిజ్ఞానాంభోనిధి.'
'భుజా ప్రచండబలుడు.' 'అనేక బాణిగత వేగానిలకల్పి
తలయూనేవాడు.' - ఇవి అతడు రాముని గూర్చి పలికిన
ఈ వాక్యములలో రాముని మానవాతీతునిగ చెప్పుట స్పష్టం
చును. దైత్యుల పాలిటి మహాలయుడన్న సూచన ఈ వాక్యా
లందున్నది.

ఈ పరాక్రమములతో పాటు శత్రువుపై నైనను కరు
ణాదృష్టి ప్రసరించు ఒక మృదుత్వమును కూడ అకంపనుడు
వన రామదర్శన విశేషములన వర్ణించును. 'బలాసురుబోలి
నారున్, జేయగా నెవ దయ పుట్టి యమ్ములను వేయియుఁ
జేయక చించనిచ్చి' నాడట రాముడు. ఆయుధమతనికోక
లేలయని, రాముడు వారు చిన్నబుచ్చుకొనకుండ వారిని కొంత
సేపు పై చేయిగ నుంచి, వారికి లొస్సయినట్లు నటించెనని,
వారంతసేపు రాముని ఎదుట నిలుచుటకు వారిప్రతాపము
కాక రాముని దయా ప్రసారమే కారణమని అకంపన వ్యాఖ్య.
'మృదువు తదీయ భావుకత మింటికి మంటికి కూడ
లక్ష్మణా' అని పల్కెను. అంతటి యుద్ధములలో కూడ రామ
హృదయ మార్ద్రవమును సూచించిన సూక్ష్మవిశేషనాళి ఇతడు

• అరణ్య- మారీచ- 20 పేజి

స్వభావమును బట్టి మానవత్వ పరిధులు దాటి దివ్య లక్షణములకు చేరువయైన లక్షణములు కలవాడుగ, అతిలోక పరాక్రమమును బట్టి మానవాతీతమైన ఒక దివ్యశక్తి సంపన్నునిగ అకంపనుడు రాముని దర్శించును. దానినే రావణునికి చెప్పును. 'అతడజయుడు. అతనిని పగతుడ్ముల్లో లెక్కరాదు. వైవాయుర్వసునకి బాహుమహేశ్వర కాంతార కుఠార ధార అతని భుజాస్పృష్టి మెతక బారినది. అతడొక లీలగా యుద్ధమాడెను.' అనును. కార్తవీర్యార్జునుడు రావణుని ఓడించిన వాడు.

అతని ప్రతాపము కూడ రాముని మరుందెంచులకు కారణమని దిగమ్రింగినదనుటలో, అతని యుద్ధములీల అనుటలో అకంపనుని నిరామ పరమైన యథార్థ జ్ఞానము, అవతరణ నిర్మూలన చయింపగలడన్న ధ్వని యున్నవి.

వాల్మీకి అకంపనుడు రామునిలోని పరమాత్మ తత్వమును ప్రస్ఫుటీకరించినట్లు తోచును.

"వీరం శ్రుత్వా యథా శ్రీమాన్ అమర్ష బల విక్రమః'1
శ్రీమాన్ రాజవశస్యేవ జనస్థానం నిపాతితం'2
'రామో నామ మమ తేజో శ్రేష్ఠే సర్వ ధనుష్మతామ్'3

అనుచు అకంపనుడు వాడిన విశేషణములు, విశేషణములు రాముని పరమాత్మ లక్షణమునకు సూచకములు. విష్ణు సహస్ర నామములలో 'శ్రీమాన్' అనునది పరమాత్మ పరముగ అధికముగ వాడబడు పదము. 'నారసింహం వపుః శ్రీమాన్'4 'అనుత్తమో దురాధర్షో' 'అనిర్దేశ్యవపుః శ్రీమాన్'4 మున్నగు నామములలోని లక్షణములన్నియు అకంపనుని వర్ణనలో రాముని యందు చూపబడినవి. అనగా రాముడు పరమాత్మతో అభిన్నుడని అకంపనుని భావన యున్నమాట. పరమాషనులతో రాముడు చేసిన యుద్ధ దర్శనమే అకంపనుని లో ఈ జ్ఞానము కల్పించెను. ఈ నదులను, ఆకాశమును, భూమిని, జలమును శాసింపగల మూర్తిగ అతడు రాముని వర్ణించును.

1, 2, 3 - 3-31- 11, 15, 17 శ్లో॥
4. విష్ణు సహస్రనామములు- 3, 19, 9 శ్లో॥

'సంవ్యాప్తో వా పునర్లోకాన్ విక్రమేణ మహాయశాః
శక్తస్స పురుష వ్యాఘ్రస్స్రష్టుం పునరపి ప్రజాం' 1

పంచభూతాత్మకమైన ప్రకృతినే సాసింపగలడని చెప్పు బలే రాముని మానవత్వము కంటె పరమాత్మ తత్వమే ప్రస్ఫుటము. అకంపనుని రామ పరాక్రమ వర్ణనలో రాముని పరమాత్మ తత్వము వ్యజ్యమానమగుచున్నదని యు, అది అవని జన్మ సంస్కారమును బట్టి కలిగియుండవచ్చును. వాళ్ళికి అతని ముఖమున అట్లు బయటపడియుండవచ్చును. అది నేవింద రాంతోయ వ్యాఖ్య-

'రాక్షస జాతిస్వోచిత సంస్కృత పరిపాక వశేన శ్రీరామ మహాత్మ్య విషయ జ్ఞానమున్నది. ఇదంచాకంపనస్సోపరత్వజ్ఞానం సనత్కుమారాదిభిః ప్రోక్తేతి వాస్య శ్రవణాదినా వా, మాల్య వత్ప్రభృతి రుక్ష సుమాది మాత్ర వధాది వృత్తాంతాదినా వా, విస్మయోత్పాది దర్శన వత్ సనత్సుదర్శ సమ్రాట్ రాక్షస యుద్ధే ప్రతి రాక్షసం రామ విక్రమ విశేషాది ప్రతిపత్తో వా సంజాతమితి వా అకంపనాపదేశేన ఋషిరేవ పరత్వాభ్యుపగమం ప్రకటయతీతి వా నయోపి విరోధః.' 1

మహేశ్వర తీర్థులు అకంపనునికి సనత్కుమారవాక్య శ్రవణము వలన శ్రీరాముడు పరతత్వమున అవతరించునని తెలియునని నిర్ధారించిరి. 2

విశ్వనాథ అకంపనుని వర్ణనలో రాముని మానవునిగ చూపుచునే వేరు మానవులలోనికి అతని అతిశయ వ్యక్తిత్వమును ప్రధానము చేసి చూపును. మానవుల కజేయుడనన్న అహంకారముగల రావణునికి అజేయుడైన మానవు డొక డుదయించెను జాగ్రత్తయని సూచన అకంపనుడు చేయును. కాని అట్లు చెప్పినచో రావణునికి కోపము. ఆ వృద్ధుడితనిని చేతనై రావణు నికి మోహము కల్గినట్లు చూచి కోపము మరలింపుమని రిక్కడా! అకంపనుడు అందులకే తాను చెప్పవలసిన

---

1 వా. రా - 3 - 31 - 27. శ్లోకమునకు వ్యాఖ్యానము - 2 వ్యాఖ్యానమే నమస్సయ సకీర్త రామాయణమునుండి

పరమార్థము రావణునికి కందించుచునే 'అవనిని నీవేమి చేయలేవు' అనినచో రావణునికి కోపము వచ్చునని 'అతని నెదిరింపకయ నెల్లుబట్టరిది సగావె- అతని నెదిరింపకయ నెల్లునట్టి లోక మొకటి యున్నే' దని అతని భార్యే అవని ప్రాణరక్షణమని పల్కినాడు.

అకంపనునికి రాముడజేయుడని తెలిసియు రావణి భయముచే అవనిని జయించు మార్గమున్నదన్నట్లు పలికెను. ఈ దంపతులు ఇతర దంపతుల వంటి వారు కారు సుమా! అన్నే పరమార్థమును భగ్నించుచు మైమైకి ఆమెనపహరిం పమన్నట్లు పలుకును. మిగిలిన జీవులందరికి ప్రాణము దేహాగతమే. కాని ఈ జీవుని పద్ధతి వేరు- అతని భార్య అతని ప్రాణము. ఆమె లేకున్న అతడుండడు- అనుచు-

'అవడు ప్రాణి యామె ప్రాణంబు
ప్రాణంబు నపహరింపుమయ్యే యసుర నాథ!
సకల సృష్టి లోని సర్వ సౌందర్యంబు
మూటకట్టిన యట్లు మునుది పోలుచు'- 1

నిది మే రాము నెదిరించు మార్గము' - అని బోధించును.

ఆమె సకల సృష్టి లోని సర్వ సౌందర్య మనుటలో రావణునికి ఆమెపై మోహము కల్గించు'టయే పాము 'మహా రావణో నేవధీ' అని వర్ణింపబడిన నిజమైన తత్త్వమును జీవను దర్శించిన అకంపనుని జ్ఞానము అంతర్ముఖము.

'అమ్మ్రొ ము రావ లోకనము లద్భుత మయ్యె ము నేత లనిచనం
వమ్మో లు సాగినంతన నత ప్రేమితు వ మధుశేష్ట చాపవం
ధమ్మో ల వారు రత్న మకుటుంబుల వారు జగద్విలోభనా
సమ్మో ల వారునుం ప్రభవ మందెద రంబుదనీల రోచిషవ్'2

ఆమె మోహపులలు కోటి మన్మథులు దండెత్తి వచ్చె దరయ్యో! నిన్ను మోహమున మించెదరని అతనికి వాస్తవ మాము కల్పించును. ఆమె మన్మథ సామ్రాజ్ఞియని ఇందలి కావ్య పరమైన అర్థము. కాని యిందు 'మోహనేత్రాగ్ని సం

దశ్య కామ సంజీవనో ... షధిం' అని వర్ణింపబడిన సీత దేవి బ్రహ్మమే వ్యంగ్యము. ఇట్లే 'నిగమ మహీరుహమున్ జగమునిండెను' అనుచు 'బ్రహ్మమే మాయి సీత' అంజి గురు పదంబు నేటి రుచిచే రుచి మంత మేదింత చిత్రమో' (పంచవటి - 29పు) అని అకంపనుడు సీతను మన్మథ సామ్రాజ్ఞిగా వర్ణించి, ఆ రాజ్ఞిమునకు రామునికి ఆ ఆనందము మందు బ్రహ్మానందము ఏమూలకు! అన్నట్లు పైకి లోచును. ఈ వర్ణన యంతను 'కరాంగుళి నఖే త్వస్మిన్ నారాయణ దశాకృతిం' 'నఖ దీధితి సంఛన్నే నమ జ్జన తమోగుహా' 2- ఇత్యాదిగ వర్ణితమైన లలితాస్థితి వ్యంగ్యము. ఆమె బ్రహ్మమునకే ఆది భూతమని వ్యంగ్యము.

ఇట్లు అకంపనుడు సీతారాములు అతిభాజ్ఞమైన జంటగా, పరమాత్మ ద్విధాకృతమైన రూపములుగా నెరి గియు వార్తాహరుడు కావున తనను పంపిన వృద్ధుల మాటలుగ ఆ రావణునికి సీతాపహరణాది ప్రేయమును. ఆచేయుటలో 'దైవం మానుష రూపేణ' అనిన రామ తత్త్వమును, సీతారాములు బ్రహ్మ పదార్థము ద్విధాభిన్న మైన అమృత మూర్తులన్న తత్త్వమును ధ్వనించును.

ఇందు వలనే అకంపనుని మాటల వలన రావణునిలో 'ఏకవస్తు వికారంబులైన భయమెవ్వము బ్రహ్మమైన' వని విషాదము వర్ణించును. అకంపనుడా శించినది యదే. సీత సౌందర్యమే విని, మోహము- రామ పరాక్రమము విని భయము. వేరొక విధముగ సీత సౌందర్య వర్ణన రావణునిలో ఆమె అందముపై మోహ మును, ఆమె శ్రీదేవ స్ఫూర్తియే భయమును కలిగించిన దనవచ్చును. రావణుడు-

'పరకాంత వాంఛ నేరిపెదరు
రక్షో విభేదాతి తలఁపుతలఁపు నాక' ఇరువురు

నవ్వుల విరిసిరట. పరకాంత యనులలో 'పరాకాంత' అను భావము స్ఫురింపును. రావణుడు సీతాపహ రణను సూచ్యి మాత్రమునడుగ బోవును. ఇక సీతపైనే

1&2 లలితా సహస్రనామములు.

రావణుని భ్రష్టే. ఇదియే అకంపను డాశించినది.

వీరు రక్షో విప్రజాతి. రాక్షసులలో బ్రహ్మజ్ఞానము కలజాతి. కావుననే అకంపనుని మాటలు సీతా రాముల పర బ్రహ్మ తత్త్వమును ధ్వనించును. రావణుడది గ్రహించిన శాప గ్రస్తుడు కనుక మోహములో పడును.

=

12. మారీచుడు :

రాక్షస ధర్మములో మారీచుడు సాత్త్వికప్రకృతి. ఇతడు జన్మతః సత్త్వగుణ సంపన్నుడు కాడు. సాధనచే సాత్త్వికుడైన వాడు. అతని జీవ లక్షణములు తెలుపుటకే అట్టడుగున పడియున్న సత్త్వ నిజములు రామబాణశక్తిచే పెకలింపబడి రామతత్త్వ దర్శనముచే వృక్షమై నిలిచినవి. అతని ప్రకృతిలో అట్టి పరిణామమునందగలదేవి యున్నదని రాముడెరుగును. రాముడు తనను సంహరింపనెంచుచుండెనని మారీచుడు గ్రహించెను. ఇది గ్రహించి ఖరదూషణాదులు మూర్ఖులై తమ నాతడు చంపజాలడను చు అతని చేతిలో మరణించిరి. తన మరణ మితని చేతిలో తప్పదని తెలిసి సంతోషముగ ఈ జీవుడు మోక్షుడయ్యెను. ఈ జీవుని సాధనా మార్గమును వాల్మీకి చూపిన బాటలో విశ్వనాథ తెల్పిన విధమి చూతము.

మారీచుడు తాటక సుమారుడు. సుబాహుని సోదరుడు. విశ్వామిత్ర యజ్ఞ ధ్వంసనములో ప్రధానుడు. యజ్ఞోపక్షణకై వచ్చిన రాముడు సంధించిన బాణము సుబాహుని చంపును. మారీచుని సముద్రములో పడునట్లు వంద యోజనముల దూరము విసరును. ఇది రామునికి, మారీచునికి తొలిపరిచయము. ఆ పిమ్మట మారీచుడు మాయోపవీతధారియై దండకారణ్యో మందలి మునులను చంపి వారి రక్తమాంసములు ఇనుపకుండలో నుండును. రాముడు తాపసియై అటుకు వచ్చెనని తెలిసి పూర్వవైరమును స్మరించుచు అతని ఎదుట మాయావేషముతో తిరుగనారంభించును. రామ ప్రయుక్తమైన బాణమును చూచి

పూర్వాను భవ ముండుటతో ... భయ పడును. ఇది వాని మలి పరిచేయము. అతడు ఎట్లైన బ్రతికి బయటపడును. అప్పటితో మారీచుడు మారిపోవును. తాపస వేషముతో సాత్వికజీవనము గడపుచు లంకకు దూరముగ ఆశ్రమ వాసము చేయుచుండును.

వెంటనే మొదట అకంపనుడు సీతాపహరణము చేయు మని ప్రబోధింప రావణుడు ఈ మారీచుని కడకు వచ్చును. తన నిర్ణయము చెప్పగా మారీచుడు రామపరాక్రమమును వర్ణించి సర్వరాక్షస కులనాశనము తెచ్చుకొనకుమని హితవు చెప్పగా వెడలిపోవును. మరల శూర్పణఖ మాటలు విని మూఢ్రమ్మినట్లై రెండవసారి మారీచుని కడకు వచ్చి తన సీతాపహరణ నిశ్చయము తెల్పును. అపుడు మారీచుడు రామతత్త్వమును తత్త్వములను వ్యాఖ్యానించును. రాక్షసులలో రామతత్త్వమును మారీచునంతగా దర్శించి వ్యాఖ్యానించినవారు లేరేమో అనిపించును. రాముడు సామాన్యుడు కాడు. నన్నును గ్రహించి వధలి వేసినను గాని, చంపజాలడు కాదు' అనును.[1] అట్లే మరలదండ కారణ్యమునందును వదలుటతో నేను తాపసినైతిని.[2] అనును. అప్పటినుండి రాముడు ధనుర్ధారియై, పాశహస్తుడయమునివలె మారీచునికి సర్వత్ర ప్రకృతిలో కనబడ బోయెనట. కలలో అతడు కనబడినను అదిరిపడి లేచునట తాను. రథాదియైన సామములు (రథములు, రథములు) మారీచునికి భయమొసగునట. మారీచునికి రామపరాక్రమమును గూర్చి భయమే, ఆ భయమే తోనే సర్వత్ర రామదర్శనము చేయుశక్తి, ఆ దర్శనము వలన రామభక్తి, తద్ద్వారా రామతత్త్వగ్రహణ శక్తి వచ్చినట్లు తోచును. ఇంతటి అనుభవము కలవాడు కనుకనే తన వద్దకు వచ్చి సీతాపహరణ నిశ్చయము తెలిపిన రావణునితో "నసౌమ్యం సుధన్వానం రామం మమ వివోత్సహే గుణోన్నేతుం" (3-37-3)

---

1. నేచ్ఛేవా తాత యది మాం వాంఛేం వదనాదివోత్థితా రక్షితః
రామస్య శరవేగేన నిరస్తోఽవా మచేతనః' - 1-38-20
2. పరాక్రమజ్ఞో రామస్య కథంచిత్ ప్రాప్తవాన్ జీవితమ్
సముద్రాంతస్థితో యుక్త స్తాపసోఽవాం సమాశ్రితః' - 3-39-12
'ఇవ ప్రకాశితో యుక్త స్తాపసోఽవాం సమాశ్రితః' - 3-39-13.

అది, 'అహం తస్య ప్రభావజ్ఞో' (3-39-17) అని ధైర్యముగ ఆత్మ విశ్వాసముతో పలుకగలిగెను. రావణుడు రాముని యథార్థ స్వరూపము నెరుగడు కావుననే రాముని అధర్మపరునిగ, దుష్టునిగ, అజితేంద్రియునిగ మారీచునికడ వర్ణించును. మారీచుడు న్యాయవాది వలె అన్ని వాదములు ఖండించి రాముని పక్షమున పలికి 'రామో విగ్రహవాన్ ధర్మః' అను సిద్ధాంతస్థాపన చేయును. ఈ సందర్భమునందే రాముని శూర్పణఖ పూర్వానుభవమునంతయు వ్యక్తీకరింపును.

రావణుడు మారీచుని మాయలేడిమై
సీతను మోహపెట్టుమని, రామలక్ష్మణులను
దూరముగ నెలయించుకొమ్మని ప్రార్థింపగా, ఏకాంత
మునన్న సీతను తాను హరింతుమన్నవాడును మారీచుడు-
'కథం త్వం తస్యవైదేహీం ధర్షయిష్యసి రావణ
ఇత్యసి ప్రసభం కర్తుం ప్రభామివ వివస్వతః' (3-37-14)
'అప్రమేయం హి తత్తేజో యస్య సా జనకాత్మజా
న త్వం సమర్థస్తాం ధర్తుం రామచాపాశ్రయాం వనే' (3-37-18)
అని పల్కెను. సీత తన తేజస్సుచే తనను కాపాడుకొనగలదు. అట్టి తేజస్స్వరూపిణి ఎవరి భార్యయో ఆతేజము అప్రమేయము. ఆమె రామచాపాశ్రయ. ఈ రెండు శ్లోకములందును సీత శక్తి స్వరూపిణి యని ధ్వని. ఇరువురికి 'తేజ' మను మాటను వాడుట లో సీతారాములు బొత్తి వెలుసులని రెండుమార్లులను అద్వైత తత్త్వస్ఫూర్తి, అనౌకికతా స్మరణయున్నవి. ఇట్లు వాల్మీకమున మారీచుడు రాము జీవిత పరమార్థప్రదర్శకుడుగ రామ తత్త్వజ్ఞుడుగా, సీతారాముల అద్వైత స్వరూపద్రష్టగా కన్పించును. విశ్వనాథ మారీచుని దర్శనములో వీనినే ప్రధానము చేసి చూపును.

అకంపనుని బోధ విని వచ్చిన రావణునితో మారీచుడు నీతి యుక్తమా ఎవరు చెప్పిరనుచు- "మెఱమీద తలలుండ నభిలషింతె, అన్నెముందిని బ్రతుకంగా నభిలషింతె" అనును. "నేమమా! దానవ శ్రీ మహారాజ్ఞేంది
రాసమా సన్నె భద్రత్వమునకు" అని ప్రశ్నించును.

రామవైరము యొక్క పరిణామమును మాళీచుడు ఈ మాటులతో సూచించెను. ఇంతే కాదు. 'వైవాహగర్వమునని బాహామహా శరకాంతార కఠోర కుఠార ధార మెతక పరచిన సీతా సమేతుడైన చండ రాము భుజాబలిన శౌర్యవహ్ని' ని చివరి ఈ అవమానము అనెడి ఇంధనమునే పటుశిఖాగా చేయి రుమని హితవు చెప్పును. 'లక్ష్మి దైవముతోడ నేటికి విరోధింపన్' అనును. రాముని అవక్రపరాక్రమము విశ్లేషించుచునే సీతా సమేతత్వమే రామప్రతాపమేమి వనునట్లు మాళీచుడు ఆమె ఆదిశక్తి తత్త్వము ధ్వనించెను. ఒకవిధముగ అకంపనుడు చెప్పినదే మరొక విధముగ మాళీచుడు చెప్పెను. ఇది లోలిసారి రావణుడు వచ్చిన ప్పటి విషయము. అందులకే రావణుడు అకంపన, మాళీచుల మాటలు సమన్వయించుకొని మేమో మారు మాటాడక మరి పోయెను.

సూర్పణఖ మోదకు పిమ్మట రావణుడు సీతాప హరణము నిశ్చయించితినని, అది తప్పదని పల్కగా మాళీచుడు నేను వినలేదు ఏమంచి' వని అడుగును. రావణుడు మఱల చెప్పును. 'అనిన మాటలేవు వినలేదందువు. అంత యిష్టమేమి అవధరింపుము' అని మందలించును. మాళీచుడు రామపక్ష పాతియని అతని కవగతమైనది. వనము మాయ లేడి కమ్మని రావణుడు కోరగా - 'దీర్ఘనిశ్వాసుడు, కపిల తనువు, నేత్రగత బాష్పుండు మాళీచుండు కొంచె మాగి యిట్లనియె' అని మాళీచుని చిత్రమును కవి వర్ణించును.

అతడు రావణుని అజ్ఞానమునకు, అవివేకపు ఆరోప ణలకు దీర్ఘనిశ్వాసములతో బాధ వెలువిచ్చును. సీతాప హరణనిశ్చయ వార్త అతనికి భయమునకు హేతువై ఈ భావములుగ వెలువడినది. జగన్మోహనరూపంచు నిశ్చయము తడు చేయుచు, అందు తనకు భాగస్వామ్యము కల్పించుట కూడ అతనికి బాధకలిగించి కన్నీరు చిందించినదేమో! మరల తేరుకొని, నేను వీరనైవ మువ మాపిలిని, వైష్ణవ బుద్ధినైతిని. చంద్రనేత్రుడు జ్ఞాననిష్ఠుడే సాక్షుడు.

వీ వంటి వారికేకాని అది నాకు సాధ్యము కాదు. పది సార్లు
తనపేరు పలికిన సంతసించు దయావారాశి విష్ణువును కొల్చి
చుంటిని. అదియే నాకు సులభ మార్గము.' అనును.

రావణుడడిగినదేమి? అతడు చెప్పినదేమి? అసలు
విష్ణుభక్తికి, సీతాపహరణమునకు ఏమి సంబంధము?
అందులకే రావణుడు నీవు వైష్ణవుడవైన నాకేమి? పాషండు
డవైన నాకేమి? నేనడిగినదేమి? నీవనునదేమి? మాట
పొంతన లేక మాటాడెదవు.' అప్పుడే
నీమతము తలకెక్కినదా' అని చెక్కిళించును. మారీ
చునకు మనసులో ఈ రామునిపై, ఆ విష్ణువు పైనే అని
తెలియును. కాని అది స్పష్టపరచు సాహసము లేదు.
తాను ఆరాధించు దైవమునకు తానే ద్రోహమొనర్చుట
అతనికి కష్టము కలిగించినది. ఆ బాధయే ఆమాటలలో
పెలువడినది. రాముడు విష్ణువే అని ఎరిగినచో మారీచు
ని పలుకులలో పొంతన కన్పించును. ఆ ఎరుక లేనిచో పొం
తన కన్పింపదు.

రావణుడు మరల తన సీతాపహరణ ప్రతి
ఙకు వప్పించెను. మారీచునికి విసుగువచ్చెను.
"... ప్రేమా! విన్నాను విన్నానయా
వినరాకుండుటయెట్లు లెమ్ము యెదుటన్ ప్రత్యక్షరంబూర్జితా
ననిపాతంబున శస్త్రమై నన దివ్యాస్త్రాన్ని వేదట్లి మా
టనసున్ జూడక తప్పదున్ వనువు తోడం బుట్టి దోసంబునే"
(మారీచ - 15వ పద్యం)
అని తన బాధనంతయు వెళ్ళగక్కును.

'సీతను తెచ్చినంత మాత్రమున నైనదా' అని
ప్రశ్నించిన మారీచునితో నేనెత్తున పోతినను గుర్తు తెలి
యకుండ ఆకాశమార్గమున అపహరింతుననుచు 'నేను
ను, నీవున్ను, మూడవ వానికి తెలియకు సహోదర భావాంబోధి
అని రావణుడు ప్రవర్తించును. మారీచునికి ఆ యుదార్థ జ్ఞానము
వలన భయము. రావణునికి అది మరుసునపడి అపహాస్యము.

రావణుడు-'అధర్మాత్ముడు, పితృపరిత్యక్తుడు,

అజితేంద్రియుడు, క్రూరుడు' అని రామునిపై వేసిన నిందలకు మారీచుడు ఊరకుండలేక పోయెను. అవజితేంద్రియ లౌల్య ముచే సీతను కొని తేలేదయ్యా! ఆమెయే అతనిని వీడలేక వచ్చినది. సాక్షాత్ శ్రీదేవి యైన అట్టి పురుషుని వదలి పోజాలదు. అట్లే భూదేవియు అతనిని వీడలేదు. అందుకే వారిని వీడి వచ్చెను- అనినాడు.

'అట్టి పూరుష శ్రీదేవి యభిసరించు
నీరజాతేక్షణ, దేక పత్నీ వ్రతుండు
అట్టి పూరుష భూదేవి యభిసమించు
ప్రభువు తన కోసలంబులే వదలిపెట్టె' - (మారీచ-163)

ఆయన నీరజాతేక్షణుడు. ఆ అమ్మలు, శ్రీదేవి, భూదేవి. మరల రాముని విష్ణుతత్త్వమునే వ్యంగ్యము చేసెను. 'అయన చేతలను మాటలను నీ బుద్ధికి తోచినట్లు వ్యాఖ్యానించిన యథార్థతత్త్వ మవగతము కాదు.[1] అని ప్రష్ట పరచెను. అనగా లోపము వస్తువు నందు లేదు. చూచు వ్యక్తి యందున్నది. ఇది రావణ మునిరాము దూషణకు మారీచుని వ్యాఖ్య. వస్తుతత్త్వమును తన బుద్ధిని బట్టి సిద్ధాంతీకరించిన యథేచ్ఛను వాదిరావణుడు. వస్తుతత్త్వమెట్టిదో పరిశోధించి తెలిసికొనినవాడు మారీచుడు. ఇప్పటికి రావణునికా జ్ఞానము లేదు- అనిపించినది మారీచునకు. తనను రెండు సార్లు వదలివేసిన రాముని చర్యలోని పరమార్థమును తరచి చూచి, తద్ద్వారా సాధనలో రామ తత్త్వమును తెలిసి కొన్న సాధకుడు మారీచుడు.

" విమార వ్యాళు మృగ ద్విజాకార వలస చ్ఛిస్థార సాకేత పూ
ర్ణకూర ద్వాన విమోహకేళి పరమ ప్రాణంబు సేతామనఃప్రవాహాంతఃసేత యోగ మూర్తికిని, నైకో డుగ్ర కాంతారయా
త్ర వారింపం దోన యిప్పటికోళి, యెడ్డదం దాజేంద జీవ
ద్ప్రోథన' - (మారీచ-164)

సాకేత పురోద్యానములలో ప్రేతి పాత్రమైన తన సేవా విమోహము అడవుల పట్టి నందున వారింపబడినదని

---

1. రా. క. అరణ్య - మారీచ - 165 పు.

అతడు బాధపడడు. కారణము - అతడు సుఖదుఃఖములందు సమానస్థితి భజించు యోగమూర్తి అని పైకి చూచు అర్థము. దాని ఆయన 'సీతామనఃప్రమాణాంతఃపురుడు'. అతనికేకేకే సత్సంపత్తి కొలతలు. అవని ఆవాసము సాకేతము కాదు, అరణ్యము కాదు, సీత మనసు. వారిరువురు అవిభాజ్యమైన బంధం అని మారీచుని మాటలలో వ్యంగ్యమైన పరమార్థము.

మారీచుని అనుశీలనావిధానము: మారీచుని పరిశోధన వలన వేలిన సత్సంపత్తే కాదు, పరిశోధనా మార్గమును కూడ విశ్వనాథ స్పష్టపరచును. ఎదిలో అతడు యథార్థ జ్ఞానము లేని వాడే. కాని అనుశీలనమునే తెలిసికొనెను. వాలి కావధమునకు విశ్వామిత్రుడు ప్రేరణకొరిన రాముడు ఎదలో పొగిలిన పాపులు-మూఢ రాముడధర్మోద్ధరుడని, క్రూరుడని నేనెట్లు సమ్మోహింతును? అని రావణునితో అనును. 'అన్నే నా యప్పటి యుజ్ఞున నీ పాటగాడు మా దనం. అప్పుడు రాముడు మారీచునిపై వేసిన బాణము అతనిని శారీరకముగ వంద ఆమడల దూరమునకు విసరి నది. కాని మానసికముగ రాముని వైపు ఆకర్షించినది. శ్రీరాముడు తన బాణ సందేశము ద్వారా అతనితో మాట్లు లేవలె ననుకొనెను. అవని బాణములకు కూడ భాషయున్న ది. ఆ భాష మారీచుడెరిగెను. అతనితో తెలియగల శక్తి యున్నందుననే రాముడతనిపై అట్టి బాణము వేసెను. ఆ రఘు మార్గ జోదార్యము ... స్మరించిన మారీచుడు రావణునితో ఇట్లనును.

"ఆ అన్ని వేడి మెంతయో
మాయురే యొకలిప్త మింట మాంసము భస్మం
జాయెను దదగ్ని యంటిన
నా యెడులున నెమక మిసులునా రఘు మార్గే"
(మారీచ - 175 పద్యం).

రామ బాణాగ్నితో అతని యొడలి మాంసము ఒక్కలిప్తకాలము
ఉడికినట్లనిపించిదట. ఆ అగ్ని ఎల్లకాలమంటిన తన యొడలు
బూడిద అయ్యెనో ఏమో అని దట. వాల్మీకి ఈ సందర్భమున రాముడు
వాడిన అస్త్రమును సూచించెప్పుము, ఇది శితేషువను పేరుగల
మానుషాస్త్రమనును. శితేషువనగా చల్లని బాణము. శత్రువుపై
చల్లని బాణము లెవరు వేతురు? అనగా తన ప్రభావమును
శత్రువున కెరిగించి వెంటనే ఆ బాణము శీతమైపోవునేమో!
ఆ అర్థమునే విశ్వనాథ పై పద్యమున వ్యక్తీకరించెనేమో!
రాముడు లక్ష్మణునితో ప్రత్యేకముగ ఈ సందర్భమున తన బాణ
ప్రయోగమును సూచ్యముగ మన్నించెను. ఈ బాణము మారీచుని
మార్చి పోగొట్టునే కాని అతని ప్రాణములు తీయదని రాముడు
పల్కెను.[1] మారీచుడు స్వీయమున రావణునితో రాముడు
తనను గ్రక్కొంచి వదలి వేసెనని చెప్పిన మాటలు ఇవటంకు
సంధించు కొనవలెను.

రాముడిట్టి అనుగ్రహము చూపినను ఆ మారీచు
నిలి మార్పు రాలేదు. తల్లిని, తమ్ముని చంపినన్ను వదలె
ను ఇది లేక మరల దండకవని చే రామునికెదురొగిలిని.
వైరమూనితిని అనుచు' -- తనయులు తమ్ముడును దానును
వచ్చెను స్వామి' అని మారీచుడనును. రాముని 'స్వామి' అను
చున్నాడు కల్పవృక్షమే మారీచుడు. ఇది మారీచుని భక్తి భావ
ద్యోతకము. ఇది ఇప్పటికైతిని వెలువడు భక్తి, రాముడు
దండకకు వచ్చిన క్షత్తలే వైరమే.

'నను మరల బ్రదుకనిచ్చెను
వన చాక్షుడు రామ మూర్తి
ఇంకెందాక చంపకయ ఎనఁగలండో!" (మారీచ-186)

అని నిట్టూర్చినాడు మారీచుడు. రాముని కృపాగుణమును
తన అనుశీలనచే అవగతమొనర్చుకొనినాడితడు.

---

1. ఏష్యే లక్ష్మణ శీతేషుం మానవం ధర్మ సంహితమ్
మోహయిత్వా నయత్యేనం నచ ప్రాణై ర్వియుజ్యతే' -
1-కం-19-శ్లో

కల్పవృక్షమునందు శ్రీరాముడు పరిపూర్ణత్వమును
సాధించుచున్నాడు. వాల్మీకమనందే దీనికి
బీజము న్నది. అది పూర్ణిమ ఘట్టమునందు ప్రస్ఫుటము.
విశ్వనాథ దానిని విస్తృతముగ స్ఫుటపరచినారు. కల్ప
వృక్షము మారీచుడు రాముని ఈ స్వభావమును గూర్చి వి వ
రించును. రాముని పరిపూర్ణతలోమే అవని లోపమై, మా
రీచతో వైరము పెంచి వనవాసమనమునకు దారితీసినదని
ఈ భక్తుడు బాధపడును. అంతటి సుగుణాభి
రాముని ఒక్కలోపము వలన కష్టముల పాలైనాడని తలచును.
మంథరతో పరిపూర్ణతకు ఫలము వనవాసము. శూర్ప
ణఖతో పరిపూర్ణతకు ఫలము సీతాపహరణము వర
కు వచ్చినది. శ్రీరామచంద్రుని మనస్తత్త్వమును కాచి
వడపోసినట్లున్నవి మారీచుని వాక్యాలు.

"అందఱి వలె మాటాడఁడు
సందఱివలెఁ జేయఁడేది యైనను దన యా
త్మం దెఱిఁగి యెలుకఁ బోసిన
చందమ్మునఁ బలుకు చేయు సర్వము లాఁగే" (మారీచ-
శత పద్యం)

అవడాత్మలో ఏది భావించునో అదియే పలుకును-
క్రియలో చేయును అని వాక్యార్థము. ఆత్మమే ఆకారము
దాల్చిన వాడని, సర్వము తానై చేయు పరమాత్మయని
ఈ మాటలలో రామతత్త్వము వ్యక్తమానమగును.

రాముని ధనుర్విద్యా పాండిత్యమును మారీచుడు కొన్ని మహారహస్యములు వచించును. అవని
ధనుర్విద్యలో ఒక గణిత శాస్త్రమని, రాముడు దూరాదిక
అమ్ములలో దూరసమీప భేదములు, అన్ని వాయు తరంగ
సంతతులు అమర్చి ప్రయోగించునని పల్కును. 'సర్వము
తానై చేయుట' అనగా ఇదియే కదా! ఇది స్వామి
భవమున తెలిసిన సత్యము.

వీని అన్నింటికి మించిన మరొక సూక్ష్మ విషయము-

రాముని అడవికి పంపినట్లైక అవని చాపకళాసురువు, అసురలోక బద్ధ విరోధిని అన్న విషయము. ఇది ఎక్కువ రామునికి మాత్రమే తెలిసిన సత్యము. ఋషులును ఎరుగుదురు. మారీచుడు భక్తితో భగవత్తత్త్వమెరిగిన వాడు కావునసే అతనికింతటి రహస్యము అవగతమైనది.

రాముడు మనస్మృతిం గనిన ధర్మో మని (విగ్రహవాన్ ధర్మః) చెప్పుటే కాక ధర్మాచరణ ములో అతడు అధర్మ వర్తనులను మార్గులకు యత్నించి, ఉపరి మార్గమైన పుడు మాత్రమే వధించునని తన పరిశోధన సారాంశమును ఉదాహరణాత్మకముగ విశదీకరించి నాడితడు. ఆజన్మము భిక్షాత్మక ప్రవృత్తి పొందకిచ్చో వారిని వధించును. ఇందులకు సుబాహుడు సాక్ష్యం. కాలాంతరమున సన్మార్గుడగునని పంచిన వదలివేయును. క్షమించును. తాటకే ప్రత్యక్ష సాక్ష్యం. పశ్చాత్తాపమందు స్వభావమునలవాని కి ప్రాణముల వరకు తెచ్చును. కాకాసురుడింద్రులకు సాక్ష్యం. 'రామ' నామమే ధర్మ రక్షకు సర్వవిధముల సమర్థము. అని మారీచుడు చెప్పిన మాటలకు 'అన్నో! నీకతని సరిగా చాల తెలియునే' అని రావణుడు దెప్పి పొడిచెను. నిజమునకు మారీచుడు రాముని సూక్ష్మ 'చాల' తెలిసిన వాడే.

మారీచుడు – వైరయోగి:

రావణుని ఛేదరించినను, ప్రతిమాలినను, రాజీవు దుష్ట పరిణామమును భవిష్యద్వోత్తరలె చెప్పినను అతడు 'నేనుగ నేతను తెత్తుననగా నీవు రాముని వర్ణింతువేమని, 'నీ లలోచన నా లోచన ఒకటి కావలెనని తమ్ముని' దని మార్షముగ పల్కి నీవను లోగొప్పట్టుకు మాయలేడి యగుట తప్పదును. రావణ నిర్భంధమున మాయలేడియై రాముని

పర్ణశాల కడకేగక తప్పదని నిశ్చయమైన పిమ్మట తన ఆశ్రమమున కుండలు పగుల గొట్టి, పై కప్పు నంటించి, గోడలు పడ ద్రోసి, బయలు దేరినట్లు. తన మరణమ్ము రాక్షస పాలి సాధనము అని చర్చలో సూచన యొనర్చినాడు మారీచుడు. తానిక మరలి రానన్న భావన అతని మనసును వైరాగ్యాభిముఖముగ నొనర్చినది. తన సాధన వ్యర్థమైనదని పించినది.

అయిదు మట్టిచెట్లు నైదు ప్రాణంబులు
నడుమ పర్ణశాల నాథునిలయ
మన్న యట్టి తోఁచు నాత్మసాధకునకు
మృత్యువేళ నాగమించినట్లు' - (మారీచ-238)

పంచవటి లోని శ్రీరాముడు పంచ ప్రాణ మధ్యగతుడైన పరమాత్మవలె మృత్యు ముఖ మునందున్న ఈ సాధకునికి భాసించెను. ఇంతకంటె సాధకునకు సార్థక్యమేమున్నది?

రావణుని చివరి పాత్ర అనుమానముగ ఉడికి నాడట మారీచుడు- నీ ప్రయత్నము నన్ను చంపుటకా జానకిని దెచ్చుటకా? అని. తనను సూర్చి అతనికి బాధలేదు. రాఘవుడు జానకి విరహోత్కని సహింపలేడు. ఇక కొద్ది కాలములో ఆయన ఆమోదమ్ము నేగును. ఆయనకీ కష్టమెందులకు? ఈ ఛలమా మానుమని ప్రతిమలాడును. వాను మృత్యు ముఖమునందుండి, తన మరణానంతరము తన స్వామి ఈ లోకమున అనుభవింపబోవు వ్యథను సూర్చి చింతించు ఒక మహాభక్తునిగ మారీచుడు మనకు కన్పట్టును- 'సాపత్న సంగతి యటుండ నిమ్ము. నీ పగను సూర్చి ఆలోచింపుమయ్యో వైరయోగీ!' అని నాడట రావణుడు. 'వైరయోగి' అనునది మిక్కిలి విశిష్టమైన పద ప్రయోగము. మారీచుడు వైరముతోనే

పరమాత్మను సూర్తి అన్వేషించి, తదేక ధ్యాన మగ్నుడై యోగి వరి యథార్థ జ్ఞానమును పడసెను. తుదకు వైరము తోనే ముక్తిని కూడ పొందెను. 'నేను రాముని వలననే చావవలె నని కూర్చుంటి' నని 'నీకు కూడ అతని చేతి లోమరణము తప్ప' దని మది సందేశమిచ్చి వెడలినాడు తరు.

'ఎంతటి కామకేళిగ వహించునో ప్రేమను స్వామి దర్శనై
కాంత మనస్కుడై మతి రమించు క్రియ సాధువు పాసకుండు
నంతటి కామకేళి మది నందెను వైరము స్వామి దర్శనై
కాంత మనస్కుడౌచు మరి కాకృతి, దీర్ఘుడు దానవుం
డొగిన్' (మారీచ- 25వ)

ఉపాసకుడు ప్రేమతో తదేక ధ్యానము చేసి స్వామి కెట్లు దగ్గరగునో - మారీచుడు రాముని మనసు రంజింపుటకు కనువైన మారీచాకారము దాల్చి అంతగా వైరముతో దగ్గరగు యత్నము చేసెను. ఆ రూపము రావణునికే ఆశ్చర్యమని పించును. నీవెవ్వడైన మండోదరి కొరకిట్టి రూపము దాల్చితివా? నీత సంతోషము కోర కింత చక్కగా మారితివి - అని ఆశ్చర్యముతో పల్కును.

"--- ఇన్ని దినాలు దాచితి పరశ్రేయోనిధానైకవి
శ్రుతి! చంపంగను వేలుగాని తలి మర్మవ్యక్తిగాఁ దోచు
చున్' (మారీచ- 26వ పద్య)

రావణునికి మారీచుని రామభక్తి ఇపుడు తెలిసినది. ఇన్ని నాళ్ళు అతడు నయటపెట్టలేదు. ఇపుడు అతనిని చంపవలెనన్నంత కోపముగనున్నది. కాని ఆతడే శత్రు వును జయించుటకు తనకు ఆలంబనము. చంపుటకు వేలు లేదు. అందులకే శత్రుశ్రేయస్సును కోరుదుర్మతివని, మర్మవ్యక్తివని నిందించెను. 'పరశ్రేయోనిధానైకవి శ్రుతి' అనుట కంటె పరలోక శ్రేయస్సునందులన్న మైన మతికల వాడని మారీచుని గూర్చి భావింపవలసిన.

అతని నివాసము లంకానగరమందు. మనసంతయు వికుంఠ ధాముని యందు. వేరునకు స్వామి రావణుడు. మనసులోని స్వామి ఆ రఘు రాముడు. ఇది అతని మర్మ వ్యక్తిత్వము. లౌకిక వాతావరణమునకు దూరముగ నుండుచు ఆవైశ యోగి పరమాత్మకు సన్నిహితుడయ్యెను. మనసున భక్తుడు. పైకి శత్రువు. ఇది అతని వైరభక్తి.

తాను పరమాత్మ చేతిలో చని పోవుట కెంత చేయ వలయునో అంతయు చేసి ఆయన చేతిలో మరణించును. చని పోవునప్పుడు కూడ వాల్మీకమున 'లక్ష్మణా' అనియే మాటిమాటికి పలుకుచుండును. విశ్వనాథ ఈ భక్తునిచే 'లక్ష్మణాగ్రజా' అని రామనామస్మరణము చేయించి, అంతకాలమున పరంతపుని తలపే ముక్తినందు ఫలమును కల్పించిరి. కాని 'అగ్రజా' అను చివరి మాటలు దూరమునకు వినిపింపలేదని సర్ది చెప్పును. దేవోవచన సమయమున వైష్ణవనామస్మరణతో ముక్తినందిన యోగి మాలిచుడు.

కల్పవృక్షమున మాలిచుడు వైరయోగియై శ్రీరాముని అవతార ప్రయోజనమును, జీవిత తత్త్వమును, పరమాత్మ తత్త్వమును సాధన ద్వారా, పరిశోధన ద్వారా దర్శించిన ఆత్మ సాధకుడు.

"అంతశ్శైరము బాహ్యసాధుతయు సాధ్యంబొచ్చుఁ జూపించుఁబో
అంతశ్శత్రియు బాహ్యకర్కశత యెట్లై యిట్లు దీపించునో
పంతం బూనుచు వెన్కతీయక వనుం బట్టించె నీకానలో
నింతో దవ్వుగ వేఁడు వీని హృదయంబే చిత్రమై తోఁచెడున్" (అరణ్య-శబరి-కథ)

ఇవి మాలిచుని మరణాముఖుడై రాముడు విశ్లేషించి పలికిన మాటలు. బాహ్యకర్కశత, అంతర మైత్రి అవని రాము దర్శనముచే ప్రజ్ఞాన గుణములు.

443: రావణుడు

రాక్షసులలో మాళీవ విభీషణులు సాత్త్విక ప్రవృత్తితో రామునిలో పరంధాముని చూచిరి. ఇతర సామాన్య రాక్షసులు తామసిక ప్రవృత్తితో రాముని సామాన్యునిగ చూచిరి. రావణుని రాము దర్శనము ఒక విలక్షణమైన పద్ధతిలో జరిగినది. రాక్షస రాజైన రావణుడు రాజసాహంకారము మూర్తీభవించిన వాడను మాట నిజమైనను అతని జీవ ప్రవిస్పందనములో మిగిలిన రాక్షసుల కంటె విలక్షణమైన తత్త్వము కనవచ్చును. సీతా రాములను చూచి రావణునిది ప్రత్యక్ష దర్శనము వలన ఏర్పడిన అనుభూతి కాదు. అకంపన, మారీచ సూర్పణఖాదుల వలన ఒక అభిప్రాయ మేర్పడిన పిమ్మట రావణుడు స్వయముగా వారిని దర్శించుట జరిగినది. ఆయా వ్యక్తుల వర్ణనలు రావణునిలోని అంతర్బహిస్తత్త్వములనెట్లు ప్రతిస్పందింపచేసినవో వాల్మీకి సూచించును. విశ్వసాంధ్ర వినదోకరించును. విరాధ కబంధాదులవలె రావణుడు కూడ శాపగ్రస్తుడైన జీవుడు. వారు తెలిసి తెలిసి తమ శాపమోక్షణము కొరకు ఎదురు చూచుచు పరంధామునిచూచి నిర్ధారణ చేసికొని త్వరలో మోక్షమందిరి. రావణునిలోని జీవునికి తెలిసి, ఈ జన్మలోని రాక్షసాహంకారము ఆ జ్ఞానము మరుగు పరచుచుండుటా అతనిలో ఈ రెండింటికి జరిగిన అంతర్మథనము తుదివరకు యథార్థమును గుర్తింపనీయదు. ఇది అతని దయనీయ వృత్తాంతము.

సీతను చూచి రావణుడు చేసిన వర్ణనలలో లౌకికమైన శృంగార స్పర్శకంటె పారలౌకికమైన దేవీ భాగ్య సంపత్తియే అధికముగ నుండుట వాల్మీకమున కన్పట్టును.[1] తనను గ్రహింపుమని సీతనభ్యర్థించుట దేవికి భక్తుని విన్నపము వలె కనపడును.[2] ఇది వైకి కామము, లోన ఆరాధనాభావము.[3] అతడు తనను బాసుని గ స్వీకరింపవేడును.

---

1. వా. రా. అరణ్య - 46 సర్గ - 10-12, 11, 14, 15-27 శ్లో॥
2. " 55 సర్గ - 26, 29 శ్లో॥, 35, 36 శ్లో॥.
3. " 49 సర్గ - 11, 12 శ్లో॥

విశ్వనాథ వారు "శాకుంతలము యొక్క అభిజ్ఞానము" లో శాప గ్రస్తుడైన దుష్యంతుని అనుభవమును వ్యాఖ్యానించిన విషయ ములనిట అనుసంధించుకొన వలయును.

"ఈ నాటక మంతయు నిద్దరు దుష్యంతుల మీద నిర్మింపబడినది. ఒక్కడు సామాన్యుడై లౌకిక మనందు ప్రవర్తించు వాడు. రెండవ వాడు సామాన్యుడై యంతఃకరణి మనందు జాగ్రత్తుడై ప్రవర్తించు వాడు". (పు॥ 23)

"ఆ యంతఃకరణము మనో బుద్ధ్యహంకార చిత్త లక్షణము కలది. గరిష్ఠమైనది చిత్తము. కనిష్ఠమైనది మనస్సు --- మనస్సు నిత్యేంద్రియ సన్నికర్షము కలది. మనస్సులో లొంబది పోల్పు లౌకికము. --- అంతఃకరణి మనగా జీవచైతన్యము. మాయా పరికల్పితమైన బ్రహ్మ చైతన్యము. దానికి శాపము లేదు. శాశ్వతము లేదు. కనుక లౌకిక మంతయు, కర్మాను భూతి యంతయు, కష్ట సుఖములన్నియు మనో నిష్ఠములు. మనస్సు నకు, కర్మలకు లంకె, అనుభవమునకు మనస్సునకు లంకె. కనుక మనస్సునకు సంబంధించిన స్మరణము లోక సంబంధమైనది. శాపము మందుగ గలిగినది. శాపము దాని యందు ప్రవర్తించును. బుద్ధ్యహంకార చిత్తములందు ప్రవర్తింపదు."[1]

"జీవుడు ప్రాక్తన జన్మ సంస్కార సంపుటి. అంతఃకరణము తత్సంపుటిని శరీరగతమైన జీవుని ప్రకాశింప చేయగల లక్షణము గల చైతన్యము యొక్క వెలుగు."[2]

రావణునిలోని అంతఃకరణము యొక్క లక్షణము కూడ ఇట్టిదే. దుష్యంతునది ఈ జన్మానుభవము. రావణు నిది పూర్వ జన్మ గతానుభవము. రావణుడు తన అంతర సంస్కారమునే చేతను చేవే తత్త్వముగ ఉపాసించును. అదే అంతఃకరణము నీతిగా లక్ష్య రూపమునే స్మరించును. మన స్సు లౌకికమైన లక్ష్యములనే వాంఛించును.

మహేశ్వర తీర్థాది వ్యాఖ్యానములు రావణుడు

---

1. శాకుంతలము యొక్క అభిజ్ఞానము - పు॥ 84, 85.
2. " - పు॥ 91.

దేవిస్వరూపముగ మాతృభావముతోనే సీతను చూచెనని తి. వాల్మీకి రావణుని వర్ణనలోనే కాదు. వాడిన ఉపమానములందును ఈ ధర్మమును ధ్వనించును. "రావణుడు సీతను బుధుడు రేకొమ్మిని పట్టి కొన్నట్లు పట్టుకొనెనని వాల్మీకి వాడిన ఉపమలో ఈ ధ్వని కలదని తత్త్వదీపికా వ్యాఖ్యానము.[1] సుందరకాండలో రావణుడు సీతను సూర్చి చేసిన సంబోధనలన్నియు ఒక దేవీ స్తోత్రమువలే భాసించును.[2] కావున రావణుని సీతాదర్శనములో లౌకికము వెనుక పరమార్థ దర్శనము వేరే యున్నది.

ఈ తాత్త్వికస్ఫూర్తిలో వేరొక కోణమును చూతము. రావణుని మాటలలో వాల్మీకి తన భావసామ్రాజ్యమును సీత వినినట్లు, తనను ఆమె తన ఇచ్ఛానుసారము నడిపించుచున్నట్లు వర్ణించునే యును. సీతతో రావణుడు నీ సర్వాంగ సౌందర్యము నా కనుల ను కట్టి వేయుచున్నదనును.

'యదస్తి త్వయ్యనిందితే గాత్రం శీతాంశు సదృశానానే
తస్మిం స్తస్మిన్ ప్రభూతశ్రోణి చక్షుర్మమ నిబధ్యతే' (సుందర-20-15)

ఇది వైకి కనులు మిరుమిట్లు గొల్పు సీతా సౌందర్యవర్ణనము. లోతుగ చూచిన ఆమె ఆకార సౌందర్యమును చూచిన ఆతని కనులకు యథార్థమును తెలియలేని ఒక మాయావరణము క్రమ్మును. కల్పితమును విశ్వనాథ దీనినే మూర్ఖుణిమనే 'ఆపాత మధురమైన సీతసౌందర్యమే వేడు' అను మాటలతో ధ్వనించిరి.

రావణునిలో భక్తి, ఆరాధన కనిపించినంతనేవ్వ సీత ఆతని నేమియు చేయు జాలదు. వైకి కామమై, లోన భక్తియై కన్పట్టు ఆ రావణుని ఏమియు చేయలేక సీత రాముని బాణప్రభావమును వివరించి శత్రుపరాక్రమ ప్రశంసతో ఆతనిలో క్రోధమును రెచ్చ గొట్టును. తన అందమునుండి రాముని పరాక్రమమువైపు ఆతని మనసును మరలించును. దానితో రావణుని లోని ఈ భక్తి శృంగారము

---

1. 'జఘ్రేవ రావణాశ్లేషాం బుధః పద్మే నకేతకీమివ - రావణాః అన్యత్ర సుదుష్టాత్మా రామమోహితమన్యథా పశ్యన్నపి తథాపశ్యత్వేన తథా. అతదేవ బుధః నకేతకీమివ జఘ్రేవ. బుధః స్వమాచరం యథా పూజార్థం గృహ్ణాతి తథా రావణోఽపి సీతాం జఘ్రేవ. స్వస్మై స్వేష్టదేవతాబుద్ధ్యా పూజయితుమేవేత్యర్థః - ఇతి తత్త్వదీపికా. (6రస్గ-49-16 శ్లో వ్యాఖ్యా
2. సుందర - 20సర్గ - 'సర్వాంగ సుఖసంపన్నే సర్వలోకమనోహరే' --- ఇత్యాదిశ్లోకాలే యాని రత్నాని సంప్రమథ్నాసి వై' అని రత్నములల్లింపుమనుటలు లక్ష్మీస్తోత్రసూచనలు.

కాత్రి సమయము లోనికి మరలును. ఇప్పుడు రావణుడనెడి మాటలు చూడుడు.
'సన్నియచ్ఛతి మే క్రోధం త్వయి కామ సముత్థితః
ద్రవతో ఽమార్గ మాసాద్య కాయానివ సుసారథిః' - (సుందర-22-3)
'త్వయి కామ సముత్థితః' అనుటలో తన ప్రమేయము లేకుండ తన
పై సీతాగత కామము రెచ్చగొట్టబడినదన్న ధ్వని యున్నది. సీతా
హరణము వరకు తనలో కామమును రెచ్చగొట్టి యిప్పుడు క్రోధమును
రెచ్చగొట్టి చున్నదామె. 'సారథి సుష్టములను అపమార్గమునకు పట్టిం
చునట్లు' అమె క్రోధమును రెచ్చగొట్టి చున్నదను లలోనను పరి ధర్మ
ధ్వని. యుద్ధకాండలో తనమిత్రులతో సంభాషించునపుడును రావ
ణుడు 'శ్రాంతో ఽయం సతతం కామాద్భృశం వయ ఇవాద్భుతం' తని
తనను అమితముగ ప్రేమించు సుష్టమునే పొట్టుకొనును. అతని ఇంద్రియ
ములు అతని అధీనమున లేవు. వానిపై సీతాదేవి ఆధిపత్యమును
నెరపు చున్నది. పగ్గములు పట్టి నడిపించు చున్నది. సీతనతడు
'మామేవ మయ నిర్మితా'[2] అనియు, ఆమె తనకు శరీరమును విన్యా
సింప చేయు చున్నదనియు[3] అనును. శరీరమనగా మన్మథుడని
ప్రతీతి చు అర్థము. కాని రావణుని యందలి శక్తి భావమును
దూరము చేసి దైత్య స్వభావమునకు సహజమైన కౌశీరక వాంఛలను
సీతా సౌందర్యము అతనిలో ప్రచోదించు చున్నదన వచ్చును. అతడు
అన్నాము. ఆమె సారథి. ఆమె తన సంకల్పాను సారము అతనిని
నడిపించు చున్నది. ఇచ్ఛాజ్ఞాన క్రియా శక్తులనే ఈ
జగత్తును పాలించు చున్నదని వేదాంతులందురు కదా! రావణుడు
సీత తన మనసును హరించుటను చెప్పుచు 'పన్నగమును సుప
ర్ణుడు వలె నా మనసును నీవు హరించితి'[4] వనును. పన్నగమునకు,
గరుడునకు భక్ష్య భోక్తృ భావమే కాని ప్రియునికి ప్రియురాలికి సల
సంబంధము లేదు. ఇట్టి ఉపమలలో వాల్మీకి సీత రావణుని
ప్రకోపకారణ కారణమై వచ్చిన శక్తియను అర్థమును, అందులకే
తన ఇచ్ఛను సారము అతనిని నడిపించు చున్నదను భావమును
స్ఫురింప చేయును. ఇది 'సీతాయా స్మరితం మయాతే' అను
వాల్మీకి జ్ఞానమునకు సమర్థకమైన కోణము.

1. యుద్ధ - 12 - 19 శ్లో"
2. యుద్ధ - - 12 సర్గ - 14 శ్లో"
3. సుఖోపవిష్ట తలోపశోభ్యో చరణౌ సుప్రతిపాదితౌ
ప్రసాద్యో లాస్య నభో తస్యో దీప్యతే మేశరీరజః' -
4. సుందర - 20 సర్గ - 30 శ్లో"

రావణుని పరముగ చూచిన- అతని అంతరాంతరము లందు సీత యెడ వైవ భావన యున్నట్లే, రామవైరమే తన మోక్ష సాధనమన్న విషయము కూడ ఉన్నదా అని అన్నిమాట లలో అనిపించును. ఆ అంతరమైన జ్ఞానమే అతని సీతాపహారణ కారణమా అని పించును. రాముని నిష్పక్షపాతమునెరు గని వాడు కాడతడు. 'వైరం చ సుమహజ్జాతం రామంప్రతి సుదారుణం'[1] అనును. 'సుమహత్' అనుటలో ఆ వైరము అప్రమేయమను భావించును.

'తతస్తు సీతామపలభ్య రావణ స్సుసంప్రధృష్టః పరిసృమ్మ మైథిలీం
ప్రసహ్య రామేణ చ వైరముత్తమం చకార మోహాన్మృతి సన్నరాక్షసః"[2]

ఈవైరము ఉత్తమమట. అది పొంది అతడు సీతలభించినచాను సంతోషముచే మోదితుడయ్యెనని వాల్మీకి. కాని వాల్మీకి తలు అతని రామవైరము లోక దృష్టిలో అనర్థమువలె భాసించినను సీతాపహారణము ద్వారా అతనికి రాముని చేత లంకా మరణము కల్పించును కాన సంతోషదాయకమైనదనిరి.[3]

యుద్ధ కాండలో రావణుడు రామ పరాక్రమమును 'సముద్ర మప్యస్థ్ష్యతి వేశ్మకాన్నత్ కరోతి వా' అని[4] అలోక సామాన్యముగ వర్ణించును. ఆ విద్వేషమెంతటిదయ్యు, ఎంతటెన్ని యుపదేశములు చేసినను సీతను విడువడు. వైరము త్రుంచడు. రాముని తో యుద్ధమునే కోరును. దేవ దానవ సంఘములెదురైనను, సకల లోకములు భయపెట్టినను తాను సీతను రావణుని కీయనను.[5] ఇది కోపసంరక్త లోచనుడై అన్నమాటయే. కాని రాముని తో తనయుద్ధమును గూర్చి అతడు

---

1. అరణ్య - 54 - 23 శ్లో"
2. రావణస్స్ శ్రీరామేణ సహ వైరం లోకదృష్ట్యా అనర్థవత్ప్రతీయ మానమపి సీతాపహార ణ ద్వారా శ్రీరామ వాస్తవ్యవధస్యేవ తమ ద్వారా మేణ వైరం ప్రాప్య ముదిత ఇతి భావః' - ఇతి తత్త్వ దీపికా- (అరణ్య - 54 - 30 శ్లో" వ్యాఖ్య)
3. యుద్ధ - 6 - 18 శ్లో"
4. యుద్ధ - 24 - 36 శ్లో"

వాడిన ఉపమానము చూడుడు. "వసంత ఋతువునందు పూసిన చెట్టును మత్తభృంగములు మునరు కొనునట్లు నా బాణములు రాముని ఎప్పుడు చుట్టు మొట్టును?"[1] వసంతమునందలి పుష్ప సవ మాధుర్యమునకై భృంగము ఎదురు చూచునట్లు ఈ భక్తుడు భగవంతుని దివ్య రూప లావణ్యమునకై పరితపించు చున్నాడా? 'ఋతూనాం కుసుమాకరః'[2] అని గీతాకారుని వచనము కదా! రావణుని హృదంతరమందలి భక్తిపై వైరమై వైర భక్తి వలె నున్నది. అది తప్ప రావణుని మోక్షమునకు గత్యంతరము లేదు కదా!

విభీషణుని ఆర్ద్రోపదేశము. సేవ పనుపున రావణుని మంత్రాలోచనను గమనించి సీతతో చెప్పిన మాటలు - 'అతడు యుద్ధమున నున్నవాని నిన్నే విడుచుటకు ఇష్టపడుటలేదు' అని.[3] మాల్యవంతునితో రావణుడు 'ఇంత కష్టపడి ఈ పద్మాసనము లేని లక్ష్మివంటి సీతను తెచ్చినది మరల ఇచ్చుటకా?' అనును.[4] ఇవి యభిప్రాయమునకించిన రావణుని సీతా రామగత భావనలోని అంతర్భేదము తెలియును. కాని అతడు లోపలి పొరలలో ఒకడు. పై పొరలలో వేరొకడు. అంజులకే విస్తారాధికల్పవృక్షములో రావణుడు సీతపట్ల ప్రవర్తించు టులోని విజ్ఞానమును జీవికి వ్యావహారికమువలె రచించును. ఇది యంతయు రావణుని రామదర్శనములోని తాత్పర్యకారణము. పాపిష్ఠ మాతుడైన సోదరుడు శాపమోక్షకార్థము పడుచున్న తపన రావణునిలో వ్యక్తమగుట ఈ భాగము.

లౌకికదృష్టితో చూచిన రావణుడు రాక్షసుడు. రాక్షసులకు సహజమైన అహంకారము అతనిలో ప్రబలమైనది. అదియును గాక ఈ లౌకికమైన రావణ స్వభావములోనుండే యాత్మోన్నత కనవచ్చును. అకంపనుని బోధనిని సీతనపహరిం చుటనుట, మారీచుడు వలదనగా వెనుదిరుగుట, శూర్పణఖ

1: యుద్ధ - 24 - 37 శ్లో
2: భగవద్గీత - విభూతి యోగము - 35 శ్లో॥
3: యుద్ధ - 34 - 24 శ్లో
4: యుద్ధ - 36 - 8 శ్లో

మాటలతో ధైర్యమువలంబించి సీతాపహరణ నిశ్చయము చేయు
ట - ఇవదొక విషముగ సంశయచిత్తుడు. ఇది అతని స్వభావ
సిద్ధ లక్షణము. యుద్ధకాండ యందును ఒకవంక రాముడు అజే
యుడనుమనే రాక్షస సామాన్యులు చేసిన అల్పపు టూహాలను
నెట్టి తాను రాముని చంపెదననును. విభీషణుడు రామశక్తి
సూర్తి భయావహమున చేసింప తానే మోహమ్మై మరల తానే
రాము నెదిరింతునని అహంకరించును. ఇట్లు స్థిర నిర్ణయము
లేని సంచల మనస్కత రావణుని యుండు పాల్కి చూపును.
రావు విషయికమైన పరమార్థ దర్శనములో కూడ ఈ జీవుడు
చివరి వరకు ఇట్టి సంశయముతోనే కొట్టు మిట్టాడును.

సమాజమున రావణునికి గల విచక్షణా
శక్తి అపురూపమే. హనుమ సుందర కాండ యందు చూపిన
శక్తిని చూచి అతడు శివుని వామనమైన నందివలె నుండె
నని అతడు భావన చేయును. సీతా రాములను చూచినను
అట్టి విశిష్ట భావన చేయగలిగి వాడేమో! కాని మొదటిగ
రావణునికి వారిని చూర్చిన పరోక్ష జ్ఞానమే కాని ప్రత్యక్ష జ్ఞాన
ము లేదు. మారీచ అకంపనులు సత్య స్వరూపమును ప్రక
టించినను శూర్పణఖ రామునిపై అల్ప మానవ భావనను
ఏర్పరచినది. రావణుని రాక్షస జీవ గతమైన కామాదిం
కారములకు సన్నిహితమైన శూర్పణఖ బోధయే అతని చెవి
కెక్కినది. రాముడు సామాన్యమానవుడన్న ఇట్టి పూర్వ
నిశ్చయముతో రావణుడు రాముని భావించుటలో
సామాన్యుడే యను నులుకన భావమేర్పడినదేమో!

ఇట్లు జీవ గతమైన అహంకారముతో, సంశయ
ముతో, శూర్పణఖ ఏర్పరచిన అల్ప మానవ భావనతో, తన
లో పొరలుచున్న పూర్వ వాసనలతో కలగలిపి రావణుడు
రాముని దర్శించును. రాముడు తన కత్యంత సన్నిహితుడై
యుద్ధము నారంభించి నప్పటి నుండి రావణునికి రాముడు
మానవాతీతుడే మో - ఆ దైవమేమో - నారాయణుడేమో
అన్న సంశయము లేర్పడి యథార్థ నిశ్చయమున్నచే వేదనపడును.

ఇది ప్రత్యక్ష జ్ఞానము వలన కలిగిన రావణుని రామ దర్శనము. ఒక వంక రాముడు నారాయణుడన్న విషయము రూఢి యగు చున్నను అతని రాక్షస జన్మ సిద్ధమైన అతని అహంకారము మొదివరకు దాని నంగీకరింప నీయదు. రామ పరాక్రమమును వివరించి మాల్యవంతుడు అతనికి లొంగి పొమ్మనగా రావణుడు వాడు రాముని సంహారింతమనుచు నన్నిరెండుగ చీల్చినను వేలాకనికి నేను శిరసు వంచను. ఇది నా సనాతనమైన వ్రతము' అనును.[1] విరూపాక్షుని చీని అహంకారము యొక్క స్వరూపము. దీనిని కల్ప వృక్షము బాగుగ ప్రకాశింప చేయును.

యుద్ధ మారంభమై నాగాస్త్ర బంధ విముక్తులైన రామ లక్ష్మణులను కాంచిన రావణునికి వారిని గూర్చిన అల్పమైన భావన తాను చేయుట పొరపాటుగ తోచును. 'దినిచే నా యీ రాక్షస సేనకంతటికి సంశయము కలిగినట్లు నాకుతోచు చున్నది.'[2] అనుకొనినాడట. ఈ పుట్టువు కల్ప వృక్షమునం దు సంశయము నుండి నిస్సంశయ ఖండము వరకు జీవము వేసినది. తన బలనాశనమును గూర్చి కాదు కల్పవృక్ష రావణుని సంశయము. రాముని నారాయణాంశను గూర్చి.

వాల్మీకమున రావణుడు యుద్ధమున లక్ష్మణుని మూర్ఛితు నొనర్చి ఎత్తుకొని పోవ ప్రయత్నించి విఫలుడై అనరణ్యుని శాపమ్ము వేదవతి శాపము స్మరించి వనము మానవుల వలన భయ మున్న దన్న ఇవ్వాక్ వచనమును స్మరించి ఆ మానవులే రామ లక్ష్మణులే యని, సీత వేదవతి యని భావించును. కల్ప వృక్షమున ఈ నిశ్చయము క్రమముగ చిన్న దశలలో జరుగును. కుంభకర్ణ మరణమ్ముతో రావణునిలో శోకము పెల్లుబికి విని షణ వచనములు వినక పోవుట అజ్ఞానమను భావన కలుగును. (64-వ పద్యము)

---

1. 'ద్విధా భవత్వేయ మవైవం నమేయం తు కస్యచిత్
వ్రతమే సదా యే సహాయా స్వభావో దురతిక్రమః' - 36-11 పద్యము
2. 'తదస్త్ర బంధ మాసాద్య యది ముక్తౌ రిపూ మమ
సంశయస్థ మిదం సర్వమను పశ్యామ్యహం బలమ్' - 51-16 పద్యము

వన సైన్యములోని మిత్రులు లంకోత్కర్షలు పోవుచుండ -
"తం మన్యే రాఘవం వీరం నారాయణ మనామయమ్
తత్ప్రయాధ్వని పురీ లంకా పిహితా ద్వార తోరణా" - (72-11)
అని భావించెనని వాల్మీకి వ్రాయును. రాఘవుడే నారాయణు
డని పించుచు, లంకా నగరమునకు అతని భయమున్నదని
అవడు రాక్షసులను అప్రమత్తులుగ నుండుడని హెచ్చరింపుచు.

రావణునిలో మొదట రామ లక్ష్మణులు సామాన్య
లన్న భావన - పిమ్మట రాక్షస వంశ నాశకులేమో అన్న
సంశయము, ఆ తరువాత తనను చంప వచ్చిన మానవ
రూపులేమో నను సంక, తుదకు ఆ నారాయణుడే రాము
డన్న నిశ్చయము, తెలిసియు అతనితో చివరి దశలో తప్పని
పోరాటము - ఇది వాల్మీకమునందు నిరూపితమైన రావ
ణుని రామ దర్శన క్రమము. తన వంకవీరులందరు మర
ణించి తానొక్కడే మిగిలిన దశలో రావణుడను కొనిన
మాటలు -
"రామ వృక్షం రణే వాన్యే సీతా పుష్ప ఫల ప్రదమ్
ధైర్యాయాస్సన్ సుధీవో జ్ఞాన వాన్ కుమతిర్ నహ:
మైథిలస్య ద్విపదస్యైవ వాన్యోంగదో గంధ మాదనః
మానుమాంస్య సుషేణస్య సర్వే చ వారి యూథపాః"
(యుద్ధ-100-4, 5శ్లో)
రాముడు వృక్షము. సీత దాని పుష్ప ఫలములు. వానరులు
దాని శాఖలు. ఈ సత్యమెప్పటికి గ్రహించినాడు రావణుడు.
ఈ సత్య దర్శనమైన పిమ్మటనే రాముడతనిని సంహరించును.
మోక్ష పదవికి రావణునికే యథార్థ జ్ఞానమే అర్హతకల్పించును.

రాముని నారాయణత్వము స్థిరపడినకాలది తన
పరాజయము స్థిరపడి రావణుడు దీనుడగుట- ఆ వైన్యము
లనుండి కోపము. అందునుండి శోకము వెలువడి తానే రావ
లక్ష్మణులను చంపెదనని బయలు దేరుట వాల్మీకమున తరుచు
వర్ణింపబడును. రాక్షస స్త్రీలు వీరుడో, విష్ణువో, ఇంద్రుడో
ఇంద్రుడో, ఆ యముడో రాముని రూపమున వచ్చియేమో యని
విలపించుచుండ రావణుడు ధైర్యమని స్వాసము పుచ్చి,

ముహూర్తకాలము ఆలోచించి, పరమ ప్రబుద్ధుడై, భీమదర్శనుడగును. వైన్యము - ధ్యానము - రోషము - ఇది క్రమము. రాముని రాక్షస సంహారకార్యము వచ్చిన వానిగానెరిగి వైన్యము - అతని పరమాత్మ తత్వమును తలంచి ధ్యానము - ఎరిగి వైరము పెంచుకోవలసి క్రోధము - వానిని సంహరింతునని అవధారించుట - ఇది రావణునిలో జరిగిన సంఘర్షణ. ఈ అంతర్మథనము విశ్వనాథ కల్పవృక్షమున విపులముగ వ్యాఖ్యానించుచు రామదర్శనమును ఒక క్రమముగా నిరూపించిరి.

రావణుని రామదర్శనములో విశ్వనాథ చూపిన వైలక్షణ్యమును, వాల్మీకికి వ్యాఖ్యగా తోచిన విషయమును చూతము.

కల్పవృక్షము - రావణుడు :

విశ్వనాథ రావణుని యుద్ధకాండారంభములో ఎట్లు పరిచయమొనర్చునో చూడుడు.

'యూదో ఇంతచయంబు నేలిమెయిఁ జుట్టూ నేడ నిర్మించెనా
లేజాహ్నీరము దేవతా వితతి రాలేదంటకో నేడపై
నేదో పూర్వయుగాల సంస్మృతి భయం బో దైత్యులోఁ సుండెలే[1]
బాదుల్ కట్టుక కూరుచున్నయిది యీ ప్రాకారరూపంబునన్'

అతడు లంకకు ఎట్టైన ప్రాకారమును నిర్మించుటకు కారణము అతని సుండెలుని భయముగ కవి ఉత్ప్రేక్షించును. ఇది 'పూర్వయుగాల సంస్మృతి భయ' మిట. ఇది సుండెలుపాము కట్టె కనుట ఈ దైత్యుని వైలక్షణ్యము. ఈ భయము పరతత్వమును తూర్చి. అపరిమేయమైన దైవము వేదావిధిని తూర్చి ఋషులు మొదలగు వారిలో కనగను భక్తి రాక్షసులలో భయముగ కనబడును. అది రావణుని జీవుని యందున్నది. అది అపుడపుడు త్రవ్వబడుచు వైకి తేబడుట, మరలలోకములో పడి అహంకారపూరితమవుట అతని జీవితము.

అకంపనుడు సీతా పరిణయము ద్వారా రాముని సాధింపవచునని పల్కి ఆమె దివ్యసౌందర్యమును వర్ణింప అత

1. యుద్ధ - సంశయ - 2 పు.

నికి 'ఏకవస్తు వికారంబులైన భయ మోహంబులు క్రమ్మిన'[1] వట. అకంపనుడు సీతను వేదతత్త్వమున, సర్వవిద్యామూర్తిగ వర్ణించెను. ఏకవస్తు వనగా ఇచట భావింపదగినది 'ఏకం సత్' అనబడు బ్రహ్మ పదార్థము. ఆ సత్పదార్థమును మాయ ఇతని అంతరాంతరములలో భయమున్నది. రావణుని అంతఃకరణము లో పొరలలోనున్న భయము, పై పొరలలోనున్న సీతవాస్తవమోహము అకంపనుని మాటలచే ప్రజ్వరిల్లినది. 'పరకాంత వాంఛ నేరిపెదరు రక్షో విప్రజాతికి'[2] అని నవ్వి నాడట అకంపనుని చూచి. పరకాంత అనగా పరస్త్రీ అని పరాశక్తి యని రెండర్థమును భావింపనగును. రాక్షసుల కి పరకాంతా వాస్తవమోహము నేర్పవలెనా అని రావణుడునవ్వే ను. బ్రహ్మవంశజులను రక్షో విప్రజాతి కి పరాశక్తి స్వరూపము తెలియని కాదని వ్యంగ్యము. అందులకే అతనిలో 'భయ మోహములు క్రమ్మిన' వని విశ్వనాథ వర్ణించును.[3] రావణుని మనసులోని ద్వైధీ భావమిది.

మారీచుని తప్పించిన రావణుడు 'జనకరాజు దుహితను సీతా మనుజేటి నపహరింపవలె' ననును. అతడు దేవీ భక్తుడు. అమె మహాదేవి' అనుట సీతా గతమైన ఆరాధ్య భావనకు సమానార్థకము. మారీచుడు సీతా రాముల అవినాభావ వర్ణన చేయుటతో రావణునిలో మోహము విచ్ఛిన్నమై భయము మిగిలినట్లున్నది. అతడు వెనుదిరిగి పోవును. ఈ పరి సూర్పణఖ అతని భావ నాపథము నుండి దిగజార్చును. సూర్పణఖ రామదర్శన మును సూచి 'అధికమైన యట్టి ఆత్మ భావం బల్పదేవా భావ సన్నిధిన్ మాతంబ యైనట్లు లోఁ జనునంత'[4] అని విశ్వ

---

1. అరణ్య- మారీచ- ,, 38 వ॥
2. మారీచ- 38 వ॥
3. విశ్వనాథ ఉపసంహారణిలోనుండమున విశిష్టమనిపించినమాటలు-
* అభయ, వీర్యశౌర్యములు, సమరనిశాచర్యమన్న వ్యక్తంబు లోసిన్నయట్టి యాత్మ దివ్యకాలాలలోన నేకన్న నెవ్వరిదింత ఫలితంబు పొందిన యెవఁడుకలండు॥ పు॥ 17:
4. అరణ్య- మారీచ- 45 వ॥

సాధ్వీ విజ్ఞానము. రాముని అభిన్నమైన ఆత్మ భావము శూర్ప
ణఖ అల్ప దేహ భావ సన్నిధిలో ఉమా ప్రేమగనే చూచించెను.
అది రావణునికి అట్టి దర్శనమునే కలిగించెను.

శూర్పణఖ సీతా సౌందర్యమును చూచి చేసిన వర్ణనలోని
వాక్యాలలో గల తత్త్వము ఆలోచింప దగినది. సీత సౌంద
ర్యమును త్రిజగన్మోహనమగు సరస్వతి, భవానుల సౌందర్యము
తో పోల్చును శూర్పణఖ - సరస్వతి సౌందర్యము ఆలోచన
కొలది గాని పొడగట్టదని, భవాని సౌందర్యము తదేకధ్యాన
నిష్ఠలో గాని సౌందర్యమని పించదని, సంగీతము వలె ఆపాత
మధురమైన సీత సౌందర్యమే వేరని పల్కును. 1

సీత సౌందర్యము ఆలోచనకు గాని ధ్యానమునకు
గాని తావు కల్పింపదు. చూడగనే ఆ సౌందర్య పాశమున
పడిపోవుదుము. అని జెనలోని అంతరార్థము. రావణాసురు
డు సౌందర్యారాధకుడు. అతని లంకానగర నిర్మాణమును
చూచిన అతని సౌందర్య భావన, కళారాధన ఎంతటివో వెలి
యును. అట్టి సౌందర్య విరంసుడునకు - త్రిలోకములలోని త్రి
లమలలో గల సౌందర్యములన్నియు తన వద్ద ఉండవలెనన్ని
కళారాధకునకు సీత సౌందర్యము చూడగనే మనసు తద
ధీనమై పోవునని చెప్పుటలో ఆశ్చర్యమేమున్నది? కాని ఇందు
'రాగస్వరూప పాశాఢ్యా' అని వర్ణింపబడిన లలితాస్వరూ
పిణీ సీత తత్త్వము వ్యంగ్యము.

సీత సౌందర్యమును చూచుచుండగనే విద్యుల్లతాంశ
ప్రవాహము వేవియో తనువునందలి రోమ రోమమున చొచ్చి
అందు పుల్లలుగా ఆవిష్కారమునందునని, మోహానందమును
సంధానించునని శూర్పణఖ అనును. ఆమె సర్వనాడులలో
మోహామును నింపునట. ఈ మోహము కల్గించుట మాయ
ప్రభావము. ఆ మాయ ఆమెయే అనుట ఈ వర్ణనలోని
గల తత్త్వము. ఆమె తన ఇచ్ఛాను సారము సంకల్పములుకలి
గించు శక్తి యనుట, ఇచ్ఛా శక్తి యనుట ఈ వర్ణనలో వ్యంగ్యము.

---

1. అరణ్య - మారీచ - 72 వ.

ఇది వాల్మీకమునందలి సీతా తత్త్వమునకు భాష్యము.

రావణుడు సూర్పణఖ వర్ణనలని సీతా సౌందర్యమును సూర్పి వినియే ఆ భ్రాంతిలో పడినాడు. ఇపుడు 'వెలుగు చీకటి పాళ్ళు సరిగా సూర్పణఖ వలె లెక్కకట్టి రావణుని దిట్టనియె' అనిరి విశ్వనాథ. అకంపనుని వర్ణన సీతారామ అను సూర్పి భయ మోహములను కల్గించెను. మారీచుని వర్ణన కేవలము భయమును కల్గించెను. సూర్పణఖ వర్ణన ఆ భయమును అణచి వేసి మోహమును మిగిల్చెను. వస్తువును సూర్పి ప్రత్యక్ష జ్ఞానము లేని రావణుడు తన అహంకారమునకు సన్నిహితమైన సూర్పణఖ బోధ చెవికెక్కించుకొని అందలి సత్యాసత్యములను సూర్పణఖ వలెనే లెక్కకట్టెను. 'అధికమైన ఆత్మ భావన అల్పదేవతా భావ సన్నిధిని చూచుట మొదలిడును. అకంపన, మారీచులు వెలుగు వెలుగుగా దర్శించిరి. కాని సూర్పణఖ వెలుగును చీకటిగా, చీకటిని వెలుగుగా చూపినది. వెలుగు సత్యము. చీకటి తమస్సు. రావణుడు ఆమె దర్శనమున చారుమారీన వెలుగు చీకట్లను అట్లే లెక్కకట్టుట చేతనే మతిలో మారీచుని కదలించెను.

ఇట విశ్వనాథ రావణుని సూర్పి "అంతప్రజ్ఞన్ని వేషుండు -- రథంబెక్కి" మారీచుని వద్దకేగెనని వర్ణించును. అనగా తన అసలు స్వరూపము ప్రజ్ఞన్నమైనవాడు. అతని జీవుడు సీతారామ తత్త్వమెరిగిన వాడు. రాక్షస జన్మము ఈ వెలుగును మరుగు పరచు మానసిక స్థితిని అతనికి అలవరచును. యథార్థ జ్ఞాత యగు జీవుడు జ్ఞాన సూన్యుడుగ మాయా పిశాచుడుగ వైకి వ్యక్తమగు మండుటయే అతని ప్రజ్ఞన్న వేషము.

"మొదలిటి యసత్పదార్థము పది విపృతాస్యములతోడ బయలు వెడలెనాక" రావణుడు మారీచుని కడకు బయలు దేరినటి. రావణునిలో అసత్యము యొక్క విజృంభణమునకు పరాకాష్ఠ సీతాపహరణ నిశ్చయము.

"విద్వేషయు నవిద్వే, షౌర్యంబు భీరుతయును
ధైర్యమ్ము, భయంబు పరమాదాత్మ్యోద్వేష
మత్సరతయు ప్రతీప సామగ్రికలసి
మోహనా మోహనాకృతి, భూనేతనంగ' (మారీచ-91పద్య)

ఇది యిప్పటి రావణుని స్వరూపము. అజ్ఞానము వెనుక జ్ఞానము, ధైర్యము వెనుక భయము, మత్సరత వెనుక ఔదాత్మ్యము- ఇది అతని ప్రచ్ఛన్న వేషము. అతని జీవునికి, దేహ సంబంధమగు ఏర్పడిన భావనకు సంఘర్షణకు ఇది పునాది. జీవుడు ఆత్మానాత్మ వివేకి. మనసు ఆసుర భావనాను గామి. దుష్టుడని సూచ్యి విశ్వనాథ వారు చెప్పిన ద్విధాకృతమైన స్వరూపము నిట అనుసంధించుకొనవలెను.

ఈ ప్రచ్ఛన్న వేషనికిపుడు కోకిల కుహూర్వున కూసిన పడమటి గాలులే వలె, ఉత్తరదిక్కున సెలయేటు దక్షిణదిక్కున వలె కన్పట్టు చుండు "భ్రాంతిమయ చేతనుండైన రావణుండు గిరినితంబములలో రతి సముత్సాహ సంచరణము చేసెనని విశ్వనాథ వర్ణించిరి. అసాధ్యమైన దానిలో రతి భావన చేయు చున్నాడని ఒకటి. ప్రకృతి స్వరూపిణియను సీతామాత ను శమింప చేయు చున్నాడని ఒకటి - రెండర్థములును గోచరిం చును. ఈ రెండును అసంగతములే కదా! ఇది భ్రాంతి వలనకలి గిన అజ్ఞానము.

"శంకానివృత్తి సూచిత వ్యోంకారము" వస్తవలనమే ప్రత్యగ్ర శక్తిః శంకర యుగమూర్తి" యై "జనకసుతను వారింప వీవలెను. ఇదినిస్సయమని మారీచుని తో పల్కెను. సీతాప హారణము పట్ల సంకలేదు. భయము లేదు. నిస్సయమున్నది. రాక్షసవంశనాశహేతువగు ఈ నిస్సయము చేసె ననుట 'రక్షశిం కరయుగమూర్తి' అనుటలో ధ్వని. సూర్పణఖ వలన సీతారాము లను సూచ్యిన భయము (పరతత్త్వ భావన మరుగున పడుటచే) లోలగిన రావణుడు మారీచుని మాటలను, అతని రామతత్త్వ బోధను పెడచెవిని పెట్టెను. 'సహోదరి భావాంబోధీ!' అని అవకోళనమొనర్చెను. రావణునిలో సీతారాముల పరతత్త్వ భావన చూరలై భయము లేదు. మారీచుని లో ఆ భావన పెం కుండుటచే అటనితో సీతాప హారణమన్న ఈ మా భయమేలేదు. సీతారామ తత్త్వ బోధనలో వారి పరతత్త్వ భావన కలిగినను

---

182 అరణ్య- మారీచ - 93, 115 పద్య.

డెల్ల రావణునిలో అంతర్గతముగ నున్న భయము
వెలికి వచ్చు చుండుట కల్పవృక్షమున కన్పట్టు చుండును.

తథ్యమిథ్యా భావన, మిథ్యాతథ్య భావన అంతరునిలో పూర్తియై అతడు రామని తత్త్వమును గూర్చి పూర్తిగ వ్యతిరేకమైన మాటలే మాటాడును. మాళీచుడు సరిదిద్దును. ఇట్లు సత్యము తెలిసి అసత్యదార్ఢ్యముగ నైన రావణుడు, యథార్థము తెలిగి భ్రాంతిలో పడిన రావణుడు సీతాదేవిని దర్శించిన విధము వాల్మీకి చాలనీనే విశ్వనాథ తీర్చును.

సీతను గూర్చి అతడు చేసిన వర్ణనలు వాల్మీకమునందు వలెనే దేవీ తత్త్వమును గర్భితము చేయు సౌందర్యస్నేహము లుగ కన్పట్టును.

"భవా! నీ సౌందర్యము
బాకాశమును స్పృష్టించిన, ప్రథమమైన సంక
ల్పావేశము కదలని పూర్వపు
దేహేతరమా నమూర్త దీప్తియె తెలియన్" 1

ఆదిశక్తిగ, అమూర్త దీప్తిగ, సంకల్ప సంభవాస్థానగా వాల్మీ కమున కంటె విస్పష్టముగ రావణుని సీతావర్ణన తోచును.

"నెత్తిన, నెట్టి కో, దగిన నిన్ను వనంబు సేర్చి మేనిలో
నాత్మక యుండనైన నిను సౌమ్యముతేక సగంబు చేసెదా
నాత్మని రామసేవ్యుడవు పతి లంకకు లేచి రమ్మని
నెత్తిన యట్టి మొత్తగడకెప్పుడు దింపగడుంకు నుండదే" 2

ఇదిప్రేమకు కామము యొక్క పరాకాష్ఠ. తానైన సీతను నెత్తిన పెట్టుకొందునన్న వ్యామోహము. ఆమె అతని మేనిలో నాత్మక యుండనైన దేవి అనుటలో ఒకే ప్రత్యేము రెండుగనైన స్పష్టీకరమస్పష్టము రావణుని మాటలలో ధ్వనించును. అతని జీవసంస్కారము అతనిచే అట్టి సంభాషణనే చేయించును. సీత లంకకు వచ్చినచో తానిచ్చు భోగములనుగూర్చి చెప్పుచు రావణుడు 'తారుస్పీ తాత్పర్య మేమ!' 'రామా యిత సంపత్తి మోస్సురాలా!' ప్రగతాంశు మోల' మున్నగు సంబోధనలు చేయుచుండ సీత 'పాప స్పూర్తిమేచ్ఛ ప్రత్యవ కాంబు వలన ప్రత్యాగత సంజ్ఞాక' మైనదని విశ్వనాథ వర్ణించి

---

1 & 2 - రామాయణ కల్పవృక్షము - 3వ, 34వ ఆశ్వా

చును. అతని మాటులు పైకి పాపము వలె స్మరించుచు లోని తత్త్వమును గర్భితమొనర్చునని భావించుటకు విశ్వనాథ యొసగిన సూచన యిది.

అందులకే రావణుడు జటాయువు తో 'అంతవాడిం తవాడని రాముని సూర్తి చెప్పెదవే కాని సీతను సూర్తి చెప్పవేమి? నీవెరుగవు కాబోలు' అనుచు ఆమె ఎంత గొప్పది కాకున్న 'త్రిజగతీ మత్తాశి మూర్ధస్థలీ చరణాంభోజుండు రావణుండు సుదతీ సంతాన భూమిరుహాంబునన్ జనకాత్మ జాతన్, దన భూమిన్ గొంచు పోనెంచు సాందరరేఖా పరమోజ్జ్వలా చలిత తాత్పర్యంబు దీపింపగన్" 1 అని వివరించును. ఆమెనతడు సాదర చేతనో, తాత్పర్యంబు దీపింప కొనిపోవు చుంటి ననును. ఇది అతని స్వంకార స్మూర్తి మత్తత్త్వ భావన. సీతను రాక్షస స్త్రీలకప్పగించుచు ఆమెను సూర్తి చేసిన వర్ణన యంతయు ఆ లలితా స్వరూపమును, లక్ష్మీ స్వరూపమును తలపించును. (జటాయువు-339పద్యం). "వెండికొండ యెత్తిన సమయంబున కినుక తేలిన యెల్లని కెంపుకన్నులం దనరిన దేవి వచ్చె' నని చెప్పి ఆస్వామి కోరకు కుతూహలం కోసి కొన్న నాకు అతని దేవిపై ఎంత గౌరవము జరుగవలెనని యుండునే తెలియును కదా! అని వెంపర్శించును.

"అం ఘ్రి సపర్శంబు నీచరణ మెమాన పీఠము నంజు స
శ్రీ పతి ఫలంబు నర్పణము పట్టితి మట్టిని స్వీకరమ్ములన్"
(జటాయువు - 392పద్యం)

అనుచు తన సర్వస్వమును ఆమెకు సమర్పించి శరణాగత తత్త్వమును చూపును.

వీనిని బట్టి రావణుని సీతాపహరణములో గల ఆంతర్యము అతని శాప మోక్షణ యత్నమే నేమొయన్న భావన సూచితమగుచుండ, దానిని నిర్ధారించినట్లు విశ్వనాథ మరికొన్ని మాటలనును. సుందర కాండలో రావణుడు తన స్వామును సీత కుడ వర్ణించును. "అవ్యాజనంబుని వసు మేనో దేవా దుష్ప్ర వాహ చలయంబు, దత్కాలా వేశమున రసవేధి నిమగ్న ప్రేమాణి మున భాషించి ప్రతాధించుట కొందటు జీవుల లక్షణంబు గావున నతడిట్లు భాషించి" అని విశ్వనాథ దీని వ్యాఖ్యా

1. అరణ్యం- జటాయువు - 201పద్యం

నించును. మరల రావణుడు తనకు సీతపైగల ఆరాటమును, ఆమె కొరకు తానేమైన చేయునను ప్రేమోద్రిక్తమును వెల్లడించును. ఇట విశ్వనాథ మరల వ్యాఖ్యానించును. 'తలమైత్రి చూడని జానకీ దేవికి మాటలో యీ ధార్ష్ట్యమెంత సేచరించెనో కాని ప్రక్కనిలుచున్న యీ యుతని భార్యలకు అవి యున్మత్తపు వట్టి చాటు వులుగా భాసించుచున్నవి".1

ఈ రెండు వచనములు రావణుని సీతా సందర్శనమునకు భాష్య ప్రాయములు. మొదటి వచనములోని లౌకికార్థము అతడు అధమ స్థాయికి చెందిన, దేవా సాంగత్యమే రసముగ నిరూపించు కాముకు డనుట. కాని ఇచటి 'ఆత్మ' 'ప్రతారణ' 'జీవుడు' అను పదములను లోతుగా భావించినచో అతడు ప్రకటించు వాంఛలు మనోదేవా పరిధిలోనివే. అవి అతని ఆత్మ వంటివు. తన కావాంఛ లున్నట్లు భాషించుచు ఇతరులను ప్రతారించుచున్నాడు ఈ జీవుడు. దీని నిట్లన్వయించు కొన వలెనని తరువాతి వచనము స్పష్టపరచును. రావణుని ముఖ కవళికలు చూచు రాక్షస స్త్రీలకు అతని మాటలలోని కామ భావోత్పత్తిమునకు తగిన సూచనలు అతని వదన సీమలో స్ఫురింపక వట్టి చాటు వులుగ భాసించినవట్లు.

ఆ పిమ్మట 'రక్షఃస్త్రీ పరిగారము చెంగలింప' అతడు విక్షుతమానసుడై చేసిన భాషణలకు లోపించిన సీత ఈ మాటలు చూడుడు.

"--- నీ నోట నిట్టివొడుచు
నీ మనో ధాళధళ్యమ్ము, నీదు నాత్మ
లోని సుకుమార భావంబు, లోకములను
గెలిచిన భవత్ప్రతాపాగ్ని కీలికలను" (సుందర-పరాత్ర-210)

ఇది వైకి ఎత్తి పొడుపు. సీతను సూర్చిన అతని భావనలోని స్నిగ్ధత, ఆత్మ సౌకుమార్యముల ప్రశంస ఇందలి వ్యంగ్యము. అతని భాషణ లోని దేవీ తత్త్వమునకు, అతడు వ్యక్తం

1. సుందర - పరాత్ర - 175 వ

పరుల వాంఛలకు పొంతన కుదురుట లేదని ఇందలి వ్యంగ్యము గ్రహింపవచ్చును.

రావణుడేమగడంత నొప్ప వాడేమి? ఇవ్వాను పుట్టించిన వాడు- శివుని తలదన్నిన వాడు- వానిని నేతి లేని కోవిదోత్తమా! నానాడించు నీ వంతకంటె నొప్పదానవు" 1 అనును. ఇది వారిని సూర్పిన యధికారమునే వెక్కిరింపుగా, అసత్యమువలె భాసింప చేయుచు పలుకులు. సీత మాటులలో రావణుని తత్త్వము వ్యంగ్యమైనట్లే రావణుని మాటులలో సీత తత్త్వము గర్హితమైనది. ఏమి సంఘర్షణ వీరిది!

"నన్ను వరియింపవే యోసి యన్ని మిన్నే
వాడు నామేది కుప్పుడు రాడు కాదె
నన్ను వరియింప కువె నీవు నన్ని మిన్నే
నాపయికి వచ్చి యాతడు నన్ని జంపు" (సుందర-పర రాత్ర-222)

అమె తనను వరింపదు. అతడు వచ్చి తనను చంపుటకు అదియే అతనికి కావలయును అన్నట్లున్నది రావణుని మాటులు-

రావణుని అంతఃకరణ మందలి లోతులను పరచి చూచిన మానవ మాటులలో రావణుని నీచాపవాదణ లేని పరమార్థము వెల్లడి యైన తీరు చూడుడు.

"వైదాద్రస్థ్నణముల్ గలానికిని దానే భూమి సంజాత నే
వే లోల్మనే నెనిరాక కాదుగద, యుర్వీజాతకున్ మున్ సమా
నే తాంశేరువ లీచనా సమితికిన్ భేదంబు కన్పింపలే
దా తాన్నైకొకమా! పరంబ! యిది కాదా సౌర్వసందేహ్యమా!" 2

సీతనవహరించుటలో రావణుడాశించినది ఇహమా! పరమా! అనిపించును మానవులకు. అతనితో-

"ప్రోతో జాతయుం దల్లియనిపించున నీకు జోవుండవై
ప్రోతోజాతను దెచ్చినావు వ్యాదయ ప్రోక్షంబు వారించుచున్
ప్రోతోజాత ద్విజింపు మయ్య వ్యాదయ ప్రోక్షంబు వారించుచున్" 3

అనగా రావణుడు మౌనము తాల్చును. సీతనవహరించు

1. సుందర - పరరాత్ర - 221 పు॥
2. సుందర - దివా - 263 పు॥
3. ॥ - 286 పు॥

చున్నిందులకు క్షోభపడుచుండే ఆ జీవుడామెను కొని వచ్చెను. ఎందులకు? రాముని చేతిలో మరణించుటకు. రావణునిలో పూర్వ వాసనాతమైన ప్రవర్తన యంతయు ఈ మాటలకు సమర్థకముగా విశ్వనాథ చిత్రించుచు వచ్చిరి.

రావణుడు - అచ్ఛతమము - అసురమాయ:

సీతారాములు అభిన్నులని, సీతమహాదేవి యని ఆంతర సంస్కారమునే అనుకొనుగాని ఆచరణలో రావణుడు చేసినది వారిని విడగొట్టి యవ్వలకు. ఏకమై యున్న తత్త్వమును రెండుగా విడగొట్టుట వైతల్లక్షణము. అది ఆతనిలోని ఆసుర భావన. జటాయు మరణమునకు దుఃఖించుచు పసిడిలేడి, పదితలల పిశాచము - అన్నియు చిత్రములుగ నున్నవని సీతవివేకముతో విచారించుచుండ రావణుడు దూరమున నిలుచుండి 'ఇరువది కన్నులతో సూచీముఖ నిశితములతో ఆమెవంక చూచుచు దానవ మాయ వ్యాపింపఁజేసిన ---' [1] అని కవి వర్ణించును. అతని పదితలలు, ఇరువది చేతులు ఆసుర భావవిస్ఫోటనకు సూచనలు. జానకి దెస ఆ మాయ పనిచేయ లేదుగాని ఆమె తీసుకొన్నదట. 'ఇంత తమస్సాకోత్సవము గల్గన శాంతము సత్త్వము సాగుట యున్నే' [2] అని. శాంతమునై, సత్త్వమునై తమస్సును యొక్క విజృంభణ రావణుని సీతాపహరణము. సీత అవస్థను చూచిన త్రయీ దేవతలు 'వీడు మాత్రమచ్ఛతమును వెట్టి రూపు' అనియు 'చొక్కటి మొదటి మొద్దు వెలుసు మట్టుకోడు' అని రావణుని గూర్చి పల్కిరి. [3] వెలుసు ప్రతిబింబించుటను వీలులేని చొక్కటి ముద్ద యగుట రావణునిలోని వైతల్లక్షణము. కాని మిగిలిన రాక్షసులలో వలె కాక రావణునిలో అజ్ఞానపు ఆవరణ మేర్పడి యున్నది. అది వెలుసు వేదనను చున్నది. దీనివలన విక్షేప మేర్పడినది. [4] ఈ విక్షేప ప్రభావముచేత ఆ వెలుగే

---

1. అరణ్య - జటాయువు - 215 వ॥
2. అరణ్య - జటాయువు - 235 వ॥
3. " - 254 వ॥
4. వస్తువు యొక్క యథార్థ స్వరూపము యొక్క అగ్రహణము ఆవరణమని, వాస్తవము మరుగున పడి అన్యథాగ్రహణము విక్షేపమని చెప్పుదురు.

తానను కొన్నది. ఆవరణ విక్షేపములు మాయ యొక్క రెండు ముఖములు.[1] ఈ జన్మ యండే జన్మాంతమునకు ఈ నక్షలు విచ్చేదమై యథార్థమునెరిగి ముక్తుడైనాడు రావణుడు.

రావణుడు ఈ మాయావరణములో పడుట అతని చేతిలో లేదు. అది ఋషుల ప్రభావమే చేసినది-

"ఇది వైచిత్ర్యము స్వస్వభావమున నిట్లే జీవులుం బొందుర
యిది సర్వర్షిమతి ప్రభావ పరిణామమే చ్ఛాను రూపంబొనే
రుదెసం జూవఁడు వేఁడు వేర్చి ధమునాఁ బ్రోధంబు ద
వ్వింత పొం
దదు కాకుత్స్థునకున్ గటా బడియెనమై ధాత్రీజ యీ వేఁటకున్"
(అరణ్య- జటాయువు - 2వ పద్యము)

సర్వ ఋషులు సీతాపహరణ మొనర్చిన రావణుని చూచి అనుకొన్న మాటలివి. అతనిపై మోపబడిన మాయావరణము వారి ఇచ్ఛానురూపము. అందులకే సీతారాముల దాంపత్యమును గూర్చి అతడు యథార్థజ్ఞాన మొసగని వలె సీతతో పల్కెను. (జటాయువు- 74-80 పద్యములు - 61 పద్యము).

రావణుడు- భక్తి మార్గము:

రావణుడు అహంకారము లోని మమంకారమునల్ల నను, పురుషకారమును విశ్వసించినను దైవమును కాదనిన వాడు కాదు. అతని దైవము శివుడు. అతనికొఱకై తన తలలు వరిగియిచ్చిన పరమ మాహేశ్వరుడుకదా రావణుడు! కాని దైవమైన శివుని తన ముంగిలి ముంటుగ నిల్పిలినన్న అహంకారమతనిది. కాని సీత అన్నదికదా-

"మూర్తి గొన్న శివుడు ముంగిలి ముంటు కా
వచ్చు మూర్తి లేని వాఁడు కాఁడు" (జటాయువు- 60)

త్రిగుణాత్మకులై త్రిమూర్తులుగ లోకస్థితి లయార్థము రూప విభాగము చేసి కొన్న వారిలో తమోగుణ ప్రతీకయగు లయ కారకుడగు శివస్వరూపమును రావణుడర్చించును. మూడింటికి మూల తత్త్వమగు నిర్గుణత్వము, నిరాకారమునగు వెలుగును చూడజాలక పోయెను. ఇది సీత భావన-

1- యథార్థ స్వరూపమును మెఱిగి అనిర్వచనీయము అవరణము అసత్ఖ్యాతియు విక్షేపము.

మూర్తిలేని శివుడు జ్ఞాన ప్రతీక. రావణుడు సేవించు శివుడు తమః ప్రతీక. అక్షరమను బట్టియే ఫలితము. భావనను బట్టియే పరిణామము. నీ భక్తిచే నీ తలలు తిరిగి శివునికి సమర్పించిన తరువాత మరల మొలచినవి. రాముడు వాని మరల మొలవక తరుగును. అని తిమె రావణునితో అనును. మరల శిరసులు మొలవకుండుట అనగా ఈ సంసారబంధము తెగుట. పది శిరసులు అతని ఏకోక వాంఛా ప్రతీకలు. రాముడు వానిని తెంచుట అనగా రావణునికి అతడే మోక్ష ప్రదాత యని ధ్వనింపచేయుట.

హనుమ రావణునికి చేసిన ఉపదేశము రామశివతత్త్వ ములొక్కటియే యని గ్రహింపుమని. 'నీ కాయుస్సున స్సస్సేయో శివునకున్న నీరేపు పత్రాక్షుడౌ కాకుత్సున కున్న విశేషమును నేయం బోకు'1. 'భూమి తనయా మణి వైమాత్రి కుమారి యిద్దఱని యున్నది వే'2. ఇవి హనుమ ఉపదేశములు. ఇట్లు మాటాడిన హనుమ వంక రావణుడు విస్ఫారిత నేత్రములతో చూచుచుండ, వారి యిద్దరి నేత్ర ప్రసారమందు బకానోక మైత్రి భాసించు చున్నట్లు సభా సత పృథ్వ పండితులకు భాసించినదట. రావణునికి హనుమ మీద, హనుమకు రావణునిపై అభిమానము.

"సామిత్రి వైష్ణవుడు
నీవే మొ వైష్ణవుడవు నాకు నిద్దఱు నొకటే"3

హనుమకు సామిత్రి పైవలె రావణునిపైనను అభిమానము. అతనికి శివ విష్ణువులు సమానమన్నది యు యిందున్నది. రావణుని మౌనములో అతనికి హనుమపై గల ఆదరము, రామునిపై గల భక్తి ఈ ఘట్టమున వ్యంజింపబడినవి.

యుద్ధకాండలో విశ్వనాథ వంశసందేశమును కల్పించిరి. వంశమును రావణుడు శివునిగ సర్జించును.

1: సుందర - దివా - 294పు
2: సుందర - దివా - 299పు
3: " - 299పు

తన దేవతాయతనమునందున్న శివ స్వరూపముగ హంసను భూతి భావించుచే కాని యథార్థమును గుర్తింపలేదు. సకల జీవులందలి ఆత్మ పదార్థమునకు హంస ప్రతీకగ విశ్వనాథ చిత్రణ. ఆ హంస సీతాకాంత తత్త్వ ప్రతీక. కేవలి స్వస్వరూపానుసంధానమునకు తోడ్పడిన హంస రావణునిలో క్రోధమును పెంచును. సీతాదేవి యన్నట్లు రావణుడు పరమార్థమును గ్రహింపక హంసను మూర్ఖుని గొన్న శివునిగా మాత్రమే గుర్తింపగలేను. అతడొక ప్రజ్ఞాశాలి. అతని పరిజ్ఞానమంత వరకే. కాని ఈ సంఘటనలో రావణునిలో రామ తత్త్వ విజ్ఞాన మయమై, రాముడు, శివుడు ఒక కూటమి లోని వారను నిర్ణయమునకు వచ్చును.

వానమ రావణునిలోని ఈ ద్వైత భావనను స్పష్టపరచెను. అతడు శివకేశవాభేదము తెలుగని, సీతా రాముల అఖండ తత్త్వము గ్రహింపని చక్కదనము. అందులకు కారణము అతని ఈ జన్మలోని మోహము, అహంకారము. 'దానవాంధస్సూర్యుడన్నను వారెరుంగరు సంగత మోహచిత్తులై'[1] అని విశేషణ రావణులను గూర్చి వానమ వానరులతో అనును. రావ ణుడు తెలిసి తెలియని జ్ఞానము. మోహనిత్తమయథార్థ జ్ఞానమును మరుగు పరచుట అతనిలోని దోషము.

రాముని విషయమునందును రావణుని అవస్థయిదియే. మోహావరణమువలన అనుమాన జ్ఞానమే కాని నిర్ణయ జ్ఞానము రాదు. వానమ వానరులతో చేసిన పరిశీలన చూడుడు- నన్ను వధ్యుడని ప్రాజ్ఞులు నిర్ణయింప విశేషణుడు అవధ్యుడని నాలోకనునిప్పు పెట్టి శిక్షగా నిర్ణయించెను. ఇట్లెందులకు చేసెను? అంత తెలిసిన రావణుడు సీత నెందుల కపహరించెను? "రామునకు చుక్షమయోయ రావణుండు

1. సుందర- సంధ్యా- 46 ప॥

పేర్చి కోపమ్మో పెంచ విభీషణుండు
వెడంద నిదమిత్తమని నిర్ణయింపరాదు
వారు రాముని వెట్టుండని వారు కారు" (సుందర-సంధ్యా- 47)

అని వాసుమ అనును. వారు రాము వెరుగరని చెప్పలేము. ఎరు గుదురని చెప్పలేము. రావణుడు సీతనపహరించుట రామునికి దుఃఖము కల్గించుటకు. విభీషణుడు వన్ను దండించుట రాముని కోపము పెంచుటకు. ఈ రెండును కలసి రాముని లంకపైకి పురికొల్పుటకు-

"అతడు మహా విద్వాంసుడు
ఉతనికి తన తప్పు చెలియు నది శల్యంబై
యతని మెడ్డ నాటి కొనియె
నతనికి మరి చావు తెచ్చునది రామునిచే" 1

అని వాసుమ సత్రీవుల బలాబలములను లెక్కవేయుచు జాంబవదాదులతో అనిన మాటలును రావణుని రామదర్శన పథమునకు వ్యాఖ్యలు. రావణుడు తెలిసి తన చావు తెచ్చి కొనుటకే సీతను దొంగిలి రామునికై ఎదురుచూచు చుండెనా అనిపించును.

సుగ్రీవుడు జనిసే ఇంకను తారప్రస్థావరచును. రాముని తో అతడు పరిహాసముగ అనిన మాట-

" మరియు నొక పాస్పరసమైన మాటు కలదు
అందలము మేము మన్నై నివన్న భయము
అసుర రాజునకని నిస్సయంబు చేయ
వచ్చి పోవని అది యెల్ల భక్తి యనెడు' 2

కవి రావణుని వైరభక్తిని సీత ద్వారా సూచించి, వాసుమ ద్వారా వ్యాఖ్యానము చేయించును.

రావణుడు భక్తుడే. కాని ఈ రాముడు అగస్త్య మోక్ష ప్రదాత అసునా కాదా అను సంశయము విడని భక్తుడు. తానర్థించు నివుడు, ఆ రాముడు చిక్కరు కారేమో

---

1. సుందర - సంధ్యా - 192 పు
2. సుందర - సంధ్యా - 174 పు

అన్న సంశయముతో కూడిన భక్తుడు. ఈ సంశయము తీరుటకు మార్గమేమి? అతనితో వైరమే. అతడు అసుర సంహారము చేసిన, తనను సంహరింపగల్గిన అతడు లభించునని నిశ్చయము కల్గును. కనుక వైరము తప్పదు. రావణుని దొక విచిత్రమైన పరిశోధన. రాముడు పరమాత్మయను సత్యమునకు ప్రమాణము తన మరణమే. ఆత్మ సమర్పణము వలన కాని పరమాత్మ జ్ఞానము ధ్రువపడని విచిత్ర పరిస్థితి అతనిది.

ఈ నేపథ్యములో విశ్వనాథ రావణుని రామదర్శన ప్రయోగము:

యుద్ధకాండలో సంశయ ఖండము నుండి నిస్సంశయ ఖండము వరకు రావణుని రామ దర్శనము ఒక ప్రయోగము వలె సాగినది. సంశయ ఖండ ఆరంభమునందే అతని మనసున పూర్వయుగాల సంస్కృతి భయముగ నాటు కొన్నదని విశ్వనాథ అనిరి. అది పరమాత్మ స్వరూపమును ఎరిగి ఎరుగని మాయ యొక్క ప్రథమ లక్షణమని చెప్పవచ్చును.[1] సీతాపహరణము రాముని శక్తిపరీక్షకని, అతడు సీతతో వ్యవహరించిన తీరులో అతని కామము, భక్తి భాసించునని అనుకొంటిమికదా! రాముడు సముద్రము దాటి తన వద్దకు వచ్చిన వాటి నుండి అతని లో రాముని నారాయణత్వమును శంకించిన ప్రయోగము దశలుగ సాగినది.

సీతాపహరణము వేళ తన పథకమునంతటిని తలకిందులు చేసి విక్షేపించిన సీతారామ లక్ష్మణులను కనుగొన్ననాడే రాముడు ఉలికిపడి, వీరు తనను వారు చూచిరేమో యని భయపడి 'వీరు అఖిల సృష్టి విజ్ఞానామృత రస మూర్తులైన యట్లు తోచుచున్నది'[2] సూర్పణఖ వెర్రిరచిన అల్ప మానవ భావన, ఈ ఘట్టమున కొలదిగ తొలగినది. వారు సామాన్యులైనచో రావణుడంత వితర్కింపడు. జటాయువు, మాయ, సీత అతడు సామాన్యుడని చూపించినను అమాంకాయగు నితడు స్వయముగ తెలిసిన కాని దేనిని సత్యమని నిర్ధారించుటకు ఒప్పుకోడు.

1. 'మాయా ప్రథమ స్వరూపమైన భయము పరమ యోగిమైన తనయందు స్ఫురింపచేసిన వానియందు' అనుచు విశ్వనాథ మాయ స్వరూపములలో భయము ఒకటిగ చెప్పును. (సుందర - పరాత్పర - 128 వ.)

2. కా. కే. అరణ్య - మారీచ - 385 పు॥

యుద్ధ కాండలో రాముని రాకకు పూర్వమే వాంప సేతకడకు వచ్చును. రావణుడును వాంసను చూచును. రావణుని లో రాముని మానవ తత్వమును గూర్చిన సంశయములనకు, మానవాతీతుడన్న భావనకు వాంప సందేశము పునాది వేసెను. వాంపను శివ స్వరూపుడని ఎంచిన అతడు 'పరమ శివుండు వీనికయి భూమకు మాటను చేర్చుటేలాగో యరయ నితండు మానిసియె యంతకు మించి యెవండో యానా!' [1] అను భావనతో రాముడు మానవాతీతుడో, బహుజన్మల తపం పరిపాకము గల మానవుడో యను సంశయమున పడెను.

రాక్షసులలో తపం సంపన్నుడు ఇంద్రజిత్తు. రావణుడు వేరి తపం పరిపాకమునకు అతని నెదురునిలిపి పరీక్షింప నెంచెను. మాయ యుద్ధమున వారిని నాగపాశ బంధములను గావింపజేసిన ఇంద్రజిత్తు దానిని సాధించుటతో నిస్సంశయాత్ముడై సీత వద్దకేగి వారు మరణించిరనును. సీత అది అబద్ధమా యనగా [2] మరల సంశయాత్ముడగుచు నిద్రాహీనుడై తన సంశయ విచ్ఛేదమునకై నిరీక్షించును. [3] నాగపాశములు తొలగిరని తెలియుటతో ప్రాణభీతి, తేరుకొని సీత మాటలలోని యాథార్థ్యమును తలపోయును రావణుడు కొన్ని మాటులు-

" --- వేమాది ప్రసన్నమున్ మఱి మహా మంత్రంబు లెల్లన్ స్వయం
భువముల్ కావ్యగదా శతఘ్నుమనితో ముల్లోకముల్ వేనిచే
నవనంచున్ వచియించు మైథిలి నేమాస్పర్శముల్ వోల్పడున్" [4]

రాముడు బహు జన్మల తపం పరిపాకము గల మానవుడా అన్న వాడు మరి యొక అడుగు ముందుకువేసి మంత్రములెల్ల ఇతని స్వయంభువములా! అనుకొనును. ముల్లోకములు వేనిచే అధీనములోని వన్నే జానకి యూహ అతని మనసుకు నిజమేమో యని పించుచున్నది. రావణుడు పరమారమునకు అభిముఖుడగుచున్నది. అమె చేసిన సిద్ధాంతమును తీసుకొనవలసి నిర్ధారింపబడ. ఇది వరకే విశ్వాసములేదు. ఇప్పుడు విశ్వాసముతో అన్వేషణ ఆరంభమైనట్లున్నది. కాగబంధము వదలినను గాయములంత

---

1. సంశయ - 143. పు
2. సంశయ - 347 పు
3. " - 3890 పు
4. " - 396 పు

తోరగా మానుటేమి! అను భావనలో రావణునికి 'నేతము నందు సంశయము చేలదు చేలును' 1. ఇంద్రజిత్తు పరాజయములో అంధీభవించినవాడై 'ఇదమిత్థమని నిర్ణయింపలేక మాయాయుద్ధ ప్రయోజనము లేదని ఎరింగి' 2 వట్టి పరాక్రమము అకార్యమని ఎంచును. 3

రాముడు మానవాతీతుడు- మాయకు అతీతుడు అన్న నిర్ణయముతో సంశయ ఖండము నుండి కుంభకర్ణ ఖండములోని కి కథ ప్రవేశించును. ఈ సంశయ నివారణ కార్యమైన ఆలోచన లే రావణునికి నిద్ర కరువైనది. నిద్రలేనను ఇవియే స్వప్నములు. జాగ్రత్ స్వప్న సుషుప్తులలో అతని మనసున రామచింతనయే. ఇదియే అతని తపస్సు.

మనసులోపలి పొరలలో రావణునికి రాముని ఉతీత శక్తిని సూర్తి విశ్వాసము కలుగుచున్నను కార్పణ్య సామాంకారము పైకి దానిని కాదనుచుండుటు ఇటు కనవచ్చును. విశ్వరూప దర్శనకి స్వప్నమును ఆలంబనముగ నైనాను. మనకు కొన్ని సత్యములు అనుభవ పూర్వకముగ తెలిసినను అహంకారము వలన జాగ్రదవస్థలో వాని సంగీకరింపలేము. అవి స్వప్నము లలో బయల్పడును. రావణునిలో ఈ ప్రపంచము బయల్పడినది.

అందరు జీవులకు నిద్రలో తెరపడును. అనగాయథో జ్ఞానము లేక భ్రాంతికి లోనగుదురు. కాని రావణునికి నిద్రలోనే జ్ఞాన చక్షువు మేల్కొనుచున్నది. జాగ్రదవస్థలోనే మాయ తెర క్రమ్ముకున్నది. నిద్రలో ప్రకాశిస్తుడు, రకంపడుటమున్నను రాక్ష సులు రాముని మహిమను చెప్పుదురు. మేలుకొనినంత రాముడన్న దే రావణుడు అధఃకరించును. దీనినే రావణునికి జ్ఞాన దృష్టి తెరపడుటగా విశ్వనాథ అభివర్ణించిరి. 4

'నినదుర పోవు వేళను
దానవ వీరులను జంపే దానొక మొనగాఁ

---

1. యుద్ధ - సంశయ - 399 పు
2. " - 401 పు
3. "
4. యుద్ధ - కుంభకర్ణ - 54 పు

"పై నిదుర మేలుకొంటిన ఱా
యీ నర మాత్రుండే వండో యెలిఁగెద నింక"[1]

రావణునికి నిద్రలో అవడ జేయుడు. మేలుకొన్నంత సామాన్య మానవుడు. నిద్రలో సత్వాసత్వ విచారము. జాగ్రదవస్థలో అహంకార విజృంభణము. స్వప్నమున మేల్కొన్న అంతరమున వాస్తవమున నిద్రించుచున్నది.

తన ధనుర్విద్యా పాండిత్యమునే రాక్షసులలో పరివర్తన కల్గించుట రాముని చాప శిక్షా మార్గమున ఖరదూషణ, మారీచ ఘట్టములలో గ్రహించితివి కదా! రావణుని పట్టును అతి ప్రదర్శితము కాగా రావణునిలో మరియొక పోర విచ్చినది. రాముడు తని మకుటము తన చాప బాణములతో కేర్పుగ తొలగించెను. 'మకుటమే తోసినన్ మణియు మస్తకమే తొలగించెనేమో' యన్నంత అవమానమది. ఈ గతి చేసిన వాడు 'పూర్వ ప్రతిభామతి' యని అతడు సమస్త చాప విద్యాసురుడు తాను పరమాత్ముడు - అన్నట్లు భాసించినదతనికి. ఇ మానుషులల్ల శక్తులని, వారి నుండి మృతి రాదని తలంచితిని కాని ఈ మను జులతడు తనను వధింప ప్రయత్నించినట్లు తోచినది. ఇంత మాత్రమే కాదు.

'నా సేవించు శివుండు కాక శివుఁడున్నో డొక్కఁడన్నంపుఁడే
పై సంవాస్తవ జగత్త్రయంబుగను వాడల్మీయసుర్వై సునా
యీ సంహారప్రమీ యసుండగున వానా దేహు వ్యాపింపఁడే
లా సన్మంబను మానసుల యండా నిండు రక్షింపఁగన్"[4]

ఆ అన్నపు దేహు యొక్క మానవరూపమే రాముడని, ఈ దేవతార్థకేమును బట్టి వానరుల సాహాయించి పని తీర్చుకొనుచున్నాడని ఇదివ వచ్చెను.[5]

రావణుని దురదృష్ట మేమన ఈ యథార్థమత నెలి ముహూర్త మాత్రము భాసించి తిరోధితమగును.

---

1. కుంభకర్ణ - 54 వ
2. " - 156 వ
3. " - 158 వ
4. " - 158 వ
5. " - 159 వ

తన పరాజయమునకు కారణము తన సౌందర్యమేనని ఆ. రాముని పరాక్రమము కావని పలుకును. కుంభకర్ణుని మహా కాయము నేల కూల్చుట- ఆ శిరస్సు తన శోధనోపరమ్మపై పడు నట్లు చేయుటలో రాముని చాపకళా విశేషము రావణునికి మరల సత్వమును దర్శింపచేయును. శైవము, వైష్ణవమునైన అస్త్ర ఘాతమును ప్రయోగింప సమర్థుడైన పారమేశ్వరమహా సత్వ ప్రధానుడైన జీవుడు రాముడు. ఇతర జీవులందరి అసాధ్యము - 1 అను కొనును. ఆ వెంటనే ఇది శైవ శరుర్భిదాల్ శిక్షణలో ఒక నేర్పు మాత్రమే యని అల్ప మానవ భావనమే నిలచును. యథార్థము భ్రాంతిగా, భ్రాంతిని యథార్థముగా భావింపచేయు అవిద్యే ఇంకను అతనిలో క్రమ్మియున్నది.

లక్ష్మణుని చేతిలో అతి కాయుని మరణము రణము లక్ష్మణులిరువురు ఒక్కటే తేజు పలెసున్నారు, కాకుత్సుడు వాసు, లక్ష్మణుడు ఒక్కటే అన్నమాట యథార్థమా! అను అనుమానము లో కూడిన పరమార్థ స్మరణ రావణునికి కలిగించును.

తన విజయము శంకావహమైనది. దీనికి కోపమువ ఆలోచించెను. నేను శివునంతగా విశ్వసించినను అతడిట్లు చేసెనే! అతనిని మునమ్మిన నెచ్చినట్లే - అను కొనుచు శివుడిచ్చెండులకు చేసియుర్జనని తర్కించి జానకి మాటలను భావించును. ఆమె చెప్పినట్లు నేనింతవరకు కాలకంఠునికై తపోపహారము లిచ్చుటని. ఇక్కనైన యథార్థముగ నేయవలయును అనుకొనును. త్రాను అహంకారము చావకుండ ఎన్ని సార్లు తన తలలు తర్పించి యిచ్చినను ఒకటి మే. ఆ యిచ్చున దెవరికి? సర్వశక్తిమంతు డగు విష్ణువునకు. కాని ఆ విష్ణువితడని తన అహంకారము అంగీకరింప నియదు.

"వడిసల వింటి వాడొకడు వచ్చిన విష్ణువటుం చనెంచగా
నడియాగఁజేయు చూప్పి కోన నేయదు కోపము మండిపోవుచున్" 2

---

1. యుద్ధ - కుంభకర్ణ - 411 పు
2. యుద్ధ - ఇంద్రజిత్ - 101 పు

'నాకుమారుడును అవధ్యుడేయిటని తెలియును. కాని నా తమ్ముల వలె, మంత్రుల వలె వారు నాకు అది చెప్పరు. తండ్రినని గౌరవించి మోసము చెప్పరు. వారి మనసున ఎరిగియు నా ఆజ్ఞ మేరకు యుద్ధ మొనర్చుచున్నారు. మడియుచున్నారు. వారి మనసున నిది కలదని తెలిసియు, నాతో అనలేదు కావున తెలియనట్లు నటించు స్వలాభ పరుడనైన మూఢుడను కనునేను' అని రావణుడు తన మనః ప్రవృత్తిని తానే విశ్లేషించును. అతని సంశయము రాముని విష్ణుత్వమును సూచ్యి. అది తీర్చుకొను ప్రయత్నమే అతని స్వలాభము. అది తీరువరకు అతడు తన వారి నందరిని బలి యిచ్చుచునే యుండును.

"బవరమ్మో చేసి లాభంబించుకయులేదు
బవరమ్మో నేను దప్పకయ నేతు
జానకి ద్రైత్వ వంశ వినాశ హేతువు
వైదేహీ వదలనే వదల నేను
మొదలిది యిది దుఃఖమును ద్రవ్పుటే యను
మది డాంక దిని ద్రవ్పోదను నేను
అన్నన్నా మదర్పణంగించుటకునిది
ప్రాణాలతో దాని వదలనేను 1

ఇట్లు అసుర సేంద్ర మనకయి యరుసుదెంచె
నేనిఁ బూర్తిగానది చేయనేయ నేను
మరియు నాకంటె ముందుగా నరిగినాడు
వీరుఁడు మహత్మ్యుడైన విశోషణుండు" 2

ఈ పద్యము రావణుని అంతఃకరణమును ప్రదర్శించు అద్దము. వాల్మీకమునకు వ్యాఖ్యానము.

అవనికి యుద్ధము చేసి గెలువనని తెలియును.
జానకి ద్రైత్వ వంశ వినాశ హేతువని తెలియును.

---

1. ఇది వాల్మీకమున రావణుడు 'ద్వైధా భజేయ మస్యేవం నమే యంత కస్యచిత్, ఏషమే సర్వతో దోషః' అను తాత్త్విక అహంకార ప్రదర్శనకు అతి రూపము వలెనున్నది. (వా.రా-6-36-11పై).
2 యుద్ధ - రుద్రాక్షుల్ ఇంద్రజిత్ - 104 పద్యము

ఆమె నిలుపఁబ్రయత్నించిన ఈ నాశనము ఆగునని తెలియును. కాని యుద్ధ మాపఁడు. జానకి నప్పగింపఁడు. ఎందులకు? తన దోషమును తుదిదాక త్రిప్పి, తన అహంకార మణగిపోవు వరకు మనసును మథించి యీ జన్మలో ఈ కర్మఫలమును సంపూర్ణముగ అనుభవించి మోక్షమునందుటకు. ఇందుకంత మిగిలిన మరల జన్మము- దుఃఖము. అందులకే ఆ దుఃఖమును - దర్పమును ప్రాణములు పోవు వరకు త్రవ్వికొని త్రవ్వికొని కర్మాను భవము పూర్తి చేసికొందునను చున్నాడు అంతఃకరణము జాగరూకమై యున్న జీవుడు. అసుర సంహారమున్నక్కి వచ్చునదాకని పని పూర్తిగా చేయనిచ్చుటకు[1] ఇచట తానున్నాడు. తనకంటె మున్నగ మహాత్ముడైన విభీషణుడు రాముని కడకేగినాడు. రామునికి శత్రు వినాశనమున కష్టతరమైన సన్నివేశములలో విభీషణుని సహకారమే బహు మందుటలో తోడ్పడినది. విభీషణ రావణులు తన తత్త్వము, రామ తత్త్వము ఎరుగని వారు కారని వానుమ వానర వీరులతో చేసిన సంభాషణను ఇట అనుసంధించుకొనిన రావణునిలో ద్విధాభావమైన ఈ ప్రవర్తనా పరమార్థము అవగతము కాగలదు. రావణుడు సర్వాసుర సంహారము పూర్తియగువరకు చూచి మదకు తనను తాను సమర్పించుకొని ఈ జన్మనుండి మోక్షమందును. ఇది వైకి అహంకారము - లోపల జీవుని వేదన ఇముడ్చుకొన్న రావణుని సంభాషణము.

ఈ రాముడు అవిక్రముడైనను, ఆమె లక్ష్మి యైనను వారి నిట్లు తన కడకు రప్పించుకొనుటే తనప్రతాపమునకు చాలునని యితని అహంకారము తృప్తినందును. తాను వైశ్వానర యజ్ఞము చేసి దివ్యశక్తుల నందుదునన్ని ఇంద్రజిత్తుతో - "నీ వైశ్వానర కోటికి,
దా వైశ్వానరుఁడు వాఁడు వైతేయసుతా!"[2]

---

1. 'చేయనియ' అనుపదము వ్యతిరేకార్థకముగ కాక 'చేయనిచ్చుటకు' అను అర్థమున అన్వయింపవలెను.
2. ఇంద్రజిత్ - 12 వ.

అని పల్కెను. "నిమ్మ బంపింపఁగ వద్దటుంచుఁ గలఁడొక్క నీవేగి యీ సంశయంబును బరిహరింగలవన్న యూహకలదునే" అనును. ఇంతవరకు వచ్చి. పోరిలో వెనుదిరుగుటకు లేదు కదా! మనమో, వారో లేలవలెఁ శివు డొకడు కరుణించినచో వారేగెలుతుఁరేమో![1] అనును.

రావణు డింద్రజిత్తును పంపుట ఇంకను మిగిలిన సంశయ నివారణకు. ఒక వంక వైశ్వానరునిటికి వైశ్వానరుడను చుసే యున్నాడు. ఒకవంక సంశయ పడుచున్నాడు. వైశ్వి మాత్రము యుద్ధ మాపుటకిష్టము లేక అతనిని పంపుచున్నట్లు పల్కుచున్నాడు. శివుడు వారి పక్షమై పోయెనని బాధ పడుచున్నాడు.

కుంభకర్ణ సుతులు కుంభ నికుంభులను కూడ తన సంశయ నివారణార్థమంపగా వారు మామమ చేతిలో మడియుగా రావణుని బాధ చూడుడు.

"వెడలిన వారు రాము పయి వెంటనె పోవక వారి మధ్యనే
బుడి బుడి కోఁతులం దెదురు పోవుదు రేటికొ! నాకు రామునో
త్రిదివ యయి త్రాఁడో పేఁడో యది లేల్లరు, మూర్ఖులు శూరులంచు నో
వుఁడు వేఁడు సంశయంబు విడిపింపరు సర్వనిదాన మూర్మివై"[2]

రాముని నారాయణావ్యామును గూర్చిన తనసంశయము తీరదే లేదు. మరల మకరాక్షుడు ఇదే బాటలో పోవును. కాని రాముడు తానే అతనిని తన కడకు రావించు కొని మరి సంహరించును. మకరాక్ష వధ రాముడు దానవోదరుఁడనే నిస్సంశయము కలిగించిన దని అనుచుసే మరల అతన్ని కేకేర్పిన కార్యక విద్యా ప్రభావమని రావణు డెంచును.[3] ఇంద్రజిత్తు అహంకారమును రెచ్చ గొట్టి 'ఈవు వైశ్వానరుడుందు మాటికిని, వానికి వోసిని క్రింది చేయుము' అని తన సంశయమును వ్యంస్యేముగ వ్యక్తము చేయును. లక్ష్మణుని చేతిలో ఇంద్రజిత్తు మరణించుటతో 'మాచెదవుగా తద్వైర యాత్రాస్థితిన్' అని లక్ష్మణుని గూర్చి మారీచుడన్న మాటలు తలచును.

---

1. ఇంద్రజిత్ - 122 పు॥
2. ,, - 299 పు॥ 322 పు॥
3. ,, -

ఇక స్వీయశక్తి చాలదను మాట తేలినది. ఏమియుచేయ లేని స్థితిలో అసురమూలసైన్యఘటసంపును. అది దివసాష్టభాగమున కూల్చుటలో తన సూర్యాంశను రాక్షసులకు కనవచ్చునట్లు చేసిన రామని యుద్ధమును సడ్డి పరకయు వదలక చారుల వలనవినిన రావణునికి రాముడే ఆకేశవుడని ప్రయోగములో పరమసత్య మును సూచరించినది.

"కైలాసంబున నున్న స్వామికి నాపై ఇంతకోపమేల? అతడే ఈ రాముడుగ, 'ప్రాణకాల యుగ సంధ్యామర్మవిజ్ఞాతయై' ఏను దెంచెను. శివకేశవులిరువురు ఈ కార్యములను పంచుకొందురు. ప్రధానముగ ఈ సంహారము శివుని కార్యము. తత్త్వమందు అభేదము. 'చేయుకార్యములు విడివి. వారిరువుర ఈ జగత్కారణములు' 1 అనుకొనెను. రావణునికి హృదయమును మథించగా మథించగా వెలికి వచ్చిన పరమార్థమిది.

ఇతడు సీతను కొని పోవుటకు వచ్చెనన్నది వాస్తవము. ఈ 'శివాద్వైతికి' రాక్షసవంశనాశనమే ప్రధానము - అని నిశ్చయించుకొనెను. అనంతకాలమునుండి తాను చేయ పరిశోధనము చేసి కిట్లు మిగిసినది. కాని యింకను హృదయమున కోపము మండుచునే యున్నది. సత్త్వసుణ ప్రదీప్తి మేర్పడినను, దానిని మించిన తమో జీవసుణ సంపుటి లోని రజోసుణాధిక్యమే యొక్క ప్రభావమిది. దీనినే విశ్వనాథ 'దుర్విషహ్యంబై దుర్నిరీక్ష్యంబై యేతాద్రశంబయిన జననకాల సంగత జీవసంహారంకారహేతుకంబయిన కోపంబున రావణుండు మండిపోవుచు" 2 యుద్ధమునకు రథము సిద్ధము చేయుమనెనని వర్ణించును. 'అల్ప మానుషప్రశక్తినన్నెదిర్చి పోనగునే' అనుచు రాముని దూషించును. పుట్టుకతో వచ్చిన బుద్ధి పుడకలతోనే పోవునందురు.

"కోపమ్మును నీ పత్నీమణిపై దీపించును జీవులకును దెలివి తెలివిగా
దీపించును దీపములకు, లీపించని వెలుఁగు నీడలుంబలె నకటా!"
(నిస్సంశయ-116 పు)

1. యుద్ధ - నిస్సంశయ - 62, 63 పు"
2. " - 83 పు"

తెలివికి తెలివి- మూర్ఖతకు మూర్ఖత. దీపమునకు వెలుగు ఉన్నది. ఆ వెలుగునకు ప్రక్కనే నీడ యున్నది. ఈ దీపము లోనినచే ఆ నీడ కూడ సమయినది. అది రావణుని స్థితి.

రాముని చాపవిద్యకు ఆశ్చర్య పడుచు, నరుల యుద్ధ వైభవ ము ప్రశంసించుచు, తన మనసులో మంటలతో రాముని యండింప నెంచును, రామలక్ష్మణులు 'మంటి తుక్కు దొర సంతాన' మని ఈసడించును -

'ఇంతలో, ద్రుంచుకొని పోవు నీతఁడొక్క
గట్టి జీవుని వలే చెట్టు కట్టినాఁడు
వీని చెట్టు తనంబును బెల్లగింతు
వీని చెట్టు తనంబును విచ్ఛ పటిమ' (నిస్సంశయ-160)

తని అహంకరించును. త్రుంచుకొని పోవునది చాను. గట్టి జీవుడు అతడు. అతని త్రుంచుననుట అజ్ఞానము. పరమార్థ జ్ఞానము నిలుకడగా లేని వాని మాటలివి.

రాముడు ఒక మహావృక్షము. ఇది నారాయణ మూల మహా తరువు. దీనికి రాముడు బోధ. లక్ష్మణుడు పంగ. వాన రులు శాఖలు. దీనిని వ్యాపింపకుండ జానకి వారణమను మండు లో జేదింపనెంచితిని కాని అది మరింత విస్తృతి చెంది అకాశ సాగరము లావరించినదే! అని బాధ పడినాడాతడు. 'అస్మో ద్వృక్షాణాం' అన్నరీతిలో చెప్పిన పరమాత్మ తత్త్వమే రావణునిచే వేరొక విధముగ వ్యాఖ్యాత మైనది.

'బీజిత మూర్తియై వెలుసు తెచ్చిన ధర్మము
సత్యునెన సీతాపతి నాశనార్థముగ జానవలోక మహేన్ద్ర
రుండు' యుద్ధ వెలనర్చును. సదసత్తులకు, ధర్మాధర్మములకు,
శాంత్యహంకారములకు జరిగిన యుద్ధమే రామ రావణయుద్ధము.

రావణుడు రాముడు ఎదురెదురుగ యుద్ధ భూమిని నిల్చిరి. సమీపస్థుడై రాముని చూచిన రావణుని వర్ణనము క సీస పద్యములలో తని అద్భుతముగ వర్ణించును.

'పుంసాం మోహన రూపాయ' అను ప్రశంస నందిన రాముని మధుర మూర్తి వర్ణనము మొదటి పద్యము. కోదండరాముడై

---

1. రామవృక్షం రణే వాన్తి సీతాపుష్పఫలద్రుమమ్' అను (6-100-41, కర్ణ) వాల్మీకి శ్లోకము నాధారముగ చేసిన రచన ఇది.

అసుర సంహారార్థము వచ్చిన ఉచిత భుజంగము వంటి శోకర మూర్తి వర్ణన రెండవ పద్యము. రాముని అలోక సామాన్యము ప్రతాపమును, వెనుక విచారతను వర్ణించు పద్యము మూడవది. విని వాత సమస్త లోక మోహానుడుగ, నిలీమడుగ విష్ణువుగ కన వచ్చుట ఈవె నాటగవ పద్యము. ఆ విష్ణువే ఈ మానవుడుగ అవతారము తాల్చి వేది యొట్టిన తనకేమియను ధైర్యాగ్ని శిఖగనున్నట్టి రూపము చివవ పద్యము. 1

అరణ్య నుండి యుద్ధ కాండ వరకు సాగిన రావణుని పరిశోధనల ఫలితముల ప్రకటనముగా ఈ పద్యముల వరుస చూచును. మొదటిది రావణునికి రాముడు ఒక మధుర మోహ మూర్తి. క్రోధాది భావములకు లొంగిన వాడుగా రెండవ వదన. అలోక సామాన్య పరాక్రమము, మోహ విదూరత కల విశిష్ట మూర్తి మత్స్యము మూడవ దశ. మాధవుడా మానవుడా అను సంశయము వీడి మాధవుడే అను నిస్సంశయము నాటగవ దశ. మాధవుడే మానవుడుగ నటించుచు అసుర సంహారార్థ మవతరించెనను పరమార్థ జ్ఞానము ప్రస్తుత దశ.

బంధువులందరిని పోగొట్టుకొనిన అతనికి తానిప్పుడొగిలి చినను గిడినను ఒకటే యని పించి అతడే గెలువ నిష్టపడకొనెనట. లౌకికముగ ఇది అతని నిస్పృహా నిరాశ. కాని రావణుని జీవనతా వాంకారము యొక్క కోత ఇటు కన్పట్టును. ఇది రామ దర్శనము వలన రావణునికి సిద్ధించిన ఫలము. "ఈ యన గెలుచుటయు మంచి దిప్పుడు నాకుం బోయిన దిప్పటికి సర్వమున మాయయగా" 2 అనుకొని నాడట. నాకున్నే దంతయు మాయ వలె మాయమై పోయిన దనుట ప్రాకృతోచిత అర్థము. ఈ జీవునిలో మాయ యిప్పటికి విచ్చి పోయిన దని అంతరార్థము. మాయ లాలసి సత్యము నెచరించి నది. కాని ఈ తెలివి యిట్లే నిలచిన ఈ భక్తుడు భగవంతుని తో పోరు చేయగలడా? అతని చేతిలో మరణింపగలడా?

---

1. యుద్ధ - నిస్సంశయ - 193 - 197 పు॥
2. " - 200 పు॥

రామునితో పోరుట తప్పదు. పది శీర్షములతో కోపము పెంచి అతడు యుద్ధ మొనర్చును. 'చేవ, చక్రమ్ము కలాండు చేయు' యుద్ధముగ రాముని చాపవిద్యను విశ్లేషించును. రావణునికి రాముడు 'చక్రి'గా దర్శనమిచ్చెను.

లక్ష్మణ మూర్ఛతో కోపమంది 'నాదయిన రాముని తనము చూడు' మన్న రాముడు విల్లందుకొని యుద్ధమొనర్చి- 'పదివేలునైన కరములు వేయోధనములు గాంగ' కనవచ్చి రావణుడు భయమున పారిపోయెనట. చక్రమే ఇపుడు సర్వస్వ రామునైన విరాట్స్వరూపుడుగ కనవచ్చెను. యిద్దమందరి రాము నిశేషువలన ఒకసారి చక్రిగా, ఒకసారి శూలిగ, ఒకపరి సూర్యుడుగ, ఒకపరి పదివేల చేతులతో భవరము చేయు వానిగ కనబడునట్లు వర్ణించినను వీని ప్రయోజనము రావ ణుని రామదర్శనములోని దశానిరూపణమే. ఈ సర్వాస్త్రబాణ మన్నమే రాముని లోని 'రాముని తనము'. సర్వాస్త్ర బాణమువనగా వేయి చేతులతో చేయగల పనిని ఒక్కడే నిర్వహింపగల సామ ర్థ్యమెవని కుండునో అతడు. అదియే ఇపుడు రాముడు చూపిన నైపుణ్యము. ఈ విరాట్స్వరూపము రావణునికి భయ హేతువైనది. దిమ్మెట రామ ఫాలమున రక్తము చిందింపజేసి కోపము తెప్పింప, రాముని లో పొంగిన కోపము పంచభూత ములలో ప్రతిఫలింపగా 'పంచభూతములు రాముని మేని నుండి వినిర్గమించి దిక్కుల కనిపింప రావణునికి భయ మింతన రాని దయ్యె' నట.

" -- లోగి దెలిసె నివండు పో సుసమధిష్ఠిత దివ్వయ పంచ భూతని
ర్మల గ్రహరాజి రాజితుడు రాముడ నేటికి గోసలంబులన్"[1]

ఇచట శివకేశవాత్మకమైన వెలుగు మాత్రమే కాదు. ఆ సకలసృష్టి హేతు భూతుడు. గ్రహాధిష్ఠాత. భూతాధినేతయని రావణుడు గ్రహించెను.

---

1. నిస్సంశయ- 304 పుట

రావణునిలో ఇప్పుడు అహంకారము, కోపము కాదు-దిగులు కలిగినది రాముడు తన నాసట రక్షము చిందించినందులకుం కాని అతడు కావలెనని కోపము తెచ్చుకొనును.

"ఒక కోపంబని కాదు శ్లేష్మయ ప్రతిభోద్యోగంబు చెల్లింపగా
నకటా! కోపము కాని కోపమది యూహ్యావిష్కృతిం బొందగా
నికి జీవుండును మాటి మాటికి నెదన్ నిండించుకోగావలెన్
ప్రకటోత్సాహ నిదాన భావములతో, బాలార్కు భావాళితో,
సమాజంబై చనునట్టి కోపమును రక్షస్స్వామి యూహాలిగా
విహారింపంగను చేసికొనినటు కల్పించున్ మహాశ్చర్యమై
సహాసా రాఘవ నేత్ర యుగ్మ విహార చ్ఛుంద్రార్క సందర్శనం
బు మాపించెన్ దనుజేంద్రు చానవతలో, చొర్గొన రక్షస్స్వామిన్"
(నిస్సంశయ- 322-323)

రావణునిలోని జీవగతమైన అహంకారము, క్రోధము రాము
ని పరమాత్మత్వ దర్శనములో చల్లారగా అతడు రాముని చేతో
మరణమంది మోక్ష సిద్ధినందుటకు ఇప్పుడు వానిని నటిం
చుచున్నాడు. అతనిలో రాక్షసత్వ నాశనమునకు హేతువు
రాఘవుని నేత్రములందలి సూర్య చంద్ర జ్యోతిర్దర్శనము.
తమోగుణ కారణము, సత్త్వగుణ ప్రదీప్తి కల్పటితో జీవుని
లోని జన్మగత మోహన్మత్త క్లోభత్వమైనది. ఈ జీవుడిపుడు
నిర్మముడు, నిరహంకారుడునై భక్తి పూర్వకముగ రామునితో
యుద్ధము చేయును.

"రామ చంద్రుని శరీరమను కుడ్యమ్మపై పై
వ్యాపతి జేసెడు పరదాలు కోట్లై
రామ చంద్రుని శరీరమను మిన్నున
క్షీ కులేశ్వరుడు వాన కాళ్లు దింపె" (నిస్సంశయ-324)

ఇది యుద్ధమా! వర్ణనమా! పూజయా! వైరమా! రామున్నపై
రావణుడు ఆరాధనా భావముతో చేయు యుద్ధమే ఒక అర్పణ
విశేషము వలె భాసించుచున్నది. వైరభక్తికి ప్రవర్ధనా విభావ
మిట్లుండునేమో! అన్నట్లు విశ్వనాథ వర్ణించెను. రావణున్నపై
రాముడు విరిగి బాణము వేయక మంత్ర మొనర్చునట-

ఖరాదులకు వలె రాముడు తనని మందలించును. అవని దోషములు వల్లించును. ఈ సంభాషణ ముతో రావణుడు మీద శుష్కించి పోవును. ఈ మాటలే రావణుని బాధించు బాణము లెప్పుడు. అతడు నివ్వెర పోయి తానితఁ పూర్వము ఎటువిడ్డ నేర్పుని యట్టి పోయి 'నవ్వంబుగా మోనసంబున లజ్జాదయ' మైన దట. స్వామికెదురుగ బాణము వేయలేక పోవును. రాముడతనిని నవమును కొట్టినట్లు కొట్టినట. రావణుని లో రాముడు పరమాత్ముడని మేర్పడిన నిశ్చయ జ్ఞానము అతనిని రాముని తో యుద్ధము చేయనిచ్చుట లేదు. రావణ దేహములోని ప్రాణము అతని అహంకారము, క్రోధము. అవి అంతరించుట తో అతడు జీవచ్ఛవము వలెనైనాడు. వానిలోని రావణాత్మము మాత్రమైన పిమ్మట రాముడతనిని సంహరించును. ఇప్పటి రావణుని రూపము-

"శవముం ప్రాణి సమేతమున్ సహిత లజ్జాకంబునున్ సం
స్మృతి
ద్రవణంబున్ భయ హేనమున్ సుశర సంపద్ధ్వాత్మ మీంబున్
సమ
ధ్వస్తవ వైరాస్త్ర విమూషితాత్మము నసంశ్రాంతంబు కాతంబు
నున్ 1

పూర్వపు రావణుడు వేరు. ఈ రావణుడు వేరు. ఇతడు వైరాగ్య భావ సంభరితుడు. రావణుని లో అతని సోదరి అంశలకే అనినాడట. రామునందు నీకేది వెగా పరకూను రాగమో దయో దయమో కల్గినది. చీవరిపునెదిరింప వలె నన్నచానిని కోసి వేయుము- అని. అవని కేమి తెలియును ఇవని జీవునిలోని వేదన. రాముని యధార్థ తత్త్వమెరిగిన పిమ్మట రావణుడు చేయుచున్నది ఆత్మ సమర్పణము. తనకు మోక్షమిచ్చు రాముని చేతిలో ముక్తికై ప్రతీక్ష.

ఆదిత్య హృదయము గ్రహించిన రాముడు తద్వా వనా మూర్తియై 'శత సహస్ర సూర్య మండల విభాసియై' రావణ సంహారదీక్ష పూనును. రాముడు తనను చంపిన చంప

1. నిస్సంశయ - 336 పు.

వచ్చు, తాను చని పోయిన చని పోవచ్చు నను "నిస్సంగతి నంత రాత్ర దివి జాత జగత్ప్రభుమూర్తి యాజెడున్" 1 రావణుని తని ఈ నిస్సంగత్వము అతనిని మోక్ష సన్నిహితుని చేయును.

" సత్సంగత్వే నిస్సంగత్వం
నిస్సంగత్వే నిర్మోహత్వం
నిర్మోహత్వే నిశ్చల తత్త్వం
నిశ్చల తత్త్వే జీవన్ముక్తిం "

అని ఆది శంకరాచార్యుల ఉపదేశము. ఈ జీవునికి సత్సంగతి యీ నాటికి లభించి జీవన్ముక్తి కేమవసు, నిస్సంగత్వ మేర్పడినది. జీవునిలోని లౌకిక వాసనలు క్షాళితమైనగాని భగవత్ సాక్షాత్కారము లభింపదు. నిర్మలమైన అంతరాత్మయే భగవత్సన్నిధి నందుటకు సమర్థము. అకాలమును గూర్చి లోడ గౌతముడు, ఎప్పుడు నీవు మోహాంధకారము వెల్లయు విచ్చిన రామచంద్రుడై యప్పుడు వచ్చు స్వామి" అని శాప విమోచనమును ప్రసాదించినట్లు విన్నవించి వ్రాసెను. రావణునిలో ఆ పరిణామము కన వచ్చినది. రాముడు తలత్రుంచెను. కాని ఆ తల మరల అతుకు కొనినది. రావణునిలో ఏ అజ్ఞాన లేశమో మిగిలినది. శివకేశవాద్వైతిగా రామునిగ్రహించినే గాని ఒకే పరబ్రహ్మము యొక్క పుంస్త్రీతత్త్వ మిళిత సీతారాములను దర్శింపని లోపము రావణునిలో నున్నది. అది తోచినచేగాని జ్ఞానము పూర్ణము కాదు.

"ఇవనికి దేవికిం దనరు నింతటి భేదము సూన్నతభావనా
తతమున దేవి యే యితడు తానను, నన్ను వధింప బ్రహ్మసం
గతమున దీప్తికాం దొలి వికారము నందని తేజమోను న
చ్యుతుడును వాని దేవి యు త్రిశూలి యు నందలు
నైన చూటున్" 2

ఆ దేవి, అతడు ఒక్కటని యెరిగిన సన్నాహి రావణునుండి

---

1. నిస్సంశయ - 373 పు
2. " - 386 పు

మాటలికి వచ్చి మాతలి నుండి రాముని కందినది. అతడు ఇంద్రదత్తచాపము రాముని కందించి రావణుని సంహరింపు మనును. అనగా రావణుని లో ఈ స్వార్థ్ర కలుషనంత వరకు అతనికి మరణము రాదన్న మాట. యథార్థము తెలిసిన జ్ఞానిగ అతడు మరణించినచో అతనికి చిన్మయరూపమైన మోక్ష సిద్ధి. రాముడతని 'హృదయగ్రంథి విశే దన' మొనర్చెను.[1] అతడు ముక్తుడయ్యెను.

ఈ నిస్సంశయ మందాంత పద్యములలో విశ్వనాథ తన వేదనను చెప్పినట్లు పలికిన పలుకులలో రావణుని జీవత త్వమును వ్యాఖ్యానించిరి. 'నేను తూలంగి చన్నచో నీవల, పుల్ సమృద్ధముగ నిందెడు'[2] రావణునిలో ఈ 'అహం' కారము తొలగినంత రామ భావన నిండి మోక్షము సిద్ధించినది.

ఇట్లు కల్పవృక్ష రావణుడు ప్రథమదశలో రాము ని సామాన్య మానవునిగ, పిమ్మట మానవాతీతునిగ, దివ్య వర ప్రసాదిగ, తదువాత దశలో శివునిసమాయము పడసిన దివ్యపూరుషులలో వ్యక్తిగా, ఆ పిమ్మట శివకేశవాద్వైతిగా, ప్రసన్నాత్మునిగ, మదకు పుంస్త్రీ తత్త్వాత్మకమును పర బ్రహ్మముగ తన పరిశోధనలో పరమార్థమును దర్శించి అతడు తనకు మోక్ష ప్రదాత యను నిశ్చయ మొనర్చుకొన్న పిమ్మట జ్ఞానిగా మోక్షమంది రాముని లో ఐక్యమైన ఉత్తమ జీవుడు.

వేదాంత పరముగ జీవుని అన్వేషణగా, మాన సిక శాస్త్ర ప్రకారము మనసులోపలి పొరలలో జ్ఞానముగ చెప్పిన రావణుని మనస్తత్త్వమును పాశ్చాత్య నాటక లక్షణ పరముగ చూచిన యితనిలో వారు చెప్పిన విషాదాం తనాటక లక్షణములు సమృద్ధములు. విధివంచితుడైన ఉదాత్త నాయకుని ఆమరణాంతమైన మానసిక సంఘ

---

1. నిస్సంశయ - 3వ భాగము
2. నిస్సంశయ - 396 పుట.

ర్షణ స్వాగతముల రూపమున చిత్రింప బడిన విధము విషా
దాంత నాటక స్వార్థిని కల్పించును.1 ప్రాచ్య పాశ్చాత్య సాహి
త్యమును క్షుణ్ణముగ పరిశీలించిన ఉత్తమ విమర్శకుడుగ
విశ్వనాథ రచనలో ప్రాచ్యమైన తత్త్వస్ఫూర్తితో పాటు పాశ్చా
త్య స్వభావ సమన్వయనములో పాశ్చాత్య కవుల స్ఫూర్తియు
కనవచ్చుటలో ఆశ్చర్యము లేదు. ఇట్టి సమన్వయము అనివార్య
సాధ్యము. ఈ రావణుడు సనాతన, అధునాతన, ప్రాచ్య,
పాశ్చాత్య లక్షణములను బట్టి ఎంతగానో విశ్లేషించుటకు
వీలైన ఒక విరాట్పురుషుడుగ చిత్రించుట విశ్వనాథ
విశిష్ట ప్రతిభా పథము.

44. మండోదరి :

"తల్లిని బట్టి చూచికొనుఁ దాను సమీరసుతుండు లోకమం
దెల్లెడ నంద మన్న యది మేగతి నుండునటంచు నీ తనూ
వల్లకగంధి యిప్పటికి నాగిన దాతని యీ పరీక్షకుం
జెల్లరె యీమె కావలయు సీత యటంచను కొన్నె యంతలో"2

మండోదరిని చూచి ఆజగజ్జనని యే సీత యను కొని మామమ
సంతోషమున చిందులు వేసెనట. అంతటి 'భర్తృసంపద కుదుర్చు
స్వాస్థ్యస్వభావ, పతి ప్రతా స్వరూపిణి, 'స్వాస్థ్యమైన ఈ మొద
లైన తల్లి లక్షణము పొల్చు జగజ్జనని స్వరూపము'కై మండోదరి.
విశ్వనాథ సీతచే 'మత్పాదాబ్జసంసేవన వామీ శ్రేంబగు సూత
డోసమున', మండోదరి ఇట్లు పుట్టినదని రాక్షస స్త్రీలతో అని
పించిరి.4

కల్పవృక్షము నండమే రావణునితో ప్రసంగించుటకంత

---

1. రామాయణ కల్పవృక్షములోని రావణుడు వటవృక్షముగా పెరిగిన గారు తమ
నర్తనశాలలోని శ్రీచక్రమని శ్రీమద్ది : ఆర్. కమల
పరిశోధన వ్యాసమున చెప్పిరి.
2,3 - సుందర - పూర్వరాత్ర - 334, 333 పు॥
4. సుందర - పరరాత్ర - 278 పు॥

కర్ణ ఇంద్రాది యందు కన్నడును. రాముడు వాళ్ళి చాటి వచ్చేనని, ఇంద్రజిత్తు మాయను మించి నాగాస్త్ర బంధమొచ్చెనని ఆస్వర్యముగ చెప్పి వీనే మందు వనగా ఆమె -

' --- మీ వైఖరి మీకే తెలియు మీరున్ మీరున్
రావణుండును రాముండు మాకా విషయము తెలియ ' [1] దనినదట. రావణుడు - 'నీకిది కిష్టము కాదని నేనెఱుగుదును. నీకిది ఎట్లు ఇష్టమగును చెమ్మా!' అని బదులిడును. [1] రావణుని నీ తాపమార ణము మండోదరి కిష్టమే దని, అట యిట్లు పరిణమించునని ఆమె యెరిగి రావణునికి చెప్పి యుండిన ను అతడు వినలేదని, అందు వలననే ఇపుడు మించు కొని వచ్చినపుడు నిష్కరముగ ' మీరును మీరును చూచుకొండు ' అనినదని ఈ మాటలను బట్టి ఊహింప వచ్చును.

ఆమె రామ ప్రభావజ్ఞ. రావణుని మరణానంతరము విలపించుచు - ' మనకిట్లు ద్రోహినని చెప్పిని నోరు మూసుకొని అరచినను విన్నావు కాదు. చివరకు అనుకొన్నది యంతయు నిలా కృతి చాల్చిన [2] దనుటలో నీ యూహ నిర్ధారితమగుచున్నది.

సీతను చూచి రావణుడు చేసిన దేవీ భావన అంతఃపుర స్త్రీలతో అతడు ప్రవ్రమ చేసిన వట్టి వంచి భాషణలు వ్యక్తపరచును. ' దేవి వైనను కావచ్చు, దితివ నన్నిను మించి తెలివగా నామె యేమి యును గాద [3] ' అను మండోదరి మాటలు నీ మీదనే నిర్ధారించును. రావణ మరణ మునకు బాధపడు ఆమె పలవరి అన్నీ మాటలింత కంటెను ప్రవ్రమగ నున్నవి -

"నీకును నేనొకప్పు ధరణీసుత, దెన్నిత టుంచు ప్రేమ కం
ధికృతి, జూపకున్న నది కేవల రూపక మామె తల్లి యో
నాకని చెప్పినావు, కలనన్ భృగురాముని వీర్యశైవు నా
మీకికురించె దాని కిది యంచని యూహిత బద్ధమౌనుగా" [4]

ఆమె అబద్ధమను కొన్నది గాని రావణుడన్న దానిలో యథార్థము లేదని.

రావణునికి రాముని పై ఏదో మోహ మున్నదను విష

---

1. యుద్ధ - కుంభకర్ణ - 3, 4 ప॥
2. " - ఉపసంహరణ - 35 ప॥
3. " - " - 36 ప॥
4. " - " - 26 ప॥

యము కూడ మండోదరి మాటలలో స్పష్టమగును.

" రాముఁడు చూడు మిక్కిలి కిరాతుఁడు భోగికి భోగ్యుఁ డతఁడే!
నీవది క్రొత్తమోహమిది నెక్కొనఁ జిక్కని వాలుచుమ్మి వాఁడై -
తా మనమేల పల్లమున యందు డయున్నటి యంచు నెప్పినన్
నీమది కెక్కదాయఁ గరుణింపరు సీతను స్వామియు నీవు నిదరున్' 1

అని వగచినదామె. అప్పుడప్పుడు రావణుని చర్యలను ఎట్టి నిది యంతయు అతడు తెలిసియే 'నేరిచి నేరిచి' సీత చెప్పి లంకలో అగ్ని రగిలించుటకే ఎంచేనా అని తన కనిపించెడి దని, కాని ఆ చర్యలో ఆంతర్యము మాత్ర మెరుగ రాలేదని, అది సీత ఎరుంగునే అను మండోదరి స్వగతముతో రావ ణుని తాను చిత్రించిన విధము, అతని మనఃప్రవృత్తి అంతయు ధ్వనింప చేసినారు వాల్మీకి.

శత్రువులు వచ్చి తోటను ముట్టడించుచో ఎవ్వరైన బిట్టుమి నను మానించిన దారా పుత్రులను తరలింతురు. నీవలె సీత్ర నాశమును తోరరు. విభీషణుడు వంశ వర్ధనుడుగ నుండిన చాలు నను కొంటివా? ఆ దురుసైన కార్యానికి నరాంత మనంతు' చావు మండోదరి కొరికి కంటే ఎల్లవ చొచ్చిమిన్నో కాదని యెంత చెప్పినను వినక విలుపాని నీవును, యోధులును ఏగి తేల్చు కొన్నదేమి? అది నేనెఱుగ లేను.' అనుమా? ఆ సీత యందు శీవు చేసినది అభినయము. ఆమెను దేవత పోలిక తెచ్చి యుంచి తివో! మిగిలిన అంగనలందు అభయుడవు- ఆమె యెడ సభయుడవై సంచరించెడి వాడవు. అది చిత్రము! 3 ఈ మండోదరి భాషణాలలోని అనుమానములో రావణుని ఆంతర్యమంతయు వ్యాఖ్యాతమగుట విశేషము.

అంతటి తన పతి యొక్క సీతాగత భక్తిని, తన పట్ల మోహమును కాంచి కూడ ఆ రాముడతనిని కరుణింపని కఠినాత్ముడని, అతడు రావణుని యెడలని మెత్తనను ఎరుగ

---

1. యుద్ధ - ఉపసంహారణ - 38 పద్య
2. " - 47 పద్య
3. " - 48 పద్య

వేటను మండోదరి మాటలలో ఆమె బాధ వ్యక్తమగును.[1] ఈ మాట
ల రాము చంద్రుడు వినుచు అచటికి రంగా అతని రాక గుర్తించి
మండోదరి వేచి నెమ్మదిగా వెడలి పోవును. ఇది చూచి రాము
చంద్రుడు తారా మండోదరుల ప్రకృతి భేదము నెంచి ఆస్వస్థుడై
పోయెనట. తార వాలి వధకు రాముని నిష్ఠురము లాడెను. రామ
బోధచే సత్సామోధిగ వివేకమంది నట్లు వ్రాసెను. కాని మండో
దరి నిర్వేదముతోనో, భక్తితోనో, వైరాగ్యముతోనో, పట్టపు
రాణి పదమునకో, పతివ్రతా ధర్మమునకో అటునుండి మరలి
పోయినది.

మండోదరి పాత్ర రావణుని మనో విశ్లేషణకు సమా
కార భూతమైనదిగ విశ్వనాథ తొలుత విశ్లేషము. ఇట్లే విభీ
షణుని మాటలను బట్టికి అనుబంధించు నట్లే యున్నవి.

నీ బంధువులను, ఆప్తులను అందరిని యుద్ధమున సమ
ర్పించి మదకు నీవు చెప్పినను దానవులను మరల స్వప్తి చేయ
నెంచితివా! అనును

"తవిలి యెదేని యుం దెగువ వారిన్ను సుందియ రాముచేతఁ జా
వవలయు నంచు వచ్చితివి, వచ్చిన వాఁడవు నంత తీవ్ర మో
హవశము చేయ నేటికిఁ దపంబుల పెక్కువ మూఁ డయల్ల రా
ఘవు భయపెట్టనెంచితివా, కాదని వానికి గెల్పు నెంచితో![2]

అనును. సచామ సలాదిక తేదే వర్షము పురిని స్వప్తి లేవ
డును నిలచు కోటికి రాని ఆయుధ ముంచే రాముని పరీక్షించి,
అవడు తన బాణములచే వానిని వంచిన నీ సంశయము వీడితి
వని అతని అంతర్మథనమును, పరిశోధనను నిరూపించినట్లు
పల్కును.

మండోదరి విభీషణుల రావణ మరణానంతర
పరిదేవనములలోని స్వగతములు రావణుని రామ దర్శన
పరమార్థమును గూర్చి మనము భావించిన విధానమునకు
సర్వ సమర్థకములుగ నున్నవి.

=

---

1. ఉపసంహారణి - 51 పుట

4.5 విభీషణుడు:

"ఈ యిళ్లేస్తేవంటి సుధా ప్రకృతి సాహిత్యంబు దీపించుచై
వేయుల్లోములు సాధు దర్శనముగా దీపింప వీయిల్లు కం
టోయిన వెన్నెల తీవ తోటు వలె సంతోషింప చేయున దిద్ద
క్లోయోగ్యంబుగ జూచినంత నెదలో శాంతి ప్రచారంబుసన్"[1]

"---అమిత దుష్ట మైనట్టి భూతియందునను చుట్టుచేదుగా నొక్కొ ఉతి సాధుశీలి యూహ్యశాలి." [1]

ఇవి సీతాన్వేషణార్థం ఎరుగ వానుమ విభీషణుని వ్యక్తిత్వమును సూచి చేసిన విశ్లేషణలు. వైశ్వకులములో సుధా ప్రకృతి, రసాకృతి, సాధుశీలి, ఊహ్యశాలి, శాంతమతి, సత్ప్రవృత్తి విభీషణుడు. ఇవడు "వైశ్వరాజు కొలువులోని రమ్యబుద్ధి"[2] యని వానుమ ప్రశంస. ఈ సాత్త్విక సంపన్నతయే అతనిలో రామునిపట్ల అనురక్తిని కలిగించెను.

వానుమ రావణుని కొలువున రామదూతగా సందేశమిచ్చిన నాడే విభీషణుని రామభక్తి వెల్లడి యయ్యెను. గూఢ భావుడుగ అతడు వానుమకు శిక్షను నిర్ధారించును. తనన్యాయమున కనుకూలమైన వాదనచేసి వానుమను వధింపకుండు యత్నము చేయును. అందులకే వానుమ అనును. ఈవని వాదనలో 'పరమార్థాభిముఖీన లక్షణము సంపాదించు కొనల్సిమొదలైన పరమార్థమును రావణుడు స్పష్టపరచును. 'ఇవనికి సీతను తెచ్చుట ఇష్టమే లేదు. వానుమను వధించుట సమ్మతము కాదు. లంకకు రామోడే తెంచుట అతని కార్యక్షేత్రని రావణుడవని వాదనను విని యనుకొనును. ఈ రామోడే యిచటికే వేంచినచో ఇవని పద్ధతి యెట్లుండునో అనుకొనినాడట రావణుడు. ఇది విభీషణుని రామభక్తికి విఘ్ననాథ వేసిన ప్రాతిపదిక.

---

1. సుందర - పూర్ణాంత్ర - 225, 226 పు
2. " - దివా - 343 పు
3. " " - 342 పు

రావణుడు విశేషణమని ప్రకృతిని విమర్శించుకొనుచు-
'వీని కద్వైతమే పద్ధతిని విస్ఫుట శాంతము నన్ను సంపెలే' 1
అనును. అవడు శాంత భావ నిధానము. అందులకే రామ భక్తి
సామ్రాజ్యమతని కన్పించును. అతడు 'అద్వైతమే పద్ధతి' కల్పదైవమ్మోడు.

రామ పక్షమున చేర వచ్చిన పుడు రాము విశేష
ణుల సన్నివేశము ఒక రస ప్రవాహము. వారి పరస్పర సం
దర్శనమును విస్మిత అద్భుతముగ విశ్లేషించును. అతడు
తనకు భక్తుడన్న విషయము వాని కన్నులలో నుండి హృదయ
ములోనికి పోయి చూచినాడు రామ చంద్రుడు.

'దివిజ భాగీరథీ భువన సంతరణా వేళా గుహాస్థులలోని మ్లాన
కాంతి
కనదుపాన ద్యుగే కర సంగ్రహణా కాల భరత కన్నుల లోని
ప్రిన్న వెలుగు
సుగ్రీవ వైతమే భాసుర చారితార్థ్య వేళాంజనాసుతాత్మ పిశరి
గాక్షి దీప్తి
అనేత నవ ఫలాశ్రవ మోక్ష చలదనేమ స్నాధు ప్రేమతో వ్యాకి
తశేష
శ్రీ ఉరక జానకి చూచుచున్న యట్టి కనులలోని ప్రశాంత
శేషానిరోధి
సాధు సమ్మిశ్రణాచ్ఛ సమాధివోలె, వెనచు చొనుచున్న కన్నుల
తనులు వాని" 2

రాముడు కాంచెను. ఆతని కనులలో సహజమని దాస భక్తి, భర
తుని భ్రాతృ భక్తి, ఆంజనేయుని స్వామి భక్తి, శబరి నిర్ధ్యాన
భక్తి, జానకి జ్ఞాన భక్తి అన్నియు మిళితమైన సాధుత్వ
రేఖలు ప్రకాశించుచున్నట్లు రామునికి గోచరించెను. "బహు
జన్మగత వైష్ణవ ప్రపత్తి కృత పతాకాభిరామ రేఖలతోడి
బోర్లగిల బడు నిటు గర్వమోని ఫాలము గలవాడు" నే రామ
డతనిని భావించును. తన హృదయాంతరస్థమును నేతావియో
గవహ్ని శిఖా ప్రదీప్తి' అవని నేత్ర సరోజ

---

1. సుందర - దివా - 34వ పు
2. సుందరకాండ - 297 పు
3. వైదే - 298 పు

మనోజ్ఞకాంతిచే పొసగు పడ, వైయుటకు వచ్చిన "వాడుగ్గ[1]
తావడు గనుండగనే ప్రాణము నిచ్చు భక్తుడుగ లోచినాడు
విభీషణుడు. అటుడు అతని దర్శనము రామునికి 'నయన
ప్రభాపాంజుల, హృదయ వనీ మధు తర్పణము'. 'అటుపబ
రియు నిటు పంపయు నటు లాత్మకు నిటుల తనుల కనవధి
భూత స్ఫుటతర సుభాను భూతినే ఘటియించిరి' అన్నట్లు[2]
గనే యున్నది రాముని ప్రస్తుతానుభవమును. శబరి ఆత్మ
సంతృప్తిని, పంపా సరోవరము నేపా దర్శన తృప్తిని కల్గింప
విభీషణునిలో ఈ రెండును మిళితమైనవి. భక్తులను చూచి
నపుడెల్ల రామునిలో ఈ ఆనందపు వాకలు పొంగులెత్తు
ట విశ్వనాథ రామ దర్శనములోని ఒక వైచిత్రి. అతడు
జన్మచే శూద్రుడు కాని, క్షత్రియుడుకాని, వానరుడుకాని,
దానవుడుకాని ఆత్మ లక్షణముచే తన్నే భక్తికలవ్వాడైనచో
అట్టి భక్తుని చూచిన రామునికి తనలో సగభాగమైన
జానకిని గాంచిన తృప్తి కలుగును.

రామునికి విభీషణుని ప్రథమ దర్శనమునందే ఏర్ప
డిన అనురాగమెంతటిదనగా, జానకిని దొంగిలించినం
దుకు గాకున్నను వేనవమానించి నందుల్కైన ఆ రావణుని
సకుటుంబముగ నాశనము చేయవలెనన్న తీవ్రత అతనిలో
కలిగినది. రాముడు 'దేవాసంస్థాన దర్శన మాత్రంబున
భావవిక్రియలు సర్వంబున పరిజ్ఞాతంబై చను నేకున్ సర్వ
జీవుల మెడన"[3] అని మైందుని చే ప్రశంసింపబడును.
సర్వజీవ హృదయాంతర భావములు దేవా సంస్థానమును
బట్టియే యూహింపసల రామునికి విభీషణుని కాంచినంత
నే అతని అచ్ఛమైన హృదయము అవగతమై అభిమానమేర్పడెను.

విభీషణునికి ఇదియే ప్రథమమగుటచే రామదర్శ

1. సుందర - సంధ్యా - 300 పు
2. కిష్కింధ - పూర్వ - 47 పు
3 సుందర - సంధ్యా - 275 పు

నానుభవము తట్టుకొనలేని అనుభూతి. 'అలవాటులేని కన్నులలోని వెలుగులు ప్రభువుపై వెలార్చువాడు' గ అతడు రామునికి కనబడ్డను. కొంతకాలము అతని చూపులట్లే నిలచును. 'ప్రథమ దర్శన సమకాలో ద్భూత విస్మయ భావంబుపశమించిన యనంతరమున్'[1] అతని మనసు భావించుట మొదలిడును. తాను చూచిన యీ రాముని ఉపమానాల్ తన భావనలో స్థిరపడి యున్న రాముని రూపమునకు గల పాద్రస్పర్శ మూలను విభీషణుడు భావించును.

'అస్పర్శే వత్పశ్యతి కశ్చిదేనం'[2] అని భగవద్గీతలో వర్ణించిన స్థితి, 'యతో వాచో నివర్తంతే అప్రాప్యే మనసా సహ'[3] అన్నట్లు వాక్కు, మనసు అన్నియు మూగవోయిన స్థితి అతనిది. లౌకిక స్పృహణి లేని అస్పర్శ సుఖము, ఆనందము ప్రథమ దర్శనలోని అనుభవము. ఫోటోలోనున్న సౌందర్య భావన పెదిగి మానుషాకృతి తాల్చినదా! ఈ ధాత్రిలో నెంతటి అందమైన పురుషాకృతి యుండునా! అనుచు విభీషణుడు రామ సౌందర్యము లో తాను పొందిన అద్భుత భావనను వ్యక్తీకరించును. రాక్షస రూపములను నిచ్చెము కాంచు (అందును అందమైన వారులేక పోలేదు) విభీషణునికి 'పుంసాం మోహనరూపాయ' అనునట్లున్న శ్రీ పుష్కరేక్షణుని దర్శనము కనులకు ప్రీతి యొనర్చెను.

వాను రాముని అతిలోక చారిత్రమును విని రాముని రూపమును తూర్చి ఒక యూహా చేసి ఆమూర్తిని భద్రపరచుకొనెను. రాముని చూచినపుడు తన ఊహాపథమున నందున్న మూర్తికి, ఈ మూర్తికి భేదము లేదని పించి అంతకంటే ఎంతో ఎత్తుగ పెట్టిన పటమ్ముగా మింటిలోనఁ గట్టు గట్టుగ తోచు మై కాంతి జిసులో తోచెనవటు. ఇది రాముని దర్శించిన విభీషణునిలోని అతాత్కిక మైన అనుభూతికి దర్పణము. అతనిని చూచి విభీషణుడెన్ని నాళ్ళనుండి ఎంత మధుర భావన చేసెనో, ఎంత భక్తిని పండించు కొనెనో తెలిసి కొనుటకు ఇది నిదర్శనము. తనదైన్య జన్మము తనకు రామునిపై గల భక్తికి అటంకము కాకుండ ప్రహ్లాదుడొకడు తన పాలిట పెన్నిధి వలె దొరకెనని విభీషణుడు తలుకొనెనట. అతనికే రాముడు తనను స్వీకరించునా స్వీకరింపడా అను అనుమానమున్నదేమో!

---

1. సుందర - సంధ్యా - 301 వ॥
2. భగవద్గీత - సాంఖ్యయోగము - 29 శ్లో॥ 3. తైత్తిరీయోపనిషత్ - II-iv-1 (బ్రహ్మానందవల్లి)
4. సుందర - సంధ్యా - 305 వ॥

వెంటనే తనను చూచిన స్వామి కన్నులలో 'పింఛము విప్పిన శ్యామలవి చిందులు' చూసి తనను రాముడు సుకుమార భావమున మన్నించెనని ఎరిగినాడు తడు. వారిరువురు పరస్పరావలోకనములలో ఈ లోకమునే మరచిరి.

'శ్రీరామ చంద్ర విభీషణ పరస్పరావలోకన నిమేషంబులని మేషతంగనుచున్న కపి వీరులందు మానుమ విభీషణుండాంజనేయుడయ్యో! శ్రీరాము చంద్రునకేదో చెప్పికొందు నంచివన నతండు పులకితశరీరుండై శ్రీరాము చంద్రుని పాదములకు నమస్కరించి 1 పలుకుట మొదలిడును.

ఈతాదాత్మ్యస్థితినుండి, పారవశ్యస్థితినుండి మానుమ మాటలతో విభీషణుడు తేరుకొనెను. లోకము లోనికి వచ్చెను. అతని మేన ఉప్పుడు పులకలు వాడమైను. రాముని పాదములకు నమస్కరింపవలెనని తలచెను. శబరి కూడ ఇట్టిచనువు యావచ్ఛక్తినే అనుభవించి, తన యునికినే మరచి చట్లు కావిస్వీకారాది వర్ణించిరి. రామ దర్శనమున విగళిత దేహ్యాంతరమైన మహానందం దాను భూతి నందిన వైదేహుడు విభీషణుడగుట విశేషము.

అతడు తన వచ్చిన కార్యము విన్నవించును. తనతల్లో వాను రాముని చూచి తెల్ల' అచటనే కంటిష్టమైన అతనితోడ చావు' మని నాడని పల్కెను. రాముడభయ మిచ్చెను. బ్రహ్మో వరము రావణుని కున్నదని విభీషణుడనెను. రాముడు 'బ్రహ్మో వరము మాట బ్రహ్మ చూచికోవలయును. నేనతని మూర్ధదశ కమును తీప్ప విశిష వధ్యాలలో ప్రాణాపహారి యొనర్తు'నని ప్రతిన చేసెను. ఇది రాముని సాధు రక్షణాదీక్ష.

విభీషణుడు రాముని కాలస్వరూపునిగ దర్శించిన వాడు. ఇంద్రజిత్తు నికుంభిలా యోగమునకు పూనుకొనగా 'అతడె అంగడు కాలమను వాడనలాధికుడన్న యర్థమున' అను మాటలలో రాముడే ఈ కాల తత్త్వమను ధ్వని యున్నది. రామ లక్ష్మణులు, సర్వ వానరులు ఇంద్రజిత్తుచే బ్రహ్మాస్త్రబంధితులైనపుడు ప్రాణవంతులైన వారి వద్దకేగి 'ప్రభువు రాము మూర్తి బ్రహ్మాస్త్రమును మన్నించెనే కాని ప్రమాదమేమి యులేదు. శేషు ప్రాణుటి కాయన తేరు కొను' నని అందరికిని వరుసగ చెప్పి

1- సుందర- సంధ్యా- 307 వ

వారి భయము పోగొట్టును. మానవ శక్తి మంతుడయ్యే బ్రహ్మస్త్ర మును గౌరవించుటకే బంధితుడైనట్లుండెనని అతడెరుగును. అతడు రామ తత్త్వము, రామ సేవకుల తత్త్వము తెలిసినవాడు. రావణుడు లంక యందుండి మే విభీషణుడింతటి రామ సేవా పరుడని ఎరుగును. 'వాడు రాఘవుని లక్ష్మణు రక్షణి సేయు వాడు యోధ వరుడు'[1] అనుకొనును. యుద్ధమందు క్షిప్ర ఘట్టములలో విభీషణుడు రామునికి కొనర్చిన వాక్సాహాయ్యము గణనార్హము.

సమాజమున సాత్త్వికుడైన విభీషణుడు శ్రీరామ చంద్ర కథా శ్రవణములో అతని యందు అంతరమైన భక్తిని సంపన్న మొనర్చు కొని రావణాంతఃపురమందున్నను తన అంతఃకరణమును రామ తైంకర్యమొనర్చిన భక్తుడు. అతని భార్య సరమ, అతని పుత్రిక కూడ ఇట్టివి వాళ్ళే యని వాల్మీకిలో సూచనలు కలవు. రామ విరోధమున బాధపడు సేతకు వీరు ధైర్యము కల్గింతురు. సత్త్వ ప్రకృతి గల కుటుంబమది.

"ఒక జీవి యొత్త్వ లక్షణ మొక టొకటూ, వాని మూర్తియం
దున మొగమం
దొక తీర్పు వేసమందున నొకటట్టిన యింటి యందు నొప్పారు
నహో!"[2]

విభీషణుని ఇంటి నిర్మాణము, వేసము సాత్త్విక ప్రకృతిని వెలార్చును. రావణుని అంతఃపురము, ఆకారవిశేషము అతని దర్పాహంకారములను, విపరీత వాంఛా సమృద్ధిని, రజోగుణాధిక్యమును స్పష్టపరచును.

విభీషణుని ఇల్లు చూచినమే అతని సాధు ప్రకృతిని, శాంత స్వభావమును గుర్తించిన వాసుమ నొప్పవాడో! అట్లు తీర్పించ, జేయగల విభీషణుని ప్రకృతి నొప్పదో! వానినట్టి తీర్చిన విశ్వనాథయే నొప్పవాడో! దానవులలో సత్త్వమునే రామునికి చేరువ్వే రాము సాన్నిధ్య సేవా భాగ్యములందిన భాగ్యశాలి విభీషణుడు.

---

1. యుద్ధ - సెండ్రజిత్ - 155 పు॥
2. సుందర - పూర్వరాత్ర - 224 పు॥

4.46 కుంభ కర్ణుడు:

కామ పురు షార్థ ప్రధానమైన రాక్షస జాతిలో పురు షార్థముల సమ పాళమును గూర్చి సమ్యగు శీలనము చేయగల విచక్షణా శాలి కుంభకర్ణుడు. "నాలుగు పురుషార్థములు అను నాలుగు గుర్తులు కట్టిన బండి సమముగ వున్నపుడే జీవన యాత్ర సుఖముగ నగును. ఒకటి ముందుగ నేడిన ఈ జీవితము ఏ చెట్టు నకు లాకునో! శిలకు ళ్ళి కొనునో!" 1 అని రావణుని కుపదేశింప గల సత్వ్యగుణాభిమాని, ధర్మరతుడు కుంభ కర్ణుడు. సత్వ్యగుణ సంపాదిత ములైన లక్షణాములలో ధర్మా ధర్మ విచక్షణ యొకటి. ఆర్ద్రత ఒకటి. సత్సందర్శన మొక టి. ఈ మూడును — — — — — — — — కుంభకర్ణుని యందు సంపన్నములే. దేహము నిద్రాగతమై యున్నను ఆత్మ జాగృతమై యున్నజీవి — కుంభకర్ణుడు. మేల్కొనుచునే ఉపదేశ చేసిన రామతత్త్వ వ్యాఖ్యానమును గాంచి రావణు డాస్థుర్యు డగుచు — అనుకొన్న మాటలు-

'నీ వెఱింగిన యది వాఁడు నేఁడు పూనిన మేను, దాని
లో వాఁడు నీ వెఱుఁగుసుటలు, తొలినాళ్ళ దొలినాళ్ళ వాఁడు
జోవ్యఁడై యన్న భావములు సేకరించినది నీ వెయుఁగ
వావంక నివ్వోలి పోదు' 2

వని రావణు డాస్థుర్యు పడును. వాని శోకర దేవతనకు, జేవ నికి ఎంత టి వ్యాఖ్యాసము! రాక్షస దేవతలలో రమ్యమైన భావన!

కుంభకర్ణుడు మేల్కొని నంత రాక్షసులు అంతవఱ కైన సర్వ రామాయణమును తెల్పగా, వినుటలో నే అవగు రాముని విక్రమమును, చాపకళా వైదగ్ధ్యమును తెక్కలే యును. వంకర టింకరలను ఏడు తాళ్ళకు ఒక బాణము, అంతటి బల మున గల శీఘ్రతాయు వాలికి ఒక్కటే బాణము- ఈ పాండిత్య మచింత్యమని వివేకముతో విచక్షణ చేయును. రావణు డో మాటలకు అవని నిద్రకుత్త వేడవేదని పరి వేదనచెన్నట్లును.

---

1. యుద్ధ - కుంభకర్ణ - 248 పు"
2. " - 279 పు

"అతడు సన్నివేశమూహించెను. మేకు అనకుండు ప్రేమ. ఈ సుకు
నందు తిరస్కృతి. 'అన్నకునకేను మే ప్రియకుసంపదయు భోగమయుంబు
నొసగితిన' "1 అని తాను పెంచిన తన తమ్ముడే శత్రుపక్షము వాడై
రని కరుణ కల్గుసట్లు, కోపము మూర్ఖునట్లు పలికిన రావణుని మాట
లకు -

"మునిని కుండెడు నీళ్ళ క్రుమ్మరించి నట్టి లయమ్మెను నగ్నివిధిం
గనుల శీర్ష్యసికొని కుంభకర్ణుడు పని మే రావణుండు ద్రుహానమో
ర్వమగ, నూడ" 1

అని విశ్వనాథ కుంభకర్ణు ప్రతిస్పందనను వర్ణించుటలో అతని
ఆర్ద్రప్రవృత్తి ప్రస్ఫుటమగును. ఆశైలని శకాయునితో ఇంకొక
కారుణ్య ప్రవాహము రావణుని కన్నులలో నెమ్మగిలఁ జేసినది.
ఈ ఆర్ద్రతయే కుంభకర్ణుని రామరసాస్వాదన సమర్థుని చేసినది.

అతడు రామ శత్రువై పరోక్షముగ రామశిష్యుడై
అతని మార్గమును తానాదర్శముగ నెంచి ఆచరించును. రాముని
ధర్మ వర్తన మాతని నాకర్షించును. రఘురాముడు తండ్రి పయ
ఆదరించి వనములకు వచ్చెను. తాను అన్నపటుకాదరించి రామ
వధకై చేసెను - ఇది అతడు తెచ్చిన సామ్యము. పితృవాక్
పాలన ధర్మమొసర్చిన రాముడు భ్రాతృవాక్ పాలనలో తనకు
గురుస్థానము. తండ్రి మాటపై అడవుల బట్టి, అపహృతయైన
భార్యకోరకై సాగరమేది లంకకు వచ్చిన ధర్మమూర్తి 'ఆ రథము
రాముని నెమ్మోమదింత తియ్యగా నుండునో త్రోవఁ గానవదన
మూరును నున్నది రాక్షసేశ్వరా!" 2 అని రామునిలో యుద్ధములో
రసము నాస్వాదింప మూనిన సవ్యాజయుడు కుంభకర్ణుడు. నేమి
అతని ధర్మా శిరతి! సుస్థిర్మతి పాలిణిత!

కుంభకర్ణుని శుభపరాక్రమముపై రావణునికి అత్యంత
విశ్వాసము. "వేని తరంబాతని, పెండ్లాం! మొదలు వానిం
గెల్చుటే లేదనన" 3 అనునంత నమ్మకము. తన మదిలో రాముని
పరమేశ్వరత్వమును గూర్చి రేగిన సంశయ నివారణకు రావ
ణుడు 'ఉగ్రదోశ్శిరు' డన కుంభకర్ణుని పంపును. 4

1. యుద్ధ - కుంభకర్ణ - 260 పు"
2. " " - 265 పు"
3. " - 175 పు"
4. " - 171 పు"

" ఆ పాపి చండి తినకుము చూపులు వెలుగందరేపు సూర్యోదయమో
లోపున వాని శవంబును జూపుము పింపుము నాకు నయన సుందర శవ
మునకున్ - 1

ఇంతవరకు రావణునికి కుంభకర్ణునిపై నున్నది. దాని వెనుక రామ్మడుఅందరిని మించిన నారాయణుడా అను సంశయమున్నది. కాని అది కుంభకర్ణునితో అనడు. అయినను దానిని గ్రహించి పలికినట్లే యున్నవి అతని మాటలు.

మహోదరాదులు తనతో వత్సమనగా 'మీరు నా తోడనేటికి మిత్రులారా! దారపుత్రులు గలవారు మీరు, మరియు నేనేకరథుండను మహాబలుండ". 2 రామపరాక్రమమును గూర్చి విన్న కుంభకర్ణునికి తనను రాముడు సంహరింప గలడని తెలియుచున్నది. మీరెందులకు భార్యాబిడ్డలు కలవారు - అనుటలో ఈ భావము ధ్వని. 'నేనేకరథుడను మహాబలుడ' నను అన్నగారికి తనపై కల ప్రేమకు, నమ్మకమునకు సంతసించి అన్నమాట. తన దేవాము అల్పుల వలన వశింపదు. తనదేవ బలమునకు తోడు ఆ ఉమానాథుని దైవబలమున్నది. అది తనకెరుకయే.

" ఆ రామమూర్తి నారాయణుండైనచో నతని విల్లును వార్ష్ణేయ మెడలో

శ్లో॥ మనము భయపడవలయు, సంశయమెయున్న
నన్నుఁ బంపఁడు సుమి దైత్యనాయకుండు
సర్వకాల సర్వావస్థావ సంయుతుండు
మనుజ భావ మర్యాదా రవాస్సవేత్త" - 3

రావణుని అంతరాంతరములు తరచి అన్నట్లున్నవి కుంభకర్ణుని మాటలు. రామతత్త్వమును సంపూర్ణముగ భావించి అన్నట్లున్నవి. తన మనసున శివుడున్నాడు. - - - - - - తన కల్పనశక్తుల వలన భయము లేదు. కాని వచ్చిన వాడు నారాయణుడైనచో తనలోని శివుడు కూడ తనను రక్షింపలేడని అతడెరుగును తుదకు నారాయణుడు కాకున్నచో తనకెవరి సాయము అక్కరలేదు. నారాయణుడైనచో ఎవరును తనను రక్షింపలేరు. ఇదీ కుంభకర్ణుని

---

1. యుద్ధ - కుంభకర్ణ - 244 పు॥
2. " - 271 పు॥
3. " - 272 పు॥
4. " - 273 పు॥

ధర్మము. అదని మాటలలో ఎంత ధర్మము! భక్తి! విశ్వాసము! కుంభకర్ణునిది తమోగుణమా? తత్వనిష్ఠ నిద్రయా! యోగమా!

రాముని శక్తిపై అంత నమ్మకముండి కేవలము అన్నగారి ఆజ్ఞపై అతడు కదలినాడు. సర్వ జీవులకు మనసున్నదికనుక ఊహలు చేయుదురు. కాని స్వామి కార్యము చేయ వలసినపుడు అంతకు రూపాలమైన ఊహలతో వెలార్చి పని చేయ వలయును కాని పెడి యూహలు వ్యర్థములు. సేవకునికి ప్రభు ధర్మమే అనుసరణీయము. 'దీ పొలమ్మో కాని నేలపై గల సస్య - - - వృద్ధి గూర్చి యూహా భూమి నాథు కార్యమం గూర్చి ప్రేషుననైనయట్టియెంత ఫలమొ యూహా యంత ఫలమో'[1] తన ఈ క్లేశము రావణుని ఉప్పులిని పెరిగినది. అయనకే అంకి తము కావలెను. తానెంత చెలిసిన వాడైనను ప్రభువు భిన్నుడై ఈ ఊహలు తనలోనవే అణచుకొని కేవలము ప్రేష్యుని వలె వేడలును.

తన కనుల ఎదుట పెరిగిన కుంభకర్ణుని ఈ వివేకము రావ ణునికే ఆశ్చర్యముగ తోచెను. కుంభకర్ణుడింత ఊహాశాలియని తానెరుగునే అనుకొని 'నీకు వానికి నెంత దవ్వు నేది వానిది యూహ వేలె'[2] అని మనసున అనుకొనును. ఇది విశ్వాధిపతి వరిలు వురిలో చూపిన వ్యర్థవిశ్వాసము. కొండవంటివాడు సుంచెలి సుతిమెత్తని భావన. నిద్రాగతుడైన వాడను కొన్నవాడిలో నిత్య జాగ్రతుడైన జీవుడు!

ఇట్టి జ్ఞానములో రాముడు యుద్ధ మొనర్చినపుడు తన సర్వ శక్తులు చూపును. కౌద్రాస్త్రముతో అతడు తన ముక్కో చెవులను ఖండింపగా అవడు రాముని తో అన్ని మాటలు చూడుడు- 'మిక్కిలి శ్రుతి విరహితముగ నక్కట! బహుదూర వాసనావేవ మలగన్ ముక్కులు చెవులను మొదటన చెక్కిదురటే మేమి సజ్జనశ్రీతి ముక్కులు చెవులు కోయుట ఎందులకో కుంభకర్ణుడు రామా![3] వాసనలు' అనేవి మనుటకు- ఈ వాసనలు ఇంద్రియ వాంఛలు. ఇంద్రియ వాసనల కతీతమైన స్థితిని రాముడు తన బాణ శక్తిచే రాక్షసుడైన కుంభకర్ణునిలో

---

1. కుంభకర్ణ - 275 పు
2. " - 278 పు
3. " - 395 పు

కల్గించుచున్నది. ఈ భావనతో 'రామా!' అను సంబోధనలో ఎంత ఆప్యాయత! దగ్గరితనము! తనపై యిట్లు కరుణ చూపెనని ఆనందము!

తాను తెలిసి తెలిసి రాముని పైకి యుద్ధమునకు వచ్చిన వాడు, వాలికి, విరాధునికి, ఖరదూషణాదులకు తనకు సామ్యము పెట్టుకోకుమని అతడు రాముని తో అనును. ఇది పైకి తన నిర్వేద ప్రకటనము! తనను వాలిని వలె, ఖరుని వలె కష్టపడి చంప నక్కరలేదు. వాసే రాముని కెదుర్కొ అతని చేతిలో మరణింప కోరికతోనే వచ్చినాడు. తనను రాముని దరి చేరనీయని వానర వీరులపై కోపమున మండి పడును అతడు రాముని చేరుటలో ఈ రహస్యమును విశ్వనాథ ఎట్లు సూచించునో చూడుడు-

'ప్రతిక్షణ నిరుద్ధ రాఘవ సమీప దేశ దమనుండనుచు నిలం
ధించు కపి సంతానంబుఁ దంతన్ మాన కోపావేశంబున లేశం
బును దక్కని మేనులుగాఁ జేయుచు, భీనులుగాఁ బాదతంబుల
కడ్డంబుగాఁ బడిన శైలాంసూలంబుల లాంసూలంబులు పూని
సాగరంబున విసరి వేయుచు' [1] కుంభకర్ణుడు రాముని దరి చేరుటకు, అతని చేతిలోనే అంత మొందుటకు ఎంత ఆరాట పడెను!

'మాయో మారితిమో చరాపగ మాయా వారణంబు చేయు మాగ్నణి
దూయంగవలసి వచ్చెను నా యెడ మాయలవి లేవు నాకాశోగ్రా!" [2]

'నాకాశోగ్రా!' అని రాముని బాణశక్తిని, శిక్షాస్మృతిని వ్యాఖ్యానించినాడు కుంభకర్ణుడు. మారీచుడు రామశక్తి నెరుగని మాయలో పడినందున రాముడది నివారించుటకుపక్రమించుచుండ అతనిపై శితేషువును మొదట పరపినాడు. ఈ పిమ్మట్ మారీచుడు రావణుని కోరికపై మాయాహరి ణమై రాముని శ్రమపెట్టెను. తనకు రాముని శక్తిని బాణసంధే శములేకమే గ్రహించు జ్ఞానము కలదు. వాడు మాయతో కాక వాస్తవ రాముని ఎదురుగ వచ్చెను.

కాని వచ్చినవాడు వైరముతో వచ్చెనుం యుద్ధము చేయుట తప్పని సరియై వచ్చి తన శక్తిని చూపెను. ఇది అంతనిశాపము!

---

1. కుంభకర్ణ - 398 వ॥
2. ॥ - 399 వ॥

"నా ర్షసత్వమిది నీరూరెడు శైలోష్ణమైన రుధిరము త్రావన్
శ్రీరుచిర గుణ సమూహము లూరిన నీ తీయనైన రుధిరము త్రావన్" 1

తాను రుచిర గుణ సమూహములో పూరిన రామ రుధిర పానము కొరకై వేదురు చూచుచుటు! ఇది కుంభకర్ణుని వైరభక్తి. ఈ నారాయణుని చేతిలో అంతమొంది మోక్షమందవలసిన జయవిజయులలో ఒకడు. అందుకొరకే ఆ జీవునిలో ఈ తపన. ఈ భక్తి. రాముని తో వైరము తప్పని దశలో శారీరకముగ అవనితో పోరాడును. మానసికముగ సన్నిహితుడగును. రామ భక్తి భావమును రిమ నిండిన ఈ జీవుడు రాముని చేతిలోనే ప్రాణము వదలిన వైరభక్తుడు. అదియే అతని శాప మోక్షకారణము.

కుంభకర్ణుని వధించుట శైవ వైష్ణవ అస్త్ర ఘాతములకు కాని సాధ్యము కాదు. ఇది పరమేశ్వర మహా సత్త్వ సంపన్నులైన జీవులకే సాధ్యము. కుంభకర్ణుని వధ విధానము ఆ మహాకాయుని శిరము రావణుని ప్రాకార గోపురముపై పడు నట్లు చేసిన అస్త్రము రావణునిలోని సంశయ నివారణకే. అది రావణుడు గుర్తించును. 2 (చూ॥ యుద్ధ - కుంభకర్ణ - 409-414 పు॥)

కుంభకర్ణుని శైలనిభమైన కాయములో మున్నుని మెత్తని హృదయమును, నిద్రలో మునిగి మత్తిల్లిన వాడుకొనుట నిలోని సూక్ష్మ విచారణా శక్తిని కుంభకర్ణ ఖండాది యందలి శివ స్తుతిలోనే సూచించుట విశ్వనాథ శిల్పవైభవము.

"నీ పరమ సూక్ష్మ తత్త్వా! దీపిత వ్యవహారాంతర ప్రవిష్ఠిత విభవా!
కాపురుష నిరాకరణ వ్యాపార శ్లేష్ణ రూప పరిణామ! శివా!" 3

ఈ సంబోధనలన్నియు కుంభకర్ణుని కన్నయింమనవే.

1. యుద్ధ - కుంభకర్ణ - 401 పు॥
2. రాక్షసులందును ముఖ్యులు పూర్వకముగా కుంభకర్ణుని తల వేమకుంభసమీప మున్నవే సాధ శిఖరంబు మీదుగా ద్రోసి నిలబడుసమయంలో పడి యేమో ద్రోసే - 408 పు॥
3. యుద్ధ - కుంభకర్ణ - 1 పు॥

47. ఇంద్రజిత్తు:

"నేనం చిక్కిన నాక్రీడుంటిని కదా నీకే శుభాద్రిన్న మే లా? నాకన్నను మించు పోటరులు కారా రాఘవుల్ తీవ్ర చ క్ష్వానారాచ భుజంగ రాజి, గతి పించన్ మృత్యు పర్యంతమై శీ నా నేటి శరాళికిం బడిక కారీసారి మమ్మోటికిన్" 1

నాగాస్త్ర బంధమోక్షణానంతరము, కుంభకర్ణుని మరణానంతరము కూడ ఇంద్రజిత్తులో రామలక్ష్మణుల శక్తిని తూర్చి విశ్వాసమేర్పడలేదు. అహంకారము తగ్గలేదు. అతడు దైవ్వాహంకారము యొక్క మూర్ఖభావము. 'దానవులకెల్లగా రాదు మానవులకు' 2 అనునది వాని నిశ్చయము. రాఘవులతని దృష్టిలో సామాన్య మానవులు. విభీషణ, కుంభకర్ణ, మారీచులు సీతారాము మహాత్మ్యమును ఆలోచనచే, అనుశీలనచే ఎరిగినవారు. ఇవనిలోని అహంకారము అనుశీలనకు తావీయదు. సత్యము నంగీకరింపదు. ఇది కారణమే ఆ రావణుని కుమారుడుగా అతని యన్ని లక్షణములకావచ్చును. తన తండ్రి అవివేకముతో సీత నపహరించెను. వానైనచో ఆ రామునే తెచ్చియుండును అన్నంతటి అజ్ఞానము, అహంకారము అతనిది. 3 కుంభకర్ణుని మరణానంతరము రావణుడు ఇంద్రజిత్తును పంపును. రామలక్ష్మణులను వధించి వమ్మనని అతడు రావణునికి శపథమొనర్చును.

ఇతడు అగ్ని ఉపాసకుడు, వైశ్వానర పూజాదురంధరుడు. అతనిని నమ్మి యీ శపథమొనర్చినవాడు. రామలక్ష్మణులను బ్రహ్మాస్త్ర బంధితులను చేయగా మరల నాకహరి మరణింపక ప్రతికి వచ్చుట ఇతని అహంకారమును కొలదిగ కలిగించును. 'వీరివైన మహిమలు బరువుగ నీచరించుచున్నే' 4 అని అతడను కొనును. 'పాపమ్ము నాదు మాయ యయి పోయిన దిక్కుటి మాయ యెట్టిదో!' అనుకొనును. (ఇంద్రజిత్-329)

---

1. ఇంద్రజిత్ - 108 పు
2. సంశయ - 310 పు
3. " - 309 పు
4. ఇంద్రజిత్ - 328 పు

అట్లనుచునే తన అస్త్ర సంతానమునే వారు మరణింపక తప్పదని 'మూడెద వారి రహస్యమేమో చిత్తము నందున' అను మరల మాయ యుద్ధమునే యెనర్చును. మేఘనాథుడే మూలకున్నిను చంపి తొలెదనన్న రాముని ప్రతిజ్ఞ అతని లో భయమును కల్గించును. ఉగ్ర వైశ్వానరమూర్తి రాముని బాణముఖమున అతనికి కన్పించును. తన శక్తి చాలదని యుద్ధమున విజయసిద్ధికి నికుంభిలా హోమమునారంభించును. విభీషణుడు దీని భంగ పరుచుట అతనికి కోపకోమమై అతని నిందించును. అప్పటి విభీషణుని మాటలు విభీషణుని రామ తత్పరజ్ఞతకు, ఇంద్రజిత్తు అజ్ఞానమున కు నిదర్శనములు.

'నీవు అగ్నిని ప్రియపరుపదలచితివి. ఈ అగ్నికి నీ పూజా కార్యము జరుగుటకు ఎవరు ప్రియపడవలయునో నీవెరుగవు.' అనినాడు[1] రాముడే అగ్నికి అగ్ని. ఇంద్రజిత్తు అది చెప్పినను ఎరుగలేదు.

ఇంద్రజిత్తు మరణము పదునాలుగేండ్లు నిద్రాహారములు లేని వానివలన కాదగినది. అది అతని వరము. అందులకే అతని మరణము లక్ష్మణుని వలననైనది. లక్ష్మణుడే ఈ యుద్ధమున ఆదిత్యతేజమై వీరసేను. 'వైవస్వతం బైన వెలుగు ప్రాగ్దిశాభాగం బునందు సౌవర్ణరేఖలో, బొల్చె భూమతి శుంభాంస్యమందు'[2] 'ఇంద్రశత్రులం చనయుగ్మ ఖిలమునకు భూమికి దిగి వచ్చెనిమిడు మోహనమూర్తి యన్నింప'[3] అని విశ్వనాథ ఆదేవేషమును వర్ణించుటలో అంతరార్థమదియే. భూమిత్ర రామనామాక్షరస్మరణము చేసిన బాణమే రావణుని సంహరించును. రాక్షస సంహార సమర్థమైన ఆదిత్యతేజమే లక్ష్మణుని లో నెలకొన్నది.

రావణ, కుంభకర్ణుల వధ శ్రీరామునిచే నైనది. ఇంద్రజిత్తు వధ లక్ష్మణుని వలననైనది. ఇవియిట్లుగుట వారిలోని మూల, వరముల ప్రభావము, రహస్యము. రావణునికి ఇంద్రజిత్తు రణము లో లక్ష్మణుని రహస్యమవగతమైనది. వీడు రఘునాథుని తమ్ముడై కాననులకు వచ్చినది ఎందులకా! అనిపించినది. (ఇంద్రజిత్ - 414 పు)

---

1. ఇంద్రజిత్ - 397 పు
2. " - 402 పు
3. " - 406 పు

4. ముఖ రాక్షసుడు: ఇతడు ఖరుని కుమారుడు. ముమ్మోర్తుల తండ్రిని పోలినవాడు. ఆ అహంకారమెల్ల ఇతడుగా రూపు దాల్చినవాడు.

"చన విలువిద్యయే మేమో తనకే యస్మేరువు గొలుపు, దనరథ్యోత్తమ సిన జగము మెచ్చు పనులకు మనమున నవ్వికోను బ్రజకు మేలి పోయినదో' 1

నవి అతని అహంకార భాషణలు.

రాముని తో యుద్ధమున కేసుకుండ తండ్రికి వలెనే యితని కపశకునములు ఎదురుకొంగా 'ఎవరి అప్రియులకు ఈ శివము, అశివము - నేను శరవిద్యలో చతురుడను నాకేమి!' అని తండ్రి దర్పము వంటి దర్పమునే చూపును. ఇరుపురికిని ఒకే మాటలువాడుటలో 'ఆత్మావై పుత్ర నామాఽసి' అను నర్థమును విశ్వనాథ నిరూపించిరి.

ఇతడు మిక్కిలి బలశాలి కావుననే రావణుడు ఇతని మరణముతో రాముడు దామోదరుడను నిర్ణయమునకు రాంగలిగెను. రాముని తో ఇతడు 'నేనెవరో నీవెరుగవు. నేను ఖరాసురుని సుతుడను. నేను ఆనాడు జనస్థానమున నుండిన లేనాడు నీవిచటనుండవు. ఈ రావణుడు కన్నులార్పనియక ఎందులకో ఆ సీతను గనిచెచ్చెను. బ్రహ్మని మృత్యువును నాచేతిలో వ్రాసినాడు.' అని నాడుట. అంత టితో ఆగడు. "లంకలో ధనుర్విద్యలింటి కొప్పులాకు విద్యనేర్చిన టితో ఆగడు. "లంకలో ధనుర్విద్యలింటి కొప్పులాకు విద్యనేర్చిన ఖరుని కొడుకునైడు. అతడు మన మీదికి వచ్చునను జ్ఞానమే లేని అథమమతివి. మహాధన్వి యీతడు. శైవధనుస్సు నెత్తెను. వంకర లను ఏడు తాటి చెట్లనే నేసెను. వాలిని కూలనేసెను." అన్నీ ప్రబలమాట లు నీకు మత్తెక్కించినవి. నేనే ధనుర్ధృత్తనుగని నీకు ఒడలు తెలి యుటలేదు." అనుచు తన అహంకారమును రాముని కాపాదించిన అవివేకి.

నీదురక్తమునేత నట్లకట్టించెదలంకనేల' 'జఘించెద నీదుశౌర్యము శిలీముఖ వినిర్మితమైన జ్యాఘోషణ' అను ఈతని దర్ప భాషణములకు బదులుగా రాముడు పరిహాసము పాడు సుచు నొసగిన సమాధానము కల్పవృక్షమనందరీ అందరు. 'ఖరుండన నాకు గల్గె మమకార మొకానొకండంతరంబునన్

1. యుద్ధ - ఇంద్రజిత్ - 3వ పద్య

ఖరుని సుమంత్రు నేవను చాత్మకముంగొని నేన వచ్చితిన్
పెలులను దానవాళిని సపి ప్రభులందెవఁటో వధించు,ని
న్నిరయగ నిట్లే పంపు ఁడని యూజ్ఞ మొసంగితి వానరాళికిన్ 1

ఇది రామని చమత్కారము. మకరాక్షుడు ఖరుని కొడుక
న్న కారణమున ఖరుని పైగల అభిమానముచే ఇవనిని వారిచే
వేరిచే కాక తానే వధింప వనెనని పిలిపించి కొనెనట. 'వధిం
చుటే కరుణాయన్నచో అది నీయందే' అని వాలి పల్కిన మాటలను
బట్టి ఆలోచించిన ఈ మాటులలో సత్యమే సంచరించును. ఒకవిధ
మున ఇది ఎత్తిపొడుపు. పరిహాసము. వేరొక విధమున పరమాత్మ
దయా ప్రవాహము. రాముని చేతిలో మరణించు అవకాశమే
రాక్షసులకొక వర ప్రసాదము! మోక్షము.

19 త్రిజట :- రాక్షస స్త్రీలలో త్రిజటది ఉత్తమ సంస్కారము.
ఆమెకు సీతారామ తత్త్వమంతయు స్పష్టములా భాసించినది.
పారమార్థికమైన సత్యము ప్రాపంచికమైన సత్యమున దర్శన
మిచ్చినది. అందరి యాథార్థ్యమును ఆమె అనుభవములోనికి
తెచ్చుకొన్నది. ఈ సంస్కారము కూడ ఒక అదృష్టమే.
రాక్షస స్త్రీలకు సీత విషయమున ఉపదేశించినను అవసరము
కాని సీతారామ తత్త్వము త్రిజటకు తనంత తానుగ స్ఫురించెను.

స్వప్నములో తాను గనిన సీతారాములసరి యోగము
తనకు కల్గించిన ఆనందానుభవ స్మృతిని జాగ్రదవస్థలో రాక్షస
స్త్రీలతో పంచుకొనగనెంచిన సరస హృదయ త్రిజట. ఆమె వర్ణన
లోని అనుభూతి మధురాతి మధురము. ఘనాత్మునితో స్వామి
కరములు కూడువేళ నామల మణిలు, ముత్యములు కలబోసిన
ట్లున్నవట. రాముని నవ్వులు తెల్లని పాలవెల్లి వెల్గులు. సీత
నేమలు బిసరు వాములమాంస్లు. ఆజనక సుత కరగ్రహము
'ఘర్మనయ బాహుడు రాముడు' గైకొని సాముజ కుంభపీఠిపై
అధివసింపఁ జేసెనని, సీత అంకుశముతో లక్ష్మీపతునద

1. యుద్ధ - సెంప్రజిత్ - 318 పుట

లించు చుండ భూమిత్రి ప్రక్కనే నిలచి చామరము వీచు చుండెనని వర్ణించుము. సచ్చిదానంద స్వరూపము త్రిజటకు సాక్షాత్కరించెను.

వాల్మీకి ఇట సీతా స్వరూప వర్ణన చేయుచు త్రిజటమున్న మున్న

భర్తృరంకా వ్రమత్పుత్ర తతఃకమలలోచనా
చంద్ర సూర్యౌ మయా దృష్టౌ పాణినా పరిమార్జతో' 1

అనును. సీత భర్త లోడ్డపై నిలచి సూర్య చంద్రులను చాకుచుండ తాను చూచితినన్న త్రిజట వర్ణన సీతా పరతత్త్వ సూచకము.

"శివాకాశే మంచే పరమశివ పర్యంక నిలయాం'
భజంతి త్వాం ధన్యాం కతిచన చిదానంద లహరీమ్" 2

అను సౌందర్య లహరిలోని దేవీ తత్త్వమిందు భాసించును.

విశ్వనాథ ఈ రూపులో సీతను లలితామూర్తిగ చిత్రించుట త్రిజట వర్ణనలో అధికముగ భాసించును.

"ఒకసారి దంతి నాయక కుంభపీఠికా చిత్రాసనమున నాసీనయగును
నొకసారి ప్రాణినాయకు వంకపీఠికా స్నిగ్ధ దేశమున నాసీనయగును
నొకసారి లోక పాలక సమాజ్ఞా చక్ర నిభృత పాలన కళానేత్రయగును
నొకసారి సతి కదంబక పర్ణశాల రక్షక సాధు మంజుల చిత్తయు నగును
శీఘ్ర ముద్ర గణంబులు చంక్రమణోర మధుర కఠోర సంరావములలోడ
మనుజనాథు
మురుద మొలనూలు బంగరు మువ్వలట్లు రామసేవోని యొక విశ్వ
రమ్మ సలుపె" - 3

ఈ వర్ణనలో -
'పరమశివ పర్యంక నిలయాం' అని వర్ణితమైన దేవీ షట్చక్రములలో నివర్తించిన ఆజ్ఞాచక్రమున క్షేత్రికాలము మెరపు వలె మెరసి ఉపాసకులకు పాడసట్టు దేవీ, ధర్మ రక్షణార్థము సాధు రూప మున దాల్చిన రూపు త్రిజట కాంచెను. సీతా స్వరూపము ఆ శక్తి స్వరూపమే.

ఆ పిమ్మట త్రిజటకు రాముడు, లక్ష్మణుడు, దంతంద్రుడు లేక సీత యే భాస్వచ్చంద్రులే కనులునా ముంటి వివరించుచు కనవచ్చినదట. "అహంస్మాతే సర్వం తవ నయన మాత్రోక్తమయా
త్రియా మాం వామంచే స్థిత రజనీ నాథ కిరణా"
సౌందర్యలహరి - 44 శ్లో॥

---

1. వా. రా. సుందర - 27 - 14 శ్లో॥
2. సౌందర్యలహరి - 8 శ్లో॥
3. రా. క. సుందర - పరభాగ - 349 పు॥

అని శంకరాచార్యులు వర్ణించిన దేవీ స్వరూపమే ఈ సీత.

ఆమె నఖాంత కాంతులే తారకలుగ, ఏకసమంతయు ఆమె తనువే పరివ్యాప్త మైనట్లుగ కాంచిన త్రిజట దర్శనము 'సీతాయా శ్చరితం మహత్' అను తత్త్వమునకు భాష్యము.

ఆవెంటనే రామునికూడ అట్లే సర్వ సృష్ట్యుపసంహార పున ర్నిర్మాణ సమర్థుడుగ చెప్పుటలో విష్ణునాభి శివనేత్రాలోక్య రే అన్న సత్యమును త్రిజట దర్శనమున నిరూపించిరి.

రాముడు విశ్వనటనీట ఈ చరాచరమైన సమస్త ధాత్రి సమహాచల శైవలినీ భరంబున మ్రుంగెనట. ఆయన ఆస్య సహ్యారమున సమస్త భూతమయము ప్రవేశమునందుట, వినిర్గమించుట జరుగుచున్నవట. వియచ్చర మూర్తి యైన రాముని త్రిజట ఈ బ్రహ్మాండమంతయు నిమిడించుకొన్న విరాణ్మూర్తిగ దర్శించెను. 1

"యతో వా ఇమాని భూతాని జాయంతే, యేన జాతాని జీవంతి తత్ప్రయంత్యభిసంవిశంతి, తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి" 2

అని చెప్పబడిన పరబ్రహ్మ తత్త్వమే ఈ రాముడు.

ఈ దేవీ స్వరూపము, పరబ్రహ్మస్వరూపము వర్ణించుట వాల్మీకికి వ్యాఖ్యానము చేయుట. ఇరువురు నొక వెలుగున చెరి సగమన్న తత్త్వమునకు నిదర్శనము ఈ చిత్రణము.

రావణ కుంభకర్ణుల మరణము, విభీషణుని రాజ్యాభిషేకము, వానుమ విజృంభణము - అన్నియు త్రిజటకు కలలో కనవచ్చుట వాల్మీకము నందు వలెనే కల్పవృక్షమునందును కలదు. రామ సన్నిధులు అధికులగా తేల్చి వేసిరి. త్రిజట మాత్రము - 'ఒక వేళ యుద్ధమే జరిగిన లంకలో భద్రమైన చోటు పడితి లేవ యున్న బొక్కి చోటే. ఆమెను చంపిన ఆ సుంత మేర కూడ తల దాచు కొనుటకుండదు' అని విశ్వాసముగ పల్కును. ఆమె వంకకు రెండు నెలట... పోవలదని వారించును.

1. తాళ్ళ సుందర - పరరాత్ర - 359 - 360 పు॥
2. తైత్తిరీయోపనిషత్ - భృగువల్లి - ప్రథమోఽనువాకః. ౩ - i - 1 శ్లో॥

ఈ వైపరీత్యంతో రాక్షస స్త్రీలు భయపడిరి. శివకూడ భయపడినదట. ఈ స్వప్న ఫలమును బట్టి మన మెట్లును చనిపోవుదుమన్నది నిశ్చయమే. భీమును ప్రత్యక్షనిష్ఫలు యెందులకని రాక్షస స్త్రీలు మొండి సాహసముతో తనకేమి చేయగలరని శీత భయపడినదట. త్రిజట అంత నమ్మకము వారిలో కలిగించినది.

రావణుడు నాగపాశ బద్ధులైరని, ప్రాణములుడిగిరని రామ లక్ష్మణులను చూచి తెలుప ఆమె సంశయ నివారణకు యుద్ధ భూమి కేగినది త్రిజటయే. ఆమె వచ్చువరకు 'ఓనికి వచ్చుదుఃఖమును గొంతులో నాపుకొని ప్రతీక్షాపర మార్థ మూర్తివై' నిలచినదట జానకి. చూచి వచ్చిన త్రిజట వారిని చూచి చెప్పిన మాటలు త్రిజట విశేష దర్శనమునకు చిహ్నములు. "మేదిని మున్న మానవుల మేనుల నంగ భంగమైన మేరయైన శత్రువుల క్రమ్మని స్థలము లేదు. రక్తమునే తడవని చోటు లేదు. స్మృతి లేదు. కాలుసేతులు కదలవు. కాని ముఖములు మాత్రము "అమలీకృత పూర్ణ చంద్ర బింబములు." అనును. వారిలో జీవ సంచలనము కనరాక పోయినను ముఖ తేజము మాత్రము సజీవత్వమును చెప్పుకొనుచున్నదని త్రిజట విశ్లేషణ. నీ ఆలాపములు విన్నసీ రామునకే ఆపద వేసి యట్లుసనే డొకొంచు నట్లుంటి వనగా 'నేను కన్న స్వప్నములు వ్యర్థమై చనునా!' అని అమిత విశ్వాసముతో పల్కినది త్రిజట. 'నేను లేనపుడు నా పెదతండ్రి నాతో నేమనెను? నీవే మంటివని' సీత రామలక్ష్మణులు తప్పక త్రిపిరమే యుందురంటినన నీకు వేరు డొకటెట్లు వచ్చును లెమ్మని యూరడించును.

క్రూర రాక్షస స్త్రీల మధ్య సీతకాలంబనము ఆమె. సీతారాముల యుదార తత్త్వము స్వప్న ఫలముగ సాక్షాత్కరింపు కొన్న ఉత్తమ సంస్కారి త్రిజట.

=

4. రా. క - యుద్ధ - సంశయ - 356 పు.

శాపగ్రస్తులు

45. శాప గ్రస్తులు

(విరాధ కబంధులు)

వాల్మీకి రామాయణమున ఋషుల రామదర్శనము రాముని పరమాత్మగా నెరిగిన జ్ఞానమే తోడిదొంతిలోని పరమాత్మను ఆకృతి దాల్చిన మానవునిగా చూచి ఆ ఆనందమును మనసున అనుభవించుచు వైకి సామాన్య మానవునికాంచి నట్లు పలుకుట ఋషిమార్గము. శాపగ్రస్తులను విశిష్టజన్మాలు రాముని దర్శించిన విధము వేరొక పథమున నడచినది. ఇట్టి శాపగ్రస్తులలో విరాధ, కబంధులు మొన్నలు. (అవల్ల ఋషిగణము లోనిది కానని పట్ల ప్రసక్తము కాలేదు.) ఈ ఇరువురును అరణ్యకాండయందే కనవచ్చారు. రామదర్శనమే వీరికి శాపమోక్షమార్గము. రాముని కొరకైన వారి చిరకాలప్రతీక్ష ఫలించి, రామదర్శనమసలుతో వారిలోనున్న సంస్కారములు ప్రబుద్ధములై, రామునితో సంభాషణతో తమకు శాపమనిచిన మొనను పరమాత్మగా నిర్ణయించుకొని అతనినే మోక్ష మందుటకు ఆరాటపడిన జీవులు వీరిరువురు.

వికృతమైన ఆకృతి వెనుక, పూర్వజన్మ వాసనతో, శాపమోక్షార్థమైన అన్వేషణతో వేదన పడు జీవులు వీరు. వాల్మీకమున ఆలించించిన అర్థమునట్టి వ్యాంస్సిద్ధాంతిలో నడచినది వీరి రామదర్శన పరమార్థము. కల్పవృక్షము దానికి భాష్యమైనది.

1.5.1. **విరాధుడు:** సీతారామలక్ష్మణులు అరణ్యమున నడచుచుండగా సీతను పట్టుకొని విరాధుడు రామలక్ష్మణులను మోర్వ్వరని ప్రశ్నించును. జటాచీరధరులు, భార్యాసమేతులు, శరచాపధారులు, అరణ్యసంచారులునై ఈ అరణ్యమున తిరుగుదురేమని అడుగును. ఈ ప్రశ్నలలో అతనిలోని సంశయము తొంగిచూచును.

పిమ్మట తన పేరు చెప్పి సీతను భార్యగా చేసికొందునని, రామ లక్ష్మణుల రక్తము త్రాగుదునని బెదరించును. లక్ష్మణుడు నీవెవరని అడుగగా ముందు నీవెవరో చెప్పు మని గద్దించును. రాముడు ఇక్ష్వాకు వంశ క్షత్రియులమని చెప్పగనే విరాధుడు తన వృత్తాంతమంతయు విన్నవించి, నేను శస్త్రముల వల్ల అసాధ్యుడనని పరిచయము చేసికొనును. పిమ్మట సీతను వదలి పొండని, వారి ప్రాణములు తనకు వలదని పల్కి రాముని తో యుద్ధ మొనర్చును. కింత తడవునకు వారిని భుజములపై నిడుకొని పరుగిడును. అతని గమనము నాపుటకు రామలక్ష్మణులతని బాహువులను నేదిం తురు. విరాధ వధకొఱకు మోకాళ్ళతో, పాదములతో పొడిచి బాధించినను మరణింపడు. రాముడతనిని పూర్తి చేయుడమని లక్ష్మణునితో అనును. అపుడు రాముని తో విరాధుడు -

'పూర్వో ఒస్మి పురుష వ్యాఘ్ర శక్రతుల్యో బలేన వై
మయా తు పూర్వం త్వం మోహాన్న జ్ఞాతః పురుషర్షభ
'కోసలాన్సు ప్రజా రామ తాత త్వం విదితో మయా
వైదేహ్యా చ మహా భాగా లక్ష్మణేన చ ' ' మవాప్యసాం" 1

అనును. ఇప్పటి విరాధుడు రాముని పురుషోత్తమునిగ నిర్ణయించిన వాడు. ' ' ఇప్పుడు తనను భూస్థాపితము చేయ వలసినదని, అట్లైన స్వర్గ ప్రాప్తిని పొందెదనని శాప వృత్తాంతము రాముని కి తెల్పును. 2 రాముడట్లు చేయగా స్వర్గమునకేగెను.

ఈ కథయంతయు చూచినచో విరాధుడు తుదిలో రాముని పరమాత్మగా సంపూర్ణముగ నెరిగి తన శాప విముక్తి నాసగుమని వేడుకొనుట స్పష్టము. అంతకు పూర్వము జరిగిన సంభాషణ అంతయు అతని సంశయ గ్రస్తమైన అన్వేషణవలె

---

1. వా. రా - 3-4 సర్గ - 12, 13 శ్లో"
2. విరాధుడు కుబేరుని శాప వశమున వికృత రాక్షస రూపమందిన తుంబురుడను గంధర్వుడు.

తోచును. వారు తమనివరములు వెల్పువరకు నిలదీసి ఆ పిమ్మట 'కాంత వక్షస్థితి తే రాజన్ నిశోధ్యమమ రాఘవ'[1] అని తనను తెలిసి కొనుమని వివరించును. తనమరణ మెట్లో తెలుపును. ఋషిమాంస భక్షణమునే కడుపు నింపుకొందునన్న వాడు నీవను నాక్షేపించి మీరు పాండను మొండి పట్టుదల చూపును. కోతి వారితో కయ్యమునకు కాలు దువ్వినట్లు.నై దీ ఘట్టము. ఈ దృష్టితో చూచిన . . . రాముని చూచినప్రతిమిం డియు వారు తన శాపవిమోచన సమర్థులవలె నుండిరను సం శయములోనుండి, అది నిర్ధారణ కాగానే, రామునికి తన్నే చంప వలె నన్నంత కోపము వచ్చునట్లు, వైరమునని తెచ్చు కొనునట్లు వర్తించి తన మరణమును తానే ఆవాహించి, వన వధ- విధానమును తానే సూచించి, శాప మోక్షణ మందిన జీవ డుగ విరాధుడు కన్పట్టును. ఇట్లు పూర్వజన్మ వాసన తోడి విరాధుని జీవుని రామదర్శనమును ఏ యితర రామా యణములు కల్పవృక్షము వలె దీపింప చేయలేదు.

కల్పవృక్షము- విరాధుడు: రామలక్ష్మణులు విరాధుడు సీత నపహరించుటతో నిర్ఘోర పది చూచుచు నిలతురు. వారిని చూ చునే విరాధుడు- జటలు, వల్కలములు, బాణములు, చాపములు- ఈ సంధి దుర్భట వేషములతో ఎవరిని మోసగింప వస్తిరని ప్రశ్నించును. వారి వేషధారణము బ్రాహ్మణలక్షణము, క్షత్రియలక్షణము మిశ్రిత మైనట్లున్నది. అతడు తన సంశ యమును వ్యక్త పరచుటలోని నేర్పు చూడుడు- "నేను శూద్ర మాంసమును వాడను. మీరు ద్విజులా? కాదా! మీ నామధేయము లేమి?" అని ప్రశ్నించును. వారెవరో తెలి యక వారిని భుజింప నమటి ప్రాకే చెప్పిన కారణము. తన

1. వా. రా. 3-3-4వ్లో

సందేహము తీర్చుకొనదలచు ఆంతరంగము అంతరకారణము.

వారెవరో ఎరిగిన పిమ్మట విరాధుని మాట తీరు మారిపోవును. ఎవరో తెలిసిన ఆపేక్షముగ సంభోధించుచున్నవాడు "తల్లిదండ్రి మాట విడి అడవులకు వచ్చినవారు, మిమ్ము చంపి చెండులకు మేదాతిన మీరు పొండు' [1] అనును. వారు రామలక్ష్మణులని తెలిసినంతనే వారిని చంపవలెనను ప్రయత్నమునకు పెదులు వారికి తనపై కోపమును తెప్పించు ప్రయత్నము మొదలిడును. రాముడంతకు పూర్వమే లక్ష్మణునితో, తనకు పిత్రు వియోగాదుల కంటె జానకి దుఃఖమే ఎక్కువ బాధా హేతువని [2] అనును. అట్టి సీతను వదలి పొమ్మనుట రామునికెంత బాధను, కోపమును కలిగించును! కనుకనే విరాధుడు సీతను వదలి పొండని రాముని కోపమును ఆ మాటతో పెంచదలచెను. ఆతని పథకము ఫలించినది. రాముడు 'నీవే భూమిపై నాలుగు కాలములు నిలువవలెనన్నే సీతను వదలి పొమ్మో' అనును. విరాధుడు నవ్వి "మీరు నన్నే చంపెదమంటిరికదా! సీతను వదలిన ఏటికి చంపెద" రనిన "శ్రీరాముడు కుపితుడై యిట్లనియె" అని విశ్వనాథ వ్రాసిరి.

శ్రీ భూతిపాళి శ్రీరామమూర్తిగారు ఈ ఘట్టమును విమర్శించుచు "ఈ మాట [3] యీ కథనంతయు వెల్లించు నట్టిది. వాల్మీకి హృదయమును వ్యాఖ్యానించునట్టిది. విరాధుని వృద్ధవమైన జీవుని వేదన లీమలను ధ్వనింపజేయునట్టిది. [4] అనిరి. సీతను వదలి పొండనిన రామునికి తనపై చంపు చంపవలెనన్నంత కోపము వచ్చునని విరాధుడెరుగునా? కావుననే 'ఆమెను వదలిన మీరు నన్నే చంపరు. కనుకనేనా

---

1. అరణ్య- దశవర్ష- 56 వ.
2. " -46 వ"
3. విరాధుడు 'నన్నే చంపెదమంటిరికదా! సీతను వదలినచో చంపెదరన్నే మాట.
4. "రామాయణకల్పవృక్షము- అరణ్య కాండము"- శ్రీ భూతిపాళి శ్రీరామమూర్తి. విశ్వనాథ సారద- ప్రథమభాగము- పు॥162, 163

మెను వదలను" అన్నట్లు చెప్పినాడు. ఇది వాల్మీకమునకు విశే
షాధ యొనర్చిన భాష్యము.

రాముడు బాణములతో విరాధునెదుర్కొనుచుండ అత
డు రామునిశస్త్రములచే అశేషుడనన్నట్లు పట్టి తేరు చూడుడు.
"రామ! చూచితివా! నాదు ప్రాణములకును నీదు శరములకును
సంధచేసు వ్వే యల్ప సంబంధమైన వంచు' అవలించెనటు: నీ
ధనువును పనిచేయని పద్ధతి చేసెదనని వారిరువురిని తనభూ
ములపై కూర్చుండ చెప్పి కొని పరువిడుట మొదలిడును. ఈ చర్యలే
వారికి దగ్గరై వారిచే ఈ తనువును త్యాగితముగ చాలింపవలెనన్నీ
తపనయున్నది. రామలక్ష్మణులు విరాధుని చావుచ్చేదము చేసిరి.
అతనిని పూడ్చెదమని రాముడనుటతోడనే కల్పవృక్ష విరాధుడు
'శ్రీరామా! మంచి యూహ చేసితివయ్యా!' అని వానెదురు చూచు
ముహూర్తమరుదెంచినదను సంతోషమును వ్యక్తపరచును. వాల్మీ
కము నందు ఈ పట్టినకవి -

"తం ప్రేక్ష్య రామ స్సుభృశమ్ అవధ్యమచలోపమం
భయే ప్యభయద శ్శ్రీమానిదం వచన మబ్రవీత్" -(3-4సర్గ-భిన్న)

అనును. 'ఎంతకును మరణింపని ఈ విరాధునిచూచి అభయప్రదా
తయగు శ్రీపతి యిట్లనెను'. ఇట వాల్మీకి రామునికి వాడినవినే
షణములు రాముని పరమాత్మ తత్త్వ సూచకములు. ఇక విరాధు
నికి మోక్షమీయవలెనను తలపు శ్రీపతి యగు విష్ణువనుకవి
గి యతనిని పూడ్చి పెట్టుదమనినేమో యని పించును.

వాను శాప విమోక్షుడగుటకేది కావలెనో ఆ
డైవ మోచుట విరాధుని కానందమైనది. తన శాప వృత్తాంత
ము తెల్పును, ఆది నుండియే వాను రాముని స్తుతించినని
కల్పవృక్ష విరాధుడిట్లనును.

"--- --- నీ కటి వేచి యుంటి ప్రభువా! దివ్యోద్యన్మణి భూషణ
శ్యాంపా నీరద మూర్తి! నిన్నిం కటు చింపం జాలకేమ్మయ్యెడున్"
(అరణ్య - దశవక్ష - 79పద్య)

ధనుస్సు రామావతారములో రాముని సృష్టించుట కొరకు చివ్వమ్ము. నిన్ను చూచి సృష్టింపలేక పోవుట యెటులయ్యో! అని నాడతడు. అతని జీవసంస్కారమది. 'ఉవునో కాదో అనులవమును మానము రాము లక్ష్మణుల మని చెప్పినంతనే తోచది. ఆ పిమ్మట ఎంతతగ్గి మాటాడితినో చూచితివి కదా!' అని విరాధుడనును.

ఈ సంభాషణాసంతయు వాల్మీకికి వ్యాఖ్యానము. విరాధుని జీవుని వేదనకు విస్మయాధ పట్టిన అద్దము. రాముని చూచినంతనే విరాధుడు తన శాపమోక్షణ సమర్థుడను పరంధాము నిగ నెరిగినాడు. ప్రశ్నలచే సందేహము తీర్చుకొనినాడు. రాము బాణము తన మేను సోకుట కర్తవ్యముగ చేసికొనుటకు సీతాస్పర్శచే తన తనువును పవిత్ర పరచుకొంటినని విరాధుడు తన చర్యకు సమర్థనగా చెప్పిన విషయము అతని రామభక్తికి దర్పణము. శాపావసాన సమయమున పరమాత్ముని ఆస్పోషణలో వేదనపడు ఈ జీవుడు వారు కనబడినంతనే సృష్టించి, వారిని ప్రేరేపించి, తన మరణమునకు తానే ప్రచోదకుడై శాపమోక్షణమునరి దినాడు. తన పరకర్కారంభములు రాముని చేతనే చేయించుకొని, దశరథునికి పట్టని భాగ్యము తనకు పట్టినదని [1]సంతృప్తినంది నాడు విరాధుడు.

విరాధుని ప్రయత్నముతో పాటు రాముని కరుణయు అంతశ్లేషమైన ఘట్టమిది. రాముడు విరాధ వధను సూర్చి తరించునట్లు వ్రాయుటలో విస్మయాధ యారవాస్యమును వ్యంగ్యమొనర్చును. 'ఆరాక్షసుడు సీతను భక్షింపడు. మనమేదో దివ్యబాణ సత్యమే ఆమెను రక్షింపవచ్చునో! అతనిని చంపుటేల? ఇంత కసాయి తనమున చంపుటేల? ఇట్లు తప్ప అతనిని చంపుట కుదురదు. వంపవద్దనిన యిషుల నాతడు భక్షించుచుండెను కదా! తన

1. రా.క. అరణ్య- దశవర్ష- 82 పు.

పూర్వ జన్మ వృత్తాంతమును తానే ఎరుగును. ఈ దుష్టాచరణమెం దులకు? నన్ను చూచి పూర్వజన్మ స్మృతి కల్గెనా? 'మరి నన్ను వెదకు చు వచ్చుటి వనినాడు కదా!' 1 అనును. విరాధుడు శాపవిముక్త డగుటకు రాముడట్లు చేయక తప్పదు. ఇది ఆతని మోక్ష మార్గము. కాని రాముడు తానతనిని చంపుట ఋషుల రక్షణార్థమే అనేటి మానవ మాత్రునిగ రాముడను మాట. జీవుని వేదన తోడైన పుడే భగవానుని కరుణ ప్రసరించును. విరాధుని జీవుడట్టి వేదనాశాలి. అతని దేహము రాక్షసమే. కాని భావము గాంధర్వము. 'పైశాచిక దేహమే బలమె గంధర్వ భావానకున్' 2 అని రాముడనును. ఆ గంధర్వ భావనా స్మృతి రామదర్శనముతో ఉద్దీప్తమై అతడు మోక్షమందెను.

'పూర్వ జన్మ సదాజమైన గంధర్వత్వమును స్మృతిలో నుంచు కొని, తాత్కాలికమైన పైశాచిక దేహము లోడి మనుగడతో తద్దేహమును వదలించుకొను యత్నమున జాగరూకుడైన జీవి విరాధుడైన తుంబురుడు. తజ్జీవ లక్షణము గుర్తింపబడి చదు త్కర్షాపాదకముగ సర్వాశ్చర్యము చేయబడినవి కల్పవృక్షమునకై అను శ్రీ కేతవరపు రామకోటి శాస్త్రిగారు మాటలు ఇటు అవసరి స్మరణీయములు.

5.2 కబంధుడు: ఇతని కథయు విరాధుని కథ వంటిదే. విరాధుని కథ రాముడు సీతాదేవితో కూడి యున్నపుడు జరిగినది. కబంధుని కథ సీతాదేవి అపహృతయైన పిమ్మట జరిగినది. సీతాపహరణము వలన రామలక్ష్మణులలో పొడమిన

---

1. రా.క - అరణ్య- దశవర్ష-88, 89 ప.
2. " - 87 ప.
3. "రామాయణ కల్పవృక్షము- విరాధ వధ" - శ్రీ కేతవరపు రామకోటి శాస్త్రి భారతి, ఫిబ్రవరి - 1958.

వైన్నేము కబంధ సన్నివేశమున కన్పట్టును. కబంధుని ఘట్టము నకు పూర్వము అయోముఖి యను రాక్షసి సూర్పణఖ వలెనే లక్ష్మణ సౌందర్యమోహితయై వానిమోమా పెట్టుగా అతడామె ముక్కు చెవులను తరుగ కథ కన్పట్టును.

కబంధుని రాకకు ముందు రామలక్ష్మణుడు తనకు శుభస్పందనము కలుగ అపశకునముగ నెంతి ధనువు నెక్కిడి నడువు మనుచుని రాముని హెచ్చరించును. అంతలో వంచులకము ను పక్షి కూతనిని తమకు విజయమును ఈ శకునము సూచించుననును. ఇట్లు శుభాశుభ మిశ్రే శకునములకు పిమ్మట కబంధ ప్రవేశము జరుగును. తుదకు వారు తదను కూల ఫలమునే పొందుదురు. విరాధునిది ఆకస్మిక సంఘటన. కాని కబంధునిది రామలక్ష్మణులు ఆపద ఎదురగునని సిద్ధముగ నుండగ కూడ తామే మియుచేయు లేనట్లు జరిగినది. రామలక్ష్మణులను తన దీర్ఘబాహువులచే తన వైపునకు లాగికొని యితడును విరాధుని వలెనే తరచి తరచి వారిని వ్యధని తుది వరకు ప్రశ్నించును. వారివలె తెలియగనే వారిచే శిక్షితుడగుట తన అదృష్టమని శాపవృత్తాంతము వివరించి రాముని కోరకే ఎదురుచూచుచుంటినని దీనముగ పల్కును. ఈ జీవునిది కూడ ఒక ప్రతీక్ష. దాని కదిమే ఒక తపము. వారిచే అగ్నిసంస్కారము పొంది పూర్వపక్వతిగ మతిసాధ్యమే చేయునని, తన కోరిక నెరవేరి దివ్యస్థితి సీతాన్వేషణకు సుగ్రీవసఖ్యము సహకరించునని రామలక్ష్మణులకు ధైర్యము చెప్పి కబంధుడు నిష్క్రమించును. ఆదిలో క్లేశము కలిగించినను అంత మున సహాకారమందించిన వాడు కబంధుడు.

కబంధ వృత్తాంతమును కూడ వాల్మీకి చూపిన ప్రాణాధారములను పట్టి కల్పవృక్షము వాసిష్ఠానాత్మకముగ శచించును. ఇతని యందును విరాధుని వలెనే రూపము శాపవశాత్తు పర్వతమైనను ఆత్మ మాత్రము పరమాత్మ అన్వేషణశీలమగుటే

యున్నది. పూర్వజన్మ స్మృతితో నున్నది. ' ఆ కబంధుని జీవుని వేదన యందు బాధాత్మకము కలుగునట్లు ఈ కథను రచించినాడాయన' [1] అని శ్రీ భూళి పాళ శ్రీరామమూర్తి గారి పరిశీలన. ఈ కథను ఆ దృష్టితో ననుశీలింపవలెను.

అయోముఖి ముక్కు చెవులు లేకుండ అనుకోని సంఘటనగా కల్పవృక్ష కారుని చిత్రణ. ఆపద మేదో కలుగుటకు ముందు ఆసురి ముక్కు చెవుల ఖండనము కలుగుచున్నట్లున్నదే! అని గతించిన శూర్పణఖ కథను స్మరింతును. శూర్పణఖ కట్లు జరుగుటకై వాపవారణమునకు త్రోవ తీసినది. ఇది ఏ ఆపదకు దారి తీయునో అనుభయమున వారు ధనువు నారి ద్రుంచి వేసినట్లు విశ్వనాథ రచించిరి. తమ ప్రయత్నము లేకయే తామునడుచినట్లు, ఒకమహానదిలో అలజడికి అందలి పదార్థములు అనుకొనని విధమున సంచలించినట్లు, భుజబలోద్రేకమున తామె కట్టడితో కొలాగబడినట్లు వారికనిపించినదట. ఇట్లు తమ ప్రమేయము లేకుండ తమ గమనము జరుగుట సుగ్రీవ సఖ్యము వాలి వధ మున్నగు సన్నివేశములన్నియు వారి ప్రమేయము లేకయే ఒకదాని తరువాత నొకటి జరుగుటకు సూచకమని విశ్వనాథ వారిందరి రచనాస్రవమును వివరించిరి. [2] రామకథాపరముగ ఈ ఘట్టమునకు గల ప్రాధాన్యమిది.

కబంధుని జీవుని పరముగ చూచిన, అతని రామదర్శన విధానము స్పష్టపడును.

" వాస్తవార్థక ఘట్టులు నవన్నీ మిమ్మల్ని

---

1. 'రామాయణ కల్పవృక్షము - అరణ్యకాండము' - శ్రీ భూళి పాళ శ్రీరామమూర్తి. 'విశ్వనాథ భారతి' ప్రథమ భాగము - పుట - 166.
2. What is Ramayana to me - Page - 22.

లుగ్గ వారిదన్నో తేజులమూర్ఖ్నోశారు
లన్నిదమ్ములు వివశులై శసుర చేత" - (తరన్ని-శబరి-222పు)

కబంధుడు వారిని చూడగనే అతని దృష్టి వారి మాస్ మందని ఇద్దరి కార్తికములపై పడినవి. వారి ఆకృతి విశేషమైన సూర్య తేజమున్నై పడినది. వాల్మీకి కూడ ఇచట 'ఇదృశౌ దృఢధనుషౌ ఏవన్నో తేజో వపుర్ధరౌ' అని వారిని వర్ణించును. కబంధుని ఆకర్షించినది వారిలోని సూర్య తేజము. అమూర్ఖ్నోశార్యము. తన శాపమోక్షణ సమర్థులు వీరే కావచ్చునని పించినట్లున్నది.

" ఎవరయ్యో మీరిద్దరు ---

" సన్నని నడుములు, మిక్కిలి ప్రేమని యురములను, మూపు పంచిన శోభా సన్నివయవములను మధురాన్వేంబులు మీరు మోహనానన రుచుల్లై[1] అని ప్రశ్నించును. వారిని విసుటలద్దుకున్నైన వాడు అందమును ప్రశంసించును. 'మూపు పంచిన శోభా సన్నివయవములను బులో 'సమస్సమ విభక్తాంగ:' అను వాల్మీకి రాముని వర్ణన స్మరింయును. మధురాన్వేంబులు, మోహనానన రుచులు అగుట 'పుంసాం మోహనరూపాయ' అను ప్రసిద్ధిని తలపించును. వారిని చూచుటతోనే లీకావీతమైన వారి సౌందర్య మతనిని కట్టి వేయును. 'సుర సభా మహితాకృతులిట్టి మీరు నా - పట్టున కేమునెంచిరి' 'పని యది మేమి యిన్నటికి వచ్చిరి రధ్వమున తప్పి కాకులా డని దయినట్టి కారడవి' అని కబంధుని ప్రశ్నలు. ఇవి అతని అన్వేషణ శీలమైన, సంశయ గ్రస్తమైన చిత్తమును, పరమాత్మో అసునా కాదా అని తెల్సుకొను ఆరాటమును ధ్వనించును. వారి ఆభి జాత్యము, సూర్య తేజము, దివ్య పురుష లక్షణాము అతనికి వారే వన శాప వివోచన సమర్థులను భావనను తోపించి నట్లున్నది. అంతటి వారో ఆడవుల బట్టి తన వద్దకు వచ్చుట శాపము తీర్చుటకేనా అను సంశయము కలిగినది.

---

1. తరన్ని - శబరి - 237, 238 పు

రాముడు తన కంఠనాదమును విని భయమంది కాలము బలవంతము దోఃకేళి పరమేశ్వరులము, శ్రేష్ఠులము, నిత్య కాల వశులమై' అని దీనాలాపము లాడుచునే 'తనలోన తాను ప్రభువై కృతనిశ్చయుడై' లక్ష్మణుని వంక చూచును. "దోఃకేళి పరమేశ్వరులము' అనుటలో మన భుజపరాక్రమము చూపవలె నన్న రాముని సూచన గ్రహించి లక్ష్మణుడు కత్తిపై చేయినిడును. కబంధుడు ఈ క్షణము కొరకే నిరీక్షించు నట్లుండెను.

బాహుళ్యోదము వలన గాని అతనికి శాపవిమోచనము జరుగదు. వారిచేతిలో అంతులకు వలసిన సామర్థ్య సంభారమున్నది. పరాక్రమమున్నది. ధైర్యమున్నది. ప్రయత్నమున్నది. కాని వారిలో వారు దీనాలాపము లాడుకొనుచేగాని తనకు చంపు ప్రయత్నము చేయరే!' అని బాధపడు అతనికి లక్ష్మణుని చర్య ఉత్సాహమిచ్చును. అతని కోపము రెచ్చగొట్టుటకు తనచేతలతో, మాటలతో ప్రేరేపించును. 'ఏమో ఆలోచించుచు విమనస్కులై తెల్లమొగములతో నిలబడుదురేల! ఇక మీ ప్రాణములు పోయినట్లే! నాకు ఆహారము కండు' అని చనగర లాగికొనును. ఇది వైకి ఉత్ప్రేక్షము. లోపల ఆరాటము. విరాధుడు వారిని ఎత్తుకొని పోయినటు వంటిదే ఈ ప్రయత్నమును.

లక్ష్మణునిలో క్రోధము రేగినది. అన్నిటి వంటి రాము నిచంపుటకు వోడెవడని, వీని బాహువులు మన మిద్దరము ఖండింతమని రామునితో అనును. అది విన కబంధుడు వారి నింకను కవ్వించును. దరి చేర్చి కొనును.

"ప్రాణెడు లేవు నీ వాకడు మజ్జాతులే విదారింతువే
కనుమీ గిరుక పోవునేమె నటుకంగా జొండే రమ్మీర
మ్మని వాస్తంబులం బట్టి" కుక్షిమధ్య పాదప్రమున చేర్చు
కొన సేవును. [1] బరువైన బేములు కుక్షి వరకు రాజాలక

1. తరగ్ని - సబరి - 248 పద్య

బావుమరుల వద్దనే నిలచి పోవుటంచే రామలక్ష్మణులు వానికి తెలిక గా బావుచ్చేదము చేసిరలు. దానితో సాళలు తెగిన మహా వృక్షము వలె కూలి, తెప్పరిల్లి, 'మేరెవ్వరయ్యా' అని మరల దీన ముగ అడిగినాడలు కబంధుడు. వారు తమ చరిత్ర తెల్పిరి. అపుడు కబంధుడనును. 'నా బావుగాధ పర్వ్ మహా బంధము బక్కి ప్రేటు తో (పయ్యలగుట అద్భుతముకదా!' అనుచు విరాధుని వలెనే తాను తొలిసుండి మే వారిని సత్కరించిననుకు. "ఏనను కొంటినే (పభువ! యీవరు దెంచిరి వంశు లక్ష్మణుం డినవబుద్ధి తరిపటు వెట్లును దానలుకన్ భుజంబులన్ భీనిధి చెప్పునంచును మతిం చలపోసిరి, నట్లు చెప్పిన ట్లైనది యీ యభోప్సితము స్వాగతి ! స్వాగతి మీకునేప్రభో!1 అని స్వాగతము పల్కను. ఈ పద్మము కబంధుని అనేషణా క్రమము వంచటిని సమర్థించును. విశ్వనాథ వారి కబంధుడు మును చదివిన పిమ్మట వాల్మీకము చదివిన కబంధుడాడిన ప్రతిమాట వెనుక అతని చేవుని వేదన యొక్క ప్రతిధ్వనులు వినిపించును. ఈ వాస్తవ వేకుండ చదివిన ఉట్టి శూతులు వినిపించక పోవచ్చును. అతడొక రాక్షసుడు. యుద్ధ్యస్పృహమున రామలక్ష్మణులటు వచ్చిరి. ఆపద నివారణార్థమై వారితన రావు స్వేదము చేసిరి. అతడు వారి పేర్లు చెప్పిన పిమ్మట వారిని సత్కరించెను - అని పించవచ్చును. కథలో కలసి పోయినట్లున్నే సంభాషణలలో అంతరార్థ ధ్వని వాల్మీకి మార్గము. తద్భిన్నము విశ్వనాథ మార్గము.

లేకున్నే చనిపోవు స్థితిలోనున్న కబంధునికి మరల వారెవ్వరో అన్న ప్రశ్న యెందులకు? శక్తులు పోరలుచు చావు కొనుచు కబంధుడి ప్రశ్న అడిగినట్లు వాల్మీకమునందున్నది. ఎవ్వరైననేమి! మరణము మరణమే కదా!

---

1. రామా - శబరి - 258 పు.

కాని యిచ్చిన కట్టుకాదు. వన మరణ మెవరి చేతనైనచో శాప మోక్షణోపాయమునకు ముందుగ నిర్దిష్టమై యున్నది. ఈ జీవున కది తెలియును. వారు వీరా కాదా అనునది తేల వలయును. అది తేల్చుకొను యత్నమే ఆది మండియు చేసి తదుపరి నిర్ధారించుకొని తృప్తినందినాడు. లక్ష్మణుడో 'సూక్ష్మతరోవాచ్యే' అని, అతని రాక్షస దేహమునకు గల వ్యర్థాస్పదము చూచి ఆశ్చర్యపోవును. కబంధుని అన్వేషణకు ఆ ఆలోచనా మార్గమే సాధకమైనది.

కబంధుని శాపవృత్తాంతము విచిత్రమే. విశ్వ సాధ 'అశిరోఽనిమూని' అను పదమును కబంధుని పరముగ వాడును. అతడు సృష్టిలో అందరు వలె విధమైన మూసలో ఆకారము తాల్చిరని విధాత సృష్టిని వివరించి విస్తృత రూపము తాల్చి భయపెట్టుచుండ, మని శాపమిచ్చే ఆరూపమే సాక్షాత్తమైనది. ఇంద్ర శాపమిచ్చే ఆరూపము మరింత వక్రమైనది. భగవత్సృష్టి పట్ల చేసిన వక్ర చింతనకు, ఇంద్రునెదిరించిన అహంకారమునకు విరాధునికి శిక్ష పడెను. మని, ఇంద్రుడు - ఇరువురును రామానుగ్రహమే శాప మోక్షణోపాయమని చెప్పిరనుచు " వారి వాయుందును, మునులను నాశ్రమకట్టి మనుచు మోహన మూర్తి! " అనును. ఇంద్రుడు, మునులు అవని అహంకారమును శిక్షించిరి. ఏ భగవత్సృష్టి నతడు విమర్శించెనో ఆ భగవంతుడే అతనికి సురూపమియ్యవలెను. అందరు చెడే మూసగనుండి రన విమర్శించిన తాను ఆ రూపమే కొరకే పరితపించ వలయును. అంతవరకును ఆ విస్తృత రూపము - తనకు భీమనవైన ఆరూపము అతడు ధరింపవలెను. ఇది శిక్ష.

కబంధుడు తాను వారిరువురినిక్కాంచి మునులను కొంటినని, ఇనకులులకు మునులవేసమేల అని భావించితినని

పద్మాలు తన చిరకాలపు అన్వేషణను వివరించును. ఈ వివరణ ఈ ఘట్టమునకు పరాకాష్ఠ.

మైథిలి ఎదురు చూచి చూచి నిరాశ చెంది ఆ యోగినాకనుల నీరు తుడుచుట కిట్లు చెప్పెనని నిరాశతో కథిక రాయిగా క్షుధాయం త్రముగ మారితి ననును. ఆ క్షుధాయంత్రము ఆలో చనగల యంత్రము.

చే॥ సింహంబుగావచ్చు జిల్లు లాడుచువచ్చు వనవరాహమ్ముగా
కావచ్చు స్వామి
వ్రణమైన కావచ్చు దిండుకాశోక చంపక వృక్ష వితతి కావచ్చు
స్వామి
శ్వేనంబు కావచ్చు, జిరజీవి దానవ్రోహ వరక్రోకములను
గావచ్చు స్వామి
భల్లంబు కావచ్చు, గపి స్వగాల బిలాయ భాలూకములను
గావచ్చు స్వామి.

శి॥ నాకు, బది క్రోశములను మింటను ధరిత్రి
భూత సంతాన మోక్ష ప్రముగ నొనర్చి
యెవరొ నేమలు నటుక్కుగా నెదురు చూచి
చేత కాని మృగాళి భక్షించుచుంటి" 1

ఇది కబంధుని ప్రతిజ్ఞ. పరమాత్మ తనచే రూపమున కటం క్షింపవచ్చునని ఈ ప్రతిజ్ఞను పర్యవేక్షించుచు, వానాకర్షించిన ప్రతి వస్తువు తన చేతులు నరకి శాపవిమోచనమై నసునెమై యని ఆరాట పడిన జీవుడితడు.

'అనేన వపుషారామ వధేఽస్మిన్ రాజ సత్తమ
యదృచ్ఛయాస్వామి సకాశే గంధర్వ సాధు రాగమ'
'అవశ్యం గంధర్వం రామో మన్యేఽహం సమ్యాప్రతి
ఇమాం బుద్ధిం పురస్కృత్య దేవానాస్య క్రూర కర్మణ'-2

అను వాల్మీకి వాక్యాలకు రసవద్భాష్యమే ఈ పద్యము.

1. ఉరణి- శబరి - 278 పు॥
2. వా. రా - 3-71 సర్గ- 16, 17 శ్లో॥.

రామలక్ష్మణులు వీరే యని తానె ట్లు నిర్ణయించె నో కబం
ధుడు చెప్పుటలోని సమంజస్యము చూడుడు.

"నీవరకు రామలక్ష్మణులె నీవిరి కల్పాలు మంచు మంపురుల్
చీపురులు ముష్ట సంచర దుశీర సమీర కుమార మూర్తులం
ధువు పెనులీత్ర త్రవ్వినమూల్కాను కొప్పరి పాలవంటి నీ
రవిసిన యట్టి పెద్దజలధై చనుదెంచిరి తీరు మీర్చలే" 1

నిట్టి రూపము చూచినంతనే తనకు తెలిసినదన్నమాట.
తనకు అగ్ని సంస్కారము చేయుమని రాముని కోరును, ఇత
డును విరాధుని వలెనే అది రాముని వలన తాను పొందుట
భాగ్యవిశేషమనును. లోక రక్షణార్థ కలిమడపు నిట్టిమహా
నుభావుడు మనకాలమున మనుటే అదృష్టమే. అత
నిచే తలకొరివి పెట్టించుకొను తన పుణ్యమే అన్నింటి
కంటె గొప్పదని అతడనును. ఇది అతని చిరకాలతపః
ఫలము. స్థూలశిరుడు, ఇంద్రుడు నడిపించిన నాటినుండి
లీలలపల రామనామ జపశీలుడై, వెలికి రక్కసి యై,
లోన సిద్ధమతి యై రామసాధను సూక్ష్మ భావించు చుండి
నని, తపించు చుండినని తన జీవుని తపస్సును తానే
వ్యాఖ్యానించినాడు కల్పవృక్ష కబంధుడు.

ఇతడొక్కడే కాదు. శాపగ్రస్తులందరును ఇం
తియే. అహల్య- విరాధుడు - కబంధుడు - అందరిశాప
విమోచన మూర్తమెరిగి రూపములు వైరూప్యమందినను
నిత్యరామ చింతన పరమైన జీవుని వేదనను విశ్వనాథనిరూ
పించిరి. అహల్య రాయిలై నను, నిట్టి తపమే యైన
ర్చినట్లు లోచును. ఆమె మోహము విచ్ఛిన్నమైనదే రామచర్య
నమసునని గౌతముని శాపము. ఆమెలో మోహమునిరస్త
మగుటకు అనంతమైన తపము కావలెను. ఈ శాపగ్రస్తుల

1. అరణ్య- శబరి - 278 పద్య

దేవా మెట్లున్నను భావము వివేచనాశీలము. వేదనామయము. నిరంతర పరితప అన్వేషణా సక్తము. దేహ మాలిన్య క్లాశన క్లోశనమునకు ముందే విరాధ కబంధులలో ఆత్మ మాలిన్యక్లాశనము జరిగినది.

కబంధుడు శ్రీరామునికి సుగ్రీవ సఖ్యమును చేయుమనుచు బోధించి సీతాన్వేషణ కార్యమునకు బీజము వేసెను. దయనీయమై దిక్కుతోచని స్థితి యందున్న రామలక్ష్మణులకు కబంధుని మాటలు కార్యసిద్ధియనున్న ఉత్సాహము కల్గించును. తన కెదురైన రాక్షసులందరు వనమే మడియుట, తనకు మేలు వచించుట చిత్రమని, మంచి వాండ్రే కావలె పడి రాక్షసులసుట చిత్రమని రాముడు తన సంశయ భీతి పల్కెను. నిజమున కిది యంతయు దైవసంకల్పమే. రాముని సేవా కార్యమునకే వారిరువురు ఈ ప్రాంతముల నిల్పబడిరి. ఇది లాత్కార మేమియు. కబంధునికి రాముని వలన శాపమోచన. రామునికి సీతను కనుగొందుమన్న నమ్మకము! ఇట్లు పరస్పర సహకారమందితిరు కొనిన కబంధునికి రామ లక్ష్మణులకు గల అనుబంధ మెట్టిది!

కబంధుడు ప్రయాణోన్ముఖుడై 'రామచంద్రా!' యన వారు కబంధా' యన ఉతని మాంస ప్రక్ష్వేంబను విమానము తెలివార యసువరకు', వీరు మలసి మొక్కిలసు వరకు బోరి నోకరు చూచుచుండిరట. కనులు చెమర్చెడి కమనీయ సన్నివేశమది. రామునిలో సీతాపహరణము తలన కలిసినవైన్న మును పోయి ధైర్యము కలిసిన, కొంతధైర్యము, కొంత రాజసము తొంగి చూచుట కవకాశమిచ్చిన కబంధుని పాత్ర రామాయణమున సదా నీయమే. ఇవని తో అనుబంధ మేర్పడకున్న రాముడు సుగ్రీవుని కిబులు వాలి సఖ్యము చేసి యుండవచ్చును. వాలి రావణులు మిత్రులు కావున ఇరువురికి సంధి జరుపవచ్చును. ఇది రావణవంశ నాశన మున్నచో వేదవతిగ సీతచేసిన ప్రతిజ్ఞ

నెరవేరుటకొరకుండ మనమెన్నడిది.[1] ఓమహా విశ్వనాథ ఈ :
పుట్టినప్పటినుండి రామకథలలో గల ప్రధానాంశమును సంగ్రహించుము-
ఇట్లు విరాధ కబంధులు సాలోక్యము
తీర్థము కూడి వచ్చిన జీవులు.

1. What is Ramayana to me- Page 122.

కల్పాంత జీవులు

4.6. కల్పాంత జీవులు

(జటాయు సంపాతులు)

రామ కార్యమున పశుపక్ష్యాదులన్నియు తమ సహకారమందించెను. ప్రకృతి అంతయు రాముని దుఃఖములో పాలు పంచుకొనినట్లు వాల్మీకి వర్ణించును. అద్రులు, సెలయేరులు తమ దుఃఖమును ఘోషలలో వ్యక్తీకరింప, చెళ్ళు, కుందేళ్ళు మున్నగు చిన్ని చిన్ని మృగములు తమ సంచారముల ద్వారా రామునికి రావణుడు సీత నపహరించుకొని పోయిన దిశను చూపినవను వాల్మీకి వర్ణనలలో ఈ ఉదాత్తమైన పరమార్థమే ఇమిడియున్నది. ఒకనాటి మానవుడు ప్రకృతిలో లీనమై ఆ ప్రకృతితో సహజీవన మొనర్చినవాడు. ప్రకృతి చలనములను మానవ జీవిత భాష్యముగ నూహించుకొన్నవాడు. అరణ్యవాసమున రాముడట్టి అవస్థే యందే యుండును. అతని సాహాయ్యమునకై సాధు ప్రకృతులన్నియు (జడ-చేతన) తమ సహకారమందించును. అందు జటాయు సంపాతులు పక్షి సంతతి.

"నిశ్చిత్య పక్షీ స్వగ్రీవం హేమవర్ణం ప్లవంగమాః
వాక్యాత్రేణాపి రామస్య కరిష్యే సాహ్యముత్తమమ్"
(వా. రా. 4-58-13)

అని సంపాతి వాక్కు. శక్తి మేరకు రాముని పనిలో చేదోడు కావలెనను ఆరాటము ఈ మాటలలో స్పష్టపడును. జటాయు సంపాతులు చేసిన రామ సాహాయ్యమున స్వార్థము, పరమార్థము కూడి వచ్చినవి.

"పైకిం జూచిన రామకార్యముగఁ గన్పట్టున్, సపిత్రాతమే
లాకృత్యంబుగఁ దోపవచ్చు మదిఁ బోలం జూచినన్ ధర్మమే
లాకైకర్మము, సర్వపక్షి మృగ మాలా భాస్యమున్ ముక్తిమే
ఱా కళ్యాణి పథంబు సర్వసుమనఃకాంక్షాభి సంస్పృష్టమున్"
(కిష్కింధ- అన్వేషణ- 386 పద్యం).

అని జాంబవంతుడే పరమార్థమునే వ్యక్తీకరించును. రామకార్య నిర్వహణతో లోక కళ్యాణము, ఆత్మ కళ్యాణము వైవ సంక ల్పాను సారముగా సిద్ధించుట రమాస్వామి. కల్పాంత జీవులగు జటాయు, సంపాతులు రామకథలో భాగస్వాములై రాము ని దర్శించిన విధానమును పరిశీలింతము.

1. జటాయువు :

'తాతా! యీ గతి నెట్టులైతి జగత్తత్త్వజ్ఞుడ నైవ్వడో శీతాంశేసిన వాడు ... ' 1

అని రాముడు జటాయువును జగతత్త్వజ్ఞునిగ నెన్నును.

" బహుమన్వంతర జీవి సాధుమతి యా పక్షీంద్రుండున్నత్ర్యంబకార్చస్సులి నిత్యసేవ వివాదాసూ భాగరూకుండునున్ వివాగ్రేష్ఠుడు ... " 2 అని సీత అతని మరణవేళ బాధపడుచు పల్కును. అతడు అన్నివైన వ్యక్తీకరమునందు నిత్యము పరమాత్మ సాక్షాత్కారమును అనుభవించు యోగి. కల్పాం తజీవి. జనక జారథు రాములను తత్త్వజ్ఞానమునే బ్రహ్మమూ ర్తులుగ, దశరథ బాంధవ్యమునే ఆత్మీయులగు తన బిడ్డలుగ దర్శించిన వాడు.

దశరథుని యజ్ఞము నాపరు చెంచిన ప్రధానమైన ఆప్తవర్గ ములో జటాయు వొకడు. పంచవటిలో సీతారాములక్ష్మణులతో నిడుచుండగనే ప్రథమ దర్శనము జటాయువుదే. 'విన్నో మా దశరథుని బిడ్డ' యనుచు నతడు రామునికి ప్రజాపతుల నాటినుండి వచ్చు తన వంశ చరిత్రను విన్నవించును. 'కోటి వత్సర పురాణోదార వాగ్వైభవ ధురీణుల అతని మాటలలో సీత పర వశించును. 'చిన్నప్పుడు నాయనగారు మమ్ము నంకపున నిమును

1. తరగ్ - శేషి - 160 పు
2. " - జటాయువు - 210 పు

జేర్చి యే కథలా చెప్పును నీ కథ లెన్ని చెప్పెద, గన్నామ సుమేయ్ నిన్నిష్టుడు నాయనగారు దివంగతుడు గాన' [1] అని రాముడు తన తండ్రితో సమానుడగు ఆత్మీయుడుగ జటాయువును పూజించును.

పంచవటి ఆరంభమున ప్రసక్తుడైన ఈ జటాయువు ప్రయోజనము సీతాపహరణ వేళ నిరూపితమైనది. రావణాపహరణము నుండి సీతను కాపాడ విఫలయత్నమొనర్చి, సీత వార్తను కనిపెట్టిన ప్రాణములతో నుండియు రాముని కందించి అతని శోకావేశ వ్యాదయమున కు ఓదార్పు కల్పించుట జటాయు పాత్ర ప్రధానోద్దేశము. కాగా జటాయువు ఎంతగొప్ప రామతత్త్వజ్ఞాత. రాముని గూర్చి అతడు రావణునికి చేసిన బోధలో రాముని లౌకిక, పారమార్థిక తత్త్వ వ్యాఖ్యాతవలె వ్యవహరించును.

'ఆయమ యెవ్వరో యెఱుఁగుదువా! యోగీశ్వరి! విదేహపతి కూఁతు
రయా
యగు యోస్సేతముఁడు రామునికో యెఱాపారత్మ మూర్ఛిఁతాత్మోచిన
సుక' [2]

రాముడు ఆత్మోన్నతుడు. ఈమె యోగీశ్వరి. ఆసీత సౌఖ్యమే తటముగ స్నానార్థమేతెంచగా నదిలోని నీరు ఆమెకు ప్రదక్షిణము చేసినట్లు వలయాకారములు తాల్చునట. సౌదామని కలిత స్తంభ ములవలె పైకి లేచి మునుకలు వేయుచు నమస్క్రియ సలిపినొత్తి అంబుజములు అంజలి యందు తాల్చునట.

'ఆయమ చేతనంబు తరువంతయుఁ బూవులు కాయలొను జూ
యాయమ కాలు మోపు ధర యందున రత్నము లిచ్చనిల్చుఁ బో' [3]

అనును. ఇవి యన్నియు సీత ప్రకృతి స్వరూపిణి, పరమేశ్వరి, లక్ష్మీదేవి అను అర్థమునే చూపును.

సీతా రాములను గూర్చి రావణునికి బోధించిన వారిలో

---

1. అరణ్య- పంచవటీ- 12 పద్యం
2. అరణ్య- జటాయువు- 115 పద్యం
3. " - 123 పద్యం

- జటాయువు వాల్మీకి వాడు. అందులకేమో 'పరిచిత పదార్థంబుల నిరాదరుండగు పండితంమన్యుని వలె రావణుడు మోహానుడగును' శతకము మళ్ళించెనట.[1]

పరమార్థము రావణునికి రుచింపలేదని జటాయువు లోకోక్తి చెప్పి చూచెనట. రాముని పటుబాహాశక్తియందు సముద్రములు, ఆకాశము భగవానుడు. ఇరుసైన్యమును కన్నుమూసి తెరచునంతలో కత్తెర వెట్టుట, శ్వాస రాముని జయించుట సామాన్యములా! యనును. సముద్రములు, ఆకసము రాముని ధాటికి భగవానుటలో విరక్తియొక్క అతిశయములో సకలసృష్టిని సర్వాంతకేళ ఉపసంహరించు ఉపనిషదంత ర్గతమైన పరమాత్మ తత్త్వ ప్రబోధము ధ్వనించును.

రావణుడు రామమహిమ విన్నదే కాని కన్నదికాదు. రామతత్త్వ మెరుగవలెనని అతని ప్రత్యక్ష దర్శనము కావలెనని జటాయువొక రహస్యము రావణునికి వచించును.

'అతని తోడి యుద్ధమునకై నిలుచుండి వాని రూపాది మనోజ్ఞతా సుషమలందున నాత్మ రమించుచుండ నే వాతని నమ్మినం బొడిచి యాత్మకు ద్రోహము చేసినట్లి నీ చేవము లోఁ, బ వాని బెస చేసిన ద్రోహమదెట్టి కార్యమో!"[2]

రాముడు తన రమణశీలమచే సర్వ జీవుల యందు సంచలనము కల్గించునని, అతనికి చేసిన ద్రోహము ఆత్మద్రోహమని, రాముని ఆనందమయుడను ఆత్మస్వరూపునిగ తెల్పినాడు జటాయువు. రాముని తో ప్రత్యక్ష యుద్ధమున రావణునికి రుచి సత్యమవగతమైనది.

"ఒకనికి గార్హపత్యము మలోకనికిం బ్రళయాగ్ని సేత యొ యొకనికి రామచంద్రునకు మూర్ఛిత శక్తికి గార్హపత్యము రి కమల గంధ భూమనకు విస్మృత ధర్మ మనుష్య భూత మూ

---

1. తరణి - జటాయువు - 134 వ॥
2. " -138 వ॥

త్తికి జనిలో మా సంచేయ పరిష్కృత వేద మయార్థ విధికిన" 1

ఆమె రామునికి గార్హపత్యాగ్ని. వేలొకరి పాలిట ప్రళయాగ్ని. ఆ అగ్నిని భరింపగలవాడు రామోడే. అతడు వేదవిధులలో విహరించు పరమాత్మ. వేద ధర్మము యొక్క మానుషావృతి. ఆతని సతి యైన ఆమెను కొని పోవుట అగ్ని ని తెచ్చి నడివేసంగిని చూరున పెట్టుకొనుట- అని జటాయువు సీతారామ తత్త్వమును బోధించినను రావణుడు పెడచెవిని పెట్టును.

భవమున్నంతర జీవిగ రామ రావణా వైరములోని రహస్యము జటాయువెరిగినవాడు. అందులకే

" కడనిపోవు మున్నుగాని మీ తరమున పంక్తిరథులు మరియు
బంక్తికంరు
లేవు రామునకును రావోక్ గొటికి నాకు గొట మిగిలినావ
మేని" 2

అనగలిగినాడు. తన చేతినుండి తప్పించు కొనినను రాముని చేతినుండి రావణుడు తప్పించు కొనలేడని అవధరుసును. ఇట్టి రాక్షసులను తానెంత మందిని చూడలేదు! ఆ భగవం తుడిముందెన్ని మహాత్కార్యములు చేయలేదు! అవిదాచెరుసును. ఆ జ్ఞానముతోనే ఇట్టి మాట అనగలిగెను. నీ కంచేమును పను అనేక మహా రాక్షసులను కంటినని, కల్పాది రాక్ష సులనే కాలదన్నితినని జటాయువు పల్కుట ఆతని 'జగత్త త్త్వజ్ఞత' కు నిదర్శనము. చెప్పి చెప్పి విసిగి వేసారినట్లు-

" అరా యిందాకటి నుండి చెప్పేదను నీ కావంత విన్పింపవే
ధరణీ సర్వ విశాల దేశము నసంతాజైన కాలంబు, నో
ర్వ శమా రూఢుడనుక సనాతనుడనుక్ కా! బిడ్డ-- " 3

---

1. అరణ్య- జటాయువు - 179 పద్య
2. " - 148 పద్య
3. " - 152 పద్య.

అని పల్కెను. రామని వంటి సౌకుమార్యమూర్ధుడు లేడనుట లౌకికముగ అతని పరాక్రమము యొక్క అతిశయము. సనాతనుడనుటలో రామని పరమాత్మ తత్త్వము ధ్వనించును.

అసువులు వీడునంత వరకు తన్నకై ఆరాటపడిన జటాయువును చూచి సీత బాధనందును. శ్రీరామునికి తండ్రితరువాత తండ్రి వంటి వాడైన జటాయువిట్లయ్యెనే, ఆతండ్రి అవెూఘ్నులనే అట్లుచేయునో! అని ఆమె బాధ.[1] రాముడును ఇట్లే వగచును. 'ఈ వివాసేక్ష్వారు డతి వృద్ధుడుదారుడుకల్ప ఖేటి నాకై వధియింపడగా బడిమె' నని యతని బాధ.[2] ఈ వనవాసమకు తాను రాకున్నను ఈ పక్షీంద్రుడు ఇంకెన్నియో మన్వంతరములు బ్రతికి యుండునుకదా అని వాపోయినాడు.[3] తనకు పితృస్థానమగు జటాయువునకు ఉన్నిసంస్కారము లొదర్చును -

'సౌమిత్రీ! భరతుండే నిక్ష్వాకుగా సంతాన మో తండ్రికిన్న రాముండీ జగలోక నాథునకు ఋత్విస్థానమీ తండ్రికిన్' అని తన ప్రేమను, బాధను వెలార్చును. జటాయువునకు సీతా రాములకు సలు ఆత్మీయమైన బాంధవ్యమిట్టిది.

ఈ ఘట్టమునందు తత్త్వపరమున చెప్పవలసిన పరమార్థమున్నది. అరణ్యకాండమునందు రామని వలనముక్తి నందు జీవులు ప్రధానముగ చెప్పబడుచుందురు. వారిలో జటాయువుకూడ ఒకడు. రావణుని చేతిలో అసువులు వీడునంత వరకు పోరాడినను అతని ప్రాణములు పోవు. అతడు రామలక్ష్మణులు వచ్చువరకు ప్రాణములు నిలిపి కొనయూపిరితో వారిని పిలచును. "పక్షీంద్ర ప్రాణాయామ వ్యయ మిన్నే పక్షియును" నీతా రాములు చర్చించినట్లు విశ్వబాధ్రాయను.

---

1. అరణ్య- జటాయువు - 208 పు
2. అరణ్య - శబరి - 178, 179 పు
3. " - 181 పు

సీత వార్త తెలిపి 'నీవంటి వాడు ధర్మాత్ముండగు ప్రాణములు విడుచునంత అధైర్యమామె కేలనయ్యో!' అని ధైర్యమొసగి ఓదార్చును. రాముని అవతార కార్య నిర్వహణలో తనవంతు పని పూర్తిగావించి జటాయువు కన్ను మూయును. రాముడు తన వంతు ఋణము తీర్చుకొనవలెనుకదా!

'యజ్ఞశీలుని భైన గతికి, నవివాహాగ్నిహోత్ర గతికి
విజ్ఞాపరాతర్క్య గతికి వృద్ధు ప్రథివీదాత గతికి
ప్రాజ్ఞులొసగెదరా! పక్షిరాజు పెద్దవయ్య! నీవై య
నుజ్ఞ యిచ్చిన మీ దివ్యముల కనుత్తమ లోకములకు' 1

అని దర్భనీళ్ళు వదలెను. జటాయువు 'తనచిట్టి యైన రాముని పద్మనాభ వీరుని ప్రభువుగ' వినుతించుచు సమస్త సత్కర్మలకు చనెను. మానవుడుగ రాముడు తన చిట్టితండ్రి సమానుడు. చిట్టలు కర్మలు చేసిన తండ్రులు ఉత్తమగతుల కేగుచుందురని హైందవ సంప్రదాయములోని విశ్వాసము. జటాయువు. రాముని 'చిట్ట' యనుచు ఎదలో 'పద్మనాభుని గ్ర ప్రభువుగ తలంచును మోక్షమందిన ధన్యజీవి.

జటాయువునకు మోక్ష ప్రదాతగా రాముడు పరమాత్మ తత్త్వములగ కనబట్టును. కాని అతడు సామాన్యుని వోలె మానవునిగ జటాయు మరణము తన వలననైనందులకు దుఃఖించును.

"మంచి యీ రాము, చేమి రాముండు సర్వజీవలోకపుటిసుతలు
చేడసలడు
చల్లపడి మొక్క ప్రాణం బోసంగ లేడు చిట్టి నివరకు తాత
పక్షికిది నెనయ" 2

అని పలుకు రాముని మనుజ స్వభావములోని హృదయ మార్దవ చిత్రణలో కవి చూపిన నేర్పునకు దర్పణము.

---

1. తరన్నా- శబరి - 186 పు.
2. తరన్నా- శబరి - 188 పు.

2. **సంపాతి:** జటాయువు, సంపాతి అన్నదమ్ములు. జటాయువు వలెనే ఇతడును కల్పాంతజీవి. వరుణుని అవలోకనములను, విష్ణువు వామనావతారమున నాక్రమించిన యూర్ధ్వలోకములను, దేవ దానవ యుద్ధములను, అమృతమునకై సముద్రమథనము జరిగిన నాటి వృత్తాంతమును ఎరిగిన వాడు.[1] రామకార్యార్థమే కాలినరెక్కలతో, శిథిలమైన ప్రాణములతో, జీవముడిగిన వార్ధక్యములో వానరులరాకకై ఎదురుచూచుచున్న జీవి యితడు. వార్ధక్యమునే శక్తిలేక తన వాక్సామర్థ్యముచేతనే రామకార్యమును నిర్వహింప సహకరించ దలచి-

"వాక్సాహిభ్యాం తు సర్వేషాం కరిష్యామి ప్రియం హితం
యుద్ధి జ్ఞానరథోఽహం కార్యం మమ తన్మైథిల సంశయం" [2]

అనుచు రామకార్యమే స్వకార్యమును వాఙ్మాత్రమును భజించిన భక్తుడు సంపాతి.

అంగదుని అభ్యర్థనపై సీత లంకయుండున్న దిశనిరావణుని లంకగల తావును, సీతాన్వేషణలో వానరులు సఫలులై తిరిగి వచ్చుదారను విషయమును తన పురాణ పరిజ్ఞానముచే తపోదృష్టిచే గ్రహించి వానరులకు తెల్పి అవతారకార్య నిర్వహణలో రామునికి పరోక్షసహకారమందించిన వాడితడు.

రామకార్యార్థమున ఋషులు నిలిపిన వ్యక్తులలో సంపాతి ఒకడు. ఇతని నిల్పిన ఋషి నిశాకరుడు. సూర్యకాంతికి కాలిన తనరెక్కలను తిరిగి ప్రసాదింపవేడిన సంపాతితో — అతడు- లోకహితార్థము నిర్వహింపదగిన కార్యమునకు నీవిచటనే యుండవలె.

---

1. జానామి వారుణాన్ లోకాన్ విష్ణోస్త్రీన్ విక్రమానపి
అ. మమానుస్మర విజ్ఞానాన్ పూర్వం మృతసఖేవ మంథనమ్' (వా.రా- 4-58-13 సగం)
2- వా. రా. 4- 59-25 సగం

యును. నీకు రెక్కల నిచ్చిన ఎవటికైన ఎగిరి పోదువని, అందుచే వానిని ప్రసాదింపనని ఆ ముని పలికెను.

సంపాతి జటాయువు లిరువురును సూర్యకాంతి వలనే రెండు ప్రాంతములందు పడుట సంభవించెను. అదియు రామ కార్యార్థమై సూర్య సంకల్పముచే ఏనాడో జరిగిన పనిగ కన్పట్టును. జటాయువు జనస్థానమున రామునికి సీతా సంశ్లేష వార్తనం దింప, సంపాతి నిళ్ళీరుల్లై యున్న వానరులకు సీతాన్వేషణ మార్గోపదేష్టయై ఉత్సాహ మొసగి సమాకరించెను. విశ్వనాథ సంపాతి రామ దర్శనమునందు ఈ విషయమునే ప్రస్తుతమొనర్చెను.

"నీవే కార్యము ఘటింపుటకు దైవము నిన్నిట్లు చేసెనో, ఆ కార్యమును నిర్వహించుటకు నీవు ఇందే వసింప వలెను. ఏ సూర్యుడు నీ రెక్కల నిట్లు చేసెనో, ఆ సూర్యన్యాయమున జనించిన రామునికి నీవు సాయ పడుదువు. నేను రెక్కలిడినచో వానరులు వచ్చు వాటికి నీవె క్కడ నుందువో! కావున వానర సమూహమును ప్రతీక్షించుచు నీవిచటనే యుండుము." అని నిశాకరుడనగా 'నేను నది రెక్కల్లేక పాలించుచు'[1] ఇటు నుంటినని సంపాతి వానరులతో చెప్పెను. రెక్కలున్నచో ముషి యందుండుమన్నను తాను పాటించెడి వాడు కాదేమో. పక్షి జన్మ స్వభావమట్టిది. అది ఆది యందే తెలిసినది. జటాయు సంపాతులు తమ రెక్కల బలము వలన అహంకారముతో సూర్యునితో సమాన జవము కులవారమని భ్రమించి స్పర్ధ వహించిన వారలకు ఒక విధముగ ఇది శిక్ష. రామ కార్య నిర్వహణము ఈ అపరాధమునకు ప్రాయశ్చిత్తము వలె కన్పించును. పక్షుల బలము రెక్కలయందుండును. ఆ రెక్కలను పడగొట్టుట సంపాతి అహంకారమణగుట. నిశాకరుని సేవలో ఆ అహంకారమణగినది. "సరమని

1. కిష్కింధ - అన్వేషణ - 332 పు॥

"బ్రాహ్మణ వరులకు వాంఛనీయ మైన ధర్మకార్యం ఒకటి మిగిలి ఉన్నది. దానిని నేను తప్పక నెరవేర్చాలని ఆశ కలుగుచున్నది."[1]

ఈ మాట నేపథ్యంలో, నిరీక్షణాలతో సంపాతి లోచనాలు ఉపశమించినవి. అజ్ఞానాంధకారము తొలగినది. రామకార్యార్థమై వచ్చిన వానరుల సందర్శనముతో, వారికి తన సహకారమందించి రామకార్యమును నిర్వహించిన ఫలముతో రెక్కలు వానియంతట అవియే వచ్చినవి. ఇది ఈ జీవిపై రామానుగ్రహము!

ఈ దేవకార్య నిర్వహణ భారము నెపుడు దింపుకొందునా అని వంద యేండ్లుగా కంపిత చిత్తవృత్తితో ఎదురు చూచు చుంటినని, ఆ భారమే నాటికి తీరినదని, సంపాతి సంతృప్తిని వ్యక్తపరచును.

సంపాతి బ్రహ్మజ్ఞాని. జ్ఞానులలో ఇతడు పరమ హంస స్థాయికి చెందినట్లు వాల్మీకి సూచించును. పక్షియగు సంపాతి తన సమనస్కతని సూచి చెప్పుచు బల పరాక్రమములు, రూప యౌవనములతో సోప్పు హంసలది ఖరవ మార్గమని, వైన తేయులగు గరుడ వంశములది అంతకంటె వైన వేదవ మార్గమని, తమది ఆ మార్గమే యని పల్కును. హంసలకంటె వైన స్థాయి పరమ హంసలది. 'పరమ హంస పరివ్రాజకాచార్య' మున్నగునవి పరమాత్మ జ్ఞానము కల వ్యక్తులను సూచి వాడెడి మాటలు. అట్టి వారిలోని రామ సాక్షాత్కారము పరమాత్మ దర్శనమే. శూర్పణఖ సనువర్ణకాది ఆరుపరిధులుదాటి వెడల పరిధిలోని సనాతని అందు కొనులకు యత్నించినవారు జటాయు సంపాతులు. మనుమయ అట్టి వాడు. సప్తమ వ్యాహృతిని అందు కొనగల వారు యోగులు. అట్టి విశిష్టులు

1. కిష్కింధ - ఉత్తరార్ధ - 333 పు

సంపాతి. నిత్యము నూరు యోజనముల వరకు చూడగలనని చెప్పిన సంపాతి దృష్టి దివ్య దృష్టి.

" ఇమా స్థ్రీ వాం ప్రవక్ష్యామి రావణం భావయక్షేం తథా
అస్మాకమపి పూర్వర్షం దివ్యం చక్షుర్బలం తథా" 1

అట్టి దివ్యదృష్టి యున్నందువలనే వానరులకు రావణుని యునికి తెలిపి, వారు తప్పక రామ కార్య సాఫల్య మందుదురని ఉత్సాహ మొసగి, రామ బాణము రావణుని ప్రాణాపహరణ సమర్థమని విశ్వాసముగ పలికి వారిని కార్యోన్ముఖులను చేయ గల్గును. సంపాతి యూహైన మొసగకున్న రామకార్య మేమయ్యేదో!

విశ్వనాథయు సంపాతి యొక్క ఈ దివ్యజ్ఞానమును ప్రత్యేకముగ ప్రస్తావించినట్లు తోచును. వానరులు సంశయ పడుతూ 'తాతా! సీత యందున్నదని ఎట్లు తెలియు' ననగా సంపాతి 'ధాన్యజీవులైన కుబేరులపథము ప్రథమము' అని ఆరంభించి 'పరమేశ్వర వాహనంబైన వైనతేయునిది పరమంబైన గతి -- స్వామియగు గరుడి సంతతి మేము' 2 అనును. 'పరమంబైనగతి' 'గరుడి సంతతి' అనుటలో ఈ పరమహంస తత్త్వమిమిడి యున్నట్లు తోచును. " మాంస ఖాదుల మదికర్థీలు వృత్తిన్ వాసేఁ గాని నిటాలమున బ్రహ్మ మేము నిస్మృతులమే" 3 అని సంపాతి చెప్పు. అలా ఈ బ్రహ్మజ్ఞానము మరింత ప్రస్ఫుటము. పరబ్రహ్మదర్శన సామర్థ్యులకు యోగులు జటాయు సంపాతులు.

సంపాతి హృదయమార్ద్రి

1. వా.రా. 4-58-29 శ్లో"
2 కిష్కింధ - ఉద్ఘోషణ - 266వ, 267. పు.
3. " - 269 పు

వమలు విశ్వనాథ చిత్రణలో గమనార్హమైన విశేషము. రావ
ణుడు సీతనపహరించిన వార్త అవనికి తన కుమారుని
ద్వారా తెలిసినది. ప్రాణమిత్రుడను దశరథుని చిద్దయిట్లే
నను తానేమియు చేయలేనందుకు 'ఎంతగుబ్బిసలాడిపోయితి
నెడంద' అని సంపాతి వానరులతో అనును. కాని తనకుమా
రుడు కూడ రావణునితో పోరి యుండిన జటాయువు వలె
అతడును మరణించెడి వాడు. అతడు పోయిన తనకాసే
రమిచ్చుదిక్కులేక పోయెడిది. ఆ మాని ఆజ్ఞ పాలింపుడు
తాను మిగిలెడి వాడు కాడు- అని సమాన్వసనము పొందితి
నని సంపాతి యనును.

ఆ రక్షు రాముడు సుఖముగనే యుండెనా, జానకో
వియోగమున వాడక యుండెనా! అని సంపాతి అభిమానము,
అనురాగము ఉట్టిపడ ప్రశ్నించును. తాత్కాలమున సంపాతి
రెక్కలు రాగనే తన దారిని తానేగును. కాని విశ్వనాథ కదిలిస్తే
కాక 'నా పక్షములందెక్కిన నేను మిమ్ము లంకలో దింపెద'
నని సంపాతి చే పలికించును. మేము అసంఖ్యాకులము కాన
నీ రెక్కల బలము చాలదనియు, మా శక్తిచే మేము సముద్ర
ము లంఘింప గలమనియు అంగదు డన్నట్లును, సంపాతి
"మునిమాట చేసితి నింక మీ యిష్టము. నేను ప్రస్తవని
ధి గగనమంటినై 'మాశ్రీరామచంద్రుని' గాంచి పోదును"
అని వెడలినట్లును వ్రాయును. 'మునిమాట చేసితి' నను
టలో రామ కార్య నిర్వాణములో తన పాత్ర ఎంతవరకో
వానంత వరకే కల్పించు కొనులక్షణము, 'మాశ్రీరామచంద్రు
ని' కాంచి పోవుదు ననుటలో రామునిపై దాశరథిగ వాత్సల్యము
పరమాత్మగ భక్తి నభివ్యక్తమొనర్చులక్షణము విశ్వనాథ
నిరూపించిరి.

"వానర యూథనాథుల ఉత్సాహంబు శత సహస్రాధిక సుజాంబై సంపాతి సాంగోపాంగంబు, సాంగోపాంగంబు సంత పౌరుషంబు, పౌరుషంబంత విజ్ఞానంబు విజ్ఞానంబంత మెత్తని సుంజెయ్యి చూచి మన్వంతర జీవుల స్వరూపంబిట్లుండు నను కొంచు" అని విశ్వనాథ వ్రాసిరి. ఈ విశేషములు జటాయువునందును కలవు. సంపాతి కథలో మని చెప్పినట్లు వానరులు వచ్చిరి. వారు వచ్చినంత రెక్కలు వచ్చునను మని మాట ముఖ్యమైనది. దానితో "ముఖ పరమేశ్వర ప్రాగభిజ్ఞాత కాత్మ కామకార్య సిద్ధిలో తమ కార్యసిద్ధియు" నున్నదను కొనుచుండిరట వానరులు.

అంభోనిధి దాటుటకు ఉపాయము మెరుగగ వానరులు విషాదమునవలంబించ అంగదుడు పల్కిన ధైర్యవచనములు మూడురు - నిశాకరమని తెల్పిన విషయములు సగము జరిగినది కదా! ఆ మిగిలిన సగము మాత్రము జరుగకుండినా! అని సంపాతికి రెక్కలు వచ్చినట్లే తమ సీతాన్వేషణ సఫలమై కార్యసిద్ధియను. మని యూహలో ఉత్సాహము సముద్ర లంఘనము సతార్థమే అని అంగదుని తోర్మానము.

కథాపరముగ సంపాతి వృత్తాంతము వలన లౌకిక ప్రయోజనమును కూడ — — — విశ్వనాథనిరూపించిరి. అంతవరకు అంగదుడు వానరులతో విశ్వేదించి సుగ్రీవుని పట్ల విముఖుడై రామకార్యసాధనలో ఒక అవ రోధంబు మేర్పడినది. సంపాతి మొదట వారినందరిని తిన బోవునని ఎంచుటతో కలిగిన ఆపదలో వీరందరు ఏకమైరి. 'ఒక ఆపద వచ్చిన కుటుంబ కలహాములు సమసిపోవును. ఈ ఆపద సడలిన అంగదుడు మాట వింటనో యని వెంట నేగుట జరుగును.' అని వ్రాసిరి. అంతకుముందు అంగదుడు తన తండ్రికి సుగ్రీవుడే అపకారమొనర్చెనని,

వంచించెనని, ఒక కొత్త విప్లవము లేపి వానరులలోవిభే
దము కల్పించెను. అన్నదమ్ముల మధ్య యుండదగిన ప్రేమను,
వ్యోగమును సంపాతి వలన తెలిసి కొని వారందరికనులు
తెరచుకొన్నవట. సుగ్రీవుని పట్టి వాలి అనుసరించినవైభ
రికి వానర వీరులందరి మనసులలో అసహ్యము కలిగి, వారం
దరికి సుగ్రీవునిపై అభిమానము కలిగేటట్లు సంపాతి
కథవలన ఒనగూడిన లౌకిక ప్రయోజనము. దీనితో రామ
కార్యసాధనలో వానరులందరిది ఒకే మాటగ, ఒకే బాటగ
సాగెను. సంపాతిలోని అనన్య సామాన్య సాంఖ్యేయము,
పౌరుషము, విజ్ఞానము, మెత్తని సుందియ చూచి వానరులు
ఆశ్చర్యపడిరి. సంపాతి వాక్ప్రవాహాములతో వానరులు
సముద్రలంఘనోత్సాహులైరి. రామకథలో సంపాతి ప్రోథాన్నే
మిట్టిపడిన విశ్వనాథ నిరూపణము.

సంపాతి విషయమున రామభక్తుల దర్శనము,
రామ కార్యనిర్వహణమున భాగస్వామ్యము రామదర్శనమని
తో సమానమైన ఫలము నొసంగినదర్శింపించును.

- o -

ఈ విధముగ విశ్వనాథ రామకథలో అనుబంధ
ముగల వివిధవ్యక్తుల రామదర్శన విధానములోని రహస్యములను
వాల్మీకికి భాష్యముగా తోర్చెను. ఆయా పాత్రలలో వారి జీవ
సంస్కారముల లోతులు తరచి విశ్వనాథ చూపును. అన్ని పాత్రల
రామ దర్శనము నందు విశ్వనాథ జీవుని వేదనా ప్రతిధ్వనులు పొడ
కులకు వినిపించును. ఆయా ఘట్టములు పాఠకులలో కలిగించు
అనుభూతి గాఢతకు ప్రధాన హేతువు అదియే. ఆత్మ పదార్థ స్థాపన
ప్రధానముగ సాగిన కల్పవృక్షమున ఆయా పాత్రల దర్శనమునందును
అది అంతర్లీనముగ భాసింపచేయుట కవి ప్రతిభ.

5. ఉపసంహారము

"విశ్వనాథ రామదర్శనము" అను ఈ సిద్ధాంతవ్యాస ము నాలుగు ప్రకరణములుగ విభక్తమైనది.

ప్రథమ ప్రకరణము: ఇది ప్రస్తావన. 'విశ్వనాథ రామ దర్శనము' అనుటలో కవి రాముని దర్శించిన విధము, వివిధ పాత్రల ద్వారా రాముని దర్శింప జేసిన విధము నిరూపించుట సిద్ధాంతవ్యాస ప్రధానలక్ష్యమని సూచింప బడినది. భావ తేయ సాహిత్యమున రామాయణము చాత్మోకరచనగా ప్రసిద్ధినందినదని, దార్శనిక దృక్పథముగల కవిగా, చాత్మో కుడుగా విశ్వనాథ తన రామాయణ కల్పవృక్షమును తత్త్వ ము బీజముగా, రసము ఫల పుష్పములుగా వెలయించెనని స్పష్టము చేయబడినది. కల్పవృక్షము 'మని ఋణము తీర్చు రచన'గా, 'భక్తిరచన'గా భాసిల్లిన కవి దృక్పథమును బట్టి ఆ రచనను అనుశీలింప వలెనని ఇందు ప్రతిపాదింప బడినది.

ద్వితీయ ప్రకరణము: రామాయణ కల్పవృక్షమును రామకథా స్వరూపముగ ప్రవచించుటలో విశ్వనాథ ఆంతర్యమేదియో ఇందు విశదీకరింపబడినది. రామతత్త్వమును ఉపనిషత్తు లలో ప్రతిపాదింపబడిన సచ్చిదానంద స్వరూపముగ, ప్రణవ స్వరూపముగ, ~~అలా~~ అకాలాద్యవచ్ఛిన్నమైన అఖండమైన వెలుగు గా విశ్వనాథ భావించెననుట సూచితమైనది. రాముని దారిదార ప్రేమమయమైన తేజముగ మాను అద్వైత దృక్పథము, జీవితమును సత్యశక్తిగా భావించు నిరీక్షా తత్త్వము మేళవించిన రచన రామాయణ కల్పవృక్షము. సీతారామ లక్ష్మణులు మువ్వురును ఒక వెలుగు యొక్క మూడు మూర్తులే అన్నట్లు

తమమును అణిచిపుటకు చేసిన అయనమే రామాయణమని, దానికి వ్యాఖ్యానముగనే కల్పవృక్ష రచన సాగినదని తేటపర చుట జరిగినది.

సీతారామలక్ష్మణులు "అఖిలస్రష్టి విజ్ఞానామృత రసమూర్తులు" గ, పథకమెల్ల యెరిగి ఎరుగనట్లు వర్తించు విలక్షణ మూర్తులుగ వర్ణించు విధానము, రామునితో వివిధ పాత్రల అనుబంధములను వర్ణించుటలో భాసకాళిదాస భవభూత్యాదుల బాటలో విశ్వనాథ గావించిన రసాత్మకమైన వ్యాఖ్యానము, వినూత్న వైఖరులు కల్పవృక్షమున గల విశిష్ట తలుగ ఇందు పరిచయము చేయుట జరిగినది. రామకథలోని ప్రతిఘట్టమును, ప్రతి పాత్రను వాల్మీకి హృదయమునకు భాష్య తలుగ విశ్వనాథ సంభావించెనను ట ఇందు పరామర్శింపబడినది. ఇది విశ్వనాథ రామదర్శన భూమిక. కల్పవృక్ష విలక్షణతా సూచిక.

తృతీయ ప్రకరణము: రామాయణ కల్పవృక్షమున నాయకుడగు రాముడు ఆత్మస్వరూపుడు. ఆత్మస్వరూపుని అయనముగ రాముని అయనమును తోర్చిన రచన రామాయణకల్పవృక్షము. బాల, యుద్ధ కాండల తరువాత ఈ ఆత్మతత్త్వ ప్రతిపాదన చేసి అయోధ్యాకాండలందును విశ్వనాథ దానిని పరామర్శించుచు రచన చేయుట ఇందు నిరూపితము. అంతరమైన దివ్య సంస్కారము, అవతారరూపమగు మానవధర్మము మేళవించిన సీతారామలక్ష్మణుల అయనమును విశ్వనాథ తోర్చిన విధాన మందు సోదాహరణముగ అయోధ్యాకాండలు ఆధారముగ నిరూపించబడినది.

ఈ కావ్యము శాంతరస ప్రధాన మగుటలో కావ్య నాయకుడగు రాముని లో వైరాగ్య సంసార భావములను

సమ ప్రసార రహస్యములుగ విశ్వనాథ మలచిన వైఖరి, అతి వేలమైన దుఃఖమునకాక, వేదాంతార్థ సంభావనచే రాము నిలో ఏర్పడిన నిత్యధృతి, జీవితమందలి ప్రతి సంఘటన లో తాత్పర్యార్థ సంభావన మేళవించిన రామ తత్త్వము ఇందు ఆయా సందర్భములందు వివరింపబడినవి.

బాల, అయోధ్యా కాండలలో ప్రకృతి పురుషుల ఉవ తరణలీలా చిత్రణ ; అరణ్య కిష్కింధ కాండలలో నిరాకార నైవ తత్త్వనిరూపణ ; సుందర, యుద్ధ కాండలలో సేతాకార ల అద్వైత తత్త్వ నిరూపణ చేసి విశ్వనాథ మానవ బ్రహ్మ మయమైన తేజముగ రాముని ప్రదర్శించిన విధానమిందు విశదీకరింపబడినది.

చతుర్థ ప్రకరణము: రామాయణ కల్పవృక్షము నందలి వివిధ పాత్రలు రాముని దర్శించిన విధము విశ్వనాథ తన భావచక్షువున సాక్షాత్కరింపజేసికొని, ప్రతి పాత్రలోని మైవిధ వైభవ సనాథముగ ఆయా పాత్రల దర్శన వైఖరులను ప్రదర్శించిన విధానమిందు విశదీకరింపబడినది. ఋషులది దివ్య దర్శనము. అయోధ్యా వాసులలో. మమకారముల పొంసులు, వానరులలో, రాక్ష సులలో వారి అనుభవజ్ఞానమునే, అంతరసంస్కారమునే రాముని దర్శించిన వైఖరులు నిరూపించుట విశ్వనాథ వైలక్ష ణ్యము. శాపగ్రస్తులు, కల్పాంత జీవులు - వీరిదొక విశిష్ట పథము. ఈ పాత్రలన్నించి రామ దర్శన విధానము ఈ ప్రకరణమున చర్చింపబడినది.

అన్ని ప్రకరణములందును విశ్వనాథ అఖండ సచ్చిదానం దస్వరూపముగ రామతత్త్వమును దర్శించిన విధానము అంత శ్లేషమైన విధము ప్రధానముగ నిరూపింపబడినది.

ఆధార గ్రంథ సూచిక

వరుస సంఖ్య	గ్రంథము	రచయిత	ప్రచురణ		సంవత్సరము
1.	అంతరార్థ రామాయణము	డా॥ వేదుల సూర్యనారాయణశాస్త్రి	గంగాధర పబ్లికేషన్స్,	విజయవాడ	1981
2.	అష్టోత్తర శతోపనిషదః		వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్,	మద్రాసు	1928.
3.	ఆధ్యాత్మిక పదమంజూష	ఆచార్య K.V.R. నరసింహం	శ్రీ బాలశివ విశ్వశాంతి సంస్థ,	వాల్తేరు	1985
4.	ఇదికల్పవృక్షం (ప్రథమముద్రణ)	వడలి మందేశ్వరరావు	సమదర్శిని సాహిత్య సమాఖ్య,	హైదరాబాద్	1985.
5.	ఉత్తర రామచరితనాటకమ్ (రహస్యోద్ఘాటన వ్యాఖ్యాసమేతము)	భవభూతి	ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ,	హైదరాబాద్	1977
6.	ఉపనిషత్తులు (ప్రథమముద్రణ)	మరింగంటి సీతారామమూర్తులు	జూపిటర్ ప్రింటింగ్ ప్రెస్,	గుంటూరు	1970
7.	ఊర్మిళ (పద్య కావ్యం)	వావిలాల రామమూర్తి	సాహితీ సమితి,	బెంగాలు	1971.
8.	కల్పవృక్ష రహస్యములు (ప్రథమ ముద్రణ)	కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ	పి. ఎస్. అండ్ కో,	గుంటూరు	1976.
9.	కవిసమ్రాట్ విశ్వనాథ (ప్రథమముద్రణ)	దివాకర్ల వేంకటావధాని	నాగార్జున విశ్వవిద్యాలయం,	గుంటూరు	1983
10.	కాదంబరీ రసజ్ఞత (ప్రథమ ముద్రణ)	శ్రీ పేరాల భరతశర్మ	బాలకృష్ణ పబ్లికేషన్స్,	కాకినాడ	1978
11.	కామకళా విలాసము	పుణ్యకోటి మునీంద్రులు	వావిళ్ల రామస్వామి శాస్త్రులు సన్స్,	చెన్నపురి	1959.
12.	కావ్యానుశాసనము	హేమచంద్రుడు			
13.	తెలుగు సాహిత్యములో రామకథ	పండా శమంతకమణి	ఆంధ్ర సారస్వత పరిషత్,	హైదరాబాద్	1972

వరుస సంఖ్య	గ్రంథము	రచయిత	ప్రచురణ	సంవత్సరము
14.	తెత్తిరీయస్మార్త బ్రహ్మణ నిత్య కర్మాష్టకము	కసుపత్తి మార్కండేయశర్మ	చంద్రికా ముద్రాక్షరశాల,	మద్రాసు 1925
15.	నా రాముడు (ప్రథమముద్రణ)	విశ్వనాథ సత్యనారాయణ	మాధవి ఆఫ్‌సెట్ ప్రింటర్స్,	హైదరాబాద్ 1978.
16	ప్రతిమా నాటకము (ఆంధ్ర కరదీపికా వ్యాఖ్యా సమేతము)	భాసుడు	పరమేశ్వర పబ్లికేషన్స్,	హైదరాబాద్ 1975.
17.	పూర్వ గాథాల కూరి	వేమూరి శ్రీనివాసరావు	వెంకట్రామా అండ్ కో,	హైదరాబాద్ 1976.
18	మాంత్రీమి	విశ్వనాథ సత్యనారాయణ		
19.	రఘు వంశము	కాళిదాసు	వేదం వేంకటరాయ శాస్త్రి అండ్ బ్రదర్స్,	మద్రాసు 1969
20	రామ నాటక విమర్శనము	పంగనామాల బాలకృష్ణమూర్తి	తిరుమల తిరుపతి దేవస్థానం,	తిరుపతి 1959.
21.	రామాయణ కల్పవృక్షము- కథాత్మకామాయణ ప్రభావము	డా॥ వారణాసి భస్మమయ్య	శ్రీరామకృష్ణ ప్రింటర్స్,	మిర్యాలగూడ 1989.
22.	లలితా సహస్ర నామ స్తోత్రము		శ్రీరామకృష్ణ మఠము,	మద్రాసు 1990.
23.	వివేకచూడామణి (ఇహపుట్టిన శ్రీరామచంద్రుడు గారి వ్యాఖ్యతో)	ఆదిశంకరులు	తిరుమల తిరుపతి దేవస్థానం,	తిరుపతి 1984.
24	విశ్వనాథ శబరి (ప్రథమ ముద్రణ)	డా॥ S. T. V. రాజగోపాల చార్యులు	విజ్ఞాన వ్యాఖ్యప్రచురణ,	భీమవరం 1990.
25	విశ్వనాథ కారద (ప్రథమ భాగము) (ప్రథమముద్రణ)	వ్యాస సంకలనము.	విశ్వనాథ సత్యనారాయణ స్మారక సమితి	హైదరాబాద్, 1982
26.	విష్ణు సహస్ర నామములు (మహాభారతాంతర్గతము)		గాల్లా పూడి వేదాస్థానిక సభ్యులు,	రాజమండ్రి 1991

వరుస సంఖ్య	గ్రంథము	రచయిత	ప్రచురణ		సంవత్సరము
27.	శాకుంతలము యొక్క అభిజ్ఞానవ (ముద్రణము) లభింపలేదు	విశ్వనాథ సత్యనారాయణ	వి. ఎస్. ఎస్ బుక్	విజయవాడ	
28.	శ్రీమదాంధ్ర భాగవతము Vol-I	బమ్మెర పోతన	వావిళ్ల రామస్వామి శాస్త్రులు సన్స్	మద్రాసు	
29.	శ్రీమదాంధ్ర మహాభారతము (ఆదిసభా పర్వములు)	నన్నయ	"	మద్రాసు	
30.	శ్రీమన్నిగమర్దిని		శ్రీగాయత్రీ ప్రెస్	విజయవాడ	1991.
31.	శ్రీమద్రామాయణము (వాల్మీకి చతుష్టయ సమేతము)	వాల్మీకి	వావిళ్ల రామస్వామి శాస్త్రులు సన్స్	మద్రాసు	1931
32.	శ్రీమద్రామాయణము (శ్రీ శలమచర్ల శేషాచార్యులు గారి తాత్పర్యముతో)	వాల్మీకి	శ్రీ విజయలక్ష్మీ పబ్లికేషన్స్	హైదరాబాద్.	
33	శ్రీమద్రామాయణ కల్పవృక్షము (ఆరు కాండలు- 6 వ ముద్రణము)	విశ్వనాథ సత్యనారాయణ	విశ్వనాథ పబ్లికేషన్స్	విజయవాడ	1992
34	శ్రీ రామో పాసనా పద్ధతి	కుంచర్తి వేంకటనరసయ్య	శ్రీరామశరణమందిరము	విజయవాడ	1977.
35.	సర్వదేవతాపూజావిధానము (4 వముద్రణ)		సునీతా ఆర్ట్ ప్రింటర్స్	హైదరాబాద్	1986.
36	సుందర కల్పవృక్షము (ప్రథమ ముద్రణము)	వేదాల భరత శర్మ	కవిప్రభా ప్రచురణ	మచిలీపట్నం	1990
37	సుందరకాండము- తత్త్వదీపిక (నవముద్రణ)	శ్రీ పాషం అప్పలాచార్యులు	చారి అండ్ కంపెనీ	సికింద్రాబాద్	1990.

వరుస సంఖ్య	గ్రంథము	రచయిత	ప్రచురణ	సంవత్సరము
38	సూర్య నమస్కార పద్ధతి	సంకలనకర్త- ధర్మాల రామమూర్తి	కొండపల్లి ముద్రణాలయము	రాజమండ్రి -
39.	సౌందర్య లహరి (చదలవాడ జయరామశాస్త్రి వ్యాఖ్యానము)	శంకరాచార్య	అరుణా బుక్ హౌస్	మద్రాసు 1982

ఆంగ్ల గ్రంథములు

1.	Eight Upanishads Vol I & II		Advaita Ashrama	calcutta 1972
2.	What is Ramayana to me	Viswanatha Satyana rayana	P.S & Co.	Guntur 1976.

సిద్ధాంత వ్యాసములు:

1.	హనుమద్విశ్వరూపము- విశ్వనాథ సందర్భనము	కొల్లు పాటి సీతారామమూర్తి	ఎమ్. ఫిల్ పట్టమునకై ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు సమర్పింపబడిన సిద్ధాంతవ్యాసము-
2.	సేతు బ్రామోయణ కల్పవృక్షము- బాలకాండ పరిశీలనము	S. జ్ఞానరత్నం	పి. హెచ్. డి డిగ్రీకై ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు సమర్పింపబడిన సిద్ధాంతవ్యాసము, 1987.
3.	విశ్వనాథ చారిత్రక నవలల్లో మతవ్యవస్థితము	S. ఇందిర	పి. హెచ్. డి నిమిత్తం ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు సమర్పింపబడినది- 1988.
4.	విశ్వనాథ వాఙ్నిర్వచనశాల- ఒక పరిశీలన	R. కమల	ఎమ్. ఫిల్ డిగ్రీకై కేంద్రీయ విశ్వవిద్యాలయమునకు సమర్పింపబడినది- 198..

వ్యాసములు, వ్యాససంకలనములు

వరుస సంఖ్య	వ్యాసము	రచయిత	పత్రిక	సంవత్సరం
1.	కల్పవృక్షము - విరాధవధ	కేతవరపు రామకోటిశాస్త్రి	భారతి	ఫిబ్రవరి 1958.
2.	నా రామాయణము - నా రామాయణము (లక్ష్మీకథా రూపంగా ప్రచురితమైన 15 వ్యాసాలు)	విశ్వనాథ సత్యనారాయణ	జాగృతి	26 జూలై 1970 నుండి 22 నవంబరు 1970 వరకు
3.	జీవితవిపంచి - శ్రీరామచంద్రుడు	విశ్వనాథ సత్యనారాయణ	వాణీ	22-7-1954
4.	భవభూతి సీత	ఇంద్రకంటి వేణుమాధవశాస్త్రి	భారతి	ఫిబ్రవరి, 1944.
5.	'తుమ్మ అష్టావధాని' విశ్వనాథ వాఙ్మయ జీవిత సమీక్ష (7 వారాల క్రమ రహితమైన వ్యాసాలు)	పేరాల భరతశర్మ	జాగృతి	1 అక్టోబర్ 1970 నుండి నవంబర్ 13 వరకు.
6.	శ్రీ విశ్వనాథ	C. చంద్రశేఖర్ (దినపత్రిక)	ఆంధ్రప్రభ	23-4-1972
7.	రామాయణ కల్పవృక్షము	జువ్వాడి గౌతమరావు	ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 20 వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక సామేటి	నవంబర్ 1976.
8.	విశ్వనాథ వారి అపూర్వకథ -	ని. అడ్డేపల్లి రామమోహనరావు		జులై-ఆగస్టు 1966.
9.	విశ్వనాథ వారి తారా-	మల్లాది వసుంధర	భారతి	ఫిబ్రవరి 1956.
10.	విశ్వనాథ వారి నవలలు- వాస్తవికవిమర్శ	జువ్వాడి గౌతమరావు	నవంచి	డిసెంబర్ 1958.

వరుస సంఖ్య	వ్యాసము	రచయిత	పత్రిక	సంవత్సరము
11.	విశ్వనాథ వారి శబరి - సమీక్ష	జనార్దనుడు	సవంతి	1956 (డిసెంబరు)
12.	చేయిపడగలు- అధ్యాత్మ భావ సమీక్ష	శ్రీ కోవెల సుప్రసన్నాచార్య	'విమర్శిని' పరిశోధనపత్రిక	జనవరి 1978.
13.	విశ్వనాథ సాహితీ సూత్రము	కుమార భారతి	సాహితి	డిసెంబరు 1971
14.	శ్రీమద్రామాయణ కల్పవృక్షము- తుల నాత్మక పరిశీలనం	సంపత్ కుమార్	సవంతి	నవంబర్, 1958.
15.	శ్రీమద్రామాయణ కల్పవృక్ష విశేషములు	C. చంద్రశేఖర్	ఆంధ్రప్రభ (దినపత్రిక)	5-9-1971
16.	శ్రీమద్రామాయణ కల్పవృక్షము- శిల్పదృష్టి.		నవభారతి	1958 జూన్ నుండి వరుస సంచికలు
17.	Sumitra (English)	K. Savitri	Triveni	July-Aug 1931.

వ్యాస సంకలనములు

1.	"జనధర్మ" (H II వసంచిక) — విశ్వనాథ అభినందన సంచిక, నవంబర్, 1971.	— సంపా: M. S. ఆచార్య, సుప్రసన్న. వరంగల్.	
2.	"రామాయణ రస వాహిని" — 1976 లో U. G. C వారు నిర్వహించిన తెలుగులో రామాయణ గోష్ఠి ప్రసంగసంగ్రహ		అనంతపురం - 1976-77.
3.	విమర్శని	— విశ్వనాథ వాఙ్మయ జీవిత విశేష సంచిక	— వరంగల్లు - 1977, జనవరి
4.	సుధానిర్ఝరి	— సమీక్షా వ్యాస కవితా సంకలనము	— విశ్వనాథ సంస్మరణ ప్రత్యేక సంచిక 1980.